GOVERNMENT OF TAMILNADU

పన్నెండవ తరగతి

HIGHER SECONDARY SECOND YEAR

చరిత్ర

HISTORY

TELUGU MEDIUM

Department of School Education

Untouchability is Inhuman and a Crime

12th History_FM_Telegu_Medium.indd 1 15/03/2023 13:04:49

Government of Tamil Nadu

First Edition - 2021

Revised Edition - 2022, 2023

Reprint - 2024

(Published under New Syllabus)

Content Creation

State Council of Educational
Research and Training

© SCERT 2021

Printing & Publishing

Tamil NaduTextbook and Educational
Services Corporation

www.textbooksonline.tn.nic.in

12th History_FM_Telegu_Medium.indd 2 15/03/2023 13:04:49

HOW TO USE THE BOOK

Learning Objectives — The scope of the lesson is presented

Introduction — The subject to be discussed in the lesson is introduced

Leads the students to animated audio, video aids for getting experiential learning



Provides additional information related to the subject in boxes to stir up the curiosity of students

Infographs — Visual representations intended to make the complex simple and make the students grasp difficult concepts easily

Activities — Activities for 'learning by doing' individually or in groups

Summary — Describe the main points briefly in bullets for recapitulation

Exercise — For self-study and self evaluation

Glossary — Key words and technical terms explained at the end of the lesson for clarity

References — List of books and net sources for further reading

ICT Corner — Using technology for learning activities, which enables the students to access digital sources relevant to their lessons.

12th History_FM_Telegu_Medium.indd 3 15/03/2023 13:04:49

విషయసూచిక

క్రమ సంఖ్య	అధ్యాయము	పుట సంఖ్య	నెల
1	భారతదేశంలో జాతీయవాదం ఆవిర్భావం	1	జూన్
2	తీవ్ర జాతీయవాదం యొక్క ఆవిర్భావము మరియు స్వదేశీ ఉద్యమము	19	జూన్
3	భారత స్వాతంత్ర్య ఉద్యమముపై మొదటి ప్రపంచ యుద్ధ ప్రభావము	38	జూన్
4	గాంధీజీ ఆగమనం మరియు ప్రజా సమూహమును ఐక్యపరచుట	52	జూలై
5	సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటములలో విప్లవవాద కాలము	75	జూలై
6	జాతీయవాద రాజకీయాలలో మతతత్వం	91	జూలై
7	భారత జాతీయ ఉద్యమం చివరిదశ	104	ఆగష్టు
8	వలస పాలన తర్వాత భారతదేశ పునర్నిర్మాణం	122	ఆగష్టు
9	నూతన సామాజిక – ఆర్థిక విధానం రూపకల్పన	142	ఆగష్టు & సెప్టెంబరు
10	ఆధునిక ప్రపంచము – హేతువాద యుగము	161	అక్టోబరు
11	విప్లవాల యుగము	188	అక్టోబరు
12	ఐరోపాలో అశాంతి	221	అక్టోబరు & నవంబరు
13	సామ్రాజ్యవాదము – దాని అభిఘాతములు	246	నవంబరు
14	రెండవ ప్రపంచ యుద్ధము మరియు వలస దేశాలపై దాని ప్రభావము	277	నవంబరు
15	రెండవ ప్రపంచ యుద్ధానంతర ప్రపంచం	310	డిసెంబరు
	కాలరేఖ	336	

LF29M

E-book

BC7ZE

Assessment

12th History_FM_Telegu_Medium.indd 4 15/03/2023 13:04:49

అధ్యాయము

1

భారతదేశంలో జాతీయవాదం ఆవిర్భావం

అభ్యసన లక్ష్యాలు

ఈ క్రింది వాటిని గురించి అవగాహన చేసుకొనుట

- వ్యవసాయ పద్ధతులలో మార్పులు మరియు బ్రిటీష్ వస్తువులు దిగుమతి, భారతీయ హస్తకళలను మరియు చేతివృత్తి నిపుణులను నాశనం చేసింది.
- వరుస కరువులు వ్యాప్తి చెందటంలో భూమిలేని కూలీలకు మరియు పనికోల్పోయిన చేతివృత్తి వారు వలస వెళ్ళునట్లు చేసింది.
- పాశ్చాత్య విద్య పరిచయం మరియు జాతీయ జాగృతి ఆరంభం.
- భారతదేశంలో జాతీయవాదం పురోగమించడానికి ఇతర కారణాలు.
- భారత జాతీయ కాంగ్రెసుకు ఆధునిక భారతీయ మేధావులు పునాది వేయుట.
- ప్రారంభ జాతీయవాదులు మరియు వారి సహకారము ప్రత్యేకించి నౌరోజీ మరియు అతని హరించు సిద్ధాంతము.

పరిచయం

భారతదేశమును ఇంతకు పూర్వం కంటే కూడ ఎక్కువగా దోపిడి మరియు నియంత్రణను బ్రిటిష్ వారు రాజకీయ మరియు ఆర్థిక కేంద్రీకరణ ద్వార సాధించిరి. ఇది భారతదేశంలో జాతీయ జాగృతి పెరుగుదలకు మరియు జాతీయ ఉద్యమం యొక్క ఆవిర్భావానికి దారి తీసింది. భారతదేశంలో జాతీయవాద చరిత్ర పంతొమ్మిదవ శతాబ్దంలో సామాజిక సంస్కరణల కోసం చేసిన ప్రచారాలు మరియు పోరాటాలతో పాటుగా పాశ్చాత్య విద్యావంతులైన భారతీయులు రాజకీయ స్వేచ్ఛ కోసం వినతి పత్రాలను సమర్పించిరి. 1915లో మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ దక్షిణాఫ్రికా నుండి భారత్‌కు తిరిగి వచ్చి భారత జాతీయ ఉద్యమములో నాయకత్వం వహించిన తరువాత 1919 నాటికి ప్రజా సామూహిక ఉద్యమముగా మారినది.

జాతీయవాదము: విస్తృత జాతీయ వాదము అనగా దేశము పట్ల విధేయత మరియు భక్తి కలిగియుండుట. ఇది తన దేశము, ఇతర దేశములతో పోల్చి గొప్పగా వృద్ధి చెందుటను ప్రోత్సహించును. ఇతర దేశాలలో పోలిస్తే దాని సంస్కృతి మరియు ప్రయోజనాలను ప్రోత్సహించును.

గాంధీకి ముందు ప్రముఖ నాయకులు దాదాభాయ్ నౌరోజీ, గోపాల్‌కృష్ణ గోఖలే, బిపిన్ చంద్రపాల్, లాలాలజపతిరాయ్, బాల గంగాధర్ తిలక్ మరియు ఇతరులు భారతీయులకు వారి జాతీయ గుర్తింపు మరియు వలసరాజ్యాల దోపిడి గురించి అవగాహన కల్పించడానికి ముందస్తు చొరవ తీసుకొన్నారు. ఈ అధ్యాయములో భారతీయ జాతీయ వాదం యొక్క అవిర్భావం మరియు పురోగతిని గుర్తించేటప్పుడు, ప్రారంభ జాతీయవాదులుగా

12th_History_Telugu_Medium_Chapter_1.indd 1 20-04-2022 10:03:58

పిలువబడే ఈ నాయకుల సహకారంపై మనము దృష్టి పెడుతున్నాము.

1.1 సామాజిక – ఆర్థిక నేపథ్యం (Socio Economic Background)

(అ) నూతన భూస్వామ్యపద్ధతి (New Land Tenures)

భారతదేశ సాంప్రదాయ భూ విధానాన్ని బ్రిటిష్ వారు నాశనం చేశారు. బ్రిటీష్ వారికి ముందు భూమి శిస్తు విధానంలో భూమిలో పండించిన పంటలో భాగమును ఇచ్చు విధానం అమలులో ఉండెను. బ్రిటీష్ వారు భూమి శిస్తుని పంటలు పండక పోయిన్నపటికి, పంటకు ధర లేనప్పుడు, వరదలు, కరువు వచ్చినప్పుడు కూడ నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించవలసి యుండెను. దీని కొరకు వారు అప్పులను డబ్బు వడ్డికి ఇచ్చువారి వద్ద నుండి వడ్డీకి తీసుకొని ఆస్థి దోపిడికి గురి అయినారు.

తూర్పు ఇండియా కంపెనీ ప్రవేశ పెట్టిన కొత్త భూస్వామ్య విధానము వలన మరి రెండు ముఖ్య సమస్యలు ఏర్పడినవి. భూమి వ్యాపార వస్తువుగా చేయబడినది. భారతదేశములో వ్యవసాయం వాణిజ్యీకరణ చేయబడెను. బ్రిటీష్ పాలనకు ముందు భూమి ప్రైవేటు ఆస్థిగా లేదు. భూమి వస్తువుగా గుర్తించి కొనుగోలుచేయుటకు మరియు అమ్ముటకు లేక నిర్వహణకు గాను స్వాధీనము చేసుకొనుటకు, హక్కుదారుల నుండి తీసుకొనబడినది. భూమికి పన్ను లేక అద్దె చెల్లించని సమయంలో వారి వద్ద నుండి భూమిని స్వాధీనము చేసుకొని ఇతరులకు వేలము (Auction) ద్వారా ఇవ్వబడెను. ఇది కొత్త వర్గం భూస్వాములను ఏర్పరచినది. నగరములలో నివసించుచు భూ ఆదాయమును పొందు అవకాశము ఏర్పరచినది. గ్రామములలో సాంప్రదాయ వ్యవసాయంలో వారి వినియోగం కొరకు మాత్రమే ఉత్పత్తి చేయబడినది. కొత్త భూ విధానములో మార్కెట్‌కు కావలసిన దానిని మాత్రమే ఉత్పత్తి చేసిరి.

భూమిని వస్తువుగాను, వ్యవసాయంను వాణిజ్యీకరణ చేయటం వలన రైతుల జీవన విధానం అభివృద్ధి చెందలేదు. దానికి బదులుగా మానసిక వ్యథను ఏర్పరచి ప్రశాంతతను కోల్పోవునట్లు చేసినది. రైతులు తరువాత కాలంలో సామ్రాజ్యవాదులకు వ్యతిరేకముగా మారినారు.

(ఆ) స్వేచ్ఛా వాణిజ్య విధానము మరియు పారిశ్రామికీకరణ విచ్ఛిన్నం, భారతదేశ హస్తకళాకారులపై వీటి ప్రభావము (Laissers Faire Policy and Industrailization: Impact on Indian Artisans)

ఇంగ్లాండులో ఏర్పడిన పారిశ్రామికీకరణ భారతీయ హస్త కళాకారులపై చెడు ప్రభావమును చూపినది. ఇది భారతదేశంలో పారిశ్రామికీకరణ విచ్ఛిన్నతకు కారణమైనది. ఇది మొదటి ప్రపంచ యుద్ధము ప్రారంభము వరకు కొనసాగినది. బ్రిటీష్ ప్రభుత్వం వ్యాపారము లేక స్వేచ్ఛా వాణిజ్య విధానమును (laissez faire) అనుసరించింది. ప్రత్తి, జనపనార మరియు పట్టు వంటి మూడు వస్తువులను బ్రిటన్‌కు తీసుకువెళ్ళారు. ముడి వస్తువులతో చేసిన ఉత్పత్తులు తిరిగి భారతీయ మార్కెటుకు రవాణా చేయబడినవి. నూతన సాంకేతిక పురోగతితో భారీ ఉత్పత్తిని తక్కువ ధరకే ఉత్పత్తి చేసి భారత మార్కెట్టును వారు నింపివేసిరి. వారి వస్తువులు తక్కువ ధరకే లభించినవి. భారతదేశంలో ఉత్పత్తి చేసిన వస్తువుల ధర ఎక్కువగా ఉండినవి. భారతదేశ చేనేత వస్త్రాల మరియు కళాకారులు తయారుచేసిన ఉత్పత్తుల కంటే బ్రిటీష్‌వారు తయారుచేసిన వస్త్రాలు మరియు ఇతర వస్తువులు తక్కువ ధరగా ఉండినవి. బ్రిటీష్ పారిశ్రామికీకరణకు ముందు భారతదేశములో ఉత్పత్తి చేసిన వస్తువులకు ప్రపంచ దేశాలలో మంచి గిరాకీ ఉండినది. బ్రిటీష్ వారి పారిశ్రామికీకరణతో ఉత్పత్తి చేయటం మొదలుపెట్టిన భారత చేనేత కార్మికులు నూలు తయారు చేయువారు, వడ్రంగి, కమ్మరి మరియు పాదరక్షలు తయారీదారులు వారి ఉపాధిని కోల్పోయిరి. దేశీయ మరియు అంతర్జాతీయ విపణిలో భారతీయ వస్తువులు గిరాకీ కోల్పోయినది. బ్రిటీష్‌వారికి వలస స్రామాజ్యములు ముడి

12th_History_Telugu_Medium_Chapter_1.indd 2 20-04-2022 10:03:58

వస్తువులను ఉత్పత్తి చేసి ఇచ్చుటకు, వారు తాము తయారుచేసిన ఉత్పత్తులను అమ్ముటకు మార్కెట్టుగా ఉపయోగపడినది. బ్రిటీష్‌వారు రైతులను, పారిశ్రామిక పంట నీలిమందు (ఇండిగోను) మరియు ప్రత్తి వంటి వ్యాపార పంటలను పండించమని నిర్భందించిరి. కొన్ని వందల సంవత్సరములు నిలకడగా పండించుట వలన ఆహారమునకు కొరత ఏర్పడినది.



నీలిమందు (ఇండిగో) పండించుట

బ్రిటీష్ వ్యతిరేక విధానానికి ప్రతిస్పందనగా 1859-60 నాటి నీలిమందు విప్లవము ఒకటిగా నిలిచినది. భారత కౌలుదారులు ఇండిగో పంటను పండించమని ఐరోపా వారిచే నిర్భందించ బడిరి. ఇండిగోను దుస్తులకు రంగు వేయుటకు ఉపయోగించెడివారు. దీనికి చాలా ఎక్కువ డిమాండు ఉండినది. రైతులు ముందస్తు రుసుమును తీసుకొని ప్రతికూల ఒప్పందమును నిర్భంద పరిస్థితులలో ఒప్పుకొన వలసి వచ్చినది. ఒకసారి ఒప్పందమును అంగీకరించిన మరియొక మార్గము లేకుండా తన భూమిలో ఇండిగో పంటను మాత్రమే పండించ వలయును. పండించుటకు ఇచ్చు ధనము విపణి (మార్కెట్) ధర కన్న చాలా తక్కువగా ఉండినది. చాల సమయాలలో రైతులు భూమికి చేయు ఖర్చులను కూడా చెల్లించు పరిస్థితులలో లేరు. అధికారులు వారి సమస్యలను పరిష్కరించుదురని ఆశాభావములో యుండిరి. రైతులు చాల వినతి పత్రాలను అధికారులకు పంపి, ప్రశాంతమైన పద్ధతిలో వ్యతిరేకతను తెలిపిరి. వీరి నిర్ణయాలు భాదతో కూడినది. వారు నూతన ఒప్పందములను చేయుటకు తిరస్కరించిరి. రైతుల 1859-60 నాటి ఇండిగో విప్లవము, ఇండిగో ఒప్పందదారులను నిర్భందముగా ఉత్తర బెంగాలు నుండి వెనుకకు వచ్చునట్లు చేసినది.

(ఇ) కరువు మరియు భారతీయులు సముద్రము దాటి బ్రిటీష్ కాలనీలకు వలస వెళ్ళుట (Famines and Emigration of Indians to Overseas British Colonies)

కరువులు (Famines)

భారతదేశములో పారిశ్రామికీకరణ విచ్ఛిన్నం ఫలితంగా చేనేత మరియు హస్త కళాకారుల నిరుద్యోగము రోజురోజుకు పెరుగుతూనే ఉంది.

భారతదేశములో పారిశ్రామికీకరణ ఆరంభంతో, చేనేత మరియు హస్త కళాకారులు ఉపాధిని కోల్పోయినారు. నీటి పారుదల నిర్లక్ష్యం మరియు భూమిపై అధిక పన్నులు, పునరావృత కరువులు రైతుల పాలిట శాపంగా మారాయి. బ్రిటీష్ రాకకు ముందు భారతీయ పాలకులు కరువు కాలంలో పన్నులు ఉపశమనం ఇవ్వడం, ధాన్యం ధరలను నియంత్రించడం మరియు కరువు ప్రభావిత ప్రాంతాల నుండి ఆహార ఎగుమతులను నిషేధించడం ద్వారా ప్రజల ఇబ్బందులను చక్కదిద్దారు. కానీ బ్రిటీష్ వారి పారిశ్రామికీకరణ విధానం

12th_History_Telugu_Medium_Chapter_1.indd 3 20-04-2022 10:03:58

(Laissez Faire) కరువు ప్రాంతాలకు కూడా విస్తరించింది. రాజుల కాలంలో లక్షలాది మంది ఆకలితో మరణించారు. 1770 మరియు 1900 మధ్య ఇరవై ఐదు మిలియన్ల మంది భారతీయులు కరువుతో మరణించారని అంచనా. మద్రాస్ టైమ్స్ సంపాదకుడు విలియం డిగ్బీ 1793–1900 మధ్య జరిగిన ప్రపంచంలోని అన్ని యుద్ధాలలో ఐదు మిలియన్ల మంది మరణించారని, అయితే కేవలం పది సంవత్సరములలో (1891–1900), భారతదేశంలో పంతొమ్మిది మిలియన్ల ప్రజలు కరువుతో మరణించారని వివరించారు.

ప్రజలు ఆకలితో చనిపోతున్నప్పుడు మిలియన్ టన్నుల గోధుమలు బ్రిటన్‌కు ఎగుమతి చేయబడ్డాయి. ఉదాహరణకు 1866 ఒరిస్సా కరువు సమయములో ఒక టన్ను మిలియన్ల మంది ఆకలితో మరణించగా, బ్రిటీష్‌వారు 200 మిలియన్ పౌండ్ల బియ్యాన్ని బ్రిటన్‌కు ఎగుమతి చేశారు. ఒరిస్సా కరువు జాతీయవాద నాయకుడు దాదాభాయ్ నౌరోజీని భారతీయ పేదరికంపై జీవితకాలం పరిశోధనలు ప్రారంభించడానికి ప్రేరేపించింది. వరుసగా రెండు రుతుపవనాల వైఫల్యం 1876–78 మధ్య మద్రాస్ ప్రెసిడెన్సీ (Madras Presidency)లో తీవ్ర కరువును కలిగించింది. వైశ్రాయి లిట్టన్ ఒరిస్సాలో అనుసరించిన విధానాన్నే అనుసరించాడు. మద్రాస్ మాగాణములో 3.5 మిలియన్ల మంది మరణించినట్లు అంచనా వేయబడింది.



మద్రాసు కరువు

ఒప్పంద కార్మికులు (Indentured Labour):

బ్రిటీష్ వలసదేశాలు సిలోన్ (శ్రీలంక), మారిషస్, ఫిజి, మలయా, కరేబియన్ దీవులు మరియు దక్షిణాఫ్రికాలో కాఫీ, టీ మరియు చక్కెర వంటి తోటల పంటలను ప్రవేశపెట్టడానికి అపారమైన కూలీలు (Labour) అవసరమైనది. 1815లో సిలోన్ గవర్నర్, మద్రాస్ గవర్నర్‌కు కాఫీ తోటలలో పనిచేయడానికి 'కూలీలు' కావలయునని ఒక లేఖను పంపెను. మద్రాసు గవర్నర్ ఈ లేఖను తంజావూరు కలెక్టర్‌కు పంపారు. ప్రజలు వారి మాతృభూమితో విడదీయరాని అనుబంధాన్ని కలిగి యున్నారని, వారికి ప్రోత్సాహాన్ని అందించకపోతే వారు తమ సొంతభూమిని వదలి వెళ్లడం అంత సులభం కాదని నివేదించారు. అయితే (1833–1843) మధ్య వచ్చిన రెండు కరువులు ప్రజలను ప్రభుత్వ ప్రోత్సాహం లేకుండానే సిలోన్‌లో కూలీలుగా కాఫీ మరియు తేయాకు తోటలలో పనిచేయుటకు ఒప్పంద కార్మిక వ్యవస్థను సమకూర్చుటకు తోడ్పడింది. 1843లో బ్రిటీష్ ఇండియాలో బానిసత్వాన్ని రద్దు చేయడం కూడా సామ్రాజ్య కాలనీలకు వలస వెళ్ళే ప్రక్రియలను సులభతరం చేసింది. 1837లో సిలోన్ కాఫీ ఎస్టేట్‌లో పనిచేస్తున్న వలస వచ్చిన తమిళ కూలీల సంఖ్య 30,000గా అంచగా వేయబడింది. పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందింది మరియు తమిళ కూలీలకు డిమాండు పెరిగింది. ఇది 1846 నాటికి 80,000గా, 1855 నాటికి 128,000 మందిగా మారింది. 1877వ సంవత్సరం, కరువు సంవత్సరం కావటం వలన సిలోన్‌లో తమిళ కూలీల సంఖ్య 3,80,000 అయినది.

చాలామంది భారతీయులు సిలోన్‌తోపాటు, మారిషస్, స్ట్రెయిట్స్ సెటిల్మెంట్స్, కరేబియన్ దీవులు, ట్రినిడాడ్, ఫిజి మరియు దక్షిణాఫ్రికా వంటి ఇతర బ్రిటీష్ కాలనీలకు ఒప్పంద కార్మికులుగా వలస వెళ్లాలని నిర్ణయించుకున్నారు.

12th_History_Telugu_Medium_Chapter_1.indd 4 20-04-2022 10:04:01

1843లో 30,218 మంది పురుషులు మరియు 4,307 మంది మహిళలు మారిషస్‌లో ఒప్పంద కార్మికులుగా ప్రవేశించినట్లు అధికారికంగా నివేదించబడింది. శతాబ్దం చివరినాటికి 5,00,000 మంది కార్మికులు భారతదేశం నుండి మారిషస్‌కు వెళ్లారు.



ఒప్పంద కూలీలు

ఒప్పంద కూలీలు (Indentured Labour): ఈ ఒప్పంద విధానం (ఒప్పంద కూలీలు) ప్రకారం, కూలీలు ఐదేళ్ల కాలానికి నియమించారు. ఐదేళ్ల తరువాత వారు తమ స్వదేశానికి తిరిగి రావచ్చు. చాలామంది పేద రైతులు మరియు నేత కార్మికులు కొంత డబ్బు సంపాదించాలని ఆశతో వెళ్ళారు. ఇది బానిస శ్రమ కంటే ఘోరంగా మారింది. వలసరాజ్యాలు (colonical states) ఏజెంట్లను భూమిలేని కార్మికులను మోసగించడానికి లేదా అపహరించడానికి అనుమతించింది. సుదీర్ఘ సముద్ర యాత్రలలో కూలీలు తీవ్రంగా నష్టపోయారు. చాలా మంది మార్గమధ్యంలో మరణించారు. 1856-57లో కలకత్తా నుండి ట్రినిడాడ్‌కు బయలుదేరిన ఓడలో ఒప్పంద కార్మికుల మరణాల శాతం ఈ క్రింది విధంగా ఉంది. మొత్తం పురుషులలో 12.3%, ఆడవారిలో 18.5%, బాలురు 28%, బాలికలు 36% మరియు 55% శిశువులు మరణించిరి.

1.2 పాశ్చాత్య విద్య మరియు దాని ప్రభావం (Western Education and it's Impact)

(అ) బ్రిటీష్ ఇండియాకు పూర్వము విద్య (Education in Pre-British India)

వలస రాజ్యాలకు పూర్వం భారతదేశములో విద్య, మత మరియు కుల విభజన ద్వారా వర్గీకరించబడింది. హిందువులలో బ్రాహ్మణులకు ఉన్నత మతపరమైన తాత్విక జ్ఞానాన్ని పొందే ప్రత్యేక హక్కు ఉంది. వారు విద్యా వ్యవస్థలో ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ (Monopolished) పూజారులుగాను, ఉపాధ్యాయులుగాను యుండిరి. వారు విద్యాలయాలు, చతుస్పతిస్ వంటి ప్రత్యేక సంస్థలలో చదువుకునేవారు. బోధనా మాధ్యమం సంస్కృతం. దీనిని పవిత్రభాషగా పరిగణించారు. సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యంగా వాస్తు శిల్పం, లోహశాస్త్రం మొదలైన వాటికి సంబంధించి వంశపారంపర్యంగా ఆచరించబడింది. ఇది ఆవిష్కరణ (Innovation) ద్వారా ఆచరణలోనికి వచ్చింది. ఈ వ్యవస్థలోని లోపం ఏమిటంటే మహిళలు, తక్కువ కులాలు మరియు ఇతర తక్కువ వర్గ ప్రజలు విద్యను పొందకుండా నిరోధించారు. కంఠస్త పఠనమునకు ప్రాధాన్యత ఇవ్వడం ఆవిష్కరణకు మరో అడ్డంకిగా యుండెను.

(ఆ) వలసరాజ్యాల యొక్క సహకారం (Contribution of Colonical State) మేకాలే విద్యా విధానం (Macaulay System of Education)

వలస ప్రభుత్వం భారతదేశంలో ఆధునిక విద్యను విస్తరించి సహాయం చేయటానికి మరియు భారతీయులను విద్యావంతులుగా చేసి సాధికారత (Empowering) సాధించుటకు భిన్న కారణములు కలవు. ఒక పెద్ద కాలనీ భారతదేశాన్ని నిర్వహించడానికి, బ్రిటీష్ వారి కోసం

12th_History_Telugu_Medium_Chapter_1.indd 5 20-04-2022 10:04:01

పనిచేయడానికి పెద్ద సంఖ్యలో సిబ్బంది అవసరం ఏర్పడింది. బ్రిటను నుండి బ్రిటీష్ వారు ఇంత పెద్ద సంఖ్యలో అవసరమైన విద్యావంతులను తీసుకొని రావటం అసాధ్యం. ఈ లక్ష్యంతో 1835లో కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదించిన ఆంగ్ల విద్యా చట్టం T.B.మెకాలే భారతదేశంలో ప్రవేశపెట్టుటకు అవకాశం కల్పించగా ఈ విద్యా విధానాన్ని రూపొందించారు. పర్యవసానంగా భారతదేశంలో నూతనముగా పాఠశాలలు, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు ప్రారంభించబడి ఆంగ్ల మరియు ఆధునిక విద్యను అందించింది. 1857లో బొంబాయి, మద్రాసు మరియు కలకత్తా విశ్వ విద్యాలయాలు స్థాపించబడెను. విద్యావంతులైన భారతీయులలో ఒక విభాగం బ్రిటీష్ వారికి విధేయత చూపిస్తారని మరియు బ్రిటీష్ రాజ్యంకు మూలస్తంభాలుగా నిలబడుతారని అంచనా వేసింది.

బ్రిటీష్ వారు తమ సొంత ప్రయోజనాల కోసం విద్యావంతులైన మధ్యతరగతి భారతీయులను సృష్టించారు. వారిని బాబు తరగతి అని పిలిచారు. ఏదేమైనా ఆ తరగతి భారతదేశం యొక్క ప్రగతిశీల మేధావులుగా మారింది మరియు దేశ విముక్తి కోసం ప్రజలను సమీకరిచడంలో ప్రముఖ పాత్ర పోషించింది.



T.B. మెకాలే

T.B.మెకాలే 1834 నుండి 1838 వరకు గవర్నర్ జనరల్ కౌన్సిల్‌లో మొదటి చట్ట సభ్యుడుగా పనిచేసెను. మెకాలే భారతదేశానికి రాకముందు 1823లో విద్య కొరకు ప్రజా బోధన శాఖ (Public Instrution) ఏర్పడింది. తూర్పు ఇండియా కంపెనీకి విద్య మరియు మాధ్యమం గురించి మార్గనిర్దేశం చేసి సూచనలు తెలుపుటకు బాధ్యత వహించెను. ఈ కమిటీ రెండు వర్గాలుగా విడిపోయింది. ఓరియంటలిస్ట్ గ్రూపు స్థానిక భాషలో విద్యను సమర్థించింది. ఆంగ్లవాదులు పాశ్చాత్య విద్యను ఆంగ్లాన్ని సమర్థించారు.

మెకాలే ఆంగ్లవాదులు (Anglicises) పక్షాన ఉన్నాడు. 1835లో తన ప్రసిద్ధ 'మినిట్ ఆన్ ఇండియన్ ఎడ్యుకేషన్'లో భారత విద్యకు సంబంధించిన సూచనలు చేసెను. పాశ్చాత్య విద్యను ఆంగ్లభాషలో అభ్యసించుటకు సమర్థించెను. ఆంగ్లవాదులకు మద్దతు ఇవ్వడం వెనుక అతని ఉద్దేశ్యం ఏమిటంటే "రక్తం మరియు రంగులో భారతీయుడుగా ఉండాలి కానీ రుచిలో, అభిప్రాయంలో నైతికతలో మరియు తెలివితేటలలో ఆంగ్లేయుడుగా ఉండాలి"



మద్రాసు విశ్వవిద్యాలయం

(ఇ) విద్యావంతులైన మధ్యతరగతివారి పాత్ర (Role of Education of Middle Class)

ఆర్థిక మరియు పరిపాలన మార్పులు ఒక వైపు, పాశ్చాత్య విద్యాభివృద్ధి మరియొక వైపు కొత్త సామాజిక తరగతుల ఏర్పడుటకు అవకాశం ఇచ్చాయి. ఈ సామాజిక తరగతుల నుండి ఆధునిక భారతీయ మేధావులు ఉద్భవించారు. బ్రిటీష్ రాజ్ సృష్టించిన నూతన సామాజిక వర్గాలు (నియో సోషల్ క్లాసులు) ఇందులో భారతీయ వాణిజ్యవర్గాలు, భూస్వాములు, ధనము ఋణము

12th_History_Telugu_Medium_Chapter_1.indd 6 20-04-2022 10:04:01

ఇచ్చువారు. ఇంపీరియల్ సబార్డినేట్ సేవల్లో పనిచేస్తున్న ఆంగ్ల విద్యావంతులైన భారతీయులు, న్యాయవాదులు మరియు వైద్యులు మొదట్లో వలసరాజ్యాల పరిపాలన పట్ల సానుకూల విధానాన్ని అనుసరించారు. ఏదేమైనా, స్వతంత్ర భారతదేశంలో మాత్రమే వారి ప్రయోజనాలు మెరుగ్గా పనిచేస్తాయని వారు గ్రహించారు. ప్రజలలో దేశభక్తిని పెంపొందించడంలో ఈ సామాజిక వర్గాల ప్రజలు ప్రముఖ పాత్ర పోషించడం ప్రారంభించారు. ఈ తరగతుల వివేకం వారి మనోభావాలు జాతీయ స్థాయిలో భారతజాతీయ కాంగ్రెస్ స్థాపనకు ముందు ఉండిన చాలా సంఘాలలో చూడవచ్చును.

రాజారామ్ మోహన్‌రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, స్వామి వివేకానంద, అరబిందో ఘోష్, గోపాలకృష్ణ గోఖలే, దాదాభాయ్ నౌరోజీ, ఫిరోజ్ షా మెహతా, సురేంద్రనాథ్ బెనర్జీ మరియు ఆధునిక భారతీయ మేధావులకు చెందినవారు భారత మత, మరియు రాజకీయ ఉద్యమాలలో నాయకత్వం వహించారు. విద్యావంతులైన భారతీయులు జాన్ లాక్, జేమ్స్ స్టువర్ట్ మిల్, మాజిని, గరిబాల్డి, రూసో, థామస్ పైన్, మార్క్స్ మరియు ఇతర పాశ్చాత్య మేధావులచే వెలుబుచ్చబడిన జాతీయవాదం, ప్రజాస్వామ్యం, సమాజవాదం మొదలైన ఆలోచనలను బహిర్గతం చేశారు. పత్రిక స్వేచ్ఛ, వాక్ స్వేచ్ఛ, సంఘములను ఏర్పాటు చేయు స్వేచ్ఛ అనే ఈ మూడు స్వాభావిక హక్కులను యూరోపియన్ సహచరులు వారి హృదయానికి హత్తుకొనియుండిరి. విద్యావంతులైన భారతీయులు కూడా వీటిని పొందవలయునని ఆశపడిరి. అనుసరించవలయునని భావించిరి. కొన్ని సంఘాలు ఏర్పాటు చేయబడెను. అక్కడ ప్రజలు ఒకరికొకరు కలుసుకొని వారిని బాధించు విషయాలను గురించి చర్చించిరి. రవాణా వ్యవస్థ వేగంగా విస్తరించడం మరియు భారతదేశం అంతటా తంతి, తపాల, తీగలులేని సేవలు ఏర్పడుట వలన జాతీయస్థాయిలో ఇది సాధ్యమైనది.

(ఈ) మిషనరీల సహకారం (Contribution of Missionaries)

భారతీయులలో ఆధునిక విద్యను అందించే తొలి ప్రయత్నాల్లో ఒకటిగా క్రైస్తవ మిషనరీల ద్వారా చేపట్టారు. మతమార్పిడి నుండి ప్రేరణ పొందిన వారు హిందువులలో ప్రబలంగా ఉన్న బహు దేవతారాధన మరియు కుల అసమానతలపై దాడి చేశారు. క్రైస్తవ మతాన్ని బోధించడానికి మిషనరీలు అనుసరించిన పద్ధతుల్లో ఒకటి ఆధునిక లౌకిక విద్య, సాంప్రదాయ విద్యావ్యవస్థలో అభ్యసన అవకాశాలు నిరాకరించబడిన నిరుపేద మరియు అట్టడుగు వర్గాలకు విద్యను పొందుటకు వారు అవకాశాలను కల్పించారు. అయితే చాలా తక్కువ భాగం మాత్రమే క్రైస్తవ మతంలోకి మార్చబడిరి. కానీ క్రైస్తవ మతం విసిరిన సవాలు వివిధ సామాజిక మరియు మత సంస్కరణ ఉద్యమాలకు దారితీసింది.



మిషన్ పాఠశాల

1.3 సామాజిక మరియు మత సంస్కరణలు (Social and Religional Reforms)

ఏదైనా రాజకీయ కార్యక్రమాలలో ప్రజలను చేర్చుకునే ముందు సమాజాన్ని సంస్కరించాల్సిన అవసరాన్ని ఆంగ్ల విద్యావంతులైన మేధావులు భావించారు. పంతొమ్మిదవ శతాబ్దపు సంస్కరణ ఉద్యమాలకు ఈవిధంగా వర్గీకరించబడ్డాయి. (1) రాజారామ్ మోహన్‌రాయ్ స్థాపించిన బ్రహ్మసమాజం, డాక్టర్ ఆత్మరామ్ పాండురంగ్ స్థాపించిన ప్రార్థనా సమాజం మరియు సయ్యద్ అహ్మద్ ఖాన్ నాయకత్వంలోని అలీఘర్

12th_History_Telugu_Medium_Chapter_1.indd 7 20-04-2022 10:04:01

ఉద్యమం వంటి సంస్కరణ వాద ఉద్యమాలు. (2) ఆర్యసమాజం, రామకృష్ణ మిషన్ మరియు దియోబంద్ ఉద్యమం వంటి పునర్జీవన ఉద్యమాలు. (3) పూణేలో జ్యోతిబాపులే, కేరళలోని నారాయణ గురు మరియు అయ్యంకాళి మరియు తమిళనాడులో రామలింగ అడిగల్, వైకుంఠ స్వామిగళ్ తరువాత అయోతీదాసర్ నేతృత్వంలో సామాజిక ఉద్యమాలు జరిగాయి. ఈ సంస్కర్తలందరి గురించి మరియు వారి సేవల గురించి సమగ్రంగా 11వ తరగతిలో అధ్యయనం చేసారు.

పంతొమ్మిదవ శతాబ్దపు సంస్కర్తలు మతం ఆధారిత పాశ్చాత్య జ్ఞానోదయం విసిరిన సవాలుకు ప్రతిస్పందించారు. ఈ సంస్కరణల పునరాలోచన ఫలితంగా భారత జాతీయ చైతన్యం ఉద్భవించింది. బ్రహ్మసమాజంను 1828లో రాజారామ్ మోహన్ రాయ్ స్థాపించారు. తరువాత ఇతర సామాజిక – సాంస్కృతిక సంస్థలు ప్రార్థన సమాజం (1867), ఆర్య సమాజం (1875) స్థాపించబడ్డాయి. రాజా రామమోహన్ రాయ్ చొరవను కేశవ్ చంద్రసేన్ మరియు ఈశ్వరచంద్ర విద్యాసాగర్ వంటి సంస్కర్తలు అనుసరించారు. సతీసహగమనం, బాల్యవివాహం రద్దు మరియు వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించడం సంస్కర్తల ముఖ్య ఆశయములుగా మారినది. అలిఘర్ ఉద్యమం ముస్లింలలో ఇలాంటి పాత్ర పోషించింది. నెమ్మదిగా బ్రిటీష్ ఇండియాలోని వివిధ ప్రాంతాలలో ప్రజల మనోవేదనలను పరిష్కరించడానికి రాజకీయ స్వభావం గల సంస్థలు మరియు సంఘాలు వచ్చాయి.

1.4 జాతీయవాదం పురోగతికి ఇతర నిర్ణయాత్మక అంశాలు (Other Decisive Factors for the Rise of Nationalism)

(అ) 1857 జ్ఞాపకాలు (Memories of 1857)

భారతీయ జాతీయ ఉద్యమం 1857 తిరుగుబాటు నుండి పుట్టింది. తిరుగుబాటును అణచివేసిన తరువాత బ్రిటీష్ సైన్యం చేసిన దౌర్జన్యాలు 'ప్రతీకారం తీర్చుకోకుండానే' మిగిలి ఉండెను. సైన్య చట్టాలు సంప్రదాయములను కూడా పాటించలేదు. సైనిక కోర్టులలో కూర్చున్న విచారణ అధికారులు తమ ఖైదీలు నేరం చేసిన వారా లేదా అమాయకులైన వారా అని కాకుండా ఉరితీయడం నిశ్చయం అని తెలిపిరి. ఈ విధమైన విచక్షణారహిత ప్రతీకారానికి వ్యతిరేకంగా ఎవరైనా గొంతు ఎత్తడానికి ధైర్యం చేస్తే, కోపంతో ఉన్న సహచరులు అతనిని అణచివేశారు. అపహాస్యంగా ఈ విచారణను చేసిన తరువాత మరణశిక్ష విధించబడిన వ్యక్తులను ఉరిశిక్షకు ముందు సైనికులు తరచూ హింసించేవారు. అయితే అధికారులు ఆమోదయోగ్యంగా చూశారు. 1857 జూన్–సెప్టెంబరులో బ్రిటీష్ ముట్టడి గురించి బొంబాయి ప్రెసిడెన్సీ గవర్నర్ ఎల్ఫిన్‌స్టోన్ భవిష్యత్ వైశ్రాయి (1864) సర్ జాన్ లారెన్స్‌కు రాసిన విషయాన్ని గుర్తుచేసుకోవాలి. స్నేహితుడు లేదా శత్రువు అనే తేడా లేకుండా మొత్తం ప్రతీకారం తీర్చుకుంటున్నారు. దోపిడికి సంబంధించి మేము నిజంగానే నాదిర్‌షాను అధిగమించాము.

(ఆ) జాతి వివక్ష (Racial Dicrimination)

ఆంగ్లేయులు జాతి వివక్ష విధానాన్ని అనుసరించారు. భారతీయులను ఉన్నత అధికారిక పదవుల నుండి క్రమపద్ధతిలో మినహాయించడం భారతీయ వ్యతిరేక విధాన చర్యగా భావించబడింది. ఫలితంగా భారత ఉన్నత వర్గాల అసంతృప్తి బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటుకు దారితీసింది. సివిల్ సర్వీస్ పరీక్షలు ప్రవేశ పెట్టినప్పుడు వయోపరిమితిని ఇరవై ఒకటిగా నిర్ణయించారు. భారతీయులు ఈ పరీక్షలకు సిద్ధం అవుతున్నప్పుడు, భారతీయులను సివిల్ సర్వీసుల్లోకి ప్రవేశించకుండా నిరోధించే ఉద్దేశ్యంతో వయోపరిమితిని పంతొమ్మిదికి తగ్గించారు. అదే విధంగా ఇంగ్లాండులో నిర్వహించేటప్పుడు ఒకేసారి భారత విద్యావంతులైన మధ్యతరగతి అభ్యర్థనలు

12th_History_Telugu_Medium_Chapter_1.indd 8 20-04-2022 10:04:01

ఉన్నప్పటికీ, ఇంపీరియల్ (బ్రిటీష్) ప్రభుత్వం ఈ అభ్యర్థనను అంగీకరించడానికి నిరాకరించింది.

(ఇ) భారతీయులపై అణచివేత మరియు దోపిడి చర్యలు (Repressive as well as Exploitative Measures against Indians)

ప్రభుత్వానికి వ్యతిరేకముగా ఆగ్రహమును కల్గించు ప్రయత్నాలను చేయువారికి అణచివేయుటకు భారతీయ శిక్షాస్మృతి (1870)లోని సెక్షన్ 124ఎ ని ఏర్పరచిరి. పత్రికలను సెన్సార్ చేసిన ప్రాంతీయ భాషా చట్టము (1878) (Vernacular Press Act) నిరసనను రేకెత్తించాయి. ఇంగ్లాండు నుండి దిగుమతి చేసుకున్న ప్రత్తి వస్త్రముల తయారీదారులపై కస్టమ్ సుంకం రద్దు చేయడం మరియు భారతదేశంలో తయారైన నూలు దుస్తులపై ఎక్సైజ్ సుంకం విధించడం దేశవ్యాప్తంగా అసంతృప్తిని సృష్టించింది. రిప్పన్ వైశ్రాయిగానున్న సమయంలో యూరోపియన్లను విచారించుటకు ఇల్బర్ట్ బిల్లు ద్వారా భారత న్యాయమూర్తులకు అధికారం లభించింది. కానీ యూరోపియన్ల నుండి ప్రతిఘటన నేపథ్యంలో యూరోపియన్ ప్రయోజనాలకు అనుగుణంగా బిల్లు సవరించబడింది.

(ఈ) పత్రికల పాత్ర (Role of Press)

భారతదేశంలో అచ్చుయంత్రం పరిచయం గొప్ప ప్రాధాన్యతను సంతరించుకొన్న సంఘటనగా చెప్పవచ్చును. స్వపరిపాలన, ప్రజాస్వామ్యం, పౌరహక్కులు మరియు పారిశ్రామికీకరణ వంటి ఆధునిక ఆలోచలు ప్రజలలో వ్యాప్తి చెందెను. పత్రికలు రాజకీయాలకు విమర్శకులుగా మారాయి. ఇవి దేశాన్ని ప్రభావితం చేసే అనేక సమస్యలపై ప్రజలను ఉద్దేశించి ప్రచురించాయి.

రాజారామ మోహన్‌రాయ్ బెంగాల్ భాషలో స్థాపించిన సంబంధ్ కౌముది (1821) పర్షియా భాషలో ప్రారంభించిన మీరట్-ఉల్-అక్బర్ (1822) ప్రజలను చైతన్య పరుచుటలో ప్రముఖపాత్రను పోషించినవి. తరువాత ప్రజాభిప్రాయాన్ని తెలుపుటకు అనేక జాతీయవాద మరియు స్థానిక వార్తాపత్రికలు ప్రారంభించబడ్డాయి. ఇవి జాతీయవాద చైతన్యాన్ని పెంపొందించడంలో గొప్ప పాత్ర పోషించాయి. వాటిలో అమృత్ బజార్ పత్రిక, ది బాంబే క్రానికల్, దిట్రిబ్యూన్, ది ఇండియన్ మిర్రర్, ది హిందూ మరియు స్వదేశమిత్రన్ ప్రముఖంగా ఉన్నాయి.

(ఉ) పూర్వ భారత వైభవమును ఏర్పరచుట (Invoking Indian Glorious Past)

విలియం జోన్స్, చార్లెస్ విల్కిన్స్ మరియు మాక్స్ ముల్లెర్ వంటి ఓరియంటలిస్టులు సంస్కృతం, పర్షియన్ సాహిత్య గ్రంథాలను అన్వేషించి ఆంగ్లంలోకి అనువదించారు. వాటిని అందరికి అందుబాటులో ఉంచారు. భారతీయ సంప్రదాయాలు మరియు మేధావుల గొప్పతనాన్ని ప్రభావితం చేసిన, ప్రారంభ జాతీయవాదులు చాలా మంది భారతదేశం యొక్క ప్రాచీన వైభవాన్ని పునరుద్ధరించాలని తీవ్రంగా విజ్ఞప్తి చేశారు. అరబిందో ఘోష్ ఇలా వ్రాశాడు. "జాతీయవాదం యొక్క లక్ష్యం, మన దృష్టిలో, భారతీయ ఆలోచన, భారతీయశక్తి, భారతీయ గొప్పతనాన్ని తిరిగి పొందడం ప్రపంచాన్ని కలవర పెట్టే సమస్యలను భారతీయ మనస్సుతో మరియు భారతీయ దృక్కోణంతో పరిష్కరించడం."

1.5 భారతీయ సంఘాల ఆవిర్భావం (Birth of Indian Association)

(అ) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ (Madras Native Association)

1852 ఫిబ్రవరి 26న మద్రాస్ నేటివ్ అసోసియేషన్ (MNA) అను సంఘము ఏర్పాటు చేయబడెను. ప్రజలను ఐక్యం చేసి



గాజుల లక్ష్మీనరసు

12th_History_Telugu_Medium_Chapter_1.indd 9 20-04-2022 10:04:01

కంపెనీకి (బ్రిటీష్‌వారికి) వ్యతిరేకముగా సమస్యలపై ఫిర్యాదులను చేసే మొదటి ప్రయత్నాలలో ఇది ఒకటి. మద్రాసు మాగాణం యొక్క భూస్వామ్య మరియు వ్యాపార వర్గాలు, తమ ఆదాయ, విద్య మరియు న్యాయ రంగాలలో కంపెనీ పరిపాలనకు వ్యతిరేకంగా తమ కోర్కెలపై నివేదన చేశారు. మద్రాసు నేటివ్ అసోసియేషన్ (MNA) స్థాపించుటకు స్ఫూర్తినిచ్చినవారు మద్రాసు నగరంలో ప్రముఖ వ్యాపారవేత్త గాజుల లక్ష్మీనరసుగారు.

1853లో శాసనము ఆమోదించడానికి ముందు భారతదేశంలో తూర్పు ఇండియా కంపెనీ పాలన గురించి చర్చిస్తున్నప్పుడు (MNA) అసోసియేషన్ తన మనోవేదనలను బ్రిటీష్ పార్లమెంటు ముందు సమర్పించింది. 1852 డిసెంబర్‌లో సమర్పించిన వినతిపత్రంలో రైత్వారి మరియు జమీందారీ వ్యవస్థలు వ్యవసాయ వర్గమును అణిచివేయుటను ఎత్తి చూపారు. జమీందార్లు మరియు కంపెనీ అధికారుల జోక్యం నుండి రైతులను విడిపించడానికి పురాతన గ్రామ వ్యవస్థ పునరుజ్జీవనాన్ని కోరింది. వినతిపత్రంలో సంక్లిష్టంగా అసంపూర్ణమైన న్యాయవ్యవస్థ గురించి ఫిర్యాదు చేసింది. స్థానిక భాషలలో వారి న్యాయ పరిజ్ఞానం మరియు సామర్థ్యాన్ని అంచనా వేయకుండా న్యాయమూర్తుల నియామకం చేసిందని అది సూచించింది. గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ పద్ధతి క్రింద మిషనరీ పాఠశాలలకు రాష్ట్ర నిధులను మళ్లించడం కూడా పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేసింది.

మద్రాస్ నేటివ్ అసోసియేషన్ (MNA) పిటిషన్‌ను మార్చి 1853లో పార్లమెంటులో చర్చించారు. ఇండియన్ రిఫార్మ్ సొసైటి ఛైర్మన్ హెచ్.డి. సేమౌర్ 1853 అక్టోబర్‌లో మద్రాస్‌కు వచ్చారు. గుంటూరు, కడలూరు, తిరుచ్చిరాపల్లి, సేలం, తిరునెల్వేలి వంటి ప్రదేశాలను ఆయన సందర్శించారు. ఏదేమైనా, 1853 యొక్క చార్టర్ చట్టం బ్రిటీష్ తూర్పు ఇండియా కంపెనీకి భారతదేశంలో తన పాలనను కొనసాగించడానికి అనుమతించినందున, భారతదేశంలోని బ్రిటీష్ భూభాగాలను చక్రవర్తి (Crown) యొక్క ప్రత్యక్ష నియంత్రణకు బదిలీ చేయడానికి ఒక ఆందోళనను నిర్వహించింది. భారతదేశంలోని కంపెనీ పాలనను రద్దు చేయమని విజ్ఞప్తి చేస్తూ పద్నాలుగు వేల మంది సంతకం చేసిన ఎం ఎన్ ఎ తన రెండవ వినతి పత్రము బ్రిటీష్ పార్లమెంటుకు పంపింది.

MNA జీవితకాలం తక్కువ. లక్ష్మీనరసు 1866లో మరణించారు. 1881 నాటికి ఈ సంఘము ఉనికిలో లేదు. సంస్కరణల పరంగా ఎం ఎన్ ఎ పెద్దగా సాధించకపోయినా, భారతీయ అభిప్రాయాన్ని వ్యక్తీకరించడానికి వ్యవస్థీకృత ప్రయత్నానికి ఇది నాంది పలికింది. MNA తన జీవితకాలంలో మద్రాస్ ప్రెసిడెన్సీ యొక్క సరిహద్దుల లోపల పనిచేసింది. తన వినతి పత్రముల ద్వారా లేవనెత్తిన మనోవేదనలు మరియు అది ప్రారంభించిన ఆందోళనలు ఉన్నత వర్గాల కోణం నుండి, ముఖ్యంగా మద్రాస్ మాగాణములోని భూ యజమానుల నుండి నడిపించినవి. దీనిలోని లోపము ఏమనగా సమాజంలోని ప్రతి వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక జాతీయ రాజకీయ సంస్థ కాకపోవడం. జాతీయస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించుటకు, కాలనీ ఆధిపత్యానికి వ్యతిరేకముగా పోరాడు సంఘముగా లేకపోయినది. దీనిని తరువాత భారత జాతీయ కాంగ్రెసు పూర్తి చేసినది.

(ఆ) మద్రాసు మహాజన సభ (MMS)

మద్రాసు నేటివ్ అసోసియేషన్ పనిచేయని తరువాత మద్రాసు మాగాణములో అటువంటి ప్రజా సంస్థ లేదు. చాలామంది విద్యావంతులైన భారతీయులు ఈ పరిస్థితిని నిరాశతో చూస్తుండటంతో, ఒక రాజకీయ సంస్థ యొక్క ఆవశ్యకత ఏర్పడినది. మే 1884లో మద్రాసు మహాజన సభ స్థాపించిరి. 16 మే 1884న జరిగిన

12th_History_Telugu_Medium_Chapter_1.indd 10 20-04-2022 10:04:01

ప్రారంభ సమావేశంలో జి. సుబ్రమణ్యం, వీర రాఘవాచారి, ఆనందాచార్యులు, రంగయ్య, బాలాజీరావు మరియు సేలం రామస్వామి పాల్గొనిరి. భారత జాతీయ కాంగ్రెస్ ప్రారంభించడంతో, మద్రాసు మహాజన సభ రెండవ ప్రాంతీయ సభ జరిగిన తరువాత ఈ మహాజన సభ సభ్యులు బొంబాయిలో జరిగిన భారత జాతీయ కాంగ్రెసు (INC) లో పాల్గొనిరి. తరువాత నాయకులు INC తో MMS విలీనం చేశారు.

(ఇ) భారత జాతీయ కాంగ్రెసు (Indian National Congress)



A.O. హ్యూమ్

వలస పాలనకు వ్యతిరేకంగా సమస్యలు మరియు మనోవేదన నివేదించడం కోసం పోరాడు రాజకీయ వ్యవస్థ ఏర్పాటు చేయాలనే ఆలోచన శూన్యంలో ఉద్భవించలేదు. 1875 – 1885 మధ్య ఆంగ్లేయులకు వ్యతిరేకంగా చాల పోరాటములు జరిగినవి. 1875లో భారతీయ వస్త్ర పరిశ్రమ, ప్రత్తి దిగుమతిపై దిగుమతి సుంకాన్ని విధించాలని కోరింది. 1877లో ప్రభుత్వ ఉద్యోగాలు భారతీయులకు చేయాలన్న కోరిక గట్టిగా వినిపించాయి. 1878 నాటికి ప్రాంతీయ భాషా పత్రికా (Varnacular Press Act)చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు జరిగాయి. 1883లో, ఇల్బర్ట్ బిల్లుకు అనుకూలంగా ఆందోళన జరిగింది.

కానీ ఈ ఆందోళనలు, నిరసనలు చాలా అరుదుగా మరియు సమన్వయంలో జరగలేదు. జాతీయ రాజకీయ సంస్థ ఏర్పడితే తప్ప ఈ నిరసనలు విధాన రూపకర్తలపై ప్రభావం చూపదని బలమైన అవగాహన ఉండెను. ఈ సాక్షాత్కారం నుండి భారత జాతీయ కాంగ్రెస్ పుట్టింది. భారతదేశం ఒక దేశంగా భావించడం సంస్థ పేరిట ప్రతిబింబిస్తుంది. ఇది జాతీయవాదం అనే భావనను కూడా ప్రవేశపెట్టింది.



W.C బెనర్జీ

డిసెంబర్ 1884లో, మద్రాసులో జరిగిన దివ్యజ్ఞాన సమాజము (థియోసాఫికల్ సొసైటి) సమావేశానికి పదవీ విరమణ పొందిన ఆంగ్ల ఐపిఎస్ అధికారి అలన్ ఆక్టేవియన్ హ్యూమ్ అధ్యక్షత వహించారు. అఖిల భారత ప్రాతిపదికన పనిచేసే రాజకీయ సంస్థ ఏర్పాటు గురించి చర్చించబడింది. ఈ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పాటు ఆలోచన ఉద్భవించింది. 1885 డిసెంబర్ 28న బొంబాయిలో భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పడింది. A.O. హ్యూమ్ కాకుండా మరొక ముఖ్యమైన వ్యస్థాపక సభ్యుడు W.C బెనర్జీ మొదటి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

కోరికల వినతి పత్రాలను ఇవ్వడం, మెమోరాండం పంపడం వంటి కార్యకలాపాలు మాత్రమే కాంగ్రెసు చేసినప్పటికి ప్రారంభం నుండి సమాజంలోని ప్రతి వర్గాన్ని దాని పరిధిలోకి తీసుకురావడానికి భారత జాతీయ కాంగ్రెసు వ్యవస్థాపకులు పనిచేశారు. భారతదేశంను ఒకే దేశముగా ఐక్యపరచడం INC యొక్క ప్రధాన కార్యకలాపాలలో ఒకటిగా యుండెను. భారతీయులు తమను తాము ఒక దేశ సభ్యులుగా చూస్తేనే వలస పాలనకు వ్యతిరేకంగా పోరాటం విజయవంతమవుతుందని వారికి నమ్మకం కలిగింది. దీనిని సాధించడానికి, దేశంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించబడుతున్న అన్ని ఉద్యమాలకు INC ఒక సాధారణ రాజకీయ వేదికగా పనిచేసింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రాజకీయ కార్యకర్తలు తమ రాజకీయ కార్యకలాపాలను తన బ్యానర్‌లో సేకరించి నిర్వహించే స్థలాన్ని INC అందించింది. వంద కంటే తక్కువ సభ్యులతో ఈ సంస్థ చిన్నది అయినప్పటికీ, భారతదేశంలోని అన్ని ప్రాంతాల నుండి ప్రాతినిధ్యంతో అఖిల భారత పాత్రను కలిగి ఉంది. ఇది అఖిల భారత ప్రాతిపదికన ప్రజలను సమీకరించడానికి నాంది పలికింది.

12th_History_Telugu_Medium_Chapter_1.indd 11 20-04-2022 10:04:01



12th_History_Telugu_Medium_Chapter_1.indd 12 20-04-2022 10:04:02

భారత జాతీయ కాంగ్రెసు యొక్క ప్రధాన లక్ష్యాలు (Objectives) మరియు కోరికలు (Demands)

రాజ్యాంగపరమైన

ప్రభుత్వంలో చేరడానికి అవకాశం ఇవ్వవలయునను కోరిక ప్రధానమైనది. ఇది ప్రభుత్వంలో భారత్ ప్రాతినిధ్యం వహించాలని డిమాండ్ చేసింది.

ఆర్థికము

వ్యవసాయదారుల సమస్యలలో అధిక భూమి శిస్తు ఒకటి. భూమి పన్నును తగ్గించ వలయునని, జమీందారుల నుండి రైతులను రక్షించాలని కాంగ్రెసు కోరింది. స్వదేశీ వస్తువుల ప్రయోజనం కోసం దిగుమతి చేసుకున్న వస్తువులపై భారీ పన్ను విధించాలని కాంగ్రెసు సూచించింది.

పరిపాలన

భారతదేశంలో పరిపాలన బాధ్యత కలిగిన ఉన్నత అధికారులను బ్రిటన్‌లో నిర్వహించిన సివిల్‌పరీక్షల ద్వారా ఎంపిక చేశారు. సివిల్ పరీక్షలు లండన్ వెళ్ళడానికి స్థోమత లేని భారతీయులకు ఉన్నత పరిపాలనా ఉద్యోగాలు పొందే అవకాశం లేదని అర్థం. అందువల్ల, ఇంగ్లాండు మరియు భారతదేశాలలో ఏకకాలంలో ఇండియన్ సివిల్ సర్వీసు పరీక్షలు జరపవలయునని కాంగ్రెసు యొక్క ప్రధాన కోరిక.

న్యాయవ్యవస్థ

ఆంగ్ల న్యాయమూర్తులు భారత రాజకీయ కార్యకర్తలపై పక్షపాతముగా వ్యవహరించుట వలన కార్యనిర్వహక మరియు న్యాయవ్యవస్థను పూర్తిగా వేరు చేయాలని కాంగ్రెసు కోరింది.

(ఈ) ప్రారంభ జాతీయవాదుల సహకారం

INC లోని ప్రారంభ జాతీయవాదులు సమాజంలోని ఉన్నత వర్గాల నుండి వచ్చారు. న్యాయవాదులు, కళాకారులు మరియు విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు, వైద్యులు, జర్నలిస్టులు మరియు ఇతరులు కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం వహించారు. అయినప్పటికీ, వారు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చారు. ఇది INC ని నిజమైన జాతీయ రాజకీయ సంస్థగా మార్చింది. INC యొక్క ఈ నాయకులు వినతి పత్రాలు, నివేదనలు మరియు మెమోరండంలను సమర్పించే రాజ్యాంగ పద్ధతులను అవలంబించారు. తద్వారా మితవాద దేశీయవాదులు (Moderates) అను పేరుపొందిరి. భారతదేశంలో వలసవాదం గురించి ఒక విధమైన అవగాహన అభివృద్ధి చెందుతున్న సమయం ఇది. పంతొమ్మిదవ శతాబ్దం చివరిలో INC ఏర్పడినప్పుడు వలసవాద వ్యతిరేక అవగాహన గురించి తెలుపు అంశాలు అందుబాటులో లేదు. ఒక దేశంగా మన ఆలోచనను రూపొందించడానికి సహాయం చేసిన ప్రారంభ జాతీయవాదులు. వారు స్వదేశీ వలస వ్యతిరేక భావజాలాన్ని వాటిపై ఒక వ్యూహాన్ని అభివృద్ధి చేశారు. ఇది భవిష్యత్‌లో మహాత్మాగాంధీ వంటి ప్రజానాయకులకు సహాయపడింది.

1890 చివరినుండియే భారత జాతీయ కాంగ్రెసులో భిన్నాభిప్రాయాలు ఏర్పడ్డాయి. బిపిన్ చంద్రపాల్, బాల గంగాధర్ తిలక్ మరియు లాలా లజపతిరాయ్ వంటి నాయకులు కేవలం వినతి పత్రాలు, నివేదనలను మరియు మెమరాండములు సమర్పించడానికి బదులు తీవ్రమైన వ్యతిరేక (Radicals) విధానాలను సమర్థించారు. తీవ్రమైన వ్యతిరేక విధానాలను అనుసరించిన వారిని తీవ్ర దేశీయవాదులు (అతివాదులు) అని పిలుస్తారు. 1897లో తిలక్ "స్వరాజ్యం నా జన్మ హక్కు నేను దానిని తప్పక పొందుతాను" అని స్పష్టమైన పిలుపు నిచ్చినప్పుడు వారి లక్ష్యం స్పష్టమైంది. తిలక్ అతని సైనిక అనుచరులు ఇప్పుడు తమ వినతిపత్రాలు ప్రార్థనల ద్వారా మితవాదులు కోరుతున్న ఆర్థిక లేదా పరిపాలనా సంస్కరణలకు బదులుగా స్వరాజ్‌ను అభ్యర్థించిరి.

12th_History_Telugu_Medium_Chapter_1.indd 13 20-04-2022 10:04:02

వారు ఒకరినొకరు విమర్శించినప్పటికీ, వారిని భిన్న ధ్రువాలలో ఉంచడం తప్పు. మితవాదులు మరియు అతివాదులు ఇద్దరూ తమ సొంత పద్ధతులతో పెద్ద భారతీయ జాతీయవాద ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. నిజానికి వారు స్వదేశీ ఉద్యమం చేయడానికి దోహదపడ్డారు. 1905లో ఆంగ్లేయులు చేసిన బెంగాల్ విభజనను భారతీయులు తీవ్రంగా వ్యతిరేకించిరి. దీని గురించి తరువాత అధ్యాయంలో చదువుకొందాం. 1905 నాటి స్వదేశీ ఉద్యమం బ్రిటీష్ పాలనను ప్రత్యక్షంగా వ్యతిరేకించింది. స్వదేశీ సంస్థలను, జాతీయ విద్య, స్వయం సేవ మరియు భారతీయ భాషల ఆచరణ వంటి ఆలోచనలను ప్రోత్సహించింది. తీవ్ర దేశీయ వాదులు సూచించిన పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరణ చేసి ఆంగ్లేయ వస్తువులను, సంస్థలను నిరాకరించుట, వంటి పోరాటములను మితవాదులు కూడా అంగీకరించిరి.

విద్యావంతుల పాత్రను నెరవేర్చాల్సిన అవసరం ఉందనే వాస్తవాన్ని అంగీకరించేటప్పుడు మితవాదులు మరియు అతివాదులు ఇద్దరూ ఒకే అభిప్రాయంలో ఉన్నారు. వారు పత్రికలలో సహా వివిధ మార్గాల ద్వారా జాతీయవాద చైతన్యాన్ని కల్గించడానికి ప్రయత్నించారు. 1885లో INC స్థాపించబడినప్పుడు సభ్యులలో మూడింట ఒక వంతు జర్నలిస్టులు. ప్రారంభ స్వాతంత్ర్య ఉద్యమంలో చాలామంది గొప్పవారు జర్నలిజంలో పాల్గొన్నారు. దాదాభాయ్ నౌరోజీ 'వాయిస్ ఆఫ్ ఇండియా' మరియు 'రాస్ట్‌గోఫ్తార్' అనే రెండు పత్రికలను స్థాపించారు. సురేంద్రనాథ్ బెనర్జీ 'బెంగాలీ' అనే పత్రికకు సంపాదకుడుగాను, బాలగంగాధర్ తిలక్ 'కేసరి' మరియు 'మరాఠా' పత్రికలకు సంపాదకులుగా యుండిరి. వారు వలస రాజ్యాల అణచివేత గురించి సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడానికి మరియు జాతీయవాద ఆలోచనలను వ్యాప్తి చేయడానికి ఉపయోగించే సాధనంగా దీనిని వాడుకొనిరి. INC తీసుకున్న కార్యక్రమాలకు సంబంధించిన వార్తలను ఈ వార్తాపత్రికల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లారు. భారత చరిత్రలో మొట్టమొదటసారిగా, వలస ప్రభుత్వం అణచివేత విధానాలు మరియు చర్యలకు వ్యతిరేకంగా ప్రజల అభిప్రాయాలను రూపొందించడానికి పత్రికలను ఉపయోగించారు.


సురేంద్రనాథ్ బెనర్జీ

దిగువ మధ్యతరగతి, హస్త కళాకారులు, రైతులు మరియు కార్మికులు జాతీయ ఉద్యమంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తారని, బాల గంగాధర్ తిలక్ గట్టిగా నమ్మిరి. అణచివేత వలస పాలనకు వ్యతిరేకంగా ఈ వర్గాల ప్రజలలో ఉన్న అసంతృప్తిని వ్యక్తీకరించడానికి ఆయన తన వార్తాపత్రికలను ఉపయోగించారు. భారతదేశంలో సామ్రాజ్య బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జాతీయ ప్రతిఘటనకు పిలుపునిచ్చారు. జూలై 27, 1897న తిలక్‌ను భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 124 ఎ కింద అరెస్టు చేసి అభియోగాలు మోపారు. పౌర స్వేచ్ఛ, ముఖ్యంగా భావ ప్రకటన స్వేచ్ఛ గురించి పత్రికలు భారత స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యపాత్ర పోషించాయి.


బాల గంగాధర్ తిలక్

1.6 నౌరోజీ మరియు అతని హరించు సిద్ధాంతము (Drain Theory)

'గ్రాండు ఓల్డ్ మ్యాన్ ఆఫ్ ఇండియన్ నేషనలిజం'గా పిలువబడే దాదాభాయ్ నౌరోజీ ఒక ప్రముఖ ప్రారంభ జాతీయవాది. అతడు 1870లలో బొంబాయి మునిసిపల్ కార్పోరేషన్ మరియు టౌన్ కౌన్సిల్‌కు ఎన్నికయ్యాడు. 1892లో బ్రిటీష్

12th_History_Telugu_Medium_Chapter_1.indd 14 20-04-2022 10:04:02

పార్లమెంటుకు ఎన్నికైన ఆయన లండన్‌లో ఇండియా సొసైటీ (1865), ఈస్ట్ ఇండియా అసోసియేషన్ (1866)ను స్థాపించెను. (INC) భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడిగా మూడుసార్లు ఎన్నికయ్యారు.



దాదాభాయ్ నౌరోజీ

భారత జాతీయవాద ఉద్యమానికి ఆయన చేసిన ప్రధాన సహకారం ఆయన పుస్తకం "పావర్టీ అండ్ అన్ బ్రిటీష్ రూల్ ఆఫ్ ది బ్రిటీష్ ఇన్ ఇండియా" (Poverty and Un British Rule of the British in India) (1901). ఈ పుస్తకంలో అతను 'సంపదను హరించడం' (drain of wealth) అనే భావనను ముందుకు తెచ్చాడు. ఏ దేశంలోనైనా వసూలు చేయు పన్ను ఆ దేశ ప్రజల శ్రేయస్సు కోసం ఖర్చు చేయబడుతుందని ఆయన పేర్కొన్నారు. కానీ బ్రిటీష్ ఇండియాలో, భారతదేశంలో వసూలు చేసిన పన్నులను ఇంగ్లండు సంక్షేమం కోసం ఖర్చు చేశారు. 1835 నుండి 1872 వరకు ప్రతి సంవత్సరం భారతదేశం సగటున 13 మిలియన్ పౌండ్ల విలువైన వస్తువులను బ్రిటన్‌కు ఎగుమతి చేసిందని నౌరోజీ వాదించారు. బ్రిటన్‌లో నివసిస్తున్న కంపెనీ వాటాదారులకు లాభాల చెల్లింపులకు బదులుగా ఈ వస్తువులు ఉన్నాయి. రైల్వేలలో పెట్టుబడిదారులకు వడ్డీ, పదవీవిరమణ పొందిన అధికారులకు మరియు జనరల్స్‌కు పెన్షన్లు, బ్రిటీష్‌వారు భారతదేశంలో భూభాగాలను స్వాధీనం చేసుకొనుటకు చేసిన దేశంలోపల, దేశం బయట యుద్ధ ఖర్చులను తీర్చడానికి ఇంగ్లాండు నుండి అప్పుగా తీసుకున్న డబ్బుకు వడ్డీ, ఇవన్నీ హోమ్ చార్జీల పేరున వెళుతున్నాయని నౌరోజీ నొక్కి చెప్పారు. దీని నుండి ఒక సంవత్సరానికి 30 మిలియన్ పౌండ్ల నష్టం వాటిల్లింది.

సారాంశము

- పెద్దెనిమిదవ శతాబ్దం చివరి నుండి తూర్పు ఇండియా కంపెనీ అమలు చేసిన భూ ఆదాయ సంస్కరణలు భారతదేశంలోని వ్యవసాయ పరిస్థితులపై దాని ప్రభావాన్ని చూపాయి.
- ఇంగ్లాండులో భారీ యంత్ర పరిశ్రమల స్థాపన తూర్పు ఇండియా కంపెనీకి భారతదేశం నుండి ఇంగ్లాండుకు ముడి పదార్థాలను ఎగుమతి చేయడానికి మరియు తయారు చేసిన ఉత్పత్తులను తిరిగి తీసుకొని వచ్చి భారత్‌లో అమ్మడానికి అనుమతించింది. ఈ ప్రక్రియ భారతీయ హస్తకళల క్షీణతకు దారితీసింది. చేతి వృత్తుల వారు నిరుద్యోగులుగా మారారు.
- ఆకలి మరణాల నుండి తప్పించుకోవడానికి భూమిలేని కూలీలు మరియు నిరుద్యోగ కళాకారులు సామ్రాజ్య కాలనీలకు వలస వెళ్ళిరి.
- బ్రిటీష్‌వారు అనాలోచితంగా ప్రవేశపెట్టిన పాశ్చాత్య విద్య ఫలితంగా కొత్త వర్గాల విద్యావంతుల ఆవిర్భావం భారతీయ సమాజ సంస్కరణల కోసం కృషి చేసిరి.
- 1857 నాటి చేదు జ్ఞాపకాలు, జాతి వివక్ష విధానం, విభేదాలకు వ్యతిరేకంగా అణచివేత చర్యలు వంటి అంశాలు జాతీయవాదం వృద్ధికి దోహదపడ్డాయి.
- ఆధునిక మేధావులు మద్రాసు నేటివ్ అసోసియేషన్ (1852), మద్రాసు మహాజన సభ (1884), మరియు భారత జాతీయ కాంగ్రెసు (INC) (1885) వంటి రాజకీయ సంస్థలను ఏర్పాటు చేసి తమ అభిప్రాయాలను, మనోవేదనలను తెలియజేసిరి.
- దోపిడి వలస పాలన మరియు దాని ప్రభావం గురించి సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడం ఈ నాయకుల ముఖ్యమైనపాత్ర.

12th_History_Telugu_Medium_Chapter_1.indd 15 20-04-2022 10:04:02

దాదాభాయ్ నౌరోజీ వివరించిన 'సంపదను హరించు' (drain of wealth) సిద్ధాంతం భారతదేశ వనరులను బ్రిటీష్‌వారు చేయు దోపిడిని తెలిపినది.

మూల్యాంకనము

LO2GA

I. సరియైన జవాబును ఎన్నుకొని వ్రాయుము

1. గాంధీ దక్షిణాఫ్రికా నుండి భారతదేశానికి ఎప్పుడు తిరిగి వచ్చారు?
(అ) 1915 (ఆ) 1916 (ఇ) 1917 (ఈ) 1918

2. భారతదేశంలో ఆంగ్ల విద్యను ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?
(అ) 1825 (ఆ) 1835 (ఇ) 1845 (ఈ) 1855

3. సంబంధం లేని దానిని కనుగొనండి.
(అ) విలియం జోన్స్ (ఆ) చార్లెస్ విల్కిన్స్
(ఇ) మాక్స్ ముల్లెర్ (ఈ) అరబిందో ఘోష్

4. 'స్వరాజ్యం నా జన్మ హక్కు నేను దానిని తప్పక పొందుతాను' అని చెప్పినవారు
(అ) బాల గంగాధర్ తిలక్
(ఆ) దాదాభాయ్ నౌరోజీ
(ఇ) సుభాష్ చంద్రబోస్
(ఈ) భారతి

5. క్రింది వాటిని జతపరుచుము. సరియైన సంఖ్యల కోడ్ ఎన్నుకొనుము.

(అ) బాలగంగాధర్ తిలక్	- 1. భారతదేశము యొక్క స్వరము
(ఆ) దాదాభాయ్ నౌరోజీ	- 2. మద్రాస్ టైమ్స్
(ఇ) మెకాలే	- 3. కేసరి
(ఈ) విలియం డిగ్బే	- 4. భారతదేశ విద్యకు నివేదిక

కోడ్
(అ) 2, 4, 1, 3 (ఆ) 3, 1, 4, 2
(ఇ) 1, 3, 2, 4 (ఈ) 4, 2, 3, 1

6. క్రిందివానిలో ఏ ఒక్కటి సరియైనదిగా జతపరచబడినదీ గుర్తించండి.
(అ) ఆంగ్లవిద్యా చట్టము – 1843
(ఆ) బానిసత్వ నిర్మూలన – 1859
(ఇ) మద్రాసు నేటివ్ అసోసియేషన్ – 1852
(ఈ) ఇండిగో తిరుగుబాటు – 1835

7. క్రింద ఇవ్వబడిన సంఘములు వాటి ప్రారంభాన్ని సరియైన కాలక్రమంలో వ్రాయండి?
(i) తూర్పు ఇండియా అసోసియేషన్
(ii) మద్రాసు మహాజన సభ
(iii) మద్రాసు నేటివ్ అసోసియేషన్
(iv) భారతదేశ సమాజం

సరియైన జవాబు ఎన్నుకొనుము.
(అ) ii, i, iii, iv (ఆ) ii, iii, i, iv
(ఇ) iii, iv, i, ii (ఈ) iii, iv, ii, i

8. భారతీయ జాతీయ కాంగ్రెసును స్థాపించనవారు
(అ) సుభాష్ చంద్రబోస్ (ఆ) గాంధీ
(ఇ) ఎ.ఓ. హ్యూమ్ (ఈ) బి.జి. తిలక్

9. భారత జాతీయ కాంగ్రెస్ మొదటి అధ్యక్షుడు
(అ) సురేంద్రనాథ్ బెనర్జీ (ఆ) బద్రుద్దీన్ త్యాబ్జీ
(ఇ) ఎ.ఒ. హ్యూమ్ (ఈ) డబ్ల్యు.సి. బెనర్జీ

10. భారతదేశపు 'గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ ఇండియా' అని పిలువబడినవారు
(అ) బాలగంగాధర్ తిలక్
(ఆ) ఎం.కె. గాంధీ
(ఇ) దాదాభాయ్ నౌరోజీ
(ఈ) సుభాష్ చంద్రబోస్

11. భారతదేశంలో పేదరికం మరియు బ్రిటీషు వారి అప్రజస్వామిక పరిపాలన పుస్తకమును వ్రాసినవారు ఎవరు?
(అ) బాల గంగాధర్ తిలక్
(ఆ) గోపాలకృష్ణ గోఖలే

12th_History_Telugu_Medium_Chapter_1.indd 16 20-04-2022 10:04:02

(ఇ) దాదాభాయి నౌరోజీ

(ఈ) ఎం.జి. రానడే

12. విషయం (A) బ్రిటీషు ప్రభుత్వము స్వేచ్ఛా వాణిజ్యం (లేదా) లైసెజ్ ఫెయిర్ విధానాన్ని అనుసరించింది. కారణం (R) ఇంగ్లాండు యొక్క స్వేచ్ఛా వాణిజ్య విధానం నుండి భారతదేశానికి తులనాత్మక ప్రయోజనం ఉంది.

(అ) A సరైనది కాని A ని R వివరించలేదు.

(ఆ) A సరైనది మరియు A ని R వివరిస్తుంది.

(ఇ) A సరైనది మరియు R తప్పు.

(ఈ) A మరియు R రెండూ తప్పు.

13. ఒరిస్సా కరువుకి క్రింది వాటిలో ఏది సరైనది

ప్రతిపాదన I: 1866లో ఒరిస్సాలో ఒక మిలియన్నర మంది ఆకలితో మరణించారు.
ప్రతిపాదన II: ఆ సమయములో బ్రిటీష్ వారు 200 మిలియన్ పౌండ్ల బియ్యమును బ్రిటన్‌కు ఎగుమతి చేశారు.
ప్రతిపాదన III: ఒరిస్సా కరువు, భారతదేశంలో పేదరికం జీవితకాల దర్యాప్తు ప్రారంభించడానికి దాదాబాయి నౌరోజీని ప్రేరేపించింది.

(అ) I & II

(ఆ) I & III

(ఇ) పైవాటిలో ఏది సరియైనది కాదు

(ఈ) పైవాటిలో అన్ని సరియైనవి

II. లఘు సమాధానములిమ్ము

1. జాతీయ వాదము అనగానేమి?
2. నూతన భూమిశిస్తు అమలు గురించి వివరింపుము.
3. ఇండిగో తిరుగుబాటు గురించి తెలుపుము.
4. ఇల్బర్ట్ బిల్లు ప్రాముఖ్యతను చర్చించుము.
5. ఆధునిక విద్యకు క్రైస్తవ మతము అందించిన సహకారము ఎట్టిది?
6. "మద్రాసు నేటివ్ అసోసియేషన్" బ్రిటీష్ పార్లమెంట్‌కు అందించిన కోరికల వినతి పత్రములోని విషయములేవి?
7. భారతీయ జాతీయ కాంగ్రెసుకు ముందు ప్రారంభమయిన రాజకీయ సంస్థలను తెలుపుము.
8. ప్రారంభకాల భారత జాతీయవాదులను గుర్తింపుము.

III. సంక్షిప్తముగా సమాధానము లిమ్ము.

1. భారతదేశ విద్యలో 'మెకాలే విద్యానివేదికను' (Macaulay's Minute) ను విశ్లేషించుము.
2. 1853 'భారతీయ సంస్కరణ సమాజము' (Indian Reform Society) ఛైర్మన్ మద్రాసు రాక గురించి తెలుపుము.
3. బ్రిటీష్ ఇండియాలో జాతీయ ఉద్యమాన్ని చైతన్యపరుచుటలో పత్రికల పాత్రను గుర్తించుము.
4. బ్రిటీష్ ఇండియాలో ఒప్పంద కార్మికుల నిర్వహణ (Organized) విధానాన్ని వివరించండి.
5. మే 1884లో జరిగిన మద్రాసు మహాజన సభ ప్రారంభ సమావేశంలో పాల్గొన్న ప్రముఖులను పేర్కొనుము?
6. శ్రీలంక (సిలోన్)కు వెళ్ళిన ప్రారంభ ఒప్పంద కార్మికుల గురించి తెలుపుము.
7. 'హోం ఛార్జస్ నందు ఉన్న అంశములను తెలుపుము.

IV. క్రిందివాటికి వివరముగా సమాధానము ఇవ్వండి.

1. భారతీయ మధ్యతరగతిపై పాశ్చాత్య విద్య యొక్క ప్రభావాన్ని చర్చించండి, భారతీయ సమాజాన్ని సంస్కరించడంలో మరియు పునరుత్తేజం చేయడంలో వారి పాత్రను వివరించండి?
2. బ్రిటీష్ ఇండియాలో జాతీయవాదం పెరగడానికి సామాజిక – ఆర్థిక కారణాలను పరిశీలించండి
3. భారతదేశంలో జాతీయ జాగృతికి బ్రిటీష్ వారి అణచివేత మరియు జాత్యహంకార విధాన చర్యలు ఎంతవరకు కారణమయ్యాయి
4. ఆంగ్లపాలన నుండి భారతదేశం విముక్తి పొందడానికి భారత జాతీయ కాంగ్రెసు యొక్క లక్ష్యాలను మరియు ప్రారంభ జాతీయవాదుల సహకారాన్ని వివరించండి?

12th_History_Telugu_Medium_Chapter_1.indd 17 20-04-2022 10:04:02

V. కార్యాచరణ

1. భారతదేశంలో బ్రిటీష్‌వారు పాశ్చాత్య విద్యా విధానాన్ని ప్రవేశపెట్టకపోతే ఏమి జరిగేదనే దానిపై చర్చ.
2. తమిళనాడుకు చెందిన ప్రారంభ జాతీయవాదుల జీవిత చరిత్రను కలిగి ఉన్న పుస్తకాలు మరియు చిత్రాలను సేకరించుము.

VI. పటము

భారతదేశం మ్యాప్ (పటము)లో ఈ క్రింది వాటిని గుర్తించండి (కాంగ్రెస్ సమావేశ వేదికలు)

1. బొంబాయి
2. కలకత్తా
3. మద్రాసు
4. అహ్మదాబాదు
5. లక్నో
6. కాన్పూర్
7. సూరత్
8. లాహోరు
9. పూణె
10. అలహాబాదు

పరిశీలనా గ్రంథాలు

- Bipan Chandra, et al., *India's Struggle for Independence*, Penguin, New Delhi, 2016.
- Desai, A.R., *Social Background of Indian Nationalism*, Popular Prakashan, Bombay, 6th Edition 2011.
- R. Suntharalingam, *Politics and Nationalist Awakening in South India, 1852–1891*, University of Arizona Press, Tucson, 1974.
- Sashi Tharoor, *An Era of Darkness: The British Empire in India*, Aleph, New Delhi, 2016.

అంతర్జాల వనరులు

www.brittanica.com

A-Z పదకోశము

Laissez faire	Non-interference of the government in the economic affairs of individuals and society /Free Trade	స్వేచ్ఛా వ్యాపారం
ameliorate	to make better	అభివృద్ధి చెందు
indentured labour	a debt bondage worker on a contract	ఒప్పంద కార్మికులు
Orientalist	someone from the west studying the language, culture and history of countries in eastren Asia	తూర్పుదేశాల భాష, సంస్కృతి, చరిత్ర అభ్యసించినవారు.
Anglicists	an authority on or student of English languages and literature	ఆంగ్లభాష, సాహిత్యము అభ్యసించినవారు.
proselytizing	attempting to convert someone from one religion, belief, or opinion to another	మతమార్పిడి చర్య
polytheism	the belief in or worship of more than one god	బహుదేవతారాధన
vernacular	language commonly spoken by the people of a particular a region or a particular group	ప్రాంతీయభాష

12th_History_Telugu_Medium_Chapter_1.indd 18 20-04-2022 10:04:02

అధ్యాయము

2

తీవ్ర జాతీయవాదం యొక్క ఆవిర్భావము మరియు స్వదేశీ ఉద్యమము

అభ్యసన లక్ష్యాలు

- బెంగాల్‌లో జరిగిన స్వదేశీ ఉద్యమం యొక్క సహజస్థితి మరియు ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం.
- బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం యొక్క అణచివేత చర్యలను గూర్చి తెలుసుకోవడం.
- 1907 లో సూరత్ విభజన (భారత జాతీయ కాంగ్రెస్)లో జరిగిన సంఘటనలను గుర్తించడం.
- బెంగాల్ విప్లవాత్మక తీవ్ర జాతీయవాదమును గూర్చి మనమే తెలుసుకోవడం.
- తమిళనాడులో స్వదేశీ పోరాటాలను మనమే పరిచయం చేసుకోవడం.
- వి. ఓ. చిదంబరం, వి. వి. సుబ్రహ్మణ్యం, సుబ్రహ్మణ్యం శివ మరియు సుబ్రహ్మణ్య భారతి మొదలగువారు పోషించిన పాత్రను పరిశీలించుట.

పరిచయం

19వ శతాబ్దం చివరి దశాబ్దముల నాటికి, భారత జాతీయ కాంగ్రెస్‌లో మితవాద రాజకీయాలకు వ్యతిరేకంగా తీవ్ర ఆగ్రహం ఉండినది. ఈ ఆగ్రహం చివరికి ఒక కొత్త ధోరణిగా పరిణామం చెంది అది "తీవ్రవాద" జాతీయ ధోరణిగా సూచింపబడినది. ఈ తీవ్రవాద జాతీయవాదులు రాడికల్ లేదు సైనిక సమూహాలుగా పిలువబడిరి. వీరు బ్రిటిష్‌వారితో జాగ్రత్తగా వ్యవహరించే మితవాదుల విధానం, ప్రార్థనలు మరియు విన్నపాలు వంటి 'యాచక విధానంను గాఢంగా విమర్శించారు. మహారాష్ట్రలోని బాలగంగాధర్ తిలక్, బెంగాల్‌లోని బిపిన్ చంద్రపాల్ మరియు పంజాబ్‌లోని లాలా లజపతి రాయ్ నాయకత్వంలో ఈ తీవ్రవాద జాతీయవాదం అభివృద్ధి చెందింది. ఈ విధమైన ధోరణి పెరగడానికి ప్రధాన కారణాలు: కాంగ్రెస్‌లో కక్షసాధింపు, మితవాద రాజకీయాలపై నిరాశ, బెంగాల్‌ను విభజించినందుకు లార్డ్ కర్జన్‌పై కోపం.

బ్రిటిష్ వారివిభజించు మరియు పాలించు (divide and rule) విధానానికి ఒక ప్రధాన ఉదాహరణ 1905లో బెంగాల్ విభజన అగును. అది వలసవాద వ్యతిరేక స్వదేశీ జాతీయవాదం యొక్క పెరుగుదలకు ప్రేరణను కల్పించినది. విభజన ప్రణాళికను మొదట మితవాదులు వ్యతిరేకించారు, కానీ ఉద్యమం పురోగమిస్తున్న కొద్దీ, స్వదేశీ ఉద్యమం ప్రచారానికి వివిధ యుక్తులు అనుసరించబడినవి.



స్వదేశీ ఉద్యమం

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 19 20-04-2022 10:14:29

స్వదేశీ నిర్మాణాత్మక కార్యక్రమం లో విదేశీ వస్తువుల బహిష్కరణ మరియు ప్రభుత్వంచే నిర్వహించు విద్యాసంస్థల బహిష్కరణ వంటివి. గాంధీ శకమునకు పూర్వం భారత జాతీయ స్వాతంత్ర ఉద్యమంలో స్వదేశీ ఉద్యమం (1905–1911) చాలా ముఖ్యమైన దశ, ఎందుకంటే ఉద్యమ విధానంలో భారత జాతీయ ఉద్యమం యొక్క లక్షణం, అది పేర్కొన్న లక్ష్యాలు, పద్ధతులు మరియు దాని సామాజిక ఆధారం అనునవి గణనీయంగా మార్పు చెందాయి.

బ్రిటిష్ పాలనలో వివిధ సామాజిక సమూహాల సమస్యలను మరియు వారి జీవితాలలో అంతర్లీనంగా ఉన్న సాధారణ సమస్యలను, వలసరాజ్యాల దోపిడీని బహిర్గతం చేయడం ద్వారా ఉద్యమం యొక్క సామాజిక ఆధారం విస్తరించింది. భారత జాతీయ ఉద్యమ చరిత్రలో మొట్టమొదటిసారిగా మహిళలు, కార్మికులు, రైతులు మరియు అట్టడుగు వర్గాల వారు ఆధునిక జాతీయవాద ఆలోచనలను, రాజకీయాలను అర్థం చేసుకొన్నారు. ఈ సమయంలోనే మొట్టమొదటిసారిగా ఉన్నత వర్గంవారు సంపూర్ణ ప్రయత్నంతో సామాన్య ప్రజలతో మాట్లాడి వారందరూ రాజకీయాల్లో చేరాలని పిలుపునిచ్చారు. ఇంకనూ భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో స్థానిక భాషా వార్తాపత్రికల (భారతీయ భాషలలో ప్రచురించబడిన వార్తాపత్రికలు) అభివృద్ధి స్వదేశీ ఉద్యమం కాలంలో ప్రముఖమైన సాధన అగును. ఈ సమయంలో స్థానిక భాషా పత్రికల జాతీయవాదం యొక్క స్వరం చాలా స్పష్టంగానే చెప్పబడింది. తమిళనాడులో స్వదేశమిత్రన్, మహారాష్ట్రలో కేసరి, బెంగాల్‌లోని యుగంధర్ అను పత్రికలు పోషించిన పాత్ర కొన్ని ఉదాహరణలగును.

స్వదేశీ ఉద్యమమునకు ప్రజల మధ్య భారీ మద్దతు లభించడంతో ప్రభుత్వం అన్ని రకాల జాతీయ కార్యకలాపాలను అణచివేసేందుకు బహిరంగ ప్రజా సమావేశాలు చట్టం (1907), పేలుడు పదార్థాల చట్టం (1908), వార్తా పత్రిక చట్టం, ప్రేరణ మరియు నేరం చట్టం (1908) మరియు ఇండియన్ పత్రిక చట్టం (1910) వంటి అనేక అణచివేత చట్టాలను వరుసగా ఆమోదించింది. బహిరంగ సమావేశాలను పర్యవేక్షించుట, నమోదు చేయుట ఆ విధంగా చేపట్టిన చర్యలలో ఒకటి అగును. అవి న్యాయ పరిశీలన యొక్క ఒక విషయంగా పరిగణించబడినది. (రాజకీయ ప్రసంగాలను నమోదు చేయుటకు మొదటిసారిగా పోలీసులు సంక్షిప్త లిపి ఈ పద్ధతిని ఉపయోగించిరి). ఈ పాఠంలో బెంగాల్‌లోను మరియు దేశవ్యాప్తంగాను జరిగిన సంఘటనలు గురించి చర్చించునపుడే తమిళనాడులో జరుపబడిన స్వదేశీ ఉద్యమము గూర్చి చర్చించెదము. ముఖ్యముగా V.O. చిదంబరం, వి.వి.సుబ్రహ్మణ్యం, సుబ్రహ్మణియం శివ మరియు సుబ్రహ్మణ్య భారతి పోషించిన పాత్రపై ప్రత్యేక దృష్టిని చెల్లిస్తాం.

2.1 బెంగాల్ విభజన (Partition of Bengal)



కర్జన్ ప్రభువు

1899, జనవరి 6న కర్జన్ ప్రభువు క్రొత్త గవర్నర్ జనరల్ మరియు భారత వైశ్రాయిగా నియమితుడయ్యెను. ఆ సమయమున పునరావృత్తమయ్యే కరువు మరియు ప్లేగు కారణముగా బ్రిటీష్ జవాబుదారితనం పెరిగినది. కర్జన్ విద్యావంతులైన భారతీయులను మార్చడానికి పెద్దగా ప్రయత్నం చేయలేదు. జాతీయ మేధావులతో పాలుపంచుకొనుటకు బదులు, అతను వరుస అణచివేత చర్యలను అమలుపరిచెను. 1899, కలకత్తా కార్పొరేషన్‌లో ఎన్నికైన భారతీయ ప్రతినిధుల సంఖ్యను తగ్గించెను. 1904 విశ్వవిద్యాలయ చట్టం ప్రకారం, కలకత్తా విశ్వవిద్యాలయమును ప్రభుత్వ ప్రత్యక్ష నియంత్రణలోకి తెచ్చెను. భారతీయ వార్తాపత్రికల జాతీయవాద స్వరాన్ని అరికట్టడానికి

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 20 20-04-2022 10:14:30



అధికార రహస్యాల చట్టం (1904) సవరించబడింది. చివరగా, అతను 1905లో బెంగాలు విభజనకు ఆదేశించెను. ఈ విభజన భారతదేశమంతటా విస్తృత నిరసనకు దారితీసినది, భారత జాతీయ ఉద్యమము యొక్క క్రొత్త దశ ప్రారంభమయ్యెను.

బెంగాల్ ప్రెసిడెన్సి పరిపాలన విభాగ పరిమాణం వాస్తవానికి నిర్వహించలేనిదిగా యుండెను. 1860 నుండి విభజన యొక్క ఆవశ్యకత చర్చించబడుతోంది. మార్చి, 1890న విభజన పథకం పునరుద్ధరించబడింది. కర్జన్ అస్సాం పర్యటనకు వెళ్ళినప్పుడు, అస్సాం–బెంగాల్ రైల్వేలపై ఆధారపడుటను తగ్గించడానికి, కలకత్తాకు సమీపములో సముద్రమార్గమును ఏర్పాటు చేయమని కోరిరి. దీనిని అనుసరించి 1903, డిసెంబరులో భారతదేశము యొక్క ప్రాదేశిక పునఃపంపిణి పై కార్యాచరణంపై (Minutes) ఒక పథకాన్ని రూపొందించెను. తరువాత దీనిని సవరించి రైస్లీ పేపర్లు (Risely Papers)గా ప్రచురించారు. విభజనకు మద్దతుగా నివేదిక రెండు కారణములను తెలిపెను. బెంగాలు ఉపశమనం మరియు అస్సాం అభివృద్ధి. అయితే, ఈ నివేదిక బ్రిటీష్ అధికారులు మరియు ఐరోపియ వ్యాపారవేత్తల సౌలభ్యము కొరకు ఈ ప్రణాళికను మొదట ఎలా రూపొందించారు అనే సమాచారాన్ని దాచిపెట్టింది.

డిసెంబరు 1903 మరియు 1905 నుండి బెంగాల్‌లోని కొన్ని ప్రాంతములను బదిలీ చేయడం లేదా స్థానచలనం అనే ప్రారంభ ఆలోచన పూర్తిస్థాయి విభజన ప్రణాళికగా మార్చబడింది. బెంగాల్‌ను రెండు ప్రావిన్స్‌లుగా విభజించాల్సి ఉండెను. క్రొత్త తూర్పు బెంగాల్ మరియు అస్సాంలలో చిట్టగాంగ్, ఢాకా, టిప్పరలోని రాజ్‌ఫాషి కొండల భాగాలు, అస్సాం ప్రావిన్సు మరియు మాల్డా కలిగి ఉన్నాయి.

హిందు–ముస్లిం విభజన యొక్క ఉద్దేశము (Aimed at Hindu Muslim Divide)

బెంగాల్‌లో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరుగు రాజకీయ కార్యకలాపాలను అణచివేయడం మరియు హిందు–ముస్లిం విభజనను సృష్టించడం కర్జన్ ప్రభువు యొక్క ప్రధాన ఉద్దేశము. పౌర సేవకులు సమర్పించిన ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను, భాషా ప్రాతిపదికన బెంగాల్‌ను విభజించాలనే ఆలోచనను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విస్మరించింది. ఇది బెంగాలీ రాజకీయ నాయకుల స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుందని కర్జన్ ప్రభువు ఈ ప్రతిపాదనను

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 21 20-04-2022 10:14:30

తిరస్కరించెను. విభజింపబడిన బెంగాల్‌లో స్పష్టముగా వేరుచేయబడిన హిందూ మరియు ముస్లిం జనాభాను సృష్టించాలని కర్జన్ మొండిగా ఉండెను. భగీరథి నదీ వెంబడి స్పష్టమైన భౌగోళిక విభజన ఉందని కర్జన్‌కు బాగా తెలుసును. ముస్లింల ఆధిపత్యంలో తూర్పు బెంగాల్, హిందువుల ఆధిపత్యములో పశ్చిమ బెంగాల్ మరియు మధ్య బెంగాల్‌లో రెండు వర్గాలు ఒకదానికొకటి సమతుల్యంగా యుండెను. బ్రిటీష్ పరిపాలన బెంగాల్‌ను ఆకర్షించే దిశగా ప్రయత్నించింది. 1904, ఫిబ్రవరిన ఢాకాలో జరిగిన తన ప్రసంగములో తూర్పు బెంగాల్ క్రొత్త ప్రావిన్స్‌లో ముస్లింలు, పాత ముస్లిం పాలన కాలము నుండి వారు ఎన్నడూ అనుభవించని ఐక్యతను అనుభవిస్తారని హామి ఇచ్చారు.

ఈ విభజన, బెంగాలీ ప్రజలను మత పంథాలో విభజించడానికి బదులుగా వారిని ఏకం చేసింది. ప్రజలలో పెరుగుతున్న బెంగాలీ గుర్తింపు భావనను బ్రిటీష్ పరిపాలన తక్కువ అంచనా వేసింది. ఇది కులం, తరగతి, మతం మరియు ప్రాంతీయ అడ్డంకులను అధిగమించింది. 19వ శతాబ్దం చివరిలో సమాజములోని ధనిక విభాగాలు బెంగాలీ ఐక్యత యొక్క బలమైన భావం అభివృద్ధి పొందినది. రవీంద్రనాథ ఠాగూర్ కేంద్రంగా బెంగాలీ భాష 'సాహిత్య హోదా'ను పొందినది. స్థానిక భాషా పత్రికల అభివృద్ధి, ఐక్యతకు సంబంధించిన కథనాన్ని నిర్మించడంలో ముఖ్యపాత్ర పోషించాయి. అదేవిధంగా పునరావృత కరువులు, నిరుద్యోగం, ఆర్థికాభివృద్ధిలో కుంటుబడుట వంటివి వలస ప్రభుత్వంపై వ్యతిరేకత భావాలను రేకెత్తించినవి.

2.2 విభజన వ్యతిరేక ఉద్యమము (Anti-Partition Movement)

1903 డిసెంబర్‌లో బెంగాలు విభజన ప్రకటించబడినప్పటినుండే (అతివాదులు, మితవాదులు) రెండు వర్గాలు దానిని వ్యతిరేకించిరి. కానీ సురేంద్రనాథ్ బెనర్జీ, K.K. మిశ్ర, పృథ్వీష్ చంద్ర రే వంటి వారి నాయకుల వ్యతిరేకత విభజన అనునది వేడుకొనుట మరియు వినతి పత్రంను సమర్పించుట వంటి పనులకు మాత్రము పరిమితమైనదిగా ఉండెను. విభజనకు వ్యతిరేకంగా ఇంగ్లాండు ప్రజల అభిప్రాయాలను ప్రభావితం చేయుట అను మిత ఉద్దేశము మాత్రము వుండినది. విస్తృత నిరసనలు ఉన్నప్పటికీ 1905, జూలై 19లో బెంగాల్ విభజన అధికార పూర్వకంగా ప్రకటించబడినది.



బిపిన్ చంద్రపాల్



అశ్విని కుమార్ దత్త

బెంగాల్ విభజనను ఆపుటలో ఏర్పడిన వైఫల్యం బిపిన్ చంద్రపాల్, అశ్విని కుమార్ దత్త మరియు అరవింద్ ఘోష్ వంటి నాయకులు ఒత్తిడి చేయటం వలన మితవాద జాతీయవాదులు తమ వ్యూహాలను పునఃపరిశీలన చేసుకొని క్రొత్త నిరసన పద్ధతులను కనుగొనవలసి వచ్చినది. వాటిలో ఒకటి బ్రిటిష్ వస్తువులను బహిష్కరించుట అగును. సుదీర్ఘ చర్చల తరువాత మితవాద జాతీయవాద నాయకత్వం దీనిని అంగీకరించెను. మొదటిసారిగా మితవాద జాతీయవాదులు తమ సాంప్రదాయ రాజకీయ పద్ధతులను ఉల్లంఘించిరి. 1905, జూలై 17లో కలకత్తాలో జరిగిన సమావేశంలో వ్యతిరేకతను ప్రజలలో ప్రభావితం చేయవలెనని నిర్ణయించిరి. అదే సమావేశంలో ఆంగ్ల వస్తువులను, సంస్థలను బహిష్కరించవలెనని సురేంద్రనాథ్ బెనర్జీ పిలుపునిచ్చారు. ఆగస్టు 7లో కలకత్తా నగర భవనంలో (Town Hall) జరిగిన మరొక సమావేశంలో స్వదేశీ ఉద్యమం అధికారపూర్వకంగా ప్రకటించబడినది.

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 22 20-04-2022 10:14:32

ఏదిఏమైనా స్వదేశీ ఉద్యమ కార్యక్రమాలు బెంగాల్ విభజనను రద్దు చేయడానికి తగినంతగా నియంత్రణ కలిగియుండినది. అంతేకాకుండా మితవాద జాతీయవాదులు ఈ ఉద్యమాన్ని పూర్తిస్థాయి శాంతియుత నిరసనకు ఉపయోగించడాన్ని పూర్తిగా వ్యతిరేకించారు. అయితే తీవ్ర జాతీయవాదులు ఈ ఉద్యమాన్ని ఇతర ప్రావిన్సు (మాగాణము)లకు విస్తరించడానికి మరియు పూర్తి స్థాయి ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించడానికి అనుకూలంగా ఉండిరి.


అరవింద ఘోష్

ఉద్యమం యొక్క వ్యాప్తి (Spread of the Movement)

నాయకులు రచించిన ప్రణాళికను మించు విధంగా బెంగాలు విభజనకు వ్యతిరేకంగా స్వయం ప్రేరితంగా నిరసనలు జరిగాయి. ముఖ్యంగా విభజనకు వ్యతిరేకంగా విద్యార్థుల భాగస్వామ్యం అధికంగా ఉండెను. దీనికి ప్రతిస్పందనగా ఉద్యమంలో పాల్గొను విద్యార్థులకు స్కాలర్‌షిప్, విద్యా సహాయాలను ఆపివేస్తామని ఆంగ్లేయ అధికారులు బెదిరించిరి. దీనికి ప్రతిస్పందనగా, జాతీయ విద్యా సంస్థలు పాఠశాలలను రూపొందించడానికి ప్రయత్నాలు చేయాలని నిర్ణయించారు. బెంగాలులోని అన్ని గ్రామములు, నగరములలో వేలాది బహిరంగ సమావేశాలు జరిగాయి. మతపరమైన దుర్గాపూజ వంటి వేడుకలను విభజన రద్దు చేయవలెనని వేడుకొనుటకు ఉపయోగించుకొన్నారు. అధికారపూర్వకంగా బెంగాలు విభజనను ప్రకటించిన రోజును, 1905 అక్టోబరు 16న సంతాప దినంగా జరుపుకొనవలెనని తీర్మానించినది. వేలాది ప్రజలు గంగానదిలో స్నానం చేసి కలకత్తాలోని వీధుల గుండా "వందేమాతరం" పాటను ఆలపిస్తూ ర్యాలీ జరిపారు.

2.3 బహిష్కరణోద్యమం బెంగాలులో స్వదేశీ ఉద్యమము (1905-1911)

ప్రణాళిక చేయబడిన, స్వయం ప్రేరిత పోరాట ప్రయత్నములు, ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఒక సుదీర్ఘ పోరాటములకు పునాది వేసినది. బహిష్కరణ మరియు స్వదేశీఉద్యమం అనునవి ఎల్లప్పుడు ఒకటితోనొకటి ముడిపడి యుండెను. భారతదేశమును స్వయంసమృద్ధి పొందిన దేశంగా చేయుట ఈ ప్రణాళికలో ఒక భాగంగా వుండినది. చెన్నైకు చెందిన జాతీయవాది G. సుబ్రహ్మణ్యం స్వదేశీ ఉద్యమ లక్ష్యం గురించి "జాతీయ జీవితంలోనే అన్ని రంగాలలో వారి అనుకూల స్థితికి వ్యతిరేక విప్లవం" అని క్లుప్తంగా వివరించారు.


జి. సుబ్రహ్మణ్యం

గోపాలకృష్ణ గోఖలే మాటల్లో చెప్పాలంటే, స్వదేశీ ఉద్యమం అనునది మన వృత్తులు అభివృద్ధికి మాత్రమే కాక, మన జాతీయ జీవితంలోని అన్ని రంగాల అభివృద్ధికి చెందినది. ఉద్యమము యొక్క అభివృద్ధితో పాటు స్వదేశీ ఉద్యమం గురించి పలు వివరాలను ముందుంచబడినది. ఏదేమైనా స్వదేశీ ఉద్యమం మరియు బహిష్కరణ పోరాటములు జీవితంలో స్వేచ్ఛ మరియు గౌరవాన్ని పొందటానికి ఆచరణీయమైన మార్గంగా కాకుండా వలసవాద వ్యతిరేక పోరాటంగా పరిగణించబడినది.

(అ) సృజనాత్మక స్వదేశీ ఉద్యమం (Constructive Swadeshi)

సృజనాత్మకమైన స్వదేశీ ప్రణాళిక ముఖ్యంగా స్వీయ సహాయమునకు ముఖ్యత్వమిచ్చెను. ఇది ఆంగ్లేయ కట్టుబాటు నుండి పూర్తిగా స్వేచ్ఛ (స్వాతంత్రం) పొందిన, స్వయంప్రతిపత్తి కలిగిన ప్రత్యామ్నాయ సంస్థలను నిర్మించడంపై దృష్టి పెట్టినది. ప్రజలు తమను తాము స్వావలంబన

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 23 20-04-2022 10:14:32

చేసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. అదే రాజకీయ పోరాటాలు జరపడానికి ముందే అర్హులైన పౌరులను సృష్టిస్తుంది.

అత్యంత విశిష్టమైన వ్యక్తులలో ఒకరైన రవీంద్రనాథ్ ఠాగూర్ తన రచనల ద్వారా ఈ ఆలోచనలను ప్రచారం చేశారు. అతను స్వయం సహాయం (ఆత్మశక్తి) అను సృజనాత్మక ప్రణాళికను వివరించారు. ఠాగూర్ స్వయం ఆర్థిక అభివృద్ధికి పిలుపునిచ్చారు. విద్యను వారి మాతృభాషలో అందించాలని ఆయన పట్టుబట్టారు. స్వయం సహాయం (ఆత్మశక్తి) అను విషయమును ప్రజలకు వ్యాప్తి చేయుటకు మేళాల పండుగలను ఉపయోగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇదియే మొత్తం బెంగాలు యొక్క తారకమంత్రంగా మారినది. దీని ఫలితంగా అన్ని ప్రదేశాలలో చేనేత వస్త్రాలు, సబ్బులు, కుండలు, అగ్గిపెట్టెలు మరియు తోలు వస్తువులు వంటి వాటిని అమ్మకం చేయు దుకాణాలు పెరిగాయి.



రవీంద్రనాథ్ ఠాగూర్

స్వదేశీ ఆలోచన యొక్క పరిణామం

స్వాతంత్ర పోరాట సమయంలో, స్వదేశీ ఉద్యమం అను ఆలోచన మొట్టమొదట 1905లో కొంతమంది కాంగ్రెస్ నాయకులలోను మరియు 1920లో గాంధీ గారి నాయకత్వములోను ఒక సిద్ధాంతంగా మారినది.

"స్వదేశీ" అనగా "ఒకరి సొంత దేశము"అని అర్థం. ఈ సిద్ధాంతపు మూలం 1872లో పూనా నందు మహదేవ్ గోవింద రాణడే తన వరుస ఉపన్యాసాలలో ఈ ఆలోచనలను ప్రాబల్యపరచినప్పటి నుండి ప్రారంభమైనది. రాణడే ప్రకారం ఒకరి సొంత దేశంలో ఉత్పత్తి చేయబడు వస్తువులకు వాడకం తక్కువ వున్నప్పటికీ ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలెను.

1920లో గాంధీజీ ఇది ప్రతి భారతీయుడు తన జన్మభూమికి చేయవలసిన బాధ్యత సహా స్వదేశీ ఆలోచనకు క్రొత్త వివరణ ఇచ్చారు. గాంధీజీ ప్రకారం స్వదేశీ అనునది ఒకరు తమ సొంత దేశంలో ఉత్పత్తి చేయబడు వస్తువులను మాత్రం ఉపయోగించడమే కాక, క్రింది విధంగా వివరించియున్నారు. స్వదేశీ అనునది మనలో గల మనోధైర్యం. అది ఎక్కువ దూరం నుండి పొందు వాటిని వదిలి, మనకు అతి దగ్గరగా చుట్టుప్రక్కల నుండి దొరకు వాటిని, సేవలను ఉపయోగించునట్లుగా ఇక్కడ ఉన్న ప్రజలచే తయారు చేయబడు వస్తువులను మాత్రమే మనం ఉపయోగించవలెను. అలాంటి (పరిశ్రమలు) వ్యాపారాలు ఎచ్చట అవసరమగునో అలాంటి ప్రదేశంలో అవి సమర్థవంతంగా, సంపూర్ణంగా పనిచేయుటకు సేవ చేయవలెను.

మీకు తెలుసా?

ప్రాంతీయ భాషలో విద్య అను భావన, స్వదేశీ ఉద్యమానికి చాలాకాలం ముందే 1902లో సతీష్ చంద్ర ముఖర్జీ చే డాన్ సొసైటీ (Dawn Society) స్థాపించినపుడే ఉద్భవించినది.

1905, నవంబర్ 5లో డాన్ సొసైటీ ఆధ్వర్యంతో విద్యకు గాను జాతీయ సంస్థ (National Society) ప్రారంభించబడినది. ఆగస్టు 1906లో బెంగాలు జాతీయ కళాశాల మరియు పాఠశాల స్థాపించబడినది. బానిస (వలస) ప్రభుత్వ సంస్థల నుండి బయటపడాలని సతీష్ చంద్ర విద్యార్థులకు భావోద్వేగ విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ, ఉద్యోగ అవకాశాలకు హామీ లేనందున ఇటువంటి ప్రయత్నాలు విఫలమయ్యాయి.

(ఆ) సమితీలు (Samitis)

ప్రజలను సమీకరించే మరో విజయవంతమైన పద్ధతి సమితుల (స్వచ్ఛంద దళాలు) ఏర్పాటు. ఈ సమితి సభ్యులకు వ్యాయామం ఇవ్వడం, నీతిని బోధించడం, కరువు సమయంలో వ్యాధి

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 24 20-04-2022 10:14:32

ప్రభావం వ్యాపించు సమయాలలో సేవ చేయుట. పండుగల సమయాలలో దేశీయ సందేశాలను వ్యాప్తి చేయడం, స్థానిక పాఠశాలలు మరియు మధ్యవర్తిత్వ న్యాయాలయాలను స్థాపించడం వంటి పలు కార్యకలాపాలలో ఈ సంస్థలు పాల్గొన్నాయి. తన సహజమైన శాంతియుత పోరాటం ద్వారా బ్రిటిష్ ప్రభుత్వంతో సహకరించకుండా ఉండుటయే దీని ఉద్దేశము.

ముస్లింలు, రైతులు మరియు అణగారిన ప్రజలలో తన స్థావరాన్ని విస్తరించ లేకపోవడంతో ప్రజలను సమీకరించే ఈ ప్రయత్నాలు విఫలమయ్యాయి. సమితి సహచరులు ఎక్కువమంది విద్యావంతులైన మధ్యతరగతి మరియు హిందూ ఉన్నత తరగతి నుండి సమీకరించబడ్డారు. అలాకాకుండా స్వదేశీ కార్యకర్తలు కొన్ని సమయాల్లో సామాజికంగా మరియు శారీరకంగా బలవంతపు పద్ధతులను ఆశ్రయించారు. ఉదాహరణమునకు, విదేశీ వస్తువులను కొనుగోలు చేయువారిని సామాజికంగా బహిష్కరించుట జరిగినది. ఈ నడవడికలు కుల సంస్థలు మరియు జాతీయవాద సంస్థల మూలంగా చేపట్టారు.

(ఇ) సాత్విక నిష్క్రియాత్మక వ్యతిరేకత (Passive Resistance)

బెంగాలు విభజనను రద్దు చేయు సంకేతాలు లేనప్పుడు, 1906 నుండి స్వదేశి ఉద్యమం భిన్నమైన మార్పు చెందినది. చాలామంది నాయకులు ఈ ఉద్యమాన్ని ఉపయోగించుకొని దేశవ్యాప్తంగా రాజకీయ స్వేచ్ఛ లేదా స్వరాజ్యం అను ఆలోచనను వ్యాప్తి చేయడాన్ని కోరుకున్నారు. సృజనాత్మక స్వదేశీ కార్యకలాపాలు అరవింద ఘోష్, బిపిన్ చంద్రపాల్ వంటి నాయకులచే, ఇతర తీవ్రవాద నాయకుల చేతనూ కఠినమైన వ్యతిరేకతకు గురియైయ్యెను. వారి నూతన మార్గదర్శకత్వంలో స్వదేశీ ఎజెండాలో క్రింది వాటిని కలిపారు. అవి: విదేశీ వస్తువులను బహిష్కరించడం, ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలను బహిష్కరించుట, న్యాయాలయాలను బహిష్కరించుట, గౌరవ బిరుదులను త్యజించుట, ప్రభుత్వ ఉద్యోగాలను వదిలి వేయుట, ఆంగ్లేయ అణచివేత విధానం భరించలేని స్థాయికి వెళ్లినచో ఆయుధ పోరాటాలను చేయుట. ఇలాంటి లక్షణాలు కలిగిన పోరాటాలకు ఆధ్యాత్మిక ప్రజలను సమీకరించుట అతి ముఖ్యమయ్యెను. మతంతో సహా ప్రాచీన సంప్రదాయ ముఖ్యత్వాలను చేర్చుకొనుట ఈ ఉద్యమాల అతి ముఖ్య భాగమయ్యెను.

2.4 తీవ్ర (అతివాద) జాతీయవాదం (Militant Nationalism)

ముందు చెప్పినట్లుగా లాలాలజపతిరాయ్, బాల గంగాధర తిలక్, బిపిన్ చంద్రపాల్ (లాల్–బాల్–పాల్) అని తరచుగా పిలువబడు ముగ్గురు ముఖ్య నాయకులు వంటి వారి సంఘ కార్యకలాపాల కారణంగా మహారాష్ట్ర, బెంగాలు, పంజాబు మూడును స్వదేశీ ఉద్యమ సమయంలో తీవ్ర జాతీయవాదానికి కేంద్ర బిందువుగా మారాయి.



లాల్, బాల్, పాల్

తీవ్ర జాతీయవాదులలో మరొక ప్రఖ్యాతి గాంచిన నాయకుడు అరవింద ఘోష్. ప్రారంభకాల భారత జాతీయవాదంతో పోల్చినచో ఈ విధమైన దేశీయ వాదం చాలా నమ్మకంతో కూడినదిగా వుండినది. మితవాద జాతీయవాదులు, తీవ్ర జాతీయవాదులు ఇరు వర్గాల వారికి ఆంగ్లేయ పాలన యొక్క మంచిచెడులను గురించి బాగా తెలుసు. మితవాద నాయకులు చర్చలు మరియు విన్నపముల మూలంగా

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 25 20-04-2022 10:14:32

పరిపాలించు వారిని సమాధానపరచి భారతదేశాన్ని సంస్కరించగలమని నమ్మకంతో పనిచేశారు. దీనికి విరుద్ధంగా వలస పాలకులు సామ్రాజ్యానికి అనుకూలమైన విషయాలను వదులుకోవడానికి ఇష్టపడరు, కాబట్టి వారు కారణాలను ఎప్పటికీ అంగీకరించరని తీవ్రవాద నాయకులు భావించారు.

1905లో అరవింద్ ఘోష్ వద్ద ఒక వ్యక్తి 'దేశభక్తి కలిగిన వాడిగా మారుట ఎట్లు?' అని అడిగాడు. గోడకు తగిలించిన భారతదేశ పటమును చూపిస్తూ అరవింద ఘోష్ ఈ విధంగా చెప్పారు. నీవు ఈ దేశపటాన్ని చూస్తున్నావా? అది ఒక దేశ పటం మాత్రం కాదు. బదులుగా భారతమాత యొక్క పటము, దానిలోని నగరములు, పర్వతములు, నదులు, అడవులు వంటివి భరతమాత శరీరమును నిర్మించియున్నాయి. ఆమె యొక్క పిల్లలే ఆమె పెద్ద మరియు చిన్న నరాలు భారతదేశాన్ని సజీవ తల్లిగా భావించి తొమ్మిది రెట్లు గౌరవ భక్తితో ఆమెను ఆరాధించండి" అని సమాధానమిచ్చిరి.

తీవ్ర జాతీయవాదం అప్పటివరకు ఉన్న రాజకీయ సంక్షోభం యొక్క స్వభావాన్ని మార్చింది. విద్యావంతులైన భారతీయ ప్రజలలో ప్రజాభిప్రాయం కల్పించిన సంక్షోభం అన్నది చాలా మంది ప్రజల వ్యతిరేకత కల్పించిన సంక్షోభంగా మారినది. ఈ విధమైన మార్పులు సంభవించినప్పటికీ తీవ్రవాదులు, మితవాదులతో సంబంధాన్ని కలిగి ఉండిరి. శాంతి మార్గం పోరాటాలను మీరి అతిక్రమించలేము అనుటలో చాలా సమయాలలో తీవ్రవాద నైతిక పోరాట పద్ధతుల్లో కట్టుబడి యుండిరని స్పష్టంగా కనబడినది. అయినప్పటికీ ప్రజల దేశభక్తి భావాలను మతం యొక్క లక్షణాలను ఉపయోగించి రెచ్చగొట్టారు.

(ఆ) స్వరాజ్యము లేదా రాజకీయ స్వేచ్ఛ (*Swaraj* or Political Independence)

తీవ్రవాద నాయకుల సాధారణ లక్ష్యాలలో ఒకటి స్వరాజ్యం లేదా స్వీయ పరిపాలన అగును. కానీ స్వరాజ్యం అనే అంశంపై నాయకులు భిన్నాభిప్రాయాలను వెలుబుచ్చిరి. తిలక్ ప్రకారం స్వరాజ్యం అనగా పరిపాలనలో భారతీయుల నియంత్రణ లేదా సొంత ప్రజల పరిపాలన మాత్రమే కానీ, ఇంగ్లాండుతో అన్ని సంబంధాలను తెంచుకొనుట కాదు. బిపిన్ చంద్ర పాల్ ప్రకారం విదేశీయుల పరిపాలన నుండి పూర్తిగా విముక్తి పొందటం అగును.

బెంగాలు, పంజాబు మరియు మహారాష్ట్ర వంటి ప్రాంతములలో పెరిగిన విప్లవకరమైన జాతీయవాదంపై అతివాదులు మితవాదుల నుండి భిన్నంగా ఉండిరి. మితవాదులు అతివాదులు గురించి విమర్శనలు చేసిరి. కానీ అతివాదులు మితవాదులుపై సానుభూతిని కలిగి యుండిరి. కానీ వారి రాజకీయ మారణహోమాలు మరియు వ్యక్తిగత ఉగ్రవాదం తీవ్ర దేశీయవాదులు అంగీకరించలేదు. దేశభక్తి విప్లవకారుల లక్ష్యాలతో తమలను విలీనం చేసుకోవడంతో తీవ్ర జాతీయవాదులు చాలా జాగ్రత్త వహించిరి.

హిందూ మత విశ్వాసాలతో పూత పూయబడి ప్రాధాన్యతతో చెప్పబడిన దేశభక్తిని ముస్లీంలు అంగీకరించలేదు. తమ మునుపటి నాయకుల వలే స్వదేశీ ఉద్యమ నాయకులు సమాజంలోని ఎక్కువ ప్రజలను ఐక్యపరచటంలో విఫలమైరి. 1908 నుండి తీవ్ర జాతీయవాదం క్షీణింప ఆరంభించెను. 1907లో జరిగిన సూరత్ విభజన దాని క్షీణతకు మరొక కారణమైనది.

సూరత్ విభజన (Surat Split)

1906లో మింటో ప్రభువు భారత వైశ్రాయిగా నియమితులైనప్పటి నుండి మితవాదులకు, అతివాదులకు మధ్య నెలకొన్న అభిప్రాయభేదాలు తీవ్రమైనది. అభిప్రాయభేదాలు పెరుగుతున్న సమయంలో 1906లో కలకత్తా సమావేశంలో మితవాద జాతీయవాదుల కోరికలను అంగీకరించి దాదాబాయ్ నౌరోజీ నాయకునిగా

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 26 20-04-2022 10:14:32

ఎన్నుకొనబడినందున విభజన నివారించబడింది. ఫిరోజ్ షా మెహతా నేతృత్వంలోని పలు మితవాద జాతీయవాదులు ఎన్నికలలో ఓడిపోయారు. స్వదేశీ, బహిష్కరణ, జాతీయ విద్య, స్వయం ప్రతిపత్తి వంటి వాటికి సంబంధించిన నాలుగు తీర్మానాలను తీవ్ర జాతీయవాదులు ఒక విధంగా నెరవేర్చిరి.



సూరత్ విభజన

కాంగ్రెస్ యొక్క మరొక సమావేశం తీవ్రవాదుల కోట అని పిలువబడే పూనాలో జరుపుటకు నిర్ణయించిరి. కలకత్తా సమావేశ ఫలితాలతో భయపడిన మితవాదులు సమావేశాన్ని సూరత్‌కు మార్చిరి. కాంగ్రెస్ యొక్క తదుపరి నాయకుని పదవికి మితవాదుల అభ్యర్థి రాష్ బిహారీ ఘోష్‌కు వ్యతిరేకంగా తీవ్రవాదులు లాలాలజపతిరాయ్‌ల పేరును ప్రతిపాదించిరి. ఉద్యమంలో చీలికను నివారించడానికి లాలా లజపతిరాయ్ పోటీ చేయడానికి నిరాకరించారు. 1906లో కలకత్తా సమావేశంలో ఆమోదించిన నాలుగు తీర్మానాలను అనుసరించాలా? లేదా? అను ప్రశ్నతో పరిస్థితి మరిగే దశకు చేరుకున్నది. ఈ తీర్మానాలను ఎజెండా నుండి తొలగించాలని ఫిరోజ్ షా మెహతా బృందం పిలుపునిచ్చింది. ఫెరోజ్ షా యొక్క ఈ ప్రణాళికను ఎదుర్కొనుటకు తీవ్రవాదులు రాష్ బిహారీ ఘోష్ ను నాయకునిగా ఎన్నుకొనుటను వ్యతిరేకించుటకు నిర్ధారించిరి. సమావేశం గందరగోళంతో ముగిసింది.



ఫిరోజ్ షా మెహతా

డిసెంబరు 1885లో ఏర్పాటైన కాంగ్రెస్ ఇప్పుడు మితవాదులు, అతివాదులు (తీవ్రవాదులు) అను రెండు బృందాలుగా విడిపోయిరి. సూరత్ విభజన తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ మునుపటికంటే ఆంగ్లేయులతో అధిక విశ్వాసంతో నడుచుకొన్నది. తీవ్రవాదులు లేని క్రొత్త కాంగ్రెస్ "మెహతా కాంగ్రెస్" అని పిలువబడినది. 1908 లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో మితవాదులు మాత్రమే పాల్గొనిరి. వారు ఆంగ్లేయ ప్రభుత్వంపై తమకున్న విశ్వాసాన్ని మళ్ళీ పునరుద్ఘాటించారు. ఆంగ్ల ప్రభుత్వానికి సవాలు చేయాలని ఉద్దేశం లేని కాంగ్రెస్ ఒక బలహీనమైన రాజకీయ సంస్థగా మారింది. తీవ్రవాదులతో ఈ విధమైన ఒక సంస్థను ఏర్పాటు చేయుటకు సాధ్యం కాలేదు. ముఖ్యనాయకులను అందరినీ ఖైదు చేసి చెఱసాలలో బంధించిన ప్రభుత్వ అణచివేత విధానమే దీనికి ముఖ్య కారణము.

2.5 విప్లవాత్మక జాతీయవాదం (Revolutionary Extremism)

1908లో తీవ్ర జాతీయవాదం క్షీణించి విప్లవాత్మక పోరాట కార్యకలాపాలు వెలువడ్డాయి. అహింస నుండి హింసకు మారుతున్నట్లు ఇది సూచిస్తున్నది. అంతేకాక కాంగ్రెస్ ప్రభుత్వమునకు చాలా మంది ప్రజల వ్యతిరేకత అనుటకు బదులుగా సమాజంలోని ఉన్నత వర్గాల వారి వ్యతిరేకత అను మార్పును ఇది సూచించుచున్నది. బెంగాలులో విప్లవాత్మక ఉగ్రవాదం ఇప్పటికే పెరిగింది. 1870లలో వివేకానంద చెప్పినట్లుగా ఉక్కుతో చేయబడిన శరీరమును, నరాలను



బంకించంద్ర చటర్జీ

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 27 20-04-2022 10:14:33

పోషించడానికి పలు ప్రదేశాలలో 'అక్కారా' అనబడు వ్యాయామ శాలలు స్థాపించబడినవి. బంకించంద్ర చటర్జీ యొక్క "ఆనంద మఠం" (ఆనంద్ మఠ్) అను నవల గణనీయమైన ప్రభావాన్ని చూపింది. ఈ నవల బెంగాలు విప్లవకర జాతీయవాదులచే విస్తృతంగా చదువబడినది. ఆ నవలలోని "వందేమాతరం" అను గీతం స్వదేశీ ఉద్యమానికి గీతంగా అయ్యింది.

స్వదేశీ ఉద్యమంలో వ్యక్తిగత హింసాత్మక విప్లవం పెరగడానికి మూడు అంశాలు దోహదపడ్డాయి.

- విదేశీ అణచివేత పాలనలో తరచుగా సహనం కోల్పోతున్న యువకులు రాజకీయేతర నిర్మాణాత్మక కార్యకలాపాలను కొంతవరకే ఆమోదించారు.
- యువకులకు నాయకత్వం వహించి, వారిని ఒక దీర్ఘకాల గొప్ప పోరాటంలో పాల్గొనునట్లు చేయుటలో తీవ్ర జాతీయవాదులు విఫలమయ్యారు, ఇది వ్యక్తిగత కార్యకలాపాల పెరుగుదలకు కారణమయ్యెను.
- విప్లవాత్మక కార్యాచరణ అనునది భారతీయ తేజస్సును (వీరత్వం) పునరుద్ధరించే సంకేత ప్రయత్నంలో ఒక భాగంగా కనిపించింది. దీనిని ఆంగ్లేయులు తరచు వ్యతిరేకిస్తారు, తృణీకరిస్తారని విప్లవాత్మక జాతీయవాదులు నమ్మిరి.

ఈ విధమైన నడవడికలు రష్యాలో జరిగినట్లు ప్రణాళిక చేయబడిన ఒక విప్లవమునకు దారి తీయలేదు. చాలా విప్లవాత్మక కార్యకలాపాలు నిర్దిష్ట అణచివేత ఆంగ్లేయ అధికారులను చంపుటకు జరిగిన ప్రయత్నాలు మాత్రమే.

(అ) అలీపూర్ పేలుడు కేసు (Alipore Bomb Case)

బెంగాలులో 1902లో పలు రహస్య సంఘాలు ప్రారంభించబడినప్పటినుండే విప్లవాత్మక జాతీయవాదుల కథ ప్రారంభమైనది. వాటిలో జతీంద్రనాథ్ బెనర్జీ, అరవింద్ ఘోష్ యొక్క సహోదరుడైన పరీందర్ కుమార్ ఘోష్ వంటి వారిచే కలకత్తాలో స్థాపించబడిన "అనుశీలన్ సమితి" అనునది అతి ముఖ్యమైనది. అదే విధంగా పులిన్ బిహారీ దాస్ అను వారి ప్రయత్నంతో "ఢాకా అనుశీలన్ సమితి" 1906లో స్థాపించబడింది. దీనితో సహా విప్లవాత్మక వారపత్రిక "యుగంధర్" ప్రారంభించబడినది. కలకత్తా అనుశీలన్ సమితి త్వరలో తన కార్యకలాపాలను ప్రారంభించినది. ఇది డబ్బు సంగ్రహించుట కొరకు ఆగస్టు 1906లో రంగ్‌పూర్‌లో మొదటి స్వదేశీ దోపిడిని నిర్వహించినది.

అదే సంవత్సరంలో హేమచంద్ర కనుంగో సైనిక శిక్షణ పొందుటకు ఫారిస్‌కు వెళ్ళిరి. 1908లో స్వదేశానికి తిరిగి వచ్చిన అతడు మణిక్తాలలోని ఒక వ్యవసాయ గృహం ఒక లౌకిక పాఠశాలలో బాంబు తయారు చేయు ఒక పరిశ్రమను స్థాపించిరి. అదే ఫాంహౌస్‌లో నివసిస్తున్న వారు అనేక వ్యాయామాలను పొందిరి. హిందూ సాంప్రదాయక విప్లవాలు మరియు ప్రపంచంలో పలు ప్రాంతాలలో జరిగిన విప్లవములను గురించిన పుస్తకాలను చదివిరి.



కుదిరంబోస్



ప్రఫుల్లా చాకీ

స్వదేశీ విప్లవకారుల పట్ల క్రూరముగా నడుచుకున్న డగ్లస్ కింగ్స్ ఫోర్ట్ అను ఆంగ్ల అధికారిని చంపుటకు ప్రణాళిక అక్కడ తయారుచేయబడింది. హత్య చేయు పనిని యువ విప్లవకారులైన 18 సం॥ నిండిన కుదిరామ్ బోస్, 19 సం॥ నిండిన ప్రఫుల్లా చాకి వంటి వారికి అప్పగించబడినది. 1908, ఏప్రిల్ 30లో వారు ప్రమాదవశాత్తు ఒక రథంపై గుండు (బాంబు) వేయడంతో కింగ్స్ పోర్ట్‌కు బదులుగా రెండు ఆంగ్లేయ మహిళలు చంపబడ్డారు.

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 28 20-04-2022 10:14:33

ప్రపుల్లా చాకి ఆత్మహత్య చేసుకోగా, కుదిరం బోస్ ఖైదు చేయబడి తర్వాత హత్య ప్రయత్నానిగాను ఉరితీశారు.

అరవింద ఘోస్‌తో పాటు అతని సోదరుడు బురీందర్ కుమార్ బోస్ మరియు 35 మంది సహచరులను ఖైదు చేశారు. చిత్తరంజన్ దాస్ ఈ కేసులో విప్లవ జాతీయ నాయకుల తరఫున వాదాడారు. ఇది అలీఫోర్ బాంబు కేసుగా పిలువబడింది. అరవింద ఘోస్ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఏ కుట్రలో పాల్గొన్నట్లు చూపించడానికి ఎటువంటి ఆధారాలు లేవని తీర్పులో చెప్పబడింది, ఘోష్ అన్నీ ఆరోపణల నుండి నిర్దోషిగా ప్రకటించబడ్డారు. బరీంద్ర ఘోస్ మరియు ఉల్లాస్కర్ దత్‌లకు మరణశిక్ష విధించబడింది (తరువాత జీవిత కారాగార శిక్షగా మార్చబడింది), మిగిలిన వారికి జీవిత కాలంపాటు దేశ బహిష్కరణ విధింపబడెను అలీపోర్ బాంబ్ కేసు విచారణ సంవత్సరం పొడవుగా గొప్ప ప్రభావాన్ని చూపింది మరియు జాతీయవాద విప్లవకారులను సామాన్య ప్రజలకు గొప్ప వీరులుగా చిత్రీకరించింది.

విచారణ మరియు పర్యవసానాలు (Trial and the Aftermath)

అతనిని నిర్దోషిగా ప్రకటించిన తరువాత అరవింద ఘోష్ ఆధ్యాత్మిక మార్గంలోనికి వెళ్ళారు. ఆ తరువాత తన స్థావరాన్ని పాండిచ్చేరికి మార్చారు. 1950లో మరణించే వరకు ఆయన అక్కడే ఉన్నారు. అరవింద ఘోష్ వూహించని విధంగా సాయుధ విప్లవాన్ని తీసుకురావాలనే ఆలోచన ఎప్పుడూ కార్యరూపం దాల్చలేదు. బెంగాల్‌లో విప్లవాత్మక కార్యకలాపాలు క్రమంగా తగ్గడానికి కారణం ప్రభుత్వ అణచివేత విధానము మరియు ప్రజల పరాయీకరణ. ఈ ప్రక్కన విప్లవాత్మక ఉగ్రవాదం కొన్ని సామాజిక పరిమితులతో బాధపడుతుంది. ఎందుకంటే విప్లవకారులు చాలామంది బ్రాహ్మణ, కామస్థ మరియు వైశ్య అను మూడు కులాల నుండి వచ్చారు.

(ఆ) ఆంగ్లేయుల అణచివేత విధానము (British Repression)

1908 డిసెంబరులో మింటో-మార్లే రాజ్యాంగ సంస్కరణములు ప్రకటించబడినవి. ఈ సంస్కరణములను మితవాదులు స్వాగతించిరి. కానీ అధికారములు ఏవియూ మార్చబడలేదని వారు వెంటనే గ్రహించిరి. కానీ మింటో చేపట్టిన చర్యలు విభజన ఏర్పరచు విధంగా మారినవి. ఇది వర్గ ప్రాతినిధ్యాన్ని ఏర్పాటు చేసి హిందూ-ముస్లింలను విభజించినది. ఇంకా కొన్ని అణచివేత చట్టాలను వలసవాద ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

- 1908 వార్త పత్రిక చట్టం (నేరానికి ప్రేరేపించడం) అభ్యంతరకరమైన వార్తలను ప్రచురించే ముద్రణాలయాల (ప్రెస్‌ల) ఆస్తులను జప్తు చేసే అధికారాన్ని న్యాయమూర్తులకు ఇచ్చింది. ఆంగ్లేయుల పాలనను విమర్శించు వార్తలను ముద్రించుట అసాధ్యంగా మారినది.
- 1910 నాటి ఇండియన్ ప్రెస్ చట్టం ప్రింట్ యజమానులు మరియు ప్రచురణకర్తలు భద్రతా డిపాసిట్ చెల్లించుటను తప్పనిసరి చేసినది. ఒకవేళ వారు అభ్యంతరకరమైన వార్తలను ప్రచురిస్తే ఈ మొత్తం తీసుకోబడుతుంది.
- భారత్ క్రిమినల్ చట్టంలో చేయబడిన సవరణ విచారణ లేకయే నిర్ణయాలు తీసుకోవడాన్ని అనుమతించింది. అంతేకాక ప్రజాశాంతికి ప్రమాదకరమైన సంస్థలను నిషేధించింది.

అణచివేత చర్యలు విస్తృతంగా చేపట్టినను విప్లవాత్మక జాతీయవాద కార్యకలాపాల ఆకర్షణ భారత జాతీయ ఉద్యమం నుండి తొలగిపోలేదు. కార్యకలాపాల కేంద్రము బెంగాలు నుండి పంజాబుకు మరియు ఉత్తరప్రదేశ్‌కు తరలించబడింది.

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 29 20-04-2022 10:14:33

2.6 తమిళనాడులో స్వదేశీ ఉద్యమము (Swadeshi Campaign in Tamil Nadu)

తమిళనాడులో ముఖ్యంగా తిరునల్వేలి జిల్లాలో జరిగిన స్వదేశీ ఉద్యమం చాలా ప్రాముఖ్యతను మరియు మద్దతును పొందింది. ఆంగ్ల పాలనకు వ్యతిరేకంగా సామూహిక కోపంతో ఒకేవిధంగా తమిళనాడులో జరిగిన స్వదేశీ ఉద్యమం అఖిలభారత లక్షణాలను కలిగియుండినది. అదే సమయంలో అది తమిళ భావాలతోను, గౌరవంతోను ఆదరించబడినది. తమిళనాడు కాంగ్రెస్‌లో మితవాదులు మరియు అతివాదులు మధ్య లోతైన విభజన ఉండినది.

(అ) ప్రాంతీయ భాషా ప్రసంగం యొక్క అభివృద్ధి (Development of Vernacular Oratory)

ప్రారంభంలో ఈ ఉద్యమం ఎక్కువగా బెంగాలు విభజనకు వ్యతిరేకమైన ప్రతిచర్యగా ఉండినది. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా తరచుగా సమావేశాలు జరిగాయి. ఇటువంటి సమావేశాలలో నాయకులు, విద్యార్థులు, న్యాయవాదులు మరియు కార్మికులు పాల్గొనుచుండిరి. ఆ సమావేశములో వ్యక్తులు స్థానిక భాషలో ప్రసంగాలు చేశారు. ఆంగ్ల భాషలో కాకుండా స్థానిక భాషలో ప్రసంగాలు చేయడం అనునటువంటి మార్పు ఆ కాలంలో జరిగిన ఒక ముఖ్యమైన పరిణామం అగును. ఇది తమిళనాడులో సామూహిక రాజకీయాలపై గొప్ప ప్రభావాన్ని చూపింది.

మద్రాసులోని మెరీనా సముద్రతీరంలో స్వదేశీ సమావేశాలు క్రమంగా జరుగుచుండెను. ఈ విధమైన సమావేశాలు మద్రాసులోని మూర్ మార్కెట్ కాంప్లెక్స్‌లో కూడా జరుగుచుండెను. 1905-07 నాటి పోలీసు నివేదికలో విద్యార్థులు చాలా ప్రమాదకరమైనవారని మరియు వారి కార్యకలాపాలు ప్రభుత్వమునకు వ్యతిరేకమైనవని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశంలో యూరోపియన్లను "వందేమాతరం" నినాదంతో విద్యార్థులు పలకరించేవారు. 1907లో చెన్నైకు విచ్చేసిన బిపిన్ చంద్రపాల్ చెన్నై సముద్రతీరంలో చేసిన ప్రసంగం ప్రేక్షకులలో భావోద్వేగాన్ని ఏర్పరచినది. అతని ఆగమనం తమిళనాడు అంతటా గొప్ప ప్రభావాన్ని చూపింది. తమిళంలో చేసిన బహిరంగ ప్రసంగాలు తమిళనాడు రాజకీయ కార్యకలాపాల ప్రారంభంలో కనిపించని కొత్త ప్రేక్షకులను సృష్టించాయి.

(ఆ) V.O.C. మరియు స్వదేశీ నీటి ఆవిరి నౌకా కంపెనీ

1906లో V.O. చిదంబరం ఆంగ్లేయుల సముద్రయాన ఆధిపత్యమునకు వ్యతిరేకంగా స్వదేశీ నౌకా కంపెనీని స్థాపించాలని ఆలోచనను వ్యక్తపరచినపుడు తమిళనాడులోని స్వదేశీ ఉద్యమం దేశం యొక్క దృష్టిని ఆకర్షించింది.


V.O. చిదంబరం

1906 లో V.O.C స్వదేశీ నీటియావిరి నౌకా కంపెనీ (Swadeshi Steam Navigation Company - SSNC) అనెడి భాగస్వామ్య సంస్థను నమోదు చేసిరి. మొత్తం పెట్టుబడి 10 లక్షలను 40 వేల షేర్లుగా విభజించి ఒక్కో పేరు 25 రూపాయల వంతున భారతీయులకు శ్రీలంక మరియు ఆసియా దేశాలకు చెందిన వారికి మాత్రమే విక్రయించింది. V.O.C, S.S. గలియా, S.S. లావో అను రెండు నీటియావిరి నౌకలను కొన్నారు. దేశపు ఇతర భాగాలలో స్వదేశీ కార్యకలాపాలు అనునవి క్రొవ్వొత్తులను తయారుచేయడం, గాజులు తయారు చేయడం వంటి సంకేత కార్యకలాపాలు జరిగినపుడు స్వదేశీ నీటియావిరి నౌకా కంపెనీని స్థాపించుట అనునది నిజంగా దృష్టిని ఆకర్షించునదిగా ఉంటుంది. V.O.C ఆ ప్రాంతం యొక్క గొప్ప చరిత్రను మరియు భారతదేశం యొక్క పురాతన సముద్రయాన వైభవాన్ని సమర్థించారు. స్వదేశీ ఉద్యమానికి మద్దతుగా ప్రజల

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 30 20-04-2022 10:14:33

అభిప్రాయాలను రేకెత్తించడానికి ఆయన వాటిని మళ్ళీ మళ్ళీ ప్రస్తావించారు.

V.O.C యొక్క స్వదేశీ ఉద్యమ తీరును జాతీయ నాయకులు ప్రశంసించారు లోకమాన్య తిలక్ తన కేసరి మరియు మారాఠా పత్రికలలో స్వదేశీ నౌకా కంపెనీ సాధించిన విజయాల గురించి రాశారు. అరవింద ఘోష్ స్వదేశీ ఉద్యమం ప్రయత్నాలను (కృషిని) మెచ్చుకొంటూ కంపెనీ షేర్లను విక్రయించుటకు సహకరించెను. పాండిదురై, హాజీ బకీర్ మహమ్మద్ ఇందులో ప్రధాన వాటాదారులు.



V.O.C. నౌక

ప్రారంభంలో ఆంగ్ల ప్రభుత్వం స్వదేశీ నౌకా కంపెనీని పట్టించుకోక అలక్ష్యం చూపినది. కాలక్రమేణా స్వదేశీ నౌకా కంపెనీ యొక్క ఆదరణ పెరగడంతో యూరోపియన్ అధికారులు ఏకపక్షంగా జాత్యహంకారంగా, వ్యత్యాస ధోరణితో నడుచుకొనిరి.

(ఇ) కోరల్ మిల్లు సమ్మె (The Coral Mill Strike)

సూరత్ సమావేశంలో పాల్గొని వెనుదిరిగిన తరువాత V.O.C ఒక రాజకీయ సంస్థను ప్రారంభించుటకు ప్రయత్నం చేసెను. ఒక మంచి వాక్ చాతుర్యం గల వ్యక్తిని వెదుకుతున్న సందర్భంలో స్వదేశీ ఉద్యమం గురించి బోధించుచుండిన సుబ్రహ్మణ్యంశివను సంప్రదించిరి. 1907లో ఫిబ్రవరి, మార్చ్ నెలలలో ఇద్దరు తూత్తుకుడి సముద్రతీరంలో ప్రతిరోజు బహిరంగ సమావేశాలలో ప్రసంగించిరి. ప్రజలకు స్వదేశీ గురించి, బహిష్కరణలు గురించి తెలియపరచిరి. వేలాదిమంది ప్రజలు ఈ సమావేశాలలో పాల్గొనిరి. ఈ బహిరంగ సమావేశాలను ప్రభుత్వము నిశితంగా పరిశీలించింది.

1908లో కోరల్ మిల్లు కార్మికుల దుర్భరమైన పని మరియు జీవన పరిస్థితులు V.O.C మరియు శివ దృష్టిని ఆకర్షించాయి. కొద్ది రోజుల తర్వాత ఈ ఇద్దరు నాయకులు కార్మికులతో చర్చించిరి, దీనితో 1908 మార్చిలో కార్మికులు సమ్మెకు దిగిరి. భారతదేశంలో ప్రారంభకాలంలో ప్రణాళికాబద్ధంగా జరుపబడిన సమ్మెలలో ఇది కూడా ఒకటి.

జాతీయ వార్తాపత్రికలు కోరల్ ప్రత్తి మిల్లు సమ్మెకు మద్దతు ఇచ్చాయి. అయినను మిల్లు యజమానులు పట్టించుకోలేదు. మిల్లు సమ్మెను అణచివేయుటకు ఆంగ్ల ప్రభుత్వము యజమానులకు అనుకూలంగా ఉండెను. కార్మికులకు ఇబ్బంది కలిగించు విధంగా ప్రభుత్వం తూత్తుకుడి నగరం మొత్తంగా సమావేశాలు జరుపుటకు నిషేధించినది. చివరకు మిల్లు యజమానులు కార్మికులతో చర్చలు జరిపి వారి కోరికలను అంగీకరించుటకు ఒప్పుకొనిరి.

కార్మికుల విజయం బెంగాలు అతివాదుల మధ్య ఉత్సాహాన్ని ఏర్పరచినది. బెంగాలు పత్రికలు ఈ విషయాన్ని ప్రశంసించినవి. ఈ విజయం విద్యావంతులు మరియు సాధారణ ప్రజల మధ్య సంబంధాన్ని సృష్టించింది. ఇదియే స్వరాజ్యమును కోరి వేయబడిన మొదటి గొప్ప అడుగు. "భారత కార్మికుల ఒక్కొక్క విజయం దేశానికి లభించిన విజయం" అని అరవింద ఘోష్ "వందేమాతరం" పత్రికలో ప్రశంసించెను.

(ఈ) సుబ్రహ్మణ్య భారతి: కవి మరియు జాతీయవాది (Subramania Bharati: Poet and Nationalist)

ఆంగ్లము మరియు తమిళ భాషలలో వెలువడిన వార్తాపత్రికల అభివృద్ధి తమిళనాడులో స్వదేశీ ఉద్యమానికి మద్దతుగా నిలిచింది. వార్తాపత్రికను ఉపయోగించి ప్రేక్షకులలో జాతీయవాద వార్తలను ప్రచారం చేసిన వారిలో ముఖ్యమైనవారు

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 31 20-04-2022 10:14:33

జి.సుబ్రహ్మణ్య భారతి ఒకరు. అతడు మరో ఐదుగురితో కలిసి ది హిందూ (*The Hindu*) మరియు స్వదేశీ మిత్రన్ (తమిళంలో ప్రచురించిన మొదటి దినపత్రిక)ను స్థాపించారు. 1906లో బర్సాల్ కాంగ్రెస్ సమావేశంలో ఆంగ్లేయుల చర్యలను విమర్శిస్తూ ఒక పుస్తకం ప్రచురించారు. స్వదేశీ మిత్రన్‌లో జాతీయవాదుల కార్యకలాపాలు గురించి ముఖ్యంగా V.O.C తూత్తుకుడిలో చేసిన ప్రసంగాలు గూర్చి వివరణాత్మక వార్తలను ప్రచురించారు.



జి.సుబ్రహ్మణ్య భారతి

భారత జాతీయ వాదం ఒక క్రొత్త మార్గదర్శకాన్ని ఎదురుచూస్తున్న సందర్భంలో (1904) సుబ్రహ్మణ్య భారతి స్వదేశీ మిత్రన్ పత్రికకు ఉప సంపాదకుడుగా నియమించబడెను. భారతి "చక్రవర్తిని" అను మాస పత్రికకు సంపాదకుడుగా కూడా పనిచేశారు. ఇది మహిళల పురోభివృద్ధికి అంకితమైన ఒక పత్రిక అగును.

రెండు సంఘటనలు సుబ్రహ్మణ్యం భారతి మీద గొప్ప ప్రభావాన్ని చూపినవి. మొదటిది ఐర్లాండ్ దేశపు మహిళ మరియు వివేకానందుని శిష్యురాలైన సోదరి నివేదితను అతడు 1905లో కలుసుకోవడం. గురుమణి (గురువు) అని అతనిచే పేర్కొనబడిన ఆ మహిళ అతని జాతీయవాద ఆలోచనలకు ప్రోత్సాహాన్ని అందించిరి. రెండవది ఆంగ్లేయ పరిపాలనను ఎట్లు ఎదుర్కొనవలెను అనుటను గురించి కాంగ్రెస్‌లో నెలకొన్న అభిప్రాయ గందరగోళం.

చట్ట నియమాలను అనుసరించాలనే మితవాద జాతీయవాదులను అతివాద జాతీయవాద నాయకులు "బిచ్చగాళ్ళు"గా హేళన చేసిరి. ఆంగ్లేయ పాలనను కొత్త విధానంలో ఎదుర్కొనవలెను అని తలచిన భారతీయర్‌కు అతివాదుల పద్ధతులు అంగీకరించినవిగా ఉండినవి. ఉదాహరణానికి కాంగ్రెస్ సూరత్ సమావేశం (1907) తర్వాత తిలక్ పట్ల అతనికి ఉన్న గౌరవం మరియు భక్తి ఇంకా పెరిగింది. తిలక్ యొక్క "టెనెట్స్ ఆఫ్‌ద న్యూ పార్టీ" (*Tenets of the New Party*) అను పుస్తకాన్ని భారతి తమిళంలోకి అనువదించారు. 1907లో సూరత్‌ను సందర్శించిన అతడు "చెన్నై మాగాణంలోని అతివాదుల గురించి" అను చిన్న పుస్తకాన్ని ప్రచురించాడు. భారతి సంపాదకుడిగా పనిచేసిన "ఇండియా" అను వారపత్రిక అతివాదుల స్వరముగా మారినది.

(ఉ) V.O.C మరియు సుబ్రమణ్య శివ ఖైదు మరియు జైలు శిక్ష (Arrest and imprisonment of V.O.C and Subramania Siva)



జైలు శిక్ష

6 నెలల జైలు శిక్షకు తరువాత బిపిన్ చంద్ర పాల్ 1907, మార్చి 9 న విడుదలయ్యారు. ఆ దినమును తమిళనాడు స్వదేశీ ఉద్యమ నాయకులు స్వరాజ్య దినముగా" తిరునల్వేలిలో కొనియాడుటకు నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ నిర్వాహకులు దీనికి అనుమతి నిరాకరించినప్పటికీ, V.O.C, సుబ్రహ్మణ్యం శివ, పద్మనాభర్ వంటి వారు పాల్గొనిరి. వారు 1908, మార్చి 12 న దేశద్రోహ నేరారోపణలతో ఖైదు చేయబడిరి.

ముఖ్యమైన స్వదేశీ ఉద్యమ నాయకులు ఖైదు చేయబడినందువలన కోపగించుకొన్న స్థానిక ప్రజలు హింసాత్మక కృత్యాలకు పాల్పడిరి. వ్యతిరేకత తెలుపు విధంగా దుకాణాలు మూయబడినవి. తిరునల్వేలిలో నగర సభ భవనం మరియు పోలీస్ స్టేషన్‌లను కాల్చివేసిరి. స్వదేశీ నాయకుల ఖైదును వ్యతిరేకిస్తూ ప్రత్తి మిల్లు కార్మికులు ఎక్కువమంది పరిశ్రమను వదిలి బయటకి వచ్చిరి. విప్లవకారులతో ఏర్పడిన

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 32 20-04-2022 10:14:33

ఘర్షణల వలన పోలీసులు కాల్పులు జరిపిరి. దానిలో నలుగురు చంపబడిరి.

1908 జూలై 7 లో V.O.C మరియు సుబ్రహ్మణ్యం శివ ఇద్దరూ దేశద్రోహ నేరం మోపబడి జైలులో బంధించబడిరి. ప్రభుత్వమునకు వ్యతిరేకంగా మాట్లాడిన నేరమునకుగాను సుబ్రమణ్య శివకు 10 సంవత్సరములు దేశ బహిష్కరణను, అతనికి సహాయం చేసినందుకుగాను V.O.C కు జీవిత ఖైదును (20 సం॥) విధించిరి. V.O.C ప్రభుత్వమునకు వ్యతిరేకంగా మాట్లాడినందుకు ఇంకా ఒక జీవిత ఖైదు విధించబడినది. తిరునల్వేలి పోరాటాలను ఎంత మేరకు ప్రభుత్వం గమనించినది అనుటను ఈ కఠిన శిక్షలు చెబుతున్నాయి.

ఈ ఘటనల ఫలితంగా ఆంగ్లేయ ప్రభుత్వ అణచివేత అనునది కొంత మంది నాయకులను ఖైదు చేయడంతో ఆగలేదు. వాస్తవానికి నిరసనలో చురుకుగా పాల్గొన్న ప్రజలు కూడా శిక్షించబడ్డారు. తిరునల్వేలి, తూత్తుకుడి ప్రాంతాలకు చెందిన ప్రజలకు శిక్షతోపాటు సామూహిక జరిమాన కూడ విధింపబడెను.

> ప్రభుత్వమునకు వ్యతిరేకంగా V.O.C, సుబ్రహ్మణ్య శివ కేసులో ఇచ్చిన తీర్పులోని కొన్ని అంశాలు (1908, నవంబర్ 4). "ప్రభుత్వమునకు వ్యతిరేకంగా ప్రజలను ప్రేరేపించడం అనునది ఎప్పుడైనా కానీ అతి ఘోరమైన నేరమని నాకు అనిపిస్తోంది. ఈ మాగాణంలో ఇలాంటి కేసులలో ఇదియే మొదటి కేసు అనునది సత్యం. కానీ ఈ నేరం కాలు పెట్టుటకు ఏ ఏ మాగాణాంలో స్థానమును పొందినదో వాటిలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు సాధారణ శిక్షలైన కొన్ని నెలల జైలుశిక్ష లేదా ఒకటి రెండు సం॥ జైలు శిక్ష అనునవి అనర్హులకు ఇవ్వబడిన మినహాయింపులను సూచించినదిగా అనిపిస్తుంది. శిక్ష అనునది నేరం చేసిన వారికే కాక, వారిని ఆదర్శంగా తీసుకొనే వారికి కూడా భయం కలిగించే విధంగా ఉండవలెను. దాదాపు ఒక విప్లవంగా ముగిసిన ఒక ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కోవాలి. విప్లవములను అణచివేయునపుడు కోల్పోయిన ప్రాణాలకు వారు నైతిక బాధ్యత వహిస్తున్నారని వారి ఖైదు నిర్ధారిస్తుంది".

(ఊ) ఆషే హత్య (Ashe Murder)

తూత్తుకుడిలో స్వదేశీ కార్యకలాపాలు అణిచివేయబడినవి. దాని తర్వాత స్వదేశీ ఉద్యమ నాయకులు ఖైదు చేయబడి అవమానించబడిరి. ఇవి యువతలో ఎక్కువ కోపాన్ని తెప్పించాయి. తిరునల్వేలి సంఘటనకు ప్రతీకారం తీర్చుకొనుటకు ఒక కుట్ర ప్రణాళిక చేయబడినది. ఆంగ్లేయుల అణచివేత గురించి పత్రికలు తరచుగాప్రచురించాయి. ఇది పరిపాలనకు వ్యతిరేకంగా ప్రజలలో కోపాన్ని రేకెత్తించుటలో ముఖ్యపాత్ర పోషించాయి.



వాంజినాథన్

తిరునల్వేలి జిల్లా కలెక్టర్ రాబర్ట్ ఆషే జూన్ 1911లో మణియాచ్చి రైల్వే నిలయంలో వాంజినాథన్ చే కాల్చి చంపబడెను. 1880లో ట్రావంకూర్ రాజ్యంలో జన్మించిన వాంజినాథన్, ఆ రాజ్యంలో పునలూర్‌లో వన సంరక్షకునిగా (ఫారెస్ట్ గార్డ్) పని చేశారు. "భారతమాత" అను విప్లవాత్మక జాతీయవాద బృందంలో (సంస్థ) అతడు ఒక సభ్యుడిగా వుండెను. యూరోపియన్ అధికారులను చంపడం ద్వారా భారతీయులను విప్లవమునకు రెచ్చగొట్టడమే ఈ సంస్థ యొక్క లక్ష్యం. ఈ కార్యకలాపాలు స్వరాజ్య పాలనకు దారితీస్తాయని వారు నమ్మిరి. ఈ ప్రణాళికలో భాగంగా వాంజినాథన్‌కు చేతి తుపాకిని ఉపయోగించుటకు శిక్షణను V.V. సుబ్రహ్మణ్యం పాండిచ్చేరిలో ఇచ్చారు.

మణియాచ్చి రైలు నిలయంలో ఆషేను కాల్చి చంపిన తరువాత వాంజినాథన్ కూడా అదే

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 33 20-04-2022 10:14:33

తుపాకితో తనను తాను కాల్చుకొనెను. అతని జేబులో ఉండిన లేఖ వాంజినాథన్ వంటి దేశభక్తి విప్లవకారుల ఆవేశములను అర్థం చేసుకొనుటకు మనకు ఉపయోగపడుతుంది.



V.V. సుబ్రమణ్యం

హత్య యొక్క పరిణామాలు (ఫలితాలు) (The aftermath of the Assassination)

హత్య తర్వాత జరిగిన దర్యాప్తులో నిందితులతో పాండిచ్చేరిలో అజ్ఞాతంగా ఉన్న V.V సుబ్రహ్మణ్యం మరియు ఇతరులు కలిసి పని చేసినట్లు బ్రిటిష్ వారు నిరూపించారు. పాండిచ్చేరి బృందం మరియు వారి కార్యకలాపాలపై ఆంగ్ల ప్రభుత్వం సందేహించింది. ఇటువంటి పరిస్థితి జాతీయవాద ఆలోచనలు ప్రచారం మరియు కార్యకలాపాలను అసాధ్యం చేసింది. హత్య పరిణామంగా ఆంగ్ల ప్రభుత్వం తీసుకున్న అణచివేత చర్యలు ఫలితంగా తమిళనాడులో జాతీయ ఉద్యమము మందగమనాన్ని ఎదుర్కొంది. 1916లో స్వదేశీ ఉద్యమంతో ఇది ఒక రకమైన పునరుజ్జీవనాన్ని పొందింది.

సారాంశము

- బెంగాల్ విభజన వల్ల ఏర్పడిన స్వదేశీ ఉద్యమాలు వలసవాద వ్యతిరేక చరిత్రలో ప్రధాన మలుపులు.
- ఇది రాజకీయ ప్రచారాలకు క్రొత్త యంత్రాంగాలను రూపొందించింది మరియు స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ కాలంలో కూడా దీర్ఘకాలిక ప్రతిఘటనను కొనసాగించడానికి ఈ ఉద్యమం ప్రేరణనిచ్చింది.
- స్వదేశీ ఉద్యమం సమయంలో ఆంగ్లభాషలో ప్రసంగించడం, మార్చబడి మాతృభాష (స్థానిక భాష) లో ప్రసంగించడం ద్వారా విషయ ప్రచారంలో గొప్ప విప్లవంగా మారింది.
- స్వదేశీ ఉద్యమం హింసాత్మకదోరనికి యువత మారుటకు మార్గం చేసింది.
- స్వదేశీ ఉద్యమ వాతావరణం జాతీయతకు సంబంధించిన ప్రాంతీయ భాషలలో చరిత్ర, సాహిత్యం, దేశభక్తి మరియు కవిత్వంపై ఆసక్తిని పెంచడంలో గొప్ప పాత్రను పోషించింది.
- జాతీయవాదులపై ఆంగ్లేయులు హింస ధోరణి చూపడంతో తీవ్ర జాతీయవాదులు తమ విధాన, నినాదాలను విస్తృతమైన ఆర్థిక ప్రతికూలతతో మరియు విస్తృత ప్రజలలో అనుసంధానం చేయడంలో విఫలమయ్యారు.
- హిందువులను ఐక్యపరచుటకు (సమీకరించుటకు) ఉపయోగించిన మతం మరియు మతపరమైన చిహ్నాలు ముస్లింలను వేరుపరచింది.

మూల్యాంకనము

AT810

I. సరియైన జవాబును ఎన్నుకొని వ్రాయుము

1. సూరత్ కాంగ్రెసు సమావేశమునకు కాంగ్రెస్ కొత్త నాయకుడిగా ఎవరి పేరు అతివాదుల చేత ప్రతిపాదించబడినది?
   (అ) అరవింద ఘోష్
   (ఆ) దాదాబాయ్ నౌరోజి
   (ఇ) ఫిరోజ్ షా మెహతా
   (ఈ) లాలా లజపతి రాయ్
2. క్రింది వాక్యములను పరిగణించండి
   (i) 1905లో బెంగాల్ విభజన బ్రిటిష్ వారి విభజించు మరియు పాలించు సిద్ధాంతమునకు సరియైన ఉదాహరణమగును.
   (ii) 1905లో కలకత్తా సమావేశము నందు సురేంద్రనాథ్ బెనర్జీ బ్రిటిష్ వారి వస్తువులు మరియు విద్యా సంస్థల బహిష్కరణకు పిలుపునిచ్చారు.
   (iii) 1905 ఆగస్టు 7వ తేదీ కలకత్తా పట్టణ సభా మందిర సమావేశంలో స్వదేశీ ఉద్యమమునకు అధికారిక ప్రకటన చేయబడినది.
   పైన ఇవ్వబడిన వాక్యములలో ఏవి సరైనవి?

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 34 20-04-2022 10:14:33

(అ) (i) మాత్రము

(ఆ) (i) మరియు (iii) మాత్రము

(ఇ) (i) మరియు (ii) మాత్రము

(ఈ) పైన ఉన్న అన్నీయూ

3. జాబితా I మరియు జాబితా II ను జతపరచండి మరియు క్రింద ఇవ్వబడిన సంకేతాలను ఉపయోగించి సరియైన జవాబులు ఎంచుకొనుము.

జాబితా I	జాబితా II
అ. భారతీయ పత్రిక చట్టం 1910	- 1. స్వయం పరిపాలన
ఆ. డాన్ సమాజం	- 2. స్వయం ప్రతిపత్తి కొరకు తిరుగుబాటు
ఇ. స్వరాజ్	- 3. జాతీయ కార్యకలాపాలను అణచివేయుట
ఈ. స్వదేశీ	- 4. జాతీయ విద్యా ప్రణాళిక సమితి

సంకేతాలు

	అ	ఆ	ఇ	ఈ
(అ)	3	1	4	2
(ఆ)	1	2	3	4
(ఇ)	3	4	1	2
(ఈ)	1	2	4	3

4. క్రింద ఇవ్వబడిన వాటిలో ఏవి సరిగ్గా జత చేయబడినది?

(అ) బకించంద్ర చటర్జీ - ఆనంద మఠం

(ఆ) జి. సుబ్రమణ్యం - డాన్ సమాజము

(ఇ) లార్డ్ మింటో - విశ్వవిద్యాలయ చట్టం 1904

(ఈ) అతివాదుల కేంద్రం - మద్రాసు

5. కలకత్తా అనుశీలన సమితి ------ చేత స్థాపించబడినది.

(అ) పులిన్ బెహారీ దాస్

(ఆ) హేమచంద్ర కనుంగో

(ఇ) జతీంద్రనాథ్ బెనర్జీ మరియు బరిందర్ కుమార్ ఘోష్

(ఈ) కుదిరాం బోస్ మరియు ప్రపుల్ల చాఖీ

6. **వాదన (A)** 1905 అక్టోబర్ 16వ తేదీని సంతాప దినంగా ప్రకటించారు.

కారణం (R) ఆరోజు బెంగాలు అధికారంగా రెండు మాగాణములుగా విభజించబడెను.

(అ) వాదన మరియు కారణము సరి. మరియు కారణం వాదనకు సరైన వివరణ.

(ఆ) వాదన మరియు కారణము సరి. మరియు కారణము వాదనకు సరైన వివరణ కాదు.

(ఇ) వాదన సరి మరియు కారణము తప్పు

(ఈ) వాదన తప్పు మరియు కారణము సరి.

7. **వాదన (A)** వి.ఒ. చిదంబరం స్వదేశీ నీట ఆవిరి నౌకాయాన సంస్థను స్థాపించెను.

కారణము (R) భారతదేశ సముద్ర తీరాన ఆంగ్లేయుల గుత్తాధిపత్యమును అతడు వ్యతిరేకించెను.

(అ) వాదన మరియు కారణము సరి కారణము వాదనకు సరైన వివరణ

(ఆ) వాదన మరియు కారణము సరి కారణము వాదనకు సరైన వివరణ కాదు

(ఇ) వాదన సరి మరియు కారణం తప్పు

(ఈ) వాదన తప్పు మరియు కారణము సరి

8. క్రింద ఇవ్వబడిన ప్రకటనలలో సుబ్రహ్మణ్య భారతికి సంబంధించని అంశములు ఏవి?

(అ) భారతి స్వదేశీ మిత్రన్ పత్రిక ఉపసంపాదకుడు.

(ఆ) భారతి "తిలక్ గారి " టెనేట్స్ ఆఫ్ ద న్యూ పార్టీ " పుస్తకమును తమిళ భాషలోనికి అనువాదం చేశారు.

(ఇ) భారతి యొక్క గురుమణి స్వామి వివేకానంద.

(ఈ) భారతి మహిళల పత్రిక "చక్రవర్ధినికి" సంపాదకుడు.

II. సంక్షిప్తంగా జవాబులు వ్రాయండి

1. మితవాదుల "యాచక సిద్ధాంతము" అని ఏది పిలువబడినది?

2. మహదేవ్ గోవింద్ రాణడే స్వదేశీ భావనను ఎట్లు వివరించెను?

3. బ్రిటిష్ ఇండియాలో జాతీయ అతివాదుల కేంద్రంగా గుర్తించబడిన నాయకులను తెలుపుము?

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 35 20-04-2022 10:14:33

4. 1908 నుండి తీవ్ర దేశీయవాదం ఎందులకు క్షీణిస్తూ వచ్చినది?
5. జాతీయవాద ఉద్యమమును అణచివేయుటకు వలస ప్రభుత్వం అనుసరించిన అణచివేత చర్యలు ఏవి?

III. క్లుప్తంగా జవాబులు వ్రాయండి

1. కాంగ్రెస్ విభజనకు కారణమైన సూరత్ సమావేశం యొక్క కార్యకలాపాలను గురించి ఒక లఘు వ్యాఖ్యను ఇవ్వండి.
2. స్వదేశీ ఉద్యమ సమయంలో చెలరేగిన వ్యక్తిగత హింసాత్మక చర్యలకు కారణాలను వివరించండి.
3. జన సమీకరణకు సమితులు ఉపయోగించిన పద్ధతుల ముఖ్య అంశాలు ఏవి?
4. 1908లో జరిగిన "కోరల్ మిల్లు" సమ్మె నుండి నీవు తెలుసుకున్నది ఏమి?
5. "అలీపూర్ బాంబు కేసు" ముఖ్యత్వమును గురించి రాయండి.
6. వి.ఒ. చిదంబరం స్వదేశీ ఉద్యమ ప్రయత్నం గురించి వ్రాయండి.
7. జిల్లా అధికారి ఆష్ వాంజినాథన్‌చే ఎందుకు చంపబడెను?

IV. వివరముగా జవాబులు వ్రాయండి

1. తమిళనాడులో స్వదేశీ ఉద్యమ కార్యకలాపాలను గురించి వ్రాయుము.
2. భారత జాతీయోద్యమములో చిదంబరం యొక్క పాత్రను వివరించుము.

V. కృత్యములు

1. సుబ్రహ్మణ్య భారతి కవితా దృష్టిపై ఒక ఉపన్యాసంను నిర్వహించండి.
2. "కప్పలోట్టియ తమిళన్" అను చలనచిత్రంను ప్రదర్శించండి.

పరిశీలనా గ్రంథాలు

1. Bipan Chandra, etal. *India's Struggle for Independence,* Penguin Books, New Delhi, 2016.
2. Sumit Sarkar, *Modern India 1885-1947, Pearson,* New Delhi, 2018.
3. Sekhar Bandopadhyay, *From Plassey to Partition and After: A History of Modern India, Orient BlackSwan,* Hyderabad, 2009.
4. A.R. Venkatachalapathy, 'In Search of Ashe, *'Ecnomic & Political Weekly, 9 Janauary 2009.*

A-Z పదకోశం

factionalism	difference of opinion or disagreement between two groups within a political organization.	వర్గ వాదం
intelligentsia	highly educated or the intellectual elite of a society	మేధావులు
annulment	invalidation, nullification	రద్దు, ప్రభావం శూన్యం
Swadeshi	made in one's own country	మాతృ దేశంలో తయారుచేయబడిన వస్తువులు
Boycott	refusal to take part in an activity or to buy a foreign product	బహిష్కరణ
triumvirate	a group of three persons dominating or holding control	త్రిమూర్తులు
seditious	Inciting people to rebel against the authority of a state	ప్రభుత్వ వ్యతిరేకత/ప్రభుత్వధిక్కారణ
punitive tax	a tax intended as punishment	సాముహిక జరిమానా

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 36 20-04-2022 10:14:34

అంతర్జాల కృత్యము (ICT CORNER)

తీవ్ర దేశీయవాద పెరుగుదల మరియు స్వదేశీ ఉద్యమం

ఈ కృత్యం నుండి మీరు భారతదేశ చారిత్రక మరియు రాజకీయ పటాలను తెలుసుకొనవచ్చును.



సోపానము - 1 అంతర్జాల అంతరాల తెరను తెరచి క్రింద ఇవ్వబడిన URL ను టైప్ చేయండి (లేక) QR కోడును స్కాన్ చేయండి.

సోపానము - 2 "ప్రపంచ చరిత్ర" పై క్లిక్ చేసి మరియు కనబడు తెరలో "ఇండియా" ను ఎంచుకోండి.

సోపానము - 3 తెరలో కనబడు విషయాన్ని ఒక్కొక్కటిగా అన్వేషించండి (ఉదా॥ 1903)



సోపానము 1



సోపానము 2



సోపానము 3

Web URL: https://www.euratlas.net/history/index.html

*Pictures are indicative only

*పేజీని లోడ్ చేయడానికి అంతర్జాల తెరకు అవసరమైతే ఫ్లాష్ ప్లేయర్ మరియు జావాస్క్రిప్ట్‌ను అనుమతించండి.

12th_History_Telugu_Medium_Chapter_2_.indd 37 20-04-2022 10:14:35

అధ్యాయము

3

భారత స్వాతంత్ర్య ఉద్యమముపై మొదటి ప్రపంచ యుద్ధ ప్రభావము

అభ్యసన లక్ష్యాలు

ఈ క్రింది వాటిని గూర్చి అవగాహన చేసుకొందురు.

- మొదటి ప్రపంచ యుద్ధము వలన ఏర్పడిన పరిస్థితులు, మితవాదులు మరియు అతివాదులు కలిసి, తిలక్ మరియు అనిబిసెంట్ యొక్క హోంరూల్ ఉద్యమము ద్వారా బ్రిటీషు ప్రభుత్వమునకు వ్యతిరేకంగా పోరాటమును నడుపుట.
- ఆంగ్లేయుల యొక్క అణిచివేత సిద్ధాంతములు, భారత ప్రభుత్వ రక్షణ చట్టమును అమలుపరుచుట.
- హిందూ ముస్లిము ఐక్యతకు తోడ్పడు లక్నో ఒప్పందము.
- జలియన్ వాలాబాగ్ మారణహోమము మరియు ఖిలాఫత్ ఉద్యమము ద్వారా హిందూ ముస్లిముల సంఘీభావము.
- భారత కార్మిక ఉద్యమముపై మొదటి ప్రపంచ యుద్ధము మరియు రష్యా విప్లవము యొక్క ప్రభావము.

పరిచయం

మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు జరిగిన అనేక సంఘటనలు భారత జాతీయవాద రాజకీయాలపై ప్రభావం చూపాయి. 1905లో జపాన్ రష్యాను ఓడించింది. 1908లో యువ టర్క్స్ మరియు 1911లో చైనా జాతీయవాదులు పాశ్చాత్య పద్ధతులు మరియు ఆలోచనలను ఉపయోగించి వారి ప్రభుత్వాలను పడగొట్టారు. మొదటి ప్రపంచ యుద్ధంతో పాటు ఈ సంఘటనలు 1916 మరియు 1920లలో భారత జాతీయవాదానికి నేపధ్యాన్ని అందించాయి.

ఐరోపా, ఆఫ్రికా మరియు పశ్చిమ ఆసియాలో సేవచేయడానికి బ్రిటీషువారు విస్తారంగా భారతీయుల బృందాన్ని నియమించారు. యుద్ధం తరువాత, సైనికులు భారతీయ సమాజంపై ప్రభావం చూపిన కొత్త ఆలోచనలతో తిరిగి వచ్చారు. భారతదేశం సుమారు 367 మిలియన్ల పౌండ్లలలో 229 మిలియన్ల పౌండ్లు ప్రత్యక్ష పన్నులుగాను మిగతా డబ్బు రుణముగాను యుద్ధ ఖర్చుల నిమిత్తము చెల్లించవలసి వచ్చెను. 250 మిలియన్ల పౌండ్ల విలువగల యుద్ధ సామాగ్రిని కూడ భారతదేశము పంపెను. ఇది ఆర్థిక ఇబ్బందులకు తీవ్ర కారణమైంది. భారతీయులలో అసంతృప్తిని రేకెత్తించెను. భారత జాతీయ కాంగ్రెసు మితవాదులు మరియు అతివాదులుగా విడిపోయినది. ముస్లీం లీగ్ యుద్ధంలో బ్రిటీష్ ప్రయోజనాలకు మద్ధతు ఇచ్చింది. 1916లో తిలక్ నేతృత్వంలోని 'అతివాదులు' కాంగ్రెస్‌పై నియంత్రణ సాధించారు. ఇది దక్షిణ భారతదేశంలో డా॥ అనిబిసెంట్ మరియు పశ్చిమ భారతదేశంలో తిలక్ నాయకత్వంలో భారతదేశంలో హోం రూల్ ఉద్యమము స్థాపించడానికి దారితీసెను. యుద్ధ సమయంలో కాంగ్రెస్ మళ్ళీ విలీనమైనది. 1916లో జరిగిన లక్నో ఒప్పందము ప్రకారము

12th_History_Telugu_Medium_Chapter_3.indd 38 20-04-2022 10:21:54

హిందువులు మరియు ముస్లింల మధ్య కుదిరిన ఐక్యత ద్వారా భారత జాతీయవాదం యొక్క బలం పెరిగింది.

యుద్ధ సమయంలో, పాశ్చాత్య విప్లవాత్మక ఆలోచనలు, విప్లవ జాతీయవాదులను ప్రభావితం చేశాయి. అందువల్ల బ్రిటిషువారు అణచివేతను చట్టాల ద్వారా జాతీయ ఉద్యమాన్ని అణచివేయడానికి ప్రయత్నించిరి. అణచివేత చర్యలలో అతిక్రూరమైనది రౌలత్ చట్టం. ఈ చర్యను భారత నాయకులు తీవ్రంగా విమర్శిస్తూ నిరసన సమావేశాలు ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ సంఘటనలైన రష్యా విప్లవము కూడ భారతదేశముపై తీవ్ర ప్రభావము చూపినది. మొదట ప్రపంచ యుద్ధములో 'టర్కీ ఓటమి మరియు సెవ్రైస్ ఒప్పందము' యొక్క తీవ్రమైన నిబంధనలు టర్కీ సుల్తాను మరియు ఖలీపాగా నున్న స్థానాన్ని బలహీనపరచాయి. ఈ అసంతృప్తి వలన ఖిలాపత్ ఉద్యమము ఉద్భవించినది.

భారతదేశము మరియు భారతీయులు యుద్ధంలో చురుకుగా పాల్గొన్నారు. బ్రిటన్ భారతదేశ విధేయతకు ప్రతిఫలమిస్తుందని నమ్మినారు. కాని నిరాశ మాత్రమే మిగిలింది. ఈవిధంగా భారతీయ సమాజం, ఆర్థిక వ్యవస్థ మరియు రాజకీయాలపై యుద్ధము అనేక ప్రభావాలను చూపించెను. ఈ పాఠంలో హోంరూల్ లీగ్ పోషించిన పాత్ర, లక్నో ఒప్పందంపై సంతకం చేయడానికి దారి తీసే అంశాలు మరియు దాని నిబంధనలు, బ్రిటీష్ వారి అణచివేత చర్యలు జలియన్ వాలాబాగ్ మారణకాండ, ఖిలాపత్ ఉద్యమము మరియు సంఘటిత కార్మికుల ఉద్యమ ఆవిర్భావం గురించి చర్చించెదము.

3.1 అఖిల భారత హోం రూల్ ఉద్యమము (All India Home Rule League)

భారత స్వాతంత్ర్య పోరాటములో అనేకమంది విదేశీయులు ముఖ్యపాత్ర పోషించిరి. అందులో



అనిబిసెంట్



జార్జ్ అరుండల్

A.O.హ్యూమ్ ప్రారంభ దశలో కీలకపాత్ర పోషించెను. 20వ శతాబ్దములో డా॥ అనిబిసెంట్ ఇటువంటి పాత్రనే పోషించెను. ఈమె ఐరీష్‌లో జన్మించెను. ఐరీష్ హోం రూల్ ఉద్యమము ఫాబియన్ సోషలిస్ట్ ఉద్యమం మరియు బ్రిటన్‌లో జనన నియంత్రణ ఉద్యమములో పాల్గొన్నది. ఈమె దివ్యజ్ఞాన సమాజము (థియోస్టికల్ సొసైటి)లో చేరి, 1893లో భారతదేశానికి వచ్చెను. ఈమె కేంద్రీయ హిందూ కళాశాలను బెనారస్‌లో స్థాపించెను. (తరువాత ఇది బెనారస్ హిందూ విశ్వ విద్యాలయంగా (Benaras Hindu University) పండిత్ మదన్‌మోహన్ మాలవ్యచే 1916లో మారినది.) 1907లో H.S.అల్కాట్ మరణానంతరము ఈమె థియోసాపికల్ సొసైటి లేక దివ్యజ్ఞాన సమాజము యొక్క అంతర్జాతీయ అధ్యక్షురాలుగా నియమింపబడెను. ఈ సంస్థ యొక్క ప్రధాన కార్యాలయము చెన్నై నందలి అడయారు నందు ఏర్పరచెను. ఇక్కడి నుండి ఈమె ఈ సమాజము యొక్క ముఖ్య భావనలను చురుకుగా ప్రచారము చేసెను. విద్యావేత్తలైన జమ్నాదాస్ ద్వారకాదాస్, జార్జ్ అరుండలే శంకర్‌లాల్ బ్యాంకర్, ఇందులాల్ యాజ్నిక్, C.P. రామస్వామి మరియు B.P. వాడియా వంటి వారి సహకారమును కూడ పొందినది.

1914లో బ్రిటన్ మొదటి ప్రపంచ యుద్ధములో ప్రవేశించినట్లు ప్రకటించినపుడు అది స్వేచ్ఛ మరియు ప్రజాస్వామ్యం కోసం పోరాడుతుందని పేర్కొన్నది. భారతీయ నాయకులు బ్రిటీషు యుద్ధ ప్రయత్నాలను విశ్వసించి మద్ధతు ఇచ్చారు. భారతదేశం పట్ల బ్రిటీషు వైఖరిలో మార్పులేనందున వారు భ్రమలు నుంచి

12th_History_Telugu_Medium_Chapter_3.indd 39 20-04-2022 10:21:54

బయటపడ్డారు. అంతేకాకుండా మితవాద మరియు అతివాద విభాగాలుగా విడిపోయిన భారత జాతీయ కాంగ్రెస్ స్వయంపాలన వైపు మరింత రాజకీయ సంస్కరణల కోసం ఒత్తిడి చేసేనంత బలంగా లేదు. టర్కీ సుల్తాను కేంద్రక శక్తులకు మద్దతుగా యుద్ధంలో ప్రవేశించిన తరువాత ముస్లింలీగ్‌ను బ్రిటీషువారు అనుమానస్పదంగా చూశారు.

ఈ నేపధ్యంలో అనిబిసెంట్ భారత రాజకీయాల్లోకి ప్రవేశించిరి. ఆమె 1914లో (The Common Weal) 'ది కామన్వీల్' అనే వార పత్రికను ప్రారంభించెను. స్వేచ్ఛ, జాతీయ విద్య సామాజిక మరియు రాజకీయ సంస్కరణలపై దృష్టి సారించినది. 1915లో "How India Wrought for Freedom" అను పుస్తకమును ప్రచురించెను. ఈ పుస్తకంలో జాతీయ చైతన్యం ప్రారంభం దాని ప్రాచీన గతంలోనే లోతుగా పొందుపరచబడివుండెనని ఆమె నొక్కి చెప్పింది.

ఇంగ్లాండు కష్టతరమైన కాలాన్ని భారతదేశానికి అనుకూలమైన కాలంగా భావించి సంస్కరణల కోసం భారత నాయకులు ఒత్తిడి చేయాలని ఆమె పిలుపునిచ్చింది. ఆమె ఇంగ్లాండులో పర్యటించి, భారతస్వేచ్ఛ కోసం అనేక ప్రసంగాలు చేసింది. పార్లమెంటులో భారతీయ పార్టీని ఏర్పాటు చేయడానికి కూడ ఆమె ప్రయత్నించినప్పటికీ అది విఫలమైంది. అయితే ఆమె పర్యటన భారతదేశం పట్ల సానుభూతిని రేకెత్తించింది. తిరిగి వచ్చిన తరువాత, ఆమె జూలై 14, 1915న 'న్యూ ఇండియా' అనే దినపత్రికను ప్రారంభించింది. బొంబాయిలో ఆమె తన స్వయం పాలన భావనను వెల్లడించింది. స్వయం పాలన అంటే దేశానికి ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వం దానికి బాధ్యత వహిస్తున్న సభ ఉండాలి. ఆమె ఈ ఆలోచనను వ్యాప్తి చేయడానికి బహిరంగ సమావేశాలను నిర్వహించినది. యుద్ధం తరువాత బ్రిటీషు కాలనీలు తరహాలో భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని డిమాండు చేసింది.

ఆమె తన లక్ష్యాలతో భారతదేశం కోసం హోం రూల్ లీగ్ ఉద్యమాన్ని సెప్టెంబరు 28, 1915లో స్థాపించిరి. ఐరీష్ హోంరూల్ తరహాలోమరొక ప్రత్యేక సంస్థను స్థాపించాలనే ఆలోచన మితవాదులకు నచ్చలేదు. తన ఉద్యమం విజయవంతం కావడానికి కాంగ్రెస్ పార్టీ అనుమతి అవసరాన్ని కూడ ఆమె గ్రహించింది. డిసెంబర్ 1915లో తిలక్ మరియు అనిబిసెంట్ ప్రయత్నాల వల్ల, కాంగ్రెస్ బొంబాయి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ యొక్క రాజ్యాంగాన్ని తగినవిధంగా మార్చింది. అతివాద విభాగ సమావేశంలో ఆమె సెప్టెంబర్ 1916కి ముందు హోం రూల్ లీగ్ కార్యక్రమాన్ని చేపట్టాలని పట్టుబట్టింది, విఫలమైతే తానే స్వయంగా హోం రూల్ లీగ్‌ను నిర్వహిస్తానని ప్రకటించింది. 1916లో రెండు హోం రూల్ ఉద్యమాలు ప్రారంభించబడ్డాయి. ఒకటి తిలక్ క్రింద మరొకటి అనిబిసెంట్ క్రింద ప్రారంభం కాగా వారు తమ పరిధిలోని కార్యకలాపాలతో బాగా గుర్తింపబడినది. హోం రూల్ యొక్క జంట లక్ష్యాలు బ్రిటీషు సామ్రాజ్యంలో భారతదేశానికి హోం రూల్ ఏర్పాటు మరియు మాతృభూమిపై గర్వకారణాన్ని భారతీయ ప్రజలలో కల్పించడం.

(అ) తిలక్ హోం రూల్ లీగ్ ఉద్యమం (Tilak Home Rule League)

తిలక్ హోం రూల్ లీగ్‌ను బొంబాయి ప్రావిన్స్ సమావేశంలో ఏప్రిల్ 1916లో బెల్గాం వద్ద స్థాపించెను. ఈ లీగ్ మహారాష్ట్రలో (బొంబాయి నగరంతో సహా) కర్ణాటక సెంట్రల్ మాగాణం మరియు బీరర్‌లో పనిచేయనుంది. తిలక్ లీగ్‌ను ఆరు శాఖలుగా విభజించి మిగిలిన భారత ప్రాంతాలను అనిబిసెంట్‌కు ఇచ్చెను.

తిలక్ తన ఉపన్యాసాల ద్వార హోం రూల్ డిమాండును ప్రాచుర్యంలోనికి తెచ్చెను. అతని లీగ్ యొక్క ప్రజాదరణ కర్ణాటక మరియు మహారాష్ట్రకు మాత్రమే పరిమితము చేయబడినది. అయితే ఏప్రిల్ 1917లో 14,000 మరియు 1918 ప్రారంభంలో

12th_History_Telugu_Medium_Chapter_3.indd 40 20-04-2022 10:21:54

32,000 మంది సభ్యత్వం పొందిరి. జూలై 23, 1916న తన 60వ పుట్టినరోజున తిలక్ హోం రూల్ ఆలోచనను ప్రచారం చేసినందుకు ఖైదు చేయబడ్డారు.

హోం రూల్: ఇది తమ ప్రజలు రాజకీయ విధేయులుగా ఉండాలనే షరతుపై కేంద్ర లేదా స్థానిక ప్రభుత్వం దాని ఆధారిత రాజకీయ విభాగాలకు మంజూరు చేసినదే స్వయం ప్రభుత్వంను సూచిస్తుంది. పురాతన రోమన్ సామ్రాజ్యం మరియు ఆధునిక బ్రిటీషు సామ్రాజ్యంలో ఇది ఒక సాధారణ లక్షణం. ఐర్లాండులో హోం రూల్ ఉద్యమము 1880లో పుంజుకొంది. ఐర్లాండ్ ప్రభుత్వ చట్టం (1920) ప్రకారం దేశాలలో హోం రూల్ ఉత్తర ఐర్లాండులో స్థాపించబడినది. తరువాత ఆంగ్లో – ఐరీష్ (Anglo -Irish) (1921) ఒప్పందము ప్రకారము తక్కిన దక్షిణ దేశాలలో హోం రూల్ ఉద్యమము స్థాపించబడినది.

(ఆ) అనిబిసెంట్ హోం రూల్ లీగ్ (Anni Besants Home Rule League)

కాంగ్రెస్ నుండి ఎటువంటి సంకేతములు రానందువల్ల అనిబిసెంట్ 1916లో మద్రాసు నందు హోం రూల్ లీగ్‌ను స్థాపించెను. ఈ లీగ్ శాఖలను కాన్పూర్, అలహాబాదు, బెనారస్, మధుర, కాలికట్ మరియు అహ్మద్‌నగర్‌లో స్థాపించెను. ఆమె యొక్క విస్తృతమైన పర్యటనల ద్వార లీగ్ ఆలోచనలను వ్యాప్తి చేసెను. "భారతదేశం యొక్క విధేయత యొక్క విలువ భారతదేశ స్వేచ్ఛ" అని ప్రకటించెను. కాంగ్రెస్ నిష్క్రియాత్మకతపై అసంతృప్తి చెందిన మితవాద కాంగ్రెస్ సభ్యులు హోం రూల్ లీగ్‌లో చేరిరి. జవహర్‌లాల్ నెహ్రూ, మహ్మద్ అలీ జిన్నా, బి. చక్రవర్తి, జితేంద్రలాల్ బెనర్జీ, సత్యమూర్తి మరియు ఖాలిక్జామన్ లీగ్ సభ్యత్వాన్ని తీసుకుంటున్నందున లీగ్ యొక్క ప్రజాదరణను అంచనా వేయవచ్చు. బెసంట్ యొక్క హోం రూల్ ఉద్యమము మద్రాసులో బాగా ప్రాచుర్యం పొందడంతో, మద్రాసు ప్రభుత్వం దానిని అణచివేయాలని నిర్ణయించింది. విద్యార్థులు ఈ ఉద్యమ సమావేశములో పాల్గొనడాన్ని మద్రాసు ప్రభుత్వం నిషేధించింది. జూన్ 1917లో బెసెంట్ ఆమె సహచరులు, బి.పి. వాడియా మరియు జార్జ్ అరుండాలేలను ఉదకమండలములో రాజకీయ కారణాల వల్ల ఖైదు చేసిరి. ప్రభుత్వ బలంగా లీగ్ మద్దతుదారులను అణచివేసింది. కానీ నూతన ధృడ సంకల్పముతో వారు ప్రతిఘటించడం ప్రారంభించారు. బెసెంట్‌కు మద్దతుగా ఎస్. సుబ్రహ్మణ్యం తన నైట్‌హుడ్‌ను (Knight hood) త్యజించారు. మదన్‌మోహన్ మాలవ్య మరియు సురేంద్రనాథ్ బెనర్జీ ఇంతకు ముందు ఉద్యమమునకు దూరముగానున్న వారు తమకు తామే ఈ ఉద్యమములో చేరారు. జూలై 28, 1917న సమావేశమైన AICC (అఖిల భారత కాంగ్రెస్ కమిటీ) సమావేశంలో తిలక్ నాయకులను విడుదల చేయకపోతే శాసనోల్లంఘనను చేపట్టాలని సూచించారు. గాంధీజీ ఆదేశాల మేరకు జమ్నాదాస్, ద్వారకాదాస్ మరియు శంకర్లావ్ బ్యాంకర్ వెయ్యి సంతకాలను సేకరించి బెసంట్ మరియు ఇతర నాయకుల ఖైదును రద్దు చేయమని బెసంట్ నిర్బంధ స్థలానికి వెళ్ళారు. తీవ్రమైన వ్యతిరేకత నడుమ నాయకులను విడుదల చేసిరి.

ఆగష్టు 20, 1917 కొత్త విదేశాంగ కార్యదర్శి మాంటేగు భారతదేశంలో బ్రిటీషు పాలన యొక్క స్వయం పాలక సంస్థలు మరియు బాధ్యతాయుతమైన ప్రభుత్వం లక్ష్యం అని ప్రకటించిరి. దాదాపు ఆ రాత్రి ఈ ప్రకటన బెసెంట్‌ను సన్నిహిత విధేయురాలిగా మార్చింది. సెప్టెంబరు 1917లో ఆమె విడుదలైనప్పుడు, ఆమె 1917లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కలకత్తా సమావేశమునకు అధ్యక్షురాలుగా ఎంపికయ్యారు.

12th_History_Telugu_Medium_Chapter_3.indd 41 20-04-2022 10:21:54

(ఇ) హోం రూల్ ఉద్యమము యొక్క ప్రాముఖ్యత: (Importance of Home Rule Movement)

హోం రూల్ ఉద్యమము సామూహిక ఐక్యతకు తోడ్పడి గాంధీజీ సత్యాగ్రహమును స్థాపించుటకు దారితీసినది. ప్రారంభకాల గాంధీ సత్యాగ్రహాలలో కొంతమంది హోం రూల్ ఉద్యమములో సభ్యులుగా వున్నారు. గాంధీ ఆందోళన పద్ధతిని వ్యాప్తి చేయడానికి వారు లీగ్ సృష్టించిన నెట్‌వర్క్‌ను ఉపయోగించిరి. కాంగ్రెస్, ముస్లింలీగ్, బ్రాహ్మణ కౌన్సిల్ మరియు కార్మిక సంస్థతో సహా అన్ని విభాగాలలో విభిన్న సభ్యత్వం పొందిన మొదటి భారత రాజకీయ ఉద్యమము హోం రూల్ లీగ్.

(ఈ) హోం రూల్ ఉద్యమం పతనము : (Decline of Home Rule Movement)

అనిబిసెంట్ మాంటేగు సంస్కరణలు అంగీకరించడంతో హోం రూల్ ఉద్యమము పతనము ప్రారంభమైనది. తిలక్ 1918లో బ్రిటన్ వెళ్ళి "ఇండియన్ అశాంతి" (INDIAN UNREST) పుస్తక రచయిత వాలైంటన్ సిరోలి (Valentine Chirol) పై పరువు నష్టం దావా వేసెను.

బ్రిటీష్ పాలనలో భారతదేశం స్వయం ప్రతిపత్తి (Domonion) హోదా పొందడం కోసం బ్రిటీషు పార్లమెంటు సభ్యులు హోం రూల్ లీగ్‌ను ఇండియన్ కామన్ వెల్త్ లీగ్‌గా మార్పు చేశారు. తరువాత 1929లో కామన్ వెల్త్ లీగ్‌ను V.K. క్రిష్ణమీనన్ ఇండియన్ లీగ్‌గా పేరు మార్చారు.

3.2 యుద్ధ ప్రభావం (Impact of the War)

మొదటి ప్రపంచ యుద్ధానికి దారితీసిన సంవత్సరములలో భారతదేశంలో రాజకీయ పరిస్థితి అస్తవ్యస్తంగా ఉండెను. మితవాద జాతీయవాదుల మరియు ముస్లింలీగ్ యొక్క మద్ధతు పొంది తద్వారా అతివాద జాతీయవాదాన్ని వేరుచేయడానికి బ్రిటీషువారు 1909లో మింటో మార్లే సంస్కరణలు అమలు చేశారు. మితవాద జాతీయవాదులు వేచి చూసే సిద్ధాంతమును పాటించిరి. ముస్లింలీగ్ తమకు ఒసగిన నియోజకవర్గాలను అంగీకరించినది. 1913లో లీగ్ నందు క్రొత్త తరం నాయకులు చేరిరి. కాంగ్రెస్ పార్టీ సభ్యుడుగా నున్న మహ్మద్ అలీ జిన్నా అందులో ఒకరు. ఆయన ముస్లింలీగ్‌లో అనేక సంస్కరణలు చేపట్టారు.



మింటో

మొదటి ప్రపంచయుద్ధం భారతదేశంలో విప్లవాత్మక జాతీయవాద ఉద్యమానికి అనుకూలమైన పరిస్థితులను సృష్టించింది. యుద్ధ సమయంలో బ్రిటన్ ఎదుర్కొన్న గడ్డు పరిస్థితులను విప్లవవాదులు తమకు అనుకూలంగా మార్చుకొనిరి. ఇందులో నుంచి ఆవిర్భవించినదే గద్దర్ ఉద్యమం.



మార్లే

మొదటి ప్రపంచ యుద్ధ స్వాతంత్ర్య పోరాటం పెద్ద ప్రభావాన్ని చూపింది. మొదట బ్రిటీష్ ప్రభుత్వం భారత మద్ధతు గురించి పట్టించుకోలేదు. పశ్చిమ ఆసియా మరియు ఆఫ్రికా వైపు యుద్ధ ఛాయలు కమ్మిన తరువాత బారతదేశ మద్ధతును బ్రిటన్ ఎదురుచూసినది. ఇటువంటి పరిస్థితులలో తీవ్రమైన ఒత్తిడిని బ్రిటీషు ప్రభుత్వముపై పెంచి సంస్కరణలు తీసుకోరావలనని నాయకులు నిర్ణయించారు. 1915లో బొంబాయిలో వార్షిక సమావేశంలో కాంగ్రెస్ మరియు ముస్లిం లీగ్ ఇదే అంశంపై చర్చించాయి. అక్టోబరు 1916లో ఇంపీరియల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికైన ముస్లిం సభ్యులు వైస్రాయికి వ్రాసిన లేఖలో యుద్ధానాంతరము సంస్కరణల అవసరాన్ని నొక్కి చెప్పారు. దీనికి బ్రిటీషు ప్రభుత్వము స్పందించలేదు. కాంగ్రెస్

12th_History_Telugu_Medium_Chapter_3.indd 42 20-04-2022 10:21:55

మరియు ముస్లిం లీగ్ 1916 నవంబరు కలకత్తాలో సమావేశమై ఈ లేఖను గూర్చి చర్చించారు. యుద్ధానంతరము శాసనసభ నిర్మాణము మరియు ఇరు సమూహములకు అనుమతించవలసిన ప్రతినిధుల సంఖ్యను గురించి ఇరు పక్షములు పరస్పరము అంగీకరించినవి.

దీనికి సమాంతరంగా తిలక్ మరియు అనిబెసెంట్ హోం రూల్ లీగ్‌కు సలహా ఇచ్చారు. వారి ప్రయత్నాల ఫలితంగా బొంబాయి సమావేశములో అతివాద జాతీయ భావము కలిగిన వారిని మళ్ళీ లీగ్‌లో విలీనం చేసుకోవడం మరియు కాంగ్రెసు నియమ నిబంధనలలో సవరణలు చేపట్టినది. కాంగ్రెస్, ముస్లింలీగ్ వార్షిక సమావేశము లక్నోలో నిర్వహించినవి. దీనితో 1916 లక్నో సమావేశము ప్రాముఖ్యతను సంతరించుకొన్నది. కాంగ్రెస్ నాయకుడు అంబికా చరణ్ మజూమ్‌దార్ అతివాద జాతీయ భావము కలిగిన వారిని ఆహ్వానించెను.

"పదేళ్ళు బాధాకరమైన విభజనల తరువాత, కలసి ఉంటే కలదు సుఖం, వేరు పడినచో నష్టపోతుమని కాంగ్రెస్ పార్టీ గ్రహించింది. చివరికి సహోదరులు తమ సహోదరులను కలుసుకొన్నారు''. తీవ్రమైన దేశభక్తి కలిగిన నాయకులు తిరిగి పార్టీకి రావడంతో కాంగ్రెస్ పాత శక్తిని పుంజుకొంది.



A.C. మజుందార్

లక్నో ఒప్పందం లేదా కాంగ్రెస్ లీగ్ ఒప్పందం అని పిలువబడే ఒప్పందం క్రింద కాంగ్రెస్ మరియు ముస్లింలీగ్‌ను విలీనం చేయడంలో తిలక్ మరియు అనిబెసెంట్ కీలకపాత్రను పోషించారు. ఈ ఒప్పందంలో జిన్నా యొక్క పాత్ర గణనీయమైనది. నవంబరు 1916లో కలకత్తాలో ఆమోదించబడిన ఒప్పందాలు డిసెంబరు 1916లో కాంగ్రెస్ మరియు ముస్లింలీగ్ యొక్క వార్షిక సమావేశాలతో ఆమోదించబడ్డాయి.

3.3 లక్నో ఒప్పందములోని ముఖ్యాంశములు: (Provision of the Lucknow Pact)

i) పరిపాలనా మరియు ఆర్థిక విషయాలపై కేంద్ర నియంత్రణ లేకుండా ప్రావిన్స్ (మాగాణము)లు స్వతంత్రముగా వ్యవహరించాలి.

ii) కేంద్ర మరియు స్థానిక శాసనమండలి సభ్యులలో 4/5 వంతు సభ్యులు ఎన్నుకోబడుదురు మరియు 1/5 మంది సభ్యులు నియమించబడుతారు.

లాల హర్దయాళ్ 1913లో సోహన్‌సింగ్ బాగ్నా నాయకత్వంలో ఘసిపిక్ హిందూస్థాన్ సంస్థను స్థాపించారు. ఈ సంస్థను గద్దర్ పార్టీ అనికూడ పిలిచేవారు. (ఉర్దూ భాషలో గద్దర్ అనే పదానికి పోరాటం అని అర్థము). ఈ పార్టీలో ఎక్కువగా అమెరికా మరియు కెనడా దేశములకు వలస వచ్చిన సిక్కులు ఉన్నారు. ఈ పార్టీ గద్దర్ అనే వారపత్రికను కూడ ప్రచురించినది. 1913 నవంబర్ 1న శాన్‌ఫ్రాన్సిస్‌కో నుండి ఈ పత్రిక ప్రచురించబడినది. తరువాత పంజాబీ, హిందీ మరియు ఇతర భాషలలో ప్రచురించడినది.



లాల హర్దయాళ్

గద్దర్ ఉద్యమము భారతస్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రధాన అధ్యాయం. ('కోమగటమరు' అనే ఓడ కెనడా నుండి భారతీయ వలసదారులతో భారతదేశమునకు తిరిగి వచ్చింది). భారతదేశానికి వచ్చిన వెంటనే అనేకమంది బ్రిటీషు పోలీసులచే చంపబడ్డారు. కొంతమంది ఖైదు చేయబడ్డారు. ఈ సంఘటన భారత జాతీయ ఉద్యమము మీద తీవ్రమైన ముద్ర వేసినది.

12th_History_Telugu_Medium_Chapter_3.indd 43 20-04-2022 10:21:56

iii) మాగాణ మరియు కేంద్ర శాసనసభలలో 4/5 వంతు సభ్యులు ఎన్నికల ద్వారా ఎన్నుకోబడుదురు.

iv) కేంద్ర కార్యనిర్వాహక సభ సహా కార్యనిర్వాహక సభ సభ్యులు 1/2 వంతు ఆయా సభల నుండి ఎన్నుకోబడిన సభ్యులు భారతీయులుగా వుండవలెను.

v) మాగాణ సభ (ప్రొవిన్షియల్ కౌన్సిల్) ఎన్నికలలో ముస్లింములకు ప్రత్యేక నియోజకవర్గములను కేటాయించుటకు కాంగ్రెస్ అంగీకరించినది. హిందూ మరియు సిక్కు మైనారిటీ వర్గములకు కేటాయించబడిన పంజాబు మరియు బెంగాలు మాగాణముల తప్ప అన్ని మాగాణములలో వారికి అనుకూలముగా ప్రాధాన్యత ఇవ్వడానికి కాంగ్రెస్ అంగీకరించింది. ఖిలాపత్ ఉద్యమము మరియు గాంధీజీ యొక్క సహాయ నిరాకరణ ఉద్యమములకు కాంగ్రెస్ ముస్లింలీగ్‌లు తమ సహకారాన్ని అందించాలని ఈ ఒప్పందములో సూచించబడినది.

vi) స్థానిక మరియు కేంద్ర ప్రభుత్వాలు తమ కౌన్సిలు ఆమోదించిన తీర్మానాలకు అనుగుణంగా పనిచేయడానికి బాధ్యత వహిస్తాయి. గవర్నర్ జనరల్ లేదా పాలకమండలి నిర్బంధ ఉత్తర్వు ఉన్న సందర్భంలో ఈ తీర్మానాన్ని కనిష్టము ఒక సంవత్సరము లోపల మళ్ళీ తీర్మానించబడినచో అది ఆచరణకు వచ్చును.

vii) భారత ప్రభుత్వానికి మరియు విదేశీ వ్యవహారాల మంత్రి మధ్య సంబంధాలు, స్వయంప్రతిపత్తి (Dominion) భూభాగం యొక్క వలస రాజ్య కార్యదర్శి మరియు భారతదేశం మధ్య సంబందాలకు సమానంగా వుంటాయి.

లక్నో ఒప్పందం హిందూ – ముస్లిముల ఐక్యతకు మార్గం సుగమం చేసింది. లక్నో ఒప్పందం యొక్క ప్రధాన రూపశిల్పి జిన్నాను "హిందూ – ముస్లిం ఐక్యత రాయబారి" అని సరోజిని నాయుడు పిలిచారు.

కాంగ్రెస్ మరియు ముస్లిం లీగ్‌లోని విద్యావంతులైన తరగతి ఉమ్మడి లక్ష్యంతో కలిసి పనిచేసిందని లక్నో ఒప్పందం నిరూపించింది. ఖిలాపత్ మరియు సహాయ నిరాకరణ సమయంలో ఈ ఐక్యత ఉచ్ఛస్థితికి చేరుకున్నది.

3.4 వలస ప్రభుత్వం అణచివేత చర్యలు: (Repressive Measures of the Colonical State)



కాంగ్రెస్‌కు సమాంతరంగా హింసాత్మక పద్ధతుల ద్వారా బ్రిటీష్ పరిపాలనను పడగొట్టడానికి విప్లవ సమూహాలు ఉద్భవించినవి. భారత స్వాతంత్ర్య పోరాటములో విప్లవాత్మక ఉద్యమాలు ముఖ్యమైన పాత్ర పోషించాయి. ఇది 19 శతాబ్ద చివరిలో ప్రారంభమై బెంగాలు విభజన కాలంలో తీవ్రస్థాయికి చేరుకుంది. సంపూర్ణ స్వాతంత్ర్యము విప్లవకారుల ముఖ్యమైన డిమాండు. మహారాష్ట్ర, బెంగాల్ మరియు పంజాబు విప్లవాత్మక కార్యకలాపాలకు చురుకైన ప్రదేశాలుగా మారాయి. తక్కువ వ్యవధిలోనే చెన్నై (మద్రాసు) మాగాణము విప్లవాత్మక కార్యకలాపాలకు చురుకైన వేదికగా మారినది.

పురోగతి చెందుచున్న జాతీయ ఉద్యమమును అణచివేయుటకు ప్రభుత్వము అనేక చర్యలు చేపట్టినది. జాతీయ వాదుల కార్యకలాపములను గూర్చి రహస్యముగా సమాచారమును సేకరించుటకు 1903లో లార్డ్ కర్జన్ ప్రభువు కేంద్ర విచారణ సంస్థ (CID) ను ఏర్పరచెను. పత్రికలు (కుట్రలను ప్రోత్సహించు) చట్టము (1908), ప్రేలుడు పదార్థముల చట్టం (1908), అటు పిమ్మట భారతదేశ పత్రికల చట్టము (1910), దేశ ద్రోహ సమావేశ నిరోధక చట్టము (1911)లను అమలులోనికి తెచ్చెను. విదేశాలలో విప్లవకారులతో

12th_History_Telugu_Medium_Chapter_3.indd 44 20-04-2022 10:21:56

కొంతమంది భారతీయ జాతీయవాదులు ఉన్నారని బ్రిటీషువారు అనుమానించారు. విదేశీయుల ప్రవేశానికి ఆంక్షలు విధించడానికి విదేశీయుల అత్యవసర ఆర్డినెన్స్ 1914లో అమలు చేయబడింది. విప్లవాత్మక ఉద్యమాల యొక్క ప్రాథమిక నిర్మాణాన్ని నాశనం చేయాలనే లక్ష్యంతో ఈ చట్టాలు చాలావరకు అమలు పరచబడ్డాయి. వలస రాజ్యాల ఆధిపత్య ప్రభుత్వం ర్యాలీలు నిర్వహించడం మరియు కరపత్రాలను, ప్రచార పత్రాలను ముద్రించడం మరియు ప్రచారం చేయకుండా నిరోధించడానికి మరియు నిందితులను అరెస్టు చేయడానికి చర్యలు తీసుకుంది.

3.5 భారత రక్షణ చట్టం, 1915 : (Indian Defence Act - 1915)

మొదటి ప్రపంచ యుద్ధంలో జాతీయవాద మరియు విప్లవాత్మక కార్యకలాపాలను నియత్రించు ఉద్దేశ్యంతో అత్యవసర క్రిమినల్ చట్టముగా రూపొందించబడిన ఈ చట్టం, భారత భద్రతా నిబంధనల చట్టాన్ని సూచిస్తుంది. నిందితులపై విచారణ జరిపేందుకు స్థానిక ప్రభుత్వం నియమించిన ముగ్గురు కమీషనర్లతో కూడిన ప్రత్యేక ట్రిబ్యునల్‌లను ఈ చట్టం అనుమతించింది. ఈ చట్టం ప్రకారం నిబంధనలు మరియు ఆదేశాలను ఉల్లంఘిస్తే ఉల్లంఘించిన వారిపై మరణశిక్ష విధించడం, పది సంవత్సరాల కారాగార శిక్ష లేదా యావజ్జీవ కారాగార శిక్ష, దేశ బహిష్కరణ వంటి శిక్షలు విధించడానికి ట్రిబ్యునల్‌కు అధికారము ఇవ్వబడినది. విచారణ రహస్యముగా జరుపుట వలన తీర్పు మీద అప్పీలు చేయడానికి అనర్హమైనది. ఈ చట్టం మొట్టమొదట లాహోర్ కుట్ర విచారణ సమయములో ఉపయోగించబడినది. మొదటి ప్రపంచయుద్ధ ముగింపు సమయములో ఈ చట్టము ఆధారముగా రౌలత్ చట్టము (Rowlath Act) రూపొందించబడినది.

3.6 ఖిలాఫత్ ఉద్యమము: (Khilafat Movement)

మొదటి ప్రపంచ యుద్ధములో, మిత్ర పక్షములకు వ్యతిరేకముగా మరియు కేంద్రక శక్తుల మద్ధతుగా టర్కీ సుల్తాను రంగములో దిగి రష్యా మీద దాడి చేసెను. టర్కీ సుల్తాను ఖలీఫాగా కొనసాగుతూ ఇస్లామిక్ పుణ్యక్షేత్రాలకు సంరక్షకుడుగా వ్యవహరించుచుండెను. యుద్ధం తరువాత టర్కీ బలహీన పడింది. బ్రిటన్‌తో సెవ్రెస్ ఒప్పందంపై టర్కీ సంతకము చేసింది. టర్కీ తూర్పు భాగమున నున్న సిరియా మరియు లెబనాన్ ఫ్రాన్స్ నియంత్రణలోనికి, పాలస్తీనా మరియు జోర్డాన్ బ్రిటీషు నియంత్రణలోనికి తీసుకోరాబడినది. ఖలీఫా పాలన అంతమొందించుటకు మిత్ర పక్షములు ఈ నిర్ణయము తీసుకొన్నవి.



ఖిలాఫత్ ఉద్యమము

ఖలీఫా యొక్క అధికారాన్ని చిన్నాభిన్నం చేయడం, ఇస్లాం మీద పెద్ద దాడిగా భావించబడినది. ప్రపంచవ్యాప్తంగా ముస్లిములు ఖలీఫాల మీద సానుభూతి కలిగినవారు కనుక ఈ చర్యను వ్యతిరేకించడానికి నిర్ణయము తీసుకున్నారు. మౌలానా మహ్మద్ అలీ, మౌలానా షౌకత్ అలీ అనే ఇరువురు సహోదరులు ఈ ఉద్యమమును స్థాపించిరి. వారి నేతృత్వంలో భారతదేశములోని ముస్లిములు ఐక్యత చెందిరి. ఒట్టామన్ పరిపాలనను ఆదరించడం మరియు భారతదేశములో బ్రిటీష్ పరిపాలనను వ్యతిరేకించడం అనే ఉద్దేశంతో ఈ ఉద్యమము

12th_History_Telugu_Medium_Chapter_3.indd 45 20-04-2022 10:21:56

కైజర్ – ఎ – హింద్ బంగారు పతకాన్ని గాంధీజీ దక్షిణాఫ్రికాలో చేసిన మానవతా కృషికి ప్రదానం చేశారు. 1906లో అంబులెన్స్ పోర్స్‌లో భారత కార్యకర్తల అధికారిగా చేసిన సేవలకు గుర్తింపుగా గాంధీజీకి జూలూ సిల్వర్ పథకము లభించింది. 1899–1900 నాటి బోయర్ యుద్ధంలో స్ట్రెచర్ (Stretcher) ఆర్మీలో భారతసైన్యం డిప్యూటీ సూపర్‌వైజర్‌గా చేసిన సేవకు బోయర్ వార్ సిల్వర్ మెడల్ లభించింది. ఖిలాఫత్ ఉద్యమమానికి సంబంధించి గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించినపుడు అన్ని పథకాలను తిరిగి ఇచ్చి ఇలా పేర్కొన్నాడు. "గత నెలలో జరిగిన సంఘటనలను చూస్తే, ఖిలాఫత్ ఉద్యమము విషయంలో సామ్రాజ్యవాద ప్రభుత్వం అవినీతిగా, అన్యాయంగా మరియు క్రిమినల్‌గా వ్యవహరించింది. తమ అవినీతిని కప్పి పుచ్చుకొనుటకు తప్పు మీద తప్పు చేసింది. అటువంటి ప్రభుత్వంపై నాకు విలువ మరియు ప్రేమ చూపాల్సిన అవసరం లేదు".

స్థాపించబడినది. మౌలానా అబుల్ కలామ్ అజాద్, M.A. అన్సారీ, షేక్ షౌకత్ అలీ సిద్ధిక్ మొదలగు నాయకులు ఈ ఉద్యమములో చేరిరి.

1920 మార్చి, పారీస్‌లో మహ్మద్ అలీ ఖలీఫా ఉద్యమము యొక్క డిమాండ్లను రాయబార కార్యాలయ అధికారులకు సమర్పించారు.

1. టర్కీ సుల్తాను ఖలీఫాగా ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగాలి.
2. ఇస్లామిక్ పుణ్యక్షేత్రాలను సుల్తానుకు అప్పగించాలి మరియు అతను దానిని పర్యవేక్షించాలి.
3. సుల్తానుకు తగిన ప్రాంతాలు ఇవ్వాలి మరియు ఇస్లాం మతమును రక్షించడానికి ఏర్పాట్లు చేయాలి.
4. జాజిరత్ – ఉల్ – అరబ్ (అరేబియా, సిరియా, ఇరాక్, పాలస్తీనా) అతని సార్వభౌమాధికారంలో ఉండాలి.

ఈ ఉద్యమము యొక్క కోరికలకు భారతదేశానికి ఎటువంటి సంబంధము లేకున్నను, ఖలీఫా ప్రశ్నను ఖిలాఫత్ ఉద్యమ నాయకులు ప్రాంతీయ, భాషా మరియు వర్గముతో విభజింపబడియుండిన భారతీయ ముస్లీము సమాజాన్ని ఏకం చేయడానికి ఒక సాధనంగా ఉపయోగించబడింది. "ఒక మతంగా గుర్తింపు పొందిన ఇస్లాం మతం భారతదేశంలో ఇస్లామిక్ రాజకీయాలు పూర్తి అభివృద్ధికి మార్గం సుగమం చేయడానికి ఈ ఉద్యమం ఉపయోగపడింది". అని గైల్ మినాల్డ్ స్ పేర్కొనెను. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడడం, భారతదేశ జాతీయ భావముతో ముస్లీంములు పోరాటములో పాల్గొనడం వల్ల గాంధీజీకి ప్రోత్సాహము కలిగినది. హిందూ – ముస్లీములు ఐక్యతను బలపరచడానికి ఇది మంచి అవకాశముగా లభించిందని గాంధీజీ భావించెను.

ఖిలాఫత్ సమస్యను వివిధ వర్గాలు చర్చించాయి. పరిపాలనకు వ్యతిరేకంగా సాధారణ తిరుగుబాటుకు చిహ్నంగా ఉత్తరప్రదేశ్‌లోని ముస్లింలు ఖిలాఫ్ (వ్యతిరేకత) అనే అర్థము నిచ్చే ఉర్దూ పదమును ఉపయోగించిరి. అదేవిధంగా మలబారు ప్రాంతములో మాప్పిల్లైలు ఈ ఉద్యమమును భూస్వాములకు వ్యతిరేక తిరుగుబాటుగా మార్చిరి.



మలబారు మాప్పిల్ల పోరాటం

12th_History_Telugu_Medium_Chapter_3.indd 46 20-04-2022 10:21:56

3.7 కార్మిక ఉద్యమ ఆవిర్భావము: (Rise of Labour Movement)

యంత్రాలను ప్రవేశపెట్టడం మరియు క్రొత్త ఉత్పత్తి పద్ధతులు కొన్ని పెద్ద నగరాల్లో కర్మాగారాల విస్తరణకు దారితీసింది. ఫలితంగా క్రొత్త తరగతి కార్మికులు, వేతన జీవులు పుట్టుకొచ్చారు. భారతదేశంలో ఫ్యాక్టరీ కార్మికులు, గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు మొదట విధేయతగా మరియు అసంఘటితంగా ఉన్నారు. బొంబాయికి చెందిన సోరబ్జీ షా పూర్జీ, బెంగాలుకు చెందిన శశిపాద బెనర్జీ, ఎన్.ఎం. లోకాండే కార్మికుల సంక్షేమం కొరకు గళం విప్పారు.



N.M. లోకాండే

స్వదేశీ ఉద్యమ సమయంలో (1905) భారత కర్మాగారములు పనిచేయడం ప్రారంభించాయి. యుద్ధం కొనసాగుతున్న సమయంలో వారికి ఎక్కువ యుద్ధ సామాగ్రి అవసరం కాబట్టి ఎక్కువ మంది కార్మికులను నియమించారు. యుద్ధ ముగింపులో కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు మరియు ఉత్పత్తి క్షీణించింది. యుద్ధ అనంతరము వస్తువుల ధరలు కూడ విపరీతంగా పెరిగాయి. ప్రపంచమంతటా వ్యాపించిన ఇన్ఫ్లూయంజా (Influenza) మహమ్మారి నుండి భారతదేశము కూడ తప్పించుకోలేదు. దీనికి తోడు కార్మికులు తమ హక్కుల కోసం పోరాటాన్ని ప్రారంభించారు. కార్మికుల సంక్షేమమును పరిరక్షించుట కొరకు కార్మిక సంఘములు ఉద్భవించినవి.

1917 బోల్షివిక్ విప్లవం భారత కార్మికులపై ప్రభావం చూపింది. వర్గ వివక్ష గురించి అవగాహన మరియు భారతీయ కార్మికుల మేధోపరమైన ఆలోచన ప్రపంచంలో గొప్ప మార్పులను తీసుకొచ్చినది. ఐరోపాలో యుద్ధంలో పాల్గొన్న భారత సైనికులు అక్కడి కార్మికుల మెరుగైన పరిస్థితి గురించి వార్తలను తీసుకువచ్చారు. యుద్ధం వల్ల ఏర్పడిన ఆర్థిక మాంద్యము కర్మాగారముల పతనానికి కారణమైనది. యజమానులు మరియు కార్మికుల మధ్య అంతరం ఏర్పడినది. వివిధ దేశాల భాగస్వామ్యంతో అంతర్జాతీయ కార్మిక సంస్థ (ILO) ఏర్పడినది. కార్మికులలో ఒక మంచి అవగాహన ఏర్పడినది.

భారతదేశంలో కార్మిక ఉద్యమ చరిత్రలో మద్రాసు ముఖ్య పాత్రను పోషించింది. B.P. వాడియాచే 1918లో మొట్టమొదట స్థాపించబడిన కార్మిక సంఘము మద్రాసు కార్మిక సంఘము. బకింగ్‌హామ్, పెరంబూర్ కర్ణాటక మిల్లు కార్మికులు మిక్కిలి హీనముగా చూడడం వల్ల ఈ కార్మిక సంఘములు (Trade Union) ఏర్పడినవి.



శశిపాద బెనర్జీ

ఉద్యోగ కార్మికుల పరిస్థితి చాలా దయనీయంగా నుండెను. మధ్యాహ్న భోజన సమయము చాలా తక్కువ కేటాయించబడినది. కార్మికుల మీద ఐరోపా ఉద్యోగులు చేసిన దాడి, తక్కువ వేతనము కారణాల వల్ల ఈ కార్మిక సంస్థ ఏర్పడినది. ఈ కార్మిక సంఘము యాజమాన్యంతో బేరసారములచే కార్మికుల పోరాట లక్ష్యమునకు సాధనముగా ఉపయోగపడినది.

ఈ తంతు భారతదేశములోని ఇతర ప్రాంతాలకు వ్యాపించింది. ఈ సమయంలో అనేక సంఘములు (యూనియన్లు) ఏర్పడ్డాయి. కోల్‌కత్తా మరియు బొంబాయిలోని ఇండియా నావికా సంఘము, పంజాబ్ ప్రెస్ స్టాఫ్ అసోసియేషన్, The G.I.P. రైల్వే కార్మికుల సంఘము బొంబాయి, MSM రైల్వే సంఘము, తపాల కార్మికుల సంఘము (Postal Employees Association) బొంబాయిలోని ఓడరేవుల కార్మికుల సంఘము, (Port Trust Employees Union at Bombay and Calcutta) జంషెడ్పూరు కార్మికుల సంఘము, ది ఇండియన్ క్వాలరీ ఎంప్లాయిస్ అసోసియేషన్ – ఝారియా

12th_History_Telugu_Medium_Chapter_3.indd 47 20-04-2022 10:21:57

(The Indian Colliery Employees Association of Jharia) వివిధ రైల్వే సంఘములు ఏర్పడ్డాయి. కార్మిక ఉద్యమాన్ని అణచివేసే లక్ష్యంతో ప్రభుత్వం పెట్టుబడుదారుల సహాయంతో కార్మికులను అరికట్టడానికి అన్నివిధాలుగా ప్రయత్నించారు. సమ్మె చేసేవారిని ఖైదు చేయడం, వాళ్ళ ఇళ్ళకు నిప్పంటించడం, యూనియన్లకు జరిమానా (Fine) విధించడం వంటి అణచివేత చర్యలు చేపట్టిరి. కానీ కార్మికులు తమ డిమాండ్లలో దృఢ సంకల్పముతో నుండిరి.

కార్మిక సానుభూతిపరులైన జాతీయవాద నాయకులు మరియు మేధావులు కార్మికుల స్థితిని గమనించి యూనియన్ల ద్వారా వారిని క్రియాశీలం చేయడానికి ప్రయత్నించారు. వారిని రాజకీయ వ్యవస్థలో పాలు పంచుకోవడానికి అవకాశం కల్పించి తద్వారా స్వతంత్ర పోరాటానికి బలము చేకూర్చిరి. కర్మాగార యజమానులు ఎక్కువ మంది యూరోపియన్లు కావడం వల్ల వారికి ప్రభుత్వం మద్ధతు యుండినది.

1920 అక్టోబరు 30న 1,40,854 సభ్యులు కలిగిన 64 సంఘ ప్రతినిధులు బొంబాయి నందు లాలాలజపతిరాయ్ నేతృత్వంలో (AITUC) అఖిల భారత కార్మిక కాంగ్రెస్ సమ్మేళనమును స్థాపించిరి.

మోతిలాల్ నెహ్రూ, C.R. దాస్, వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్ మరియు భారత జాతీయ కాంగ్రెస్ జాతీయ నాయకులు ఈ సంస్థను ఆదరించిరి.

కార్మిక సంఘములు మెల్లగా జాతీయ ఉద్యమములో పాల్గొన్నవి. ఏప్రిల్ 1919 జలియన్ వాలాబాగ్ హత్యాకాండ మరియు గాంధీజీ ఖైదు తరువాత అహ్మదాబాద్ మరియు గుజరాత్‌లో పలు ప్రాంతములకు చెందిన కార్మిక వర్గముల వారు పోరాటములు మరియు నిరసనలలో పాల్గొన్నారు. ప్రభుత్వము లేక యాజమాన్యులు కార్మిక సంఘములను మొదట అంగీకరించలేదు. కార్మికుల ఐక్యత మరియు కార్మిక ఉద్యమము యొక్క బలము కారణముగా ప్రభుత్వము మరియు యాజమాన్యము ఇరువురు కార్మిక సంఘములను గుర్తించుట తప్ప మరొక మార్గము లేకపోయెను. 1919-20 కాలములో 107 గా నున్న కార్మిక సంఘముల (యూనియన్ల) సంఖ్య 1946-47 లో 1833 కు పెరిగింది.

సారాంశము

- 20వ శతాబ్ద ప్రారంభంలో మొదటి రెండు దశాబ్దాల సంఘటనలు, మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం కావడంతో సహా, భారత జాతీయ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపింది.
- కాంగ్రెస్‌లో చీలిక ఏర్పడిన కారణముగా నెలకొన్న రాజకీయ పరిస్థితులలో డా॥ అనిబిసెంట్ నాయకత్వములో హోం రూల్ ఉద్యమం ఆవిర్భావానికి దారి తీసినది.
- తిలక్ మరియు అనిబిసెంట్ నేతృత్వంలోని హోం రూల్ ఉద్యమాలు రెండూ భారతదేశానికి స్వయం ప్రతిపత్తి ఇవ్వాలని డిమాండు చేశాయి.
- మొదటి ప్రపంచ యుద్ధ కారణంగా కాంగ్రెసు మరియు ముస్లీం లీగ్ ఐక్యతతో పోరాడు అవకాశము, లక్నో ఒప్పందములో సంతకము చేయబడినది. కాంగ్రెస్ మరియు ముస్లీములు ఐక్యత చెందిరి.
- యుద్ధ సమయంలో బ్రిటీషు ప్రభుత్వము స్వాతంత్ర్య పోరాట కార్యకలాపములను అణచివేతకు అనేక చట్టములను రూపొందించినది.
- టర్కీ యొక్క ఓటమి మరియు దానిపై విధించిన అవమానకరమైన శాంతి ఒప్పందం ఖిలాఫత్ ఉద్యమానికి బీజం వేసింది. రష్యా విప్లవము భారతదేశములో కార్మిక సంఘముల ఆవిర్భావానికి దారి తీసినది.
- మొదటి ప్రపంచ యుద్ధం గాంధీజీ నాయకత్వంలో క్రొత్త రూపంలో నిరసనలు ఆరభించడానికి పరోక్షంగా క్షేత్రాన్ని సృష్టించింది.

12th_History_Telugu_Medium_Chapter_3.indd 48 20-04-2022 10:21:57

మూల్యాంకనము

PF39R

I. సరియైన జవాబును ఎన్నుకొని వ్రాయుము

1. దక్షిణ భారతదేశములో హోం రూల్ ఉద్యమం (స్వీయ పాలన) ఎవరిచే ప్రారంభించబడినది.
   (అ) తిలక్ (ఆ) అనిబిసెంట్
   (ఇ) B.P. వాడియా (ఈ) H.S. అల్కాట్

2. ఈ క్రింది వాటిలో అనిబిసెంట్ గురించి ఏది సరియైనది?
   1. కల్నల్ H.S. అల్కాట్ తరువాత దివ్య జ్ఞాన సమాజము యొక్క అంతర్జాతీయ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.
   2. 1914లో ఈమె కామన్ వీల్ అను వార పత్రికను స్థాపించెను
   3. 1915 వ సంవత్సరము "How India Wrought for Freedom" అను శీర్షిక క్రింద పుస్తకమును ప్రచురించెను
   (అ) 1 మరియు 2 (ఆ) 2 మరియు 3
   (ఇ) 1 మరియు 3 (ఈ) 1, 2 మరియు 3

3. **విషయం:** (A) జిన్నాను "హిందూ – ముస్లింముల ఐక్యత రాయబారి" అని సరోజిని నాయుడు పిలిచారు.
   కారణం: (R) లక్నో ఒప్పందము ప్రధాన రూపశిల్పి జిన్నా
   (అ) A సరియైనది R కు A సరియైన వివరణ కాదు
   (ఆ) A సరి, R, కు A సరియైన వివరణ
   (ఇ) A సరికాదు R సరి
   (ఈ) A మరియు R రెండును సరికాదు

4. బెనారస్ హిందూ విశ్వ విద్యాలయము ఎవరిచే స్థాపించబడెను.
   (అ) మహాత్మాగాంధీ
   (ఆ) మదన్ మోహన్ మాలవ్యా
   (ఇ) తిలక్
   (ఈ) B.P. వాడియా

5. 1916 లక్నో సమావేశ ప్రాముఖ్యత
   (అ) ముస్లీం లీగ్ స్థాపన
   (ఆ) తాత్కాలికముగా ముస్లీములీగ్ కాంగ్రెస్ ఐక్యత
   (ఇ) ముస్లీం లీగ్ ప్రత్యేక నియోజకవర్గాలు కావలన్న కోరికను కాంగ్రెస్ అంగీకరించింది.
   (ఈ) కాంగ్రెస్ మరియు ముస్లీంలీగ్ సమావేశం సమావేశం పట్ల జిన్నా ప్రతికూల వైఖరి.

6. క్రింది ఇచ్చిన సంకేతాల సహాయంతో ఈ క్రింది వాటిని సరిపోల్చండి.
   (అ) గద్దర్ పార్టీ - (i) 1916
   (ఆ) న్యూ ఇండియా - (ii) 1913
   (ఇ) హోం రూల్ ఉద్యమము - (iii) 1909
   (ఈ) మింటో మార్లే సంస్కరణలు - (iv) 1915
   (అ) ii, iv, i, iii (ఆ) iv, i, ii, iii
   (ఇ) i, iv, iii, ii (ఈ) ii, iii, iv, i

7. 'Indian Unrest' అను గ్రంధ రచయిత
   (అ) లాలా లజపత్ రాయ్ (ఆ) వేలంటైన్ చిరోల్
   (ఇ) తిలక్ (ఈ) అనిబిసెంట్

8. గద్దర్ పార్టీ ఎవరిచే స్థాపించబడినది?
   (అ) లాల లజపత్ రాయ్
   (ఆ) A.C. ముజుందార్
   (ఇ) లాలా హర్ దయాళ్
   (ఈ) శంకర్ లాల్ బ్యాంకర్

9. అఖిల భారత కార్మిక కాంగ్రెస్ సమ్మేళనము (AITUC) మొదటి అధ్యక్షుడు
   (అ) B.P. వాడియా
   (ఆ) జవహర్‌లాల్ నెహ్రూ
   (ఇ) లాలా లజపత్ రాయ్
   (ఈ) C.R. దాస్

12th_History_Telugu_Medium_Chapter_3.indd 49 20-04-2022 10:21:57

II. లఘు సమాధానములిమ్ము

1. 1903–1914 మధ్యకాలంలో జాతీయ ఉద్యమము పురోగతిని నియంత్రిచడానికి బ్రిటీషు ప్రభుత్వము తీసుకున్న అణచివేత చర్యలు ఏమి?
2. ఖిలాఫత్ ఉద్యమము ప్రారంభానికి నేపథ్యం ఏమిటి?
3. అనిబిసెంట్ ప్రచురించిన పుస్తకము మరియు వార పత్రికల పేర్లను తెలపండి.
4. 1915 భారత రక్షణ చట్టాన్ని వివరించండి.

III. సంక్షిప్తముగా జవాబులిమ్ము

1. హోం రూల్ లీగ్ ఉద్యమము యొక్క రెండు లక్ష్యాలను గూర్చి వివరించండి.
2. భారత స్వాతంత్ర్య పోరాటములో గద్దర్ ఉద్యమము ఒక అధ్యాయముగా పరిగణించబడినది. ఎందువలన?
3. 1920 మార్చి పారిస్‌లో జరిగిన శాంతి సమావేంలో ఖిలాఫత్ ఉద్యమము తరపున ముందుంచబడిన కోరికలేవి?
4. మద్రాసు కార్మిక సంస్థ ప్రభావము మరియు ముఖ్యత్వము ఏమి?

IV. వివరంగా జవాబులిమ్ము:

1. లక్నో ఒప్పందము యొక్క ముఖ్యాంశములను తెలియజేయుము.
2. తిలక్ మరియు అనిబిసెంట్‌చే ప్రారంభించబడిన హోం రూల్ లీగ్ యొక్క కార్యకలాపములను వివరించండి.
3. మలబారు మాప్పిల్లై తిరుగుబాటుకు కారణములు, దాని విషాద ఫలితములను గూర్చి వివరించుము

V. కార్యాచరణ

1. కృత్యము: ప్రస్తుత సమాజంలో కార్మిక సంఘముల ఆవశ్యకత ఎందుకు అవసరమో తరగతిలో చర్చించుము
2. సమూహ చర్చ: సమకాలిన ప్రధాన అసోసియేషన్‌లు మరియు నమోదిత కార్మిక సంఘాలను గుర్తించి, వాటి కార్యకలాపాలను గ్రూప్ ప్రాజెక్ట్ ద్వారా నమోదు చేయుట.

పరిశీలనా గ్రంధాలు

1. Bipan Chandra, *India's Struggle for Independence*, Penguin, 2016.
2. Sumit Sarkar, *Modern India: 1885–1947*, Pearson, 2014.
3. Sekar Bandyopadhyay, *From Plassey to Partition and After: A History of Modern India*, Orient BlackSwan, 2014.
4. Jaswant Singh, *Jinnah: India, Partition, Independence*. Rupa, 2009.
5. Ramachandra Guha, *Gandhi: The Years that Changed the World, 1914–1948*, Penguin, 2018.

అంతర్జాల వనరులు

www.brittanica.com

12th_History_Telugu_Medium_Chapter_3.indd 50 20-04-2022 10:21:58

A-Z పదకోశము

draconic	very harsh and severe	క్రూరమైన
contingent	a group of police or military personnel	రక్షక భటుల / మిలటరీ సమూహం
conspiracy	a secret plan by a group of people to do something illegal	కుట్ర పన్నుట
moderate	avoiding extremes	మితవాద జాతీయవాదము
knighthood	a person given a rank of honour by a British king or queen because of his or her special achievement	నైట్‌హుడ్స్
extremist	a person who holds a radical view in politics or religion.	అతివాద జాతీయవాదము
memorandum	a petition that is presented to a person or committee on a particular issue	నివేదిక
immigrant	a person who arrives to take up permanent residence in a country	వలస వచ్చువారు



అంతర్జాల కృత్యము (ICT CORNER)

భారత స్వతంత్ర ఉద్యమముపై మొదటి ప్రపంచ యుద్ధం ప్రభావం

ఈ కృత్యం ద్వారా మీరు మొదటి ప్రపంచ యుద్ధంలో భారతదేశ పాత్రను తెలుసుకొందురు.



సోపానము: 1 బ్రౌజర్‌ను ఓపెన్ చేసి క్రింద ఇచ్చిన URL ను టైప్ చేయుము. లేదా QR కోడ్‌ను స్కాన్ చేయుము

సోపానము: 2 క్రిందికి స్క్రోల్ చేసి Time line ను క్లిక్ చేయుము

సోపానము: 3 Time line ను క్లిక్ చేసి సంఘటలను చూడుము

Web URL: http://indiaww1.in/index.aspx

QGNKF

*చిత్రాలు సూచన కొరకు మాత్రమే

*పేజీని లోడ్ చేయడానికి బ్రౌజర్‌కు అవసరమైతే, ఫ్లాష్ ప్లేయర్ లేదా జావా స్క్రిప్ట్‌ను అనుమతించండి

12th_History_Telugu_Medium_Chapter_3.indd 51 20-04-2022 10:21:58

అధ్యాయము

4

గాంధీజీ ఆగమనం మరియు ప్రజా సమూహమును ఐక్యపరచుట

అభ్యసన లక్ష్యాలు

క్రింది అంశాలను గురించి తెలుసుకొనుట

- చంపారన్ ఉద్యమము మరియు ఖేదా సత్యాగ్రహము
- మాంటేగ్ – ఛేమ్స్‌ఫర్డ్ సంస్కరణలు
- బ్రహ్మణేతర ఉద్యమము మరియు సహాయ నిరాకరణ ఉద్యమము
- జలియన్ వాలాభాగ్ మారణకాండ మరియు స్వరాజ్యపార్టీ – దాని కార్యకలాపములు
- సైమన్ కమీషన్, గుండుబల్ల సమావేశములు
- గాంధీ – ఇర్విన్ ఒప్పందము మరియు రాజకీయాలలో అంబేద్కర్

పరిచయం

మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 1869వ సంవత్సరములో సముద్రతీర నగరమైన పోర్‌బందర్‌లో జన్మించెను. 1915వ సంవత్సరము అతడు భారతదేశమునకు తిరిగివచ్చిన తరువాత దక్షిణ ఆఫ్రికా నందు జాత్యంహకార ప్రభుత్వము విధించిన అసమానతలకు వ్యతిరేకంగా చేసిన పోరాటములు ఒక సాధనంగా ఉపయోగపడినవి. భారతదేశంలో జాతీయవాద శక్తులకు గాంధీజీ ఖచ్చితంగా సహాయం చేయాలని కోరుకున్నారు. అంతకుముందు దక్షిణాఫ్రికాలో భారతీయులకు మద్దతు కూడగట్టినపుడు కాంగ్రెస్ నాయకులతో పరిచయం వున్నందువలన గాంధీజీ భారతీయ నాయకులతో సంబంధం ఏర్పడియుండెను.

గోపాలకృష్ణ గోఖలే ఆలోచనలు మరియు కార్యకలాపాలతో ఆకట్టుకున్నందున అతనిని తన రాజకీయ గురువుగా గాంధీజీ గుర్తించెను. భారతదేశమును వదలి 20 సం॥ బయట వున్న గాంధీజీ గోఖలే యొక్క సలహా మేరకు భారతదేశమునకు తిరిగి వచ్చిన వెంటనే ఒక సంవత్సరముపాటు దేశమంతటా పర్యటించి దేశ పరిస్థితులను తెలుసుకొనెను. అహ్మదాబాద్‌లో సబర్మతి ఆశ్రమమును స్థాపించిన, ఇతడు స్వదేశీ (Home Rule) ఉద్యమం వంటి రాజకీయ ఉద్యమములలో పాల్గొనలేదు.

దక్షిణాఫ్రికాలో ఉన్నప్పుడు గాంధీ జాత్యహంకారమును ప్రదర్శించిన ఆ దేశ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా సత్యము, అహింస సిద్ధాంతం ఆధారంగా సత్యాగ్రహ పోరాటమును అంచలంచెలుగా ప్రారంభించెను. చెడు మరియు అవినీతికి వ్యతిరేకంగా పోరాడినపుడు సత్యాగ్రహి తనలో శాంతి కలిగి వుండాలి మరియు తప్పు చేసిన వ్యక్తిని ద్వేషించకూడదు. ఒక సత్యాగ్రహి ప్రతిఘటన సమయంలో బాధలను బరిస్తాడు కాని అతని ప్రవర్తనలో ఎటువంటి ద్వేషానికి స్థానం లేదు. సత్యము మరియు అహింస అనునవి ధైర్యవంతులు మరియు నిర్భీతులకు ఆయుధాలుగా అమరును.

12th_History_Telugu_Medium_Chapter_4.indd 52 15/03/2023 13:07:31

అవి పిరికివారి ఆయుధాలు కావు. గాంధీజీ దృష్టికి మరియు ఆచరణకు, విశ్వాసం మరియు చర్యకు మధ్య తేడా లేదు.

4.1 గాంధీజీ యొక్క సత్యాగ్రహ సోధనలు : (Gandhiji Experiments of Sathyagraha)

(అ) ఛంపారన్ ఉద్యమము (1917) : (Champaran Movement - 1917)

ఛంపారన్‌లో వున్న రైతుల కోరికలను మన్నించి భారత ప్రజలను ఐక్యపరచు మొదటి ప్రయత్నమును గాంధీజీ చేసారు. అతడు పోరాటాన్ని ప్రారంభించడానికి ముందు పరిస్థితిని వివరంగా అధ్యయనం చేశారు. బీహార్‌లోని ఛంపారన్ జిల్లాలో వున్న నీలిమందు (ఇండిగో) సాగుదారులు ఐరోపా వర్తకులచే తీవ్రంగా దోపిడికి గురయ్యారు. వారి వద్ద నున్న 3/20 వంతు భూములలో ఖచ్చితంగా నీలిమందును పండించవలెనని ఆదేశించిరి. అది కూడా వర్తకులు నిర్ణయించిన ధరకే అమ్మవలెనని నిర్భందించిరి. ఈ నిబంధన రైతులను దోచుకొనుటయే కాక వారిని దారిద్ర్యం లోనికి నెట్టబడినది. రాజేంద్రప్రసాద్, మజారుల్ హక్, ఆచార్య కృపాళిని, మహదేవ దేశాయ్ వంటి స్థానిక నాయకులతో గాంధీజీ వివరముగా విచారణ గావించిరి. తక్షణమే జిల్లాను వదలి వెళ్ళాలని బ్రిటీష్ అధికారులు గాంధీజీని ఆదేశించిరి. కాని వదలి వెళ్ళుటకు నిరాకరించిన గాంధీజీ ఆ ఆదేశములు న్యాయమైనది కాదని ఆ జిల్లా అధికారులతో వాదించి, ఆ ఆదేశమును ధిక్కరించుట వలన ఏర్పడు పర్యవసానములను ఎదుర్కొనుటకు సిద్ధమని తెలిపెను.



చంపారన్‌లో గాంధి

గాంధీజీని కూడా ఒక సభ్యునిగా చేసుకొని ఒక విచారణ సంఘము ఏర్పరచబడెను. పేద రైతుల సమస్యలను గురించి ఆ సంఘం దృష్టికి తీసుకు వెళ్ళి అర్థం చేయించుటలో గాంధీజీ సఫలమైనారు. ఆ నివేదికను స్వీకరించి అమలుపరచినందున ఐరోపా వర్తకుల నియంత్రణలో వున్న నీలిమందు (ఇండిగో) రైతులు కోలుకొనిరి. క్రమక్రమంగా ఐరోపా వర్తకులు ఛంపారన్‌ను వదలి వెళ్ళిపోయిరి.

(ఆ) మిల్లు కార్మికుల సమ్మె మరియు అహ్మదాబాద్‌లో గాంధీజీ నిరాహార దీక్ష : (Mill Workers Strike and Gandhiji Fast at Ahmedabad)

గాంధీజీ ఈవిధంగా తన మొదటి విజయాన్ని సాధించారు. రైతుల పరిస్థితిని వివరంగా అర్థం చేసుకోవడానికి ఈ పోరాటం అతనికి దోహదపడినది. అహ్మదాబాద్ నగరం కేంద్రంలో కార్మికుల కొరకు ప్రజలను ఐక్యపరచు కార్యము వేచియుండెను. వస్త్ర మిల్లు కార్మికులకు మరియు మిల్లు యజమానులకు మధ్య సమస్య ఎదురయ్యెను. గాంధీజీ ఇరు పక్షములను సంప్రదించి చర్చించెను. అతితక్కువ వేతనము పొందుచున్న కార్మికుల కోరికలను తీర్చుటకు యజమానులు నిరాకరించినందువలన 35% వేతన పెంపును కోరుచూ సమ్మెలో పాల్గొనుటకు గాంధీజీ యజమానులకు సంకేతాలను పంపెను. కార్మికులకు మద్దతు తెలుపువిధంగా గాంధీ నిరాహార దీక్షలో పాల్గొనెను. కార్మికులు తమ కోరికలకై చేపట్టిన సమ్మె మరియు గాంధీ యొక్క నిరాహార దీక్ష యజమానులు కార్మికుల డిమాండ్ల నుండి తప్పించుకోలేకపోయిరి.

12th_History_Telugu_Medium_Chapter_4.indd 53 15/03/2023 13:07:31

(ఇ) ఖేద పోరాటము (1918): (The Khed Struggle)

ఖేద జిల్లా రైతులు వర్షములు లేనందున ఇబ్బందులకు గురియైరి. 1918లో భూమి పన్ను రద్దుపరచమని వలసవాద అధికారులను కోరిరి. ప్రభుత్వ కరువు కాల చట్ట ప్రకారం పంట సాగుబడి 25 శాతము కంటె తక్కువగా వున్నప్పుడు సాగుచేయువారు పూర్తి భూమి పన్ను రద్దుకు అర్హత కలిగియుందురు. కాని అధికారులు ఈ చట్టమును అంగీకరించుటకు నిరాకరించి, పూర్తి పన్నును చెల్లించమని నిర్భందించిరి. ప్లేగు వ్యాధి వలనను, ధరల పెరుగుదల మరియు కరువు వలన నష్టపోయిన రైతులు గాంధీజీ సభ్యునిగా వున్న భారతీయ కార్మికుల సంఘంను (Servants of Indian Society) సంప్రదించి సహాయమును కోరిరి. ఆ పేద రైతుల పక్షముగా వల్లభాయ్ పటేల్‌తో కలిసి పాల్గొన్న గాంధీ పన్ను చెలించుటను ఆపి దౌర్జన్యము మరియు క్రూరత్వమునకు వ్యతిరేకముగా ఆమరణ నిరాహార దీక్ష చేయమని సూచించిరి. యువ న్యాయవాదియైన వల్లభాయ్ పటేల్, హిందూలాల్ నాయక్‌లు ఈ సంఘంలో గాంధీతో కలిసి రైతులు స్థిరముగా వుండవలయునని కోరిరి. పంటలను స్వాధీనము చేసుకొనుట, పోరాటంలో పాల్గొన్నవారి ఆస్తి మరియు పశు సంపదను స్వాధీనం చేసుకొనుట, కొన్ని సమయాలలో వాటిలో కొన్నింటిని వేలం వేయుట వంటి చర్యలను ప్రభుత్వము చేపట్టెను.



ఖేద సత్యాగ్రహము

పన్ను చెల్లించుటకు ఏ రైతుకు వీలగునో వారి వద్ద నుండి మాత్రమే వసూలు చేయవలెను అను చట్టమును ప్రభుత్వము అమలుపరచెను. దీనిని విన్న గాంధీజీ తన పోరాటమును నిలుపుటకు నిర్ణయించెను.

గాంధీ గారి నాయకత్వములో జరిగిన మూడు పోరాటముల ఫలితంగా అతనికి భారతదేశము యొక్క పరిస్థితులను తెలుసుకొనుటకు సహాయపడినది. పేద రైతులు, భారతదేశంలో మారుమూల ప్రాంతములలో నివసించుచున్న అన్ని వర్గాల వారికి, జాతుల వారికి చెందిన కార్మికుల సంక్షేమమును సంరక్షించుటకు ఈ పోరాటములు గాంధీజీకి తోడ్పడినవి. అతను వలసవాదులు మరియు భారతీయ దోపిడీ దారులతో చర్చల ద్వారా వారిని ఎదురించెను. అతను అణగారిన వారిని సమీకరించగల నాయకుడని, అదే సమయంలో అణచివేతదారులతో చర్చలు జరపగలడని నిరూపించారు. ఈ సద్గుణాలు అతనిని ప్రజానాయకునిగా మరియు త్వరితగతిన మహాత్మునిగా చేసాయి.

వివిధ జాతులు, ప్రదేశములు మతములతో కూడిన భారతీయులకు సంక్షేమ కార్యక్రమములలో శిక్షణను ఇచ్చుటకు గోపాలకృష్ణ గోఖలే భారత కార్మికుల సంఘమును 1905లో స్థాపించెను. వెనుకబడిన, గ్రామీణ మరియు గిరిజన ప్రజల పురోభివృద్ధికి తను కృషిచేసిన మొట్టమొదటి జాత్యతీత సంఘం ఇది. ఈ సంఘములోని సభ్యులు సహాయక చర్యలు, అక్షరాస్యతను ప్రోత్సహించడం మరియు ఇతర సామాజిక విధులలో పాలుపంచుకొనిరి. 5 సం॥ల శిక్షణను పొందవలసిన సభ్యులు తక్కువ జీతమునకు పనిచేయుటకు సమ్మతించవలెను. ఈ సంఘము యొక్క ప్రధాన కార్యాలయము మహారాష్ట్రలోని పూణెలో మరియు ఇతర ముఖ్య శాఖలు చెన్నై (మద్రాసు), ముంబై (బొంబాయి), అలహాబాద్ మరియు నాగ్‌పూర్‌లో వుండెను.

12th_History_Telugu_Medium_Chapter_4.indd 54 15/03/2023 13:07:31

4.2 మాంటెగ్ – ఛేమ్స్‌ఫర్డ్ సంస్కరణలు : (Montague Chelmsford Reforms)

భారతదేశ వ్యవహారాలు చూసే బ్రిటీష్ విదేశాంగ కార్యదర్శి మాంటెగ్ మరియు భారత వైశ్రాయి ఛేమ్స్‌ఫర్డ్ కలిసి భారత రాజ్యాంగ చట్ట మార్పులను ప్రకటించిరి. ఇది తర్వాత 1919లో భారత కౌన్సిల్ చట్టముగా రూపొందెను. మాగాణ (ప్రావిన్సు) శాసనమండలిని మెజారిటీతో ఎన్నుకోబడిన సభ్యులతో విస్తరించుటకు ఈ చట్టమును అవకాశము కల్పించినది. ద్వంద పరిపాలన ద్వారా మాగాణ (ప్రాదేశిక) ప్రభుత్వములకు పరిపాలనలో ఎక్కువ వాటా కల్పించబడినది. ఈ చట్టములో శాంతి భద్రతలు, ఆర్థిక శాఖ వంటి ముఖ్యమైన శాఖలను ఆంగ్లేయులకు కేటాయించిరి. వారందరు గవర్నర్ల ప్రత్యక్ష నియంత్రణలో యుండిరి. ఆరోగ్యం, విద్య, స్థానిక స్వపరిపాలన వంటి ఇతర శాఖలను భారత ప్రతినిధులకు బదిలీ చేయబడినది. ఈ విధంగా మార్చబడిన శాఖలకు మంత్రులు శాసనసభలకు బాధ్యత వహిస్తారు. రిజర్వ్ చేయబడిన శాఖలను నిర్వహించువారు శాసనసభలకు బాధ్యత వహించరు. ప్రత్యేక (వీటో) అధికారముతో ఆయా మాగాణ గవర్నర్లు మంత్రులను నియంత్రించుటకు వీలగును. దీనివలన మొత్తం చట్టాన్ని అపహాస్యం చేసారు. కేంద్ర శాసనసభ వ్యవహరించే భాగాన్ని ద్విసభా విధానం (రెండు సభలు)గా ఏర్పరచబడినది.

కేంద్ర శాసనసభలో వుండిన మొత్తం 144 సభ్యులలో 41 సభ్యులను నామినేషన్ పద్ధతిలో నియమించవలెను. శాసనమండలిగా వ్యవహరించే ఎగువసభలో మొత్తం 60 సభ్యులలో 26 మంది సభ్యులను నామినేట్ చేస్తారు. గవర్నర్ జనరల్ మరియు అతని ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌పై రెండు సభలకు ఏవిధమైన నియంత్రణ వుండదు. కాని మాగాణ (ప్రావిన్సు) ప్రభుత్వాలపై కేంద్ర ప్రభుత్వానికి పూర్తి అధికారం వుండినది. దీని ఫలితంగా ఐరోపా / ఆంగ్లేయ అధికారుల చేతిలో అధికారము కేంద్రీకృతమైవుండెను. ఓటు వేయు అధికారము కూడా నిరంతరం పరిమితం చేయబడినది.

బ్రిటన్ యొక్క యుద్ధ ప్రయత్నాలు షరతులులేని మద్ధతును అందించి, భారత శ్రేయస్సును కోరుకున్న ప్రజలు ఆంగ్లేయుల నుండి మరింత ఎక్కువ ఆశించారు. ఈ చట్టం 1918లో ప్రకటించినపుడు, భారతదేశమంతటా విమర్శలకు గురియైనది. 1918 సం॥ ఆగష్టులో బొంబాయిలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశములో ఈ చట్టం గురించి చర్చించబడినది. ఈ చట్టం అసంతృప్తి కలిగించనదిగాను, నిరాశపరచినదిగాను కాంగ్రెస్ పేర్కొంది.

వలస ప్రభుత్వం ఆశలు కలిగించి మోసం చేసిందని ప్రజలు తెలుసుకొనిరి. క్రూరత్వమునకు కోసం పోరాడవలెనను మితవాద / ఉదారవాద రాజకీయ నాయకుల బృందం ఒకటి ఏర్పడినది. సురేంద్రనాథ్ బెనర్జీ నాయకత్వంలో వారు మెజారిటీ ప్రజల అభిప్రాయాన్ని వ్యతిరేకించి, కాంగ్రెస్‌ను విడిచిపెట్టి భారత లిబరల్ ఫెడరేషన్ అను తమ సొంత పార్టీని ఏర్పాటు చేసుకున్నారు.

4.3 బ్రాహ్మణేతర ఉద్యమం : (Non - Brahmin Movement)

వివిధ వర్గాలను కలిగియున్న భారత సమాజం మరియు అందులో వున్న వైరుధ్యాలు మరియు భిన్నాభిప్రాయాలు, ఉన్నత కులాల ఆధిపత్యాన్ని ప్రశ్నించు కుల సంఘాలు ఉద్యమాల ఆవిర్భావానికి దారిచూపాయి. ఉత్పత్తి కారకాలను ఉన్నత కులాలు నియంత్రించడం వల్ల మధ్య మరియు దిగువ తరగతి కులాలు జీవనోపాధి కోసం వారిపై ఆధారపడ్డాయి. 19వ శతాబ్దపు సామాజిక – మత సంస్కరణ ఉద్యమాలు ఉదారవాదం మరియు మానవతావాదాన్ని ప్రభావితం చేసి కదిలించాయి. 19వ శతాబ్దపు చివరి 25 సంవత్సరములలో వారి

12th_History_Telugu_Medium_Chapter_4.indd 55 15/03/2023 13:07:31

జాగృతి అప్పటికే కనిపించాయి. బెంగాల్ మరియు తూర్పు భారతదేశంలో ఏర్పాటు చేయబడిన "నామసూద్ర" ఉద్యమం, వాయువ్య భారతదేశంలో ఏర్పాటు చేయబడిన "ఆదిధర్మ" ఉద్యమం, పశ్చిమ భారతదేశంలోని "సత్యశోధక" ఉద్యమం మరియు దక్షిణ భారతదేశంలోని ద్రావిడ ఉద్యమాలు ఈ శతాబ్దపు ప్రారంభంలో తమ గొంతులను వినిపించాయి.

బ్రాహ్మణేతర నాయకులచే నడుపబడిన ఈ ఉద్యమాలు బ్రాహ్మణులు మరియు ఇతర ఉన్నత కులాల ఆధిపత్యాన్ని ప్రశ్నించాయి.

1872 వ సం॥ జ్యోతిరావ్ పూలే యొక్క పుస్తకం "గులాంగిరి" అను శీర్షికతో ముద్రించబడెను. అతని సంస్థ సత్యశోధక సమాజ్, బ్రాహ్మణవాదం యొక్క దౌర్జన్యం మరియు వారి దోపిడి విధానం నుండి దౌర్జన్యము కులాలను విముక్తి కలిగించవలసిన ఆవశ్యకతను వివరించెను. వలస రాజ్యాల పరిపాలకులు మరియు విద్యా సంస్థలు వంటివి పరోక్షంగా వాటి మూలాలకు సహకరించినవి. వలస రాజ్యాల కాలంలో బ్రాహ్మణ – ఉన్నత కులాల ఆధిపత్యం పెరిగినపుడు – ఏమాత్రం ప్రజలలో ఉద్యమ ఛాయలు కనిపించినా వలస ప్రభుత్వం 10 సం॥లకు ఒకసారి జనాభా లెక్కల నివేదికలను ప్రచురించేవి. ఈ నివేదికలో కులాలను వర్గీకరించిరి. స్థానిక ప్రజాభిప్రాయంతో సమాజంలో కులాలను వర్గీకరించి జనాభా లెక్కలు వెలువడించినపుడు కులాల మధ్య సంఘర్షణలు మొదలయ్యెను. తమ హక్కులను వెలువడించుట, ఎదుటివారి హక్కులను త్రోసిపుచ్చుట వంటి చర్యల ద్వారా కుల సంస్థల నాయకులు తమ ప్రాధాన్యత కొరకు పోరాడారు. కొందరు క్రొత్త కుల సంస్థలను కూడా ప్రారంభించారు. ఈ కార్యకలాపాలు నూతన రాజకీయ దృశ్యం ఆవిర్భావానికి దోహదపడింది.

సమాజంలో తమ కులాల ప్రాధాన్యతను పెంపొందించుటకు పోరాటాలలో పాల్గొనునట్లు



జ్యోతిబా పూలే

చేయవలెనని కుల సంస్థల నాయకులు భావించిరి. సంవత్సరాలు గడిచిన కొద్దీ వారిలో చాలామంది విద్యను అందించడం ప్రారంభించారు. విద్యావంతులైన వారి యువతకి ఉద్యోగాలు కల్పించడంలో సహాయపడ్డారు. ఈ లోగా 1880లో ఎన్నికల రాజకీయాలను ప్రవేశపెట్టడంతో ఇలాంటి సంస్థలకు అధికబలం చేకూరినది. వీటన్నిటి ఫలితంగా కుల చైతన్యం, కుల సంఘీభావం పేరిట సామాజిక – ఆర్థిక ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి.

బ్రాహ్మణేతర ఉద్యమాల నుండి రెండు ధోరణిలు ఉద్భవించాయి. ఒకటి దిగువ కులాలవారికి సంస్కృతం నేర్పించడం, రెండవది అప్పటి పేదలకు అనుకూలంగా మరియు ప్రగతిశీల రైతు కూలీలు అనుకూలమైన ఉద్యమాలు ప్రారంభమయ్యెను. ఉత్తర మరియు తూర్పు భారతదేశంలో కుల సంస్థలు చాలావరకు సంస్కృతానికి అనుకూలంగా, పడమర మరియు దక్షిణ భారతంలోని కుల ఉద్యమాలు అప్పుడే పెరుగుతున్న ద్రావిడ మరియు జాతీయవాద ఉద్యమాలకు తోడ్పాటునందించాయి. కాని అన్ని సంస్థలు బ్రాహ్మణ ఆధిపత్యం కలిగినవని గుర్తించి వాటిని కఠినంగా విమర్శించినవి. తమ ఉద్యమాల ద్వారా న్యాయం కోరుచూ ప్రభుత్వమును వేడుకొన్నారు. బొంబాయి మరియు మద్రాసు మాగాణంలో ప్రభుత్వ సేవలు మరియు సాధారణ సాంస్కృతిక రంగాలలో బ్రాహ్మణ గుత్తాధిపత్యం అధికంగా వున్నందున బ్రాహ్మణేతర రాజకీయాల ఆవిర్భావానికి దారితీసింది.

దక్షిణాదిలో ఈ ఉద్యమం యొక్క తీరు కొద్దిగా భిన్నంగా ఉంది. బ్రాహ్మణ ఆధిపత్యానికి ముఖ్య కారణం జనాభాలో వారు 3.2% మాత్రమే ఉన్నప్పటికీ వారిలో 72% మంది పట్టభద్రులైవుండిరి. బ్రాహ్మణేతర కులాలలోని విద్యావంతులు మరియు వర్తక సంఘ సభ్యుల సవాళ్ళను వీరు ఎదురించిరి.

12th_History_Telugu_Medium_Chapter_4.indd 56 15/03/2023 13:07:31

వారు ప్రారంభంలో ఉన్నతవర్గాలుగా కొనసాగినప్పటికి వారి సవాళ్ళను 1916 సం॥ చివరిలో బ్రాహ్మణేతరులు రూపొందించిన మానిఫెస్టో సుస్పష్టం చేసింది.



అంబేద్కర్ మరియు పెరియార్

వారు అధికమొత్తంలో పన్నులు చెల్లిస్తూ, జమిందారులుగాను, భూస్వాములుగాను మరియు వ్యవసాయదారులుగా వున్నప్పటికీ వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రయోజనాలు లభించలేదు. బ్రాహ్మణేతరుల మనోవేదనలను అర్థం చేసుకొన్న వలస రాజ్యం భారతదేశాన్ని 'విభజించు పాలించు' అను యుక్తితో విభజింప ప్రయత్నించెను. బొంబాయి మాగాణ బ్రాహ్మణేతర పరిషత్, మద్రాసు మాగాణ జస్టీస్ పార్టీలతో 1930 నాటికి ఇది నిజమయ్యెను. డా॥ అంబేద్కర్ నాయకత్వంలోని దళిత్ – బహుజన్ ఉద్యమం మరియు పెరియార్ రామస్వామి నాయకత్వంలో ఆత్మగౌరవ ఉద్యమాలు (Self Respect Movement) ఉద్భవించి సమాజంలో పెనుమార్పులు కోరుతూ పనిచేసాయి.

భారతీయ సమాజంలోని దిగువ వర్గాల ప్రజలు వివేకంతో జాతీయవాదులు చెప్పిన ఉదార ప్రజాస్వామ్య విషయాలను అర్థం చేసుకోలేకపోయారు. ఈ చర్యలను జాతీయవాదులలో ఒక విభాగం పూర్తిగా నిరాకరించగా వారిలో ఎక్కువ మంది ముఖ్యంగా అతివాదులు సమూల సంస్కరణవాదులుగా చెప్పుకొనే వీరు తీవ్రంగా ఈ ఉద్యమాలను వ్యతిరేకించిరి. ఆంగ్లేయులు దేశ విరోధశక్తులుగా వీరిని పోల్చారు. వలసవాద ప్రభుత్వమునకు వ్యతిరేకంగా పోరాడుటలో జాతీయవాద నాయకులు ఏ విధమైన వ్యూహాలను ఉపయోగించారో అదేవిధమైన వ్యూహాలను బ్రాహ్మణేతర ఉద్యమ నాయకులు ఉపయోగించ ప్రారంభించిరి.

4.4 సహాయ నిరాకరణ ఉద్యమం: (Non - Cooperation Movement)

(అ) రౌలత్ చట్టము : (Rowlatt Act)

మితవాదులకు ముఖ్యత్వమిచ్చి, అతివాదులను దూరం చేయుట ఆంగ్లేయుల తంత్రము. 1919లో భారత కౌన్సిల్ చట్టం మరియు రౌలత్ చట్టం ఒకే సం॥లో ప్రకటించబడినది. ప్రపంచమంతటా యుద్ధం జరుగుతున్నప్పుడు తీవ్రవాదులు మరియు విప్లవకారులకు వ్యతిరేకంగా అణచివేత చర్యలు చేపట్టిరి. వారిలో చాలామందిని ఉరితీశారు. కొంతమందిని దీర్ఘకాలంగా జైలులో బంధించారు. ప్రజలలో పోరాడు గుణాలు ఎక్కువైన కారణంగా ఇంకా కఠినమైన చర్యలతో వారిని అణిచివేయుటకు మరింత అధికారములతో శక్తివంతం కావాలని ప్రభుత్వము నిర్ణయించుకొనెను. కేంద్ర శాసనసభలో ఎన్నికైన ప్రతి సభ్యుడు బిల్లును వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రభుత్వం మార్చి 1919లో రౌలత్ చట్టాన్ని ఆమోదించినది. ఈ చట్టం ఏ వ్యక్తినైనా ఎటువంటి విచారణ లేకుండా జైలులో పెట్టడానికి ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది.



రౌలత్

గాంధీజీ మరియు అతని సహచరులు దిగ్భ్రాంతికి గురి అయ్యారు. గాంధీ స్థాపించిన 'సత్యాగ్రహ సభ' ఈ చట్టమును వ్యతిరేకించవలెనని మొట్టమొదట నిర్ధారించెను. సభలు నిర్వహించుట, విదేశీ వస్త్రములను బహిష్కరించుట, పాఠశాలలు బహిష్కరించుట వినతి ప్రతాలు ఇచ్చుట మరియు ప్రదర్శనలు చేయుట వంటి పాత పోరాట పద్ధతులను వదలి నూతన పద్ధతులను అనుసరించిరి. కార్మికులు, హస్తకళాకారులు, వ్యవసాయదారులు వంటివారి విస్తృత భాగస్వామ్యంతో "సత్యాగ్రహం"

12th_History_Telugu_Medium_Chapter_4.indd 57 15/03/2023 13:07:31

అను ఆయుధమును ఉపయోగించిరి. ఖాదీ దీనికి చిహ్నంగాను తరువాత జాతీయవాదుల వస్త్రంగాను (యూనిఫాం) మారినది. ప్రజలను మేల్కొలిపి రాజకీయ పనులలో చురుకుగా పాల్గొన చేసినపుడే భారతదేశంలో స్వరాజ్యం అనునది సాధ్యమగును. 1919 మార్చ్ – ఏప్రిల్ నెలలో రౌలత్ చట్టమునకు వ్యతిరేకంగా పోరాడవలెనని గాంధీ ప్రజలను పిలిచినప్పుడు దాదాపు దేశమంతటా ఉత్సాహం కనిపించెను. హిందూ – ముస్లింలను ఐక్య పరచిన ఖిలాపత్ ఉద్యమమును ఈ పోరాటములో కలిపిరి.

(ఆ) జలియన్ వాలాబాగ్ హింసాకాండ : (Jalianwala Bagh Massacre)

దేశవ్యాప్తంగా జరిగిన ప్రజా పోరాటములు మరియు ప్రజలలో కనిపించిన ఉత్సాహం చూసి వలస ప్రభుత్వం కోపోద్రేకమయ్యెను. 1919 ఏప్రిల్ 13న అమృత్‌సర్‌లోని జలియన్ వాలాబాగ్ ప్రాంతంలో నిరాయుధులైన ప్రజలపై అత్యంత ఘోరమైన రాజకీయ నేరాలకు పాల్పడ్డారు. తమ నాయకులైన సైపుద్దీన్ కిచ్లూ, సత్యపాల్‌ల అరెస్టుకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుటకు రెండు వేల మందికి పైగా ప్రజలు పార్కు వద్ద సమావేశమయ్యారు. పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైఖేల్ ఓ డయ్యర్ మరియు మిలిటరీ కమాండర్‌గా జనరల్ రెజినాల్డ్ డయ్యర్ తమ శక్తిని ప్రదర్శించి పోరాటవీరులకు ఒక పాఠం నేర్పించాలని నిర్ణయించుకున్నారు. సమావేశం జరిగిన స్థలంలో ఒక ఇరుకైన ప్రవేశ ద్వారం మాత్రమే ఉండినది. అక్కడ చిక్కుకున్న ప్రజలపై మెషిన్ గన్స్ తుపాకులతో మందుగుండ్లు అయిపోయే వరకు కాల్పులు జరపమని జనరల్ డయ్యర్ ఆదేశించెను. ప్రభుత్వ సమాచారం ప్రకారం 379 మంది మరణించినట్లు తెలిపినను, నిజంగా 1000 పైగా ప్రజలు మరణించినట్లు అంచనా. పంజాబు మొత్తం మిలటరీ చట్టం అమలుపరచబడిన నేపథ్యంలో ప్రజలు చెప్పుకోలేని సమస్యలను ఎదుర్కొనిరి.



జలియన్ వాలాబాగ్ హింసాకాండ

ఈ దారుణానికి దేశం మొత్తం భయపడింది. బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, లాహోర్ వంటి ప్రాంతాలలో రౌలత్ చట్టమునకు వ్యతిరేకంగా విస్తృతంగా నిరసనలు జరిగినప్పటికీ అక్కడ పోరాట వీరుల మీద తుపాకీ కాల్పులు జరుపబడినవి. పలు పట్టణములు మరియు నగరములలో హింసాత్మక సంఘటనలు జరిగాయి. ఈ హింసా కృత్యాలకు వ్యతిరేకతను తెలుపుతూ, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి పలు ప్రముఖులు తమకు ఇవ్వబడిన గౌరవ బిరుదులను త్యజించిరి.

> జలియన్ వాలాబాగ్ హింసాకాండ జరిగిన వెంటనే రవీంద్రనాథ్ ఠాగూర్ తన "నైట్‌హుడ్" బిరుదును త్యజించారు. 1919 మే 31న వైస్రాయికి రాసిన తన లేఖలో ఠాగూర్ "ఈ అననుకూల సందర్భంలో అవమానికి చిహ్నంగా ఈ ప్రతిష్టాత్మక బిరుదు మారినది. మనుష్యులుగా భావించడానికి కూడా వీలుగాక అపఖ్యాతికి గురియైన నా దేశ ప్రజలకు మద్ధతుగా నా తరపున నాకు ఇచ్చిన ఈ బిరుదును తిరిగి ఇస్తున్నాను". అని పేర్కొనెను.

ఖిలాఫత్ ఉద్యమం అణచివేత మరియు పంజాబు మారణహోమం వంటి రెండు సంఘటనల కారణంగా సహాయ నిరాకరణ ఉద్యమము ప్రారంభమయినది. టర్కి సుల్తాను మరియు ఇస్లామిక్ పుణ్యక్షేత్రాలకు సంబంధించినది ఖిలాపత్ ఉద్యమము. జలియన్

12th_History_Telugu_Medium_Chapter_4.indd 58 15/03/2023 13:07:31

వాలాబాగ్ నందు నిరసనకారుల మీద దాడి చేయబడిన సంఘటన పంజాబు మారణహోమంగా పిలువబడినది. ఆంగ్లేయ పాలకుల వాగ్దానాలకు వ్యతిరేకంగా ఇస్లామిక్ పుణ్యక్షేత్రాలను ఇస్లామికేతర శక్తులు తమ ఆధీనములోనికి తీసుకొన్నాయి. జలియన్ వాలాబాగ్ వద్ద జరిగిన దారుణానికి రెజినాల్డ్ డయ్యర్ మరియు మైకేల్-ఓ-డయ్యర్ ఇద్దరినీ బ్రిటీష్ కోర్టులు నిర్దోషులుగా ప్రకటించాయి.



ఆలీ సహోదరులు

కల్సా అనాథ శరణాలయంలో పెరిగిన సిక్కు యువకుడు ఉధమ్‌సింగ్ తన కళ్ళతో ఈ దుర్ఘటనను చూశాడు. జలియన్ వాలాబాగ్ దుర్ఘటనకు ప్రతీకారంగా 1940, మార్చి 30వ తేదీన ఉధమ్‌సింగ్ లండన్‌లోని కాక్‌స్టన్ మందిరంలో మైకేల్-ఓ-డయ్యర్‌ను హత్యచేశారు. దీనికి గాను లండన్‌లోని పెంటన్ విల్లే జైలులో ఉధమ్‌సింగ్‌ను ఉరితీశారు.



ఉదమ సింగ్

హిందూ – ముస్లీంల ఐక్యత గురించి ఆందోళన చెందుతున్న గాంధీజీ మరియు కాంగ్రెస్ బ్రిటీష్ పాలకులచే మోసపోయారని భావించిన ముస్లీం సహచరులకు సహకారాన్ని అందించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్‌తో పాటు మౌలానా షౌకత్ అలీ మరియు మహమ్మద్ అలీ సోదరులు ఖిలాపత్ ఉద్యమానికి ముఖ్య నాయకులు అయ్యారు.

(ఇ) సహాయ నిరాకరణ ఉద్యమము ఆరంభం : (Launch of Non-Cooperation Movement)

ఖిలాపత్ సమావేశంలో గాంధీజీ ఒత్తిడి మేరకు 1920 ఆగష్టు 31 నుండి సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించాలని నిర్ణయించబడినది. అలహాబాద్‌లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వ విద్యాసంస్థలను, ప్రభుత్వ కోర్టులను బహిష్కరించవలయునని నిర్ణయించిరి. 1920 సెప్టెంబర్‌లో కలకత్తా నందు జరిగిన కాంగ్రెస్ ప్రత్యేక సమావేశంలో, వలస రాజ్యాల ప్రభుత్వానికి సహాయ నిరాకరణ చేయాలనే గాంధీజీ ఆలోచనలను ఒక తీర్మానం ద్వారా ఆమోదించారు. ఖిలాపత్ మరియు పంజాబు ప్రజల కోరికలను తీర్చునంత వరకు మరియు స్వయంప్రతిపత్తి ప్రభుత్వం స్థాపించబడే వరకు ఈ సహాయ నిరాకరణకు కట్టుబడి ఉండాలని తీర్మానించబడినది.

పాఠశాలలు, కళాశాలలు, న్యాయస్థానాలు, ప్రభుత్వ కార్యాలయాలు, శాసనసభ, విదేశీ వస్తువులను బహిష్కరించడం మరియు ప్రభుత్వం ఒసగిన బిరుదులు మరియు పురస్కారాలను త్యజించడం వంటివి సహాయ నిరాకరణ ఉద్యమంలో చేర్చబడ్డాయి. ప్రత్యామ్నాయంగా దేశీయ ఉత్పత్తులను ఉత్పత్తి చేసి వినియోగించడం, దేశీయ పాఠశాలలు మరియు పంచాయతీలు ఏర్పాటు చేయబడినవి. ఈ ఉద్యమం తరువాత దశలో పన్ను నిరాకరణ ఉద్యమం, ప్రజా – శాసనోల్లంఘన ఉద్యమం వంటి అనేక ఉద్యమాలను చేపట్టాలని నిర్ణయించిరి. 1920 సం॥ నాగ్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో మునుపటి తీర్మానాలు అన్నీ ఆమోదించబడ్డాయి. భాషాపరమైన మాగాణ కాంగ్రెస్ కమిటీలను స్థాపించుటకు అనువుగా మరొక ముఖ్యమైన తీర్మానము ఈ సమావేశంలో ఆమోదించబడినది. దీనితో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు ఈ ఉద్యమంలో చేరారు. కాంగ్రెస్‌ను స్థానికంగా బలపరచువిధంగా కార్మికులు గ్రామాలకు వెళ్ళి 4 అణాలు (25 పైసలు)

12th_History_Telugu_Medium_Chapter_4.indd 59 15/03/2023 13:07:31

అను అతితక్కువ చందాతో గ్రామస్థులను కాంగ్రెస్ సభ్యులుగా చేర్చుకొనబడినది. దీనితో కాంగ్రెస్ యొక్క మొత్తం పనితీరు మార్చబడినది. దేశం పేరిట ఐక్యమైన ప్రజలు పెద్దసంఖ్యలో జాతీయ పోరాటంలో పాల్గొనిరి. కానీ ప్రజల పోరాటాలను వ్యతిరేకించిన కొంతమంది సంప్రదాయవాదులు కాంగ్రెస్ నుండి వైదొలగిరి. ఉన్నత వర్గాల వారినిగా పేరుగాంచిన కాంగ్రెస్ పార్టీ తరువాత కాలక్రమేణ గాంధీజీ నాయకత్వంలో, నిజమైన జాతీయ భావనతో ప్రజాపార్టీగా మారినది.



గాంధితో సహాయ నిరాకరణోద్యమము

(ఈ) గాంధీ నాయకత్వము యొక్క ప్రభావం : (Impact of Gandhiji Leadership)

స్థానిక ప్రజలచే వేలాది పాఠశాలలు, వందలాది కళాశాలలు మరియు విద్యాపీఠాలను స్థాపించబడినవి. పలువురు న్యాయవాదులు తమ వృత్తిని విడిచిపెట్టిరి. వేలాది పాఠశాల, కళాశాల విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థలను విడిచిపెట్టారు. దేశద్రోహ ఆరోణలపై అలీ సోదరులను ఖైదు చేసి బంధించిరి.

నిరసన ఉద్యమాన్ని ప్రారంభించాలని ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీలు ప్రజలకు పిలుపునిచ్చినవి. ఆంగ్ల ప్రభుత్వం ఎప్పటివలె అణచివేత విధానమును చేపట్టెను. నిర్ధాక్షిణ్యంగా ఉద్యమకారులను ఖైదు చేసిరి. 1921లో వేల్స్ యువరాజు భారతదేశంలోని పలు నగరాలను సందర్శించడం కూడా బహిష్కరించబడినది. వేల్స్ యువరాజు సందర్శన ద్వారా భారత ప్రజల విశ్వాసాన్ని పొందవచ్చునని భావించిన వలస రాజ్యాల లెక్కలు తప్పుగా మారింది. దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు సమ్మెలకు దిగారు. భారతీయులు ఈ సహాయనిరాకరణ ఉద్యమాన్ని అహింసామార్గంలో అనుసరిస్తే ఏడాదిలోగా స్వయంపాలన సాధిస్తామని గాంధీ హామి ఇచ్చారు.

ఈ పోరాటంలో దక్షిణ భారతదేశం మొదటగా ముందుకు సాగింది. ఆంధ్ర రైతులు భూస్వాములకు చెల్లించవలసిన పన్నులను చెల్లించక మానేశారు. చీరాల – పేరాల ప్రాంతానికి చెందిన ప్రజలు పన్ను చెల్లించడానికి నిరాకరించి గుంపులు గుంపులుగా నగరాలను ఖాళీ చేశారు. వందలాది గ్రామ పటేల్‌లు, షాన్ బోగులు తమ పదవులకు రాజీనామా చేశారు. సి. రాజాజి, సత్యమూర్తి, ఇ.వి.ఆర్. పెరియార్ తమిళనాడులో సహాయనిరాకరణ ఉద్యమాన్ని నడిపించారు. కేరళాలో రైతులు జెన్‌మీ (Jenmi) లకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు.

ఉత్తరప్రదేశ్, బెంగాలు, అస్సాం, ఒరిస్సా మరియు బీహారు వంటి ప్రాంతాలలో దిగువ కులాల ప్రజలను ఈ పోరాటం కారణంగా తీవ్రంగా అవమానించినట్లు వైస్రాయ్ భారత ప్రభుత్వ కార్యదర్శికి రాసిన లేఖలో అంగీకరించారు. ఈ ఉద్యమం యొక్క తీవ్రతను చూసిన కాంగ్రెస్ తన ప్రత్యేక సమావేశంలో ఈ ఉద్యమాన్ని ఇంకా తీవ్రంగా మార్చాలని సంకల్పించారు. ఆంగ్ల ప్రభుత్వం 7 రోజులలో పత్రికా స్వతంత్ర్యాన్ని పునరుద్ధరించి, చెరశాలలో వున్న ఖైదీలను విడుదల చేయనిచో బర్డోలిలో పన్ను వ్యతిరేక ప్రచారంతో శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభిస్తామని 1922లో ఫిబ్రవరిలో గాంధీజీ ప్రకటించారు.

(ఉ) చౌరి – చౌరా సంఘటన మరియు సహాయనిరాకరణోద్యమం ఉపసంహరణ (Chauri Chaura Incident and Withdrawal of the Movement)

దేశం స్వాతంత్ర్యం పొంది స్వయంపాలన లభిస్తుందనే ఆసక్తితో సామాన్య ప్రజలు, జాతీయవాద

12th_History_Telugu_Medium_Chapter_4.indd 60 15/03/2023 13:07:31

ఉద్యమకారులు తీవ్రంగా పోరాటంలో పాల్గొన్నారు. గిరిజన ప్రజలతో సహా అన్ని వర్గములకు చెందిన సామాన్య ప్రజలను ఈ పోరాటం ఆకర్షించినది. దేశంలో అల్లర్లు మరియు దారుణ హింసలు కూడా జరిగాయి. మలబార్ మరియు ఆంధ్రప్రదేశ్‌లో రెండు హింసాత్మక తిరుగుబాట్లు జరిగాయి. ఆంధ్రలోని తీరప్రాంతమైన రంపా ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు నేతృత్వంలో గిరిజనులు తిరుగుబాటు చేసిరి. మలబార్‌లో ముస్లిం రైతులు (మాప్పిల్లై) ఆయుధాలతో ఉన్నత వర్గాలకు చెందిన భూస్వాములు మరియు బ్రిటీష్ వారిపై తిరుగుబాటు చేసిరి.

ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లాలోని చౌరి – చౌరా అను గ్రామములో మద్యం అంగళ్ళు మరియు స్థానిక సంతలలో అధిక ధరలకు వస్తువులు అమ్ముటకు వ్యతిరేకంగా ఒక స్వచ్ఛంద సంస్థ నిరసనలు చేపట్టింది. 1922 ఫిబ్రవరి 5వ తేదీన 3000 మందితో జరిగిన కాంగ్రెస్ పార్టీ ర్యాలీపై పోలీసులు కాల్పులు జరిపినందున, కోపోద్రేకులైన పోరాట వీరులు కొందరు పోలీసుస్టేషన్‌పై దాడి చేసి నిప్పంటించిరి. దానిలో 22 మంది పోలీసులు మరణించిరి. ఈ సంఘటన వలన గాంధీజీ సహాయనిరాకరణోద్యమాన్ని ఉపసంహరించుకొన్నట్లు ప్రకటించారు.

ఈ నిర్ణయంతో జాతీయవాద ఉద్యమకారులు నిరాశకు గురైరి. బర్డోలిలోని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈ నిర్ణయాన్ని అంగీకరించింది. ఈ నిర్ణయాన్ని యువ ఉద్యమకారులు వ్యతిరేకించగా, గాంధీజీపై నమ్మకం కలిగిన ఇతర సహచరులు ఇది ఒక వ్యూహాత్మక చర్యగా భావించిరి. ఖైదు చేయబడి 6 సం॥లు జైలు శిక్ష అనుభవించిన, గాంధీజీ గురించి జవహర్‌లాల్ నెహ్రూ మరియు సుభాష్ చంద్రబోస్‌లు కఠినంగా విమర్శించారు. ఈ విధంగా సహాయనిరాకరణోద్యమం ముగింపుకు వచ్చినది.

టర్కీ ప్రజలు ముస్తఫా కమల్ పాషా నాయకత్వంలో తిరుగుబాటు చేసి సుల్తాను వద్ద నుండి రాజకీయ అధికారాన్ని స్వాధీనం చేసుకొని 'కలిఫా' విధానాన్ని రద్దుపరచి మతం మరియు రాజకీయం కలిసి ప్రయాణించలేమని ప్రకటించినందువలన ఖిలాపత్ ఉద్యమం నిరర్థకంగా మారినది.

4.5 స్వరాజ్య పార్టీ మరియు దాని కార్యకలాపాలు : (Swaraj Party and its Activities)

సహాయనిరాకరణోద్యమాన్ని ఉపసంహరించుకొన్న తర్వాత ఏం చేయాలనే ప్రశ్న ఎదురయ్యెను. చిత్తరంజన్ దాస్, మోతీలాల్ నెహ్రూ వంటి వారు క్రొత్త మార్గంలో తమ కార్యకలాపాలను ప్రకటించిరి. ఎన్నికల రాజకీయాలతో సహా రాజకీయాల్లోకి తిరిగి రావాలని కూడా వారు కోరుకున్నారు. సంస్కరించబడిన శాసనసభను స్వాధీనం చేసుకొని దాని కార్యకలాపాలను స్తంభింపచేసి జాతీయవాద భావాలను ప్రేరేపించు ఉద్దేశ్యమును జాతీయవాదులు వ్యక్తం చేసిరి. స్వరాజ్యం కోరుకొనువారు (Swarajists) మరియు మార్పులను కోరుకొన్నవారు (Pro-Changers) అని ఈ బృందాన్ని పిలిచిరి. తమిళనాడులో సత్యమూర్తి ఈ బృందంలో చేరిరి.



చిత్తరంజన్ దాస్



మోతిలాల్ నెహ్రు

శాసనసభ ప్రవేశాన్ని వ్యతిరేకించిన మరొక బృందం గాంధీ గారి అడుగుజాడలను అనుసరించి ప్రజలను ఐక్యపరచే పనిలో పాల్గొనిరి. ఈ బృందమునకు రాజాజి, వల్లభాయ్ పటేల్, డా॥ రాజేంద్రప్రసాద్ వంటివాడు నాయకత్వం వహించిరి. ఎటువంటి మార్పు అవసరంలేదని ఈ బృందం పట్టుబట్టింది. వీరిని మార్పు వ్యతిరేకులని (No –

12th_History_Telugu_Medium_Chapter_4.indd 61 15/03/2023 13:07:31


సత్యమూర్తి

Changers) పిలిచిరి. ఎన్నికల రాజకీయం జాతీయవాదుల దృష్టిని మళ్ళించి, ప్రజలను ఐక్యపరచు పనులకు దూరంగా ఉంచుతామని వారు వాదించారు. వస్త్రం నెయ్యడం, మద్యం మానేయడం, హిందూ – ముస్లింల ఐక్యత, అంటరానితనం నిర్మూలించడం, గ్రామీణ ప్రజలను ఐక్యపరచి ప్రజా ఉద్యమాలలో పాల్గొనునట్లు చేయుట వంటి గాంధీజీ యొక్క సృజనాత్మక పనులను కొనసాగించాలని వారు తమ భావనను వ్యక్తం చేశారు. మార్పును కోరువారు స్వరాజ్య పార్టీని కాంగ్రెస్‌లో ఒక భాగంగా ప్రారంభించారు. రెండు బృందాల మధ్య శాంతి నెలకొనినది మరియు కాంగ్రెస్ ప్రణాళికలలో రెండు బృందాలు కలిసికట్టుగా గాంధీజీకి మద్ధతు తెలిపారు. గాంధీ నేతృత్వంలో ఒక బృందం ఇంకొక బృందం యొక్క కార్యకలాపాలను ఆదరించవలెనని నిర్ణయించుకున్నారు.

కేంద్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో స్వరాజ్య పార్టీ బాగా రాణించ 101 స్థానాలలో 42 స్థానాలలో గెలుపొందెను. ఇతర సభ్యుల మద్ధతుతో వలస పాలనలో ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక చట్టాలను తీవ్రంగా వ్యతిరేకించినది. 1919వ చట్టం యొక్క లోపాలను ఎత్తి చూపడంలో కూడా వారు విజయం సాధించారు. కాలక్రమేణా వారి ప్రేరణ, ప్రయత్నాలు క్షీణించి ఉద్దేశపూర్వకంగానో లేదా తెలియకుండానో ప్రభుత్వం నియమించిన పలు కమిటీలలో సభ్యులుగా చేర్చబడిరి.

జాతీయస్థాయిలో ప్రజా పోరాటాలు జరుగకపోవడంతో వేర్పాటువాద భావజాలం వారిని బాధించింది. స్థానిక శక్తులు ఆ స్థానాన్ని ఆక్రమించడంతో పలు వర్గ అల్లర్లు జరిగాయి. స్వరాజ్యపార్టీ కూడా వేర్పాటువాదం వల్ల ప్రభావితమైంది. హిందూ ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రభుత్వమునకు సహకరిస్తున్నట్లు ఒక బృందం బాధ్యతాయుతులు (Responsivists) అను పేరుతో పనిచేసిరి.

ముస్లిం మతవాదులు జాతీయ పోరాటంలో తమకు లభించిన స్థానాలను ఉపయోగించుకొని మతవాద భావనలను వ్యాప్తి చేయుటకు ప్రయత్నించిరి. ఈవిధమైన భావనలను కలిగిన వ్యక్తులు కార్యకలాపాల వలన గాంధీజీ బాధపడిరి. మతవాద భావనలు పెరుగుటను నియంత్రించడానికి గాంధీజీ 21 రోజులు ఉపవాసాన్ని పాటించారు.

వామపక్ష ఉద్యమం: (Left Movement)

అదే సమయంలో సోషలిస్టు ఆలోచనలు కలిగిన దాని కార్యకర్తలు ఒక వేదికను ఏర్పరచుకొని రైతులు మరియు కార్మికుల మధ్య పనిచేయ ప్రారంభించిరి. వామపక్షాలు కార్మికుల మరియు రైతుల ఉద్యమాలను ప్రారంభించాయి. వలసవాద ఆధిపత్యాన్ని మరియు పెట్టుబడి విధానాన్ని విమర్శించే మార్క్సిస్ట్ సిద్ధాంతాలు పాతుకుపోయిరి. కార్మిక సంఘాలు తప్ప, విద్యార్థులు మరియు యువతను ఏకం చేయడంలో ఇది ప్రధాన పాత్ర పోషించినది. వామపక్ష సిద్ధాంతాల వ్యాప్తికి నెహ్రూ మరియు సుభాష్ చంద్రబోస్ వంటివారు సహకరించిరి. వలసవాద ఆధిపత్య దోపిడి మరియు దేశీయ యజమానుల దోపిడి రెండింటిపై పోరాడవలనని వారు వాదించిరి. S.A. టాంగె, M.N. రాయ్, ముజఫర్ అహమ్మదు వంటి యువనేతలు సీనియర్ నాయకుడైన తమిళనాడుకు


భగత్‌సింగ్


రాజ్ గురు

12th_History_Telugu_Medium_Chapter_4.indd 62 15/03/2023 13:07:32

చెందిన సింగారవేలన్‌తో సహా పార్టీలోని ఇతర నాయకులతో కలిసి రైతులు మరియు కార్మికుల పార్టీలను ప్రారంభించారు. ప్రభుత్వం సోషలిస్టు – కమ్యూనిస్ట్‌లు విప్లవకారులపై కఠిన చర్యలు చేపట్టి వారిపై (కాన్పూర్, మీరట్, కాకోరి వంటి ప్రాంతాలలో) ప్రభుత్వ వ్యతిరేక కేసులను పెట్టింది.

ఇలాంటి సందర్భంలో భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ రాజ్ గురు మరియు సుఖ్‌దేవ్ వంటివారు రంగంలోనికి దిగిరి. "నవజవాన్ భారత్ సభ" "హిందూస్థాన్ రిపబ్లిక్" సంఘం వంటివి ప్రారంభించబడినవి. వేలాది యువకులు మరియు మహిళలు వలస ఆధిపత్య ప్రభుత్వమునకు వ్యతిరేకంగా ఉద్యమకారులుగాను మారిరి. భారతదేశమంతటా విద్యార్థులు మరియు యువతల సమావేశాలు జరిగాయి. ఈ సమయంలో రాంప్రసాద్ బిస్మిల్లా, అష్ఫక్‌ుల్లాలకు మరణశిక్ష, మరో 17 మందికి జీవితఖైదు విధించారు. భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, రాజ్‌గురు వంటివారు లాలా లజపతిరాయ్ మరణానికి కారకులైన పోలీసుల అరాచకత్వాన్ని నిరసిస్తూ, బ్రిటీష్ పోలీసు అధికారి "సాండర్స్"ను హత్య చేశారు. ఈ అధికారి లాహోర్‌లో జరిగిన లాఠీచార్జ్‌కు నాయకత్వం వహించెను. కేంద్ర శాసనసభ భవనంపై 1929 ఏప్రిల్ 8వ తేదీన భగత్‌సింగ్ మరియు బటుకేశ్వర్ దత్ గ్రెనెడ్ విసిరారు. 1929లో మీరట్ కుట్ర కేసు నమోదైంది. మూడు డజన్ల కమ్యూనిస్ట్ నాయకులకు సుదీర్ఘ జైలు శిక్ష విధించబడింది. వీటి వివరాలు తదుపరి పాఠంలో వివరంగా చర్చించెదము.



సుఖ్‌దేవ్



చంద్రశేఖర్ ఆజాద్

4.6 సైమన్ కమీషన్ – నెహ్రూ నివేదిక – లాహోర్ కాంగ్రెస్ : (Simon Commission – Nehru Report – Lahore Congress)

1929–30వ సం॥లో బ్రిటీష్‌వారు మరో విడతగా రాజ్యాంగ సంస్కరణలను పరిగణలోనికి తీసుకొని ప్రకటించవలసిన అవసరం యుండినది. దీని రూపకల్పనలో భారతీయ సంతప్తికరణ కొరకు కమీషన్‌ను రూపొందించి ప్రకటించిరి. ఈ బృందానికి నాయకుడైన సైమన్ పేరుతో దీనికి సైమన్ కమీషన్ అని పేరుగాంచెను. ఆంగ్లేయులు మాత్రమే ఈ బృందంలో సభ్యులుగా వుండిరి. ఇది భారతీయులకు అవమానంగా భావించబడినది. 1927లో మద్రాసులో జరిగిన కాంగ్రెస్ వార్షిక సమావేశంలో ఈ కమిటీని బహిష్కరించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయానికి హిందూ మహాసభ మరియు ముస్లింలీగ్ మద్ధతు ఇచ్చాయి. భారతదేశమునకు సంబంధించిన వలస ఆధిపత్యాన్ని సవాలు చేయడానికి చాలా పార్టీలు ఒప్పుకొన్నాయి. దీని ఫలితంగా మోతీలాల్ నెహ్రూ నివేదికను విడుదల చేశారు. అయితే 1928 డిసెంబరులో కలకత్తాలో సమావేశమైన అన్ని పార్టీలు మత ప్రాతినిధ్యం అనే అంశాన్ని అంగీకరించడంలో విఫలమైనాయి.

సైమన్ – తిరిగి వెళ్ళు – ప్రదర్శన



సైమన్ తిరిగి వెళ్ళు ప్రదర్శన

సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా భారీ ప్రదర్శన ప్రారంభమయ్యెను. సైమన్ బృందం ఎప్పుడు, ఎక్కడకి

12th_History_Telugu_Medium_Chapter_4.indd 63 15/03/2023 13:07:32

వెళ్ళినా ప్రదర్శనలు జరిగాయి. "సైమన్ తిరిగి వెళ్ళు" (Simon Go Back) అను నినాదనములు గట్టిగా ప్రతిధ్వనించాయి. ప్రజలు తదుపరి దశ పోరాటానికి సిద్ధమవుతున్నారని ఈ పోరాటం చూపించింది. 1928 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో వామపక్షాలను శాంతింపజేయుటకు జవహర్‌లాల్ నెహ్రూ 1929లో తదుపరి సమావేశానికి అధ్యక్షత వహిస్తారని ప్రకటించిరి. 1928లో కాంగ్రెస్ అధ్యక్షత వహించిన మోతీలాల్ నెహ్రూ తరువాత 1929లో అతని కుమారుడు నెహ్రూ అధ్యక్షత వహించెను.

లాహోర్ కాంగ్రెస్ సమావేశం – పూర్ణ స్వరాజ్యం: (Lahore Congress Session - Poorna Swaraj)

భారత స్వాంతత్ర చరిత్రలో కాంగ్రెస్ లాహోర్ కాంగ్రెస్ సమావేశము అత్యంత ప్రాముఖ్యమైనది. సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించడమే లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశంలో ప్రకటించినది. 1929 డిసెంబర్ 31న లాహోర్ నందు త్రివర్ణ పతాకమును ఎగురవేసింది. ప్రతి సంవత్సరము జనవరి 26వ తేదీన స్వాంతత్ర్యదినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించారు. గాంధీజీ నాయకత్వంలో శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు.

దండి యాత్ర : (Dandi March)



శాసనోల్లంఘన ఉద్యమంలో భాగంగా గాంధీజీ దండి యాత్రను ప్రకటించారు. అందరికీ అత్యవసర వస్తువైన ఉప్పుపై అన్యాయంగా పన్ను విధించినందుకు వ్యతిరేకంగా ఈ యాత్రను చేపట్టిరి. వలస రాజ్య ప్రభుత్వం ఉప్పుపై పన్ను విధించి దానిపై ఆధిపత్యం చెలాయించినది. గాంధీజీ సబర్మతి ఆశ్రమం నుండి గుజరాత్ సముద్రతీరంలో వున్న దండి వరకు సుమారు 375 కిలోమీటర్ల దూరము వరకు దండియాత్ర చేపట్టాలని నిర్ణయించారు. సమాజంలోని అన్ని ప్రాంతాల నుండి అన్ని వర్గములకు చెందిన 78 సహచరులతో కలసి వలసరాజ్య ప్రభుత్వమునకు ముందుగానే సమాచారమందించిన తరువాత, గాంధీజీ 1930 ఏప్రిల్ 6న పాదయాత్ర ప్రారంభించి దండికి పాదయాత్ర ద్వారా చేరుకున్నారు. ఈ పాదయాత్ర కాలంలో గాంధీజీ గమనాన్ని ప్రపంచం మొత్తం ఆకట్టుకొను విధంగా ఈ విషయం గురించి ప్రతికలు సమాచారమును ప్రతిరోజు ప్రచురించాయి. ఒక పిడికిడి ఉప్పును చేతిలో తీసుకొని ఉప్పుకు పన్ను చెల్లించు చట్టమును ఉల్లఘించారు. అణచివేత నైజం కలిగిన వలస ప్రభుత్వం మరియు దాని అన్యాయమైన చట్టాలను భారతీయులు ఐక్యతతో తిరస్కరించగలరని సూచించు విధంగా ఈ సంఘటన గుర్తించబడినది.



గాంధీజీ దండి ఉప్పు యాత్ర

వేదారణ్యంలో ఉప్పు సత్యాగ్రహం : (Vedaranyam Salt Sathyagraha)

తమిళనాడులో రాజాజీ నేతృత్వంలో ఉప్పు సత్యాగ్రహ యాత్ర వేదారణ్యం వరకు సాగింది. తిరుచురాపల్లి వద్ద ప్రారంభమై 150 మైళ్ళ దూరంలోని తంజావూరు జిల్లా సముద్రతీర ప్రాంతమైన వేదారణ్యం వరకు ఈ పాదయాత్ర జరిగెను. తమిళనాడు కాంగ్రెస్ నాయకునిగా ఆ సందర్భంలో రాజాజీ ఎన్నుకోబడియుండిరి. 1930 ఏప్రిల్ 13న ప్రారంభమైన ఈ పాదయాత్ర ఏప్రిల్ 28న ముగిసినది.

12th_History_Telugu_Medium_Chapter_4.indd 64 15/03/2023 13:07:32



12th_History_Telugu_Medium_Chapter_4.indd 65 15/03/2023 13:07:32

పాదయాత్రలో పాల్గొన్నవారికి ఆశ్రయం ఇస్తే వారు తీవ్ర చర్యలను ఎదుర్కోవలసివుంటుంది. తంజావూరు జిల్లా కలెక్టరుగా వుండిన జె.ఎ. థోర్న్ హెచ్చరించాడు. అయితే, ప్రజలు పాదయాత్రలో పాల్గొన్న సహచరులను స్వాగతించి వారికి ఆహారం, విశ్రాంతి కల్పించారు. ఎవరైతే వారికి ఆహారం, విశ్రాంతి కల్పించారో వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. కుంభకోణం, సెమ్మంగుడి, తిరుత్తురై పూండి గుండా వెళ్ళిన పాదయాత్ర సహచరులకు సాదర స్వాగతాలు లభించాయి. వేదారణ్య ఉద్యమం నిజానికి దక్షిణ భారత ప్రజలలో చైతన్యాన్ని కల్పించి వలస ప్రభుత్వమునకు వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొనుటకు ప్రేరణ కలిగించినది.



ఉప్పు సత్యాగ్రహము (వేదారణ్యము)

4.7 గుండు బల్ల సమావేశము : (Round Table Conference)

సైమన్ కమీషన్ తన నివేదికను ప్రభుత్వమునకు సమర్పించినది. కాంగ్రెస్, హిందూ మహాసభ మరియు ముస్లింలీగ్ దీనిని బహిష్కరించాయి. ఈ నివేదికను బ్రిటీష్ ప్రభుత్వం అమలు పరచడానికి ప్రయత్నించెను. కానీ భారత నాయకులచే చర్చించనిచో ఇది వ్యర్థం అని ప్రభుత్వం భావించింది. నివేదికను చట్టబద్ధంగా మరియు విశ్వసనీయంగా మార్చాలనే ఉద్దేశ్యంతో, భారతీయుల అభిప్రాయాలను పొందుపరచుటకు భారత నాయకులతో లండన్ నందు గుండు బల్ల సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రకటించింది. కాని స్వాతంత్ర్యం పొందే తీరవలెనని అను భావనతో ఈ గుండు బల్ల సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ పాల్గొననిచో ఈ సమావేశాన్ని జరుపుట వ్యర్థమని వారు గ్రహించిరి.

కాంగ్రెస్‌తో చర్చలు ప్రారంభించిరి. 1931 మార్చి 5న గాంధీ – ఇర్విన్ ఒప్పందం నందు సంతకం చేసిరి. ఇది భారతదేశంలో శాసనోల్లంఘన ఉద్యమం ముగించుటకు దోహదపడింది. ఈ ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా ప్రచారం తెచ్చింది. ప్రభుత్వ ప్రతినిధి (వైస్రాయ్) ఇర్విన్ దీనికి అంతం పలుకాలని ఆలోచించెను. గాంధీ 1931 జనవరిలో జైలు నుండి విడుదలయ్యారు. గాంధీజీ మరియు ఇర్విన్ ఒప్పందం యొక్క అంశాలను చర్చించారు. గాంధీజీ సత్యాగ్రహ ప్రచారాన్ని విరమించుకుంటానని ప్రతిజ్ఞ చేశాడు. ఉద్యమ సమయంలో ఖైదు చేయబడిన పదివేల మంది భారతీయులను విడుదల చేయడానికి ఇర్విన్ అంగీకరించారు.



గాంధీజీ పాల్గొన్న రెండవ గుండు బల్ల సమావేశం

కాంగ్రెస్ యొక్క ఏకైక ప్రతినిధిగా ఆ సంవత్సరము లండన్‌లో జరిగిన రెండవ గుండు బల్ల సమావేశంలో గాంధీజీ పాల్గొనిరి. ప్రజలు ఉప్పును స్వయం వినియోగానికి ఉపయోగించుటకు అనుమతించుటకు, అహింస రాజకీయ ఖైదీలను విడుదల చేయుటకు, మద్యం మరియు విదేశీ దుస్తులను విక్రయించు దుకాణాల ముందు నిరసనలు తెలుపుటను అనుమతించుటకు

12th_History_Telugu_Medium_Chapter_4.indd 66 15/03/2023 13:07:33

ప్రభుత్వం అంగీకరించింది. కరాచిలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో గాంధీ – ఇర్విన్ ఒప్పందం అంగీకరించబడినది. భగత్ సింగ్ మరియు అతని సహచరులకు విధించిన మరణశిక్షను తగ్గించడానికి వైస్రాయి నిరాకరించారు.

గాంధీజీ రెండవ గుండు బల్ల సమావేశంలో పాల్గొన్నప్పుడు కూడా ప్రభుత్వము అతని కోరికలను అంగీకరించి ముందుకు రావడానికి మొండిగా వ్యవహరించింది. ఖాళీ చేతులతో తిరిగి వచ్చినందున, శాసనోల్లంఘన ఉద్యమం మళ్ళీ ప్రారంభించవలెనని కాంగ్రెస్ తీర్మానించినది. ఆర్థిక మాంద్యం కారణంగా ప్రజల ఆర్థిక పరిస్థితి మరియు రైతుల పరిస్థితి దారుణంగా మారినది. దేశమంతటా వ్యవసాయదారుల పోరాటాలు జరిగెను. వామపక్షాలు, రైతుల మరియు కార్మికుల పోరాటాలను ముందుండి నడిపించిరి. ఈ పోరాటాలను ఆపాలని ప్రభుత్వం భావించినది. నెహ్రూ, ఖాన్ అబ్దుల్ గఫార్ఖాన్ మరియు చివరికి గాంధీజీ వంటి ప్రముఖ నాయకులందరినీ ఖైదు చేసిరి. సుమారు లక్ష మంది నిరసనకారులను ఖైదు చేశారు. జాతీయ వాదానికి సంబంధించిన అన్ని ప్రచురణలు చట్ట విరుద్ధమని ప్రకటించబడ్డాయి.

ఈ పోరాటంలో పాల్గొన్న నిరాయుధ ప్రజలపై తీవ్ర హింసలు జరిగినవి. ఈ ఉద్యమం నెమ్మదిగా తగ్గుచూ మే మాసం 1933లో అధికార పూర్వకంగా ఆపివేయబడింది. తరువాత పూర్తిగా మే 1934లో ముగిసినది.

4.8 డా॥ బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వము మరియు ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పాటు:

1920 సం॥ అణగారిన ప్రజల పోరాటాలకు కేంద్రంగా డా॥ అంబేద్కర్ నిలిచిరి. భారతదేశంలో అంటరానివారిగా పరిగణించబడే 'మహర్' కులంలో ఒక సైనికుడి కుమారునిగా జన్మించిన డాక్టర్ అంబేద్కర్ తమ కులంలో 10వ తరగతి పూర్తి చేసిన మొదటి వ్యక్తి.

అంబేద్కర్ విద్యాభ్యాసము మరియు విద్యార్హతలు (Ambedkar's Academic Accomplishments)

ఎల్ఫిన్‌స్టన్ కళాశాలలో స్కాలర్‌షిప్ సహాయంతో అంబేద్కర్ 1912లో పట్టభద్రులైరి. బరోడా రాజు నుండి స్కాలర్‌షిప్ అందుకొన్న అతడు అమెరికాకు వెళ్ళి మాస్టర్ డిగ్రీ మరియు కొలంబియా విశ్వ విద్యాలయంలో డాక్టరేట్ పట్టాను పొందెను. న్యాయశాస్త్రం (Law) మరియు ఆర్థికశాస్త్రం అభ్యసించడానికి లండన్ వెళ్ళారు.

అంబేద్కర్ ప్రతిభ చాలా మంది దృష్టిని ఆకర్షించింది. 1916లో అతను మానవశాస్త్రంలో అంతర్జాతీయ సదస్సుకు హాజరై "భారతదేశంలో కులాలు" అను శీర్షికతో ఒక పరిశోధన వ్యాసాన్ని సమర్పించెను. ఈ వ్యాసాన్ని తరువాత "అరుదైన భారతీయ పుస్తకం" (Indian Antiquary) సంకలనంతో ప్రచురించబడినది. భారతదేశంలో అణగారిన వారిలో ప్రతిభావంతులను వెతుకుతున్న బ్రిటీష్ ప్రభుత్వం, భారత పౌరులకు ఓటు వేయడానికి వయస్సు మరియు అర్హతల గురించి సమాచారాన్ని సేకరిస్తున్న 'సౌత్ బరో' బృందంతో చర్చలు జరపాలని అంబేద్కర్‌ను ఆహ్వానించింది.

ఈ చర్చల సమయంలో అంబేద్కర్ మొదటిసారిగా ప్రత్యేక నియోజకవర్గాల గురించి మాట్లాడారు. అంటరానితనం అను క్రూరత్వానికి గురైన ప్రజలకు ప్రత్యేక నియోజకవర్గాలు కేటాయించాలని వాదించెను. ఈ పథకం ప్రకారం అంటరానివారు మాత్రమే తమకు కేటాయించిన నియోజకవర్గాలో ఓటు వేయగలరు. ఎన్నికలలో పోటీపడుతున్న అంటరాని అభ్యర్థి, అస్పృశ్యులు కాని ఓటర్లపై ఆధారపడవలసి వస్తే, అతను/ఆమె తరువాత వారికి మరింత బద్దుడై వుండాల్సిన అవసరం ఉంటుందని అంబేద్కర్ అభిప్రాయపడ్డారు.

12th_History_Telugu_Medium_Chapter_4.indd 67 15/03/2023 13:07:33

వారు అంటరానితనానికి గురైన ప్రజల ప్రయోజనం కోసం స్వతంత్రంగా పనిచేయుటకు వీలుకాదని ఆయన భావించెను. ప్రత్యేకంగా కేటాయించబడిన స్థానాలలో అస్పృశ్య ఓటర్లు మాత్రమే ఓట్లు వేస్తే, తమ వర్గ ప్రతినిధులను మాత్రమే ఎన్నుకొనవచ్చును.

అంబేద్కర్ కార్యాచరణ :



మహద్ సత్యాగ్రహం

అంబేద్కర్ కొత్త పత్రికలను మరియు సంస్థలను ప్రారంభించిరి. అతడు తన అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి మూక్ నాయక్ (ఛీదరించపడ్డ నాయకుడు) అను పత్రికను మరియు 'బహిష్కృత హితకారిణి సభ' (బహిష్కరించబడిన ప్రజల ప్రయోజనాల సంఘం) అను సభను తన కార్యాచరణ కొరకు ప్రారంభించెను. బొంబాయి శాసనసభ్యుడిగా అంటరాని ప్రజల దౌర్భల్య పరిస్థితులను తొలగించుటకు అవిశ్రాంతిగా కృషి చేశారు. ప్రజల కొలనులు మరియు బావుల వద్ద అస్పృశ్యులకు లభించవలసిన ప్రాథమిక హక్కులను పొందుటకు "మహద్ సత్యాగ్రహం" అను సంఘమును స్థాపించెను. అంబేద్కర్ మేధావితనం ప్రజా కార్యకలాపాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. భారత జాతీయ కాంగ్రెస్ మరియు వలస ప్రభుత్వ అధికారులను గురి చేసి అతని విమర్శనలు వుండెను. ఇంతలో కాంగ్రెస్ పార్టీ మరియు గాంధీ నాయకత్వంలో స్వాతంత్ర్య పోరాటం ఒక నిర్ణయం తీసుకొనే దశకు చేరుకుంది. పూర్ణ స్వరాజ్యం లేక పూర్తి స్వతంత్రం లక్ష్యంగా చివరి ఘట్టానికి స్వాతంత్ర్య పోరాటం చేరుకుంది.

అంటరాని ప్రజలకు ప్రత్యేక నియోజక వర్గాలను ఏర్పరచుటలో అంబేద్కర్ పాత్ర : (Ambedkar on Separate Electorates for "Untouchables")

స్వతంత్ర భారతదేశంలో అంటరానితం క్రూరత్వానికి గురియైన మరియు అణగారిన వర్గ ప్రజల భవిష్యత్తు గురించి అంబేద్కర్ ఆందోళన చెందారు. కాంగ్రెస్ నియంత్రణలో హిందుకుల ఆధిపత్యం ఎక్కువగా వుంటుందని అతను బాధపడ్డారు. అన్ని పార్టీ సమావేశాలు, సైమన్ కమీషన్, గుండు బల్ల సమావేశములు వంటి ప్రతి సమావేశంలోను ప్రత్యేక నియోజక వర్గాలను కేటాయించవలెనను కోరికను అతను పునరుద్ఘాటించారు. అంటరాని ప్రజలకు ప్రత్యేక నియోజకవర్గాలను కేటాయించినచో జాతీయ ఉద్యమం మరింత బలహీనపడుతందని కాంగ్రెస్ మరియు గాంధీజీ ఆందోళన చెందిరి. ముస్లీములు మరియు ఆంగ్లో ఇండియన్స్ ప్రత్యేక నియోజక వర్గాలు కేటాయింపు మరియు ఇతర ప్రయోజనాలు కల్పించుట ద్వారా బ్రిటీష్ ప్రభుత్వము 'విభజించు పాలించు' అను విధానమును అనుసరించుటకు దోహదపడునని బాధపడిరి. అస్పృశ్యులను రాజకీయంగా వేరుపరచుట వలన సామాజిక సమస్యలను సృష్టిస్తుందని గాంధీజీ భయపడ్డారు.

కులాల వారిగా నియోజక వర్గాల కేటాయింపు (Communal Award):

లండన్‌లో జరిగిన రెండవ గుండు బల్ల సమావేశములో పాల్గొనుటకు బయలుదేరే ముందు గాంధీ మరియు అంబేద్కర్ ప్రత్యేక నియోజక వర్గాల కేటాయింపు గురించి జరిగిన చర్చలు విఫలమైనది. గుండు బల్ల సమావేశంలో ఇరువురు మధ్య ఇదే విషయం గురించి చర్చ జరిగింది. ఈ చర్చ చిక్కుముడి వీడకపోగా చివరకు బ్రిటీష్ ప్రధాని రామ్‌సే మెక్‌డొనాల్డ్ దీనిలో జోక్యం చేసుకొని

12th_History_Telugu_Medium_Chapter_4.indd 68 15/03/2023 13:07:33

స్వాతంత్ర్య ఉద్యామంలో సామూహిక సమీకరణ



జలియన్ వాలాబాగ్ (పంజాబ్)	జతియన్ వాలాబాగ్ హింసా కాండ
చౌరీచౌర (ఉప్ర)	సహాయ నిరాకరణోద్యమము
దండి (గుజరాత్)	శాసనోల్లంఘన ఉద్యమం
చంపారన్ (బీహార్)	ఇండిగో సాగుదారుల ఉద్యమము
ఖేదా (గుజరాత్)	రైతు సత్యాగ్రహము
ఆహ్మదాబాద్ (మహారాష్ట్ర)	ప్రత్తి మిల్లు కార్మికుల యొక్క సత్యాగ్రహము
మహద్ (మహారాష్ట్ర)	మహద్ సత్యాగ్రహము

12th_History_Telugu_Medium_Chapter_4.indd 69 15/03/2023 13:07:35

నిర్ణయం తీసుకోవాలని తెలిపిరి. 1932 ఆగష్టులో కుల ఆధారిత నియోజక వర్గాల కేటాయింపు గురించి బ్రిటీష్ ప్రభుత్వం ప్రకటించనది. ఈ విధంగా రిజర్వేషన్లతో ప్రత్యేక నియోజక వర్గాల కోసం అంబేద్కర్ చేసిన డిమాండ్లు ఆమోదించబడ్డాయి.

పునా ఒప్పందం : (Poona Pact)

అంటరానివారికి ప్రత్యేక నియోజక వర్గాలు కేటాయించుటను తన జీవితాంతం వ్యతిరేకిస్తానని గాంధీ చాలా విచారం వ్యక్తం చేశారు. అతను ఖైదు చేయబడిన యరవాడ జైలులో అతను మరణించునంతవరకు ఆమరణ నిరాహార దీక్ష చేయుటకు నిశ్చయించెను. గాంధీజీ ప్రాణాన్ని కాపాడు బాధ్యత అంబేద్కర్‌కు ఎదురయ్యెను. సంప్రదింపులు, సమావేశాలు, ప్రార్థనలు వంటివి జరుపబడెను. దీని కారణంగా గాంధీజీతో జైలులో జరిగిన సంప్రదింపుల తరువాత కులాల వారి నియోజక వర్గ కేటాయింపులో మార్పులు జరిగెను. అంబేద్కర్ మరియు గాంధీజీ మధ్య జరిగిన ఈ కొత్త ఒప్పందమును "పునా ఒప్పందం" అని పిలిచిరి.

అంటరాని ప్రజలకు ప్రత్యేక నియోజక వర్గాలు రద్దుపరచినను, సీట్ల కేటాయింపు గురించి హామీ ఇవ్వబడినది. సీట్ల కేటాయింపు అంశం రాజ్యాంగంలో చేర్చబడినది మరియు సవరణలు చేయబడ్డాయి. స్వతంత్ర భారతదేశ రాజ్యాంగంలోను ఇవి చేర్చబడింది.

అంబేద్కర్ మరియు పార్టీ రాజకీయాలు : (Ambedkar and Party Politics)

అంబేద్కర్ రెండు పార్టీలను ప్రారంభించెను. "స్వతంత్ర కార్మికుల" పార్టీని 1937లో, 1942లో "షెడ్యూల్ ట్రైబ్స్ ఫెడరేషన్" ను అతను ప్రారంభించెను. అతని పోరాటాలను గుర్తించిన వలస ప్రభుత్వం తమ మద్ధతును సమతుల్యం చేసుకోవడానికి అంబేద్కర్ సేవలను ఉపయోగించుకొనెను. 1942వ సం॥ రక్షణ సలహామండలిలో సభ్యునిగా అంబేద్కర్ నియమించబడెను. కొన్ని నెలల తర్వాత వైస్రాయి మంత్రిమండలిలో మంత్రిగా చోటు సంపాదించారు.

దేశానికి అతను చేసిన సేవలకు కీర్తినందించు విధంగా స్వతంత్ర భారతదేశ రాజ్యాంగ రచనా కమిటీ ఛైర్మన్‌గా ఆయన ఎన్నికయ్యారు. స్వాతంత్ర్యం తరువాత నెహ్రూ మంత్రివర్గంలో పాలుపంచుకొనుటకు ఆహ్వానించబడిరి.

సారాంశము

- గాంధీ గారి రాజకీయ ప్రవేశం క్రొత్త ఉత్తేజమును ఏర్పరచుటతో పాటు చంపారన్ మరియు ఖేదాలో జరిగిన రైతుల ఉద్యమాలు, అహ్మదాబాద్ మిల్లు కార్మికుల సమ్మెలు వంటి వాటిలో సత్యాగ్రహాన్ని పరీక్షించి, సహాయనిరాకరణోద్యమాన్ని ప్రారంభించుటకు పునాది వేసినది.
- 1919లో భారత కౌన్సిల్ చట్టం క్రింద మాగాణాలలో ప్రవేశపెట్టిన ద్వంద్వ ప్రభుత్వం యొక్క లోపాలు, బ్రాహ్మణేతర ఉద్యమాలు వంటివి జాతీయ రాజకీయాలలో ఏర్పడిన సవాళ్ళు కాంగ్రెస్‌ను ఆ కాలంలో బాధించినవి.
- ఖిలాపత్, రౌలత్ చట్టం వంటి విషయాలకు సంబంధించి పోరాటాలను జరుపవలసిందిగా గాంధీజీ ప్రజలకు ఇచ్చిన పిలుపు, దానికి వ్యతిరేకంగా బ్రిటీష్ ప్రభుత్వం జరిపిన జలియన్ వాలాబాగ్ మారణహోమం వంటివి సహాయనిరాకరణోద్యమాన్ని ప్రారంభించుటకు కాంగ్రెస్‌ను ప్రేరేపించినవి.
- చౌరి – చౌరా సంఘటన తరువాత సహాయనిరాకరణోద్యమము ఉపసంహరించుకొనబడినది, శాసనసభలో పోరాటములను జరిపిన స్వరాజ్యపార్టీ స్థాపన కొంతకాలానికి మాత్రమే పరిమితమైనది.
- సైమన్ కమీషన్ మరియు మొదటి గుండు బల్ల సమావేశాన్ని బహిష్కరించిన కాంగ్రెస్ రెండవ గుండు బల్ల సమావేశం ఫలితాలు ప్రయోజనం లేనందున శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించి స్వాతంత్ర్య పోరాటాన్ని తీవ్రతరం చేసినది.

12th_History_Telugu_Medium_Chapter_4.indd 70 15/03/2023 13:07:35

- గాంధీగారి దండి యాత్ర, తమిళనాడులో రాజాజీ వేదారణ్యం వరకు జరిపిన ఉప్పు సత్యాగ్రహ యాత్ర వంటివి ప్రజలను దేశ ప్రయోజనాల కోసం ఐక్యపరచుటకు తోడ్పడినవి.
- అణగారిన ప్రజల ఆశాజ్యోతిగా, నాయకుడిగా ఎదిగిన అంబేద్కర్, ప్రత్యేక నియోజకవర్గముల కోసం పోరాట ఫలితంగా బ్రిటీష్ వారు కులాలవారిగా నియోజక వర్గాలు కేటాయించిరి. దీనికి వ్యతిరేకత తెలుపుతూ గాంధీజీ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టెను. గాంధీ మరియు అంబేద్కర్‌ల మధ్య జరిగిన పూనా ఒప్పందం ద్వారా నిరాహార దీక్ష విరమించెను.

మూల్యాంకనము

6K0SA

I. సరియైన సమాధానములను ఎన్నుకొనుము.

1. గాంధీగారి రాజకీయ గురువు ఎవరు?
   (అ) తిలక్ (ఆ) గోఖలే
   (ఇ) W.C. బెనర్జీ (ఈ) M.G. రానడే
2. దక్షిణ ఆఫ్రికా నుండి వెనుదిరిగిన గాంధీ, తన మొదటి సత్యాగ్రహాన్ని ప్రారంభించిన స్థలం.
   (అ) ఖేదా (ఆ) దండి
   (ఇ) చంపారన్ (ఈ) బర్డాలి
3. సైమన్ కమీషన్‌ను కాంగ్రెస్ ఎందుకు బహిష్కరించెను?
   (అ) సైమన్ కమీషన్ నివేదికలో భారతీయులకు స్వయం ప్రతిపత్తి ఇవ్వడం గురించి ప్రస్తావం లేనందున
   (ఆ) మైనారిటీలకు భద్రత కల్పించలేదు
   (ఇ) ఈ కమిటీలో భారతీయులకు చోటు కల్పించనందున
   (ఈ) ఇది పూర్ణ స్వాతంత్ర్యమును గురించిన వాగ్దానం కల్పించనందున
4. భారతదేశపు త్రివర్ణ పతాకమును మొదటిసారిగా ఎప్పుడు ఎగురవేయబడినది?
   (అ) డిసెంబరు 31, 1929
   (ఆ) మార్చి 12, 1930
   (ఇ) జనవరి 26, 1930
   (ఈ) జనవరి 26, 1931
5. 1923లో మోతీలాల్ నెహ్రూ మరియు సి.ఆర్. దాస్‌లచే స్థాపించబడిన పార్టీ ఏది?
   (అ) స్వరాజ్య పార్టీ
   (ఆ) గద్దర్ పార్టీ
   (ఇ) స్వతంత్ర పార్టీ
   (ఈ) కమ్యూనిస్ట్ పార్టీ
6. క్రింది వాటిని జతరపచి, సరియైన సమాధానమును తెలుపుము.
   (అ) నామసూత్ర ఉద్యమము - 1. వాయువ్య భారతదేశం
   (ఆ) ఆదిధర్మ ఉద్యమము - 2. దక్షిణ భారతదేశం
   (ఇ) సత్యసోదక్ ఉద్యమము - 3. తూర్పు భారతదేశం
   (ఈ) ద్రావిడ ఉద్యమము - 4. పశ్చిమ భారతదేశం

   కోడ్
   (అ) 3, 1, 4, 2 (ఆ) 2, 1, 4, 3
   (ఇ) 1, 2, 3, 4 (ఈ) 3, 4, 1, 2
7. సహాయనిరాకరణోద్యమము యొక్క పలు దశలను కాలానుక్రమంగా వరుస పరచుము.
   1. అమృత్‌సర్‌లో బ్రిటీష్ దళాలు నిరాయుధీయులైన ప్రజలపై క్రూరమైన దాడిని చేసిరి.
   2. న్యాయస్థానంలో ఎలాంటి విచారణ లేకనే ఎవరినైనా ఖైదు చేయుటకు అనువుగా రౌలత్ చట్టము రూపొందించబడెను.
   3. చౌరీ – చౌరా హింసా సంఘటన గాంధీజీ సహాయనిరాకరణోద్యమాన్ని ఉపసంహరించుకొనునట్లు చేసెను.

12th_History_Telugu_Medium_Chapter_4.indd 71 15/03/2023 13:07:36

4. కలకత్తాలో జరిగిన ప్రత్యేక సమావేశంలో బ్రిటీష్ ప్రభుత్వంతో సహాయ నిరాకరణ అను గాంధీజీ ప్రతిపాదనను అంగీకరించబడినది.
(అ) 2, 1, 4, 3 (ఆ) 1, 3, 2, 4
(ఇ) 2, 4, 1, 3 (ఈ) 3, 2, 4, 1

8. క్రింది వాటిలో ఏది సరియైన జత కాదు
(అ) పంజాబు ఉప గవర్నర్ - రెజినాల్డ్ డయ్యర్
(ఆ) దళిత్ – బహుజన్ ఉద్యమం - డా॥ అంబేద్కర్
(ఇ) ఆత్మగౌరవ ఉద్యమం - ఈ.వి.ఆర్. పెరియార్
(ఈ) సత్యాగ్రహ సభ - రౌలత్ చట్టము

9. క్రిందివాటిని కాలానుక్రమంగా కూర్చి, ఇవ్వబడిన సమాధానములలో సరియైన దానిని ఎన్నుకొనుము.
(i) ఖేదా సత్యాగ్రహము
(ii) చంపారన్ ఉద్యమము
(iii) బ్రాహ్మణేతర ఉద్యమము
(iv) వేదారణ్య ఉప్పు సత్యాగ్రహం
(అ) ii, iii, i, iv (ఆ) iii, ii, i, iv
(ఇ) ii, i, iv, iii (ఈ) ii, i, iii, iv

10. క్రిందివాటిలో ఏది / ఏవి సరియైనవి కాదు.
(i) గాంధీజీ అహ్మదాబాద్‌లో సబర్మతి ఆశ్రమమును స్థాపించిరి
(ii) వల్లభాయ్ పటేల్ ఒక న్యాయవాది
(iii) సైమన్ కమీషన్‌ను ముస్లింలీగ్ స్వాగతించినది
(iv) రెండవ గుండు బల్ల సమావేశములో గాంధీజీ పాల్గొనెను.
(అ) i (ఆ) i మరియు iv
(ఇ) ii మరియు iii (ఈ) iii మాత్రం

11. సహాయనిరాకరణోద్యమమునకు సంబంధించినవి
(అ) పాఠశాలలు మరియు కళాశాలలను బహిష్కరించుట.
(ఆ) ప్రభుత్వం ఒసగిన బిరుదులు / గౌరవాలను త్యజించుట.
(ఇ) నిరాహారదీక్షలు చేపట్టుటను వ్యతిరేకించుట.
(ఈ) ప్రభుత్వమునకు వ్యతిరేకంగా కుట్రలలో పాల్గొనుట.
(అ) అ మరియు ఆ (ఆ) ఆ మరియు ఇ
(ఇ) అ మరియు ఇ (ఈ) ఇ మరియు ఈ

12. **విషయం (A):** బి.ఆర్. అంబేద్కర్ మహద్ సత్యాగ్రహాన్ని ప్రారంభించెను.
కారణం (R): అతడు హిందూ – ముస్లిం ఐక్యతకు ప్రయత్నించెను.
(అ) A సరి, R అనునది A ను వివరించును
(ఆ) A సరి, R అనునది A ను వివరించదు
(ఇ) A సరి, R తప్పు
(ఈ) A తప్పు, R సరి

13. **విషయం (A) :** 1919లో భారత కౌన్సిల్ చట్టం మరియు రౌలత్ చట్టము ఏర్పరచబడినది.
కారణం (R) : ఇది మితవాద నాయకులను ఆదరించి, అతివాద నాయకులను వేరుచేయు బ్రిటీష్ వారి విధానములోని ఒక భాగమగును.
(అ) A మరియు R సరియైనది, R అనునది A ను వివరించును
(ఆ) A మరియు R సరియైనది, కానీ R అనునది A ను వివరించదు
(ఇ) A సరి, R తప్పు
(ఈ) A తప్పు, R సరి

14. క్రింద ఇవ్వబడిన నాయకులలో స్వరాజ్యపార్టీకి సంబంధంలేని వారెవరు?
(అ) రాజాజీ (ఆ) చిత్తరంజన్ దాస్
(ఇ) మోతీలాల్ నెహ్రూ (ఈ) సత్యమూర్తి

15. గాంధీజీ దండి యాత్ర చేరుకొన్నరోజు
(అ) ఏప్రిల్ 6, 1930 (ఆ) మార్చి 6, 1930
(ఇ) ఏప్రిల్ 4, 1939 (ఈ) మార్చి 4, 1930

II. క్రింది ప్రశ్నలకు లఘు సమాధానము వ్రాయుము

1. భారతదేశమునకు వచ్చిన వేల్స్ యువరాజును ఏవిధంగా ఆహ్వానించిరి?
2. గాంధీ గారి చంపారన్ సత్యాగ్రహం సమయంలో అతనితో కలిసి వెళ్ళిన స్థానిక నాయకులు ఎవరు?
3. భారత కార్మికుల సంఘం ఎందుకు స్థాపించబడినది?
4. బహిష్కృత హితకారిణి సభ గురించి లఘు వ్యాఖ్య వ్రాయుము.

12th_History_Telugu_Medium_Chapter_4.indd 72 15/03/2023 13:07:36

5. జాతీయవాదులచే రౌలత్ చట్టము ఎందుకు వ్యతిరేకించబడినది?
6. బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని మహద్ సత్యాగ్రహము గురించి నీకేమీ తెలియును?
7. గాంధీ – ఇర్విన్ ఒప్పందములో అంగీకరించబడిన అంశములు ఏవి?

III. సంక్షిప్తంగా సమాధానములిమ్ము.

1. జలియన్ వాలాబాగ్ మారణహోమం గురించి వ్రాయుము.
2. మాగాణాలలో ద్వంద్వ ప్రభుత్వము గురించి వ్రాయుము.
3. పూనా ఒప్పందము యొక్క ముఖ్యత్వమును తెలుపుము.
4. "బ్రాహ్మణేతర ఉద్యమ నాయకులు, వలస ప్రభుత్వమును ఎదుర్కొనుటకు ప్రారంభకాల జాతీయవాదులు అనుసరించిన విధానములనే అనుసరించిరి". వివరించుము.
5. మార్పునుకోరువారు – మార్పును కోరనివారు – వ్యత్యాసములను తెలుపుము.
6. బ్రిటన్ ప్రధానమంత్రి రామ్‌సే మెక్‌డొనాల్డ్ ప్రతిపాదించిన కులాల వారి నియోజక వర్గాల కేటాయింపు గురించి వ్రాయుము.
7. మూడు గుండు బల్ల సమావేశములు విఫలమైన తరువాత ఎందుకు కాంగ్రెస్ నిషేధించబడినది?

IV. విపులముగా సమాధానములిమ్ము.

1. సహాయనిరాకరణ ఉద్యమము ప్రారంభించుటకు కారణములు మరియు దాని ఫలితములను వివరించుము.
2. సహాయనిరాకరణ ఉద్యమమునకు శాసనోల్లంఘన ఉద్యమము భిన్నమైనదని వివరించుము.
3. భారత స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ పాత్రను అంచనా వేయండి.
4. డా॥ అంబేద్కర్ విద్యా గమనమునకు ప్రత్యేకించి అణగారిన ప్రజలు సామాజిక న్యాయంకోసం అతని కార్యకలాపాలను వివరించుము.

V. కృత్యములు

1. గాంధీజీ శకం గురించిన సంఘటనలను ఉపయోగించి కాలమాన పట్టికను వ్రాయుము.
2. ప్రస్తుత సామాజిక రాజకీయ మరియు ఆర్థిక పరిస్థితులలో గాంధీజీ సామరస్యం గురించి సంవాదన చేపట్టుము.

పరిశీలనా గ్రంథాలు

1. Bipan chandra - *History of Modern India*
2. Dhananjay Keer - *Ambedkar Life and Mision*
3. Sumit Sarkar - *Modern India 1885-1947*
4. Bipan chandra - *India's struggle for Independence*
5. Bikhu parekh - *Gandhi*
6. Rajmohan Gandhi - *The Rajaji Story*
7. Christopher Jafferlot - *Analyzing and Fighting Caste Ambedkar and Untouchability.*

A-Z పదకోశము

vindictiveness	desire for revenge	ప్రతీకార ధోరణి
tyranny	crelty or oppression	దౌర్జన్యం
Dyarchy	government shared by two different independent authorities	ద్వంద్వ ప్రభుత్వం
hierarchial	arranging, according to various criteria, into successive ranks or grades	క్రమానుగత / వర్గ క్రమానుగత
humanism	system of thought giving importance to human rather than devine.	మానవతా సిద్ధాంతం
monopoly	an exclusive control over the trade or service through exclusive possession.	గుత్తాధిపత్యం
hartal	the act of closing shops or suspending work	హర్తాళ్ళు / సమ్మెలు
martial	warlike	యుద్ధ సంబంధమైన
ammunition	quantity of bullets and shells	ప్రేలుడు వస్తువులు
fissiparous	causing division	విభజించు గుణం

12th_History_Telugu_Medium_Chapter_4.indd 73 15/03/2023 13:07:36

అంతర్జాల కృత్యము (ICT CORNER)

గాంధీజీ ఆగమనం మరియు ప్రజా సమూహాన్ని ఐక్యపరచుట

ఈ కృత్యము ద్వారా మీరు గాంధీజీకి సంబంధించిన అరుదైన చిత్రములు, దస్తావేజులు/పత్రాలు, వీడియోలు చూసి అధ్యయనం చేయుదురు.



సోపానము: 1 బ్రౌజర్‌ను ఓపెన్ చేసి URL ను టైప్ చేయుము లేదా QR కోడ్‌ను స్కాన్ చేయుము.

సోపానము: 2 భాషను ఎంపిక చేసుకొని "మహాత్మాగాంధీ కలెక్షన్" కు వెళ్ళుము.

సోపానము: 3 "న్యూస్ పేపర్" ను సెలెక్ట్ చేసి సంఘటనలను చూడుము.



సోపానము 1



సోపానము 2



సోపానము 3

Web URL: http://gandhiworld.in/english/index.html

*Pictures are indicative only

*If browser requires, allow Flash Player or Java Script to load the page

12th_History_Telugu_Medium_Chapter_4.indd 74 15/03/2023 13:07:37

అధ్యాయము

5

సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటములలో విప్లవవాద కాలము

అభ్యాసన లక్ష్యాలు

క్రింది విషయములు గురించి తెలుసుకొనుట

- కాన్పూర్ కుట్ర కేసు
- మీరట్ కేసు విచారణ
- భగత్‌సింగ్ – కల్పనాదత్
- భారత జాతీయ కాంగ్రెస్ కరాచీ సమావేశము
- గొప్ప ఆర్థిక మాంద్యము మరియు భారతదేశముపై దాని ప్రభావము
- భారతదేశములో పారిశ్రామిక అభివృద్ధి

పరిచయం

భారత జాతీయ కాంగ్రెస్‌లో వామపక్షాల పాత్ర మరియు దాని పర్యావసానంతో 1920 చివరిలో స్వాతంత్ర్య పోరాటముపై గణనీయమైన రీతిలో ప్రభావాన్ని చూపింది. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ)ను M.N. రాయ్, అబానీ ముఖర్జీ, M.P.T. ఆచార్య, మహ్మద్ ఆలీ, మహమ్మద్ షఫీక్‌లచే 'ఉజ్జకిస్థాన్'లోని తాష్కంట్ నందు పూర్వపు సోవియట్ యూనియన్‌లో 1920వ సంవత్సరము అక్టోబర్ నెలలో స్థాపించబడినది. ఇది భారతదేశంలో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటములలో క్రొత్త విప్లవ జాతీయవాద శకమును ప్రారంభించింది.

ఇంతకు పూర్వం భారతదేశంలో అనేక విప్లవ జాతీయవాద గ్రూపులు పనిచేస్తున్నప్పటికీ, USSR రూపంలో కమ్యూనిస్ట్ రాజ్యం ఉండటం భారతదేశంలో బ్రిటీష్‌వారిని బాగా భయపెట్టింది. 1921 జూన్ 3వతేది విప్లవవాదుల యొక్క మొదటి బ్యాచ్ పెషావర్ చేరింది. బోల్ష్‌విక్ (రష్యన్ కమ్యూనిస్ట్ ఏజెంట్లు) ఇబ్బందులను సృష్టించడానికి భారతదేశానికి వచ్చారనే ఆరోపణలతో వారిని వెంటనే అరెస్టు చేశారు. 1922 మరియు 1927ల మధ్య వారి మీద ఐదు కుట్రల కేసులను పెట్టిరి. వాటిలో మొదటిది పెషావర్‌కుట్ర కేసు. దాని తర్వాత కాన్పూర్ (బోల్ష్‌విక్) కుట్రకేసు (1924) మరియు అతి ప్రసిద్ధి చెందినది మీరట్ కుట్ర కేసు (1929) దాఖలు చేయబడినవి. అదే సమయములో భారతగడ్డ మీద 1925లో బొంబాయిలో భారత కమ్యూనిస్ట్ పార్టీ స్థాపించబడనది.

బ్రిటిష్ ఇండియాలో వివిధ విప్లవాత్మక సమూహాలు సోషలిస్టు ఆలోచనలను ప్రతిబింబిస్తూ పనిచేశాయి. కాని అవి కమ్యూనిస్టు పార్టీలు కావు. హిందుస్థాన్ విప్లవవాద సోషలిస్టు అసోషియేషన్‌కు చెందిన ఇద్దరు విప్లవకారులు భగత్‌సింగ్ మరియు బెంగాల్‌లోని చిట్టగాంగ్ సైన్యముపై పదేపదే దాడులు నిర్వహించిన ఇండియన్ రిపబ్లికన్ ఆర్మీకి చెందిన

12th_History_Telugu_Medium_Chapter_5.indd 75 21-02-2023 14:56:53

కల్పనాదత్ మరొక విభాగములో పనిచేశారు. భారత జాతీయ కాంగ్రెస్ కరాచీ సమావేశములో ప్రవేశపెట్టబడిన తీర్మానములు – ముఖ్యముగా ప్రాథమిక హక్కులు – విధులు చివరిగా రెండు అంశాలను గురించి చర్చించబడినవి. అందులో ఒకటి గొప్ప ఆర్థిక మాంద్యంగా చెప్పబడిన ప్రపంచ ఆర్థిక మందగమనం; భారతదేశం మరియు తమిళ సమాజంపై దాని ప్రభావము మరొకటి ఆర్థిక మాంద్యానికి తర్వాత భారతదేశంలోని పారిశ్రామిక అభివృద్ధి. గొప్ప ఆర్థిక మాంద్యము కార్మికులు, రైతులపై పెనుప్రభావాన్ని చూపడం ద్వారా, స్వాతంత్ర్యోద్యమమునకు మార్గమును ఏర్పరిచెను.

5.1 కాన్పూర్ కుట్ర కేసు, 1924 (Kanpur Conspiracy Case, 1924)



కాన్పూర్ కుట్ర కేసులో నిందితులు

వలస పాలకులు కమ్యూనిస్ట్ ఆలోచనలను తేలికగా తీసుకోలేదు. బ్రిటీష్ స్థావరములైన బొంబాయి, కలకత్తా మరియు మద్రాసు మరియు యునైటెడ్ ప్రావిన్సులోని కాన్పూర్ వంటి పారిశ్రామిక కేంద్రాలు మరియు లాహోర్ వంటి నగరాలలో విప్లవ జాతీయవాదము వ్యాపించినది. ఫలితముగా దేశవ్యాప్తంగా జనుపనార మరియు ప్రత్తి వస్త్ర పరిశ్రమలలో, రైల్వే కంపెనీలలో మరియు వివిధ మునిసిపల్ సంస్థలలోని కార్మికులలో కార్మిక సంఘాలు పుట్టుకొచ్చాయి. రాజకీయ విప్లవాదమును అరికట్టడానికి ముఖ్యంగా బోల్షివిజం అని పిలువబడే వాటిపై బ్రిటిష్ ప్రభుత్వము అణచివేత చర్యలను అనుసరించింది. 1924 నాటి కాన్పూర్ కుట్రకేసు అటువంటి చర్యకు ఉదాహరణ. కుట్రతో అభియోగాలు మోపబడినవారు కమ్యూనిస్టులు మరియు కార్మికసంఘ నాయకులు.

ప్రారంభములో కాన్పూర్ కుట్రకేసులో 13 మంది మీద కేసు నమోదు చేయబడినది. 1) M.N. రాయ్ 2) ముజఫర్ అహమద్ 3) షౌకత్ ఉస్మానీ 4) S.A. డాంగే, 5) గులామ్ హుస్సేన్ 6) M. శింగారవేలర్ 7) R.L. శర్మ 8) నళిని గుప్తా 9) షముద్దీన్ హాసన్ 10) M.R.S. వేలాయుధన్ 11) డాక్టర్ మణిలాల్ 12) సంపూర్ణనందా 13) సత్యభక్తా. ఎనిమిది మంది మీద మాత్రమే చార్జిషీటు వేయబడినది. వారు M.N. రాయ్, ముజఫర్ అహమద్, S.A. డాంగే, నళిని గుప్తా, గులాం హుస్సేన్, శింగారవేలర్, షౌకత్ ఉస్మానీ, R.S. శర్మ. గులామ్ హుస్సేన్ ప్రభుత్వం తరపు సాక్షి (Approver)గా మారినందు వలన అతనిని విడిచిపెట్టిరి. M.N. రాయ్, R.L. శర్మ అనువారు జర్మనీలోను, పాండిచ్చేరి (ఫ్రెంచి స్థావరము)లోను ఉన్నందు వలన నేరుగా హాజరగుటకు సమన్లు పంపిరి. శింగారవేలర్ ఆరోగ్యము దెబ్బతిన్నందు వలన బెయిలు ఇచ్చి విడుదల చేసిరి. చివరికి ఆ జాబితాలో నలుగురు నిందితులు మాత్రమే మిగిలిరి.



M.N. రాయ్

నిందితులు ఆరు నెలల వ్యవధిలో అరెస్టు చేయబడిరి. వారిలో ఎనిమిది మందిపై భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 121-A క్రింద అభియోగాలు మోపారు. కింగ్ చక్రవర్తి బ్రిటిష్ ఇండియాలో తన సార్వభౌమత్వాన్ని ఉపయోగించి సామ్రాజ్యవాద బ్రిటన్ నుండి హింసాత్మక విప్లవ భారతదేశాన్ని పూర్తిగా వేరుచేయడం కొరకు నిందితులను వివిధ జైళ్ళకు పంపిరి. ఈ కేసు సెషన్స్ జడ్జి H.E. హోమ్స్

12th_History_Telugu_Medium_Chapter_5.indd 76 21-02-2023 14:56:54



M. శింగారవేలర్

M. శింగారవేలర్ (18 ఫిబ్రవరి, 1860 – 11 ఫిబ్రవరి, 1946) మద్రాసులో జన్మించెను. ఇతడు ప్రారంభంలో బౌద్ధమతమును అవలంభించెను. ఇతర కమ్యూనిస్టు నాయకుల వలె ఇతడు కూడా భారత జాతీయ కాంగ్రెసుతో కలిసి పనిచేసెను కాని, కొంత కాలము తర్వాత ఇతడు విప్లవ జాతీయ వాదమును ఎన్నుకొనెను. శ్రీ V. కళ్యాణసుందరంతో కలిసి దక్షిణ భారతదేశములో అనేక వాణిజ్య సంఘములను స్థాపించెను. 1923వ సంవత్సరము మే నెల మొదటిరోజును మొట్టమొదటగా మన దేశములో "మే దినము"గా జరుపుకొనెను. 1928వ సంవత్సరంలో దక్షిణ భారత రైల్వే సమ్మె (గోల్డన్‌రాక్, తిరుచ్చిరాపల్లి) ఏర్పాటుచేయుటలో ఇతడు ముఖ్యపాత్ర పోషించెను. దాని వలన అతడు నేరారోపణను ఎదుర్కొనెను.

ముందు విచారణకు వచ్చింది. ఇతడు గోరఖ్‌పూర్ సెషన్స్ జడ్జిగా పనిచేస్తున్నప్పుడు చౌరీచౌరా కేసులో ప్రమేయం ఉన్న 172 మంది రైతులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును ఇచ్చి ప్రసిద్ధి చెందినవారు.

కాన్పూర్ కుట్రకేసులో ముజఫర్ అహ్మద్, షౌకత్ ఉస్మానీ, నళిని గుప్తా, S. A. డాంగేలకు 4 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష విధించి జైలుకు పంపిరి. అదే సమయములో ఈ విచారణ మరియు కఠిన కారాగార శిక్ష భారతదేశములో కమ్యూనిస్టుల కార్యకలాపముల గురించి కొంతమేరకు అవగాహనను ఏర్పరచినది. బ్రిటిష్ పాలిత ఇండియాలో నిందితులకు మద్దతుగా వాదించుటకు న్యాయవాదులను నియమించుటకు, నిధులను సేకరించుటకు "కమ్యూనిస్టుల సంక్షేమ సంఘము" ఏర్పాటయినది. ఇవియే కాకుండా స్థానిక పత్రికలు కోర్టు విషయములను చాలా వివరముగా ప్రచురించినవి.

కుట్రకేసు విచారణ మరియు కొంతమంది నాయకులను అరెస్టు చేయడం వంటివి విప్లవవాదం యొక్క ప్రభావాన్ని మందగించకుండా కమ్యూనిస్టుల చర్యలకు ప్రేరణనిచ్చింది. డిసెంబర్ 1925లో భారతదేశం నలుమూలల నుండి వివిధ కమ్యూనిస్ట్ గ్రూపుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తమిళనాడుకు చెందిన శింగారవేలర్ హాజరైరి. అక్కడి నుండి భారత కమ్యూనిస్టు పార్టీ అధికారికంగా బొంబాయి ప్రధాన కార్యాలయముగా స్థాపించబడినది.

5.2 మీరట్ కుట్ర కేసు, 1929 (Meerut Conspiracy Case, 1929)

కమ్యూనిస్టుల కార్యకలాపములు (Communist Activities)

1929 నాటి మీరట్ కుట్రకేసు బ్రిటిష్ ప్రభుత్వము నమోదు చేసిన అన్ని కమ్యూనిస్ట్ కుట్ర కేసులలో అత్యంత ప్రసిద్ధమైనది. 1920ల చివరిలో అనేక కార్మిక తిరుగుబాట్లు జరిగాయి. ఈ అస్థిరత గొప్ప మాంద్యము (1929–1939) వరకు కొనసాగింది. కార్మిక సంఘముల కార్యకలాపములు అనేక నగరములకు వ్యాపించి కార్మిక సమ్మెలకు దారితీసింది. ఈ కాలమంతా కార్మికులను సమన్వయపరుచుటలో కమ్యూనిస్టులు ముఖ్యపాత్ర పోషించిరి. 1927 ఫిబ్రవరి మరియు సెప్టెంబరులలో ఖరగ్‌పూర్ రైల్వే వర్క్‌షాప్ సమ్మెలు, 1928 జనవరి మరియు జూలై మధ్య జరిగిన లిలువా రైల్వే వర్క్‌షాప్ సమ్మె, 1928 కలకత్తా పారిశుద్ధ కార్మికుల సమ్మె, 1929 జూలై మరియు ఆగష్టు నెలలో బెంగాల్ నందు వివిధ జనుము మిల్లులలో జరిగిన సమ్మెలు, 1928 జూలైలో తిరుచ్చిరాపల్లిలోని గోల్డన్‌రాక్ వర్క్‌షాపులో జరిగిన దక్షిణ భారత రైల్వే సమ్మె, 1928 ఏప్రిల్‌లో బొంబాయిలో జరిగిన వస్త్రపరిశ్రమ కార్మికుల సమ్మె పేర్కొనదగిన కొన్ని అత్యంత ముఖ్యమైన సమ్మెలు.

12th_History_Telugu_Medium_Chapter_5.indd 77 21-02-2023 14:56:54

ప్రభుత్వ అణచివేత చర్య (Government Repression)

ఈ సమ్మెలు మరియు కమ్యూనిస్ట్ కార్యకలాపాల వ్యాప్తి గురించి ఆందోళన చెందుతున్న బ్రిటిష్ ప్రభుత్వము 1928 వాణిజ్య వివాదాల చట్టము మరియు 1928 ప్రజా భద్రతా బిల్లు అనే రెండు చట్టాలను రూపొందించింది. సాధారణముగా ప్రజా హక్కులను నియంత్రించడానికి మరియు ముఖ్యముగా కార్మిక సంఘ కార్యకలాపములను అణచివేయడానికి కావలసిన అధికారములు ప్రభుత్వమునకు ఈ చట్టములు కల్పించినవి. కార్మికులు మరియు రైతుల మధ్య బలమైన కమ్యూనిస్టు ప్రభావం గురించి ప్రభుత్వం ఆందోళన చెందింది.

విప్లవాత్మక జాతీయవాద ఉద్యమాన్ని తుడిచిపెట్టాలని నిర్ణయించుకొన్న ప్రభుత్వం వివిధ అణచివేత చర్యలకు శ్రీకారం చుట్టింది. బ్రిటిష్ ఇండియా ఆధీనములోని వివిధ ప్రాంతములైన బొంబాయి, కలకత్తా, పంజాబు, పూనా మరియు యునైటెడ్‌ప్రావిన్సులలో 32 మంది ప్రముఖ కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలను అరెస్టు చేసిరి. వీరంతా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియాలో సభ్యులు కాకపోయినప్పటికీ, వారిలో ఎక్కువ మంది వర్తక సంఘ కార్యకర్తలు మరియు వారిలో కనీసము 8 మంది భారతదేశములోని భారత జాతీయ కాంగ్రెసుకు చెందినవారు. భారతదేశములో కమ్యూనిస్ట్ పార్టీని స్థాపించుటలో సహాయపడుటకు పంపబడిన బ్రిటిష్ కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన పిలిప్‌స్ట్రాట్, బాన్‌బ్రాడ్లీ మరియు లెస్టర్ హట్‌చిన్‌సన్ అను ముగ్గురు కార్యకర్తలు అరెస్టు చేయబడిరి. కాన్పూర్ కుట్ర కేసులో అరెస్టు చేయబడిన వారికి వేసినట్లే వీరికి కూడా భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 121-A క్రింద అభియోగాలు మోపిరి. ఖైదు చేయబడిన 32 మంది నాయకులను మీరట్‌కు (అప్పటి సంయుక్త ప్రావిన్సు) తీసుకు వచ్చి జైలులో ఉంచిరి. పుస్తకాలు, ఉత్తరములు మరియు కరపత్రములు వంటివాటిని "విధ్వంసక వస్తువులు"గా పరిగణించి నిందితులకు వ్యతిరేకముగా మరియు సాక్ష్యములుగా ప్రవేశపెట్టబడినవి.

> మీరట్‌లో సమావేశము నిర్వహించాలని బ్రిటిష్ ప్రభుత్వము భావించింది. (ఉదాహరణకు నిందితులలో ఎక్కువ మంది బొంబాయికి చెందినవారు కావున విచారణ బొంబాయిలో కాకుండా) బొంబాయిలో విచారిస్తే వారు జ్యూరీ విచారణ నిర్బంధము నుండి తప్పించుకొంటారు. జ్యూరీ విచారణ నిందితుల పట్ల సానుభూతిని సృష్టిస్తుందని వారు భయపడ్డారు.

విచారణ మరియు శిక్ష (Trial and Punishment)

అదే సమయములో, ఈ కేసులో భద్రతా చర్యలను సమన్వయము చేయడానికి "జాతీయ మీరట్ ఖైదీల భద్రతా కమిటి" ఏర్పాటు చేయబడినది. K.F. నారీమన్, M.C. చగ్లా వంటి ప్రముఖ న్యాయవాదులు నిందితుల తరపున కోర్టులో వాదించిరి. గాంధీజీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి జాతీయ నాయకులు కూడా జైలుకు వెళ్ళి నిందితులను కలిసిరి. ఇవన్నీ మన స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఈ కేసు యొక్క ప్రాముఖ్యతను తెలుపుతాయి.



K.F. నారిమన్



M.C. చాగ్లా

1929లో అరెస్టు చేయబడిన వారికి నాలుగు సంవత్సరముల తరువాత 1933 జనవరి 16న మీరట్ సెషన్స్ కోర్టు కఠినమైన తీర్పును ఇచ్చింది. 27 మందిని దోషులుగా నిర్ధారించి వివిధ

12th_History_Telugu_Medium_Chapter_5.indd 78 21-02-2023 14:56:54

ప్రాంతాలకు పంపారు. విచారణ సమయంలో కమ్యూనిస్టులు రాజకీయ భావజాలాలను అభివృద్ధి చేయడం ద్వారా తమ పక్షాన్ని తమ కోసం ఒక ప్రచార వేదికగా ఉపయోగించుకొన్నారు. అవి వార్తాపత్రికలలో విస్తృతంగా ప్రచురించబడ్డాయి. దాని ద్వారా మిలియన్ల మంది ప్రజలు కమ్యూనిజం మరియు భారతదేశంలోని కమ్యూనిస్టుల కార్యకలాపాల గురించి తెలుసుకొన్నారు. తీర్పుపై తిరుగుబాట్లు చెలరేగాయి. ఈకేసులో ముగ్గురు బ్రిటిష్ పౌరులపై అభియోగాలు మోపిన తరువాత ఈ కేసు అంతర్జాతీయంగా మారింది. మరీముఖ్యంగా రోమైన్‌రోలాండ్ మరియు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి వారు కూడా నేరస్థులకు మద్ధతు తెలిపారు. జాతీయ మరియు అంతర్జాతీయ ఒత్తిడి కారణంగా, వారి అభ్యర్థనను మన్నించి 1933 జూలైలో శిక్ష బాగా తగ్గించబడింది.

5.3 భగత్‌సింగ్ మరియు కల్పనాదత్ (Bhagat Singh and Kalpana Dutt)

భగత్‌సింగ్ నేపథ్యం (Bhagat Singh's Background)

భగత్‌సింగ్ యొక్క జాతీయవాదము ఒక ప్రత్యేక ఒరవడిని సూచించెను. అతని విప్లవాత్మక జాతీయవాద వైఖరి సంపూర్ణ స్వాతంత్ర్య ఉద్యమ ఆశయాలనందు ప్రతిబింబించును. భగత్‌సింగ్ తండ్రి కిషన్‌సింగ్ మరియు తల్లి విద్యవతికౌర్. ఇతడు 1907 సెప్టెంబర్ 28వ తేది ప్రస్తుత పాకిస్తాన్‌లోని పంజాబు నందలి లయల్‌పూర్ జిల్లాలోని జరన్‌వాలాలో జన్మించెను. ఇతని తండ్రి ఉదారవాది. అతని కుటుంబం మొత్తం స్వాతంత్ర్య సమరయోధులుగా మారారు. భగత్‌సింగ్ 14 సంవత్సరముల వయస్సులో జలియన్ వాలాబాగ్ మారణహోమము సంభవించెను. చిన్నప్పటి నుండి ఆయన నవజవాన్ భారతసభ మరియు హిందుస్థాన్ రిపబ్లికన్ అసోషియేషన్‌తో సంబంధము

> "నేను చదవడం ప్రారంభించాను. నా మునపటి నమ్మకాలు మరియు తీర్మానాలు గణనీయంగా మారాయి. మరీముఖ్యముగా మన పూర్వీకులలో వున్న హింసాత్మక కార్యకలాపాల పట్ల వున్న అభిరుచి విప్లవాత్మక భావజాలంతో భర్తీచేయబడింది. ఇందులో మాయాజాలానికి స్థానంలేదు. గుడ్డి నమ్మకానికి స్థానం లేదు. వాస్తవిక విధానమే మన క్రమశిక్షణ అయినది. భయంకరమైన అవసరాన్ని ఆశ్రయించినపుడు శక్తిని ఉపయోగించడం సమర్థించదగినది. పద్ధతులు విరివిగా ఉండెను. చాలా ముఖ్యమైన విషయం ఏమిటంటే – మనం పోరాడవలసిన ఆదర్శం యొక్క స్పష్టమైన భావన" – భగత్‌సింగ్ రచన "నేను ఎందుకు నాస్తికుడు" నుండి.

కలిగియున్నారు. దీనితో రెండవ సంస్థను సచిన్ సన్యాల్, జోగేష్ ఛటర్జీ రూపొందించిరి. దీనిని 1928 సెప్టెంబరులో భగత్‌సింగ్ మరియు అతని సహచరులు "హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్"గా మార్చారు. 1917లో రష్యాలో అక్టోబర్ విప్లవము మరియు సోషలిస్ట్ భావజాలము ఈ విప్లవకారులపై గొప్ప ప్రభావాన్ని చూపాయి. హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ నాయకులతో చంద్రశేఖర్ ఆజాద్, శివరాం రాజగురు, సుఖదేవ్ ధాపర్‌లతో పాటు భగత్‌సింగ్ ఒకరు.

భగత్‌సింగ్ బాంబు విసరడం (Bhagat Singh's Bomb Throwing)

భగత్‌సింగ్ యొక్క పేరు ప్రస్తావనకు వచ్చినపుడు మన మనస్సులోనికి వచ్చేది ఏమిటంటే ఏప్రిల్ 8, 1929లో కేంద్ర శాసన సభలో అతను విసిరిన బాంబు. బాంబులు ఎవరినీ చంపలేదు. ఇది ప్రదర్శన చర్యగా, బ్రిటిషు వారి క్రూరమైన చట్టాలకు వ్యతిరేకంగా, నిరసన చర్యగా ఉద్ధేశించబడినది. వాణిజ్య వివాదాల బిల్లును కార్మిక వ్యతిరేక

12th_History_Telugu_Medium_Chapter_5.indd 79 21-02-2023 14:56:54

చట్టంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రోజును వారు ఎన్నుకొన్నారు.

లాహోర్ కుట్ర కేసు (Lahore Conspiracy Case)

భగత్‌సింగ్ మరియు రాజ్‌గురు, సుఖ్‌దేవ్, జతీంద్రనాథ్ దాస్‌లతో బాటు 25 మందిని అరెస్టు చేసిరి. సాండర్స్ హత్యకు సంబంధించి విచారణ చేపట్టారు. (ఈ కేసును రెండవ లాహోర్ కుట్ర కేసుగా నమోదు చేసిరి.) జైలులోని దుర్భర పరిస్థితులకు, వివక్షతా చర్యలకు వ్యతిరేకముగా నిరాహార దీక్ష చేసిన జతీంద్రనాథ్‌దాస్ 64రోజుల తర్వాత జైలులో మరణించారు. లాహోర్ కుట్ర కేసులో తీర్పు విచారణ ముగిసేవరకు వాయిదా పడింది. ఈ కేసులోనే భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు అక్టోబర్ 7, 1930న మరణ శిక్ష విధించారు.



జతీంద్రనాథ్ దాస్

దేశ స్వాతంత్ర్యం కోసం మరణాన్ని సైతం ఎదుర్కొంటున్న తరుణంలో వారు భారత భవిష్యత్తుపై ఆశలు మరియు ధైర్యమును వ్యక్తం చేస్తూ పంజాబ్ గవర్నర్‌కు ఒక లేఖ పంపారు. ఆ లేఖలో పెట్టుబడిదారీ విధానము మరియు సామ్రాజ్యవాదం యొక్క రోజులు లెక్కింపబడ్డాయి. ఈ యుద్ధము మనతో ప్రారంభం కాలేదు. మన జీవితాలతో ముగియదు. మేము యుద్ధం చేసినందున మేము యుద్ధ ఖైదీలుగా మారామని మీ కోర్టు తీర్పు చెబుతుంది. అప్పుడు మమ్మల్ని ఉరి తీసే బదులు కాల్చండి.

కొన్ని కథనాలు భగత్‌సింగ్ మరియు అతని తోటి దేశభక్తులను ఉగ్రవాదులుగా అభివర్ణించాయి. ఇది ఒక అపోహ మాత్రమే. చరిత్ర ప్రసిద్ధి చెందిన భగత్‌సింగ్ తన బృందం ఉగ్రవాదుల నుండి ఎలా భిన్నంగా ఉందో స్పష్టం చేశారు. అతను తన విచారణ సమయంలో, "ఆ విప్లవము కేవలము బాంబు మరియు తుపాకీలతో కూడినది మాత్రమే కాదు, విప్లవము అనేది మానవ జాతి యొక్క అనిర్వచనీయమైన హక్కు. స్వేచ్ఛ అనేది అందరి యొక్క జన్మ హక్కు. శ్రామికుడు సమాజాన్ని నిజమైన నిలబెట్టేవాడు. ఈ విప్లవం యొక్క బలిపీఠం వరకు మేము మా యువతను ధూపంగా తీసుకువచ్చాము, ఎందుకంటే ఇంత గొప్ప కారణానికి ఎటువంటి త్యాగము చాలా గొప్పది కాదు" అని స్పష్టం చేసెను. దీనికి ప్రతీకగా కోర్టు హాలులో "ఇంక్విలాబ్ జిందాబాద్" అని గట్టిగా అరిచిరి.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను మార్చి 23, 1931 తెల్లవారుజామున లాహోరు జైలులో ఉరి తీశారు. వారు శిక్షను ధైర్యంగా ఎదుర్కొన్నారు. వారి చివరి శ్వాస వరకు బ్రిటిష్ సామ్రాజ్యవాదమునకు వ్యతిరేకముగా "ఇంక్విలాబ్ జిందాబాద్ మరియు డౌన్ డౌన్ బ్రిటిష్ సామ్రాజ్యవాదం" అని అరిచిరి. స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర అనునది జాతీయ విప్లవ వాదము యొక్క తంతు మరియు ఈ విప్లవకారుల అంతిమ త్యాగము లేకుంటే అసంపూర్ణముగా నిలిచేది. అలాంటి యోధుల జాబితాలో మరో పేరు కల్పనాదత్.

కల్పనాదత్ (1913-1995)



కల్పనాదత్

1920ల చివరిలో కల్పనాదత్ అనే యువతి (కమ్యూనిస్టు నాయకుడు P.C.జోషిని వివాహమాడిన తర్వాత కల్పనా జోషిగా పిలువబడెను.) చిట్టగాంగ్ సాయుధ దళాలపై ధైర్యంగా దాడి చేసి, యువ హృదయాలలో దేశభక్తిని రేకెత్తించింది.

కల్పనాదత్ యొక్క వీరత్వాన్ని తెలుసుకోవాలంటే, ఆమెలాంటి మహిళలను విప్లవాత్మక స్వభావము వాటి ఆశయాల వైపు ఆకర్షించుటను గూర్చి తెలుసుకోవాలి. బ్రిటిష్ ఇండియాలో అనేక విప్లవాత్మక

12th_History_Telugu_Medium_Chapter_5.indd 80 21-02-2023 14:56:54

H.S.R.A అనునది హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ యొక్క పునరుద్ధరించిన అధ్యాయము. దాని లక్ష్యం పెట్టుబడిదారీ మరియు సామ్రాజ్యవాద ప్రభుత్వాన్ని పడగొట్టడం మరియు ఒక విప్లవము ద్వారా సోషలిస్టు సమాజాన్ని స్థాపించడం. లాహోర్లో సౌండర్స్ హత్య వంటి అనేక చర్యలలో H.S.R.A పాలుపంచుకొన్నది. 1928 డిసెంబరు మాసములో లాలా లజపతిరాయ్‌పై తీవ్రంగా దాడి చేసినందుకు, దాని తర్వాత రాయ్ యొక్క మరణమునకు కారణమైన లాహోర్ పోలీసు సూపరిటెండెంట్ జేమ్స్ A. స్కాట్‌కు బదులుగా అన్యాయముగా సౌండర్స్ బలయ్యెను. 1929 డిసెంబర్‌లో లార్డ్ ఇర్విన్ (1926–1931 సంవత్సరంలో గవర్నర్ జనరల్ మరియు వైశ్రాయ్ ఆఫ్ ఇండియాగా ఉండిరి.) ప్రయాణిస్తున్న రైలును పేల్చివేసే ప్రయత్నము చేశారు. 1930లో పంజాబు మరియు ఉత్తరప్రదేశ్‌లలో ఇటువంటి సంఘటనలు పెద్ద సంఖ్యలో జరిగెను.

సమూహాలు ఉన్నాయని మీకు ఇప్పటికే తెలుసు. ఈ వ్యవస్థ స్వభావము క్రమముగా ప్రతి వ్యక్తిని చంపడం నుండి సమాజంలో పెద్ద మార్పును తీసుకురావాలనే ఉద్దేశ్యముతో వ్యవస్థలో భారీ మార్పులు చేయాలనే లక్ష్యంతో పనిచేసింది.

చిట్టగాంగ్ సాయుధ దళాల దాడి యొక్క విప్లవ నాయకుడు సూర్యసేన్, ఆనంద గుప్తాతో మాట్లాడుతూ "అంకిత భావంతో కూడిన యువత వ్యక్తిగత పోరాటమునకు బదులుగా సాయుధ పోరాటాన్ని నిర్వహించడానికి మార్గం చూపించాలి. ఈ క్రమంలో మనలో చాలా మంది చనిపోతారు, కాని అలాంటి గొప్ప కార్యం కోసం మన త్యాగం వృథాకాదు. యుగంధర్ మరియు అనుశీలన్ సమితి వంటి విప్లవాత్మక సమూహాలు 1920ల మధ్యలో నిలిచిపోవడంతో, వాటి నుండి క్రొత్త సమూహాలు వెలువడ్డాయి. అటువంటి వాటిలో ముఖ్యమైనది ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసిన సూర్యసేన్ యొక్క నాయకత్వంలో ఏర్పాటైన సమూహము ఒకటి. సూర్యసేన్ ఖాదీ దుస్తులను ధరించి సహాయ నిరాకరణోద్యమములో చురుకుగా పాల్గొనెను. ఇతని సమూహము చిట్టగాంగ్ యూనిట్‌లోని భారత జాతీయ కాంగ్రెసుతో కలిసి పనిచేసెను.

చిట్టగాంగ్ సాయుధ దాడి (Chittagong Armoury Raid)

ఐరిష్ రిపబ్లికన్ ఆర్మీ తర్వాత సూర్యసేన్ యొక్క విప్లవాత్మక సమూహము ఇండియన్ రిపబ్లికన్ ఆర్మీగా పేరు తెచ్చుకొనెను. వీరు ఏప్రిల్18, 1930 రాత్రి చిట్టగాంగ్ స్థావరముపై దాడి చేసి నాశనము చేశారు. ఈ ప్రాంతాన్ని వేరుచేయడానికి రైల్వేలతో సహా అన్ని కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లను కత్తిరించడానికి టెలిగ్రాఫ్ కార్యాలయాలు, ఆయుధాలయములు మరియు పోలీసు బ్యారక్‌లపై దాడులు ప్రారంభించబడ్డాయి. ఇది వలస పాలనను నేరుగా సవాలుచేయడమే.


సూర్యసేన్

"వందేమాతరం", "ఇంక్విలాబ్ జిందాబాద్" వంటి నినాదాలతో విప్లవకారులు జాతీయ జెండాను ఎగురవేసిరి. తరువాతి మూడు సంవత్సరముల వరకు ఈ దాడులు కొనసాగెను. చాలా వరకు గ్రామముల నుండియే తమ కార్యకలాపములను కొనసాగించిరి. వీరికి గ్రామస్థులే ఆహారము మరియు నివాస వసతులను కల్పించిరి. దీని వలన గ్రామస్థులు పోలీసులచే చాలా దారుణంగా హింసించబడిరి. ఈ నిర్విరామ కార్యకలాపముల మూలముగా సాయుధ దళ దాడి విచారణ కూడా జరిగింది. సూర్యసేన్‌ను 12 జనవరి 1934న ఉరితీయడానికి ముందు 1933 ఫిబ్రవరిలో అరెస్టు చేయడానికి మూడు సంవత్సరాల కాలం పట్టింది. ఈ దాడులల్లో పాల్గొన్న వారిలో కల్పనాదత్ కూడా ఉన్నారు.

12th_History_Telugu_Medium_Chapter_5.indd 81 21-02-2023 14:56:54

ఆయుధ గిడ్డంగిపై దాడిలో ప్రాణాలతో బయటపడిన ఇద్దరు జూన్13, 1932న ప్రభుత్వ దళాలలతో ఘర్షణకు దిగిరి. ఇంతలో వారు తల్గాట్ గ్రామంలోని పేద బ్రాహ్మణ వితంతువు అయిన సావిత్రిదేవి ఇంట్లో ప్రభుత్వ దళాల కమాండర్ అయిన కెప్టన్ కామెరాన్‌ను చంపారు. ఈ సంఘటనలో ఆ మహిళను పిల్లలతోబాటు అరెస్టు చేసిరి. విచారణ సమయంలో ఆ మహిళకు అనేక రకాల ఆశలు చూపినప్పటికీ ఆమె నుండి ఒక మాట కూడా తీసుకోలేకపోయారు. చదువులేని పేదరాలుగా నున్నను బంగారము వంటి వస్తువుల కోసం ఆరాటపడకుండా, సంకోచం లేకుండా ఆమెపై విధించిన అన్ని విధములైన క్రూరత్వములను భరించెను.

– కల్పనాదత్ యొక్క ఆత్మకథ "చిట్టగాంగ్ ఆర్మరీ రైడర్స్ రెమినిసెన్సస్" నుండి.

మహిళల కార్యకలాపములు (Women in Action)

భగత్‌సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను అంకితం చేసిన యువకులకు ప్రాతినిధ్యం వహించగా, కల్పనాదత్ ప్రస్తుత పితృస్వామ్య స్థాపనను ధిక్కరించి మాతృభూమి విముక్తి కోసం ఆయుధాలు చేపట్టిన యువతులకు ప్రాతినిధ్యం వహించారు.వారు దూతలుగా (ఇతర చోట్ల) వ్యవహరించడమేకాక, ప్రత్యక్ష చర్యలలో కూడా పాల్గొన్నారు. పురుషులతో కలిసి పోరాడారు. తుపాకులను చేపట్టారు.

విప్లవాత్మక చిట్టిగాంగ్ ఉద్యమములో చురుకుగా పాల్గొనడం వలన కల్పనాదత్ ఖైదు చేయబడెను. శిక్షగా కల్పనాదత్ మరియు సూర్యసేన్‌లకు యావజ్జీవ దేశ బహిష్కరణ విధించిరి మరియు చక్రవర్తితో యుద్ధం చేసినట్లు అభియోగాలు మోపిరి. సాయుధ దళ దాడి మొదలైనప్పటి నుండి వారిపై ఉన్న మొత్తము కేసులను "చిట్టగాంగ్ సాయుధ దళ దాడి కేసు" అని ప్రకటించిరి.

"చిట్టగాంగ్ ఆర్మరీ రైడర్స్ రెమినిసెన్సస్" అనే తన పుస్తకంలో కల్పనాదత్ చిట్టగాంగ్ యొక్క విప్లవాత్మక యువత విశ్వాసంతో పోరాడితే, బయటి వ్యక్తుల సహాయం లేకుండా కూడా ప్రభుత్వముతో పోరాడగలమని నిరూపించారని ఆమె గుర్తుచేశారు.

5.4 భారత జాతీయ కాంగ్రెసు యొక్క కరాచీ సెషన్, 1931 (Karachi Session of the Indian National Congress, 1931)

విప్లవకారుల హింసాత్మక కార్యకలాపములకు విరుద్ధముగా అహింసా పద్ధతిలో పోరాటాల కోసం భారత జాతీయ కాంగ్రెస్ ప్రజలను సమీకరించింది. గాంధీజీ నాయకత్వంలో కాంగ్రెసు రైతుల సమస్యలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చెను. ప్రపంచ ఆర్థికమాంద్యం కారణంగా వ్యవసాయము తీవ్రంగా దెబ్బతిని రైతులు చెప్పలేని దుఃఖములో ఉన్నందున కాంగ్రెసు రైతాంగాన్ని సమీకరించింది. కాంగ్రెసు తన శాసనోల్లంఘన ఉద్యమములో ఒక భాగముగా "no-rent" మరియు "no-tax" అను పోరాటమును కొనసాగించెను. గొప్ప మాంద్యము వలన ఏర్పడిన సాంఘిక మరియు ఆర్థిక అవసరములను కాంగ్రెస్ ఈ సమావేశములో తీవ్రంగా చర్చించెను.



కరాచీ సమావేశము

రైతులు స్వతహాగ కిసాన్ సభను మరియు కార్మిక సంఘములచేత కార్మిక సభలను ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున స్వాతంత్ర్య పోరాటములో పాల్గొనునట్లు ప్రేరేపించబడిరి. 1930వ దశకములో

12th_History_Telugu_Medium_Chapter_5.indd 82 21-02-2023 14:56:54

భారత జాతీయ కాంగ్రెసు ఒక పెద్ద ప్రజా పక్షముగా రూపుదిద్దుకొన్నది. నెహ్రూ నేతృత్వంలోని కాంగ్రెస్ సామాజిక మరియు ఆర్థిక న్యాయం ఆధారంగా ఒక లౌకిక సమాజం గురించి మాట్లాడడం ప్రారంభించింది.

సర్దార్ వల్లభాయ్‌పటేల్ అధ్యక్షతన 1931 మార్చిలో జరిగిన కరాచీ సమావేశం ప్రాథమిక హక్కులు మరియు విధులపై తీర్మానాన్ని ఆమోదించడమేకాక, స్వతంత్ర భారతదేశ ఆర్థిక విధానముపై కూడా దృష్టి పెట్టింది. ఇదియే స్వతంత్ర్య భారతదేశము కోసం భారత జాతీయ కాంగ్రెసు యొక్క విధాన ప్రకటన. ఈ హక్కులు, సాంఘిక మరియు ఆర్థిక కార్యకలాపములు ఇచ్చునటువంటి హామి ఏమిటంటే, రాజకీయ స్వేచ్ఛ మరియు ఆర్థిక స్వేచ్ఛ అను రెండును విడదీయరానివి.

ప్రాథమిక హక్కుల తీర్మానాన్ని పరిశీలించినచో, భారతీయులకు బ్రిటిష్‌వారు ప్రాథమిక హక్కులను ఏవిధముగా నిరాకరించినారు అనే విషయము తెలుసుకొనుటకు వీలయ్యెను. దీనివలననే ప్రాథమిక హక్కులు తీర్మానములో ప్రముఖ స్థానమును పొందియున్నవి. వలస ప్రభుత్వము కఠినమైన చట్టములు విధించి, అణచివేతకు గురిచేసి ప్రజల యొక్క స్వేచ్ఛను హరించివేసినది. స్వతంత్ర భారతదేశములో భారత జాతీయ కాంగ్రెసు వాగ్దానము చేసిన హక్కుల పట్టికలో గాంధీ సిద్ధాంతములు మరియు నెహ్రూ యొక్క సోషలిస్టు అభిప్రాయములు స్థానమును పొందెను. ప్రస్తుత సామాజిక సంబంధాలు ముఖ్యముగా కుల వ్యవస్థ మరియు అంటరానితనము ఆచరణను ఎదుర్కొని బహిరంగ ప్రదేశములు మరియు సంస్థలలో సమానత్వమును కల్పించి అమలుచేయడం సవాలుగా ఉండెను.

ప్రాథమిక హక్కులు, వాస్తవానికి భారత రాజ్యాంగములో భాగము III లో స్థానమును పొందియున్నవి. వాటిలో కొన్ని భాగము IV లో దేశము యొక్క ప్రభుత్వ ఆదేశ సూత్రములలో స్థానమును పొందియున్నవి. భారత రాజ్యాంగముపై చర్చను మీరు 13వ పాఠములో వివరముగా తెలుసుకొనవచ్చును.

5.5 గొప్ప ఆర్థిక మాంద్యము మరియు భారత దేశముపై దాని ప్రభావము: (The Great Depression and its Impact on India)



అమెరికాలోని వాల్‌స్ట్రీట్‌లో షేర్ మార్కెట్ పతనము

ప్రపంచ గొప్ప మాంద్యము 1929లో ప్రారంభమై సుమారు 10 సంవత్సరముల వరకు కొనసాగిన ఒక తీవ్రమైన మరియు సుదీర్ఘమైన ఆర్థిక సంక్షోభము. ఆర్థిక కార్యకలాపముల మంద గమనం, ముఖ్యముగా పారిశ్రామిక ఉత్పత్తిలో క్షీణత, లాకౌట్లు, వేతనకోత, నిరుద్యోగము మరియు ఆకలి సంక్షోభములకు దారితీసింది. ఇది ఉత్తర అమెరికాలో ప్రారంభమై ఐరోపాను, ప్రపంచంలోని అన్ని పారిశ్రామిక కేంద్రాలను ప్రభావితం చేసింది. ప్రపంచాన్ని దాని ఆర్థిక రంగాన్ని వలస రాజ్యములు ఒక క్రమ పద్ధతిలో విలీనం చేసినందున, ప్రపంచంలోని ఒక భాగములో జరిగిన పరిణామాలు ఇతర భాగాలను కూడా ప్రభావితం చేశాయి.

అమెరికాలోని వాల్‌స్ట్రీట్‌లో (అమెరికా స్టాక్ మార్కెట్ నెలకొనియున్న స్థలం) జరిగిన గొప్ప

12th_History_Telugu_Medium_Chapter_5.indd 83 21-02-2023 14:56:54

మాంద్యము ప్రపంచాన్ని కుదిపేసింది. ఇది భారతదేశాన్ని కూడా తాకింది. బ్రిటిష్ వలసవాదము భారతదేశ పరిస్థితిని మరింత దిగజార్చింది. గొప్ప మాంద్యము ఉత్పత్తి రంగము మరియు వ్యవసాయ రంగము రెండింటిని బాధించినది. పారిశ్రామిక కేంద్రాలైన బొంబాయి, కలకత్తా, కాన్పూర్, ఐక్య మాగాణము, చెన్నై మొదలగు ప్రాంతములలో వేతనకోత, పనిని స్థంభింపజేయుట వంటి వాటికి వ్యతిరేకముగా, జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని కోరుతూ కార్మిక పోరాటాలు చెలరేగాయి. వ్యవసాయ రంగములో, జనుము మరియు ప్రత్తి మొదలగు వ్యవసాయ ఎగుమతి వస్తువుల ధరలు అధఃపాతాళానికి చేరెను. 1929-1930లో ₹ 311 కోట్లుగా గల భారతదేశ ఎగుమతుల విలువ 1932-1933లో ₹ 132 కోట్లకు పడిపోయినది. కాబట్టి, 1930లలో ఉద్భవించిన కిసాన్ సభలు లీజు/అద్దె కోతలు మరియు అప్పుల నుండి ఉపశమనం మరియు జమిందారీ వ్యవస్థను రద్దుచేయడం కోసం పోరాడాయి.

భారతీయ పారిశ్రామిక రంగమునకు లభించిన ఏకైక సానుకూల ప్రభావము ఏమిటంటే, తక్కువ ధరలకు భూమి లభ్యత మరియు తక్కువ వేతనమునకు లభించు కార్మికులు. బ్రిటన్‌తోను మరియు ఇతర కేపిటలిస్ట్ దేశములలోను ఏర్పడిన బలమైన సంబంధముల వలన కొన్ని భారతీయ పరిశ్రమలు వృద్ధి చెందినవి. అయినను స్థానిక వినియోగమునకు ముఖ్యత్వమును ఇచ్చిన పరిశ్రమలు మాత్రమే వృద్ధి చెందినవి.

5.6 భారతదేశములో పారిశ్రామిక అభివృద్ధి: (Industrial Development in India)

బ్రిటిష్ వాణిజ్య విధానము స్వదేశీ పరిశ్రమలకు భారీ నష్టాన్ని కలిగించినది. భారతదేశము యొక్క పారిశ్రామికీకరణ బ్రిటిష్ విధానములో ఒక భాగం కాదు. ఇతర కాలనీల మాదిరిగానే, భారతదేశాన్ని ముడిసరుకు సేకరణ ప్రాంతంగా మరియు వారి ఉత్పత్తులకు మార్కెట్టుగా పరిగణించిరి.

అంతే కాకుండా, మొదటి ప్రపంచ యుద్ధ సమయములోను, గొప్ప ఆర్థిక మాంద్యము వంటి ఊహించని సంఘటనలలోను భారతదేశములో పారిశ్రామిక రంగములో పురోభివృద్ధి ఏర్పడెను.

1854లో బొంబాయిలో కవ్సజీ నానాభోయ్ దవర్ (1815-1873) అను పార్శీ జాతికి చెందిన భారతీయుడు ప్రత్తి మిల్లును మొట్టమొదటగా ప్రారంభించెను. దీనిని "బాంగే స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ" అని పిలిచేవారు. నగరమునకు చెందిన ముఖ్య వర్తకులు, అధికముగా పార్శీలు ఈ ప్రయత్నమునకు మద్ధతు తెలిపిరి. అమెరికా అంతర్గత యుద్ధము (The American Civil War) (1861-65) ప్రత్తి రైతులకు ఒక వరమయ్యెను. కానీ అంతర్గత యుద్ధము తర్వాత బ్రిటన్, అమెరికా నుండి నిర్విరామముగా ప్రత్తిని దిగుమతి చేసుకొన్నందు వలన భారతీయ ప్రత్తి రైతులు దీనస్థితికి చేరుకొనరి. అయినను ఐరోపావారు ప్రత్తి చౌకగా లభించునందువలన భారతదేశములో వస్త్ర పరిశ్రమలను స్థాపించిరి. భారత పారిశ్రామిక వేత్తలచే అహ్మదాబాద్ వస్త్ర మిల్లులు ప్రారంభించి, అహ్మదాబాద్ మరియు బొంబాయి నగరములు ప్రత్తి మిల్లుల ప్రధాన కేంద్రములుగా మారినవి. 1914వ సంవత్సరం చివరిలో బొంబాయి మాగాణములో 129 స్పిన్నింగ్, వీవింగ్ మరియు ఇతర ప్రత్తి మిల్లులు ఉండెను. 1875-76కు మరియు 1913-14కు మధ్యకాలంలో భారతదేశములో ప్రత్తి వస్త్ర మిల్లుల సంఖ్య 47 నుండి 271కు పెరిగినది.


కవ్సజీ నానాభోయ్ దవర్

12th_History_Telugu_Medium_Chapter_5.indd 84 21-02-2023 14:56:55



[ఏప్రిల్ 16వ తేది 1853సం॥ మధ్యాహ్నము 3.35 గంటలకు ఇండియాలో మొదటి రైల్వే ప్రయాణము బొంబాయిలో గల బోరిబందర్ రైల్వే నిలయము నుండి ప్రారంభమై 34కి.మీ దూరములో గల థానే అను స్థలమును చేరెను.]

భారతదేశములో పారిశ్రామిక రంగము వృద్ధి చెందుటకు ఒక ముఖ్యమైన మైలురాయి ఏమనగా భారత రైల్వే మార్గముల విస్తరణ. మొదటి ప్రయాణికుల రైలు 1853లో బొంబాయి మరియు థానా మధ్య ప్రయాణించినది. 20వ శతాబ్దపు మొదటి 10 సంవత్సరములలో భారతదేశము యొక్క అతిపెద్ద ఇంజనీరింగ్ పరిశ్రమ రైల్వేలు. బ్రిటిష్‌వారిచే నిర్వహణ చేయబడి, రైల్వే కంపెనీలచే నడపబడుచున్న ఈ సంస్థలో 1911లో 98,723 మంది పనిచేయుచుండిరి. రైల్వే, ఇతర రవాణా మరియు సమాచార వ్యవస్థ వంటి వసతుల రాక అనేక రంగముల అభివృద్ధికి తోడ్పడినది.

భారతదేశములో 19వ శతాబ్దపు చివరిలో మరియు 20వ శతాబ్దపు ప్రారంభములో జనుము ఉత్పత్తి మరొక పరిశ్రమగా రూపుదిద్దుకొనెను. మొదటి జనుము ఉత్పత్తి మిల్లు కలకత్తాలో 1855లో స్థాపించబడినది. జనుము పరిశ్రమ చాలా వేగముగా అభివృద్ధి చెంది 1914వ సంవత్సరము నాటికి కలకత్తా మాగాణములో మాత్రమే 64 మిల్లులు ఏర్పడెను. అయినను బొంబాయి వస్త్ర మిల్లుల వలె కాకుండా, ఈ మిల్లులు ఐరోపావారికి సొంతమైనవి. 19వ శతాబ్దము యొక్క పారిశ్రామిక రంగం అభివృద్ధి ముఖ్యంగా ప్రత్తి, జనుము వంటి రంగములకు పరిమితము అయినప్పటికీ, దానిని వివిధ రంగములకు విస్తృతపరచడానికి ప్రయత్నాలు జరిగాయి. ఉదాహరణకు 1843లో బెంగాల్ బొగ్గు కంపెనీ రాయ్‌గంజ్‌లో రవీంద్రనాథ్ ఠాగూర్ తాత అయిన ద్వారకానాథ్ ఠాగూర్ (1794–1847) స్థాపించారు. 1892 తర్వాత బొగ్గు ఉత్పత్తి రంగము యొక్క అభివృద్ధి వేగవంతమై మొదటి ప్రపంచ యుద్ధ సమయానికి ఉచ్ఛ స్థితిని చేరినది.



ద్వారకానాథ్ ఠాగూర్

ఇరవయ్యవ శతాబ్దము ప్రారంభములో భారతదేశములో పారిశ్రామిక రంగము విభిన్న మార్గములలో విస్తరించడం ప్రారంభమైనది.

1907లో బీహార్‌లో గల సాకినగర్‌లో టాటా గ్రూప్‌చేత టాటా ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ (TISCO) – మొట్టమొదట స్వదేశీ ఉత్పత్తి ప్రయత్నంతో స్థాపించబడింది. అంతకు ముందు 1875లో యూరోపియన్ల బృందం బెంగాల్ ఐరన్ కంపెనీని స్థాపించడానికి ప్రయత్నించింది. దీని తర్వాత 1889లో బెంగాల్ ఇనుము-ఉక్కు ప్లాంట్ స్థాపించబడింది. అయితే, ఈ రంగంలోని ఇతర పారిశ్రామిక వేత్తల కంటే టాటా చాలా ఉన్నత స్థితిని పొందెను. దాని ఉత్పత్తి 1912–13లో 31,000 టన్నుల నుండి 1917–18 నాటికి 1,81,000 టన్నులుగా పెరిగినది.



టాటా ఇనుము ఉక్కు పరిశ్రమ (Tata Iron and Steel Company)

12th_History_Telugu_Medium_Chapter_5.indd 85 21-02-2023 14:56:55

J. N. టాటా అని ప్రసిద్ధిగాంచిన జంషడ్జి నుసర్ వంజి టాటా (1839-1904) బరోడాలో గల నల్సారి అనే గ్రామములో ఒక పార్శీ (జొరాష్ట్రియన్) వర్తక కుటుంబము నుండి వచ్చిన పారిశ్రామికవేత్త. భారతదేశ మొట్టమొదటి విజయవంతమైన పారిశ్రామిక వేత్త అయినందు వలన, ఇతడు "భారతదేశ నవీన పరిశ్రమల పిత" అని పిలువబడుచున్నారు. తన తండ్రి యొక్క వ్యాపారములో సహాయపడుటకు, ఇతడు ప్రపంచమంతటా ప్రయాణము చేసెను. ఈ అనుభవము అతనికి వివిధ భవిష్యత్ ప్రయత్నములలో ఉపయోగపడినది. 1868లో స్థాపించబడిన అతని వర్తక సంస్థ టాటా గ్రూప్ అని పిలువబడినది. ఒక జాతీయవాదిగా కుర్లా, బొంబాయిలో స్థాపించిన తన సంస్థ ఒక దానికి "స్వదేశీ" అని పేరు పెట్టిరి. అతని కుమారులైన దొరాబ్జి టాటా మరియు రతన్‌జీ టాటా అతని యొక్క కలలను నిజంచేస్తూ వచ్చిరి. దొరాబ్జి టాటా అతని యొక్క ఎన్నో ఏళ్ళ కల అయిన "ఇనుము - ఉక్కు పరిశ్రమ"ను 1907లో స్థాపించెను. దీని కొరకు అతడు అమెరికాలో గల అమెరికన్ ఇనుము పరిశ్రమలో రెండు సంవత్సరములు ఉద్యోగము చేసి, అనేక విషయములను నేర్చుకొని ప్రేరణ పొందెను. ఒక జల విద్యుచ్ఛక్తి సంస్థను స్థాపించాలనే అతని యొక్క మరొక కల అతని జీవితములో నెరవేరకపోయినను 1910లో అతిపెద్ద పరిమాణములో టాటా జలవిద్యుచ్ఛక్తి సంఘము ఉద్భవించెను. దూరదృష్టితో "భారత విజ్ఞాన సంఘము" ను బెంగుళూరులో టాటా గ్రూప్ స్థాపించెను.



J. N. టాటా

మొదటి ప్రపంచ యుద్ధము పారిశ్రామికీకరణకు ఒక మధ్యంతర అవరోధము అయ్యెను. మొదటిసారి, బ్రిటన్ యొక్క "తూర్పు వైపు ప్రణాళిక"ను జపాన్ సవాలు చేసింది. సాంప్రదాయ వాణిజ్య మార్గాలు దాడికి గురవుతున్నందువలన దాని అవసరాలను తీర్చడానికి భారతదేశములో పరిశ్రమల అభివృద్ధి చాలా అవసరం. కాబట్టి బ్రిటన్ తన నియంత్రణలో నున్న భారతీయ పెట్టుబడిదారులకు కొన్ని రాయితీలు ఇచ్చిరి. బ్రిటిష్ ప్రభుత్వం కల్పించిన సడలింపులు మరియు యుద్ధము కారణంగా ఏర్పడిన స్థానిక మార్కెట్టు విస్తరణ పారిశ్రామికీకరణకు సహాయపడింది. మొట్టమొదటిసారి 1916లో ఒక పారిశ్రామిక కమిషన్ నియమించబడింది. యుద్ధ సమయములో ప్రత్తి మరియు జనుపనార పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. ఈ కాలంలో గణనీయమైన వృద్ధిని కనబరచిన మరొక రంగం ఉక్కు పరిశ్రమ.

మరింత అభివృద్ధి చెందిన పరిశ్రమలలో కాగితము, రసాయనాలు, సిమెంటు, ఎరువులు, చర్మశుద్ధి మొదలైనవి ఉన్నాయి. లక్నోలో మొదటి కాగితపు మిల్లును 1882లో "కూపర్ పేపర్ మిల్" పేరుతో భారతీయ యజమానులు స్థాపించిరి. దీని తర్వాత ఐరోపియన్లచే "ఇటుగర్ కాగిత మిల్లు" మరియు "బెంగాల్ కాగిత మిల్లు" స్థాపించబడినవి. 1904లో మదరాసు నగరములో "దక్షిణ భారత పరిశ్రమల సంస్థ" సిమెంటు ఉత్పత్తిని ప్రారంభించెను. 19వ శతాబ్దము చివరిలో చర్మశుద్ధి కర్మాగారములు ప్రారంభించబడినవి. 1860 లో కాన్పూర్‌లో ఒక చర్మశుద్ధి కర్మాగారము ప్రభుత్వముచే ప్రారంభించబడినవి. 1905లో కలకత్తాలో మొట్టమొదటిగా భారతీయులకు సొంతమైన ఒక "దేశీయ చర్మశుద్ధి కర్మాగారము" స్థాపించబడినది. 19వ శతాబ్దము చివరిలో మైసూర్, కోలార్ బంగారు గనుల వద్ద బంగారు త్రవ్వకం ప్రారంభమైనది.

12th_History_Telugu_Medium_Chapter_5.indd 86 21-02-2023 14:56:55

యుద్ధముల మధ్య కాలము తయారీ పరిశ్రమల వృద్ధిని నమోదు చేసింది. ఆశ్చర్యకరంగా భారత పరిశ్రమల వృద్ధి బ్రిటన్ మరియు ప్రపంచ సగటు కంటే మెరుగ్గా ఉండెను. 1923-24లో ఒక చిన్న అడ్డంకి తర్వాత, చేనేత పరిశ్రమ మెరుగ్గా పనిచేయడం ప్రారంభించింది. యుద్ధముల మధ్యకాలములో మగ్గాలు మరియు కుదురుల (Spindles) సంఖ్య గణనీయంగా పెరిగింది.

1929-30లలో ఇండియాలో 44 శాతము వెలుపల నుండి దిగుమతి చేయబడిన ప్రత్తి ఉత్పత్తులు, 1933-34లో గొప్ప మాంధ్యము తర్వాత 20.5 శాతానికి పడిపోయాయి. వృద్ధిని నమోదుచేసిన ఇతర రెండు పరిశ్రమలు చక్కెర ఉత్పత్తి మరియు సిమెంటు ఉత్పత్తి. యుద్ధముల మధ్య సంవత్సరాలలో షిప్పింగ్ (ఓడ) పరిశ్రమ కూడా వృద్ధిని సాధించింది. "సింథియా స్టీమ్ షిప్పింగ్ కంపెనీ లిమిటెడ్ (1919) మిగతా వాటికి ముందంజలో వుండెను. 1930లో, వారు బ్రిటిష్ యొక్క బొంబాయి స్టీమ్ షిప్ సంస్థను కొనుగోలు చేశారు. ఈ రంగములో ఎనిమిది భారతీయ కంపెనీలు పనిచేయుచుండెను. రెండవ ప్రపంచ యుద్ధము, ఉత్పత్తి రంగములో ఒక క్రొత్త దశకు నాంది పలికి, అది యంత్రముల ఉత్పత్తి, విమాన రవాణా, రైలుపెట్టెలు, రైలు ఇంజన్ల ఉత్పత్తి వంటి మరెన్నో ఉత్పత్తుల పరిశ్రమలుగా విస్తరించినవి.

గొప్ప మాంద్యము సమయములో తమిళనాడులో పారిశ్రామిక అభివృద్ధి : (Industrial Development in Tamilnadu during the Depression)

మదరాసు మాగాణములో పారిశ్రామిక అభివృద్ధి గణనీయంగా ఉండెను. 1896లో కోయంబత్తూర్‌లో స్టెయిన్స్ మిల్లు (కోయంబత్తూర్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్లు) స్థాపించిన తర్వాత, ఇతర మిల్లులు రాలేదు. గొప్ప ఆర్థిక మాంద్యము వలన ఏర్పడిన భూ విలువ క్షీణత, తక్కువ



స్టెయిన్స్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్ - కోయంబత్తూరు

వేతనమునకు కార్మికులు, తక్కువ వడ్డీకి ఋణము మొదలగునవి కోయంబత్తూరులో వస్త్రపరిశ్రమ విస్తరణకు మార్గమయ్యెను. 1929-1937లో కోయంబత్తూర్‌లో 29 మిల్లులు మరియు ప్రత్తి గింజలను తొలగించు పరిశ్రమలు ఏర్పాటైనవి. 1932లో కోయంబత్తూర్ జిల్లాలోని మదుక్కరై ప్రాంతములో సిమెంటు పరిశ్రమ స్థాపించబడినది. ఇది రాష్ట్రానికే ప్రోత్సాహకరముగా ఉండెను. 1931-36కు మధ్య కాలములో మాగాణములో ఉన్న చక్కెర మిల్లుల సంఖ్య 2 నుండి 11కు పెరిగినది. ఇదే సమయములో బియ్యపు మిల్లులు, నూనె మిల్లులు మరియు సినిమా థియేటర్ల వృద్ధి కూడా అధికమయ్యెను.

సారాంశము

- 1920లు మరియు 1930లు విప్లవవాదము యొక్క ఉప్పెనను, భిన్నమైన జాతీయ వాదమును చవిచూసెను.
- కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా స్థాపించబడినది. కాన్పూర్ కుట్రకేసు మరియు మీరట్ కుట్ర కేసులతో కమ్యూనిస్ట్ కార్యకలాపములు ముగిసాయి.
- యువతులు కూడా విప్లవాత్మక ఉద్యమాలలో పాల్గొన్నారు. వారిలో కల్పనాదత్ ఒకరు.

12th_History_Telugu_Medium_Chapter_5.indd 87 21-02-2023 14:56:55

- భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ మరియు సూర్యసేన్ వంటి గొప్ప విప్లవకారులు బలిదానం చేశారు.
- 1930లలో ఏర్పడిన గొప్ప ఆర్థిక మాంద్యము ప్రపంచ వ్యాప్తంగా తన ప్రభావాన్ని చూపినది. గ్రేట్ బ్రిటన్ యొక్క వలస స్థావరముగా వున్న ఇండియా చాలా దెబ్బతిన్నది. 19వ శతాబ్దము ద్వితీయార్థము నుండి యుద్ధముల మధ్య కాలము వరకు భారతదేశము యొక్క పారిశ్రామిక అభివృద్ధి బ్రిటన్ నుండి ఏ విధమైన సహకారము లేకుండినను, మొదటి ప్రపంచ యుద్ధము మరియు తర్వాత ఏర్పడిన ఆర్థిక మాంద్యము మొదలగు అడ్డంకులను ఎదుర్కొని ఉన్నత స్థితికి చేరినది.

మూల్యాంకనము

ICEPF

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము

1. భారత్ కమ్యూనిస్ట్ పార్టీ స్థాపించబడిన సంవత్సరము ఏది?
   (అ) 1920 (ఆ) 1925
   (ఇ) 1930 (ఈ) 1935

2. కల్పనాదత్ దేనితో సంబంధమును కలిగియున్నారు?
   (అ) హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్
   (ఆ) బెంగాల్ సభ
   (ఇ) భారత రిపబ్లికన్ సైన్యము
   (ఈ) వీటిలో ఏదియు కాదు

3. క్రింది వాటిని జతపరుచుము
   (అ) కాన్పూర్ కుట్ర కేసు - 1. ప్రాథమిక హక్కులు
   (ఆ) మీరట్ కుట్ర కేసు - 2. సూర్యసేన్
   (ఇ) చిట్టగాంగ్ ఆయుధ గిడ్డంగిపై దాడి - 3. 1929
   (ఈ) భారత జాతీయ కాంగ్రెస్ యొక్క కరాచీ సమావేశం - 4. 1924
   (అ) 1, 2, 3, 4 (ఆ) 2, 3, 4, 1
   (ఇ) 3, 4, 1, 2 (ఈ) 4, 3, 2, 1

4. క్రింద పేర్కొనబడిన వారిలో 64 రోజులు నిరాహార దీక్ష చేసి తర్వాత జైలులో ప్రాణాలు విడిచిన వారు ఎవరు?
   (అ) పులిన్‌దాస్ (ఆ) సచిన్‌సన్యాల్
   (ఇ) జతీంద్రనాథ్‌దాస్ (ఈ) ప్రీతి వాడేకర్

5. క్రింద ఇవ్వబడిన అంశములలో గొప్ప ఆర్థిక మాంద్యమునకు సంబంధించినవి ఏవి?
   (i) ఇది ఉత్తర అమెరికాలో ఏర్పడినది.
   (ii) వాల్‌స్ట్రీట్‌లో ఏర్పడిన షేర్ మార్కెట్ పతనము గొప్ప మాంద్యమును వేగవంతము చేసెను
   (iii) గొప్ప మాంద్యము ధనికులను మాత్రమే బాధించెను.
   (iv) ధరలు క్షీణించినందువలన గొప్ప మాంద్యము సమయములో కార్మికుల మంచి జీవన విధానమును అనుభవించిరి.
   (అ) i మరియు ii (ఆ) i, ii మరియు iii
   (ఇ) i మరియు iv (ఈ) i, iii మరియు iv

6. మొట్టమొదటి ప్రత్తి పరిశ్రమ బొంబాయిలో ప్రారంభించబడిన సంవత్సరము -------
   (అ) 1852 (ఆ) 1854
   (ఇ) 1861 (ఈ) 1865

7. క్రింద ఇవ్వబడిన వాటిలో సరియైన కథనమును ఎన్నుకొనుము.
   I. *Chittagong Armoury Raiders' Reminiscences* అను గ్రంథము కల్పనాదత్ రచించెను.
   II. కల్పనాదత్ మాతృభూమి స్వేచ్ఛ కోసం ఆయుధములు ధరించి పోరాడెను.
   III. కల్పనాదత్ 'చక్రవర్తికి వ్యతిరేకముగా యుద్ధమును ప్రారంభించిరి' అను అభియోగమును ఎదుర్కొనిరి.
   (అ) I మాత్రమే (ఆ) I మరియు II
   (ఇ) II మరియు III (ఈ) పైవన్నియూ

12th_History_Telugu_Medium_Chapter_5.indd 88 21-02-2023 14:56:55

8. మొదటి ప్రయాణికుల రైలు 1853లో ఏ ఏ ప్రాంతముల మధ్య ప్రయాణించెను.
(అ) మదరాసు – అరక్కోణం
(ఆ) బొంబాయి – పూనా
(ఇ) బొంబాయి – థానే
(ఈ) కలకత్తా – హుగ్లీ

9. కలకత్తాలో మొదటి మిల్లు స్థాపించబడిన సంవత్సరము
(అ) 1855 (ఆ) 1866
(ఇ) 1877 (ఈ) 1888

10. క్రింద పేర్కొనబడిన వారిలో కాన్పూర్ కుట్ర కేసులో ఖైదు చేయబడినది ఎవరు?
(అ) M.N. రాయ్ (ఆ) భగత్‌సింగ్
(ఇ) S.A. డాంగే (ఈ) రామ్‌ప్రసాద్ బిస్మిల్

11. కాన్పూర్ కుట్ర కేసుకు సంబంధించి క్రింద ఇవ్వబడిన వాటిలో ఏ అంశము సరియైనది?
(i) జనుము మరియు ప్రత్తి పరిశ్రమలో కార్మిక సంఘములు ఉద్భవించినవి.
(ii) ఈ కుట్ర కేసులో కమ్యూనిస్టులు మరియు కార్మిక సంఘ నాయకులు అభియోగములు ఎదుర్కొనిరి.
(iii) ఈ కేసు H.E. హోమ్స్ అను న్యాయమూర్తి ముందుకు విచారణకు వచ్చెను.
(iv) విచారణ మరియు జైలు శిక్ష వంటివి భారతదేశములో కాంగ్రెసు కార్యకలాపముల చైతన్యమును ఏర్పరచినవి.

కోడ్
(అ) i, ii మరియు iii (ఆ) i, iii మరియు iv
(ఇ) ii, iii మరియు iv (ఈ) i, ii మరియు iv

II. లఘు వ్యాఖ్యలు వ్రాయుము

1. భారతదేశములో కమ్యూనిస్ట్ పార్టీని స్థాపించుటకు గ్రేట్ బ్రిటన్ కమ్యూనిస్ట్ పార్టీ పంపిన ముగ్గురు బ్రిటిష్ కమ్యూనిస్టుల పేర్లను తెలుపుము.
2. మీరట్ కుట్ర కేసులో అభియోగము మోపబడిన నిందితులకు మద్ధతుగా వాదించిన న్యాయవాదులను గుర్తించండి.
3. ప్రసిద్ధి చెందిన గోరఖ్‌పూర్ న్యాయమూర్తి H.E. హోమ్స్ గురించి నీకేమి తెలియును?
4. రెండవ లాహోర్ కుట్ర అని పిలువబడు సంఘటన ఏది?
5. భారతదేశము యొక్క "నవీన పరిశ్రమల పిత" అని J.N. టాటా పిలువబడుటకు కారణమేమి?

III. క్లుప్తముగా జవాబులు వ్రాయండి

1. చిట్టగాంగ్ ఆయుధ గిడ్డంగిపై దాడికి సూర్యసేన్ ఏ విధముగా ప్రణాళిక రచించెను?
2. టాటా ఇనుము ఉక్కు పరిశ్రమ TISCO గురించి లఘు వ్యాఖ్య వ్రాయుము.
3. దక్షిణ భారతదేశములో కార్మిక సంఘముల అభివృద్ధికి సింగారవేలర్ పోషించిన పాత్రను తెలుపుము.

IV. వివరముగా జావాబులు వ్రాయుము

1. భగత్‌సింగ్ యొక్క విప్లవాత్మక జాతీయవాదము మరియు విప్లవాత్మక కార్యకలాపములు ఏవిధంగా అతనికి ఉరిశిక్ష పడుటకు కారణమయ్యెను?
2. 1919 – 1939 సంవత్సరముల మధ్య కాలములో వలసవాదుల ఆధీనములో వున్న భారతదేశములో జరిగిన పారిశ్రామిక అభివృద్ధి గురించి వ్రాయుము.
3. గొప్ప ఆర్థికమాంద్యము ఏర్పడిన సమయములో సాంఘిక, ఆర్థిక మరియు రాజకీయ లక్ష్యములను స్పష్టం చేయడంలో భారత జాతీయ కాంగ్రెస్ కరాచీ సమావేశము ఎటువంటి ప్రాముఖ్యతను ఇచ్చెనో పరిశీలించుము.

V. కార్యాచరణ

1. సమూహ కార్యాచరణ – భారత స్వాతంత్ర్య పోరాటములో స్త్రీల పాత్రను గురించి ఒక వ్యాసము వ్రాయుము.
2. గాంధీ శకములో తమిళనాడులో స్వాతంత్ర్య పోరాట ఉద్యమమందు సంసిద్ధ మహిళలు పోషించిన పాత్రను గురించి ఒక్కొక్క విద్యార్థి వ్యాసము వ్రాయమని కోరుము.

12th_History_Telugu_Medium_Chapter_5.indd 89 21-02-2023 14:56:55

పరిశీలనా గ్రంథాలు

1. Bipan Chandra, etal., *India's Struggle for Independence*, Penguin Books, New Delhi, 2016.
2. K.A. Manikumar, *A Colonial Economy in the Great Depression*: *Madras, 1929-37,* Orient Longman, 2002.
3. Irfan Habib, *Indian Economy* 1858-1914, *A People's History of India*, Tulika Books, New Delhi. 2016.
4. Bhagat Singh, *Why I am an Atheist*, National Book Trust, New Delhi, 2006
5. *Cambridge Economic History of India,* Vol-2.
6. Kalpana Dutt, *Chittagong Armoury Raiders Reminiscences*, People's Publishing House Bombay, 1940.
7. *Documents of the Communist Movement in India, vol. II, Meerut conspiracy case* (1929), National Book Agency Calcutta

పదకోశము

Communism	a political and economic system in which there is no private ownership of property or industry and people of all social classes are treated equally.	సామ్యవాద సిద్ధాంతము
Bolshevik	a member of the majority faction of the Russian Communist Party, which seized power in the October Revolution of 1917.	బలవంతముగా, త్వరగా అధికారమును చేపట్టవలెను అనే అభిప్రాయము గలవారు
fundamental Rights	civil liberties of the people.	ప్రాథమిక హక్కులు
Great Depression	a deep and prolonged economic crisis.	గొప్ప ఆర్థికమాంద్యము
radicalism	social or political movements that aim at fundamental change in the structure of society.	విప్లవాత్మక జాతీయ వాదము
draconian	severe.	కఠినమైన
civil liberties	personal freedom which cannot be denied without due process of law.	పౌర స్వేచ్ఛ

12th_History_Telugu_Medium_Chapter_5.indd 90 21-02-2023 14:56:56

అధ్యాయము

6

జాతీయవాద రాజకీయాలలో మతతత్వం

అభ్యసన లక్ష్యాలు

మనం తెలుసుకోవలసిన అంశములు

- సామ్రాజ్యవాద స్వాతంత్రమునకు పూర్వం మతపరమైన జాతీయవాదం ఆవిర్భవించుట.
- సామ్రాజ్యవాద ప్రయోజనములను ప్రోత్సహించుటకు ఆంగ్లేయులు "విభజించు – పాలించు" విధానమును అనుసరించుట.
- బ్రిటిష్ ప్రభుత్వము ముస్లింలకు ప్రత్యేక నియోజక వర్గాలు కల్పించడం ద్వారా ముస్లింలీగ్ మరియు మహమ్మద్ జిన్నా ముస్లింలకు ప్రత్యేక దేశం కావలెనన్న కోరికను కల్పించిరి.
- 1935–భారత ప్రభుత్వ చట్టము ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యతలను అంగీకరించినందువలన, కాంగ్రెస్ మరియు ముస్లింలీగ్‌ల మధ్య అంతరాయం పెరిగినది.
- 'ప్రత్యక్ష చర్య దినం' పిలుపునిచ్చిన జిన్నా, దాని ఫలితంగా కలకత్తాలో ఏర్పడిన మతహింస.
- భారతదేశమును, ఇండియా మరియు పాకిస్తాన్ అను రెండు భాగములుగా విభజనకు ఏర్పాట్లు

పరిచయం

భారతదేశంలో ఆంగ్లేయుల పాలన ప్రారంభించక ముందు మొగలులు మరియు వారి అనుంగులు విశాల భారతదేశ ప్రాంతములను పరిపాలించుచుండిరి. రాజ్యపాలక విభాగములలో సహమతవాదులు, సార్వభౌములు, భూస్వాములు, సైనికాధికారులు మరియు కార్యనిర్వహణ అధికారులు ముస్లింలుగా ఉన్నందువలన ముస్లింలలో ఎక్కువ భాగము కొన్ని ప్రత్యేక సౌకర్యములను పొందిరి. కార్యాలయములలోనూ మరియు న్యాయస్థానములలోను పర్షియన్ అధికారిక భాషగా ఉపయోగించుచుండిరి. ఆంగ్లేయులు క్రమముగా వాటిని మార్చి ఒక నూతన పరిపాలనా విధానమును అమలు చేసిరి. ఆంగ్లేయులు 19వ శతాబ్దపు మధ్యకాలములో ఆంగ్ల విద్యకు ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చిరి. 1857వ సంవత్సరమున జరిగిన గొప్ప తిరుగుబాటు భారతదేశ పరిపాలకులకు చివరి దశ అయ్యెను. ఆంగ్లేయులు ఈ తిరుగుబాటును క్రూరంగా అణచివేసిరి. పిదప ముస్లింలు వారి భూములను, ఉద్యోగములను మరియు ఇతర అవకాశములను కోల్పోయి పేదరికంలోకి నెట్టబడ్డారు. ముస్లింలు దీనిని జీర్ణించుకోలేక సమాజము నుండి వేరుపడి జీవించు పరిస్థితి ఏర్పడినది. 1857 తర్వాత కొన్ని తరాలవారు ఆంగ్లేయుల చర్యలను ద్వేషించిరి. ఆంగ్లేయులు ఏర్పరచిన నూతన అవకాశములను సద్వినియోగం చేసుకొనుచున్న హిందువులతో ముస్లిములు పోటీపడిరి. ఉన్నత విద్య అభ్యసించిన హిందు ఉన్నత వర్గాన్ని చూసిన ఆంగ్లేయులు, మధ్యతరగతి ముస్లింలను ఆకర్షించి కాంగ్రెస్ వృద్ధిని ఆపడానికి ప్రయత్నించారు. ఈ సందర్భములలో బ్రిటిష్‌వారు అతి తెలివితో వారికి హితము చేకూరునట్లు ఏర్పాట్లు చేశారు. ఈ పాఠములో మనము మూడు విధములైన జాతీయ వాదములను నేర్చుకొందాం. అవి: 1. భారతీయ జాతీయవాదం 2. హిందూ జాతీయవాదం 3. ముస్లిం జాతీయవాదం

12th_History_Telugu_Medium_Chapter_6.indd 91 15/03/2023 13:18:12

6.1 బ్రిటిష్ ఇండియాలో మతత్వము ప్రారంభము మరియు పురోభివృద్ధి

అ) హిందూమత పునరుజ్జీవనము

ప్రారంభకాలములో జాతీయవాదులు కొందరు జాతీయవాదమును హిందూమత పునరుజ్జీవనమును మాత్రమే సృష్టించ వచ్చునని నమ్మిరి. 1857లో ప్రారంభమైన ఆర్య సమాజం ద్వారా, రాజకీయాలలో హిందూమత పునరుజ్జీవమునకు స్వరం రేకెత్తడం ప్రారంభమైనదని సర్వేపల్లి గోపాల్ పేర్కొన్నారు. ఆర్య సమాజము హిందూమతములోని ఉన్నత అభిప్రాయములను దృఢముగా తెలియచెప్పెను. హిందూ జాతీయవాదులలో తనను కూడా ఒకరిగా భావించిన అనిబిసెంట్ వంటివారు వారి అభిప్రాయాలను ఈ క్రింది విధంగా వివరించారు. అవి: పురాతన మతములను పునరుద్ధరించడం, బలపరచడం మరియు అభివృద్ధిపరచడమే భారతీయుల యొక్క మొదటిపని. ఇది గతకాలంనాటి గొప్పతనము, నూతన ఆత్మగౌరవము యొక్క అనివార్యత భవిష్యత్తుపై దృఢమైన నమ్మకం మరియు దేశభక్తి, దేశ పునర్నిర్మాణమునకు తోడ్పడును.

ఆ) ముస్లింలో చైతన్యం

సర్వేపల్లి గోపాల్ వ్యక్తీకరించునట్లుగా అలీఘర్ ఉద్యమము ద్వారా ముస్లింలు తన మనోభావములను వ్యక్తంచేసిరి. బ్రిటిష్‌వారు ఆలీఘర్ కళాశాలను ఏర్పరచుటకు సయ్యద్ అహమ్మద్‌ఖాన్‌కు తమ మద్ధతును ఇచ్చిరి. దీని వలన ముస్లిం జాతీయ పార్టీ మరియు ముస్లిం రాజకీయ అభిప్రాయాలను వెలువరించడానికి తోడ్పడినది. వహాబీలు ఇస్లాంను స్వచ్ఛతకు, వాస్తవికతకు తీసుకువెళ్ళాలని జీవితాన్ని వక్రీకరిస్తున్నట్లుగా భావించిన కొన్ని మూఢనమ్మకాలను అంతం చేయాలని కోరిరి. ఖిలాఫత్‌ల నుండి వహాబీల వరకు తమ కార్యకలాపాలలో చూపిన సమూల క్రియాశీలత, ముస్లింల రాజకీయకరణలో ఒక ముఖ్యపాత్రను పోషించినది.

ఇతర పలు కారణముల వలన ముస్లింల యొక్క చైతన్యం పురోగతి సాధించినది. 1870వ సం॥లో బెంగాలు ప్రభుత్వం న్యాయస్థానములోనూ మరియు ఇతర కార్యాలయములలో ఉర్దూకు బదులుగా హిందీ భాషను మరియు పర్షియా అరబిక్ భాషకు బదులుగా నాగరి లిపిని ప్రవేశపెట్టిరి. ఈ సంఘటన ముస్లిం ముఖ్య ప్రముఖులలో భయాందోళనలు కలిగించినవి.

ఇ) బ్రిటిష్‌వారి విభజించు పాలించు విధానం యొక్క లక్ష్యం

ఐక్య భారతావని గుర్తింపు కొరకు చేపట్టిన చర్యలకు ఆటంకము కలిగించుటయే బ్రిటిష్ వారి ముఖ్య లక్ష్యంగా నుండెను. అంతేకాక భారతీయుల ఏకీకరణ భావములను అడ్డుకొనుటకు, ఆంగ్లేయుల



ఎల్ఫిన్ స్టోన్

సామ్రాజ్యవాదము 'విభజించు – పాలించు' అను విధానమును అనుసరించిరి. బొంబాయి గవర్నర్ 'ఎల్‌ఫిన్‌స్టోన్' వ్రాసిన పుస్తకంలో 'డివైడ్–ఎట్–ఇంపేరా' (*Divide et Impera*) (విభజించు – పాలించు) అను పాత రోమన్ నినాదం మనది కావాలని వ్రాశారు. మతపరమైన అల్లర్లు రాజ్యపాలనకు సవాలు చేస్తాయని తెలిసినప్పటికీ బ్రిటిష్ ప్రభుత్వం, మత భావజాలం మరియు రాజకీయాలకు చట్టబద్ధత మరియు ప్రతిష్టను కల్పించింది.

ఈ) కాంగ్రెస్ యొక్క కదలికలు

ఆర్యసమాజము వంటి హిందూ సంస్థలలో అనేక కాంగ్రెస్ నాయకుల ప్రమేయం ఉన్నప్పటికీ కాంగ్రెస్ నాయకత్వము లౌకికమైనది. భారత జాతీయ కాంగ్రెస్ యొక్క 3వ మహాసభలో కాంగ్రెస్ నాయకులు గోవును చంపడం శిక్షార్హమైన నేరం అని తెలియజేసి గోహత్యను నిరాకరించిరి. ఒక నిర్ధిష్ట తరగతి లేదా సమాజానికి ప్రభావితం చేసే ఏదైనా తీర్మానాన్ని ఆ సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేస్తే వారు మైనారిటీలో ఉన్నప్పటికీ దానిని కాంగ్రెస్ పరిగణించదు.

ఉ) సయ్యద్ అహమ్మద్ ఖాన్ పాత్ర

ఆలీఘర్ ఉద్యమ స్థాపకుడు సయ్యద్ అహమ్మద్‌ఖాన్ ప్రారంభములో కాంగ్రెస్‌కు మద్ధతుగా ఉండెను. పిదప వారి ఆలోచనలు మరియు చర్యలలో

12th_History_Telugu_Medium_Chapter_6.indd 92 15/03/2023 13:18:12

మార్పు కనిపించెను. భారతదేశములో హిందూ పాలనలో ముస్లింలకు సరియైన సహకారమును అందించలేదని మరియు వారు మధ్యతరగతిలోనే ఉన్నారని పేర్కొన్నారు. అయితే ముస్లిం నాయకులైన బద్రుద్దీన్‌త్యాబ్జ్, బొంబాయికి చెందిన రహమతుల్లా సయాని, చెన్నైకి చెందిన నవాబు సయ్యద్ మహమ్మద్ బహదూర్ మరియు బెంగాలుకు చెందిన ఎ రాసూల్ మొదలగువారు కాంగ్రెసును ఆదరించిరి. అయితే ఉత్తర భారతదేశములో ఎక్కువ శాతము ముస్లింలు సయ్యద్ అహమ్మద్ ఖాన్ మార్గమును అణగదొక్కి బ్రిటిష్‌వారిని ఆదరించుటకు ప్రయత్నించిరి. ప్రతినిధి సంస్థల పరిచయం, ప్రభుత్వ ఉద్యోగాల కొరకు పోటీపరీక్షలు మొదలగునవి ముస్లింలలో భయాందోళనలు కలిగించెను. సయ్యద్ అహమ్మద్‌ఖాన్ మరియు అతని అనుచురులు, ముస్లింలు తక్కువ వర్గమునకు చెందినవారని వారికి ప్రభుత్వము సహకరించవలెనని ప్రయత్నించిరి. అహమ్మద్‌ఖాన్ ప్రభుత్వములో సన్నిహిత సహకారంతో పనిచేయడం ద్వారా ప్రభుత్వం నుండి ఎక్కువ శాతం ముస్లిం వర్గమునకు సహకారం అందుకోవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.



సర్‌సయ్యద్ అహమ్మద్‌ఖాన్

1885వ సంవత్సరమున భారత జాతీయ కాంగ్రెసు పార్టీని స్థాపించిరి. తద్వారా హిందూ ముస్లింల నిజమైన వేదనలను బ్రిటిష్ ప్రభుత్వమునకు నివేదించిరి. సయ్యద్ అహమ్మద్‌ఖాన్ మరియు సయ్యద్ అమీర్ ఆలీ వంటి ఇతర ముస్లిం నాయకులు కాంగ్రెస్ హిందువులకు మాత్రమే ప్రాతినిధ్యము వహిస్తున్నదని వాదించిరి. కాంగ్రెస్ మొదటి సమావేశములో పాల్గొన్న 72 ప్రతినిధులలో ఇద్దరు ముస్లిం ప్రతినిధులు మాత్రమే పాల్గొన్నారు. ఒకవేళ ముస్లింలు కాంగ్రెస్‌లో పాల్గొన్నచో, వారు సమాజానికి వ్యతిరేకంగా పాలకుల మధ్య అననుకూల ప్రతిచర్యలను సృష్టిస్తారని ముస్లిం నాయకులు కాంగ్రెసును వ్యతిరేకించారు.

ఊ) స్థానిక ఎన్నికలలో మతతత్వం

మతతత్వ మనోభావాల అభివృద్ధి వలన ఊహించలేని పరిణామాలను స్థానిక పరిపాలన ఎదుర్కొనవలసి వచ్చింది. 1880లో స్థానిక పరిపాలన సంస్థలలో మత రాజకీయాలను కొనసాగించడానికి అవకాశమును కల్పించాయి. మున్సిపల్ సభ్యులు మరింత అధికారమును పొంది వారి రాజకీయ స్థానాన్ని బలపరిచారు. ముస్లింల ఆధీనములో ఉన్న మునిసిఫల్ బోర్డులను హిందువులు, హిందూవుల ఆధీనములో ఉన్న బోర్డులను ముస్లింలు అంగీకరించవలసిన పరిస్థితి ఏర్పడినది.



లాల్‌చంద్

లాల్‌చంద్ పంజాబు హిందూ సభలో ప్రధాన ప్రతినిధిగాను మరియు ఆర్యసమాజ నాయకుడిగా యుండి మతపరమైన కొన్ని నగర స్థానిక పరిపాలనను ఏర్పాటు చేశారు. నగరపాలక ప్రతినిధుల సీట్లు రెండు వరుసలలో నగరపాలక అధ్యక్షుని కుర్చీకి కుడి మరియు ఎడమ వైపు అమరియుండిరి. నగరపాలక అధ్యక్షుని ఎడమ వైపు ముస్లిం సభ్యులు కూర్చొనగా వారి పతాకమును అమర్చిరి. కుడివైపు హిందు సభ్యులు కూర్చొనగా ఆర్యవర్తం యొక్క పురాతన ఋషుల వారసుల పతాకం అమర్చిరి. ఈ అమరిక వలన వారు నగరపాలక ప్రతినిధులే కాదు మహమ్మదీయులు మరియు హిందువులు కూడా ఉన్నారన్న విషయాన్ని గుర్తుచేశారు.

ఋ) కాంగ్రెస్ యొక్క బలహీన విధానం

20వ శతాబ్ద ప్రారంభంలో బెంగాలులో స్వదేశీ ఉద్యమము ప్రారంభమైనప్పుడు (1905–06) దీనిని ఆదరించిన ముస్లింలను "కాంగ్రెస్ స్టూట్"(కాంగ్రెస్ బ్రోకర్లు) అని ఖండించారు. ఇలాంటి వాదనలకు స్పందించకుండా కాంగ్రెస్ మౌనంగా ఉండడంతో రాజకీయ శక్తులు మరింత రెచ్చగొట్టాయి. అదేసమయంలో జాతీయవాద ముస్లింలు వారి ప్రోత్సాహమును మరియు విశ్వాసాన్ని కోల్పోయారు.

12th_History_Telugu_Medium_Chapter_6.indd 93 15/03/2023 13:18:12

హిందూ ముస్లింల మతతత్వం మధ్యతరగతి ప్రజలలో పోరాటములకు దారితీసింది. మనః తత్వము ఉన్న హిందూ మరియు ముస్లిం మధ్యతరగతి వారు మతతత్వ నినాదముల నుండి దూరమయ్యారు – జవహర్‌లాల్ నెహ్రూ

20వ శతాబ్దము మొదటి దశలో రాజకీయ విప్లవవాదం మతపరమైన విషయములలో చేతులు కలుపుకొని చాలా హీనస్థితికి దిగజారినది. తిలక్, అరబిందోఘోష్ మరియు లాలాలజపతిరాయ్ వంటివారు మతపరమైన చిహ్నములు. పండుగలు మరియు వేడుకలను జరుపుకొనుచు తద్వారా వలసవాదంపై స్పృహను రేకెత్తించారు. అంతేకాక గణపతి వేడుకలు ద్వారా హిందువులను సమీకరించడానికి తిలక్ చాలా తీవ్రంగా ప్రయత్నించారు. ముస్లింలను మెప్పించే భారతజాతీయ కాంగ్రెస్ విధానాన్ని ఖండించుటకు లాల్‌చంద్ ఎటువంటి ప్రయత్నాలు చేయలేదు.

6.2 అఖిల భారత జాతీయ ముస్లింలీగ్ ఏర్పాటు

1906 అక్టోబర్ 1వ తేదిన ఆలీఘర్ ఉద్యమములో ముస్లిం పెద్దలు ప్రభువులు న్యాయనిపుణులు, ముస్లింలలోని ఇతర ఉన్నత వర్గాలవారు ఎక్కువగా ఆలీఘర్ ఉద్యమంతో సంబంధం కలిగివున్న 35 మంది ముస్లిం సభ్యుల బృందం 'అగాఖాన్' నాయకత్వములో సిమ్లా వద్ద సమావేశమై వైశ్రాయి మింటో ప్రభువుకు వారి యొక్క అభిప్రాయములను తెలియజేసిరి. వారు ప్రభుత్వ ఉద్యోగాలలో ముస్లింల దామాషా ప్రాతినిధ్యం, ఉన్నత న్యాయస్థానములో ముస్లిం న్యాయమూర్తుల నియామకం మరియు వైశ్రాయి కౌన్సిల్ సభ్యులను ఎక్కువ శాతం నియమించాలని ఒత్తిడి చేశారు. సిమ్లా సమావేశం ముస్లింలకు రాష్ట్ర ప్రతినిధుల నుండి ఏ విధమైన సానుకూల తీర్మానాన్ని అందించకపోయినప్పటికీ, ఇది అఖిల భారత ముస్లింలీగ్ ఏర్పాటుకు ఉత్ప్రేరకంగా పనిచేసి ఉండవచ్చని చెప్పవచ్చు. 1907లో ఏర్పాటు అయిన అఖిల భారత ముస్లింలీగ్ (AIML) ముస్లింల యొక్క అభిప్రాయములకు రక్షణగా నిలిచెను. ఈ ఉద్యమంలో జమీందారులు, మాజీ నవాబులు మరియు మాజీ అధికారులు మొదలగువారు క్రియాశీల సభ్యులుగా పనిచేసిరి. ముస్లింలీగ్ ఉద్యమము ద్వారా బెంగాలు విభజన, ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గం కావలెనన్న కోరిక మరియు ప్రభుత్వ ఉద్యోగములలో ముస్లింలకు రక్షణ ప్రాధాన్యత ఇవ్వడం వాటిలో లీగ్ సహకరించింది.

అఖిల భారత జాతీయ ముస్లింలీగ్ ఉద్దేశములు

అఖిల భారత జాతీయ ముస్లింలీగ్ మొట్టమొదట ముస్లింల కొరకు ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీగా నిలిచెను. దీని యొక్క ఉద్దేశములు ఈ క్రిందివ్వబడినది.

- భారత ముస్లింలీగ్, బ్రిటిష్ ప్రభుత్వముతో వినయవిధేయలతో ప్రవర్తించవలెనని ముస్లింలను ప్రేరేపించినది. అంతేకాక ఈ ఉద్యమము యొక్క చర్యలు ప్రభుత్వంపై వ్యతిరేక ఆలోచనలను తొలగించడము ముఖ్య ఉద్దేశముగా ఉండవలెను.
- భారతదేశ ముస్లింల యొక్క ఆసక్తులను రాజకీయ హక్కులను ముందుకు తీసుకెళ్ళి మరియు కాపాడుట, అంతేకాక వారి యొక్క కోరికలను మరియు లక్ష్యాలను గౌరవభావంతో ప్రభుత్వానికి తెలియజేయడం.
- భారతదేశ ముస్లింలు ఇతర వర్గముల వారితో శత్రుత్వమును మరియు పక్షపాతమును పెంచుకొనరాదు.

ప్రారంభకాలములో నగరాలలోని ఉన్నత వర్గ ముస్లింలకు మాత్రమే అఖిల భారత ముస్లింలీగ్ పరిమితమై యుండెను. అయినప్పటికీ బ్రిటిష్ ప్రభుత్వము యొక్క సహకారముతో ముస్లింలకు ఏకైక ప్రతినిధి సంస్థగా మారడానికి సహాయపడెను. ముస్లింలీగ్ స్థాపించిన మూడు సంవత్సరములకే ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలు పొందడంలో విజయమును సాధించినదని చెప్పవచ్చును. ఇది ముస్లింలకు ప్రత్యేక రాజ్యాంగ గుర్తింపును మంజూరు చేసింది. లక్నో ఒప్పందం(1916) ముస్లింలకు ప్రత్యేక రాజకీయ గుర్తింపుపై అధికార ముద్రను వేసింది.

12th_History_Telugu_Medium_Chapter_6.indd 94 15/03/2023 13:18:12

ప్రత్యేక నియోజకవర్గం: దీని ఏర్పాటు ప్రకారం ముస్లీంలు ముస్లిం అభ్యర్థికి మాత్రమే ఓటు వేయగలరు. 1909 నాటి మింటోమార్లేచట్టం ముస్లింలకు ఇంపీరియల్ శాసనసభలోని 27 స్థానాల్లో ఎనిమిది స్థానాలను అధికారేతర సభ్యులకు ఇచ్చింది. శాసనసభలోని సీట్లను ఈ క్రింది విధముగా ముస్లిం అభ్యర్థులకు కేటాయించబడ్డాయి. అవి: మద్రాసు 4; బొంబాయి 4; బెంగాలు 5.

ప్రత్యేక ఓటర్లు మరియు మతతత్వ వ్యాప్తి

బ్రిటిష్ భారత ప్రభుత్వము, ఒక ప్రత్యేక విభాగమును ఏర్పాటు చేసి, తద్వారా మతతత్వమును పెంపొందింపజేయడానికి మరియు వ్యాపింప జేయడానికి కొన్ని సూత్రాలను అమలు చేసింది బ్రిటిష్ అధికారి ఒకరు లేడిమింటో వారికి వ్రాసి పంపిన లేఖలో ఈ క్రింది విధముగా పేర్కొనెను. గౌరవనీయులైన మీకు ఈ రోజు జరిగిన ఒక పెద్ద సంఘటనను మీ దృష్టికి తెస్తున్నాను. ఇటువంటి దౌత్యపరమైన చర్య రాజకీయతంత్రం భారత చరిత్రపై శాశ్వత ప్రభావమును చూపుతుంది. ఇది 62 మిలియన్ల ప్రజలను రెచ్చగొట్టడానికి చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదు.

ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాల కేటాయింపు ప్రకటన మరియు 'విభజించు – పాలించు' విధానం రాజ్యాంగ అమరికలో చేర్చడం వలన హిందువులు మరియు ముస్లింల మధ్య విభేదాలను సృష్టించింది.

6.3 అఖిల భారత హిందూ మహాసభ ఆవిర్భావము

అఖిల భారత ముస్లింలీగ్ ఉద్భవించుట, 1909 నాటి భారత ప్రభుత్వ చట్టము ప్రకటించిన నేపథ్యములో ఒక హిందూ సంస్థను ప్రారంభించాలనే ఆలోచన గాలిలో ప్రబలంగా వీచింది. అంబాలాలో జరిగిన ఐదవ పంజాబు హిందూ మహాసభలో మరియు ఫిరోజ్‌పూర్‌లో జరిగిన ఆరవ మహాసభలో ఆమోదించిన తీర్మానాలను 1915లో హరిద్వార్‌లో అఖిల భారత మహాసభను ఏర్పాటుచేసి హిందువులకు తెలియజేయబడినది. పిదప డెహ్రాడూన్‌ను అఖిల భారత మహాసభకు ప్రధాన కార్యాలయ పట్టణముగా చేయబడినది. ప్రాంతీయ హిందూ మహాసభలను ఐక్య మాగాణములలోని అలహాబాద్, బొంబాయి మరియు బీహార్‌లో ముఖ్యకేంద్రములను ప్రారంభించిరి. బొంబాయి మరియు బీహారులోని సభలు చురుకుగా పనిచేయనప్పటికీ మద్రాసు మరియు బెంగాలులో కొంతవరకు చురుకుగా స్పందించినది.

ఈ మహాసభ ఉత్తర భారతదేశంలోని పెద్ద వాణిజ్య నగరములలో ప్రత్యేకముగా అలహాబాద్, కాన్పూర్, బెనారస్, లక్నో మరియు లాహోర్ కేంద్రీకృతమైనవి. ఐక్య మాగాణము బీహారు మరియు మహారాష్ట్రలో ఈ సభనందు ఎక్కువ శాతము విద్యావంతులైన మధ్యతరగతి వర్గము వారు నాయకులుగా ఉండిరి. వీరు కాంగ్రెస్ ఉద్యమములో కార్యకర్తలుగా పనిచేసిరి. ఖిలాఫత్ ఉద్యమము, రాజకీయ ఏర్పాటువాదులను మరియు మతవాదులను కొంతవరకు విరామం పడునట్లుగా చేసింది. దీని పలితంగా 1920 నుండి 1922వ సం॥పు మధ్యకాలం ఈ మహాసభ పనిచేయకుండా ఆగిపోయింది.

రాజకీయాలలో ఉలేమాల ప్రవేశం హిందువులకు భయాందోళనలను మరియు ఇస్లాం దూకుడును బయటపెట్టింది. అలీ సోదరులు వంటి ముఖ్యమైన నాయకులు మొట్టమొదట ఖిలాఫల్ ఉద్యమకారులుగాను, పిదప కాంగ్రెస్ నాయకులుగా ఉండిరి. ముస్లిం ప్రజలను మత ప్రాతిపదికన ఐక్యపరచిన ఖిలాఫత్ ఉద్యమము, హిందుమతవాదులను, హిందుమత ఐక్యతకు ప్రేరేపించినది. శుద్ధి ఉద్యమము ఒక క్రొత్త దృగ్విషయం కాదు. కాని ఖిలాఫత్ అనంతర కాలములో ఇది నూతన ప్రాముఖ్యతను పొందింది. 1921లో వేల్స్ యువరాజు సందర్శనను బహిష్కరించడానికి హిందువులను ఆకర్షించే ప్రయత్నములో స్వామి శ్రద్ధానంద గోరక్షణ ప్రచారమును నిర్వహించడం ద్వారా మహాసభను పునరుద్ధరించడానికి ప్రయత్నించారు.

12th_History_Telugu_Medium_Chapter_6.indd 95 15/03/2023 13:18:12

మొదటి ప్రపంచ యుద్ధమునకు ముందు ఖలిఫా మరియు కాబా (ఇస్లాం పవిత్ర స్థానము)ల యొక్క ఆకాంక్షలను కాపాడుతామని బ్రిటన్ వాగ్ధానము చేసినది. పిదప టర్కీ యుద్ధములో ఓడిపోయిన తరువాత వారు తమ వాగ్ధానమును నిలబెట్టుకోవడానికి నిరాకరించారు. ఆశ్చర్యపోయిన ముస్లిం సమాజము టర్కీలో ఖలిఫా స్థానమును కాపాడటానికి ఖిలాఫత్ ఉద్యమము ప్రారంభించి, తద్వారా బ్రిటిష్ ప్రభుత్వానికి తన అసంతృప్తిని వ్యక్తించేసింది.

1921లో జరిగిన రక్తపాత మలబార్ (The bloody Malabar rebellion) తిరుగుబాటు ద్వారా అక్కడి నివాస ముస్లిం రైతులు, బ్రిటిష్ పాలకులకు మరియు హిందూ భూస్వాములకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటం హిందూ మహాసభ యొక్క నూతన ప్రచారమునకు మరొక కారణమైనది. ప్రధానంగా ఇది వ్యవసాయ తిరుగుబాటు అయినప్పటికి తీవ్రమైన మతోన్మాదమును ఏర్పరచినది. గాంధీజీ దీనిని హిందూ ముస్లిం సంఘర్షణగా భావించారు. మలబార్‌లో జరిగిన సంఘటనలకు ముస్లిం నాయకులు ప్రజాక్షమాపణ కోరవలెనని గాంధీ విన్నవించారు.



మలబార్ తిరుగుబాటు

అ) ఐక్యమాగాణములో మతతత్వము

1922లో సహాయ నిరాకరణ ఉద్యమమును నిలిపివేయడం, 1924లో ఖలిఫా పదవిని రద్దుచేయడం వలన ముస్లింలు తీవ్ర నిరాశకు గురైరి. సహాయ నిరాకరణ ఉద్యమము తరువాత ఖిలాఫత్ ఉద్యమకారులు మరియు కాంగ్రెస్ వారికి మధ్య పరస్పర సహకార సంబంధము నశించింది. 1919వ చట్టము ప్రకారము స్వపరిపాలన సంస్థలను స్థాపించి తద్వార రాజకీయ వాదనలను ప్రారంభించారు. పిదప హిందువులు మరియు ముస్లింలు అధికారములకు, పదవులకు పోటీచేసిరి.



మోతిలాల్ నెహ్రూ



M.M. మాలవ్యా

ఆగష్టు 1923లో వారణాసిలో జరిగిన హిందూ మహాసభ ఆరవ వార్షిక సమావేశంలో 968 సభ్యులు పాల్గొన్నారు. వారిలో 56.7% ఐక్యమాగాణములకు చెందినవారు. ఐక్య మాగాణము పంజాబు, ఢిల్లీ, బీహారు నుండి 86.8% మంది ప్రతినిధులను పంపిరి. చెన్నై బొంబాయి మరియు బెంగాలు మూడు కలిపి 6.6% ప్రతినిధులను పంపిరి. 1920లలో కాంగ్రెస్ ఉపద్రవాన్ని ఎదుర్కొన్న కాలంగా చెప్పవచ్చును. ఈ కాలంలో ఐక్యమాగాణంలో ఏర్పడిన మత ఉద్రిక్తతలు హిందూ ముస్లిం నాయకులను మతోత్సాహ విషయములలో మాత్రమేకాక స్వరాజ్యవాదులు మరియు ఉదారవాదులు మధ్య రాజకీయ శత్రుత్వములకు ఆజ్యం పోసింది.

అలహాబాద్‌లో మోతిలాల్ నెహ్రూ మరియు మదన్‌మోహన్ మాలవ్యాలు ఎదురొడ్డి పోటీపడిరి. 1923లో జరిగిన పురపాలక ఎన్నికలలో నెహ్రూ వర్గము విజయం సాధించినపుడు, మాలవ్యా వర్గము మతపరమైన ఆలోచనలను తమ స్వార్థమునకు ఉపయోగించుకొనిరి. దర్యాప్తు నిర్వహించిన జిల్లా మెజిస్ట్రేట్ క్రోన్ట్‌వ్రైట్ మాలవ్యా కుటుంబమువారు హిందువులను కదలించగా అది ముస్లింలపై శత్రుత్వమును పెంచినదని తన పత్రిక ద్వారా తెలియజేసెను.

ఆ) హిందూ మహాసభ

పంజాబులో మతతత్వము ఒక శక్తివంతమైన ఉద్యమముగా ఏర్పడినది. 1924లో లాలాలజపతిరాయ్ పంజాబును హిందూ

12th_History_Telugu_Medium_Chapter_6.indd 96 15/03/2023 13:18:12

మరియు ముస్లిం ప్రావిన్సులుగా విభజించాలని దృఢముగా వాదించారు. రాజకీయ రంగంలో హిందూ పునరుజ్జీవనమునకు ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూమహాసభ, ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలు కావలెనన్న కోరికకు వ్యతిరేకంగా 'అఖండ హిందుస్థాన్' అను నినాదమును లేవనెత్తినది. స్వతంత్ర పోరాటములో మహాసభ పాత్ర వివాదస్పదమైనది. బ్రిటిష్ పాలనకు మద్ధతు తెలపని హిందూమహాసభ, అదేసమయములో జాతీయ ఉద్యమానికి పూర్తి మద్ధతును ఇవ్వలేకపోయినది.

విదేశీ ఆధిపత్యమునకు వ్యతిరేకముగా అన్ని వర్గముల మద్ధతును పొందవలెనను ఆలోచన భారత జాతీయ కాంగ్రెస్‌కు యుండినది. మతపరమైన ఆలోచనలు గల సమూహముల మద్ధతును కోల్పోతామనే భయంతో వివిధ వర్గముల నాయకులు లౌకికవాదము కోసం ఒత్తిడి చేయలేరు. గాంధీ నాయకత్వములో కాంగ్రెస్ అనేక ఐక్యత సమావేశములు నిర్వహించిననూ అవన్నియూ విఫలమైనవి.

ఇ) ఢిల్లీలో ముస్లింల సమావేశము మరియు వారి ప్రతిపాదనలు

1927, మార్చి ఢిల్లీ ముస్లింల సమావేశం జరిగినది. ఈ సమావేశములో హిందు-ముస్లింముల ఐక్యతకు ఒక ప్రతిపాదన రూపొందించబడినది. తమ ప్రతిపాదనలను అంగీకరిస్తే, తమ ప్రత్యేక కోరికలను విరమించుకొంటామని ముస్లింలు ప్రకటించారు. అవి: –1) బాంబే నుండి సింధును వేరుచేయడం 2) బెలుచిస్థాన్ మరియు దాని సరిహద్దుల సంస్కరణలు 3)పంజాబ్ మరియు బెంగాల్‌లో జనాభాప్రాతినిధ్యం 4) కేంద్ర శాసనసభలో ముస్లింలకు 33% సీట్లు కేటాయించడం.



సరోజినీ నాయుడు

ముస్లిం సమావేశములో రూపొందించిన ఢిల్లీ ప్రతిపాదనలను అంగీకరించవలెనని మోతిలాల్‌నెహ్రూ మరియు యన్.శ్రీనివాసన్ అఖిల భారత కాంగ్రెస్ కమిటీని కోరిరి. అయితే మతతత్వ ఆలోచనలు ఎక్కువ లోతుకు వేళ్ళూనినందున చేసిన ప్రయత్నములు వ్యర్థమైనవి. హిందూ – ముస్లిం సమస్యలు ప్రజల చేతుల నుండి దాటిపోయినదని గాంధీజీ విన్నవించారు. అవకాశమును సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించుటకు కాంగ్రెస్ రెండు కమిటీలను ఏర్పాటు చేసెను. మొదటి కమిటీ బొంబాయి నుండి సింధును వేరుచేయుటకు ఆర్థికముగా సాధ్యమగునా అని పరిశీలించును. రెండవ కమిటీ ముస్లింలను కాపాడుటకు జిన్నా చేసిన ప్రయత్నములను పరిశీలించుట. ఇద్దరి మధ్య ఉన్న స్పర్థలను తగ్గించి ఐకమత్యమును పెంచుటకు సరోజినీనాయుడును రాయబారిగా నియమించారు. 1928 కలకత్తాలో జరిగిన మహాసభలో అన్నివర్గముల వారు పాల్గొన్నారు. హిందూమహాసభ సభ్యులు అన్ని సవరణలను తిరస్కరించడం మరియు ఐక్యతకున్న అన్ని అవకాశములను నాశనము చేయడంతో జిన్నా నిరాశ చెందిరి. పిదప ఎక్కువ మంది ముస్లింలు కాంగ్రెస్ నుండి అనుకూలతలను పొందలేకపోయిననూ ప్రభుత్వము నుండి మంచి ఫలితములను పొందుతామని నమ్మిరి.

> మతతత్వ జాతీయవాదం అభివృద్ధి చెందడం గురించి గాంధీజీ మనోవేదనకు గురయ్యెను. వివిధ రకాల ప్రజలు సమాజంలో ఉన్నట్లు, అనేక రకములైన మతములు కలవు. అయితే జాతీయత ఆత్మస్పృహ ఉన్నవారుఇతర మత విషయాలలో జోక్యం చేసుకోరు. భారతదేశములో హిందువులు మాత్రమే యుండవలెనని నమ్మినట్లయితే వారు మాతృభూమిలోనే జీవించవలెను. మన దేశమును తయారుచేసిన హిందువులు, సిక్కులు, పారశీకులు, మహమ్మదీయులు, క్రైస్తవులు వంటి అన్ని మతములవారు కలిసి ఈ భారతభూమిలో జీవించియుందురు. మనలోని మంచితనమునకు, వారు ఐకమత్యముతో జీవించెదరు. ప్రపంచములోని ఏ ప్రాంతములోను ఒకే జాతి ఒకే మతము అను పర్యాయ పదములు లేవు. భారతదేశములో అన్ని మతములవారు ఎల్లప్పుడూ ఐకమత్యముతో ఉన్నారు.

12th_History_Telugu_Medium_Chapter_6.indd 97 15/03/2023 13:18:12

ఈ) కమ్యూనల్ అవార్డు దాని అనంతర పరిమాణం

బ్రిటిష్ ప్రభుత్వము మతతత్వమును ప్రోత్సహించినది. రెండవ గుండుబల్ల సమావేశంలోని ప్రతినిధులను మత ప్రాతిపదికన ఎంపిక చేశారు. గుండు బల్ల సమావేశములు విఫలమైన పిదప బ్రిటిష్ ప్రధానమంత్రి రామ్‌సేమెక్‌డొనాల్డ్ కుల/మత ప్రాతినిధ్యమును ప్రకటించారు. ఇది రాజకీయ వాతావరణమును మరింత కలుషితం చేసినది.



V.D. సవర్‌ఖర్

1925వ సం॥న "రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘమును (R.S.S.) ప్రారంభించి, వ్యాప్తి చేసిరి. దాని సభ్యులలో సుమారు 1,00,000 మంది వరకు తుపాకీ గుండ్లకు బలైరి. కె.బి. హెడ్‌గేవర్, వి.డి.సావర్‌ఖర్ మరియు యమ్.యస్. గోల్వాకర్ హిందూరాష్ట్ర భావనలను వివరించడానికి ప్రయత్నించిరి. హిందుస్థాన్‌లోని హిందూయేతర ప్రజలు హిందు సంస్కృతిని మరియు భాషను అవలంభించాలని వాదించారు. వారు భారతీయులుగా యుండాలంటే హక్కులు లేకుండా లేదా హిందూ దేశమునకు విధేయులుగా, కోరికలు కోరుటకు హక్కులేనివారుగా ఉండవలెను, "హిందువులైన మేము, ఒక దేశంగా ఉండెదము" అని సావర్‌కర్ దృఢముగా చెప్పిరి. 1934వ సం॥ ప్రారంభములో తన సభ్యులు హిందూమహాసభలో లేదా R.S.S. ఆర్.యస్.యస్.లో చేరుటను కాంగ్రెస్ ఆపివేసింది. అయితే డిసెంబర్ 1938లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, హిందూమహాసభలో సభ్యులుగా ఉన్నవారు కాంగ్రెస్‌లో సభ్యులుగా ఉండడానికి అనర్హులు అని ప్రకటించింది.

6.4 మొదటి కాంగ్రెస్ మంత్రివర్గము (First Congress Ministries)

భారతజాతీయ కాంగ్రెస్ యొక్క జాతీయవాదమును ప్రారంభించిన మహాత్మగాంధీ ఆర్యసమాజము మరియు ఆలీఘర్ ఉద్యమము ద్వారా ముందుకు తెచ్చిన సంకుచిత జాతీయవాదమును తిరస్కరించెను. పిదప పలు రకములైన మతములకు వాటి రాజకీయ గుర్తింపునకు ప్రయత్నించిరి. వివిధ వర్గాలకు ప్రభుత్వం నుండి మతపరమైన మద్దతు ఉన్నప్పటికీ భారతదేశములో అఖిల భారతదేశ కాంగ్రెస్ ఒక ప్రబల రాజకీయశక్తిగా నిలిచినది. 1937వ సం॥న జరిగిన ఎన్నికలలో 11 రాష్ట్రాలలో 7 రాష్ట్రములు కాంగ్రెస్ విజయమును సాధించెను. పిదప 3 రాష్ట్రములలో అతిపెద్ద పార్టీగా అవతరించెను. ముస్లింలీగ్ యొక్క ఫలితములు తీవ్ర నిరాశకు గురిచేసినవి. ఇది మొత్తము ముస్లిం ఓటర్లలో కేవలం 4.87% మాత్రమే విజయమును సాధించినది. కాంగ్రెస్ ఒక సామూహిక, లౌకిక పార్టీగా గొప్ప స్థాయిలో నిలబడినవి. కాబట్టి ప్రభుత్వము దీనిని హిందూ సంస్థగా ముద్రవేసి, ముస్లింలీగ్‌ను ముస్లింల నిజమైన ప్రాతినిధ్య పార్టీగా గుర్తించి దానిని కాంగ్రెస్‌తో సమానంగా చూసింది.

6.5 విమోచన దినోత్సవ దినమును పాటించడం

1939వ సం॥లో రెండవ ప్రపంచ యుద్ధ ప్రారంభమైన వెంటనే భారత వైశ్రాయి లిన్‌లిత్‌గో భారతదేశము కూడా యుద్ధములో ఉన్నట్లు ప్రకటించెను. వీరు కాంగ్రెస్‌తో ఎలాంటి సంప్రదింపులు చేయకుండా ఈ ప్రకటన చేసినందున, కాంగ్రెస్ దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసెను. రాష్ట్రాలలోని కాంగ్రెస్ మంత్రి వర్గములన్నియు రాజీనామా చేయవలెనని కార్యనిర్వాహక కమిటీ (Congress Working Committee) ఆదేశించినది. కాంగ్రెస్ మంత్రివర్గం రాజీనామా తరువాత ప్రావిన్షియల్ గవర్నరు శాసనసభలను రద్దుచేసి రాష్ట్రాల బాధ్యతలను చేపట్టిరి.

ముస్లింలీగ్, 1939 డిసెంబర్ 22వ తేదిని కాంగ్రెస్ పరిపాలనకు విమోచన దినముగా జరుపుకొన్నారు. ఆ రోజున ముస్లింలపై దారుణానికి పాల్పడినందుకు, లీగ్ కాంగ్రెస్‌కు వ్యతిరేకముగా వివిధ ప్రదేశాలలో తీర్మానాలను ఆమోదించెను. జాతీయవాద ముస్లింల ప్రదర్శనలు ఇస్లామిక్

12th_History_Telugu_Medium_Chapter_6.indd 98 15/03/2023 13:18:12

వ్యతిరేకమని భావించి తిరస్కరించబడినవి. ఈ సందర్భములో లీగ్ తన తీర్మానము 26 మార్చి 1940న లాహోర్‌లో ముస్లింలకు ప్రత్యేక రాజ్యము కావలెనన్న కోరికను తెలియజేసినది.

పాకిస్థాన్ అను ఆలోచన 1940లో ముస్లింలీగ్ వేదిక నుండి వచ్చినప్పటికి, దీనిని పదేళ్ళ క్రితమే కవిపండితుడు మహమ్మద్ ఇక్బాల్ వ్యక్తీకరించారు. 1930 అలహాబాద్‌లో జరిగిన లీగ్ వార్షిక సమావేశములో ఏకీకృత వాయువ్య భారతీయ ముస్లింల రాజ్యంగా చూడవలెనని విన్నవించిరి. పిదప ఇది కేమ్‌బ్రిడ్జి విద్యార్థియైన రహమత్ ఆలీ బయట ప్రపంచానికి ప్రకటించెను. లీగ్ యొక్క ముఖ్య కోరిక "రెండు దేశముల సిద్ధాంతము" (Two Nation Theory). దీనిని మొట్టమొదట సర్‌జీర్ హసన్ 1937వ సం॥ బొంబాయిలో జరిగిన లీగ్ సమావేశములో అధ్యక్షత వహించి ప్రకటన చేసెను. "ఈ సువిశాలమైన ఖండములో నివసించే హిందువులు మరియు ముస్లింలు రెండు వర్గాలు మాత్రమే కాదు, అనేక అంశాలలో రెండు దేశములుగా పరిగణింపబడుతున్నవి,"

మొట్టమొదట ముస్లింలకు ప్రత్యేక దేశాన్ని ఏర్పరచే ప్రతిపాదన జిన్నా నుండి కానీ లేదా నవాజ్ జఫ్రుల్లాఖాన్ నుండిగాని వచ్చినదిగా వరిగణింవబడలేదు. ఏదిఏమైన 23 మార్చి 1940వ సం॥న ముస్లింలీగ్ ఈ క్రింది విధంగా ఒక తీర్మానమును ప్రవేశపెట్టెను. ఈ దేశమునందు ఏ రాజ్యాంగము పథకము పనిచేయదు, లేదా ముస్లింలకు ఆమోదయోగ్యం కాదు. ఈ క్రింది ప్రాథమిక సూత్రములపై రూపొందించబడితే తప్ప అని అఖిలభారత ముస్లింలీగ్ తీర్మానించెను. అవి: ముస్లింల సంఖ్య అధికంగా ఉన్న ప్రాంత సరిహద్దులను భౌగోళిక ప్రాతిపదికన నిర్ణయించి అవసరమైన విధంగా సవరించాలి. ముస్లింలీగ్ బ్రిటిష్ ప్రభుత్వము భారతదేశమును విడిచి వెళ్ళే ముందు దేశాన్ని యూనియన్ ఆఫ్ ఇండియా, యూనియన్ ఆఫ్ పాకిస్థాన్ అని రెండు విభాగములుగా విభజించాలని నిర్ణయించిరి.


మహమ్మద్ ఆలీ జిన్నా

6.6 ప్రత్యక్ష కార్యాచరణ దినం

1940 నాటి ప్రారంభములో హిందూమత వాదము మరియు ముస్లింల మతవాదము పరస్పర సహకారముతో కొనసాగింది. 1942లో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమము ముస్లింలీగ్ బహిరంగంగా బహిష్కరించెను. 1946లో జరిగిన రాజ్యాంగ నిర్ణయసభకు జరిగిన ఎన్నికలలో ముస్లింలీగ్‌కు కేంద్ర శాసనసభలో కేటాయించిన 30 స్థానములను గెలుచుకొన్నది. అంతేకాక చాలా వరకు కేటాయించిన మాగాణ (రాష్ట్రాల) సీట్లను కూడా గెలుపొందెను. సాధారణ నియోజక వర్గ సీట్లను పొందడంలో కాంగ్రెస్ పార్టీ విజయవంతమైనది. కాని ఇది పూర్తిగా బ్రిటిష్ ఇండియా మొత్తం జనాభా మాటగా చెప్పినట్లుకాదు.

1946లో విదేశాంగ కార్యదర్శి పెథిక్ లారెన్స్ ముగ్గురు సభ్యుల క్యాబినెట్ ప్రతినిధి బృందాన్ని ఢిల్లీకి పంపి కాంగ్రెస్ మరియు ముస్లింలీగ్‌ల మధ్య వివాదమును పరిష్కరించడానికి నియమించి తద్వారా బ్రిటిష్ అధికారాన్ని భారత పరిపాలన క్రిందకు బదిలీచేయాలని సంకల్పించెను. ముగ్గురు సభ్యులలో ఒకరైన క్రిప్స్, క్యాబినెట్ ప్రతినిధి బృందం ప్రణాళికను రూపొందించడంలో కీలకపాత్ర పోషించెను. ఈ ప్రణాళిక భారత దేశమునకు మూడు అంచెల సమాఖ్య వ్యవస్థను సిఫారసు చేసింది. ఇది ఢిల్లీలోని కేంద్రప్రభుత్వములో కో-ఆర్డినేటర్‌గా ఉన్నది. అంతేకాక విదేశీ వ్యవహారములు, సమాచార వ్యవస్థ, రక్షణ మరియు కేంద్ర వ్యవహారములకు మాత్రమే ఆర్థిక సహాయం చేయడానికి కనీస పరిమిత అధికారములను కలిగియుండును. ఉపఖండమును మూడు ప్రధాన రాష్ట్రములుగా విభజింపవలెను. గ్రూప్ ఎ నందు హిందువులు మెజారిటీగా వున్న ప్రాంతములు బొంబాయి, మద్రాసు సమైఖ్య మాగాణము, బీహార్ ఒరిస్సా మరియు మధ్య మాగాణములు; గ్రూప్ బి నందు ముస్లింలు ఎక్కువగా ఉన్న ప్రాంతములు

12th_History_Telugu_Medium_Chapter_6.indd 99 15/03/2023 13:18:12

పంజాబు, సింధు వాయువ్య సరిహద్దు ప్రాంతములు మరియు బెలుచిస్థాన్; గ్రూప్ సి నందు హిందువులు ఎక్కువ శాతము ఉన్న అస్సాం ప్రాంతము మరియు ముస్లింలు ఎక్కువగా ఉన్న బెంగాలు ప్రాంతము; ఈ ప్రాంతీయ ప్రభుత్వములు కేంద్ర ప్రభుత్వానికి కేటాయించిన అంశములు మినహా అన్ని అంశాలలో స్వయంప్రతిపత్తి కలిగి ఉంటాయి. స్వదేశీ రాజ్యములు ఆయా ప్రాంతీయ రాష్ట్రాలలో విలీనం చేయబడుతాయి. ప్రాంతీయ ప్రభుత్వములకు స్థానిక మెజారిటీ ప్రజల ఇష్టాన్ని బట్టి మాత్రమే ఏ రాష్ట్రంలో విలీనం కావచ్చునో ఎంపిక చేసుకొనే అవకాశం కల్పించారు.

మంత్రిమండలి ప్రతిపాదన (క్యాబినెట్ మిషన్)కు కాంగ్రెస్ నాయకులు అంగీకరించినట్లే జిన్నా అంగీకరించెను. అయితే కొన్ని వారముల పాటు జరిగిన రహస్య చర్చల తరువాత 1946 జూన్ 29వ తేదిన ముస్లింలీగ్ మంత్రి మండలిని తిరస్కరించినట్లుగా ప్రకటించెను. భారతదేశములో ఉన్న మొత్తం ముస్లింలు దీనికి వ్యతిరేకముగా ఆగష్టు 16వ తేదిన "ప్రత్యక్ష కార్యాచరణ దినము" నకు నాంది పలికింది. పిదప ఈ సంఘటన గురించి కలకత్తాలో నాలుగు రోజులు అల్లకల్లోలములు, హత్యలు జరిగినవి. కఠినమైన హింసను ఎదుర్కొని వేలాది మంది ప్రాణాలు కోల్పోయిరి. అప్పటి వరకు దేశాన్ని విభజించే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ వచ్చిన గాంధీజీ ముస్లింలీగ్ యొక్క పాకిస్థాన్ కోరికను అంగీకరించారు.

వేవెల్ ప్రభువు తరువాత మౌంట్ బాటన్ ప్రభువు భారతదేశ రాజ్య ప్రతినిధిగా (వైశ్రాయ్) ప్రమాణం చేశారు. ఇతను సరియైన పద్ధతిలో దేశ విభజనను అమలుచేసి, అధికారాన్ని బదిలీచేయు పనిని నిర్వహించెను.

పాఠ్య సారాంశము

- బ్రిటిష్ ఇండియాలో మత సంస్కరణ ఉద్యమాలతో, మతతత్వ గుర్తించబడినది. ఆర్య సమాజము మరియు దివ్వజ్ఞాన సమాజము హిందూమతమునకు, వహాబి మరియు ఖిలాఫత్ ఉద్యమములు ఇస్లాం మతమునకు ప్రాతినిధ్యం వహించాయి.
- గోహత్యను అరికట్టడానికి గోసంరక్షణ సంఘాలను ఏర్పాటు చేసిరి. వీరు చేసిన ప్రయత్నాలు అల్లర్లు మరియు మతతత్వ హింసలకు దారితీసింది.
- రాజకీయాలలో మతపరమైన విషయములు చొప్పించడం వలన ఉత్తర భారతదేశములో ఇవి ఎక్కువ ప్రభావము చూపి హిందూ మరియు ముస్లింల విభజనకు కారణమైనది.
- క్యాబినెట్ మిషన్ ప్రణాళికను అంగీకరించే సమయంలో జిన్నా మొండితనం పిలుపుతో ఒక రోజు "ప్రత్యక్ష కార్యాచరణ దినం"నకు నాంది పలికింది. ఇది 1946లో కలకత్తాలో అంతర్యుద్ధానికి దారితీసింది. చివరికి ఇది భారతదేశం మరియు పాకిస్థాన్ విభజనకు దారితీసింది.

V05IJ

మూల్యాంకనము

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. మొగలుల పరిపాలన కాలంలో అధికారిక మరియు న్యాయస్థానంలో వాడుకగా ఉన్న భాష _____

అ) ఉర్దూ ఆ) హిందీ
ఇ) మరాఠీ ఈ) పర్షన్

2) లండన్ ప్రివి కౌన్సిల్‌లో చోటు సంపాదించిన మొట్టమొదటి భారతీయుడు _____

అ) రహమతుల్లా సయాని
ఆ) సర్‌సయ్యద్ అహమ్మద్
ఇ) సయ్యద్ లిమీర్ ఆలీ
ఈ) బద్రుద్దీన్ త్యాబ్జి

3) **కథనము:** 1870వ సం॥న బెంగాలు ప్రభుత్వ ఆదేశాలు ఉద్యోగ సంఘాలలో భయాన్ని కలిగించినది.

కారణము: కార్యాలయములలోను, న్యాయస్థానములలోను ఉర్దూ భాషకు బదులుగా

12th_History_Telugu_Medium_Chapter_6.indd 100 15/03/2023 13:18:13

హిందీ మరియు పారశీక – అరబిక్ భాషను ఉపయోగించిరి.

అ) కథనము సరియైనది అయితే కథనమునకు కారణము సరియైన వివరణ కాదు.

ఆ) కథనము సరియైనది మరియు కథనమునకు కారణము సరియైన వివరణ.

ఇ) కథనము మరియు కారణము రెండునూ సరియైనవి.

ఈ) కథనము మరియు కారణము రెండునూ సరియైనవి కావు.

4. "రెండు దేశముల సిద్ధాంతము" మొట్టమొదట _____ నుండి వచ్చినది.

అ) రాజాజీ ఆ) రామ్‌సేమెక్‌డొనాల్డ్

ఇ) మహమ్మద్ ఇక్బాల్ ఈ) సర్‌వజీర్ హసన్

5. 1937వ సం॥ జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ విజయము సాధించిన రాష్ట్రములు _____

అ) 12 ఆ) 7 ఇ) 5 ఈ) 8

6. ముస్లింలీగ్ "విమోచన దినం"గా జరిపిన రోజును కాంగ్రెస్ పాలన ముగింపుకు వచ్చిన రోజును _____

అ) 22 సెప్టెంబరు 1940

ఆ) 5 ఫిబ్రవరి 1939

ఇ) 23 మార్చి 1937

ఈ) 22 డిసెంబరు 1939

7. జతపరచుము : పట్టిక I లోని వాటిని పట్టిక II తో జతపరచి, సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

పట్టిక- I	పట్టిక- II
(ఎ) అనిబిసెంట్	- 1. ఆలీఘర్ ఉద్యమము
(బి) సయ్యద్ అహమ్మద్ ఖాన్	- 2. దయానంద సరస్వతి
(సి) ఖిలాఫత్ ఉద్యమము	- 3. దివ్యజ్ఞాన సమాజము
(డి) శుద్ధి ఉద్యమము	- 4. ఆలీ సోదరులు

	ఎ	బి	సి	డి
(అ)	3	1	4	2
(ఆ)	1	2	3	4
(ఇ)	4	3	2	1
(ఈ)	2	3	4	1

8. క్రింది వాటిలో సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

i) ఆలీఘర్ ఉద్యమాన్ని ప్రారంభించిన సర్‌సయ్యద్ అహమ్మద్‌ఖాన్ ప్రారంభములో కాంగ్రెస్‌ను ఆదరించెను.

ii) 1909లో ప్రారంభించిన పంజాబ్ హిందు సభను, హిందు మత రాజకీయాలకు పునాది వేసింది.

అ) కథనము (i) మరియు (ii) సరియైనవి.

ఆ) కథనము (i) సరి; (ii) తప్పు.

ఇ) కథనము (i) తప్పు; (ii) సరి.

ఈ) కథనము (i) మరియు (ii) తప్పు.

9. ముస్లింలీగ్ "ప్రత్యక్ష కార్యాచరణ దినము"ను నిర్వహించిన రోజు _____

అ) 25 డిసెంబర్, 1942

ఆ) 16 ఆగష్టు, 1946

ఇ) 21 మార్చి, 1937

ఈ) 22 డిసెంబర్, 1939

10. వేవెల్ ప్రభువు తరువాత పదవిని స్వీకరించినవారు _____

అ) లిన్‌లిత్‌గో ఆ) పాతిక్ లారెన్స్

ఇ) మౌంట్‌బాటన్ ఈ) చేమ్స్‌ఫర్డ్

11. **కథనము:** మతతత్వాన్ని పెంపొందించడానికి మరియు వ్యాప్తి చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వము అనుసరించిన సూత్రము ప్రత్యేక నియోజకవర్గాల కేటాయింపు

కారణము: ప్రజలను ప్రత్యేక నియోజక వర్గాలుగా విభజించారు. తద్వారా వారు మతపరముగా ఓటు వేయవలసి వచ్చెను.

అ) కథనము సరియైనది అయితే కథనమునకు కారణము సరియైన వివరణ కాదు.

12th_History_Telugu_Medium_Chapter_6.indd 101 15/03/2023 13:18:13

ఆ) కథనము సరియైనది మరియు కథనమునకు కారణము సరియైన వివరణ.

ఇ) కథనము మరియు కారణము రెండునూ సరియైనవి.

ఈ) కథనము మరియు కారణము రెండునూ సరియైనవి కావు.

12. క్రింది వాటిని జతపరచి, ఇచ్చిన సంకేతంలో సరియైన జవాబును ఎన్నుకొనుము.

(ఎ) హిందూ పునరుజ్జీవనము	1. ఎమ్. ఎస్. గోల్వాకర్
(బి) క్వాలిఫట్ నిర్మూలన	2. ఆర్యసమాజము
(సి) లాలాలజపతిరాయ్	3. 1924
(డి) ఆర్. ఎస్. ఎస్.	4. పంజాబు హిందు, ముస్లిం రాజ్యములుగా విభజన

	ఎ	బి	సి	డి
(అ)	2	4	3	1
(ఆ)	3	4	1	2
(ఇ)	1	3	2	4
(ఈ)	2	3	4	1

II. సంక్షిప్త జవాబులను వ్రాయుము.

1. సయ్యద్ అహమ్మద్‌ఖాన్ బ్రిటిష్‌వారికి ఎందుకు మద్ధతు ఇచ్చారు?
2. ప్రత్యేక నియోజక వర్గాలపై ఒక వ్యాఖ్యను వ్రాయండి.
3. అగాఖాన్ నాయకత్వములో ముస్లింలు ప్రతిపాదించిన మూడు కోరికలు ఏవి?
4. 1923లో వారణాశిలో జరిగిన అఖిల భారత హిందూ మహాసభ యొక్క ఆరవ వార్షిక సమావేశము గురించి వ్రాయుము.

III. క్లుప్తముగా జవాబులు వ్రాయుము

1. 1921వ నాటి మలబార్ తిరుగుబాటు గురించి గాంధీజీ అభిప్రాయమును తెలుపుము.
2. ముస్లింల మొట్టమొదటి కేంద్ర వ్యవస్థీకృత రాజకీయ పార్టీ యొక్క లక్ష్యాలను తెలుపుము.
3. 1909 నాటి మింటో మార్లే సంస్కరణల యొక్క ప్రాముఖ్యతను తెలియజేయండి.
4. 1927న ముస్లింలు ఢిల్లీలో ఏర్పాటుచేసిన సమావేశం యొక్క ప్రతిపాదనలు ఏవి?

IV. క్రింది వాటికి వివరముగా జవాబులను వ్రాయుము.

1. బ్రిటిష్ ఇండియాలో మతతత్వ ఆవిర్భావము మరియు దాని పురోగతిని గురించి వ్రాయుము.
2. భారత జాతీయవాదంపై బ్రిటీష్ వారి విభజించు పాలించు విధానము ఏ విధమైన ప్రభావమును చూపినది?
3. హిందూ జాతీయ వాదము, ముస్లిం జాతీయవాదం మరియు భారతీయ జాతీయవాదం దేశము యొక్క విభజనకు సమానంగా బాధ్యతను వహించాయి, ఎట్లు?

V. కార్యాచరణ

1. భారతదేశములో 1875 నుండి జరిగిన ప్రధాన హిందూ ముస్లిం అల్లర్లను గురించి వ్రాయుము.
2. మతం ప్రజాహితానికి తోడ్పడునా! అను అంశంపై చర్చను జరపండి.

పరిశీలనా గ్రంథాలు

1. Anil Seal, *The Emergence of Indian Nationalism*, Cambridge University Press, 1968.
2. S. Gopal, *British Policy in India, 1858-1905*, Cambridge University Press, 1992 (reprint).
3. K.N. Panikkar, *Communalism in India: A Perspective for Intervention* (New Delhi, Tulika, 1991)
4. Richard Gordon, "The Hindu Mahasabha and the Indian National Congress, 1915–1926", *Modern Asian Studies*, vol. 9, no. 2 (1975).
5. Chandini Saxena, "The Partition of India: Contestation, Appeasement and Culmination", *Proceedings of Indian History Congress*, Vol. 76 (2015).

12th_History_Telugu_Medium_Chapter_6.indd 102 15/03/2023 13:18:13

A-Z పదకోశము

communalism	socio-political grouping based on religious or ethnic affiliation.	మతతత్వవాదం
nationalism	the policy or doctrine of asserting the interests of one's own nation.	జాతీయవాదం
Divide and Rule	breaking up larger centres of power into small groups.	విభజించు పాలించు
revivalism	a desire to revive a former customs or practice	పునరుద్ధరణ
imperialism	a policy of extending political or economic control by a powerful country over a weaker country.	సామ్రాజ్యవాదము
jizya	the poll tax formerly paid by religious groups other than Muslims in Islamic empires	ముస్లిమేతర పన్ను
shariat	Islamic code of law based on Koran and the teachings of the Prophet	ఇస్లాం యొక్క న్యాయనియమములు
communal award	a judgement based on religion	మతవాద తీర్పు

12th_History_Telugu_Medium_Chapter_6.indd 103 15/03/2023 13:18:13

అధ్యాయము 7

భారత జాతీయ ఉద్యమం చివరిదశ

అభ్యసన లక్ష్యాలు

మనం తెలుసుకోవలసిన విషయాలు

- క్రిప్స్ ప్రతినిధి బృందం రాక మరియు దాని వైఫల్యం.
- క్విట్ ఇండియా ఉద్యమం మరియు "సాధించు లేదా మరణించు" కోసం గాంధీ పిలుపు.
- సుభాష్‌చంద్రబోస్ మరియు భారత జాతీయ సైన్యం (INA)
- రాజాజీ యొక్క రాజీ ప్రతిపాదనలు మరియు వేవెల్ ప్రణాళిక
- రాయల్ ఇండియన్ సాగరసైన్యం (నేవీ) తిరుగుబాటు (1946)
- మౌంట్‌బాటన్ పథకము మరియు విభజన

పరిచయము

రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైన తర్వాత ప్రావిన్సులలో కాంగ్రెస్ మంత్రివర్గమును సంప్రదించకుండా భారతదేశాన్ని యుద్ధంలో పాల్గొనజేయడానికి ఆంగ్లేయులు తీసుకొన్న నిర్ణయం భారతజాతీయ కాంగ్రెస్ నాయకులను మరియు గాంధీజీని ఆగ్రహానికి గురిచేసింది. దీనిని నిరసిస్తూ కాంగ్రెస్ మంత్రులు తమ పదవికి రాజీనామా చేశారు. కాంగ్రెస్‌కు నైతిక మద్దతును ఇస్తూ గాంధీజీ 1940 అక్టోబర్‌లో వ్యక్తిగత సత్యాగ్రహాన్ని ప్రారంభించారు. ఈ లోగా కాంగ్రెస్ అధ్యక్షుడిగా సుభాష్‌చంద్రబోస్ ఎన్నికకావడం గాంధీని కలవరపెట్టింది. ఇది బోస్ రాజీనామాకు దారితీసింది. తరువాత బోస్ ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీని స్థాపించాడు. అతను జర్మనీ మరియు సింగపూర్‌లకు పారిపోయి భారతీయ సైన్యాన్ని ఏర్పాటు చేసి, అక్కడి నుండే స్వతంత్రంగా తన విప్లవాత్మక కార్యకలాపాలను కొనసాగించాడు.

అసంతృప్తి చెందిన జాతీయవాదులను ఓదార్చడానికి క్రిప్స్‌ప్రతినిధి బృందం మార్చి 1942లో భారతదేశాన్ని సందర్శించింది. దాని ప్రతిపాదనలు ఫలించలేదు. ఆగష్టు 1942లో క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించాలని గాంధీ నిర్ణయించారు. కానీ బ్రిటిషువారు కాంగ్రెస్ ప్రముఖ నాయకులందరినీ ఖైదుచేసి ఉద్యమాన్ని ఉక్కుపిడికిలితో అణచివేశారు. మే 1944 వరకు గాంధీని జైలుకు పంపి తీవ్రమైన క్షోభకు గురిచేశారు. అప్పుడు (క్యాబినెట్ మిషన్) మంత్రిమండలి రాయబారి బృందం వచ్చింది. దీని ప్రణాళికను చివరికి కాంగ్రెస్ అంగీకరించింది. జిన్నా మరియు ముస్లింలీగ్ తమ ప్రత్యేక పాకిస్థాన్ కోరికను కొనసాగిస్తూ, తూర్పు బెంగాలులో మత అల్లర్లను రేకెత్తించే ప్రత్యక్ష చర్యల దినమునకు పిలుపునివ్వడాన్ని నిరసిస్తూ తూర్పు బెంగాలులో హింసలు చెలరేగింది. అల్లర్లకు గురైన **నవకాళిలో** గాంధీ తన పర్యటనను ప్రారంభించారు. రాజాజీ యొక్క రాజీ సూత్రం మరియు వేవెల్ ప్రణాళిక మరియు తదుపరి ప్రణాళికలను పరిగణనలోకి తీసుకొన్న సిమ్లా సమావేశం ప్రతిష్టంభనను

12th_History_Telugu_Medium_Chapter_7.indd 104 20-04-2022 10:46:31

పరిష్కరించడంలో విఫలమయ్యింది. ఈ సమయంలో రాయల్ ఇండియా సాగరసైన్యం యొక్క తిరుగుబాటుతో బ్రిటీషువారు స్వాతంత్ర్య ప్రక్రియను వేగవంతం చేయవలసి వచ్చింది. భారత ఉపఖండానికి స్వాతంత్ర్యం మరియు పాకిస్థాన్ విభజనను పర్యవేక్షించడానికి మౌంట్‌బాటన్‌ను గవర్నర్ జనరల్‌గా నియమించారు.

వ్యక్తిగత సత్యాగ్రహం (Individual Satyagraha)

ఇంతకు ముందు చేపట్టిన ప్రజా సామూహిక ఉద్యమాల వలె కాకుండా గాంధీజీ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడటానికి వ్యక్తిగత సత్యాగ్రహ మార్గాన్ని ఎంచుకొన్నారు. గాంధీజీ 'సత్యాగ్రహుల'ను ఎంచుకొని వారి వాక్చాతుర్యాన్ని ఉపయోగించి యుద్ధానికి వ్యతిరేకంగా ప్రచారం చేయడానికి ప్రేరేపించారు. ఎంపికైన సత్యాగ్రహులు నిరసన తేదీ, సమయం మరియు ప్రదేశం గురించి జిల్లా న్యాయమూర్తి (మెజిస్ట్రేట్)కి తెలియజేయాలి. నిర్ణీత సమయంలో అక్కడకు చేరుకుని ఈ క్రింది విషయములను బహిరంగంగా ప్రకటించవలెను "బ్రిటిష్ యుద్ధ ప్రయత్నానికి మానవ శక్తి లేదా డబ్బుతో మద్ధతు ఇవ్వడం వ్యతిరేకించడం మాత్రమే విలువైన అంశం మరియు ఖైదుకు సిద్ధం కావడం తదుపరి దశ".



మహారాష్ట్రలోని పౌనార్ ఆశ్రమం

1940 అక్టోబర్17న వినోభాబావే మహారాష్ట్రలోని తన పౌనార్ ఆశ్రమానికి సమీపంలో సత్యాగ్రహాన్ని చేపట్టడం ద్వారా ఈ ఉద్యమాన్ని ప్రారంభించారు. కానీ 1940 డిసెంబర్‌లో గాంధీ ఈ సత్యాగ్రహాన్ని నిలిపివేశారు. ఇది మరిన్ని మార్పులు తర్వాత జనవరి 1941లో తిరిగి ప్రారంభించబడింది. చివరికి ఆగష్టు 1941లో ఉపసంహరించుకోవడం జరిగింది.

ఆగష్టు ప్రతిపాదన



లిన్‌లిత్‌గో ప్రభువు

గవర్నర్ జనరల్ లిన్‌లిత్‌గో ప్రభువు యొక్క ఆగష్టు ప్రతిపాదనకు కాంగ్రెస్ ప్రతిస్పందన వ్యక్తిగత సత్యాగ్రహమే. ఆగష్టు 8, 1940న లిన్‌లిత్‌గో క్రింది అంశాలను ప్రతిపాదించెను. భవిష్యత్తులో డామినియన్ హోదా; (వైశ్రాయ్ కౌన్సిల్) ప్రతినిధుల కౌన్సిల్ విస్తరణలో ఎక్కువ మంది భారతీయులకు స్థానం కల్పించడం; భారతీయులతో యుద్ధ సలహా మండలిని ఏర్పాటు చేయడం; మైనారిటీ హక్కులను గుర్తించడం; మరియు యుద్ధం తర్వాత భారతీయ ప్రజల హక్కులను గుర్తించే రాజ్యాంగాన్ని రూపొందించే వాగ్దానం.

బోస్ కాంగ్రెస్ నుండి తొలగింపు

కాంగ్రెస్‌తో పరిష్కారం కోసం చర్చలు జరపడానికి ఆగష్టు ప్రతిపాదనకు చాలా ఆలస్యంగా ప్రకటించారు. దాని గురించి చర్చించడానికి సమయం లేదు. అప్పటికి కాంగ్రెస్ తన తేజస్సును కూడా కోల్పోయింది. దీని సభ్యత్వం 1938-39లో 4.5 మిలియన్ల నుండి 1940-41 నాటికి 1.4 మిలియన్లకు పడిపోయింది. పార్టీలోని ఉన్నత నాయకులు ఆయనతో సహకరించడానికి నిరాకరించారు. కాబట్టి బోస్‌ను తొలగించడానికి కలకత్తాలో అఖిల భారత కాంగ్రెస్ సమావేశం (AICC) జరిగింది. దీనికి రాజేంద్రప్రసాద్ చైర్మెన్‌గా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ తరపున పనిచేయడానికి బోస్, ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీని ఏర్పాటు చేసినప్పటికీ,



సుభాష్‌చంద్రబోస్

12th_History_Telugu_Medium_Chapter_7.indd 105 20-04-2022 10:46:31

ఆగష్టు 1939లో అతనిని కాంగ్రెస్ అన్ని బాధ్యతల నుండి తప్పించెను.

లాహోర్ తీర్మానం

ఒకవైపు వలసరాజ్యాల అరాచకం. మరోప్రక్క ప్రకటిత భవిష్యత్‌లేని డొమినియన్ హోదా హామీ మరియు యుద్ధంలో పాల్గొంటే యుద్ధానాంతరం విముక్తి కల్పిస్తామని ఇచ్చిన హామీల మధ్య పరిష్కారం లభించక సమస్య తీవ్రంగా వుంటే మరొక సమస్య తలెత్తింది. ఇది ఇస్లాంవాదుల ప్రత్యేక దేశం కోరిక. ఇది 1930లలో తూర్పు మరియు వాయువ్య భారతదేశంలోని ముస్లిం మెజారిటీ ప్రాంతాలతో ప్రత్యేక లేదా విభాగముల స్థితి నుండి 1940, మార్చిన లాహోర్ తీర్మానంలో ఒక మలుపు తిరిగింది.

ముస్లింలీగ్ మరియు దాని మద్దతుదారులకు వలసరాజ్య పాలకులు ప్రత్యేక దేశం కోరికను ప్రేరేపించారని తగినంత ఆధారాలు ఉన్నాయి. ఈ తీర్మానం బ్రిటీష్ వారికి యుద్ధ ప్రయత్నంలో కాంగ్రెస్ మద్దతు అవసరం ఉన్నప్పటికీ, వారితో చర్చలను తిరస్కరించడానికి ఒక నిర్ధిష్ట ధైర్యాన్ని ఇచ్చింది.

సంస్థాగతంగా, ఈ సమయంలో కాంగ్రెస్ ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా బలహీనంగా ఉంది. కేంద్రశక్తులు జర్మనీ, ఇటలీ మరియు జపాన్ విధానాలకు వ్యతిరేకంగా బ్రిటిష్ యుద్ధం అనగా నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య రక్షణకు తమ మద్దతును తెలుపవలసి ఉందని నాయకులు గ్రహించారు. మిత్రరాజ్యాలతో సహకరించకుండా కేంద్ర శక్తులకు మద్దతు పలికిన ఏకైక నాయకుడు బోస్ మాత్రమే.

ఇవి 1940లలో ప్రధాన పోకడలు. జపాన్ ఆగ్నేయాసియాలో బాగా అభివృద్ధి చెందుతున్నప్పుడు, బ్రిటీష్ దళాలు అచ్చటి పరిస్థితిని మార్చి వేసింది. ఇది స్వాతంత్ర్యానికి వాగ్దానం లేకుండానే యుద్ధ ప్రయత్నాలలో భారతీయుల సహకారం కోసం అత్యవసర అవసరాన్ని సృష్టించింది. యుద్ధ కాలంలో మంత్రివర్గానికి నాయకత్వం వహించిన విన్‌స్టన్ చర్చిల్, కాంగ్రెస్‌తో చర్చలు జరపడానికి సర్‌స్టాపోర్డ్‌క్రిప్స్‌ను పంపారు.

7.1 క్రిప్స్ దౌత్యము

ఆగ్నేయాసియాపై జపాన్ దాడి (Japan Storm South-East Asia)

1941 సం॥ను మిత్రదేశాలకు ఒక చెడు సంవత్సరం అని చెప్పవచ్చును. ఫ్రాన్స్, పోలాండు, బెల్జియం, నార్వే మరియు హాలాండ్ జర్మనీకి లొంగిపోయాయి. గ్రేట్ బ్రిటన్ కూడా ఎదురుదెబ్బలు ఎదుర్కొంది. వీటిలో ముఖ్యమైనది ఆగ్నేయాసియాపై జపాన్ దాడి. ఈ సంఘటన డిసెంబర్ 7, 1941న అమెరికన్ పెరల్ నౌకాశ్రయంపై జపాన్ యుద్ధ విమానాలు బాంబు దాడి సమయంలో జరిగినది. యునైటెడ్ స్టేట్స్ అధ్యక్షుడైన రూజ్‌వెల్ట్ మరియు చైనా అధ్యక్షుడైన చియాంగ్-కే-షేక్, దాడిని ఆపాలని జపాన్‌ను కోరారు. భారతదేశం వారి నిఘా దృష్టికి వెళుతుండగా వారిరువురు భారత ప్రజల పూర్తి సహకారం కోసం ప్రధానమంత్రి చర్చిల్‌పై ఒత్తిడి తెచ్చారు.

1941 చివరిలో ఫిలిప్పైన్స్, ఇండో-చైనా, ఇండోనేషియా, మలేషియా మరియు బర్మా గుండా జపాన్ దళాలు ప్రవేశించాయి. భారతదేశం యొక్క ఈశాన్య సరిహద్దుల్లోకి ప్రవేశించడానికి సిద్ధమవుతున్నాయి. ఆగ్నేయాసియా పతనం బ్రిటీష్ మరియు భారత జాతీయ కాంగ్రెస్ రెండింటిని ఆందోళనకు గురిచేసింది. బ్రిటీష్ దళాలు అడ్డుకోలేక పారిపోయాయి. జపాన్ దళాలు దయతో బ్రిటీష్ ఇండియన్ ఆర్మీకి చెందిన భారత సైనికులను విడుదల చేశారు. తరువాత ఏర్పడిన భారత జాతీయ సైన్యం (INA) ఈ స్థానం నుండే నిర్మించబడింది. కలకత్తా మరియు మద్రాస్‌ను జపానీయులు తమ ఆధీనంలోకి తెచ్చుకొంటారని చర్చిల్ భయపడ్డారు. కాంగ్రెస్ నాయకులు కూడా అదేవిధంగా భయపడ్డారు. యుద్ధ కార్యకలాపాలలో సహకారానికి మార్గం సుగమం చేసే గౌరవప్రదమైన అవకాశాన్ని ఎదురుచూశారు.

ఈనేపథ్యంలో డిసెంబర్ 1941లో సమావేశమైన కాంగ్రెస్ కార్యనిర్వాహక కమిటీ, యుద్ధానంతరం విముక్తిని కలిగిస్తూ, కీలక విభాగాలకు అధికారాన్ని వెంటనే బదిలీ చేస్తుందని వాగ్దానం చేయడంతో

12th_History_Telugu_Medium_Chapter_7.indd 106 20-04-2022 10:46:33

బ్రిటీష్ ప్రభుత్వానికి సహకరించడానికి సంసిద్ధతను ప్రకటిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

క్రిప్స్ రాక (Arrival of Cripps)

సర్‌స్టాఫోర్డ్ క్రిప్స్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మార్చి 1942లో భారతదేశానికి చేరుకొంది. చర్చిల్ యొక్క యుద్ధకాల మంత్రివర్గంలో లేబర్ పార్టీ ప్రతినిధి క్రిప్స్ ఆధ్వర్యంలో ఏర్పడిన కమిటీ విశ్వాసం కలిగించింది. భారతదేశానికి బయలుదేరే ముందు, వీలైనంత త్వరగా భారతదేశానికి స్వయంప్రతిపత్తి కలిగిన ప్రభుత్వ వ్యవస్థను ఏర్పాటు చేయడమే బ్రిటీష్‌వారి విధానం అని పేర్కొన్నారు. చర్చలు ప్రారంభమయ్యే ముందు ఆయన విడుదల చేసిన ముసాయిదాలో విముక్తిపై దృఢమైన విశ్వాసం కనిపించలేదు.

క్రిప్స్ ప్రతిపాదన (Cripps Proposals)



సర్‌స్టాఫోర్డ్ క్రిప్స్

క్రిప్స్ డొమినియన్ హోదాకు మరియు యుద్ధానంతరం రాజ్యాంగ ముసాయిదా కమిటీని ఏర్పాటు చేయడానికి మద్దతు ఇచ్చారు. ముసాయిదా కమిటీ ప్రాంతీయ మండలి నుండి ఎన్నుకోబడి, రాచరిక రాష్ట్రాల నియంత్రణలో ఉన్న ప్రాంతాల నుండి నియంత్రింపబడుతుందని చెప్పబడింది. ఇది పాకిస్తాన్ గురించి కూడా ప్రస్తావించింది. ఏదైనా ఒక మాగాణం క్రొత్త రాజ్యాంగాన్ని స్వీకరించడానికి ఇష్టపడకపోతే, దాని భవిష్యత్తును నిర్ణయించడానికి బ్రిటీష్ ప్రభుత్వంతో వ్యక్తిగత ఒప్పందం కుదుర్చుకొనే హక్కు ఉందని క్రిప్స్ ప్రతిపాదన ప్రకటించింది. ఈ ముసాయిదాలో చెప్పుకోదగిన నూతన అంశాలేవియూ లేవు. దీని గురించి తరువాత నెహ్రూ ఇలా అన్నాడు "నేను దీన్ని మొదట చదివినప్పుడు, చాలా ఒత్తిడికి గురైనాను."

క్రిప్స్ ప్రతిపాదన తిరస్కరణ

డొమినియన్ హోదా ఇవ్వడం నిరాశపరచే చిన్న చర్య. ప్రజలచే ఎన్నికైన ప్రతినిధుల స్థానంలో స్వదేశీ రాజులు పాల్గొన్న ప్రావిన్సుల నుండి సభ్యులను నియమించే పద్ధతిని కాంగ్రెస్ తిరస్కరించింది. వీటన్నింటికి మించి భారతదేశ విభజనపై గందరగోళం నెలకొంది. కాబట్టి చర్చలు విఫలమవుతాయని భావించారు. అదే జరిగింది.

పెరల్ హార్బర్ దాడిలో కాంగ్రెస్ ఎదుర్కొంటున్న సవాళ్ళు

ప్రారంభం నుండి చర్చిల్ భారత జాతీయ ఉద్యమాన్ని మరియు ముఖ్యంగా గాంధీజీని ద్వేషంతోనే చూశారు. యుద్ధానికి భారతీయుల సహకారం అవసరమై ఉన్నప్పటికీ చర్చిల్ మారలేదు. ఈ నేపథ్యంలో అమెరికా మరియు చైనా తీవ్రమైన ఒత్తిడిని పెంచాయి.

ఇంతలో, భారత జాతీయ కాంగ్రెస్ గందరగోళ స్థితిలో పడింది. కారణం ఒక వైపు వలసప్రభుత్వం విముక్తికి ఎటువంటి హామి ఇవ్వకుండా కఠినంగా వ్యవహరిస్తుండగా, మరోవైపు సుభాష్‌చంద్ర బోస్ స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు తీసుకురావడానికి కేంద్ర శక్తులతో చేతులు కలపడానికి సంసిద్ధమై ఉన్నారు. బోస్ మార్చి 1942లో జర్మనీ నుండి అజాద్ హింద్ రేడియో ప్రసారంలో భారతీయ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ నేపథ్యంలో గాంధీజీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించారు.

7.2 క్విట్ ఇండియా ఉద్యమం



తరువాతి దశ కార్యాచరణ కోసం గాంధీజీ మే 1942లో భారత జాతీయ కాంగ్రెస్‌ను సిద్ధం చేశారు. గాంధీజీ సామూహిక పోరాటానికి నాయకత్వం వహించడానికి ప్రయత్నించినప్పుడు, ఈసారి రాజాజీ మరియు నెహ్రూ విముఖత చూపారు. వాతావరణం పోరాటానికి అనుకూలంగా ఉంది. ఈ సమయంలో వస్తువుల ధరలు చాలా రెట్లు పెరిగాయి మరియు ఆహారధాన్యాల కొరత తీవ్రంగా ఉంది.

12th_History_Telugu_Medium_Chapter_7.indd 107 20-04-2022 10:46:33

వార్ధాలో కాంగ్రెస్ సమావేశం (Congress Meet at Wardha)

ఈ నేపథ్యంలో భారత జాతీయ కాంగ్రెస్ కార్యనిర్వహణ కమిటీ 14 జూలై 1942న వార్ధాలో సమావేశమైయ్యింది. ఈ సమావేశం సామూహిక సహాయ నిరాకరణను దేశవ్యాప్తంగా చేపట్టాలని నిర్ణయించింది. తీర్మానాన్ని అంగీకరించడానికి నిరాకరించిన రాజాజీ, భులబాయి దేశాయ్ కాంగ్రెస్ కార్యనిర్వాహక కమిటీకి రాజీనామా చేశారు. నెహ్రూకు అదే అభిప్రాయం ఉన్నప్పటికీ కార్యనిర్వాహక కమిటి మెజారిటీ నిర్ణయానికి ఆయన కట్టుబడి ఉన్నారు.

సాధించు లేదా మరణించు ('Do or Die')

క్రిప్స్ ప్రతినిధి బృందంతో చేదు అనుభవం గాంధీజీ మరియు నెహ్రూలకు మునుపెన్నడూలేని విధంగా బ్రిటిష్ వారిపై విశ్వాసం కోల్పోవునట్లు చేసింది. మే 16, 1942న విలేకరుల సమావేశంలో గాంధీజీ ఈ విషయాన్ని వెల్లడించారు. ''భారతదేశాన్ని దేవుడికి వదిలేయండి, అది విపరీతం అయితే దానిని అరాజత్వానికి వదిలేయండి. నిర్వచించిన క్రమశిక్షణతో ఉన్న అరాజత్వము పూర్తిగా చట్టవ్యతిరేకమైనప్పటికీ నేను ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాను''. ఆ తరువాత అతను ప్రజలనుద్దేశించి 'సాధించు లేదా మరణించు' అని పిలుపునివ్వడం ద్వారా తన ఉద్యమాన్ని ప్రారంభించారు.


మహాత్మ గాంధీజీ

క్విట్ ఇండియా (Quit India)

వలస ప్రభుత్వం వెంటనే గాంధీజీతో సహా కాంగ్రెస్ నాయకులందరినీ 1942 ఆగష్టు 9, తెల్లవారుజామున అరెస్టు చేసి జైలులో పెట్టింది. భారతీయులు ఆలస్యం చేయలేదు. అన్నిప్రావిన్సులలో ఖైదుకు ప్రతీకారంగా పోలీసులతో హింసాత్మక ఘర్షణలు జరిగాయి. తెల్లవారక ముందే జరిగిన అరెస్టులను ఖండించాయి. భారతదేశమంతటా కార్మికులు సమ్మెకు దిగారు. జంషెడ్‌పూర్‌లోని టాటాస్టీల్ కర్మాగారములో సమ్మె ఆగష్టు 20న ప్రారంభమై 13 రోజుల పాటు కొనసాగింది. అహ్మదాబాద్‌లోని ఒక వస్త్రకర్మాగారంలో కార్మికులు మూడు నెలలకు పైగా సమ్మెలో ఉన్నారు. భారతదేశంలో కర్మాగారాలున్న పట్టణ ప్రాంతాలన్ని సమ్మెకు దిగాయి.

క్రూరమైన అణచివేత విధానం (Brutal Repression)

వలస ప్రభుత్వం అణచివేత వ్యూహాలను అనుసరించి అనేక ప్రదేశాలలో పోలీసు కాల్పులకు ఆదేశించింది. ప్రతిఘటనను అణచివేయడానికి సైన్యాన్ని పిలిపించింది. ప్రతిఘటన తీవ్రతను గ్రహించిన ప్రభుత్వం 57 బెటాలియన్ సైనికులను ఉపయోగించింది. కొన్ని చోట్ల ప్రజలను వైమానిక దళంతో చెదరగొట్టింది. ఉద్యమము యొక్క తీవ్రతను మరియు ఒత్తిడిని గ్రహించిన లిన్‌లిత్‌గో బ్రిటిష్ ప్రధానమంత్రి అయిన చర్చిల్‌కుతాను ఎదుర్కొన్న వ్యతిరేకత గురించి రాస్తూ, ''1857 తిరుగుబాటు తరువాత సుదీర్ఘ కాలానంతరం సంభవించిన ఉద్యమాన్ని, సైనిక కారణాల వలన ప్రపంచ దృష్టికోణం నుండి దాని ప్రాముఖ్యతను మరియు విస్తృతిని మరుగు పరచవలసిన ఆవశ్యకత ఏర్పడింది'' అని పేర్కొనెను.

ఈ నిరసన యొక్క ప్రారంభ దశలో పట్టణ ప్రాంతాల్లోని కార్మికులను మరియు విద్యార్థులను ఉక్కు పిడికిలితో అణచివేశారు. అయినప్పటికీ, ప్రజా తిరుగుబాటు పూర్తిగా అంతం కాలేదు. రెండవ దశలో ఇది గ్రామీణ ప్రాంతాలకు వ్యాపించింది. ఆహారధాన్యాల ధర ఏప్రిల్ 1942 నుండి అదే సంవత్సరం ఆగష్టు వరకు అరవై పాయింట్లు పెరిగింది. అంతేకాకుండా, కాంగ్రెస్‌లోని సామ్యవాదులు (సోషలిస్టులు) ఆగష్టు 9 పోలీసు చర్యలకు చిక్కుకోకుండా గ్రామీణ శివార్ల నుండి గెరిల్లా చర్యల ద్వారా గ్రామ యువకులను సమీకరించారు.

హింస వ్యాప్తి

1942 సెప్టెంబర్ చివరలో ప్రారంభమైన ఈ ఉద్యమం టెలిగ్రాఫ్‌లైన్లూ, రైల్వేస్టేషన్లు మరియు

12th_History_Telugu_Medium_Chapter_7.indd 108 20-04-2022 10:46:33

ట్రాక్‌లు వంటి అనుసంధాన సదుపాయాలపై దాడులతో విధ్వంసం క్రొత్త రూపాన్ని దాల్చింది. ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పంటించింది. ఇది దేశవ్యాప్తంగా వ్యాపించింది. తూర్పు యునైటెడ్ ప్రావిన్సు, బీహార్, మహారాష్ట్ర మరియు బెంగాల్‌లలో చాలా తీవ్రతరం దాల్చింది. తిరుగుబాటుదారులు వలసరాజ్యాల పరిపాలన నుండి విముక్తి పొంది సొంతంగా జాతీయ ప్రభుత్వాలను ఏర్పాటు చేయుట దీనికి ఉదాహరణ. బెంగాల్‌లోని మిడ్నాపూర్ జిల్లాలోని తమ్లుక్ జాతీయ సర్కార్ 1944 సెప్టెంబర్ వరకు కొనసాగింది. సతారాలో ఒక సమాంతర ప్రభుత్వం ఏర్పడింది. జయప్రకాష్‌నారాయణ్, అచ్యుత్ పట్వర్ధన్ అసఫ్‌ఆలీ, యూసుఫ్ మోహ్రాలీ మరియు రామ్‌మనోహర్‌లోహియా వంటి సామ్యవాదులు నాయకత్వాన్ని అందించారు. ఫిబ్రవరి 10, 1943 నుండి గాంధీ జైలులో చేపట్టిన 21 రోజుల ఉపవాస దీక్ష ఉద్యమాన్ని ఒక మలుపు తిప్పి, ఉద్యమానికి గొప్ప ఊపును (పరిమిత హింస కూడా) అందించింది.

ఉద్యమం యొక్క వ్యాప్తి మరియు తీవ్రత (Spread and Intensity of the Movement)

ఉద్యమం యొక్క వ్యాప్తి మరియు దాని తీవ్రతను అణచివేసేందుకు వలస ప్రభుత్వం ఉపయోగించిన బల ప్రయోగంను అంచనా వేయవచ్చును. 1943 చివరినాటికి, భారతదేశం అంతటా ఖైదు అయిన వారి సంఖ్య 91836గా ఉంది. అదే సమయములో పోలీసులు 1060 మందిని కాల్చిచంపారు. 208 పోలీసు అవుట్ పోస్టులు, 332 రైల్వేస్టేషన్లు, 945 తపాలాఫీసులు ధ్వంసమయ్యాయి. లేదా చాలా ఘోరంగా దెబ్బతిన్నాయి. కనీసం 205 మంది పోలీసులు ఫిరాయింపు చేసి తిరుగుబాటుదారులతో చేరారు. తూర్పు యునైటెడ్ ప్రావున్సులోని అజయ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన ఆర్. హెచ్. నిబ్లెట్ తిరుగుబాటుదారులతో మెతకగా వ్యవహరించినందుకు సేవ నుండి తొలగించబడ్డాడు. బ్రిటిష్‌వారు వైట్‌టెర్రర్‌ను ఆకస్మికంగా మొదలుపెట్టి, పోలీసులను ఉపయోగించి "గ్రామాలకు నిప్పుపెట్టి అనేక గ్రామాలను దహనం చేశారు. అది ఆనాటి నిత్యకృత్యమయ్యెను. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసమైన గ్రామాలలో ప్రజలందరిపై సమిష్టి జరిమానాలు విధించారు.

రహస్య ఆకాశవాణి (Clandestine Radio)

క్విట్ ఇండియా ఉద్యమం యొక్క మరొక ముఖ్యాంశం విప్లవకారులు రేడియో(ఆకాశవాణి)ని ఉపయోగించడం. పత్రికా స్వేచ్ఛను పూర్తిగా కోల్పోవడంతో విప్లవకారులు రహస్యంగా బొంబాయిలో రేడియో ప్రసార వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీని ట్రాన్స్‌మీటర్ నిరంతరం నగరంలోని వివిధ ప్రాంతాలకు మార్చబడుతూ వుండేది. ఈ రహస్య రేడియో ప్రసారానికి ఉషామెహతా ప్రేరేపకుడు. అంతేకాక దాని ప్రసారం మద్రాసు వరకు వినిపించడం గొప్ప విశేషం.

మునుపెప్పుడూ లేని విధంగా క్విట్ ఇండియా ఉద్యమం వలన వలసరాజ్య ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతిన్నది. ఈ ఉద్యమంలో కాంగ్రెస్, సామ్యవాదులు మరియు పార్వర్డ్‌బ్లాక్ పార్టీ పాల్గొనడం జరిగింది. ఈ ఉద్యమం ఎప్పుడూ ఎదురుచూడని విధంగా పెద్దసంఖ్యలో ప్రజల మద్ధతును మరియు వారి సంఘీభావాన్ని తీసుకువచ్చింది అనే వాస్తవాన్ని వలసపాలకులు మరచిపోలేరు.

గాంధీ విడుదల (Release of Gandhi)

ఆరోగ్యకారణాల వలన 1944, మే 6న జైలు నుండి విడుదలైన గాంధీజీ వరుసగా తన సృజనాత్మక కార్యాచరణను ప్రారంభించారు. కాంగ్రెస్ కమిటీలు కూడా బహిరంగంగా వెళ్ళకుండా తన పనులను నిర్వహించడం ద్వారా క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో నిషేధానికి గురియైన కాంగ్రెస్ తన అడ్డంకిని సజావుగా ఎదుర్కొంది. ఈ లోగా వలస ప్రభుత్వం మరింత చర్చలు జరపడానికి ఒక ప్రణాళికను ముందుకు తెచ్చింది. అక్టోబర్ 1943లో లిన్‌లిత్‌గో తరువాత వైశ్రాయిగా నియమితులైన లార్డ్ ఆర్చిబాల్డ్ వేవల్ తదుపరి చర్చలకు సిద్ధమయ్యారు. ఆ విధంగా సందేశం స్పష్టమైంది. బ్రిటిష్ వారికి చర్చలు తప్ప, వేరే మార్గం లేదు.

12th_History_Telugu_Medium_Chapter_7.indd 109 20-04-2022 10:46:33

7.3 నేతాజీ సుభాష్‌చంద్రబోస్ మరియు భారత జాతీయ సైన్యం



భారత జాతీయ సైన్యం (INA)తో బోస్

బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగంగా వున్న ఆగ్నేయాసియా దేశాలైన మలయా, బర్మా మరియు ఇతర ప్రాంతాలలో గణనీయమైన సంఖ్యలో భారత సైన్య బలగాలు నియమించబడెను. అయితే ఈ సైన్యం జపాన్ సైన్యానికి ధీటుగా నిలబడలేకపోయాయి. ఆగ్నేయాసియాలో నియమించబడియున్న బ్రిటీష్ ఇండియా సైన్యాధికారులు వారి క్రింద పనిచేస్తున్న సైనికులను యుద్ధ ఖైదీలుగా వదిలి పారిపోయారు.

మలయాలో వదిలిపెట్టబడిన బ్రిటీష్ ఇండియన్ సైన్యాధికారియైన మోహన్‌సింగ్ జపానీయుల సహాయాన్ని కోరినప్పుడు వారు కూడా దీనిని మంచి అవకాశంగా భావించిరి. జపాన్ చైనాలో తన కాలనీని స్థాపించాలనే కోరిక తప్ప భారతదేశాన్ని పెద్దగా పట్టించుకోలేదు. జపాన్ నియంత్రణలో ఉన్న యుద్ధ ఖైదీలందరినీ మోహన్‌సింగ్ నాయకత్వంలో విడుదల చేశారు. సింగపూర్, జపాన్ సైన్యం చేతిలో ఓడిపోవడం మరింత మంది యుద్ధ ఖైదీలను సృష్టించడానికి దారితీసింది. మోహన్‌సింగ్ నియంత్రణలో ఉన్న యుద్ధఖైదీల సంఖ్య 45,000కు చేరుకొంది. మోహన్‌సింగ్ వారిలో 40,000 మందిని ఎన్నుకొని 1942 చివరినాటికి భారత జాతీయ సైన్యాన్ని శక్తివంతం చేశాడు. జపాన్ ఆధిపత్య ప్రాంతంలో నివసిస్తున్న భారతీయులు మోహన్‌సింగ్‌ను భారతజాతీయ సైన్యం యొక్క కమాండర్‌గాకంటే జపాన్ విస్తరణ వాదానికి వ్యతిరేకిగా భావించారు. అతనితో ఉన్న అధికారులు భారత జాతీయ కాంగ్రెస్ పిలుపునివ్వకపోతే సైన్యం భారతదేశంపై దాడి చేయదని అభిప్రాయపడ్డారు.

జూలై 2, 1943న సుభాష్‌చంద్రబోస్ సింగపూర్‌ను చేరుకొన్నాడు. అక్కడ నుండి అతను టోక్యోను చేరుకొని అచ్చటి ప్రధానమంత్రి అయిన తోజోతో సమావేశమయ్యాడు. అచ్చట జపాన్ నాయకుడు తమ దేశం భారతదేశంలోకి ప్రాదేశిక విస్తరణను కోరుకోవడం లేదని ప్రకటించాడు. తరువాత బోస్ సింగపూర్ తిరిగి వచ్చి అక్టోబర్ 21, 1943న స్వేచ్ఛా భారతదేశ తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈ తాత్కాలిక ప్రభుత్వం బ్రిటన్ మరియు దాని మిత్ర దేశాలపై యుద్ధం ప్రకటించింది. కేంద్ర శక్తులు బోసు తాత్కాలిక ప్రభుత్వాన్ని వాటి మిత్రదేశంగా గుర్తించాయి.

1939 ఆగష్టులో భారత జాతీయ కాంగ్రెస్ బోస్‌పై చర్య తీసుకొన్న తర్వాత, బెంగాలు యొక్క కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవినుండే కాక, అన్ని అధికారిక పదవుల నుండి అతనిని తప్పించింది. బోస్ భారతదేశమంతట తనకు మద్దతు సమకూర్చుకోవడానికి ప్రచారం చేపట్టాడు. జూలై3, 1940న బ్రిటిషువారు ఇతనిని భారత భద్రతా చట్టము ప్రకారం అరెస్టు చేసి నిరంతర నిఘాలో ఉంచారు. ఐరోపాలో యుద్ధం పురోగమిస్తున్నప్పుడు జర్మనీ గెలువబోతుందని, కేంద్ర శక్తులతో చేతులు కలపడం ద్వారా భారత స్వాతంత్ర్యం సాధించవచ్చనే ఆలోచన ఆయనలో మొలకెత్తింది. జనవరి 16–17, 1941 అర్ధరాత్రి, బోస్ కలకత్తా నుండి తప్పించుకొని మార్చి చివరి నాటికి కాబూల్ మరియు సోవియట్ యూనియన్ ద్వారా ఇటాలియన్ పాస్పోర్ట్‌తో బెర్లిన్‌ను చేరుకొన్నాడు. అక్కడ అతను హిట్లర్ మరియు గోబెల్స్‌ను కలిశాడు. నాజీ నాయకులు ఇద్దరూ అజాద్‌హిందూ రేడియో ఏర్పాటుకు అనుమతి తప్ప, వారి దగ్గర నుండి భారత అనుకూల వైఖరిని పొందలేకపోయాడు. యుద్ధంలో జర్మనీ ఎదురుదెబ్బతినిన తరువాత, బోస్ జూలై 1943లో సింగపూర్ వెళ్ళాడు.

12th_History_Telugu_Medium_Chapter_7.indd 110 20-04-2022 10:46:33

సుభాష్ మరియు భారత జాతీయ సైన్యం (Subash and INA)

బోసు మిలిటరీయేతర పౌరులను భారత జాతీయ సైన్యంలో చేర్చుకొని ఒక మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటు చేశాడు. చెన్నైకి చెందిన స్వాతంత్ర్య సమయోధుడైన అమ్ముస్వామినాథన్ కుమార్తె డాక్టర్ లక్ష్మీకి, రాణి ఝాన్సీ లక్ష్మీబాయ్ బెటాలియన్ (బ్రిగేడ్) నాయకత్వ బాధ్యతలు అప్పగించెను. సుభాష్‌చంద్రబోస్ తన ఆజాద్‌హింద్ రేడియోలో జూలై6, 1944న రంగూన్ నుండి గాంధీజీకి సందేశం పంపించెను. అతను గాంధీజీని "దేశపితామహుడు" అని పిలిచాడు. భారతదేశము యొక్క చివరి స్వాతంత్ర యుద్ధానికిగాను ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

యుద్ధంలో కేంద్రశక్తులతో భారతజాతీయ సైన్యం

షానవాజ్ నేతృత్వంలోని భారత జాతీయ సైన్యం యొక్క బెటాలియన్ జపాన్ దళాలతో కలిసి ఇంఫాల్ వైపు కదిలాయి. 1944 చివరలో కేంద్ర శక్తులు మరియు జపాన్ దళాలు ఎదురు దెబ్బలు తినడం జరిగింది. ఇంఫాల్‌ను ఓడించడంలో జపాన్ విఫలమై 1945 మధ్యలో బ్రిటిష్ దళాలకు లొంగిపోయింది. షానవాజ్ మరియు అతని సహచరులపై దేశ ద్రోహ అభియోగాలు మోపి ఖైదు చేయబడిరి.

భారత జాతీయ సైన్యంపై విచారణ

ఢిల్లీలోని ఎర్రకోట వద్ద భారతజాతీయ సైన్యంపై దర్యాప్తు సందర్భంలో భారత జాతీయ కాంగ్రెస్, తమ ఉన్నత న్యాయ నిపుణులతో వారి తరపున వాదించడం భారత చరిత్రలో ఒక మైలురాయి. గాంధీజీ పిలుపుతో 1920 సహాయనిరాకరణోద్యమం ప్రారంభంలో తన న్యాయ వృత్తిని విడిచిపెట్టిన జవహర్‌లాల్ నెహ్రూ, సుదీర్ఘ విరామం తర్వాత నల్ల చొక్కా ధరించి భారత జాతీయ సైనికుల తరపున హాజరయ్యారు. భారత జాతీయ సైన్యం సైనిక రంగంలో పెద్దగా సాధించకపోయినా, వారి ప్రయత్నాలు ప్రజలను బాగా ఆకట్టుకొనేలా ప్రభావం చూపింది.

వలస రాజ్యం మొండి పట్టుదల మరొక గొప్ప ప్రజా ఉద్యమానికి వేదికగా నిలిచింది. 1945 జూన్ 25 నుండి జూలై 14 వరకు జరిగిన సిమ్లా సదస్సులో ప్రజలను పురోగమింపజేయడానికి భారత జాతీయ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా బహిరంగ సమావేశాలు నిర్వహించింది. భారత ప్రభుత్వ చట్టము, 1935 ప్రకారము ఎన్నికలు జరుగునని ఊహించినప్పటికీ, ఈ సమావేశములో ఓటు కంటే భారత జాతీయ సైన్యం విచారణ గురించే ఎక్కువ చర్చలు జరిగింది.


షానవాజ్ ఖాన్


పి.కె.సెహగల్


జి.యస్. ఢిల్లాన్

ఈ నేపథ్యంలో వలస పాలకులు భారత జాతీయ సైన్యమునకు చెందిన షా నవాజ్ ఖాన్, పి.కె.సెహగల్, జి.ఎస్.ఢిల్లాన్ అను ముగ్గురు ముఖ్య అధికారులను విచారణకు గురిచేశారు. అన్ని భారతీయ వార్తాపత్రికలు ఈ విచారణను సానుభూతితో ప్రచురించుటయే కాక, అన్ని సంపాదకీయాలలో వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశాయి. భారత జాతీయ సైన్యం వారం రోజులు సమ్మెలు, ఊరేగింపులు మరియు సాధారణ సమ్మెలు నిర్వహించాయి. సైనికులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

విచారణను ఎదుర్కొన్న ముగ్గురు అధికారుల మూలంగా అన్ని రాజకీయ అభిప్రాయాలు ఒకే వేదిక క్రిందికి రావడానికి మార్గం సుగమం చేసింది. ముస్లీం లీగ్, శిరోమణి అకాలీదళ్, హిందూ మహాసభ, క్విట్ ఇండియా ప్రచారానికి దూరంగా ఉన్న వారందరూ నిరసనలలో పాల్గొని వారి రక్షణ కోసం నిధులు సేకరించారు. విచారణ కోర్టు సెహగల్, ఢిల్లాన్ మరియు షా నవాజ్ ఖాన్‌లను దేశద్రోహానికి పాల్పడినట్లు గుర్తించినప్పటికీ, సర్వసైన్యాధ్యక్షుడు ఈ శిక్షలను విరమించుకొని, జనవరి 6, 1946న విడుదల చేశారు. ఫిబ్రవరి 1946లో భారత జాతీయ సైన్యం యొక్క విచారణ భారత జాతీయ ఉద్యమాన్ని మరొక ముఖ్యమైన దశకు తీసుకెళ్ళడానికి వేదికగా నిలిచింది. దీని ప్రకారము రాయల్ ఇండియన్ సాగర సైన్యము తిరుగుబాటు జెండాలను ఎగుర వేశారు.

12th_History_Telugu_Medium_Chapter_7.indd 111 20-04-2022 10:46:34

7.4 రాయల్ ఇండియన్ సాగర సైన్యము తిరుగుబాటు

పెరుగుతున్న ధరలు, ఆహారధాన్యం కొరత, యుద్ధ సమయంలో కర్మాగారాలు మూసివేత ఫలితంగా ఏర్పడిన నిరుద్యోగం కారణంగా యుద్ధము యొక్క ఆర్థిక ప్రభావం ప్రతిధ్వనించింది. ఇవి బ్రిటిష్ వ్యతిరేఖ భావనగా మారాయి మరియు కొనసాగుతున్న భారత జాతీయ సైనిక విచారణ నిరసనలతో కలిసిపోయాయి.

యుద్ధ నౌకలో నావికుడుగా పనిచేసిన హెచ్ఎమ్ఐఎస్ (HMIS) తల్వార్ (ఆంగ్లంలో రేటింగ్ అని ఇవ్వబడిన ఈ పదవి వివిధ యుద్ధ నౌకలలో, అనేకంగా రాయల్ ఇండియన్ నేవి యుద్ధ నౌకలలో పనిచేసే నావికులను సూచిస్తుంది.) బి.సి.దత్ అనునతడు నౌకా ప్యానల్ భాగమున "తెల్లవాడా! వెళ్ళిపో" (క్విట్ ఇండియా) అని రాశాడు. తత్ఫలితంగా ఆ నౌకలో పనిచేయు 1,100 మంది నావికులు వెంటనే సమ్మెకు దిగారు. బ్రిటిష్ కమాండర్ల జాత్యహంకారం, నాణ్యత లేని ఆహారం, అధికార దుర్వినియోగం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 18, 1946న దత్ అరెస్ట్ తిరుగుబాటును ప్రేరేపించింది. మరుసటిరోజు, కోట వద్ద విధుల్లో ఉన్న నావికులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ జెండాలను చేతబట్టి బొంబాయి నగర వీధుల్లో ర్యాలీ చేస్తూ బ్రిటిష్ వ్యతిరేక నినాదాలు చేశారు.



రాయల్ ఇండియా సాగర సైన్య తిరుగుబాటు

వెనువెంటనే బాంబే జవుళి (టెక్స్‌టైల్స్) మిల్లు కార్మికులు కూడా తమ మద్ధతునిస్తూ పోరాటానికి దిగారు. బొంబాయి మరియు కలకత్తా సంఘాలు సానుభూతి సమ్మెకు పిలుపునివ్వగా ఈ రెండు నగరాలు యుద్ధభూమిగా మారాయి. నగరమంతటా భద్రతా కార్యకలాపాలకు బారికేడ్లు నిర్మించినప్పటికీ అక్కడక్కడ వాగ్వివాదాలకు దారితీసింది. రోజంతటా వ్యాపారులు తమ దుకాణాలు మూసి వేయడంతో సాధారణ వాణిజ్యం తీవ్రంగా దెబ్బతిన్నది. ప్రజలు వచ్చి ట్రాక్‌లపై జనసమూహంతో కూర్చోవడంతో ఇరు నగరాల్లో రైలు రవాణా నిలిచిపోయింది. ఫిబ్రవరి 19న బొంబాయు అల్లర్లు వార్త కరాచీకి చేరుకోగా, కరాచీలో ఉన్న హెచ్ఎంఐఎస్ హిందుస్తాన్ ఓడ యొక్క నావికులు మరియు ఇతరులు మెరుపుదాడులను ప్రారంభించారు. ఈ పోరాటం భారతదేశ నౌకాదళమంతటా వ్యాపించడంతో, 78 నౌకలలో 20వేల మంది నావికులు మరియు 20 సముద్రతీర యుద్ధ నౌకలు 1946 ఫిబ్రవరి 18 తర్వాత సమ్మెకు దిగాయి. బొంబాయి, పూనా, కలకత్తా, జెస్సోర్ మరియు అంబాలాలో ఉన్న రాయల్ ఇండియన్ వైమానిక దళ సిబ్బంది కూడా నావికుల పోరాటానికి మద్ధతుగా నిరసనలో పాల్గొన్నారు. జబల్పూర్‌లోని ఆర్మీ కంటోన్మెంట్ స్టేషన్‌లోని సిపాయిలు కూడా సమ్మెకు దిగారు.

పోరాటంలో పాల్గొన్న నావికులు కాంగ్రెస్, కమ్యూనిస్ట్ మరియు ముస్లిం లీగ్ పార్టీల జెండాలను వివిధ ఓడరేవులలో ఓడ యొక్క డెక్ మీద ఎగుర వేశారు. వలస రాజ్యం తిరుగుబాటును నిరంకుశంగా అణచివేసింది. వాస్తవంగా దీనిని ఒక వ్యవస్థీకృత దిశలేని, నాయకత్వంలేని తిరుగుబాటుగా చెప్పవచ్చు. బొంబాయి, కలకత్తా మరియు మద్రాసులలోని వర్తక సంఘాలు వలస రాజ్యాల పాలనకు వ్యతిరేకంగా నావికుల పోరాటానికి తమ మద్ధతునిచ్చాయి. చివరికి ఎక్కువ కాలం కొనసాగకపోగా నావికులు లొంగిపోవలసి వచ్చింది.

అప్పుడు బొంబాయిలో ఉన్న సర్దార్‌వల్లభాయ్ పటేల్ తిరుగుబాటును ఒక ముగింపుకు తీసుకురావాలని కోరారు. ఏదేమైనా రాయల్ ఇండియన్ నేవీ నావికుల పోరాటం భారత జాతీయ ఉద్యమ చరిత్రలో ఒక మరుపురాని ఘట్టం మరియు సుదీర్ఘ విముక్తి పోరాటం యొక్క చివరి అధ్యాయం.

12th_History_Telugu_Medium_Chapter_7.indd 112 20-04-2022 10:46:34

మార్చి 23, 1940న ఆమోదించిన తీర్మానం ఇలా పేర్కొంది. భౌగోళికంగా స్థానీకపరమైన భూభాగాలను విభజించి హద్దులను నిర్ణయించి రాజ్యాంగ బద్ధత కల్పించాలి. వాయువ్య మరియు తూర్పున ముస్లింలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను పునర్వ్యవస్థీకరణ చేసి స్వతంత్ర రాష్ట్రాలుగా ఏర్పరచి, ఇందులో రాజ్యాంగ స్వయంప్రతిపత్తిని మరియు సార్వభౌమత్వమును కల్పించాలి. (మూలం: సుమిల్ సర్కార్, మోడరన్ ఇండియా 1885–1947(ఇంగ్లిష్), పియర్సన్ 2018, పేజి 324)

7.5 రాజాజీ ప్రతిపాదనలు మరియు వేవెల్ ప్రణాళిక

ప్రత్యేక దేశం కోరిక (Demand for a Separate Nation)

ఇంతలో మతపరమైన సవాలు ఎదురుకావడంలో ముస్లింలీగ్ ప్రత్యేక దేశం కోసం ఒత్తిడి చేసింది. 1940లో ముస్లింలీగ్ యొక్క లాహోర్ తీర్మానం ప్రకారం, భారతదేశంలోని ఇస్లాంవాదులు 'మైనారిటీ' అనే మాటను 'దేశంగా' విశ్వసించింది. మహమ్మద్ అలీ జిన్నా ముస్లిముల యొక్క ఏకైక ప్రతినిధిగా ఈ హక్కును నొక్కి చెప్పెను.

రాజాజీ యొక్క ప్రతిపాదనలు:

ఏప్రిల్ 1944లో కాంగ్రెస్ నాయకులు జైలులో ఉన్నప్పుడు సి. రాజాజీ ఈ సమస్యను పరిష్కరించడానికి ఒక ప్రతిపాదన తెచ్చారు. ఆ ప్రతిపాదనలోని ప్రధానాంశాలు.

- – ముస్లింలు సంపూర్ణ మెజారిటీ ఉన్న జిల్లాలను మరియు పాకిస్థాన్‌ను ఇష్టపడుతారో లేదో తెలుసుకోవడానికి అక్కడి వయోజన జనాభా యొక్క అభిప్రాయ సేకరణను చేపట్టడానికి యుద్ధానంతరం కమిషన్ ఏర్పాటు చేయాలి.


C. రాజగోపాలాచారి

- – ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం విభజన ఏర్పాటు నిర్ధారించబడితే, రక్షణ మరియు టెలికమ్యూనికేషన్స్ వంటి అతి ముఖ్యమైన వ్యవస్థలలో పరస్పర ఒప్పందం కుదుర్చుకోవాలి.
- – సరిహద్దు జిల్లాలకు రెండు సార్వభౌమదేశాలలో ఏదో ఒక దానిలో చేరడానికి అవకాశం ఇవ్వాలి.
- – ఈ ప్రణాళికలన్నీ పూర్తి అధికారం బదిలీ తరువాత అమలు చేయాలి.

జూలై 1944లో గాంధీజీ జైలు నుండి విడుదలైన తరువాత 'రాజాజీ ప్రణాళిక' ఆధారంగా జిన్నాతో చర్చలు జరపడానికి ముందుకొచ్చారు. కానీ ఈ చర్చలలో ఎటువంటి ఒప్పందము కుదరలేదు.

వేవెల్ ప్రణాళిక


లార్డ్ వేవల్

చర్చలు జరపడానికి లార్డ్‌వేవెల్ జూన్ 1945లో సిమ్లా సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. అప్పటి కాంగ్రెస్ ఉద్యమనాయకులైన జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్‌వల్లభాయ్‌పటేల్ మరియు కాంగ్రెస్ అధ్యక్షుడైన మౌలానా అబుల్ కలాం అజాద్ వంటివారిని సమావేశంలో పాల్గొనడానికి జైలు నుండి విడుదల చేశారు. మార్చి 1945లో లార్డ్ వేవెల్ ఈ ప్రణాళికతో లండన్ వెళ్ళెను. యుద్ధానంతరం రాజకీయ సంక్షోభాన్ని చక్కదిద్ది కాంగ్రెస్ మరియు ముస్లిం లీగ్‌లతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అక్కడ ప్రధానియైన చర్చిల్‌ను ఒప్పించి అంగీకారం పొందాడు.

అన్ని పార్టీనాయకులు ముఖ్యంగా కాంగ్రెస్ మరియు ముస్లింలీగ్ నాయకుల ముందు ప్రత్యేకంగా భారతీయ కార్యనిర్వహక మండలి మరియు సాయుధ దళాల కమండర్-ఇన్-చీఫ్ ముందు వైశ్రాయ్ చేసిన ప్రతిపాదన. 'హిందువులు మరియు ముస్లింలు సమాన సంఖ్యలో ప్రాతినిధ్యం, షెడ్యూల్డ్ కులాలకు ప్రత్యేక ప్రాతినిధ్యం మరియు క్రొత్త రాజ్యాంగం కోసం చర్చలు ప్రారంభం',

12th_History_Telugu_Medium_Chapter_7.indd 113 20-04-2022 10:46:34

ఈ ప్రతిపాదన ఎవరినీ సంతృప్తిపరచలేదు. కాబట్టి, జూన్ 25 నుండి జూలై 14 వరకు నడచిన సిమ్లా సమావేశం ఎటువంటి తీర్మానము లేకుండా ముగిసినది. ముఖ్యముగా ప్రతినిధుల మండలికి (వైశ్రాయ్స్ కౌన్సిల్) సభ్యులను పంపే భారత జాతీయ కాంగ్రెస్ మరియు ముస్లిం లీగ్‌కు ఉన్నటువంటి హక్కులపై చర్చలు నిలిచిపోయాయి.



సిమ్లా సమావేశం (1945)

ముస్లింలీగ్ ఇస్లామిక్ ప్రతినిధులను మాత్రమే నియమించే హక్కు ఉందని వాదించినది. కాంగ్రెస్ ఉన్నత తరగతి హిందువులను మాత్రమే నియమించగలదనియు ఇది ముస్లింనో లేదా ఒక దళితుడినో నియమించదని వాదించారు. ఇది ప్రజలను జాతిపరంగా విభజించే ప్రయత్నంగా మరియు భారతీయులందరికీ ప్రాతినిధ్యం వహించే కాంగ్రెస్ ప్రతిష్ఠను తక్కువ అంచనా వేసే ప్రయత్నంగా భావించబడినది. ముస్లింలీగ్ ప్రాతినిధ్యం వహించకపోయినచో ఆ మండలి(కౌన్సిల్) సంపూర్తి కాదని భావించిన వేవెల్ ప్రభువు సిమ్లా చర్చలను విరమించుకొన్నారు.

1940 లాహోర్ తీర్మానం మరియు 1945 సిమ్లా సమావేశంలో ముస్లిముల ఏకైక నాయకుడిగా జిన్నా గట్టిగా నిలబడ్డారు. దీనితో ముస్లింల జాతీయ గుర్తింపు పరిపూర్ణమైంది. ఏప్రిల్ 1946లో ఢిల్లీలో జరిగిన ముస్లిం లీగ్ అసెంబ్లీ సభ్యుల సమావేశంలో పాకిస్తాన్‌ను "స్వతంత్ర్య సార్వభౌమ రాజ్యం"గా అభివర్ణించారు. మొట్టమొదటిసారిగా తన భౌగోళిక నిర్వచనాన్ని వెల్లడిస్తూ, ముస్లింలీగ్ ఈశాన్యంలోని బెంగాల్ మరియు అస్సాం వంటి ముస్లిం మెజారిటీ ప్రాంతాలతో పాటు వాయువ్యంలో పంజాబ్, వాయువ్య సరిహద్దు ప్రావిన్స్, సింధ్ మరియు బలూచిస్తాన్లను సూచించింది. ఈ ఆలోచనను తిరస్కరించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాం అజాద్ తన ఉద్యమం నుండి పూర్తిగా వైదొలగి, ఐక్య భారతదేశానికి మద్ధతు అందిస్తాను అన్నారు.

ఇవన్నీ జూన్ నుండి జూలై 1945 వరకు సిమ్లా సమావేశ కాలంలో జరిగాయి. ఆ తరువాత చర్చిల్, తన పదవిని కోల్పోగా అతని స్థానంలో లేబర్ పార్టీకి చెందిన క్లెమెంట్ అట్లీ పదవిని చేపట్టాడు. కాలం గణనీయంగా మారిపోయింది. బ్రిటిష్ ప్రధాని అట్లీ భారతదేశానికి స్వాతంత్ర్యం నిర్ణయం జరిగిపోయింది, కేవలం ఒడంబడికలు మాత్రమే నిర్ణయించాల్సి వుంది అని ప్రకటించారు.

7.6 క్యాబినెట్ మిషన్ మరియు మౌంట్‌బాటన్ ప్రణాళిక

క్యాబినెట్ మిషన్

రెండవ ప్రపంచ యుద్ధము తరువాత జరిగిన గొప్ప మార్పులు నేపథ్యంలో క్యాబినెట్ మిషన్ ప్రతినిధి బృందం ఏర్పడింది. సర్‌స్టాఫోర్డ్‌క్రిప్స్, ఎ.వి.అలెగ్జాండర్ మరియు పెథిక్ లారెన్స్ ఈ ప్రతినిధి బృందంలో ఉన్నారు.

మార్చి 1946లో భారతదేశానికి వచ్చి అధికార బదిలీకి అవసరమైన ఏర్పాట్లను చేయాలని కోరింది. స్వదేశీ ప్రభుత్వ పరిధిలోని ప్రావిన్స్‌లు మరియు భూభాగాల్లో ఎన్నికలు నిర్వహించి, ప్రతినిధులను ఎన్నుకోవడం ద్వారా స్వతంత్ర భారతదేశం కోసం రాజ్యాంగాన్ని రూపొందించవచ్చని ప్రతినిధి బృందం ప్రతిపాదించింది. భారతదేశ విభజనపై ఆలోచనలకు ఈ సమయంలో ప్రాముఖ్యత లేదు. అయితే ప్రత్యామ్నాయంగా, ఈశాన్య మరియు వాయువ్య ప్రావిన్సులలో ముస్లింలీగ్ యొక్క పరిపాలనను స్థాపించడానికి మరియు మిగిలిన భారతదేశాన్ని పరిపాలించడానికి కాంగ్రెస్ కోసం సమాఖ్యలాంటి వ్యవస్థను ఏర్పాటుచేయాలనే ఆలోచనను ముందుకు తెచ్చారు.

12th_History_Telugu_Medium_Chapter_7.indd 114 20-04-2022 10:46:34



నెహ్రూ మరియు జిన్నా

దీనిని జూన్ 6, 1946న జిన్నా ఆమోదించెను. అదే సమయంలో కేబినెట్ ప్రతినిధి బృందం రాజ్యాంగ సభను ఏర్పాటు చేయాలనే ఆలోచనను కాంగ్రెస్ అర్థం చేసుకొంది. జూలై 7, 1946న జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో మాట్లాడిన నెహ్రూ ఈ ప్రతిపాదనను భారత జాతీయ కాంగ్రెస్ అంగీకరిస్తుందని తెలిపెను. అయితే, జూలై 29, 1946న, ముస్లిం లీగ్ ఈ ప్రతిపాదనను తిరస్కరించెనని జిన్నా ప్రకటించారు.

సుదీర్ఘ చర్చల తరువాత జూన్15, 1946న వైశ్రాయి 14 మంది సభ్యులను ఆహ్వానించి తాత్కాలిక ప్రభుత్వంలో చేరమని కోరెను. కాంగ్రెస్ తరపున జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయ్‌పటేల్, రాజేంద్ర ప్రసాద్, రాజాజీ మరియు హరికృష్ణ మహతాబ్ మరియు ముస్లింలీగ్ తరపున మహమ్మద్ అలి జిన్నా, లియాఖత్ అలీ ఖాన్, మహమ్మద్ ఇస్మాయిల్‌ఖాన్, క్వాజాసర్ నజీముద్దీన్, అబ్దుల్‌రబ్ నిష్టార్, సిక్కుల తరపున సర్దార్ బల్దేవ్ సింగ్ మరియు పారశీకుల తరపున సర్.ఎన్.పి.ఇంజనీర్, దళితుల తరపున జెగజ్జీవన్‌రామ్, భారతీయ క్రైస్తవుల తరపున జాన్ మాథ్యూ పిలుపునందుకొనిరి.

మధ్యంతర మంత్రిమండలికి కాంగ్రెస్‌కు ఐదు స్థానాల్లో ఒకదానికి జాకీర్ హుస్సేన్‌ను ప్రతిపాదించెను. జూలై 29, 1946న ముస్లిం లీగ్ నిరసన వ్యక్తం చేసింది. రాజ్యాంగ సభ ఏర్పాటులో ముస్లిం లీగ్ చేరదని జిన్నా ప్రకటించెను. దీనికి ఆంగ్ల ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఆగష్ట 12, 1946న వైశ్రాయి కాంగ్రెస్ అధ్యక్షుడు నెహ్రూని ఆహ్వానించి తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నెహ్రూతో సంప్రదించిన తరువాత ఆగష్ట 25, 1946న జాతీయ మధ్యంతర ప్రభుత్వంలోని 12మంది సభ్యుల పేర్లు కూడా ప్రకటించబడ్డాయి. వారిలో నెహ్రూ, వల్లభాయ్‌పటేల్, రాజేంద్రప్రసాద్, అసఫ్ అలీ, రాజాజీ, శరత్‌చంద్రబోస్, జాన్ మథాయ్, సర్దార్ బల్దేవ్ సింగ్, సర్‌షాపాత్ అహ్మద్ ఖాన్, జెగజ్జీవన్‌రామ్, సయ్యద్ అలీ జాహీర్ మరియు కూనర్జీహోర్ముస్‌జీ బాబా ఉన్నారు. ఇద్దరు ముస్లింల పేర్లను తర్వాత ప్రకటిస్తామని కూడా చెప్పబడింది.

ఐదుగురు హిందువులు, ముగ్గురు ముస్లింలు, దళితులు, భారతీయ క్రైస్తవులు, సిక్కులు, పార్శీలు తరపున ఒక్కొక్కరు చొప్పున ఈ జాబితాను రూపొందించారు. హరికృష్ణ మహతాబ్ స్థానంలో శరత్ చంద్రబోస్ తరువాత నియమించబడ్డాడు. పార్శీ రేసులో ఎన్.పి.కూనర్జీ హర్ముజీ బాబాను, N.P. ఇంజనీర్ స్థానంలో నియమించారు. ముస్లింలీగ్‌కు కేటాయించిన స్థానంలో కాంగ్రెస్ తన ముగ్గురు సభ్యులను నియమించెను. వారు అసఫ్ అలీ, ఆహ్మద్‌ఖాన్ మరియు సయ్యద్ అలీ జాకీర్.

ఆగష్ట 16, 1946న ముస్లింలీగ్ ఇస్లాంవాదులకు ప్రత్యక్ష చర్యలకు పూనుకోవాలని పిలుపునిచ్చింది. కలకత్తా మరియు ఢిల్లీతో సహా దేశంలోని ఇతర ప్రాంతాల్లో రక్తపుటేరులు ప్రవహించాయి. గాంధీజీ కొద్దిమంది శిష్యులతో కలకత్తా చేరుకొని బెలియగట్టా మురికివాడ ప్రాంతంలో పాడుబడిన ఇంట్లో ఉండాలని నిర్ణయించుకొన్నారు.


ROHTAS

The Sunday Statesman

Vol. XII, No. 616 REG. No. C193 CALCUTTA, SUNDAY, AUGUST 18, 1946

OVER 270 KILLED, 1,600 INJURED IN TWO DAYS

Communal Riots in Calcutta

Troops Called Out to Help Police

"Lawlessness Shall Not Prevail"

Governor's Broadcast to Citizens

CONGRESS PLAN NOT TO BE UPSET

JINNAH CONDEMNS VIOLENCE

HOOLIGANS MUST BE PUNISHED BY LAW

Latest T... Propos...

Egypt Repo... Dispos...

ప్రత్యక్ష చర్యనాటి హింసాత్మక దృశ్యం

12th_History_Telugu_Medium_Chapter_7.indd 115 20-04-2022 10:46:34

ఢిల్లీలో ఇళ్ళను కోల్పోయిన ముస్లిములను తాత్కాలిక శిబిరాల్లో (పురానాఖిల్లా యొక్క పాత కోట వంటి ప్రదేశాలలో) ఉంచారు. గాంధీజీ ఢిల్లీకి వచ్చిన తరువాత(సెప్టెంబర్9, 1946) ''వారు ముస్లిములు మరియు భారతీయులు! అందువల్ల వీరిని రక్షించడం భారతదేశం యొక్క బాధ్యత'' అని (నెహ్రూ ఆ సమయంలో తాత్కాలిక ప్రభుత్వానికి అధిపతి) వారికి అవసరమైన ఆహారము మరియు గృహ వసతి ఏర్పాటు చేసారు.

వాస్తవానికి, ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటును అంగీకరించింది. నెహ్రూ మరియు పదకొండు మంది సెప్టెంబర్ 2, 1946న అధికారం చేపట్టారు. మత కలహాలు చెలరేగినపుడు ఇది బొంబాయి మరియు అహ్మదాబాద్లను తీవ్రంగా దెబ్బతీసింది. "లార్డ్వేవెల్" మరోసారి చర్చలు జరిపి నెహ్రూ సలహా తీసుకొని మధ్యంతర ప్రభుత్వానికి తిరిగి రావాలని ముస్లింలీగ్కు పిలుపునిచ్చారు. ముస్లింలీగ్ తన ఆహ్వానాన్ని అంగీకరించినప్పటికీ జిన్నా కేబినెట్ సమావేశానికి హాజరుకావడానికి నిరాకరించారు.

తాత్కాలిక మంత్రి మండలి అక్టోబర్ 26, 1946న రూపకల్పన చేయబడింది. ముస్లింలీగ్ తరపున పాల్గొన్నవారు లియాఖత్ అలీఖాన్, ఐ.ఐ.చంద్రీగర్, ఎ.ఆర్.నిస్తార్, గజన్ఖార్ అలీఖాన్, జోగేంద్రనాథ్ మండల్ ఉండిరి. కానీ, కాంగ్రెస్ మరియు ముస్లింలీగ్ మధ్య శతృత్వం తగ్గలేదు మరియు ఇది మధ్యంతర మంత్రివర్గం యొక్క కార్యకలాపాలలో (వాస్తవానికి పనిచేయకపోవడం) ప్రతిధ్వనించింది. లీగ్ రాజ్యాంగ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి, సహకరించడానికి నిరాకరించింది. మరో వైపు దేశం తీవ్రమైన మత కలహాలలో చిక్కుకుంది. తూర్పు బెంగాల్లోని "నవగర్" మత కలహాలతో నాశనమైంది. అధికారిక సమావేశం ప్రారంభమయ్యేముందు తాత్కాలిక ప్రభుత్వంలో పాల్గొన్న లీగ్ సభ్యులు, నెహ్రూ ప్రతినిధి సమక్షంలో నిర్వహించిన అధికారేతర సంప్రదింపుల సమావేశాలను బ్రహిష్కరించారు. ముస్లింలీగ్ యొక్క కార్యకలాపాలు మధ్యంతర ప్రభుత్వ కార్యకలాపాలను వెనుక నుండి దెబ్బతీసే ఉద్దేశంతో సమానంగా ఉన్నాయి.



నవకాళీలో గాంధీజీ

కాంగ్రెస్ జూలై–ఆగష్టు 1946 ఎన్నికలలో 210 స్థానాల్లో 199 స్థానాలను గెలుచుకొని విజయం సాధించినట్లే, ముస్లింలీగ్ కూడా రిజర్వు స్థానాలలో సరిసమానంగా విజయం సాధించింది. లీగ్ 76 స్థానాలను కైవసం చేసుకొన్నది. ముస్లిములకు కేటాయించిన మొత్తము స్థానాలలో ఒకదాన్ని మినహాయించి 76 స్థానములు గెలుపొందినది. అయితే, రాజ్యాంగ సభను బహిష్కరించాలని ముస్లింలీగ్ నిర్ణయించింది. అందువల్ల డిసెంబర్ 9, 1946న సమావేశమైన మొదటి రాజ్యాంగ సభకు 207 మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారు.

ఇంతలో కాంగ్రెస్ మరియు ముస్లింలీగ్ మధ్య పెరుగుతున్న వివాదం ఫలితంగా తాత్కాలిక ప్రభుత్వం సక్రమముగా పనిచేయలేకపోయింది. ఈ విభేదాలను పరిష్కరించడానికి వైశ్రాయి అధ్యక్షతన అధికారిక సమావేశాలు మొదటినుండి నిర్వహించబడలేదు.

వీటన్నింటికీ కారణము 1947 మార్చిలో లియాఖత్ఖాన్ దాఖలు చేసిన బడ్జెట్ ప్రతిపాదన. ఆర్థికమంత్రి వివిధ రకాల పన్నులను పరిశ్రమలు మరియు వాణిజ్యముపై విధించెను. ప్రధాన వ్యాపార సంస్థల కార్యకలాపాలు మరియు వాటి పన్ను ఎగవేత ఆరోపణలపై దర్యాప్తు చేయమని ఒక కమిషన్ ఏర్పాటుకు ప్రతిపాదించెను. ఖాన్ తన నివేదికను "సోషలిస్ట్ పైనాన్షియల్ స్టేట్మెంట్"గా అభివర్ణించారు. దీని చర్య నేరుగా కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన పెద్ద వ్యాపారవేత్తలను లక్ష్యముగా

12th_History_Telugu_Medium_Chapter_7.indd 116 20-04-2022 10:46:34

చేసుకొంది. అతని ఉద్దేశ్యం స్పష్టంగా ఉంది. భారతదేశం యొక్క విభజనకు త్వరితగతిన పునాది వేయాలంటే ముస్లింలీగ్‌కు కాంగ్రెస్‌తో కలిసి పనిచేసి దేశానికి విముక్తి కలిగించడం తప్ప వేరే మార్గంలేదు. 1947 ఫిబ్రవరి 20న బ్రిటిష్ ప్రధానమంత్రి అట్లీ పార్లమెంటులో విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం, భారతదేశం యొక్క తదుపరి చర్యకు మార్గం సుగమం చేస్తూ జూన్ 1948 నాటికి బ్రిటిష్‌వారు దేశం విడిచి వెళ్ళాలని నిర్ణయించుకున్నట్లు ధృవీకరించబడింది. లార్డ్‌వేవెల్ 22 మార్చి 1947న వైశ్రాయిగా విధుల నుండి విముక్తి పొందారు. లార్డ్‌మౌంట్‌బాటన్ ఈ పదవిలో నియమించబడెను.

మౌంట్‌బాటన్ ప్రణాళిక (Mountbatten Plan)



మౌంట్‌బాటన్ ప్రభువు

మౌంట్‌బాటన్ ప్రభువు భారతదేశ విభజనకు ఒక స్పష్టమైన ప్రణాళికతో వచ్చెను. దాని ప్రకారము పంజాబ్‌ను పశ్చిమ పంజాబ్ మరియు తూర్పు పంజాబ్‌గా విభజించెను. (పశ్చిమ భాగాన్ని పాకిస్తాన్‌కు ఇవ్వవలెను) అలాగే బెంగాల్‌ను విభజించి, దాని పశ్చిమ భాగాన్ని భారతదేశములో ఉంచి తూర్పు భాగాన్ని పాకిస్తాన్‌లో భాగంగా చేయడం. మే 1, 1947న కాంగ్రెస్ కమిటీ మౌంట్‌బాటన్ ప్రభువుకు భారతదేశ విభజన ప్రణాళికను అంగీకరించినట్లు తెలియజేసింది. దీని తరువాత వైశ్రాయి లండన్‌కు తిరిగి వచ్చి భారతదేశ విభజన కోసం ఒక ముసాయిదాను జారీ చేశారు. బ్రిటీష్ వారు 1947 ఆగష్టు15న గడువు తేది కంటే ముందుగానే భారతదేశాన్ని వదిలిపెట్టాలని కోరుకొన్నారు అని ఆయన ప్రకటించారు. భారత విముక్తికి ఇంకా 11 వారాలు మాత్రమే మిగిలి ఉన్నాయి. జూన్15, 1947న అఖిల భారత జాతీయ కాంగ్రెస్ కమిటీ సమావేశమైనప్పుడు, గోవింద్‌వల్లభ్‌పంత్ భారత విభజనకు తీర్మానాన్ని ఆమోదించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీలో నెహ్రూ, పటేల్ వంటివారి యొక్క అధికారిక వాదన మరియు గాంధీజీ యొక్క నైతిక బలం ఈ తీర్మానాన్ని విజయవంతం చేసిన అంశాలు. అనేక చోట్ల అల్లకల్లోల సంఘటనలు మార్చ్, 1946 నుండి ఆగష్టు 15, 1947 వరకు జరిగాయి. అవి: 1. కేబినెట్ ప్రతినిధి బృందాన్ని నియమించడం 2. తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు 3. రాజ్యాంగ సభ ఏర్పాటు 4. కాంగ్రెస్ మరియు ముస్లింలీగ్ మధ్య విభేదాలు చివరికి దేశ విభజనకు మరియు స్వాతంత్ర్యానికి దారి తీసింది.

పాఠ్య సారాంశము

- భారతదేశం యొక్క స్వతంత్ర పోరాటం యొక్క చివరి దశ. నవంబర్ 1940లో ప్రారంభమై యుద్ధ వ్యతిరేఖ సత్యాగ్రహంతో మొదలయింది.
- అయితే ప్రశాంత భారతదేశం 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కదిలించిన తుఫానుకు ముందుమాట మాత్రమే.
- క్రూరమైన అణచివేత చర్యలు ఉన్నప్పటికీ సామూహిక తిరుగుబాటు మసకబారలేదు మరియు భారత జాతీయ కాంగ్రెస్ ప్రయత్నాలు, రాయల్ ఇండియన్ నావీ తిరుగుబాటు దీనికి సాక్ష్యం.
- ముస్లింలీగ్ లాహోర్ సమావేశంలో ముస్లింలకు ప్రత్యేకదేశం అనే ఆలోచనతో ప్రారంభమైన ఏడు సంవత్సరాలలో స్వేచ్ఛాపోరాటం యొక్క చీకటి కోణం స్పష్టంగా కనిపించింది.
- ఇది స్వాతంత్ర్యంతోపాటు భారత విభజనతో ముగిసింది. మత అల్లర్లు మానవ జీవితాలను దెబ్బతీసింది.
- లౌకికవాద ఆలోచనకు సవాలుతో స్వేచ్ఛా భారతదేశం పుట్టింది.

12th_History_Telugu_Medium_Chapter_7.indd 117 20-04-2022 10:46:34



స్వాతంత్ర్యము వైపు ప్రయాణం

ఈ సంవత్సరములలో జరిగిన సంఘటనల పేర్లను పేర్కొనుము



12th_History_Telugu_Medium_Chapter_7.indd 118 20-04-2022 10:46:35

మూల్యాంకనము

FSY87

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. వ్యక్తిగత సత్యాగ్రహం ఎప్పుడు ప్రారంభమైంది?

అ) మార్చి23, 1940 ఆ) ఆగష్టు8, 1940

ఇ) అక్టోబర్ 17, 1940 ఈ) ఆగష్టు 9, 1942

2. క్రింది వాటికి సరిపోల్చడం ద్వారా సరియైన సమాధానం ఎంచుకోండి.

ఎ. హిందూ–ముస్లిం కలహాలు - 1. మోహన్‌సింగ్

బి. ఆగష్టు ప్రతిపాదన - 2. గోవింద్‌వల్లబ్‌పంత్

సి. విభజన తీర్మానం - 3. లిన్‌లిత్‌గో ప్రభువు

డి. భారత జాతీయ సైన్యము - 4. నవకాళీ

	ఎ	బి	సి	డి
(అ)	3	4	2	1
(ఆ)	4	2	1	3
(ఇ)	4	3	2	1
(ఈ)	3	2	4	1

3. క్రిప్స్ ప్రతినిధి బృందం ఎవరి పాలనలో భారతదేశాన్ని సందర్శించింది?

అ) లార్డ్‌వేవెల్ ఆ) లార్డ్ లిన్‌లిత్‌గో

ఇ) లార్డ్ మౌంట్‌బాటన్ ఈ) ఎవరుకారు

4. క్రింది వాటిని సరిపోల్చడం ద్వారా సరియైన సమాధానం ఎంచుకోండి.

(ఎ) అమెరికా అధ్యక్షుడు - 1. తోజో

(బి) చైనా అధ్యక్షుడు - 2. విన్స్‌టన్ చర్చిల్

(సి) బ్రిటిష్ ప్రధానమంత్రి - 3. షియాంగ్‌కై షేక్

(డి) జపాన్ ప్రధానమంత్రి - 4. ఎఫ్. డి. రూజ్‌వెల్ట్

	ఎ	బి	సి	డి
(a)	1	4	3	2
(b)	1	3	2	4
(c)	4	3	2	1
(d)	4	2	3	1

5. సుభాష్‌చంద్రబోస్ ఏ సంవత్సరం కాంగ్రెస్ నుండి బహిష్కరించబడ్డారు?

అ) 1938 ఆ) 1939

ఇ) 1940 ఈ) 1942

6. మహాత్మాగాంధీ ఏ సమావేశములో సాధించు లేదా మరణించు అని పిలుపునిచ్చారు?

అ) శాసనోల్లంఘన ఉద్యమం

ఆ) సహాయనిరాకరణ ఉద్యమం

ఇ) క్విట్ ఇండియా ఉద్యమం

ఈ) పైవన్నియూ

7. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో బొంబాయినందు రహస్య దూరదర్శిని కేంద్రమును నడిపింది ఎవరు?

అ) ఉషామెహతా ఆ) ప్రీతి వడ్డాదర్

ఇ) ఆసఫ్‌అలీ ఈ) కేప్టన్ లక్ష్మీ

8. భారత జాతీయ సైనికుల తరపున న్యాయస్థానములో ఎవరు వాదించారు?

అ) జనహర్‌లాల్ నెహ్రూ ఆ)మోతీలాల్ నెహ్రూ

ఇ) రాజాజీ ఈ) సుభాష్‌చంద్రబోస్

9. 1942లో క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభించినప్పుడు భారతదేశ వైశ్రాయి ఎవరు?

అ) లార్డ్ వేవెల్ ఆ) లార్డ్‌లిన్‌లిత్‌గో

ఇ) లార్డ్ మౌంట్‌బాటన్

ఈ) విన్స్‌టన్ చర్చిల్

12th_History_Telugu_Medium_Chapter_7.indd 119 20-04-2022 10:46:35

10. **కథనం :** క్విట్ ఇండియా ఉద్యమం తన లక్ష్యాన్ని సాధించలేదు.

కారణం : అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం తీవ్రమైన అణచివేత వ్యవస్థను అనుసరించినది.

అ) కథనం మరియు కారణం సరియైనవి. కథనానికి కారణం సరియైన వివరణ.

ఆ) కథనం మరియు కారణం సరియైనవి. కథనానికి కారణం సరియైన వివరణ కాదు.

ఇ) కథనం సరియైనది కానీ కారణం తప్పు.

ఈ) కథనం తప్పు కానీ కారణం సరియైనది

11. భారత జాతీయ సైన్యం ఏ దేశం సహాయంతో స్థాపించబడినది?

అ) జర్మనీ ఆ) జపాన్

ఇ) ఫ్రాన్స్ ఈ) అమెరికా

12. భారత జాతీయ సైన్యము యొక్క మహిళా విభాగానికి ---------- అని పేరు.

అ) సుభాష్ విభాగము

ఆ) కస్తూరిబాయి విభాగము

ఇ) కెప్టెన్ లక్ష్మీ విభాగము

ఈ) ఝాన్సీరాణి విభాగము

13. స్వతంత్ర భారతదేశ తాత్కాలిక ప్రభుత్వాన్ని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఎక్కడ ఏర్పాటు చేశారు?

అ) రంగున్ ఆ) మలయా

ఇ) ఇంఫాల్ ఈ) సింగపూర్

14. భారత జాతీయ సైన్యంపై విచారణ ఎక్కడ జరిగింది?

అ) ఎర్రకోట, న్యూఢిల్లీ

ఆ) పెనాంగ్

ఇ) సిమ్లా వైశ్రాయల్ లాడ్జ్

ఈ) సింగపూర్

15. 1945న సిమ్లా సమావేశాన్ని ఏర్పాటు చేసిన వైశ్రాయి

అ) వేవెల్ ప్రభువు

ఆ) లిన్‌లిత్‌గో ప్రభువు

ఇ) మౌంట్‌బాటన్ ప్రభువు

ఈ) క్లెమెంట్ అట్లీ

16. 1946లో తాత్కాలిక ప్రభుత్వం ఎవరి నాయకత్వంలో ఏర్పడింది?

అ) జవహర్‌లాల్ నెహ్రూ

ఆ) మౌలానా అబుల్‌కలామ్ అజాద్

ఇ) రాజేంద్రప్రసాద్

ఈ) వల్లభాయిపటేల్

17. సరియైన క్రమంలో అమర్చి సమాధానం ఎంచుకోండి.

(i) భారత జాతీయ సైన్యము స్థాపన

(ii) భారత రాయల్ నావీ తిరుగుబాటు

(iii) భారత జాతీయ సైన్యముపై విచారణ

(iv) రాజాజీ ప్రణాళిక

(అ) ii, i, iii, iv

(ఆ) i, iv, iii, ii

(ఇ) iii, iv, i, ii

(ఈ) iii, iv, ii, i

18. క్రింది సంఘటనల యొక్క సరియైన క్రమాన్ని ఎంచుకోండి.

(i) భారత జాతీయ సైన్యముపై విచారణ

(ii) ప్రత్యక్ష్య చర్యదినము

(iii) ఆగష్టు ప్రతిపాదన

(iv) వ్యక్తిగత సత్యాగ్రహం

(అ) i, ii, iii, iv (ఆ) iii, i, ii, iv

(ఇ) iii, iv, i, ii (ఈ) i, iii, iv, ii

19. భారత ప్రజలకు అధికారాన్ని బదిలీ చేస్తున్నట్లు ప్రకటించిన బ్రిటిష్ ప్రధాని ఎవరు?

అ) విన్‌స్టన్ చర్చిల్

ఆ) మౌంట్‌బాటన్ ప్రభువు

ఇ) క్లెమెంట్ అట్లీ

ఈ) F.D. రూజ్‌వెల్ట్

20. బ్రిటిష్‌వారు భారతదేశాన్ని ఎప్పటిలోగ వదిలి వెళ్ళాలని నిర్ణయించారు?

అ) ఆగష్టు 15, 1947

ఆ) జనవరి 26, 1950

ఇ) జూన్ 1948

ఈ) డిసెంబర్ 1949

12th_History_Telugu_Medium_Chapter_7.indd 120 20-04-2022 10:46:35

II. సంక్షిప్త సమాధానములిమ్ము

1. లాహోర్ తీర్మానం యొక్క ప్రాముఖ్యత ఏమిటి?
2. ఆగష్టు ప్రతిపాదన యొక్క ప్రాముఖ్యత ఏమిటి?
3. క్రిప్స్ ప్రతిపాదనను కాంగ్రెస్ ఎందుకు తిరస్కరించెను?
4. సిమ్లా సమావేశంలో చర్చలు ఎందుకు విఫలమయ్యాయి?
5. కెప్టెన్ మోహన్ సింగ్ భారత జాతీయ సైన్యాన్ని ఎలా ఏర్పాటు చేశారు?

III. క్లుప్తముగా సమాధానలిమ్ము

1. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనని సంస్థల పేర్లు వ్రాయుము.
2. సర్‌స్ట్రాఫోర్డ్ క్రిప్స్ ప్రతిపాదనను చర్చించండి.
3. భారత జాతీయ కాంగ్రెస్ నుండి సుభాష్‌చంద్రబోస్‌ను తొలగించడానికి గల కారణమును తెలుపుము.
4. 1946లో ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వంలో ముస్లింలీగ్ ప్రతినిధులు ఎవరు?
5. క్విట్ ఇండియా ఉద్యమం గురించి గాంధీజీ ఏ పరిస్థితులలో ఆలోచించారు?

IV. వివరముగా సమాధానలిమ్ము

1. క్విట్ ఇండియా ఉద్యమం గురించి చర్చించండి.
2. స్వాతంత్ర్య సంగ్రామాన్ని భారత జాతీయ సైన్యము ఎంతవరకు తీవ్రతరం చేసింది?
3. రాజాజీ పథకము గురించి ఒక వ్యాఖ్యను వ్రాయుము.
4. భారత స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో నావికాదళ తిరుగుబాటు ప్రత్యేక అధ్యాయంగా ఎందుకు పరిగణించబడుతుంది?

V. కృత్యము

1. తమిళనాడులోని భారతజాతీయ ఉద్యమ ముఖ్య నాయకుల గురించి వివరాలు మరియు చిత్రాలు సేకరించి స్క్రాప్ పుస్తకమును తయారుచేయుము.
2. మీ ప్రాంతం నుండి భారత జాతీయ సైన్యంలో పనిచేసిన వ్యక్తుల కుటుంబ నేపథ్యం జాబితాను రూపొందించండి.

పరిశీలనా గ్రంథాలు

- Bipan Chandra, et. al, *India's Struggle for Independence,* Penguin Books, New Delhi, 2016.
- Sumit Sarkar, *Modern India 1885-1947,* Pearson, New Delhi, 2018.
- Sekhar Bandopadhyay, *From Plassey to Partition and After: A History of Modern India,* Orient BlackSwan, Hyderabad, 2009.

A-Z పదకోశము

dominion status	autonomous units within a political system having equal status, in every aspect of the domestic or external affairs	స్వయం ప్రతిపత్తి హోదా
Axis Powers	The "Axis powers" formally took the name after the Tripartite Pact was signed by Germany, Italy, and Japan.	కేంద్రశక్తులు
prisoners of war	fighters captured by the forces of the enemy, during an armed conflict	యుద్ధఖైదీలు
partition	the process of dividing a country into two or more separate countries.	విభజన

12th_History_Telugu_Medium_Chapter_7.indd 121 20-04-2022 10:46:35

అధ్యాయము

8

వలస పాలన తర్వాత భారతదేశ పునర్నిర్మాణం

అభ్యసన లక్ష్యాలు

క్రింది విషయముల గురించి తెలుసుకొనుట

- దేశ విభజన యొక్క సవాళ్ళు
- రాజ్యాంగ నిర్మాణము : ప్రక్రియ మరియు భావన
- స్వదేశీ సంస్థానములను ఇండియన్ యూనియన్‌లో విలీనము చేయుట.
- భాషల ఆధారముగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ
- ఇరుగు పొరుగు దేశములతో భారతదేశము యొక్క సంబంధములు మరియు ప్రపంచ వ్యవహారములలో దాని యొక్క పాత్ర

పరిచయము

వలస పాలన నుండి లభించిన స్వేచ్ఛకు కొంత మూల్యం చెల్లించ వలసి వచ్చెను. భారతదేశ విభజనలో భాగంగా బెంగాలు మరియు పంజాబు మాగాణములు రెండుగా విభజింపబడినవి. విభజన సమయంలో ప్రణాళిక తయారుచేసుకోకపోయినప్పటికీ, హిందువులు తూర్పు బెంగాలు నుండి పశ్చిమ బెంగాలుకు మరియు ముస్లిములు బీహార్ మరియు పశ్చిమ బెంగాలు నుండి తూర్పు బెంగాలుకు వెళ్ళుట ప్రారంభించిరి. అదేవిధముగా పశ్చిమ పంజాబులో మన హిందువులు మరియు సిక్కులు తూర్పు పంజాబుకు, తూర్పు పంజాబు నుండి ముస్లిములు పశ్చిమ పంజాబుకు వలస వెళ్ళిరి. భారతదేశమునకు మరియు పాకిస్థాన్‌కు మధ్య గల సరిహద్దు గ్రామములు వాటిలో నివసించుచున్న అధిక వర్గ (మెజారిటీ) మతస్థుల ఆధారముగా విభజింపబడినవి. ముస్లిములు అధికముగా వున్న గ్రామములు పాకిస్థాన్‌కు చెందునట్లు విభజింపబడినవి. హిందువులు అధికముగా వున్న గ్రామములు భారతదేశముకు చెందునట్లు విభజింపబడినవి. ఆ గ్రామములలో నివసించుచున్న మైనారిటీలకు సంబంధించినంత వరకు, అనగా పాకిస్థాన్‌కు కేటాయించబడిన గ్రామములలో నివసిస్తున్న హిందువులు మరియు భారతదేశమునకు కేటాయించబడిన గ్రామములలో నివసిస్తున్న ముస్లిములు మైనారిటీలుగానే నివసించవలసిన పరిస్థితి ఏర్పడినది. నదులు, రహదారులు మరియు పర్వతాలు మొదలగునవి సరిహద్దులను గుర్తించుటకు సంకేతములుగా తోడ్పడెను.

ముస్లిములు మెజారిటీగా వుండి కూడా పాకిస్థాన్ భూసరిహద్దుకు సమీపంలో లేని గ్రామములు, హిందువులు మెజారిటీగా వుండి కూడా, భారతదేశ భూసరిహద్దుకు సమీపంలో లేని గ్రామములు, ఏ దేశ భూభాగములో ఉన్నదో ఆ దేశములో భాగముగా చేరుటకు అంగీకరించినవి. ఈ సమయములో ఒక క్రొత్త సమస్య వచ్చినది. ఇది పంజాబులో ఒక ప్రత్యేక మతముగా గుర్తింపు

12th_History_Telugu_Medium_Chapter_8.indd 122 20-04-2022 10:51:12

పొందియున్న సిక్కులకు సంబంధించినది. పాకిస్థాన్ భూభాగముగా అమరియున్న గ్రామములో నివసించుచున్న సిక్కుల అకాలీదళ్ భారతదేశములో చేరుటకు సమ్మతమును తెలిపెను.

భారతదేశమునకు స్వాతంత్ర్యమును ఇచ్చుటకు పాకిస్థాన్ చేపట్టిన త్వరితమైన కార్యకలాపముల సమయములో భారతదేశ విభజన ఒక సమస్యాత్మక పరిస్థితిని సృష్టించినది. ఇంగ్లాండు ప్రధానమంత్రి క్లెమంట్ అట్లీ, 1947 ఫిబ్రవరి 20న లండన్‌లో వెలువరించిన ప్రకటనలో బ్రిటిష్ ప్రభుత్వము 1948 జూన్ 30లోగా భారతదేశమునకు స్వాతంత్ర్యమును ప్రసాదించి, భారతదేశమును వదిలి వెళ్ళిపోవుదుము అని తెలిపిరి. 1947 మార్చి 22లో వేవెల్ ప్రభువుకు బదులుగా వైశ్రాయిగా పదవిని చేపట్టిన మౌంట్‌బాటన్ ప్రభువు యొక్క కార్యకలాపములు భారతదేశానికి అధికారమును బదలాయించుటను వేగవంతము చేసెను. ఈ సందర్భములో ముస్లీం లీగ్ నాయకత్వములో మెజారిటీ ముస్లిం సమాజము యొక్క మద్ధతును కూడగట్టుకొనుట ద్వారా, కాంగ్రెస్ పార్టీ భారతీయులకు ప్రతినిధి అని ప్రకటించుటను లీగ్ అభ్యంతరము తెలుపుటకు ప్రయత్నించినది. 1947 జూన్ 3లో మౌంట్‌బాటన్ ప్రభువు, అట్లీ ప్రభువు ప్రకటించిన తేది కంటే ముందుగానే, 1947 ఆగష్టు 15వ తేది భారతదేశమునకు స్వాతంత్ర్యము సిద్ధించును అని ప్రకటించెను. మతసంబంధమైన సమస్యలు, రెండు దేశాలు కోరికలు మొదలగువాటి ఆధారముగా బ్రిటిష్ ఇండియా యొక్క అధికారమును ఇండియా మరియు పాకిస్థాన్ అను రెండు స్వయంప్రతిపత్తి (dominion) ప్రభుత్వములను ఏర్పరచుటయే మౌంట్‌బాటన్ ప్రణాళిక. ముందే తీర్మానించబడినట్లు బెంగాలు మరియు పంజాబులను విభజించి పాకిస్థాన్‌కు చెందినవిగా ఇచ్చునట్లు చివరిగా కాంగ్రెస్ స్వారస్యముగా సమ్మతించెను. 1947 జూన్ 14న మీరట్‌లో కాంగ్రెస్ సమావేశములో భారతదేశ విభజనతో కూడిన స్వాతంత్ర్యము కొరకు మౌంట్‌బాటన్ ప్రణాళికను అంగీకరించిరి.

ప్రారంభంలో దేశ విభజనను మిక్కిలి తీవ్రంగా వ్యతిరేకించిన గాంధీజీ, దానిని నివారించుటకు వీలుకాదని గ్రహించెను. గాంధీజీ ఈ మార్పును వివరించి చెప్పెను. పంజాబులోను, బెంగాలులోను సంభవించిన మత ఘర్షణలు – దానిలో ప్రజల పాత్ర తనను, కాంగ్రెస్‌ను దేశ విభజన నివారించుటలో నిస్సహాయులుగా చేసినవి అని తెలిపెను. దురదృష్టవశాత్తు వలసవాద కూటములు సృష్టించిన మతవాదము మరియు దేశవిభజన క్రొత్తగా పుట్టిన బిడ్డ అయిన భారతదేశమును తీవ్రంగా బాధించెను. 1948 జనవరి 30న జరిగిన మహాత్మగాంధీ గారి హత్య దీనికి ప్రారంభముగా చెప్పవచ్చును. క్రొత్తగా పుట్టిన బిడ్డలాంటి దేశమైన నవీన భారతదేశం దీని సవాళ్ళను తర్వాతి సంవత్సరములో ఏ విధముగా ఎదుర్కొనెనో అనుదానిని గురించి ఈ పాఠములో మనము తెలుసుకొందాము.

జవహర్‌లాల్‌నెహ్రూ 1947 ఆగష్టు 14/15వ తేది రాత్రి సమయంలో రాజ్యాంగ సభ సభ్యులతో సంభాషించెను. అందులో అతడు స్వతంత్ర భారతదేశమునకు కావలసిన ప్రణాళికను, దాని లక్ష్యములను తెలుపుటయేకాక అటువంటి మార్గమును అవలంభించుటకు కావలసిన కారణములను ఓపికతో వివరించిరి. “చాలా కాలమునకు ముందే మనము విధితో ఒక ఒప్పందము చేసుకొన్నాము, ఇప్పుడు వాగ్దానములకు సంపూర్తిగా లేదా ఎక్కువ పరిమాణములో కానీని చాలా గణనీయంగా పాటించాల్సిన సమయము వచ్చినది.” ఉపాధ్యాయులు నెహ్రూ యొక్క పూర్తి ప్రసంగమును విద్యార్థులు వినునట్లు చేయవలెను. దీని కోసం సంధానం https://www.youtube.com/watch?v=Uj4TfcELODM

8.1 దేశ విభజన పరిణామము

స్వతంత్ర భారతదేశము ముందున్న సవాళ్ళు అనేకం. వాటిలో దేశవిభజనను తట్టుకొనుట, ఆర్థిక ప్రణాళికలు రచించుట మరియు విద్యావిధానమును

12th_History_Telugu_Medium_Chapter_8.indd 123 20-04-2022 10:51:12

సంస్కరించుట (తర్వాతి పాఠములో విశదీకరించబడినవి) స్వాతంత్ర్య పోరాటము వలన రేకెత్తించబడిన ఉన్నతమైన లక్ష్యములను ప్రతిబింబించు రాజ్యాంగమును నిర్మించుట, 500 కంటే ఎక్కువ సంఖ్యలో వివిధ పరిమాణములలో గల స్వదేశీ స్థావరములను విలీనము చేయుట, ప్రజలు మాట్లాడు భాషల ఆధారముగా గల భిన్నత్వమును పరిష్కరించుట వంటి జాతీయ అవసరములు ముందు వరుసలో ఉన్నవి. ఇంకను, ప్రజాస్వామ్యము, సార్వభౌమత్వము, సహోదర భావము వంటి భావనలకు అనుగుణంగా విదేశాంగ విధానమును రూపొందించవలసిన సవాలు కూడా ఉండెను.

ముస్లీం లీగ్, హిందూ – ముస్లిములు ఆధారముగా భారతదేశమును విభజించవలెనను కోరికను లాహోర్ సమావేశము (మార్చి 1940)నకు ముందే తెలియపరిచెను. ఆ కోరికకు కావలసిన నిర్మాణము మరియు ప్రణాళిక 1947 జూన్ 3న వెలువడిన మౌంట్‌బాటన్ ప్రణాళికలో స్థానము పొందెను. మౌంట్ బాటన్ అధికార మార్పిడి రోజును ఆగష్టు 15, 1947 అని ప్రకటించినందువలన, మౌంట్ బాటన్ పథకము యొక్క ప్రకటన మరియు భారతదేశ విముక్తికి మధ్య కాలపరిమితి కేవలము 72 రోజులు మాత్రమే.

భాకతదేశ చిత్రపటమును దేశవిభజనకు అనుగుణంగా మార్చి రూపొందించుటకు లండన్ నుండి పంపబడిన న్యాయవాది సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్‌కు ఇండియా గురించి ముందు నుండి ఎటువంటి అవగాహనలేదు మరియు భారతదేశ స్వరూపము గురించి తెలియదు. ఇతడు రూపొందించిన భూపటము ఆధారముగా ఎల్లలు గీయు బాధ్యత 1947, ఆగష్టు 15కు తర్వాత భారతదేశము – పాకిస్థాన్ అను రెండు డొమినియన్ ప్రభుత్వములకు అప్పగించబడినది.



సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్

1947 జూలై 8న సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ భారతదేశమును చేరిరి. పంజాబు – బెంగాలు వంటి రెండుసరిహద్దు కమిషన్‌లకు అతడు అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిరి. ఇతని అధ్యక్షతన ఏర్పాటైన కమిషన్‌లో ముస్లిం సమాజము మరియు హిందూ సమాజమునకు చెందిన తలా ఇద్దరు ప్రతినిధులు కలిసి పనిచేసిరి. హిందు మరియు ముస్లిం మెజారిటీ ప్రజలు నివసించు గ్రామములను 1941వ సంవత్సరపు జనాభా లెక్కల సేకరణ ఆధారంగా గుర్తించుటకు ఎల్లల కమిషన్‌కు ఐదు వారముల కాల పరిమితి మాత్రమే ఇవ్వబడినది. 1941వ సంవత్సరపు జనాభా లెక్కల సేకరణ రెండవ ప్రపంచ యుద్ధము మధ్యలో చేపట్టినందువలన అనేక తప్పులతో కూడియున్నది అనే అభిప్రాయము దేశవ్యాప్తముగా వ్యాపించింది.

సిక్కు మతస్థుల డిమాండ్ల కారణముగా పశ్చిమ పంజాబులో గల గ్రామములకు చెందిన సిక్కుల జనాభాతో సంబంధం లేకుండా 1947 ఆగష్టు 9న సిక్కుల గురు ద్వారా వున్న గ్రామములు భారత సరిహద్దులలోనికి తీసుకురావాలనే కోరికను రెండు కమిషన్లు తమ నివేదిక ద్వారా సమర్పించిరి. అదే సమయములో సరిహద్దులను నిర్ణయించు కార్యమును స్వాతంత్ర్యమును ప్రకటించిన తరువాత భారతదేశము మరియు పాకిస్థాన్ దేశములు చేపట్టవలెనని మౌంట్‌బాటన్ ప్రభువు తీర్మానించెను. పరిపాలనాపరంగా భారత, పాకిస్థాన్ దేశములకు భూసరిహద్దులతో 1947 ఆగష్టు 14–15 తేదీలలో ఈ ప్రణాళిక అమలుచేయబడినప్పటికీ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొనుచున్న రోజున ఇరు దేశాల ప్రజలకు క్రొత్త పటము గురించి తెలియపరచలేదు.

12th_History_Telugu_Medium_Chapter_8.indd 124 20-04-2022 10:51:12

రాడ్‌క్లిఫ్ ప్రకటన అనేక అవకతవకలతో కూడియుండెను. పశ్చిమ పంజాబు పాకిస్థాన్‌తో కలియును అను తీర్మానమును పంజాబు మాగాణము యొక్క శాసనసభ ఆమోదించెను. పాకిస్థాన్‌తో భూసరిహద్దు గల మాగాణములైన సింధు, బలూచిస్థాన్, వాయువ్య సరిహద్దు మాగాణములు ఈ తీర్మానమును ఆమోదించినవి. అదేవిధముగా బెంగాలు శాసనసభ దాని మాగాణముల యొక్క తూర్పుభాగము పాకిస్థాన్‌లో విలీనమగునని తీర్మానించెను.

1947 ఆగష్టు 9న రాడ్‌క్లిఫ్ సమర్పించిన పథకము ప్రకారము అంతవరకు పంజాబు భాగముగా వున్న 62,000 చదర మైళ్ళ విస్తీర్ణము గల భూభాగము పాకిస్థాన్‌కు ఇవ్వబడినది. ఈ ప్రాంతము యొక్క మొత్తము జనాభా (1941వ సంవత్సరపు జనాభా సేకరణ ప్రకారము) 1.58 కోట్లు. వీరిలో 1.18 కోట్ల మంది పాకిస్థానీయులు. పశ్చిమ పంజాబు జనాభాలో నాల్గవవంతు ముస్లిమేతరులు. రాడ్‌క్లిఫ్ అమలుపరచిన మౌంట్‌బాటన్ పథకము ప్రకారము వారు పాకిస్థాన్‌లో మైనారిటీలుగా వుందురు. అదేవిధముగా భారతదేశములో భాగముగా చేర్చిన తూర్పు పంజాబు 37,000 చదరపు అడుగుల భూవిస్తీర్ణమును, 1.26 కోట్ల జనాభాను కలిగియుండెను. వీరిలో 43.75 లక్షల మంది ముస్లింలు. మరో మాటలో చెప్పాలంటే తూర్పు పంజాబు జనాభాలో మూడవ వంతు ముస్లింలు.

భారతదేశము మరియు పాకిస్థాన్‌లో గల బెంగాలు ప్రాంతములో మతం ఆధారముగా జనాభా క్లిష్టముగా వుండెను. భారతదేశము యొక్క భాగముగా వున్న పశ్చిమ బెంగాలు విస్తీర్ణంలో 28,000 చదరపు మైళ్ళతో 21,20,000 జనాభా కలిగియుండెను. దానిలో 5,30,000 మంది ముస్లింలు. మరో విధంగా చెప్పాలంటే

రాడ్‌క్లిఫ్ తన కార్యచరణకు బయలుదేరినపుడు నిష్పాక్షికంగా ఉన్నాడు, అతనిని దిభజినకు పలిచినపుడు ఈ దేశముపై అవగాహన శూన్యమే, ఇరు వర్గాల అసమానత, మతోన్మాదం మరియు దేవదేవతల ఆరాధనలో వైవిధ్యత నెలకొనెను కార్యసాధనకు లండన్ విధించిన కాలం స్వల్పం. సామరస్యమునకు, సమస్య పరిష్కారమునకు ఇచ్చిన కాలం అల్పం. ఇప్పుడు ఉన్న ఏకైక మార్గం – విభజన గీత గీయుటకు వచ్చిన వారి నుండి కొంచెం జరిగి ఉండడమే ఉచితం. ఆలోచన గల వైశ్రాయ్ యొక్క ఏర్పాట్లును వివరించునదే లేఖ. నలుగురు న్యాయమూర్తులను ఇవ్వగలము, ఇద్దరు ముస్లిం, ఇద్దరు హిందూ సంప్రదించడానికి కానీ అతని నిర్ణయమే అంతిమం – దాని ప్రకారమే భూ సరిహద్దు నిర్ణయం. వారు విడిది చేయుచున్న ఇంటికి రాత్రింబవళ్ళు పోలీసు రక్షణ హంతకులు రాకుండా తోటలలోను, ఇంటిలోను పర్యవేక్షణ అతను లక్షలాది మంది తలరాతను నిర్ణయించు పనికి పూనుకొనెను. అతని వద్ద ఉన్నవి పాతపటాలు, వాస్తవ విరుద్ధ జనాభా సేకరణ కానీ వాటిని తనిఖీ చేయుటకు సమయం లేదు, ప్రాంతాలను పరిశీలించడానికి సమయం లేదు. వాతావరణం చాలా ధాటి పనిచేయుటకు ఆరోగ్యము సహకరించలేదు కాని, ఏడు వారాలలో సరిహద్దులు విభజించిరి. మంచో! చెడో! విభజించిరి భారత ఉపఖండమును ఇక్కడ నుండి ఇంగ్లాండుకు మరుసటి రోజే ఓడలో పయనమైరి. ముగిసిన దావాను మరిచి పోవడమే కదా, మంచి న్యాయవాది వృత్తి ధర్మం. వెళ్ళిన తర్వాత తన స్నేహితులతో చెప్పెను మళ్ళీ భారత్‌కు వెళ్ళిన తనను తుపాకితో కాల్చివేయగలరని –W.H ఆడన్ యొక్క కవిత్వము

12th_History_Telugu_Medium_Chapter_8.indd 125 20-04-2022 10:51:12

పాత బెంగాలు మాగాణము యొక్క భారతదేశ భాగము బెంగాలులోని మొత్తము ముస్లిం జనాభాలో నాల్గవ వంతు (1/4వ భాగము) కలిగియుండెనని చెప్పవచ్చును. సర్‌రాడ్‌క్లిఫ్ కమిషన్ పాత బెంగాలు రాష్ట్రము యొక్క 49,400 చదర మైళ్ళు మరియు 3,91,00,000 జనాభా కలిగిన భూభాగమును పాకిస్థాన్‌కు ఇచ్చినది. 1941వ సంవత్సరపు జనాభా సేకరణ ప్రకారము 2,77,00,000 మంది ముస్లింలు ఉండిరి. మరోవిధంగా చెప్పాలంటే 29% మంది హిందువులు. తూర్పు పాకిస్థాన్ (ఇదే 1971 డిసంబర్‌లో బంగ్లాదేశ్‌గా మారినది) బెంగాలు మాగాణము యొక్క విభజిత తూర్పుభాగము, అస్సాంలో సిల్‌హెట్ జిల్లా, ఆ ప్రాంతములోని కుల్‌నా జిల్లా, చిట్టగాంగ్ కొండ ప్రాంతము కలిపి ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమము సరియైన పద్ధతిలో జరగలేదు. ఉదాహరణకు బెంగాలులో ముస్లిం జనాభా అధికముగా వున్న ముర్షిదాబాద్, మాల్దా, నాడియా జిల్లాలు సర్. రాడ్‌క్లిఫ్ భారతదేశమునకు కేటాయించిన విషయము నుండి తెలుసుకొనవచ్చును.

వలసవాద పాలకులు భారతదేశ పటమును మళ్ళీ చిత్రించి రెండు స్వతంత్ర దేశములను వదిలి వెళ్ళిరి. సరియైన సరిహద్దులను నిర్ణయించి విభజించుకొమ్మని ఆయా ప్రభుత్వాలకే బాధ్యతను అప్పగించిరి. ఇరు దేశములలోను (తూర్పు మరియు పశ్చిమ పాకిస్థాన్‌లో భారతీయులు; పశ్చిమ బెంగాలు, తూర్పు పంజాబు, ఐక్య మాగాణములలో ముస్లింలు) జీవించుచున్న మతపరమైన మైనారిటీలు ఆయా దేశములలోనే మైనారిటీలుగాను, దేశ పౌరులుగాను నివసించవలెను అనే అభిప్రాయము ఆధారముగానే దేశ విభజన చేయబడినది.

విభజన తరువాత భారతదేశములో 42 మిలియన్ల ముస్లింలు, పాకిస్థాన్‌లో 20 మిలియన్ల ముస్లిములు, పాకిస్థాన్‌లో 20 మిలియన్ల ముస్లిమేతరులు (హిందువులు, సింధీలు మరియు సిక్కులు) వుండిరి. హిందు ముస్లిం ఘర్షణలకు మధ్యలో జరిగిన ప్రాణ నష్టము, అధికార బదలాయింపు మనం అనుకొన్నట్లు సులభముగా జరిగేది కాదు అన్నది ఋజువు చేసినది. రాయల్ ఇండియన్ నావిగేషన్ (RIN), INA విచారణల (ముందు పాఠమును చూడండి) సమయములో వున్నటువంటి హిందు–ముస్లిం ఐక్యత ప్రస్తుతము విస్ఫోటనము చెందు అగ్నిపర్వతము వలె మారియుండెను. మత ఘర్షణలు భారతదేశమంతటా సంభవించెను. ముఖ్యముగా, బెంగాలు మరియు పంజాబులో అవి అధికంగా ఉండెను.

ఇరు దేశములు ఉద్భవించిన తర్వాత కూడా విభజింపబడిన రెండు ప్రాంతములలోను నివసించుచున్న మైనారిటీ ప్రజలకు భయము, అభద్రతా భావన కలిగియుండిరి. భారత స్వాతంత్ర్య పోరాటమును ముందుండి నడిపించినవారును, వలసవాద పాలకులను తిరస్కరించిన వారును అయిన గాంధీజీ భారత స్వాతంత్ర్య దినోత్సవమైన 1947 ఆగష్టు 15వ తేదిన విభజన వలన చెలరేగిన హింసలకు తన వ్యతిరేకతను తెలుపు విధంగా న్యూఢిల్లీకి దూరముగా నుండి నిరాహార దీక్ష చేసెను. విభజన వలన ఏర్పడిన భయము రెండు పక్షములలోను వున్న మైనారిటీలను అభద్రతలో వుంచినది.

హింస చెలరేగినపుడు పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించిరి. ఇది రెండు దేశములలోని మైనారిటీలలో వలసపోవు భావనను రేకెత్తించింది. ఆగష్టు 1947 నుండి నవంబర్ 1947 వరకు గల నాలుగు నెలల కాలంలో 4.5 మిలియన్ల ప్రజలు పశ్చిమ పాకిస్థాన్ నుండి భారతదేశమునకు, ముఖ్యముగా తూర్పు పంజాబు నగరము మరియు న్యూఢిల్లీకి వలస వెళ్ళిరి. అదే సమయములో 5.5 మిలియన్ల ముస్లిములు భారతదేశములో తమ ఇళ్ళను వదిలి (తూర్పు పంజాబు, ఐక్య మాగాణము మరియు ఢిల్లీ అను ప్రాంతముల నుండి) పాకిస్థాన్‌కు వలస వెళ్ళిరి. పరిస్థితులు సద్దుమణగిన తర్వాత తమ ప్రాంతములకు తిరిగి పోవచ్చును అని భావించిన ప్రజలు వెనుదిరుగుటకు వీలుకాలేదు. బెంగాలులోని రెండు ప్రాంతములలోను ఈ వలసలు సంభవించెను.

12th_History_Telugu_Medium_Chapter_8.indd 126 20-04-2022 10:51:12

చరిత్రకారుడు జ్ఞానేంద్రపాండే అభిప్రాయము ప్రకారము, 1947-48లో 5 లక్షల ముస్లిమేతర శరణార్థులు (హిందువులు మరియు సిక్కులు) పంజాబు మరియు ఢిల్లీకి వలసపోవుచుండిరి. ఢిల్లీలో నివసించుచున్న వేలకొలది ముస్లింలు వారివారి ఇళ్ళను ఖాళీచేసిరి. అల్లరి మూకల దాడి నుండి తప్పించుకొనుటకు ఎర్రకోట మరియు పురాణకిలాలలో ప్రజలు తలదాచుకొనిరి. శరణార్థుల శిబిరములు ఏర్పాటు చేయబడినను, వాటిలో తగినంత నీరు మరియు ఆరోగ్య వసతులు లేకుండెను.

ఇరు దేశములలోను వలన పోయిన కుటుంబములు వదలివెళ్ళిన ఆస్తులు ఆక్రమణకు గురియైనవి. సరిహద్దులను దాటుటకు నడకదారిన నిలబడిన శరణార్థుల పెద్ద క్యూను కఫిల (kafila) అని పిలిచిరి. నడిచి వెళ్ళిన శరణార్థులు ఇతర మతములకు సంబంధించిన అల్లరిమూకల దాడులకు లక్ష్యమయ్యిరి. పంజాబు నూతన సరిహద్దు యొక్క రెండు వైపుల నడుచుచున్న రైళ్ళల ప్రయాణించినవారు హంతకుల ముఠా యొక్క పగకు బలైనారు. అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 2 లక్షల నుండి 5 లక్షల వరకు వుండవచ్చును అని, 15 మిలియన్ల ప్రజలు వలస వెళ్ళియుండవచ్చునని లెక్కించబడినది.



శరణార్థులు వలస పోవుట

ఏప్రిల్ 1950లో కూడా ఇరు దేశముల రాజకీయ నాయకత్వము సాధారణ పరిస్థితులు తిరిగి రావలెననియు, తమ ఇళ్ళను వదలి వచ్చిన ఇరుపక్షముల వారును వారివారి ప్రాంతములకు తిరిగి వెళ్ళవలెనని ఆశపడిరి. 1950 ఏప్రిల్ 8న నెహ్రూ మరియు లియాకత్ అలీఖాన్ సంతకము చేసిన ఒప్పందము ఇరు ప్రాంచములలోను వున్న మైనారిటీలలో నమ్మకము కలిగించినవి. కాని అనుకొన్నట్లు పరిస్థితులు సుముఖముగా లేవు. ఒప్పందముపై సంతకము చేసినప్పుడే పశ్చిమ పంజాబు నుండి వెళ్ళిన వారిని తూర్పు పంజాబులోను, ఢిల్లీలోను నివసించునట్లు ఆశ్రమము కల్పించి వృత్తి శిక్షణ ఇచ్చుటకు భారత ప్రభుత్వము చర్యలు చేపట్టెను. విభజన సమయంలో అల్లర్ల వలన ఏర్పడిన గాయములు కొన్ని దశాబ్దముల తర్వాత కూడా మానలేదు. అనేక గ్రంథములు విభజన వలన ఏర్పడిన గాయమును గురించి వివరించు సాక్ష్యములుగా నిలిచి వున్నవి.

నెహ్రూ మరియు ఈ దేశము యొక్క ప్రాథమిక చట్టము నిర్మాణములో నిమగ్నమై యున్న రాజ్యాంగ నిర్ణయ సభకు విభజన అనునది పెను సవాలుగా నిలిచినది. పాకిస్థాన్ ఇస్లామిక్ రిపబ్లిక్‌గా (ఇస్లాం గణతంత్రము) తీర్మానము చేసుకొన్న సమయంలో భారతదేశము లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగమును రూపొందించినది.

8.2 రాజ్యాంగ నిర్మాణము



'భారత రాజ్యాంగమును భారతీయులు మాత్రమే రూపొందించవలెను, బ్రిటీష్ పార్లమెంటు కాదు' అను కోరికను భారత జాతీయ కాంగ్రెస్ 1934లో అధికారపూర్వకముగా లేవనెత్తబడెను. వలస ప్రభుత్వము పంపిణీ చేసిన శ్వేతపత్రము (White Paper) నివేదికను కాంగ్రెస్ తిరస్కరించెను. భారతీయులే తమ రాజ్యాంగమును రూపొందించుకొందురు అనే ఉద్దేశమును 1922లోనే గాంధీజీ ముందుకు తెచ్చిరి. స్వరాజ్యము అనునది బ్రిటిష్ పార్లమెంటు భారతీయులకు ఇచ్చు కానుకగా కాకుండా, భారతీయులచే స్వేచ్ఛగా ఎన్నుకోబడిన, భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చు

12th_History_Telugu_Medium_Chapter_8.indd 127 20-04-2022 10:51:14

ప్రతినిధుల నుండి రూపొందించబడవలెను అని గాంధీజీ తెలిపియుండిరి.

భారతప్రభుత్వ చట్టము 1935 ఆధారముగా 1946 ఆగష్టులో మాగాణ శాసన సభలకు ఎన్నికలు జరిగెను. మాగాణ శాసన సభలు కేంద్ర శాసన సభను ఎన్నుకొనుటకు అది ప్రభుత్వ నిర్ణయాక సభగా పనిచేసెను. 1946లో జరిగిన మాగాణ ఎన్నికలలో ఆస్తిహక్కు వున్న వారికి మాత్రమే ఓటు హక్కు అని ఉండెను. వయోజన ఓటు హక్కు అనే సిద్ధాంతము అమలుకు రాకుండెను. ఎన్నికల ఫలితాలు ముస్లిం మెజారిటీ నియోజకవర్గములలో ముస్లిం లీగ్ పార్టీకి, ఇతర ప్రాంతములలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్ధతు వున్నదని ఋజువు చేసెను. ముస్లిం లీగ్ రాజ్యాంగమును ఏర్పాటుచేయు కార్యకలాపములను వదలి ప్రత్యేక దేశ డిమాండును ప్రారంభించినది. కాంగ్రెస్ రాజ్యాంగ ఏర్పాటుకు ముందుకు వెళ్ళెను.

మాగాణ చట్టసభల నుండి ఎన్నుకొనబడిన సభ్యులు రాజ్యాంగ నిర్ణయ సభ కొరకు కాంగ్రెస్ సభ్యులను ఎన్నుకొనిరి. రాజ్యాంగ నిర్ణయ సభలో కాంగ్రెస్ (224 సీట్లు) ఆధిక్యత కనబరిచినను, కమ్యూనిస్టులు మరియు సోషలిస్టులు తక్కువ సంఖ్యలో స్థానము పొందియుండిరి. డా॥ B.R. అంబేద్కర్ బొంబాయి నుండి రాజ్యాంగ సభకు (chairman) కాంగ్రెస్ తరపున ఎన్నికైరి. కాంగ్రెస్ అతనిని రాజ్యాంగ రచనా కమిటీకి చేర్మెన్‌గా నియమించెను. కాంగ్రెస్ నాయకత్వము తమ పార్టీ యొక్క నిపుణులతో సహా ప్రసిద్ధి చెందిన రాజ్యాంగ న్యాయకోవిదులకు కూడా రాజ్యాంగ సభలో స్థానము కల్పించెను.

భారత జాతీయ కాంగ్రెస్ కరాచీ సమావేశములో (మార్చి 1931) తీర్మానించబడిన ప్రాథమిక హక్కులు, తీర్మానములో స్థానము పొందిన 'స్వరాజ్యము' అను పదము యొక్క అర్థము మరియు స్వాతంత్ర్య పోరాటము యొక్క భావన మొదలగు వాటిని ఆధారముగా చేసుకొని భారత రాజ్యాంగ నిర్మాణము జరగవలెననే లక్ష్యముతో కాంగ్రెస్ ఆశించిన విధముగానే రాజ్యాంగ సభ ఏర్పాటు చేయబడినది. దేశ పౌరులకు ప్రాథమిక హక్కులు మరియు ప్రభుత్వ ఆదేశ సూత్రములను (directive principles) విశ్వాసముతో నిర్ధారణ చేయు ఒక పత్రము (document) భారత రాజ్యాంగముగా వుండెను. భారత రాజ్యాంగము భారతదేశమునకు స్వయంప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్‌ను, వయోజన ఓటు హక్కును నిర్ధారణ చేసెను. ఇంకను, భారత రాజ్యాంగము ప్రజా ప్రతినిధులకు చట్టములను చేయుటలో సార్వభౌమాధికారమును కల్పించేటట్లుగానే వ్యవస్థకు స్వాతంత్ర్యమును కూడా కల్పించెను.

రాజ్యాంగ నిర్ణయ సభ యొక్క సభ్యులు ప్రపంచములోని అనేక రాజ్యాంగములలోని అంశములను తెలుసుకొని వాటిని భారత రాజ్యాంగ రచనకు ఉపయోగించుకొనుటలో ఏ విధమైన సంకోచమును ప్రదర్శించలేదు. అదే సమయములో భారత రాజ్యాంగ నిర్మాణము అనునది ఇతర ప్రపంచ దేశముల రాజ్యాంగమును చూసి అట్లే వ్రాయు పని కాదు అను విషయములో స్పష్టత కలిగియుండిరి.

1946, డిసంబర్ 13న జవహర్‌లాల్ నెహ్రూ భారత రాజ్యాంగ లక్ష్యముల తీర్మానమును రాజ్యాంగ సభలో ప్రవేశపెట్టెను. రాజ్యాంగ సభ యొక్క మొదటి సమావేశము 1946 డిసంబర్ 9న జరిగెను. రాజేంద్రప్రసాద్ దీనికి అధ్యక్షుడిగా ఎన్నుకొనబడెను.

నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యముల తీర్మానము (Objectives Resolution) భారతరాజ్యాంగము యొక్క ఆత్మగాను మరియు ప్రవేశిక నందు విషయ సూచికగాను అమరినది. సభచే ఆమోదించబడిన ఈ తీర్మానము యొక్క ప్రాముఖ్యతను భారత రాజ్యాంగము యొక్క ప్రవేశిక (Preamble), ప్రాథమిక హక్కులు, ప్రభుత్వము యొక్క ఆదేశ సూత్రములు మొదలగువాటిని చూసి అర్థము చేసుకొనవచ్చును.



డా॥ రాజేంద్రప్రసాద్

12th_History_Telugu_Medium_Chapter_8.indd 128 20-04-2022 10:51:15

భారత రాజ్యాంగము 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభలో ఆమోదించబడినది.



రాజ్యాంగ సభ సమావేశము

భారత రాజ్యాంగము భారతీయులకు ఒక నూతన అధ్యాయమును రూపొందించుటతో పాటు భారతదేశము గత గొప్పతనాన్ని కూడా కొనసాగించింది. ప్రాథమిక హక్కుల, లక్ష్యముల తీర్మానము యొక్క ఐదవ విభాగము నందు రూపొందించబడినవి. అదే విధంగా భారత జాతీయ కాంగ్రెస్ యొక్క కరాచి సమావేశములోని (పాఠము -5లో చర్చించబడినది) జాబితాలో నమోదు చేయబడిన హక్కులు దానికి ఆధారముగా అమరినవి. భారత రాజ్యాంగ స్ఫూర్తి (The spirit of the Constitution) స్వాతంత్ర్య సమరము యొక్క అనుభవము నుండి పొందినది. అదేవిధముగా రాజ్యాంగము యొక్క న్యాయ భాష లక్ష్యముల తీర్మానము నుండియు, దానికంటే చాలా ముఖ్యముగా ఐక్యరాజ్యసమితి 1948 డిసంబర్ 10న ప్రకటించిన ప్రపంచ మానవ హక్కుల ప్రకటన (UDHR) నుండి స్వీకరించబడినది.

8.3 స్వదేశీ సంస్థానముల విలీనము



సర్దార్ వల్లభాయ్ పటేల్

1949 నవంబరు 26న భారత రాజ్యాంగము క్రొత్తగా ఏర్పాటు చేసుకొన్న దేశము యొక్క ఒక ప్రయోగాత్మక నూతన ఆరంభము మాత్రమే. భారత రాజ్యాంగ సభ ఏర్పాటు చేయబడి స్వతంత్ర భారతదేశమునకు రాజ్యాంగమును రచించు కార్యము ప్రారంభించినపుడే దేశము మరియు దాని నాయకులు క్రొత్త సవాళ్ళను ఎదుర్కొనవలసి వచ్చెను. వాటిలో భారత రాష్ట్రములు లేదా స్వదేశీ సంస్థానములు విలీనము చేయుట ముఖ్యమైనది.

స్వదేశీ సంస్థానములను ఇండియన్ యూనియన్‌లో విలీనము చేయు కార్యక్రమము 1947 ఆగష్టు 15కు ముందే వేగముగా ముగించబడెను. కాశ్మీర్, జునాగడ్, హైదరాబాద్ తప్ప మిగతా సంస్థానములన్నియు "విలీన నిర్ధారణ పత్రము" (Instrument of Accession)లో సంతకము చేసి రక్షణ, విదేశీ వ్యవహారములు మరియు సమాచార ప్రసార శాఖలపై భారతదేశ కేంద్ర ప్రభుత్వ అజమాయిషీని ఆమోదించినవి.

భారతదేశములోని ఏదేని ఒక మాగాణములో స్వదేశీ సంస్థానములను విలీనము చేయు కార్యము సులభతరము చేయబడినవి. డిసంబర్ 1945 మరియు ఏప్రిల్ 1947 మాసములో జరిగిన అఖిల భారత దేశ ప్రజా సమావేశములో (All India States People's Conference) భారత రాజ్యాంగ సభలో చేరుటకు నిరాకరించిన సంస్థానాలు భారత యూనియన్‌కు శత్రువులుగా పరిగణింపబడుదురు అనే తీర్మాన ప్రకటన అనేక స్వదేశీ సంస్థానములు"విలీన నిర్ధారణ పత్రము"లో సంతకము చేసి భారతదేశములో విలీనమగునట్లు నిర్బంధము చేసినది. ఇంకను భారత్ యూనియన్‌లో విలీనమగు రాజులకు ఉదారముగా రాజభవనములు ఇవ్వబడెను. (privy purse to the princes). స్వదేశీ సంస్థానములను భారతదేశములో త్వరగా విలీనము చేయు కార్యమును అప్పటి మధ్యంతర కేబినెట్‌లోని హోంమంత్రిగా మరియు రాష్ట్రముల నిర్వహణ మంత్రిగా వున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థవంతముగా పూర్తిచేసెను. స్వదేశీ ప్రభుత్వములను భారత యూనియన్‌లో విలీనము చేయుటకు ఒత్తిడి తీసుకురావడంలో "ప్రజా

12th_History_Telugu_Medium_Chapter_8.indd 129 20-04-2022 10:51:15

ఉద్యమము" (People's Movements) ముఖ్యపాత్ర పోషించెను.

స్వదేశీ సంస్థానముల విలీనములో ముఖ్యపాత్ర పోషించిన పోరాటములలో మూడింటిని ముఖ్యమైనవిగా గుర్తించవచ్చును. తిరువాంకూర్ నందు బాధ్యత గల ప్రభుత్వము (Responsible Government)ను కోరి ఆ మాగాణా యొక్క దివాను అయిన C.P. రామస్వామిని ఎదిరించి చేపట్టిన పున్నప్రా–వయలార్ ఆయుధ పోరాటము ముఖ్యమైనది. ప్రజామండల్ మరియు ఒడిశాలో జరిగిన గిరిజన ఆందోళనలు (నీలగిరి, డెన్‌కనాల్ మరియు తల్చర్) భారతదేశములో జరిగిన రెండవ ముఖ్యమైన స్వదేశీ సంస్థానముల వ్యతిరేక పోరాటము. మైసూరు మహారాజుకు వ్యతిరేకముగా భారత జాతీయ కాంగ్రెస్ నడిపిన పోరాటములు భారత స్వదేశీ సంస్థానముల విలీనములో ముఖ్యపాత్ర పోషించెను.

విలీన నిర్ధారణ పత్రము (Instrument of Accession): ఇది భారత ప్రభుత్వ చట్టములో రూపొందించబడిన ఒక చట్టబద్ధమైన పత్రము. ఈ పత్రమే విభజన సమయములో భారత స్వదేశీ రాజులు భారతదేశము లేదా పాకిస్థాన్‌లలో ఏదేని ఒక దేశముతో విలీనమగుటకు ఒప్పందముగా ఉపయోగించబడినది.


హైదరాబాద్ నిజాం

హైదరాబాద్ నిజాం భారతదేశ పరిపాలనలో చేరుటకు నిరాకరించి, అతడు హైదరాబాద్‌ను స్వతంత్ర రాష్ట్రముగా ప్రకటించెను. జునాగఢ్ రాజు ప్రజల అభీష్టానికి విరుద్ధంగా పాకిస్థాన్‌లో విలీనమగుటకు కోరుకొనెను. అదేవిధముగా కాశ్మీర్ యొక్క హిందూ రాజైన మహారాజా హరిసింగ్ కాశ్మీర్‌ను స్వతంత్ర రాష్ట్రముగా ప్రకటించినపుడు ఆ రాష్ట్ర ప్రజలు నేషనల్ కాన్ఫరెన్స్ నాయకత్వములో 'కాశ్మీర్‌ను వదిలి వెళ్ళండి (Quit Kashmir)' అనే పోరాటమును రాజుకు వ్యతిరేకముగా చేపట్టిరి. కాశ్మీరులోను ఇతర స్వదేశీ సంస్థానములలోను ఉద్భవించిన ఉద్యమములు భూస్వామ్య పద్ధతి మరియు అక్కడ వున్న సామాజిక సంబంధములకు వ్యతిరేకముగా ఉండెను.

హైదరాహాద్ నిజాము స్వాతంత్ర్య ప్రకటన చేసిన 48 గంటలలోపే భారతదేశము అక్కడ పోలీసు చర్యలు (police action) చేపట్టెను. హైదరాబాద్ నిజాము మరియు అతని సైన్యమైన రజాకార్ల మీద తమ కోపమును ప్రదర్శించి తెలంగాణ ప్రజాఉద్యమమును (Telengana people's movement) కమ్యూనిస్టులు తమ మార్గదర్శకత్వములో నడిపిరి. దీని కారణముగా హైదరాబాద్ మీద పోలీసు చర్యలు చేపట్టుటకు చట్టపూర్వకమైన కారణము లభించినదని చెప్పవచ్చును.

1946 నుండియే పటేల్ కాశ్మీరు మహారాజుతో చర్చలు జరుపుచున్నను, కాశ్మీర్ రాజు హరిసింగ్ భారతదేశములో విలీనమగుటను తిరస్కరించెను. అయినను, భారతదేశము స్వాతంత్ర్యమును పొందిన కొన్ని నెలల తర్వాత (అక్టోబరు 1947) పాకిస్థానీయులు కొంతమంది కాశ్మీరుపై దాడి చేసినపుడు మహారాజు హరిసింగ్ దానిని ఎదుర్కొనుటకు సాధ్యము కాలేదు. కాశ్మీరు ప్రభుత్వమునకు సహాయపడుటకు, భారత సైన్యమును పంపుపటకు కాశ్మీరు రాజు విలీన నిర్ధారణ పత్రములో సంతకము చేయవలెననే నిబంధనను పటేల్ ముందుకు తెచ్చెను. దీని ఫలితంగా కాశ్మీర్ స్వతంత్ర భారతదేశములో భాగమయ్యెను. ఈ సంఘటన సమయములో నాయకులు కాశ్మీర్ ప్రజలకు చేసిన వాగ్దానాలు, కాశ్మీర్ ప్రజల మీద గల శ్రద్ధ రాజ్యాంగ సభ జమ్ముకాశ్మీర్‌కు భారతదేశము


మహారాజు హరి సింగ్

12th_History_Telugu_Medium_Chapter_8.indd 130 20-04-2022 10:51:15

యొక్క రాజ్యాంగములోని ఆర్టికల్ 370 ప్రకారము స్వయంప్రతిపత్తిని ఒసగుటకు కారణమయ్యెను.

8.4 భాషా ప్రయుక్త రాష్ట్రముల పునర్వవ్యవస్థీకరణ

స్వాతంత్ర్యానంతర భారతదేశ నిర్మాణములో ముఖ్యమైన ఒక అంశము భాషా ప్రయుక్త రాష్ట్రముల పునర్వవ్యవస్థీకరణ . వలసవాద పాలకులు భారత ఉపఖండమును పరిపాలనా విభాగాలుగా అంటే భారత భూభాగమును భాష, సంస్కృతులు ఆధారముగా కాకుండా, పాలనా సౌలభ్యం కోసం మాత్రమే విభజింపబడిన మాగాణములుగా వదిలి వెళ్ళిరి. స్వాతంత్ర్యము మరియు రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య భావము ప్రజలను సార్వభౌమము గల వారిగాను, భారతదేశమును కేవలము పరిపాలనా పరంగా కాకుండా విభిన్న సంస్కృతులతో కూడిన దేశముగాను, సమాఖ్య ప్రభుత్వ ప్రాతిపదికన విభజించవలెనను విషయమును బలపరచుచున్నది.

భాషా ప్రాతిపదికన రాష్ట్రముల పునర్వవ్యవస్థీకరణ భారత రాజ్యాంగ నిర్ణయ సభ నందు 1947 మరియు 1949వ సంవత్సరముల మధ్య లేవనెత్తబడి చర్చించబడినది. కాని రాజ్యాంగ నిర్ణయ సభ (Constituent Assembly) దీని గురించిన చర్చను రెండు కారణముల వలన కొంతకాలము మరుగున పెట్టదలిచెను. మొదటిది భాషా ప్రాతిపదికన రాష్ట్రముల పునర్వవ్యవస్థీకరణ ఒక పెద్ద కార్యక్రమము, రెండవది భారతదేశ విభజన, దాని పర్యవసానంగా అల్లర్లు జరుగుచున్న సమయములో కుల ప్రాతిపదికన రాష్ట్రముల గురించి చర్చ అనేక సమస్యలు సృష్టించును.

భారతరాజ్యాంగము అమలులోనికి వచ్చిన తర్వాత భాషల ప్రాతిపదికన రాష్ట్రముల ఏర్పాటు అంచెలంచెలుగా ఆచరణలోనికి వచ్చినది. 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుతో ప్రారంభమై 1966లో పంజాబు రాష్ట్రమును పంజాబి భాష మాట్లాడు పంజాబ్ రాష్ట్రము మరియు దానినుండి విభజింపబడిన హర్యానా మరియు హిమాచల్‌ప్రదేశ్ అను మూడు రాష్ట్రములుగా విభజించుటలో సఫలమయ్యెను.

1920వ సంవత్సరము నుండియే భారత స్వాతంత్ర్య ఉద్యమములో భాషా ప్రాతిపదికన రాష్ట్రముల ఏర్పాటు చేయాలనే కోరిక ఒక భాగమైయుండెను. భారత జాతీయ కాంగ్రెస్ (1920వ సంవత్సరము) నాగ్‌పూర్‌లో జరిగిన సమావేశములో భాష ప్రాతిపదికన మాగాణ కాంగ్రెస్ కమిటీలను (Provincial Congress Committees) ఏర్పాటు చేయుట ద్వారా భాషలు జాతీయ గుర్తింపు సాధించబడును అని నివేదించడమైనది.

1928లో వెలువడిన నెహ్రూ కమిటీ నివేదిక యొక్క విభాగము 86లో ఈ క్రింది విధంగా వివరముగా పేర్కొనబడినది. "ఆర్థిక మరియు పరిపాలనా కారణములకు లోబడి మెజారిటీ ప్రజలు నివసించు ప్రాంతము ప్రాతిపదికన రాష్ట్రములను భాషాపరముగా పునర్నిర్మాణము చేయు కోరికను నెరవేర్చవలెను."

1945వ సంవత్సరము రాష్ట్ర మరియు కేంద్ర శాసనసభలకు జరిగిన ఎన్నికల సమయములో భారత జాతీయ కాంగ్రెస్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో భాషా ప్రయుక్త రాష్ట్రముల గురించిన అభిప్రాయము స్పష్టముగా పేర్కొనబడియుండెను. ఇది భారతదేశములో నివసించు ప్రతి సమూహము యొక్క స్వాతంత్ర్యమునకు తోడ్పడుటతోపాటు, ఆ సమూహముల వ్యక్తిగత జీవితము, సంస్కృతి వంటి వాటిని మెరుగుపరుచుటకు, దేశము లోపల భాష మరియు సంస్కృతుల ఆధారముగా రాష్ట్రముల ఏర్పాటుకు సాయము చేయును" అని పేర్కొనబడినది.

భారత రాజ్యాంగ నిర్ణయ సభకు జరిగిన ఎన్నికలు ముగిసిన ఒక నెల తర్వాత, 1946 ఆగష్టు 31న పట్టాభి సీతారామయ్య ఆంధ్ర రాష్ట్రము కావలెనను కోరికను రాజ్యాంగ నిర్ణయ సభ ముందు వుంచిరి. "ఈ సంపూర్ణ సమస్యను ప్రధమ సమస్యగాను, ముఖ్యమైన సమస్యగాను స్వీకరించి రాజ్యాంగ నిర్ణయ సభ పరిష్కారము చూపవలెను" అని అతడు పేర్కొనెను. ఇంకను 1946, డిసంబర్ 8న ఒక

12th_History_Telugu_Medium_Chapter_8.indd 131 20-04-2022 10:51:15



12th_History_Telugu_Medium_Chapter_8.indd 132 20-04-2022 10:51:15

సమావేశమునకు అతడు అధ్యక్షత వహించినపుడు ఆమోదించిన తీర్మానములో భాషా ప్రాతిపదికన రాష్ట్రముల పునర్నిర్మాణము చేయు సిద్ధాంతమును రాజ్యాంగ నిర్ణయ సభ అంగీకరించవలెనని డిమాండు చేసెను. భారత ప్రభుత్వము యొక్క ఒక కమ్యూనిటీ, నూతన రాజ్యాంగములో సింధు, ఒరిస్సా (ఒడిశా) మాగాణముల వలె ఆంధ్రప్రదేశ్ కూడా ఒక ప్రత్యేక యూనిట్‌గా పేర్కొనబడును అని తెలుపుటయే కాక భారత ప్రభుత్వ చట్టము 1935లోను ఆ విధముగానే స్థానము పొందినది.

కాని, రాజ్యాంగ రచనా కమిటీ ఆంధ్రా కొరకు భౌగోళిక మాగాణ సరిహద్దులు నిర్ణయించు వరకు ఒక ప్రత్యేక యూనిట్‌గా పేర్కొనుటకు వీలుకాదు అని అభిప్రాయపడెను. కాబట్టి 1948, జూన్ 17న రాజ్యాంగ నిర్ణయ సభ యొక్క అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ముగ్గురు సభ్యుల కమిషన్ ఒకదానిని ఏర్పాటుచేసెను. భాషా ప్రయుక్త మాగాణముల కమిషన్ (Linguistic Provinces Commission) అని పిలువబడిన అది నూతన భాషా ప్రయుక్త రాష్ట్రములుగా ఆంధ్ర, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రముల ఏర్పాటు గురించి పరిశోధన చేసినది. 1948 డిసంబర్ 10న ఈ కమిషన్‌చే సమర్పించబడిన నివేదిక భాషా ప్రయుక్త మాగాణముల పునర్నిర్మాణము అను ఆలోచనకు వ్యతిరేకమైన కారణముల జాబితాను తయారుచేసెను. ప్రతిపాదించబడిన నాలుగు రాష్ట్రములు ఆంధ్ర, కేరళ, కర్ణాటక, మహారాష్ట్రలను ఏర్పాటుచేయుటకు వ్యతిరేకముగా ఆ కమిషన్ తన అభిప్రాయమును తెలిపెను.

అయినను, భాషా ప్రయుక్త రాష్ట్రముల కోరిక ఆగలేదు. జైపూర్ సమావేశములో పట్టాభి సీతారామయ్య కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నుకొనబడిన తర్వాత ఈ కోరిక ఇంకను ప్రాధాన్యత కలిగినదిగా మారినది. దాని కారణముగా భాషా ప్రయుక్త రాష్ట్రముల కోరికను అధ్యయనము చేయుటకు జవహర్‌లాల్‌నెహ్రూ, వల్లభాయ్‌పటేల్ మరియు పట్టాభి సీతారామయ్య ముగ్గురితో కూడిన JVP కమిటీ నియమించబడినది.


పట్టాభి సీతారామయ్య

JVP కమిటీ తన నివేదికను 1949, ఏప్రిల్ 1న సమర్పించినది. దురదృష్టవశాత్తు ఈ కమిటీ కూడా భాషాప్రయుక్త రాష్ట్రముల కమిషన్ యొక్క నిర్ణయముననే బలపరిచినది. ఈ కమిటీ భాషాప్రయుక్త రాష్ట్రముల "సంకుచిత ప్రాంతీయ వాదము"ను (narrow provincialism) బలపరచుచున్నదనియు, అది దేశ అభివృద్ధికి ఒక బెదిరింపు (menace) గా మారును అని తెలిపినది. (JVP) కమిటీ భాష అనునది ఐక్యతా శక్తిని కలిగినదేకాక విభజించు శక్తిని కూడా కలిగినది" అని పేర్కొనెను. "దేశములో అనుకూలమైన పరిస్థితులు నెలకొన్నప్పుడు, ప్రజల భావములు ప్రశాంతతను పొందినపుడు, సరిహద్దులను సర్దుబాటు చేసి నూతన మాగాణములను రూపొందించవచ్చును అనియు, ఆవిధముగా రూపొందించుట సులభముగాను, అందరి ఆకాంక్షలను నెరవేర్చునదిగాను అమరును" అని నొక్కి చెప్పినది.

(JVP) కమిటీ తన నివేదిక యొక్క ముగింపు పేరాలో భాషా ప్రయుక్త రాష్ట్రముల పునఃనిర్మాణమునకు ఇది తగిన సమయము కాదని తెలిపినది. మరోవిధంగా చెప్పాలంటే, భాషాప్రయుక్త రాష్ట్రముల పునర్నిర్మాణమునకు, అభిప్రాయ సేకరణ కార్యక్రమము వాయిదా పడినది. అదే సమయములో భవిష్యత్తులో రాష్ట్రముల మధ్య సరిహద్దులను పునర్వ్యవస్థీకరించుటకు, ఉనికిలో ఉన్న రాష్ట్రముల నుండి క్రొత్త రాష్ట్రములను ఏర్పాటు చేయుటకు నిబంధనలను తెలిపినది.

భారత రాజ్యాంగమును రచించినవారు రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ, భాషల ఆధారముగానే జరగవలెనని తెలపకుండా, వేరే కారణముల ఆధారముగా కూడా జరుపవచ్చుననే అభిప్రాయమును వ్యక్తీకరించిరి.

12th_History_Telugu_Medium_Chapter_8.indd 133 20-04-2022 10:51:15



పొట్టిశ్రీరాములు

మొదటి సాధారణ ఎన్నికలు ముగిసిన తర్వాత, మరలా భాషా ప్రయుక్త రాష్ట్రముల ఆలోచన తెరపైకి వచ్చినది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర డిమాండ్‌తో 1952 అక్టోబర్ 19న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన పొట్టిశ్రీరాములు 1952 డిసంబర్ 15 రాత్రి మరణించిరి.

భారత రాజ్యాంగము యొక్క ఆర్టికల్ - 3లో క్రింది విధంగా పేర్కొనబడినది.

పార్లమెంటు చట్టము ద్వారా క్రింది చర్యలను చేపట్టవచ్చును.

అ) ఒక రాష్ట్రము నుండి ప్రాంతమును విభజించో లేదా రెండు అంతకంటే ఎక్కువ రాష్ట్రములను లేదా రాష్ట్రముల భూభాగములను ఏకముచేసో లేదా ఏదేని భూభాగమును ఒక రాష్ట్ర భూభాగముతో ఏకము చేసో క్రొత్త రాష్ట్రమును ఏర్పాటు చేయవచ్చును.

ఆ) ఏ రాష్ట్రము యొక్క విస్తీర్ణమునైనను పెంచవచ్చును.

ఇ) ఏ రాష్ట్రము యొక్క విస్తీర్ణమునైనను తగ్గించవచ్చును.

ఈ) ఏ రాష్ట్ర సరిహద్దులనైనను మార్చవచ్చును.

దీని కారణముగా ఫజ్లీ ఆలీ అధ్యక్షుడుగాను, K.M. పణిక్కర్ మరియు H.N. కున్జురో సభ్యులుగాను గల రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ కమిషన్ (States Reorganisation Commission) ఏర్పాటు చేయబడినది. ఈ కమిషన్ తన నివేదికను 1955 అక్టోబర్‌లో సమర్పించినది. ఈ కమిషన్ క్రింద తెలిపిన రాష్ట్రములు కలిపి ఏర్పరడియున్నదే ఇండియన్ యూనియన్ అని సిఫార్సు చేసినది. మద్రాసు, కేరళ, కర్ణాటక, హైదరాబాద్, ఆంధ్ర, బొంబాయి, విదర్భ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, పంజాబు, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాలు, అస్సాం, ఒరిస్సా (ఒడిశా), జమ్ముకాశ్మీర్. మరోమాటలో చెప్పాలంటే కమిషన్ యొక్క ప్రతిపాదనలు పరిపాలనా సౌలభ్యము మరియు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోరిక మధ్య రాజీని కుదుర్చు చర్యగా ఉండినది.

నెహ్రూ పాలనలో భాషా ప్రయుక్త రాష్ట్రముల పునర్నిర్మాణ భావమునకు కట్టుబడి రాష్ట్రముల పునర్వ్యవస్థీకరణ చట్టము 1956లో అమలుచేయబడి ఆచరణలోనికి తీసుకురాబడినది. హైదరాబాద్‌తో కూడిన ఆంధ్రప్రదేశ్ అవతరించినది. తిరువాంకూర్ – కొచ్చిన్ రాష్ట్రము మరియు మద్రాసు రాష్ట్రము యొక్క మలబార్ జిల్లా మొదలగు ప్రాంతములు చేరి కేరళ అవతరించినది. మైసూర్ రాష్ట్రము మరియు బొంబాయి, మదరాసు రాష్ట్రముల విభాగములతో కూడిన కర్ణాటక అవతరించినది. వీటన్నింటిలో భాషా ప్రాతిపదికయే ప్రధాన సూత్రముగా వుండెను.

గుజరాతీ భాష మాట్లాడు ప్రజల కోరికను నెరవేర్చు విధముగా 1960 మేలో మహారాష్ట్ర నుండి గుజరాత్ రాష్ట్రము అవతరించినది. పంజాబ్ సభచే డిమాండ్ చేయబడిన పంజాబు రాష్ట్ర కోరికను 1966 వరకు ప్రత్యేకవాదముగా పరిగణింపబడినను, 1966లో పంజాబు మాగాణము పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్ అను మూడు రాష్ట్రములుగా విభజింపబడినది. దీని ద్వారా 1920లో భారత జాతీయ కాంగ్రెస్‌చే ప్రారంభింపబడిన భాషాప్రయుక్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ముగింపునకు వచ్చినది.

8.5 భారతదేశ విదేశాంగ విభాగము (Indian Foreign Policy)

స్వతంత్ర భారతదేశము యొక్క విదేశాంగ విధానము కొరకు ప్రాథమిక సిద్ధాంతము భారతదేశమునకు స్వాతంత్ర్యము వచ్చుటకు కనీసము 30 సంవత్సరముల ముందే రూపొందించబడినవి అని చెప్పవచ్చును. ఈ సిద్ధాంతము స్వాతంత్ర్య పోరాట సమయములోనే క్రమక్రమముగా అభివృద్ధి చెందినది. వలసవాదము ఏ రూపములో వచ్చినను, దానిని ఎదుర్కొనుటకు ఈ సిద్ధాంతము పునాదులు వేసినది. భారతదేశ విదేశాంగ విధానము యొక్క శిల్పి జవహర్‌లాల్‌నెహ్రూ.

12th_History_Telugu_Medium_Chapter_8.indd 134 20-04-2022 10:51:15

భారత విదేశాంగ విధానము యొక్క ప్రాథమిక సిద్ధాంతము ఈ విధముగా నున్నవి. వలసవాదమును వ్యతిరేకించుట, సామ్రాజ్యోద్యమమును వ్యతిరేకించుట, జాతి వివక్షను వ్యతిరేకించుట, కులవాదమును వ్యతిరేకించుట, అగ్రరాజ్యములతో అలీన విధానము, ఆఫ్రికా– ఆసియా ఐక్యత, ఇతర దేశములపై దురాక్రమణ చేయకుండుట, ఇతర దేశముల అంతరంగిక విషయములలో జోక్యము చేయకుండుట, ఒక దేశము మరొక దేశము యొక్క సార్వభౌమత్వమును మరియు భూసరిహద్దులను గౌరవించుట, ప్రపంచ దేశముల మధ్య శాంతిభద్రతలను ప్రోత్సహించుట, దేశముల మధ్య శాంతిని పెంపొందించుట, న్యాయము కొరకు దేశములను సమానముగా సానుభూతితో కాపాడుట.

రెండవ ప్రపంచ యుద్ధము తర్వాత అమెరికా (USA) మరియు సోవియట్ యూనియన్ (USSR) అను రెండు అగ్ర రాజ్యముల మధ్య ఏర్పడిన ప్రచ్ఛన్న యుద్ధము కారణముగా, భారత విదేశాంగ విధానమునకు ఏర్పడిన సమస్యకు భారతదేశ అలీన విధానము పరిష్కారము చూపినది.

అలీన విధానము (non-alignment) యొక్క వివరములను చూచుటకు ముందు, స్వాతంత్ర్యానంతరము భారతదేశమునకు చైనాతో గల సంబంధమును గురించి చూచెదము. భారతదేశము స్వాతంత్ర్యమును పొందిన రెండు సంవత్సరముల తర్వాత 1949లో చైనా జపాన్ యొక్క వలసవాద విస్తరణ నుండి స్వేచ్ఛను పొందినది. భారతదేశము చైనాతో ఎక్కువ సరిహద్దును కలిగియున్నందువలన నెహ్రూ చైనాతో స్నేహ సంబంధములకు అధిక ప్రాముఖ్యతను ఇచ్చెను.

చైనీయుల గణతంత్రము (People's Republic of China) 1950 జనవరి 1వ తేదిన మొట్టమొదటిదిగా గుర్తించినది బారతదేశము. వలసవాద శక్తుల నుండి పొందిన దుఃఖము, దాని పర్యవసానములైన పేదరికము మరియు వెనుకబాటుతనము వంటి అనుభవముల కారణముగా భారతదేశము మరియు చైనా చేతులు కలిపి ప్రపంచములో ఆసియా ఉన్నత స్థానమును పొందునట్లు చేయుటకు వీలగును అని నెహ్రూ అభిప్రాయపడెను. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో కమ్యూనిస్ట్ చైనాను ఒక సభ్యదేశంగా చేర్చుకొనవలెనని నెహ్రూ ఒత్తిడి తెచ్చెను. కానీ, 1950లో చైనా టిబెట్‌ను ఆక్రమించినపుడు భారతదేశము దిగ్భ్రాంతికి లోనయ్యినది. భారతదేశము యొక్క నమ్మకమునకు అనుగుణముగా చైనా నడుచుకోలేదు అని ఇండియా అభిప్రాయపడెను. 1954లో ఇండియా మరియు చైనాల మధ్య సంతకము చేయబడిన ఒప్పందము చైనాకు టిబెట్ మీద వున్న హక్కును అంగీకరించినది. దానితో భారత్ చైనా సంబంధముల కొరకు పంచశీల సిద్ధాంతములు రూపొందించబడినవి.

పంచశీల సిద్ధాంతములు

1. ఇరు దేశములు ఒకదానితోనొకటి వాటి యొక్క భూసరిహద్దులు మరియు సార్వభౌమత్వమును గౌరవించి నడుచుకొనవలెను.
2. ఇరు దేశములు ఒకదానినొకటి ఆక్రమించకుండా వుండవలెను.
3. ఒక దేశము మరొక దేశము యొక్క అంతరంగిక వ్యవహారములలో జోక్యము చేసుకోరాదు.
4. ఇరు దేశముల మధ్య సమానత్వము మరియు పరస్పర సహకారము
5. శాంతియుత సహజీవనము.

1955 ఏప్రిల్‌లో జరిగిన బాండుంగ్ సమావేశములో చైనాకు, దాని అధ్యక్షుడైన చౌ–ఎన్–లైకు ప్రాధాన్యత ఇచ్చుటకు నెహ్రూ తీవ్ర ప్రయత్నములు చేసెను. కానీ, 1959లో చైనా ప్రభుత్వము బౌద్ధుల తిరుగుబాటును అణచివేయుట వలన బౌద్ధుల నాయకుడైన దలైలామా వేలకొలది శరణార్థులతో టిబెట్ నుండి పారిపోయి భారతదేశములో ఆశ్రయము పొందెను. భారతదేశము దలైలామాకు ఆశ్రయమును ఇచ్చుట వలన అది చైనాకు కోపమును తెప్పించినది. దాని తర్వాత, 1959 అక్టోబరులో లడఖ్‌లో వున్న కొంగ్‌కా కనుమలో కాపలా వున్న భారత సైన్యము మీద చైనా దాడి చేసెను. దీనిలో 5మంది భారతీయ పోలీసులు ప్రాణములు కోల్పోయిరి,

12th_History_Telugu_Medium_Chapter_8.indd 135 20-04-2022 10:51:15

12 డజన్ మందిని ఖైదీలుగా బంధించిరి తీసుకెళ్ళిరి. నెహ్రూరూ చౌ-యెన్-లై తో సహా వివిధ దశలలో చర్చలు జరిపిననూ భారత్-చైనా సంబంధములలో తగినంత పురోగతి కనిపించలేదు.



నెహ్రూ మరియు చౌ-ఎన్-లై

1962లో ఇండో-చైనా యుద్ధము సంభవించెను. 1962, సెప్టెంబర్ 8న చైనా దళములు తగ్లా పర్వత ప్రాంతములో భారతీయ దళాల్లపై దాడి చేసిరి. దీని పర్యవసానముగా ఇండియా చైనాతో కలిపి ఆసియా కూటమిని రూపొందించు కల చెదిరిపోయెను. దీని వలన భారతదేశము యొక్క ఆత్మవిశ్వాసమునకు ఏర్పడిన కళంకము, బంగ్లాదేశ యుద్ధములో చైనా మరియు అమెరికా సహకారముతో యుద్ధము చేసిన పాకిస్థాన్‌ను ఓడించిన తర్వాతనే తుడిచివేయబడి. భారతదేశము యొక్క ఆత్మగౌరవము నిలుపబడినది.

ప్రపంచములో భారతదేశము యొక్క పాత్ర, భారత్ – చైనా సంబంధములు మరియు పంచశీల సిద్ధాంతముతో మాత్రమే పరిమితము కాలేదు. అగ్ర రాజ్యములతో కూటమి కాకుండా "అలీన విధానము"ను పాటించుటకు బాండుంగ్ సమావేశము తోడ్పడెను.

1947 మార్చిలో నెహ్రూ ఏర్పాటు చేసిన ఆసియా సంబంధముల సమావేశము (Asian Relations Conference) లో 20 కంటే ఎక్కువ దేశములు పాల్గొనెను. ఆసియా దేశముల స్వాతంత్ర్యము మరియు ప్రపంచములో ఆసియా యొక్క స్థానమును తెలుపుటయే ఆ సమావేశము యొక్క ప్రధాన ఉద్ధేశము. ఈ విధమైన సమావేశము మళ్ళీ ఒకసారి డిశంబర్ 1948లో ఇండోనేషియాలో తిరిగి వలసవాదము ఏర్పరచుటకు ఆశించిన డచ్చివారికి జవాబు చెప్పు విధంగా ఉండెను.

వలసవాదమును తొలగించు ప్రయత్నములు 1954లో కొలంబోలో జరిగిన ఆసియా నాయకుల సమావేశము (Asianleaders' conference)లో మరింత ముందుకు తీసుకురాబడినది. ఈ ప్రయత్నముల ఫలితముగానే 1955లో ఇండోనేషియా దేశము యొక్క బాండుంగ్ నగరములో ఆఫ్రికా, ఆసియా దేశముల సమావేశము (Afro-Asian Conference) జరుపబడెను. బాండుంగ్ సమావేశము తర్వాత బెల్‌గ్రేడ్ నగరములో ఈ దేశములు కలిసి "అలీన విధానము" ఆవిర్భావమునకు పునాది వేసెను.



బాండుంగ్ సమావేశము

స్వతంత్ర భారతదేశము యొక్క విదేశాంగ విధానమునకు రూపశిల్పి అయిన జవహర్‌లాల్‌నెహ్రూ, ఈజిప్టు అధిపతి నాజర్ మరియు యుగోస్లావియా నుండి టిటోతో కలిసి 1961లో అణు నిరాయుధీకరణ మరియు శాంతి కొరకు పిలుపునిచ్చెను. అలీన విధానము యొక్క ముఖ్యత్వము మరియు ప్రపంచమునకు దాని అవసరమును గురించి నెహ్రూ క్రింది విధముగా పేర్కొనెను.

"ఫాసిజమ్, వలసవాదము (colonialism), జాతివాదము (racialism) లేదా అణుబాంబు, ఆక్రమణ మరియు అణచివేత వంటి అన్ని దుష్టశక్తులకు సంబంధించినంతవరకు మనము ఇంకను దృఢముగాను, నిస్సందేహముగాను వాటిని ఎదిరించి నిలబడియున్నాము. ప్రచ్ఛన్న యుద్ధము

12th_History_Telugu_Medium_Chapter_8.indd 136 20-04-2022 10:51:16

మరియు దానికి సంబంధించిన సైనిక ఒప్పందముల నుండి మాత్రమే మనము వైదొలగియున్నాము. ఆసియా మరియు ఆఫ్రికాల యొక్క నూతన దేశములను తమ ప్రచ్ఛన్న యుద్ధ (cold war) యంత్రముల లోపల బంధించి నెట్టివేయు ప్రయత్నములను వ్యతిరేకించుచున్నాము. లేనిచో ప్రపంచానికో లేదా మనకో కీడు చేయు ఎటువంటి అభివృద్ధినైనను మనము ఆ సందర్భమును ఉపయోగించుకొందుము.

బాండుంగ్ ప్రకటన (Bandung Declaration)

ప్రపంచ శాంతి మరియు సహకారమును ప్రోత్సహించుటకు "ఐక్యరాజ్యసమితి శాసనము" (United Nations Charter) యొక్క 10 అంశముల ప్రకటన ఏకగ్రీవముగా ఆమోదింపబడినది.

1. ప్రాథమిక మానవ హక్కులు మరియు ఐక్యరాజ్యసమితి శాసనము యొక్క సిద్ధాంతములు మరియు ఉద్దేశములను గౌరవించుట.
2. అన్ని దేశముల సార్వభౌమత్వము మరియు ప్రాంతీయ సమైక్యతను గౌరవించుట.
3. అన్ని జాతుల సమానత్వమును, అన్ని చిన్న మరియు పెద్ద దేశముల సమానత్వమును గుర్తించుట.
4. ఇతర దేశముల అంతరంగిక వ్యవహారములలో జోక్యము చేసుకొనకుండుట.
5. ప్రతి యొక్క దేశము తననుతాను కాపాడుకొను హక్కును కలిగియుండును. ఒంటరిగానో లేదా సమిష్టిగానో, ఐక్యరాజ్యసమితి శాసనమునకు అనుగుణముగా తననుతాను రక్షించుకొనవచ్చును.
6. (అ) అగ్రరాజ్యములకు సంబంధించి ఎటువంటి ప్రత్యేక ఆకాంక్షలను నెరవేర్చుటకు సమిష్టి రక్షణ ఏర్పాట్లను ఉపయోగించకుండా దూరముగా నుండుట.
   ఆ) ఏ దేశము ఇతర దేశముల మీద ఒత్తిడిని తీసుకురాకుండుట.
7. ఆక్రమణలు లేదా ఆక్రమణ బెదిరింపులు లేదా ఏ ఒక్క దేశము యొక్క ప్రాంతీయ సమైక్యత లేదా రాజకీయ స్వాతంత్ర్యమునకు వ్యతిరేకమైన చర్యలలో పాల్గొనకుండా వుండుట.
8. ఐక్యరాజ్యసమితి యొక్క శాసనమునకు లోబడి అన్ని అంతర్జాతీయ వివాదములకు చర్చల ద్వారాను, సామరస్యముగాను, మధ్యవర్తిత్వం లేదా న్యాయస్థానమువంటి శాంతియుత విధానముల ద్వారా పరిష్కరించుకొనవలెను.
9. పరస్పర ఆసక్తులు మరియు పరస్పర సహకారమును ప్రోత్సహించుట.
10. నీతి మరియు అంతర్జాతీయ బాధ్యతలను గౌరవించుట.

పాఠ్యసారాంశము

- భారత ఉపఖండము ఇండియా మరియు పాకిస్థాన్ అను రెండు దేశములుగా విభజింపబడి ఇంతకు మునుపెన్నడూ లేని రీతిలో మతవాద హింస చెలరేగి, ఎంతో కష్టపడి సాధించిన స్వాతంత్ర్యమునకు తీవ్రమైన ముప్పు ఏర్పడుట గురించి వివరముగా చర్చించబడినది.
- నెహ్రూ మరియు పటేల్ మంచి ప్రయత్నములు చేపట్టిన ఫలితంగా శాంతి భద్రతలు మరియు మాతృదేశములోనే శరణార్థులుగా మారిన వలస ప్రజల సమస్యలు సమర్థవంతముగా పరిష్కరించబడినవి.
- భారత రాజ్యాంగమును రూపొందించుట, భారత ప్రభుత్వములో స్వదేశీ సంస్థానములను విలీనము చేయుట, కొన్ని బలమైన మరియు రాజకీయ కారణముల ఆధారముగా రాష్ట్రములను పునర్వ్యవస్థీకరించుట, దేశము కొరకు ఒక దీర్ఘకాల విదేశాంగ విధానమును రూపొందించుట వంటి సవాళ్ళు సమర్థవంతముగా ఎదుర్కొనబడినవి. కొన్ని వివాదములు మరియు సవాళ్ళు ఎదురైనను,

12th_History_Telugu_Medium_Chapter_8.indd 137 20-04-2022 10:51:16

సమాజములోని ప్రతి యొక్క విభాగమును తృప్తిపరచుటకు ప్రాధాన్యత ఇవ్వబడినది.

- అనేక స్వదేశీ సంస్థానములు, విలీన నిర్ణయ పత్రములో సంతకము చేయుటకు ఆమోదించినను, ధిక్కారము తెలిపిన తిరువాంకూర్, హైదరాబాద్ మరియు కాశ్మీరు వంటి సంస్థానములు కఠినమైన చర్యల ద్వారా విలీనము చేయబడినవి.
- ప్రాథమిక సిద్ధాంతములతో కూడిన విదేశాంగ విధానమును భారతదేశము రూపొందించినది. యుద్ధములను నివారించుటకు మరియు ప్రపంచశాంతి పెంపొందించుటకు భారతదేశము అలీన విధానమునకు కట్టుబడియున్నది.



మూల్యాంకనము



I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. క్రింద ఇవ్వబడిన వాటిని జతపరచి, సరియైన జవాబును ఎన్నుకొనుము.

ఎ) JVP కమిటీ – 1) 1928

బి) సర్‌సిరిల్ రాడ్‌క్లిప్ – 2) రాష్ట్రముల పునర్వవ్యవస్థీకరణ

సి) ఫజ్లీ ఆలీ – 3) 1948

డి) నెహ్రూ కమిటీ నివేదిక – 4) సరిహద్దుల కమిషన్

	ఎ	బి	సి	డి
అ)	1	2	3	4
ఆ)	3	4	2	1
ఇ)	4	3	2	1
ఈ)	4	2	3	1

2. క్రింద ఇవ్వబడిన వాటిని కాలక్రమములో అమర్చుము.

(i) భారత స్వాతంత్ర్యము గురించి అట్లీ ప్రకటన

(ii) నెహ్రూ నాయకత్వంలో మధ్యంతర ప్రభుత్వము

(iii) మౌంట్‌బాటన్ ప్రణాళిక

క్రింద ఇవ్వబడిన సంకేతాల నుండి జవాబును ఎన్నుకొనుము

అ) ii, i, iii ఆ) i, ii, iii

ఇ) iii, ii, i ఈ) ii, iii, i

3) క్రింది వాటిని జతపరచి, సరియైన జవాబును ఎన్నుకొనుము.

ఎ) చైనా ప్రజల గణతంత్రము – 1) బెల్‌గ్రేడ్

బి) బాండుంగ్ సమావేశము – 2) మార్చి 1947

సి) ఆసియా సంబంధముల సమావేశము – 3) ఏప్రిల్ 1955

డి) అలీన విధానము యొక్క ఆవిర్భావము – 4) జనవరి 1, 1950

	ఎ	బి	సి	డి
అ)	3	4	2	1
ఆ)	4	2	3	1
ఇ)	4	3	2	1
ఈ)	3	2	4	1

4. క్రింద ఇవ్వబడిన సంఘటనలను సరియైన వరుసక్రమములో వ్రాయుము.

(i) చైనా ప్రజల గణతంత్రము

(ii) చైనాతో భారత యుద్ధము

(iii) రాజ్యాంగ సభ సమావేశము

(iv) పంచశీల సిద్ధాంతములు

(v) నెహ్రూ – లియాకత్ అలీఖాన్ ఒప్పందము

క్రింద ఇవ్వబడిన సంకేతముల నుండి సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

అ) i, ii, iii, iv, v ఆ) iii, i, v, iv, ii

ఇ) iii, iv, i, v, ii ఈ) i, iii, iv, v, ii

12th_History_Telugu_Medium_Chapter_8.indd 138 20-04-2022 10:51:16

5. మహాత్మగాంధీ హత్యగావించబడిన రోజు

అ) జనవరి 30 1948

ఆ) ఆగష్టు 15, 1947

ఇ) జనవరి 30, 1949

ఈ) అక్టోబర్ 2, 1948

6. ఆంధ్రరాష్ట్ర డిమాండు మొట్టమొదట లేవనెత్తిన వారు

అ) పొట్టిశ్రీరాములు

ఆ) పట్టాభి సీతారామయ్య

ఇ) K.M. పణిక్కర్

ఈ) T. ప్రకాశం

7. రాజ్యాంగ నిర్ణయ సభలో సిద్ధాంతముల తీర్మానము (Constituent) తీసుకొచ్చినవారు

అ) రాజేంద్రప్రసాద్

ఆ) జవహర్‌లాల్‌నెహ్రూ

ఇ) వల్లభాయ్ పటేల్

ఈ) మౌలానా అబుల్‌కలాం ఆజాద్

8. Dr B.R. అంబేద్కర్‌ను ఏ ప్రాంతము నుండి ఎన్నుకొనుటను కాంగ్రెస్ నిర్ధారణ చేసినది?

అ) అమేథీ ఆ) బొంబాయి

ఇ) నాగ్‌పూర్ ఈ) మహేవ్

9. **కథనము (A) :** రాడ్‌క్లిఫ్ యొక్క సరిహద్దుల నిర్మాణము అన్ని రకములైన క్రమరాహిత్యములను కలిగియుండెను.

కారణము (R) : క్రమరాహిత్యములు కలిగియున్నను అది అందరిచే ఏకగ్రీవంగా ఆమోదించబడినది.

అ) కథనము మరియు కారణము సరియైనవి. కారణము కథనమును వివరించుచున్నది.

ఆ) కథనము మరియు కారణము సరియైనవి. కారణము కథనమును వివరించుటలేదు.

ఇ) కథనము సరి, కారణము తప్పు.

ఈ) కథనము తప్పు, కారణము సరి.

10. రాజ్యాంగ సభ యొక్క మొదటి సమావేశము జరిగిన రోజు

అ) మార్చి 22, 1949

ఆ) జనవరి 26, 1946

ఇ) జనవరి 30, 1949

ఈ) నవంబర్ 26, 1949

12. భాషా ప్రాతిపదికన ఏర్పడిన మొదటి రాష్ట్రము

అ) కాశ్మీర్ ఆ) అస్సాం

ఇ) ఆంధ్ర ఈ) ఒరిస్సా

II. సంక్షిప్తముగా జవాబులు వ్రాయుము.

1. విలీన నిర్ధారణ చట్టము ("Instrument of Accession") గురించి నీకేమి తెలియును?
2. రాజ్యాంగ సభ (Constituent Assembly) యొక్క అమరికను తెలుపుము,
3. రాజ్యాంగములోని ఆర్టికల్ 370 యొక్క ప్రాముఖ్యతను తెలుపుము.
4. హైదరాబాద్ సంస్థానమును ఇండియన్ యూనియన్‌లో విలీనము చేయుటకు చేపట్టిన "పోలీసు చర్యలు"దేనిని న్యాయపరచుచున్నది?
5. JVP కమిటీ సిపార్సుల ముఖ్యత్వమును తెలుపుము.

III. క్లుప్తముగా జవాబులు వ్రాయుము.

1. కాశ్మీర్ రాజు ఏ విధంగా విలీన నిర్ధారణ చట్టములో సంతకము చేసెను?
2. భారత్ రాజ్యాంగము యొక్క లక్షణములను తెలుపుము.
3. విభజన వలన ఏర్పడిన కఠినమైన పరిణామములను తెలుపుము.
4. పంచశీల యొక్క ఐదు సిద్ధాంతములను తెలుపుము.

IV. వివరముగా జవాబులు వ్రాయుము.

1. స్వదేశీ సంస్థానములు ఇండియన్ యూనియన్‌లో విలీనమగుటలో ఏర్పడిన సమస్యలను తెలుపుము. వాటిని నెహ్రూ మరియు పటేల్ సమర్థవంతముగా ఏవిధంగా చేపట్టారో వివరించుము.

12th_History_Telugu_Medium_Chapter_8.indd 139 20-04-2022 10:51:16

2. 1920 నుండి 1956 వరకు భారతదేశ రాష్ట్రముల పునర్వవ్యవస్థీకరణ యొక్క వేర్వేరు దశలను కనుగొనుము.

3. భారత విదేశాంగ విధానము యొక్క ప్రాథమిక సిద్ధాంతములు ఏవి? అలీన విధానములో ఆఫ్రికా ఆసియా దేశములను చేర్చుటలో ప్రధాని నెహ్రూ యొక్క పాత్రను తెలుపుము.

V. కృత్యములు

1. గుర్ధింపు రాజకీయము (special meeting) యొక్క సాధకబాధకములను చర్చించుటకు ప్రత్యేక సమావేశములను నిర్వహించుము.

2. ఉపాధ్యాయులు గోవింద్ నిహలాని యొక్క టెలీ ఫిలిం అయిన "*Tamas*" మరియు M.S. సత్యూ యొక్క "*Garam Hawa*" సినిమాను ఆంగ్ల సబ్‌టైటిల్స్‌తో చూపించవచ్చును.

3. కుష్వంత్‌సింగ్ యొక్క "*Train to Pakistan*" అను అద్భుతమైన పుస్తకమును ఈ పాఠ్యాంశమునకు సంబంధముగా చదవవచ్చును.

పరిశీలనా గ్రంథాలు

1. Bipan Chandra, et. al., *India Since Independence*, Penguin, New Delhi, 2010.
2. Bipan Chandra, et. al., *India's Struggle for Independence,* Penguin Books, New Delhi, 2016 (Revised and Updated).
3. Sekhar Bandopadhyay, *From Plassey to Partition and After*: A *History of Modern India*, Orient BlackSwan, Hyderabad, 2009.

అంతర్జాల వనరులు

1. Teachers may expose the students to what led to the UDHR and its content through the following URL https://www.humanrights.com/what-are-human-rights/brief-history/the-united-nations.html

12th_History_Telugu_Medium_Chapter_8.indd 140 20-04-2022 10:51:16

A-Z పదకోశము

constitution	fundamental principles by which a state is governed.	రాజ్యాంగము
anomalies	a deviation from the common rule, type, arrangement, or form.	క్రమరాహిత్యము
demographic	of human population	జనాభాకు సంబంధించిన
symbolic	serving as a symbol of something.	సంకేతముగా, గుర్తింపుగా
constituent assembly	is a body of representatives that is elected to formulate or change their country's Constitution	రాజ్యాంగ నిర్ణయసభ
autonomous	Self governing; independent.	స్వతంత్రమైన, స్వయంప్రతిపత్తిగల
Objectives Resolution	a resolution spelling out the	సిద్ధాంతముల తీర్మానము
Princely states	Indian rulers and their States under British rule	స్వదేశీ సంస్థానములు
privy purse	the sum from the public revenues granted to the sovereign as compensation for their loss of kingdom	రాజ భరణము
linguistic	relating to language.	భాషా ప్రయుక్తం



అంతర్జాల కృత్యము (ICT CORNER)

వలస పాలన తర్వాత భారతదేశ పునర్నిర్మాణం

ఈ కృత్యము ద్వారా మీరు భారత రాజ్యాంగ నిర్మాణము గురించి తెలుసుకొందురు.



సోపానము - 1 బ్రౌజర్‌ను తెరిచి, క్రింద ఇచ్చిన URL ను టైప్ చేయండి (లేదా) QR కోడ్‌ను స్కాన్ చేయండి.

సోపానము - 2 ఎగువ వైపు మెనులో భాషను మార్చండి మరియు శోధన పెట్టెలో "కోల్డ్ వార్" ను నమోదు చేయండి.

సోపానము - 3 ప్రచ్ఛన్న యుద్ధం యొక్క చారిత్రక సంఘటనలను చూడటానికి టైమ్‌లైన్ స్కేల్‌ను దిగువ భాగంలో ట్రాక్ చేయండి.

Web URL: http://cadindia.clpr.org.in/

*చిత్రాలు సూచన కొరకు మాత్రమే.

*బ్రౌజర్‌కు అవసరమైతే, పేజీని లోడ్ చేయడానికి ఫ్లాష్ ప్లేయర్ లేదా జావా స్క్రిప్ట్‌ను అనుమతించండి.

12th_History_Telugu_Medium_Chapter_8.indd 141 20-04-2022 10:51:16

అధ్యాయము

9

నూతన సామాజిక - ఆర్థిక విధానం రూపకల్పన

అభ్యసన లక్ష్యాలు

ఈ క్రింది వాటిని గురించి విద్యార్థులు అవగాహన చేసుకుందురు.

- స్వాతంత్ర్య సమయములో భారతదేశ ఆర్థిక పరిస్థితి
- భారతదేశము ప్రజాస్వామ్య దేశముగా గుర్తింపు పొందుట
- వ్యవసాయము, గ్రామీణాభివృద్ధికి తీసుకొన్న చర్యలు
  - అ) భూసంస్కరణలు, వాటి యొక్క ప్రభావమును గూర్చి అంచనా వేయడం
  - ఆ) హరిత విప్లవము ద్వారా సాంకేతిక అభివృద్ధి
  - ఇ) గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు
  - ఈ) గ్రామీణ ఉపాధి పథకాలు
- పరిశ్రమల అభివృద్ధి
  - అ) భారీ పరిశ్రమలలో వ్యూహాత్మక పెట్టుబడులు మరియు హేతుబద్ధత
  - ఆ) ప్రైవేటు పరిశ్రమలపై రాష్ట్ర మరియు పారిశ్రామిక విధానములు మరియు చట్టముల ద్వారా వాటి వినియోగం
  - ఇ) ప్రభుత్వ రంగము పాత్ర
  - ఈ) సరళీకరణము మరియు దానికి ముందు పరిస్థితి
- భారతదేశ పంచవర్ష ప్రణాళికలు
- విద్య - అక్షరాస్యత మరియు విస్తరణలో పురోగతి
- దేశములో శాస్త్రీయ పరిశోధన మరియు సాంకేతిక సంస్థల అభివృద్ధి.

పరిచయం

1947లో భారతదేశము స్వాతంత్ర్యం పొందినపుడు దేశ ఆర్థిక స్థితి చాలా బలహీనంగా నుండి అనేక సమస్యలను ఎదుర్కొన్నది. పేదవారి సంఖ్య చాలా అధికముగా నుండెను. జనాభాలో దాదాపు 80% వ్యవసాయం చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో పేదరికముతో నివసించుచుండిరి. బ్రిటిష్ పరిపాలన కాలములో చేతివృత్తుల వారు చాలా బాధింపబడిరి. నైపుణ్యము కలిగిన హస్తకళాకారులు తమ జీవనోపాధిని కోల్పోయారు. ఫలితంగా ప్రజలు వ్యవసాయ రంగంలో ఎక్కువగా నిమగ్నులైరి. తలసరి ఆదాయము తగ్గినది. వ్యవసాయం భూస్వాములు మరియు సాగుదారుల మధ్య ఉన్న పాక్షిక భూసంబంధాలను ఏర్పరచినది. దీనితో వ్యవసాయదారులు భూస్వామ్య వర్గముచే దోపిడికి గురైరి.

12th_History_Telugu_Medium_Chapter_9.indd 142 15/03/2023 14:26:47

స్వాతంత్ర్యానికి కొన్ని దశాబ్దముల ముందు పారిశ్రామిక రంగము అభివృద్ధి చెందియుండినది. కాని ఇది చాలా తక్కువగానే వుండెను. టాటా ఇనుము ఉక్కు కర్మాగారము మాత్రమే భారీ పరిశ్రమగా ఉన్నది. ఇది కాకుండా పత్తినూలు, చేనేత పరిశ్రమ, రసాయనము, కాగితము, చక్కెర, జనుము, సిమెంటు మొదలగు పారిశ్రామిక ఉత్పత్తులు ముఖ్యమైనవిగా నుండెను. ఈ పరిశ్రమలకు అవసరమైన యంత్రాలను ఇంజనీరింగు వస్తువులను తయారుచేసి అందించినది. ఏదేమైనా ఈ రంగం చిన్నదిగాను మరియు పెద్ద సంఖ్యలో పనిచేసే రైతులకు గణనీయమైన ఉపాధిని అందించే బలంలేదు. వాస్తవానికి 1950లో స్థూల దేశీయ ఉత్పత్తిలో (GDP), పరిశ్రమల వాటా 13 శాతము మాత్రమే. వినియోగం కోసం చాలా ఉత్పత్తులు దిగుమతి అయ్యాయి. భారతదేశంలోని విదేశీ కంపెనీల కార్యాలయాలు మార్కెటింగ్ మరియు అమ్మకాలలో మాత్రమే నిమగ్నమై ఉన్నాయి. కాని ఉత్పత్తిలో కాదు.

ఈ విధంగా క్రొత్త భారత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడం, వ్యవసాయ రంగాన్ని విస్తరించడం, పరిస్థితులను మెరుగుపరచడం, ఉపాధిని పెంచడం మరియు పేదరికాన్ని తగ్గించడం వంటి బాధ్యతలను చేపట్టింది.

సామ్యవాద శైలిలో సమాజము:

వివిధ మార్గాలలో అర్థికాభివృద్ధిని సాధించగలము. మొదట పెట్టుబడిదారి మార్గాన్ని ఎంచుకొని స్వేచ్ఛా విధానాన్ని అనుసరించే వ్యవస్థను ఏర్పరచుట. మరొకటి సామ్యవాద మార్గాన్ని అనుసరించడం. భారతదేశం రెండవ మార్గాన్ని ఎంచుకొంది. మునుపటి అధ్యాయంలో చెప్పినట్లుగా భారతదేశ రాజ్యాంగం సార్వభౌమ, సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ప్రవేశికలో స్పష్టంగా పేర్కొనబడినది. దీని సమాన అభివృద్ధి యొక్క లక్ష్యాలు అసమానతను తగ్గించడం, దోపిడిని తొలగించడం మరియు సంపద కొద్దిమంది వద్దే పోగుచేయకుండా నిరోధించడం. సామాజిక న్యాయం అంటే పౌరులందరికీ విద్య మరియు ఉపాధికి సమాన అవకాశం పొందుట. ప్రధానంగా అభివృద్ధికి సంబంధించిన కార్యకలాపాలలో దేశం చురుకుగా పాల్గొనవలసిన అవసరం చాలా వున్నది.

వ్యవసాయ రంగములో సామాజిక మరియు ఆర్థిక న్యాయమును వ్యవసాయదారులకు అధికారమిచ్చే భూసంస్కరణలు ద్వారా పొందవచ్చును. పరిశ్రమ



జవహర్‌లాల్ నెహ్రూ

రంగములో ప్రభుత్వము భారీ పరిశ్రమలు ఏర్పాటులో ముఖ్యపాత్ర పోషించినది. పంచవర్ష ప్రణాళికల ద్వారా వీటినన్నింటిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక వ్యూహముతో పూర్తి అభివృద్ధి సాధించవలెను. ఈ ప్రణాళికలను వేగవంతమైన ఆర్థికాభివృద్ధి కొరకు రష్యా అనుసరించిన ప్రణాళికల నుండి స్వీకరించిరి. సోవియట్ రష్యా సాధించిన వేగవంతమైన అభివృద్ధిని చూసి నెహ్రూ ఆశ్చర్యపోయారు. కాబట్టి ఈ కార్యాచరణ ప్రణాళికకు నెహ్రూ పునాది వేసినందున దీనిని నెహ్రూ సామ్యవాదంగా సూచించిరి.

వ్యవసాయ విధానం (Agricultural Policy)

స్వాతంత్ర్య సమయంలో భారతదేశ వ్యవసాయము అనేక సమస్యలతో సతమతమైనది. సాధారణముగా ఉత్పత్తి చాలా తక్కువ నుండెను. మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తి దేశ ప్రజలకు ఆహారమందించడానికి తగినంతగా సరిపోలేదు. మొత్తము దేశ జనాభాలో 80% ప్రజలు తమ జీవనోపాధికై వ్యవసాయము మీద ఆధారపడియుండిరి. ఇటువంటి పరిస్థితులలో తలసరి ఆదాయము చాలా కనిష్ట స్థాయికి దిగజారినది. ఈ స్థితినే "మారువేషంలో ఉన్న నిరుద్యోగం" అని పిలిచిరి. చాలా మంది ప్రజలు ఇతర వృత్తులకు మారినప్పటికీ మొత్తం ఉత్పత్తి స్థాయి ఒకే విధంగా ఉంటాయి, ఎందుకంటే మిగిలిన ప్రజలు వాస్తవంగా వ్యవసాయ పనులను

12th_History_Telugu_Medium_Chapter_9.indd 143 15/03/2023 14:26:47

కొనసాగించాల్సిన అవసరం లేకుండెను. కావున వారు ఆచరణాత్మకంగా నిరుద్యోగులుగా మారిరి. గ్రామీణ ప్రజలలో ఎక్కువ మంది దారిద్ర్యముతో బాధపడుతూ ఋణములు ఇచ్చేవారి దగ్గర ఋణాలు పొంది అప్పులు పాలైరి.

వ్యవసాయము వెనుకబడటానికి రెండు ముఖ్య అంశాలు గమనించవచ్చును. ఒకటి సంస్థాగతము రెండవది సాంకేతిక పరిజ్ఞానము. సంస్థాగత కారణమనునది భూ యాజమాన్య వర్గము మరియు వ్యవసాయ కార్మికుల వర్గముల మధ్య సామాజిక–ఆర్థిక సంబంధాలను సూచిస్తాయి. సాంకేతిక కారకాలు మెరుగైన విత్తనాలు, మెరుగైన వ్యవసాయ పద్ధతులు, రసాయన ఎరువులు వాడడం, ట్రాక్టర్ మరియు పంట కోత యంత్రముతో సహా నీటి పారుదల పద్ధతిలో ముడిపడి వుంది. సంస్థాగత సమస్యలను పరిష్కరించాలని మొదట్లో ప్రభుత్వము వ్యవసాయ పరిస్థితులను మెరుగుపరిచేందుకు భూసంస్కరణ చర్యలను ప్రవేశపెట్టింది. ఈ చర్యల గురించి ప్రభుత్వానికి కొన్ని ప్రాథమిక అనుమానములు ఉన్నాయి. అవి: సామాజిక న్యాయమైన వ్యవస్థ సృష్టించబడుతుంది. దీని ఫలితంగా రైతులు బలోపేతమవుతారు, భూమి ఉత్పాదకత పెరుగుతుంది.

9.1 భూసంస్కరణలు మరియు గ్రామీణ పునర్నిర్మాణం

భారత రాజ్యాంగం ప్రకారము వ్యవసాయము రాష్ట్ర ప్రభుత్వము జాబితాలో నున్నది. దీని ప్రకారం ప్రతి రాష్ట్రం భూ సంస్కరణలకు సంబంధించిన చట్టాలను విడివిడిగా అమలు చేయాలి. భూ సంస్కరణల యొక్క ప్రాథమిక రూపం అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉన్నప్పటికీ కొన్ని రకాల భూసంస్కరణ చట్టాలను రూపొందించడంలో రాష్ట్రాల మధ్య సారూప్యత లేదు.

(అ) జమీందారీ వ్యవస్థ రద్దు (Zamindari Abolition)

స్వాతంత్ర్యానికి మునుపే జమీందారీ పద్ధతి రద్దు ప్రతిపాదన భారత జాతీయ కాంగ్రెస్ నివేదికలో ఒక భాగముగా వుండెను. జమీందారీ అంటే ఏమిటి? జమీందార్లు ఎవరు? జమీందార్లు భూస్వాముల వర్గమునకు చెందినవారు. బ్రిటిష్ పాలనలో వారిని శాశ్వత భూమి శిస్తు విధానం క్రింద ప్రభుత్వానికి రైతులకు మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి భూమి పన్ను చెల్లించుచుండిరి. వీరు తమ భూములలో వ్యవసాయము చేయు రైతుల వద్ద కౌలు వసూలు చేసి, అందులో కొంత మొత్తమును భూమి శిస్తుగా చెల్లించేవారు. రైతుల దగ్గర నుండి వసూలు చేయు పన్నుకు చట్టపరమైన పరిమితి లేనందున భూస్వాములు రైతుల వద్ద అధిక పన్ను వసూలు చేయడంతో రైతులు పేదరికానికి నెట్టబడ్డారు. ప్రజల అభిప్రాయం ప్రకారం భూస్వాములు అవినీతిపరులు, విలాసవంతమైన జీవితము మీద ఆసక్తి గలవారు, పనికిరాని వారు, స్వయం సంపాదనలేక ఇతరుల సంపాదనపై ఆధారపడి జీవించువారు అని భావించిరి. వారి హక్కులను నిర్మూలించి భూమిని తిరిగి స్వాధీనం చేసుకొని రైతులకు పంచి ఇవ్వడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా నుండెను.

మూడు రకాల భూమి శిస్తు వసూలు పద్ధతులను బ్రిటిష్‌వారు ప్రవేశపెట్టారు. బెంగాల్ మరియు ఉత్తర భారత దేశంలోని చాలా ప్రాంతాల్లో ప్రవేశపెట్టిన శాశ్వత భూమిశిస్తు పథకం క్రింద, భూమి పన్నును చెల్లించాల్సిన బాధ్యత జమీందార్లకు ఇవ్వబడింది. దక్షిణ భారతదేశములో రైతులు తమ పన్నులను నేరుగా రైత్వారీ (రైత్ అంటే వ్యవసాయదారుడు అని అర్థము) విధానములో ప్రభుత్వానికి చెల్లించెడివారు. మూడవ పద్ధతిలో దేశములో కొన్ని ప్రాంతాలలో మాత్రమే కనిపించే మహల్వారీ వ్యవస్థ, దీనిలో భూమి పన్ను చెల్లింపు గ్రామం యొక్క సమిష్టి బాధ్యత.

12th_History_Telugu_Medium_Chapter_9.indd 144 15/03/2023 14:26:48

భారతదేశములోని అనేక ప్రావిన్సులు (మాగాణాలు) రాజ్యాంగ ముసాయిదాకు ముందే జమీందారీ వ్యవస్థను రద్దుచేసే చట్టాలను రూపొందించాయి. ఈ చట్టాన్ని 1949 ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, చెన్నై, అస్సాం మరియు బొంబాయిలో ప్రవేశపెట్టారు. శాశ్వత భూమిశిస్తు పథకము మొట్టమొదట 1955 సం॥ బెంగాలులో ప్రవేశపెట్టారు. భూములను భూస్వాముల నుండి స్వాధీనము చేసుకొని కౌలుదారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర శాసన సభ్యులు భూస్వాములకు పరిహారం చెల్లించాలని సిఫార్సు చేశారు.

దేశములోని అనేక ప్రాంతాలలోని భూస్వాములు భూసేకరణ చట్టాల యొక్క రాజ్యాంగ చట్టబద్ధతకు వ్యతిరేకంగా కోర్టులో దావా వేశారు. అటు పిమ్మట ప్రభుత్వము రాజ్యాంగ సవరణ చేసినది. 1951లో మొదటి సవరణ 1955లో రెండవ సవరణ చేయబడినది. దీని ప్రకారము జమీందార్లు తమ భూములను స్వాధీనంచేసుకోవడాన్ని లేదా పరిహారాన్ని ప్రశ్నించే హక్కును కోల్పోయారు. జమీందారి వ్యవస్థను రద్దుచేయడం చివరికి 1956లో పూర్తయింది. ఇది చాలా విజయవంతమైన భూసంస్కరణ. దీని మూలముగా 30 లక్షల మంది కౌలుదారులు 62 లక్షల హెక్టార్ల భూమికి యజమానులైరి. జమీందారులకు వాస్తవముగా చెల్లించ వలసిన మొత్తం నష్ట పరిహారము ₹16,420 లక్షలయ్యెను. ఇది చెల్లించవలసిన మొత్తం నష్ట పరిహారములో 1/4 మాత్రమే.

ఏది ఏమైనా ఈ సంస్కరణ ద్వారా ప్రణాళికాబద్ధమైన లక్ష్యాలలో కొద్ది భాగం మాత్రమే సాధించబడింది. చాల భూములు తమ వ్యక్తిగత సాగులో ఉన్నాయి అన్న వాదనతో జమీందార్లు కౌలుదారులను తొలగించి భూములను స్వాధీనం చేసుకోగలిగారు. ఆ విధముగా జమీందారి వ్యవస్థ రద్దు అయినప్పటికీ భూ యజమానులు అధిక మొత్తములో భూములను తమ వశములో ఉంచుకొన్నారు.

(ఆ) కౌలు సంస్కరణలు (Tenancy Reform)

భారతదేశములో సాగుబడిలో వున్న భూ విస్తీర్ణంలో 50% కౌలు విధానము క్రింద వుండెను. ఈ విధానం ప్రకారం భూస్వాముల దగ్గర నుండి రైతులు కౌలు పద్ధతి క్రింద భూమిని పొందుదురు. కౌలుదారులందరూ భూమిలేని రైతులుకాదు. చాలా మంది అదనంగా భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయము చేయదలచుకొనేవారు. కొంత మంది సంపన్న భూస్వాములు అదనపు భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయముచేసేవారు. కౌలు సాధారణముగా భూమిలో పండిన పంటలో కొంత మొత్తాన్ని వాటాగా పంట రూపంలో వసూలు చేయుచుండిరి.

పెద్ద భూస్వాములు సాధారణముగా భూమిని కౌలుదారులకు ఒసగెడివారు. భూస్వాములు కౌలుదారుల నుండి తరచుగా పొందు కౌలు ఆ భూమిలో పండిన పంటలో 50% మరియు అంతకంటే ఎక్కువగా వుండెను. సాధారణముగా ఇది చాలా ఎక్కువ. కౌలు ఒక సాధారణ పద్ధతిలో వుంటూ ఒప్పందాలు చాలా అరుదుగా రికార్డు చేయబడ్డాయి. కౌలుదారులు స్వల్పకాలంలో నోటీసులు అందుకొని కౌలు కోల్పోయేవారు. ఈవిధంగా కౌలుదారులు అనిశ్చిత జీవితాన్ని గడపవలసి వచ్చెను.

కౌలు సంస్కరణలనునవి రెండు ముఖ్య లక్ష్యములతో ప్రవేశపెట్టబడినది. భూస్వాముల నుండి వ్యవసాయదారులకు రక్షణ కల్పించడంతో వారికి అధికారాలివ్వడం మరియు భూ వినియోగ విధానాన్ని మెరుగుపరచడం. నైపుణ్యంలేని కౌలు విధానము ఆధారముగా రెండవ లక్ష్యం వెలువడినది. భూమిని మెరుగుపరచవలెనన్న ఆసక్తి భూస్వాములలో చాలా తక్కువగా నుండెను. కౌలు పొందడము మీద మాత్రమే ఆసక్తి కనబరచారు. సొంత భూమిలేకుండా ఎక్కువ కౌలు చెల్లించుచుండిన కౌలుదారులకు ఎలాంటి ఆసక్తిలేదు. భూమి మీద పెట్టుబడి పెట్టడానికి వారి దగ్గర తగినంత సొమ్ములేదు.

12th_History_Telugu_Medium_Chapter_9.indd 145 15/03/2023 14:26:48

కౌలుదారు సంస్కరణలు మూడు లక్ష్యాలను ఉద్దేశించి ప్రవేశపెట్టబడినవి.

(i) కౌలును క్రమపరచడం;

(ii) కౌలుదారుల హక్కులను పరిరక్షించడం;

(iii) భూ స్వాముల నుండి భూమిని ఆక్రమించుకొని వాటి మీద గల హక్కులను కౌలుదారులకు ఒసగుట.

రాష్ట్రములలో కౌలును క్రమపరచి పండిన పంటలో 1/3 భాగముగా నున్న కౌలును 1/4 భాగముగా సవరణ చేసి చట్టము రూపొందించిరి. కాని ఒకసారి కూడా విజయవంతముగా అమలుచేయబడలేదు. వ్యవసాయ రంగములో కార్మికుల సంఖ్య అధికముగా వుండినను భూములు తగినంత లేదు. సరఫరా కంటే డిమాండు ఎక్కువగా ఉన్న పరిస్థితులలో ధరలను నియంత్రించే చర్యలు పనిచేయవు. మొత్తములో కార్యాలయ రికార్డులు లేకుండా పరోక్షంగా కౌలు మొత్తమును పెంచబడినది.

కౌలుదారుల హక్కులను రక్షించుటకును, కౌలు హక్కులను మార్చుటకు ప్రవేశపెట్టబడిన చట్టములు విజయంతము కాలేదు. కౌలు ఒప్పందములు వట్టి నోటిమాటలతో చెప్పడినవి, కాని రికార్డుల మూలముగా సృష్టించబడలేదు. కావున ఎటువంటి సందర్భములోనైన భూస్వాములు కౌలుదారులను తొలగించవచ్చు అను భయముతో వారు జీవించసాగిరి. కౌలు సంస్కరణలు ప్రకటించు సమయములో అనేకమంది భూస్వాములు తమ భూములను స్వాధీనము చేసుకొని, సొంతముగా వ్యవసాయము చేయువారుగా కౌలుదారులను తమ భూములలో పనిచేయు కార్మికులుగా తెలిపిరి. ఒక నిర్ధిష్టమైన క్రమబద్ధీకరించబడిన భూ గరిష్ట పరిమితి లేని సమయములో కౌలుదారు సంస్కరణలు ఉపయోగము లేనిదిగా పోయెను.

కేరళ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రములలో భూసంస్కరణ చర్యలు గణనీయ విజయము సాధించినవి. భూస్వామ్య సిద్ధాంతాన్ని రద్దు చేయబడినది. కౌలుదారునిని భూయజమానిగా చేసే ప్రక్రియ మిశ్రమ ఫలితాలను కలిగించింది.

(ఇ) భూ గరిష్ట పరిమితి (Land Ceiling)

భూ గరిష్ట పరిమితి అనునది ఒక వ్యక్తి గరిష్టముగా ఎంత భూమిని కలిగియుండవచ్చు అన్నదానిని సూచించును. దీనిని అమలుచేయుటకు 1950ల తరువాత అనేక చట్టములు ప్రవేశపెట్టబడినవి. తమిళనాడులో మొట్టమొదటసారిగా 1961లో క్రమబద్ధీకరించబడినది. 1972 వరకు భూస్వాములు ఎంత భూములను సొంతముగా కలిగి వుండవచ్చునని నిర్ణయించినది. 1972 తరువాత ప్రాథమికముగా కుటుంబమును ఒక యూనిట్‌గా పరిగణించిరి. తద్వారా భూస్వామి తన కుటుంబ సభ్యులలో ప్రతి ఒక్కరికి కొంత మొత్తములో భూమిని పొందవచ్చును. ఇటువంటి సమయములో పరిమాణము (కొలత) భూ గరిష్ట పరిమితి నిర్ణయము చేసిన భూమి కన్నా చాలా తక్కువగానే ఉన్నది.

భూ గరిష్ట పరిమితి చట్టం ప్రకారం భూముల నాణ్యత ఒకే మాదిరిగా లేనందున భూ పరిమాణము నిర్ణయము చేయుట కష్టతరమైన పనిగా ఉండెను. నీటి పారుదల భూములు (wet Land), మిట్ట భూములు (Dry land), ఏక వార్షిక పంట భూములు మరియు ద్వివార్షిక పంట భూములని వేరుపరచవలసిన ఆవశ్యకత ఏర్పడినది. అదే సమయములో ఈ చట్టములో కొన్ని రకాల భూములకు మినహాయింపు కూడా ఇవ్వబడినది. ఈ సంస్కరణలో పండ్లతోటలు, తోటలు (కాయగూరలు మరియు పూలతోటలు), పచ్చిక భూములు స్వచ్ఛంద సంస్థలు, మత సంస్థల యాజమాన్యంలోని భూములు మరియు చెరకు తోటలున్నాయి. మిక్కిలి విజయవంతము కావలసిన ఈ సంస్కరణ భూగరిష్ట పరిమితి చట్టములో ఇచ్చిన కొన్ని మినహాయింపులు కొందరు ఉపయోగించిన విధము గూర్చి భూ పత్రముల సవరణ గురించి విమర్శలు తలెత్తినవి.

చివరికి 65 లక్షల హెక్టార్ల భూమిని మాత్రమే మిగులు భూమిగా ఆక్రమించుకోబడినది. ఈ భూమి 55 లక్షల కౌలుదారులకు తలా సుమారు ఒక హెక్టారు భూమిని పంపిణీ చేయబడినది.

12th_History_Telugu_Medium_Chapter_9.indd 146 15/03/2023 14:26:48

భూదాన ఉద్యమము (Bhoodan Movement) ద్వారా వినోబాభావే పెద్ద భూస్వాముల మిగులు భూమిని స్వచ్ఛందంగా అప్పగించే ప్రయత్నంలో ప్రజల దృష్టిని ఆకర్షించెను.



వినోబాభావే

(ఈ) మొత్తము మదింపు (Overall Appraisal)

మొత్తముగా గమనించినపుడు ఈ భూసంస్కరణ చట్టము విజయవంతము కాలేదు. వ్యవసాయదారుల మధ్యలో ఆర్థిక రక్షణ, భూ హక్కు పరిరక్షణ పొందినను, పనితీరులో మెరుగు అనునది కలగానే మిగిలినది. ఇటీవలి సాంకేతికాభివృద్ధి వలన వ్యవసాయము అభివృద్ధి చెందడం వలన మంచి నైపుణ్యం కలిగిన భూ మార్కెట్ (land market) అమలులో నున్నదని తెలియుచున్నది. ఇది దీర్ఘకాలిక అభివృద్ధికి అనుకూలంగా వుండును.

సామాజిక న్యాయం యొక్క కోణంలో భూస్వామ్య వ్యవస్థను రద్దుచేయడం వలన ప్రయోజనముంది. భూసంస్కరణ చర్యలు రైతులకు రాజకీయంగా వారి హక్కుల గురించి అవగాహన కల్పించి వారికి అధికారాలు ఇచ్చాయి.

9.2 వ్యవసాయ అభివృద్ధి (Development of Agriculture)

(అ) హరిత విప్లవము (Green Revolution)

1960 మధ్యకాలంలో భారతదేశములో ఆహార ఉత్పత్తి ఆందోళనకరంగా ఉండెను. ఆహార ధాన్యముల దిగుమతి కోసం దేశం భారీగా ఖర్చు చేసింది. భూసంస్కరణలు వ్యవసాయ ఉత్పత్తిపై ఎలాంటి ప్రభావము చూపలేదు. కాబట్టి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి సాంకేతిక పరిజ్ఞానం యొక్క ప్రత్యామ్నాయ మార్గాలను పాటించింది. 1965లో అధిక దిగుబడినిచ్చే (HYV) విత్తనాలతో గోధుమలు, వరిని నీటిపారుదల సౌకర్యములు గల ఎంపిక చేసిన ప్రాంతాల్లో సాగుచేశారు.



భారతదేశములో హరిత విప్లవము (Green Revolution)

సాంప్రదాయక వ్యవసాయానికి భిన్నంగా అధిక దిగుబడినిచ్చే విత్తనాల రకాలు (HYV), ఎక్కువ నీరు, ట్రాక్టర్లు పోలిన యంత్రములు, రసాయన ఎరువులు మరియు కీటక నాశకాలు (pesticides) అవసరమైన కారణముగా పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందినవి.

చివరిగా ఇరవై సంవత్సరాలలో భారతదేశం ఆహార ధాన్యాలలో స్వయం సంమృద్ధిని సాధించినది. 1960-61లో 35 మిలియన్ల టన్నులుగా నున్న వరి ఉత్పత్తి 2011-12లో 104 మిలియన్ల టన్నులుగా అధికమైనది. ఇదే సమయములో గోధుమ ఉత్పత్తి11 మిలియన్ల టన్నుల నుండి 94 మిలియన్ల టన్నులను చేరుకొంది. ప్రభుత్వం రైతుల వద్ద నుండి మిగులు ఆహార ధాన్యములు కొనుగోలుచేసి, పెద్ద మొత్తములో ధాన్యములు నిలువచేసి "భారతదేశ ఆహార సంస్థ (Food Corporation of India [FCI])కి చెందిన గిడ్డంగులలో నిల్వచేసింది. ఈ విధముగా సేకరించిన ఆహారధాన్యములను ప్రజా ఆహార సరఫరా (Public Distribution System [PDS]) పథకము క్రింద ప్రజలకు అందించి, వారికి ఆహార భద్రత కల్పించినది.

మరో సానుకూల అంశము ఏమిటంటే పాలు మరియు గ్రుడ్లు ఉత్పత్తి అధికమగుచునే ఉన్నది. ఈ కారణముగా అన్ని ఆదాయ వర్గాల అలవాట్లు మరింత వైవిధ్యముగా మారాయి.

భారతదేశములో ఆహార ఉత్పత్తిని పెంచడంలో హరిత విప్లవం చాలా విజయవంతమైనప్పటికీ,

12th_History_Telugu_Medium_Chapter_9.indd 147 15/03/2023 14:26:48

ఇది కూడా కొన్ని ప్రతికూల పరిణామాలను కలిగి వుంది. మొదటిది ధనవంతులు మరియు పేదవారు మధ్య అసమానతలను పెంచుతుంది. కాలక్రమేణ రైతులు రసాయన ఎరువులు మరియు పురుగు మందులు వాడకం ఫలితంగా పర్యావరణ సమస్యలు (Environmental problems & pollution) తలెత్తాయి. దేశంలోని చాలా ప్రాంతాలలో సేంద్రియ వ్యవసాయానికి వెనుతిరుగవలెనన్న ఆలోచన కలిగింది. నేర్చుకోవలసిన పాఠం ఏమిటంటే ఒక నిర్ధిష్ట ధర చెల్లించిన తరువాత మాత్రమే అభివృద్ధి జరుగుతుంది.

(ఆ) గ్రామీణ అభివృద్ధి పథకములు: (Rural Development Programmes)

1970లలో పరిశ్రమ రంగము మరియు వ్యవసాయ రంగము అభివృద్ధి చెందినప్పటికీ పేదరికం తగ్గలేదు. అభివృద్ధి ద్వారా పేదరిక సమస్య నిర్మూలించబడుతుందనే ఊహ నెరవేరలేదు. మొత్తం జనాభాలో సుమారు సగం మంది దారిద్ర్యరేఖకు (Below poverty line) దిగువ నివసిస్తున్నారని కూడా కనుగొనిరి. (దారిద్ర్య రేఖ యొక్క నిర్వచనం ఏమిటంటే ఒక వ్యక్తి తాను జీవించడానికి అవసరమైన కేలరీలను అందించే ఆహారాన్ని కొనడానికి ఎంత ఖర్చు చేస్తారు) దారిద్ర్యరేఖకు దిగువున నివసిస్తున్న ప్రజల శాతం పెరగలేదు. కాని జనాభా పెరుగుతున్న కొద్దీ దారిద్ర్యరేఖకు దిగువన నివసించే వారి సంఖ్య పెరుగుతునే ఉంది.

కానీ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో పేదరికం ప్రబలంగా ఉంది. గ్రామీణ పేదరికం చాలా ముఖ్యమైన సమస్య. ఎందుకంటే జనాభాలో 3/4 వంతు ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసించుచున్నారు. గ్రామీణ ప్రజల పేదరికం తీవ్రమైన సమస్యగానున్నది. కాబట్టి తక్షణం దీనిపై దృష్టి సారించ వలసిన అవసరం ఉన్నది. చిన్న మరియు సన్నకారు రైతులు భూములు లేని వ్యవసాయ కార్మికులు, భూములేని అణగారిన వర్గాలు, నీటి పారుదల సౌకర్యంలేని లేదా నిస్సారమైన భూములు గల ప్రజల సామాజిక వర్గాలలో పేదరికం చాలా ఎక్కువ. గ్రామీణ పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో పథకములును చేపట్టినవి. సమాజ అభివృద్ధి ప్రాజెక్టులు, పంచాయితీరాజ్ వంటి స్థానిక సంస్థల పునరుద్ధరణ మరియు చిన్న సన్నకారు రైతులను లక్ష్యంగా చేసుకొనే ప్రాజెక్టులు వీటిలో ఉన్నాయి. వ్యవసాయం నుండి వచ్చే ఆదాయాన్ని పెంచడానికి గ్రామీణ కుటుంబాలకు ఇతర ఆదాయ వనరులను ఏర్పాటు చేయడంపై చాలా శ్రద్ధ పెట్టారు. అలాంటి రెండు పెద్ద ప్రాజెక్టులు గురించి క్రింద చాలా సవివరంగా వివరించబడ్డాయి.

ఏకీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమము (Integrated Rural Development Programme [IRDP]), 1980–1999

1980లో ఏకీకృత గ్రామీణాభివృద్ధి అనే అభివృద్ధి పథకము ప్రవేశపెట్టబడినది. గ్రామీణ కుటుంబాలకు వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచే ఆస్థులను అందించడం ద్వారా పేదరికం నుండి బయటపడగలరు. అవి భూమిని మెరుగుపరుచుట. పాల ఉత్పత్తి కోసం పాడి పశువులు లేదా మేకలను సరఫరా చేయడం లేదా చిన్న దుకాణాలు లేదా వాణిజ్య సంబంధిత వ్యాపారాలను స్థాపించడానికి సహాయపడటం. దేశంలోని మొత్తము 5011 బ్లాక్‌లలో ప్రవేశపెట్టిన ఈ పథకం ఐదేళ్ళలో ప్రతి బ్లాక్‌లోని 600 కుటుంబాలకు సహాయం అందించడమే లక్ష్యంగా ఏర్పరచుకొని (1980–1985), ఇది 15 మిలియన్ల కుటుంబాలకు లబ్ధి చేకూర్చినది.

అందించిన ఆస్తుల మూలధన వ్యయం నుండి సబ్సిడిలు (మినహాయింపు) పొందుపరచబడినది. (సమానంగా కేంద్ర మరియు రాష్ట్రముల మధ్య విభజింపబడినది) సహాయం పొందుతున్న కుటుంబాల ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా సబ్సిడి మారుతూ ఉంటుంది. చిన్న రైతులకు సబ్సిడి వంతు 25%, సన్నకారు రైతులు మరియు వ్యవసాయ కూలీలకు

12th_History_Telugu_Medium_Chapter_9.indd 148 15/03/2023 14:26:48

33.3%, గిరిజన కుటుంబాలకు 50%, బ్యాంకులు ఎంచుకొన్న కుటుంబాలకు ఆస్తి విలువ ఆధారంగా ఋణాలు ఇవ్వబడును. ఈ కార్యక్రమము క్రింద 1999 వరకు 53.5 మిలియన్ల కుటుంబములు లబ్ధి పొందాయి.

పాడి పశువులలో 50% ఆస్తులు, వ్యవసాయేతర కార్యకలాపములు 25%, చిన్న నీటి పారుదల పనులు 15% ఉన్నాయి. IRDP పనితీరు మరియు ప్రభావాలను చాలామంది ఆర్థికవేత్తలు మరియు ప్రభుత్వ సంస్థలు అంచనా వేసింది. ఈ అధ్యయనాలు తుది ఫలితం గురించి చాలా ప్రశ్నలను లేవనెత్తాయి.

లబ్ధిదారులను గుర్తించడానికి సరియైన ఎంపిక విధానాలు లేకపోవడం, ప్రతి కుటుంబానికి తగినంత పెట్టుబడి, పథకం అమలుచేసిన తరువాత (Audit) లెక్కను సరిచూచుట మరియు ప్రాంతీయ స్థాయిలో దారిద్ర్యరేఖకు పైకి తీసుకురావడానికి లబ్ధిదారులను గుర్తించడంలో అసమానత మొదలగునవి ముఖ్య సమస్యలుగా నున్నవి.

ఈ కార్యక్రమం సాధించిన పరిమిత విజయాన్ని పరిశీలిస్తే గ్రామీణ పేదల స్వయం ఉపాధిని ప్రోత్సహించే కార్యక్రమముగా 1999 పునర్నిర్మించబడినది.

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 (Mahatma Gandhi National Rural Employment Guarantee Act [MGNREGA], 2005)

భారతదేశములో దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న కుటుంబాల సంఖ్య చాలా సంవత్సరములుగా చేపట్టిన తీవ్ర చర్యల కారణముగా గణనీయముగా తగ్గినది. ఇటీవలి కాలంలో వ్యవసాయేతర ఉపాధిని పెంచడం ద్వారా గ్రామీణ పేదరికాన్ని నిర్మూలించవచ్చునని విస్తృతంగా గుర్తించబడినది. గత కొన్ని సంవత్సరాలుగా క్రొత్త ఉద్యోగాలు సృష్టించడానికి అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టబడ్డాయి. వాటిలో చాల ఉపాధి హామీ పథకము అనుసంధానించబడివున్నవి. ప్రస్తుతము మన దేశములో ఈ రంగములో చేపట్టిన అతిపెద్ద కార్యక్రమము ఇదే.

జాతీయ గ్రామీణ ఉపాధి భరోసా చట్టం (మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకము అని పేరు మార్చబడినది) 2005లో గ్రామీణ ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి అమలుచేయబడినది. ప్రతి కుటుంబంలోని వయోజనులకు ముఖ్యంగా నైపుణ్యంలేని



శారీరక శ్రమతో, పనిచేయాలనుకునే వారికి ప్రతి సంవత్సరము 100 రోజుల వేతన పనిని ఇవ్వడం ద్వారా ఇది విజయవంతం అయింది. ప్రతి సంవత్సరము మూడు నెలలు వ్యవసాయేతర కార్యకలాపాలలో పనిదొరకని గ్రామీణ పేదకుటుంబాలకు ఈ పథకము కొంత సహాయము చేస్తుంది. ఈ చొరవతో చేపట్టిన పనులు రోడ్లు, కాలువలు, చిన్న నీటి పారుదల పనులు మరియు గ్రామీణ ప్రాంతాల్లోని సాంప్రదాయ జల వనరుల పునరుద్ధరణ వంటి దీర్ఘకాలిక సంపదను సృష్టిస్తాయి.

ఇంతకు ముందు దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న కుటుంబాలను గుర్తించి గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు అందించుటలో అర్హతలేని కుటుంబాలను కూడా ఎంపిక చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయి. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అన్ని గ్రామీణ కుటుంబములకు వర్తిస్తుంది. ఎందుకంటే స్వీయ లక్ష్య పథకం మరియు విద్య లేదా సౌకర్యవంతమైన నేపథ్యం ఉన్నవారు కనీస వేతనం కోసం శారీరక శ్రమతో పనిచేయుటకు ముందుకురారు.

పూర్వం ఉద్యోగాలు సృష్టించే పథకాలు గ్రామీణ పేదలకు పనిని అడిగి పొందు హక్కు కల్పించలేదు. ఈ

12th_History_Telugu_Medium_Chapter_9.indd 149 15/03/2023 14:26:48

చట్టం యొక్క ముఖ్య అంశం ఏమిటంటే వారు పనిని అడగటానికి చట్టపరమైన హక్కు ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమాన్ని గ్రామ పంచాయితీలు అమలుచేస్తాయి. పని అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలి. వారికి పనికి సంబంధించిన కార్డు ఇవ్వబడును. 15 రోజులలోపు స్థానిక ప్రభుత్వ నిర్వాహకులు పనిని కల్పించవలెను. లేనిచో దరఖాస్తుదారునికి నిరుద్యోగభృతిని పొందడానికి అర్హుడగును. పని క్షేత్రం దరఖాస్తుదారుడి ఇంటికి 5 కిలోమీటర్ల దూరములోపు వుండవలెను.

కాంట్రాక్టర్లు ఈ పనిలో పాల్గొనకూడదు. మధ్యవర్తులు తమ లాభాలను కార్మికుల వేతనాల నుండి తీసుకోకుండా ఈ ఏర్పాటు చేయబడినది. ఇవ్వబడు వేతనానికి పెట్టుబడిపెట్టిన మూలధనము మధ్య నిష్పత్తి 60:40 ఉండాలి. పనిచేస్తున్న వారిలో మూడింట ఒక వంతు (1/3) మహిళలుగా ఉండాలి. స్త్రీ మరియు పురుషులకు సమాన వేతనం చెల్లించాలి.

ప్రజాసంక్షేమ పథకాలను సక్రమంగా అమలుచేయడంపై అధ్యయనాలు జరిగాయి. సానుకూల అంశాలను పరిగణలోనికి తీసుకొంటే, కార్మికుడి బేరసారాల శక్తి పెరగడంతో వ్యవసాయ పనులకు వేతనం పెరిగింది. ఇది కరువు మరియు కరువు కాలంలో వ్యవసాయ కార్మికులు నగరాలకు వలస వెళ్ళుటను తగ్గించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమైన ప్రయోజనాలు ఏమిటంటే ఈ కార్యకలాపాలలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడం మరియు ఈ కార్యక్రమములో వారు హక్కుదారులుగా మారి వుండుట ప్రత్యేకత.

పారదర్శకతతో ఎలాంటి ఇబ్బంది లేకుండా లావాదేవీలును కొనసాగించడానికి కార్మికుల వేతనాలు నేరుగా వారి బ్యాంకు లేదా పోస్టాఫీసు ఖాతాలోకి చెల్లించబడుతాయి. పౌర సమాజ సంస్థలు స్వచ్ఛంధ సంస్థలు మరియు రాజకీయ ప్రతినిధుల ప్రమేయం వలనను పౌర సేవకుల బాధ్యాయుత ఆలోచనల వలన ఈ కార్యక్రమము తమిళనాడు, ఆంధ్ర, రాజస్థాన్ రాష్ట్రాలలో విజయవంతంగా కొనసాగుచున్నది. ఈ కార్యక్రమము యొక్క కార్యాచరణ సామర్థ్యం 97% నకు పెరిగింది.

ఈ కార్యక్రమము క్రింద 2006 నుండి 2012 మధ్యకాలంలో రూ ₹1,10,000 కోట్లు నేరుగా వేతనాలుగా పంపిణీ చేయబడ్డాయి. 1200 కోట్ల మానవ పని రోజులు సృష్టించబడ్డాయి. ఎదురు దెబ్బలు ఉన్నప్పటికీ గ్రామీణ పేదలు మరియు పౌర సమాజములో ఉన్నత స్థాయి కారణంగా ఈ కార్యక్రమము అమలు మెరుగుపడింది. ఈ కార్యక్రమము యొక్క అధిక వ్యయం ఫలితంగా నిధుల కొరత పెరిగిందని కొందరు విమర్శకులు భావిస్తున్నప్పటికీ ఈ కార్యక్రమము ప్రజాధరణ పొందింది. ప్రతి సంవత్సరము, గ్రామీణ ప్రాంతాలలో 1/4 వంతు కుటుంబములు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయి.

9.3 పారిశ్రామిక అభివృద్ధి (Development of Industry)

ఆర్థికవృద్ధికి వేగంగా పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించాలనే ఆలోచనలో భారతదేశము దృఢ సంకల్పముతో నున్నది. అనేక మార్గాల ద్వారా అభివృద్ధిని సాధించవచ్చు. భారతదేశము వంటి ఎక్కువ జనాభాను కలిగిన దేశాలలో అనేక రకాల ముడి పదార్థములు లభ్యమవుతుండటంతో పాటు శ్రామికశక్తి కూడా ఎక్కువగా అందుబాటులో వుండటంతో పరిశ్రమలు ఏర్పడి పారిశ్రామిక అభివృద్ధికి దారి తీసాయి. ప్రత్యామ్నాయంగా గాంధీజీ నమూనా గ్రామీణాభివృద్ధిని నొక్కి చెప్పింది. కుటీర పరిశ్రమల ద్వారా వినియోగ వస్తువులు ఉత్పత్తి చేస్తే అది గ్రామీణ పేదరికం మరియు నిరుద్యోగం నుండి ఉపశమనం పొందుతుందనే ఆలోచనను ముందుకు తెచ్చింది.

కానీ వైవిధ్య భరితమైన పరిశ్రమల పురోగతికోసం పెద్ద ఎత్తున భారీ పరిశ్రమలను సృష్టించడంపై దృష్టి సారించే నెహ్రూ నమూనాను

12th_History_Telugu_Medium_Chapter_9.indd 150 15/03/2023 14:26:48

ప్రభుత్వము అనుసరించింది. సమసమాజము (Equitable society) యొక్క ప్రాథమిక సూత్రానికి అనుగుణంగా ప్రభుత్వ యజమాన్యంలోని పరిశ్రమల అభివృద్ధిలో ప్రభుత్వం ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఉక్కు ఉత్పత్తి కోసము, యంత్రాలు, రసాయనాలు, రసాయన ఎరువులు వంటి మధ్యతరహా వస్తువుల కోసం ప్రభుత్వం భారీ పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యతను ఇచ్చినది. ప్రైవేటు పెట్టుబడులను నియంత్రించడం, దోపిడీ మరియు అధిక లాభదాయక మరియు తక్కువ పెట్టుబడిదారుల తరగతులకు మాత్రమే ప్రయోజనం చేయాలన్నదే ఈ అభివృద్ధి యొక్క ముఖ్య లక్ష్యము.

(అ) పారిశ్రామిక విధానము: (Industrial Policy)

ఈ లక్ష్య సాధన కోసం వరుసగా ఒక పారిశ్రామిక విధానమును అవలంభించారు. మొదటి విధాన ప్రకటన 1948లో ప్రచురించబడినది. ఇది కర్మాగారములను నాలుగు వర్గములుగా విభజించినది.

1. వ్యూహాత్మక పరిశ్రమలు ప్రభుత్వ యజమాన్యంలో ఉన్నాయి. (అణుశక్తి, రైల్వే, ఆయుధములు, సైనిక పరికరాలు)
2. జాతీయ ప్రాముఖ్యత కలిగిన 18 పరిశ్రమలు (భారీ యంత్రాలు, ఎరువులు, రసాయనములు, రక్షణ పరికరాలు మొదలగునవి) ప్రభుత్వము నియంత్రణచే నడుపబడును.
3. ప్రభుత్వ రంగము మరియు ప్రైవేటు రంగము రెండును కలిసి నడిపే పరిశ్రమలు.
4. ప్రైవేటు రంగ పరిశ్రమలు.

1956లో ఆమోదించిన పారిశ్రామిక విధాన తీర్మానం అత్యంత నిశ్చయాత్మక విధాన ప్రకటన. ఇది పరిశ్రమలను మూడు వర్గాలుగా విభజించినది. పట్టిక 'అ' లో నున్న పరిశ్రమలు పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యము క్రింద నుండును. పట్టిక – ఆ లో నున్న పరిశ్రమలు – ప్రభుత్వం క్రొత్త యూనిట్లను (శాఖలను) ప్రారంభించవచ్చును. కాని ప్రైవేటు రంగం కూడా తమ యూనిట్లను ఏర్పాటు చేయవచ్చు లేదా విస్తరించవచ్చు. మిగిలిన పరిశ్రమలు పట్టిక 'ఇ' లో పొందుపరచడమైనది.

1951 నాటి పారిశ్రామిక అభివృద్ధి మరియు నియంత్రణ చట్టం ప్రైవేటు రంగాన్ని నియంత్రించడానికి ఒక ముఖ్యమైన సాధనం. ప్రభుత్వము నుండి లైసెన్స్ లేకుండా క్రొత్త పరిశ్రమల స్థాపన పై మరియు ఇప్పటికే ఉన్న పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచడంపై ఈ చట్టం ఆంక్షలు విధించింది.

1973లో ప్రచురించబడిన విధాన ప్రకటన ప్రాంతీయ అభివృద్ధి అసమానతలను తొలగించే లక్ష్యంతో గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాల్లో పనిచేయడానికి పెద్ద పారిశ్రామిక సంస్థలను ప్రోత్సహించింది. 1977లో జారీ చేసిన 'విధాన ప్రకటన' స్వల్పకాలం పరిపాలనలో నున్న జనతా ప్రభుత్వముచే రూపొందించింది. ఇది గ్రామీణ మరియు గ్రామీణ ప్రాంతాలను మెరుగుపరచడంతోపాటు చిన్న వ్యాపారాల వృద్ధిని కూడా లక్ష్యంగా పెట్టుకొంది.

1980లో కాంగ్రెస్ ప్రభుత్వం జారీచేసిన విధాన ప్రకటన కూడా సమవృద్ధిని సాధించడమే లక్ష్యంగా పెట్టుకొన్నది. లేకపోతే ఈ ప్రకటనలన్నీ ప్రభుత్వ యజమాన్యంలోని బలమైన ప్రభుత్వ రంగము మరియు ప్రైవేటు రంగముపై ప్రత్యేకించి పెద్ద వ్యాపారుల నియంత్రణను నొక్కి చెబుతున్నాయి.

మార్కెట్ ఆర్థిక వ్యవస్థలోకి చొరబడిన ఇతర వ్యవస్థలు ఉన్నాయి. ఉదాహరణకు ప్రైవేటు రంగంలో ఉత్పత్తి చేసే సిమెంటు, పంపిణీ విధానము క్రింద తీసుకురాబడినవి. ప్రజలు ఇళ్ళు నిర్మించడానికి అనుమతి పొందవలసి వచ్చినది. వినియోగదారుల వస్తువుల ఉత్పత్తి లైసెన్సింగ్ విధానం ప్రకారం ఖచ్చితంగా పరిమితిచేయబడింది. సమాజములో సంపన్నులు మరియు నిరుపేదల మధ్య వినియోగ అసమానతలను సమతుల్యం చేసే భావజాలం

12th_History_Telugu_Medium_Chapter_9.indd 151 15/03/2023 14:26:48

యొక్క వ్యక్తీకరణ ఇది. అదే సమయములో దీర్ఘకాలిక ఆర్థికాభివృద్ధికి అవసరమైన ఉక్కు, సిమెంటు వంటి అరుదైన ముడి పదార్థములను ఉపయోగించబడుతుందని ఇది నిర్ధారిస్తుంది.

పలు ముఖ్యమైన పరిశ్రమల సేవలు జాతీయము చేయబడినవి. బొగ్గు గనులు, పెట్రోలియం కర్మాగారములు, బ్యాంకు మరియు జీవిత భీమా సంస్థ (LIC) సేవలు ఇందులో ఇమిడియున్నాయి. సమీపకాలంలో ప్రైవేటు రంగము ఇటువంటి కార్యాచరణలలో చొరబడుటకు అనుమతి ఒసగబడినది.

(ఆ) ప్రభుత్వ రంగము (Public Sector)

1951లో భారతదేశములో కేవలము ఐదు ప్రభుత్వ రంగ సంస్థలు మాత్రమే ఉండినవి. 2012 లో ఆ సంఖ్య 225 కి పెరిగినది. మూలధన పెట్టుబడి 1951లో రూ ₹29 కోట్ల నుండి 2012లో రూ 7.3 లక్షల కోట్లకు పెరిగింది. భారీ పరిశ్రమలలో ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటును మరోసారి రెండు ముఖ్య అంశాలు నిర్ణయించాయి. మొదటిది సైద్ధాంతికంగా ప్రభుత్వం సమతుల్య అభివృద్ధికి హామీ ఇచ్చింది. ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణ ఇందులో ఉన్నది. కానీ రెండవ విధానం ఆచరణ మీద ఆధారపడియుంటుంది. ఆచరణలో భారీ పరిశ్రమలను సృష్టించే బాధ్యతను ప్రభుత్వము అంగీకరించాల్సి వచ్చింది. ఎందుకంటే వాటిని సృష్టించడానికి చాలా పెట్టుబడి అవసరం. అదనంగా ఈ ప్రాజెక్టుల ఉత్పత్తిని ప్రారంభించడానికి చాలా సంవత్సరాలు పడుతుంది. అందుకే దీనిని 'దీర్ఘగర్భధారణ ప్రాజెక్టులు (Long gestation)' అని పిలుస్తారు.

ప్రైవేటు రంగానికి 1950లో ఇటువంటి పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తియో, అవకాశమో లేదు. భిలాయ్ (ఛతీస్‌ఘడ్), రూర్కేలా (ఒడిశా), దుర్గాపూర్ (పశ్చిమ బెంగాల్), బొకారో (జార్ఖండ్) ఇనుము ఉక్కు కర్మాగారములు, 1950లో ఇంగ్లాండు, జర్మనీ మరియు రష్యా దేశముల సహకారము మరియు సాంకేతిక పరిజ్ఞానము సహాయముతో భారత హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (Bharat Heavy Electricals Limited [BHEL]), హిందూస్థాన్ మెషిన్ టూల్స్ వంటి ఇంజనీరింగ్ కర్మాగారాలను కూడా స్థాపించారు.

పారిశ్రామిక మరియు ఆర్థికాభివృద్ధిలో ప్రాంతీయ అసమానతలను తగ్గించడానికి ముడి సరకులు లభ్యమయ్యే వెనుకబడిన ప్రాంతాలలో సంస్థలను ఏర్పాటు చేశారు. భారత హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (BHEL) కంపెనీ మొట్టమొదట భోపాల్ (మధ్యప్రదేశ్)లో స్థాపించబడినది. తరువాత దీనిని తిరుచిరాపల్లి, హైదరాబాద్ మరియు హరిద్వార్‌లలో స్థాపించారు. అదేవిధంగా ఒరిస్సా, బీహార్ మరియు పశ్చిమ బెంగాల్‌లో వెనుకబడిన ప్రాంతాలలో ఇనుము ఉక్కు కర్మాగారాలు స్థాపించబడ్డాయి. ప్రభుత్వరంగ కంపెనీలు జాతీయ (దేశీయ) ఖజానాకు సహకరించడంతో, వాటి పొదుపులో కొంత భాగము కేంద్ర ప్రభుత్వానికి వెళ్ళింది. ఆ విధంగా ప్రభుత్వరంగ అభివృద్ధి దేశాన్ని మరింత పారిశ్రామికంగా మార్చి అనేక సామాజిక – ఆర్థిక అవసరాలను తీర్చింది.



ఇనుము – ఉక్కు కర్మాగారము – బొకారో



భారత హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, తిరుచ్చిరాపల్లి

12th_History_Telugu_Medium_Chapter_9.indd 152 15/03/2023 14:26:48

(ఇ) ప్రభుత్వరంగ సంస్థలలో ఏర్పడిన సంక్షోభం (Crisis in Public Sector Industrial Units)

1991లో ప్రభుత్వరంగ సంస్థలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొన్నదని స్పష్టమైంది. మొత్తం మీద వారు లాభాలను చూపించినపుడు, అందులో దాదాపు సగం లాభాలను పెట్రోలియం కంపెనీలు చూపించాయి. ఇతర అనేక పరిశ్రమలు నష్టాలను కొనసాగించాయి. పర్యాటకం, వసతి గృహాలు, వినియోగ వస్తువులు వంటి వ్యూహాత్మేతర రంగాలలో ప్రభుత్వ రంగం విస్తరించడం వలన సమస్యలు కొంత సంభవించినవి. (ఉదాహరణకు దూరదర్శన్ (T.V). సెట్లను 1970లో ప్రభుత్వరంగ సంస్థలు మాత్రమే తయారుచేసేవి.)

ప్రభుత్వరంగ సంస్థల పనితీరు కూడా వెనుకబడుటకు వివిధ అంశాలు దోహదపడ్డాయి. కంపెనీలను ఎక్కడ ఏర్పాటు చేయాలి అనేదానిపై భిన్న అభిప్రాయాలు తలెత్తాయి. నిర్మాణాన్ని పూర్తిచేయడంలో ఏర్పడిన ఆలస్యం ఖర్చులను పెంచింది మరియు మూలధన పెట్టుబడికి దారి తీసింది. పరిపాలనా ఖర్చులు పెరిగి అన్ని సమయాల్లో నియంత్రణ లేకుండెను. ప్రైవేటు రంగంలో మూల వస్తువులుగా ఉపయోగించినపుడు ప్రభుత్వరంగ సంస్థలు ఉత్పత్తి చేసే మధ్యతరహా ఉత్పత్తులు అర్ధరహితం అవుతాయి. ప్రభుత్వ రంగ సంస్థలలో అవసరమైన దానికంటే ఎక్కువ మందిని పనిలో నియమించినారు. భారీ పరిశ్రమలలో సాంకేతిక పరిజ్ఞానమునకు అంతగా ఎక్కువ కార్మికులు అవసరము లేదు. అందువలన పరిశ్రమలను నడుపుటకు అధిక ఖర్చు అగును. ఈ సమస్యలన్నింటిని అంగీకరించిన ప్రభుత్వము 1991లో నష్టము ఏర్పరచు మరియు యుద్ధ రంగమునకు చెందని సంస్థలలో పెట్టుబడిని ఉపసంహరణ కార్యక్రమమును (Disinvestment programme) ప్రారంభించింది.

అన్ని లోపాలు ఉన్నప్పటికీ పరిశ్రమలను స్థాపించడం ద్వారా మరియు దీర్ఘకాలిక పారిశ్రామిక పెంపుపై దృష్టి పెట్టడం ద్వారా భారతదేశాన్ని ఆధునిక, పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో పారిశ్రామికీకరణ కార్యక్రమం విజయవంతమైనది.

(ఈ) సరళీకరణ – పారిశ్రామిక విధాన ప్రకటన 1991 (Liberalisation: Industrial Policy Statement 1991)

సరళీకరణ చివరికి 1991లో పారిశ్రామిక విధాన ప్రకటనగా భారతదేశం తన విధానంలో మార్పును ప్రకటించింది. లైసెన్సుల జారీపై ఉన్న ఆంక్షలను తొలగించడం, సరళీకృత ఆర్థిక వ్యవస్థ వైపు వెళ్ళడం మరియు ప్రైవేటు రంగంలో ఎక్కువ భాగస్వామ్యాన్ని అనుమతించడం దీని లక్ష్యం. నిష్క్రియాత్మక కర్మాగారాలను మూసివేసి, పెట్టుబడులను ఉపసంహరించుకొనే విధానం ద్వారా ప్రభుత్వరంగ వాటాను తగ్గించే చర్యలు తీసుకొన్నారు. ఇది దేశం పట్ల ఆర్థిక వ్యవస్థ యొక్క వైఖరిలో, ముఖ్యంగా వినియోగదారుల కోణం నుండి భారీ మార్పుకు దారి తీసింది. వస్తువులు మరియు సేవల లభ్యతతో, పెరుగుతున్న మధ్యతరగతి వారు కోరుకొన్న జీవన ప్రమాణాలను పొందడమే కాక, ఇప్పుడు తక్కువ ఆదాయము పొందు కుటుంబాలు కూడా ఆ వస్తువులను కొనుగోలు చేయ సాధ్యమైనది.

సానుకూల కోణంలో సరళీకరణ భారతదేశాన్ని విదేశీ పెట్టుబడులకు అత్యంత ఆకర్షణీయమైన గమ్య స్థానంగా మార్చింది. వ్యాపారం చేయడాన్ని సులభతరం చేయు విధంలో నియంత్రణను సడలించి ప్రకటన చేయుటలో రాష్ట్ర ప్రభుత్వాలు ఆసక్తి చూపించాయి. ఇవి అన్నీ సంపన్నమైన ప్రజా వాతావరణాన్ని సృష్టించాయి. ఇది మొత్తము ఆర్థిక వ్యవస్థ గణాంకాలలో ప్రతిబింబిస్తుంది.

ప్రతికూల ప్రభావాలలో సరళీకరణ మరియు ప్రపంచీకరణ (globalisation) అధిక వేతనం పొందు వారు మరియు తక్కువ వేతనము పొందు వారి మధ్య పెరిగిన అసమానత. పెద్ద సంస్థలలో వేతన పరిమితులు తొలగించబడినందు వలన

12th_History_Telugu_Medium_Chapter_9.indd 153 15/03/2023 14:26:48

ఆ సంస్థలలో వేతనము పొందు ఉద్యోగుల మధ్య అసమానతలు విస్తరించాయి. ప్రభుత్వ రంగములో క్రొత్త ఉద్యోగాలకు అవకాశం చాలా తక్కువ. ప్రైవేటు రంగంలో ఇటువంటి అవకాశాలు పుష్కలముగా ఉన్నాయి మరియు రెండు రంగాల మధ్య తారతమ్యాలు అధికమైనవి.

అయినప్పటికీ, సరళీకృత స్థాయి స్వతంత్ర ఆర్థిక వ్యవస్థను ఆదరించువారు మరియు వామపక్ష ఆర్థిక వేత్తలను సంతోష పెట్టలేదు. స్వతంత్ర ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రతిపాదకులు మార్కెట్ శక్తులకు పురోగతి మార్గంలో ఇప్పటికీ ఉన్న అడ్డంకులు మరియు అసమానతలను తొలగించడానికి మరింత స్వేచ్ఛ అవసరమని స్వతంత్ర ఆర్థికవేత్తలు తెలియజేసిరి. ప్రైవేటు రంగానికి స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా సామాజిక న్యాయం మరియు ప్రజా సంక్షేమాన్ని నిర్ధారించడానికి మరియు ప్రోత్సహించడానికి ప్రభుత్వము తన బాధ్యత నుండి వైదొలగిందని కొందరు ఆర్థిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు.

9.4 పంచవర్ష ప్రణాళికలు (Five Year Plans)

సోవియట్‌ను ఉదాహరణగా తీసుకొని భారతదేశము అభివృద్ధి సాధించుటకు పంచవర్ష ప్రణాళికలను అనుసరించినది. ఆర్థికాభివృద్ధికి ప్రణాళికలను రూపొందించడానికి 1950లో ప్రణాళిక సంఘం స్థాపించబడినది. ప్రతి ప్రాజెక్టు ఆర్థిక వ్యవస్థ యొక్క కార్యకలాపాలను మరియు భవిష్యత్తు అభివృద్ధికి అందుబాటులో ఉన్న వనరులను అంచనా వేసింది. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా లక్ష్యాలను నిర్దేశించారు. వ్యవసాయం, పరిశ్రమలు, ఇంధనం, సామాజిక రంగాలు మరియు సాంకేతిక పరిజ్ఞానం మరియు సంపూర్ణ ఆర్థిక అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని వివిధ రంగాలకు నిదులు కేటాయించారు. స్వయం సమృద్ధి గల ఆర్థిక వ్యవస్థను సృష్టించడం ప్రణాళిక యొక్క ప్రాథమిక లక్ష్యాలలో ఒకటి.

1951 – 56 మధ్యకాలం మొదటి పంచవర్ష ప్రణాళికను అమలుపరిచారు. ఇప్పటి వరకు పన్నెండు పంచవర్ష ప్రణాళికలు పూర్తయ్యాయి. ఇవి కాకుండా 1966 – 69 మధ్యకాలంలో మూడు ఏక వార్షిక ప్రణాళికలు అమలుచేయబడ్డాయి.

ప్రతిపాదించబడిన ఒక ప్రణాళిక కోసం ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో పెట్టుబడులను పరిగణనలోనికి తీసుకొంటుంది. మొదటి పంచవర్ష ప్రణాళిక కోసం ప్రతిపాదించిన మొత్తము పెట్టుబడి ₹3870 కోట్లు. పదకొండవ పంచవర్ష ప్రణాళికలో పెట్టుబడి ₹36.44 లక్షల కోట్లు దాటినది. 60 ఏళ్ళలోపు భారత ఆర్థిక వ్యవస్థ ఎంత వరకు వృద్ధి చెందిందో ఇది సూచిస్తుంది. రెండవ మరియు ఆరవ పంచవర్ష ప్రణాళికల మధ్య, మొత్తము ప్రాజెక్టు పెట్టుబడులలో ప్రభుత్వరంగం 60 నుండి 70 శాతము వాటా కలిగి ఉన్నది. అప్పటినుండి, ప్రభుత్వరంగ వాటా క్రమంగా క్షీణించింది మరియు మొత్తము ప్రాజెక్టు పెట్టుబడులలో ప్రైవేటు రంగం ఆధిపత్యం చెలాయించింది.

మొదటి పంచవర్ష ప్రణాళిక (1951 –56) వ్యవసాయ అభివృద్ధిపై, ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులపై దృష్టి సారించింది. మొత్తము పెట్టుబడులలో 31 శాతము వ్యవసాయం మరియు నీటిపారుదలకు కేటాయించబడింది. దీని తరువాత పరిశ్రమ రంగానికి ప్రాధాన్యత ఇవ్వబడింది. మొత్తము పెట్టుబడులలో వ్యవసాయం వాటా 20 నుండి 24 శాతము మధ్య ఉంది. పదకొండవ పంచవర్ష ప్రణాళికలో ఇది 20 శాతము కన్నా తక్కువ. రెండవ పంచవర్ష ప్రణాళిక (1956-61) (సాధారణముగా మహాలనోబిస్ ప్రాజెక్టు అని పిలుస్తారు) ఆర్థిక వృద్ధిని సాధించడానికి భారీ పరిశ్రమలపై దృష్టి పెట్టింది. మొదటి పంచవర్ష ప్రణాళికలో 6 శాతంగా ఉన్న పరిశ్రమ వాటా రెండవ ప్రణాళికలో 24 శాతానికి పెరిగింది. ఆరవ పంచవర్ష ప్రణాళిక కాలం నుండి ఈ వాటా తగ్గు

12th_History_Telugu_Medium_Chapter_9.indd 154 15/03/2023 14:26:48

ముఖం పట్టింది. ఒక వేళ ప్రభుత్వ రంగములో చేయవలసిన ప్రధాన పెట్టుబడులు పూర్తయి వుండవచ్చు. శక్తి వనరుల అభివృద్ధి కోసం మొదటి నాలుగు పంచవర్ష ప్రణాళికలలో తక్కువ పెట్టుబడి మూలముగా శక్తి వనరుల కొరత దేశములో చాలా అధికముగా యుండెను.


P.C. మహాలనోబిస్

మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలు 4 శాతం మితమైన అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొన్నాయి. ఆర్థికవేత్తలు దీనిని "హిందూ వృద్ధి రేటు" (Hindu rate of growth) అని పిలిచిరి. ఈ వృద్ధి రేటు అనుకున్న స్థాయికి చేరడంతో ఇవి విజయవంతమైన ప్రణాళికలు అని అభిప్రాయపడిరి. తరువాత చేపట్టిన ప్రణాళికలు అనేక కారణాల వలన నిర్ణయించుకొన్న శాతము అభివృద్ధిని సాధించుటకు సాధ్యము కాలేదు. 4వ పంచవర్ష ప్రణాళిక నుండి (1969-74) దారిద్ర్యమును నిర్మూలించుటకు ప్రాధాన్యత ఇవ్వబడినది. దీని వలన ప్రణాళిక కార్యాచరణ, సామాజిక లక్ష్యాలను సమన్వయపరచబడినది. 6వ పంచవర్ష ప్రణాళిక నుండి నిర్దేశించిన అభివృద్ధి లక్ష్యాలను సాధించాయి.

మీకు తెలుసా?

1951 నుండి 2017 వరకు పన్నెండు పంచవర్ష ప్రణాళికలు అమలు చేయబడ్డాయి. వీటిలో పన్నెండవ పంచవర్ష ప్రణాళిక చివరి ప్రణాళిక. ప్రాజెక్టు కమిటీని 2015లో రద్దుచేసి దాని స్థానములో నీతిఆయోగ్ (NITI Aayog) అను సంస్థను ప్రారంభించిరి.

ఎనిమిదవ ప్రణాళిక కాలంలో (1992-97) ఆర్థిక వ్యవస్థ సరళీకృతము చేయబడినది. అప్పటి నుండి వృద్ధి రేటు 7 శాతానికి పైగా పెరిగింది. (తొమ్మిదవ ప్రణాళిక కాలంలో సంభవించిన స్తబ్దతను మినహాయించి) అన్నింటిని కలుపుకొని సమానమైన, దీర్ఘకాలిక అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది.

భారతదేశములో పంచవర్ష ప్రణాళికల పనితీరుపై సానుకూల మరియు ప్రతికూల రేటింగ్‌లు ఉన్నాయి.

సాధనలు

1. ఆర్థిక వ్యవస్థ విస్తరణ
2. జాతీయ ఆదాయములో (National Income) మరియు తలసరి ఆదాయములో (Per Capita Income) గణనీయమైన వృద్ధి
3. పారిశ్రామిక ఉత్పత్తిలో పెరుగుదల.
4. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను వాడటాన్ని అధిగమించడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తులను పెంచడం.
5. అత్యంత వైవిధ్యభరితమైన ఆర్థిక వ్యవస్థ.

9.5 విద్య, శాస్త్రీయ మరియు సాంకేతిక విజ్ఞానము (Education, Science and Technology)

(అ) విద్య (Education)

విద్య మరియు ఆరోగ్యము సామాజిక రంగములో ఉన్నాయి. విద్య మరియు ఆరోగ్య సూచికలు ఒక దేశము యొక్క అభివృద్ధిని అంచనా వేయడానికి ప్రమాణాలు. భారతదేశములో అక్షరాస్యత 1951లో 18.3% నుండి 2011 నాటికి 74% పెరిగినది. పురుషులలో 82%, స్త్రీలలో 65% అక్షరాస్యత కలిగి ఉన్నారు. ఇది పోల్చి చూసిన పురుషుల అక్షరాస్యత శాతము కంటే స్త్రీ అక్షరాస్యత శాతము వెనుకబడి ఉన్నది. ప్రాథమిక పాఠశాలల నుండి ఉన్నత పాఠశాలల వరకు పాఠశాలల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. ఉన్నత విద్యా కేంద్రాల సంఖ్య కూడా పెరిగింది. 2014 - 15లో దేశములో 12.72 లక్షలు ప్రాథమిక

12th_History_Telugu_Medium_Chapter_9.indd 155 15/03/2023 14:26:49

మరియు మాధ్యమిక పాఠశాలలు, 2.45 లక్షల ఉన్నత మరియు మహోన్నత పాఠశాలలు, 43 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 316 రాష్ట్రీయ విశ్వవిద్యాలయాలు, 122 డీమ్డ్ విశ్వవిద్యాలయాలు, 181 రాష్ట్రీయ ప్రైవేటు విశ్వవిద్యాలయములు నడుపబడుచున్నవి.

పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో మధ్యలో బడిని వదిలివెళ్ళే (Drop-out children) పిల్లలు ఎక్కువగా పేద కుటుంబాలకు చెందినవారు. బాలికలలో మధ్యలో బడిని వదిలి వెళ్ళే వారి సంఖ్య చాలా ఎక్కువ. నమోదు (Enrolment) మరియు మధ్యలో బడిని వదిలి వెళ్ళే (Drop-out) రేట్లలో గణనీయమైన ప్రాంతీయ తేడాలున్నాయి. కాబట్టి పేద రాష్ట్రాలు మరియు ప్రాంతాలలో పాఠశాల విద్యాస్థాయి తక్కువగా ఉంది. అందరికీ విద్య (సర్వశిక్షా అభియాన్) (Sarva Shiksha Abhiyan [SSA]), రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (Rashtriya Madhyamik Shiksha Abhiyan [RMSA]) మరియు ఇటీవల సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా విద్యార్థులు మధ్యలో నిలిచిపోవు సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వము వివిధ ప్రయత్నాలు చేస్తున్నది.

(ఆ) శాస్త్రీయ మరియు సాంకేతిక విజ్ఞానము (Science and Technology)

ఇండియా శాస్త్ర మరియు సాంకేతిక పరిశోధన సంస్థల అభివృద్ధిలో చాలా పురోగతి సాధించింది. 1909లో స్వాతంత్ర్యము పొందడానికి ముందు భారతదేశములో స్థాపించబడిన ఏకైక పరిశోధన సంస్థ J.R.D. TATA మరియు మైసూరు మహారాజు యొక్క ఆర్థిక సహాయంతో బెంగళూరులో స్థాపించబడిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (Indian Institute of Science [IISc]) మాత్రమే.

టాటా యొక్క ఆర్థిక సహాయముతో టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (Tata Institute of Fundamental Research [TIFR]) డాక్టర్ హోమి J. బాబా వారి చొరవతో 1945లో స్థాపించబడినది. గణితము మరియు శుద్ధ శాస్త్రీయ రంగాలలో పరిశోధనలను ప్రోత్సహించడానికి దీనిని ఏర్పాటు చేశారు. పూనెలోని నేషనల్ కెమికల్ లాబోరేటరీ (National Chemical Laboratory) న్యూఢిల్లీలోని నేషనల్ ఫిజిక్స్ లాబోరేటరీ (National Physics Laboratory) దేశ స్వాతంత్ర్య సమయములో స్థాపించబడినది. అప్పటి నుండి ఖగోళ శాస్త్రము (Astrophysics), భూగర్భశాస్త్రము/ భూభౌతిక శాస్త్రము (Geology/Geo-physics), జీవకణ మరియు అణు జీవశాస్త్రాలు (Cellular and molecular biology), గణిత శాస్త్రాలు (Mathematical sciences) మరియు మరెన్నో శాస్త్ర రంగములో సంస్థలు పెరుగుతునే ఉన్నాయి.



ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు

శాస్త్ర మరియు పరిశ్రమ పరిశోధనా సంఘము (Council of Scientific and Industrial Research - CSIR) అనే ఒక గొడుగు క్రింద పరిశోధన సంస్థలు నడుపబడుచున్నవి. ఈ CSIR సంస్థ అప్లైడ్ సైన్స్ అనువర్తిత శాస్త్రాలు (Applied sciences) భారీయంత్రాలు, ఔషధాలు, విమానాలు మొదలగు వాటిమీద పరిశోధనలు చేయుచున్నవి.

అణుశక్తి కమీషన్ సైన్స్ (Atomic Energy Commission science) అభివృద్ధికి నోడల్ ఏజెన్సీ (Nodal agency) అణు ఆయుధాల ఉత్పత్తిపై దృష్టి పెడుతుంది. ఇది సైనిక ప్రాముఖ్యత, అటామిక్

12th_History_Telugu_Medium_Chapter_9.indd 156 15/03/2023 14:26:50

ఎనర్జీ, అధారిటీ శాస్త్రీయ పరిశోధన కోసం అనేక సంస్థలకు నిధులు సమకూరుస్తుంది.

పరిశోధనా మరియు అభివృద్ధిని సాధించడానికి విస్తరించిన మరో రంగం వ్యవసాయం. ఈ రంగములో అధ్యయనాలను భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ (Indian Council of Agricultural Research [ICAR]) సమన్వయం చేస్తుంది. దీని పరిశోధన వ్యవసాయమునకు మాత్రము పరిమితము కాకుండా చేపల పెంపకం (Aquaculture), అటవీ (Forestry), పాడిపరిశ్రమ (Dairy Industry), మొక్కల జన్యుశాస్త్రం, బయోటెక్నాలజీ, వరి, బంగాళదుంపలు, దుంపలు, పండ్లు మరియు పంట తెగుళ్ళు నివారణ సహాయక కార్యకలాపాలపై కూడా దృష్టి పెట్టింది. వ్యవసాయ విద్యాలయాలు కూడా విద్యా బోధన మరియు వ్యవసాయ పద్ధతులపై పరిశోధనలలో చురుకుగా పాల్గొనుచున్నవి. భారతదేశములో 67 వ్యవసాయ విశ్వవిద్యాలయాలున్నాయి. (Agricultural universities) వీటిలో మూడు విశ్వవిద్యాలయాలు తమిళనాడులో ఉన్నాయి.



ఐఐటీ, చెన్నై

ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (Indian Institutes of Technology [IIT]) ఇంజనీరింగ్‌లో వివిధ విభాగాల కొరకు స్థాపించబడిన ఒక ప్రత్యేక సంస్థ. మొదటి IIT ఖరగ్‌పూర్‌లో స్థాపించబడింది. తరువాత ఢిల్లీ, ముంబాయి, కాన్పూర్ మరియు చెన్నైలలో స్థాపించబడ్డాయి. ప్రస్తుతం మన దేశంలో 23 IIT లు నడుపబడుచున్నవి. ఇవి కాకుండా 31 నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (National Institutes of Technology [NIT]) మరియు 23 ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలు (Indian Institutes of Information Technology [IIIT]) ఉన్నాయి.

ఇటువంటి పురోగతి సాధించినప్పటికీ, అభివృద్ధి చెందిన దేశాలు మరియు చైనా సాధించిన పురోగతిని చేరుకోవడానికి భారతదేశం శాస్త్రీయ పరిశోధనలో చాలా దూరం పయనం చేయవలసి ఉన్నదనే ప్రధాన అభిప్రాయము ఉన్నది. దేశములో అనేక శాస్త్రీయ పరిశోధనా సంస్థలు ఉన్నప్పటికీ సైద్ధాంతిక పరంగా ఈ రంగంలో పరిశోధనల సహకారం చాలా పరిమితంగా ఉంటూ నిరాశపరిచింది.

సారాంశము

- భారతదేశము స్వాతంత్ర్యము పొందిన సమయములో ఆర్థికముగా అభివృద్ధి చెందని దేశము. రాజ్యాంగాన్ని రూపొందించిన వారు దేశాన్ని సామ్యవాద ప్రజాస్వామ్యంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించుకొన్నారు. అందువల్ల సామాజిక న్యాయం కోసం భరోసా ఇవ్వడం ప్రభుత్వము యొక్క ప్రాధాన్యత.
- వ్యవసాయ పరిస్థితిని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యతలలో మొదటిగా మారింది. కౌలు విధానం, భూసంస్కరణలు మరియు భూపరిమితి అమలు ద్వారా సంస్థాగత బలహీనతలను తొలగించడానికి సంస్కరణ చర్యలు తీసుకొన్నారు. ఇవి కొంత వరకు విజయవంతమయ్యాయి. కాని నిజంగా వ్యవసాయ పరిస్థితులను పూర్తిగా మెరుగవలేదు.
- 1960లలో ఆహార ధాన్యాల కొరత తీవ్రంగా ఉంది. ఆవిధంగా వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వము సాంకేతికతవైపు మళ్ళింది. అందువలన అధిక దిగుబడినిచ్చే క్రియాశీల విత్తనములు (HYV)ను

12th_History_Telugu_Medium_Chapter_9.indd 157 15/03/2023 14:26:50

ప్రవేశపెట్టారు. నీటిపారుదల రసాయన ఎరువులు, పురుగు మందులలో పెట్టుబడులు పెట్టారు. ఈ కార్యక్రమాలు భారతదేశములో ఆహార భద్రతను నిర్ధారించినప్పటికీ, అవి పర్యావరణముపై ప్రతికూల ప్రభావాన్ని చూపాయి.

- గ్రామీణ ప్రాంతాలలో పేదరికములో నివసించే ప్రజల నిష్పత్తి తగ్గలేదు. ఏకీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం (IRDP) గ్రామీణ పేదరికమును నిర్మూలించుటకు చేపట్టు సంయుక్త ప్రయత్నము గ్రామీణ పేదరికమును తగ్గించలేదు. జనాభా పెరుగుదల కారణముగా దారిద్ర్యరేఖ దిగువ నివసించు ప్రజల సంఖ్య కూడా తగ్గలేదు.
- గ్రామీణ కుటుంబాలకు చట్టబద్ధంగా పని కోరే హక్కును కల్పించిన మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రస్తుతం ఉద్యోగాలు సృష్టించే అతి పెద్ద కార్యక్రమము.
- నెహ్రూ ఒక సమసమాజాన్ని సృష్టించడానికి కట్టుబడియున్నారు. భారీ పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి దారి తీస్తుందని ఆయన ప్రకటించారు. అభివృద్ధి యొక్క దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్ధారించడానికి మరియు ప్రైవేటు రంగానికి చెందిన యజమానుల దోపిడిని నిరోధించడానికి ప్రభుత్వము ప్రైవేటు రంగాన్ని పరిమితం చేస్తుందని ఆయన ప్రకటించారు.
- అధిక పెట్టుబడి ఉక్కు, భారీ యంత్రాలు, ఇంజనీరింగ్ యంత్రాలు మరియు సాధనాలను తయారుచేయడానికి దేశములోని అనేక ప్రాంతాలలో కర్మాగారాలను ఏర్పాటు చేసిరి. ఈ ప్రాజెక్టు భారతదేశాన్ని వృత్తిపరంగా అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ యొక్క స్థితికి నెట్టివేసింది. ఏదేమైనా, విస్తృతశ్రేణి ఉత్పాదకత సేవలను కలిగియున్న ప్రభుత్వరంగం యొక్క విస్తరణ భారీ నష్టాలకు దారితీసింది. చివరికి ప్రభుత్వము ఆర్థిక వ్యవస్థను సరళీకృతము చేసింది. లైసెన్సింగ్ మరియు ఆంక్షలను రద్దు చేసింది. స్వేచ్ఛా మార్కెట్ శక్తులను ఆర్థిక వ్యవస్థను నడపడానికి అనుమతించింది.
- పంచవర్ష ప్రణాళికలను రూపొందించడానికి ప్రణాళిక సంఘము ఏర్పరచబడినది. ఇది దేశ వనరులను అంచనా వేసింది మరియు ఆర్థిక వ్యవస్థ యొక్క ఉప రంగాల అభివృద్ధికి లక్ష్యాలను నిర్దేశించింది. అక్షరాస్యత మరియు దేశంలో పాఠశాలలు మరియు కళాశాలల స్థాపనలో గణనీయమైన పురోగతి సాధించింది.
- శాస్త్రీయ పరిశోధనా సంస్థల సంఖ్య (శుద్ధ విజ్ఞానశాస్త్రము మరియు అనువర్తిత విజ్ఞానశాస్త్రం) అద్భుతంగా పెరిగింది. ఇలాంటి వివిధ ఇంజనీరింగ్ విభాగాలు, విద్యను అందించడానికి అనేక ప్రాంతాలలో సాంకేతిక సంస్థలు ఏర్పాటు చేశారు. అదనంగా, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల సంఖ్య విపరీతంగా పెరిగింది.

మూల్యాంకనము

KZQHM

I. సరియైన సమాధానమును ఎన్నుకొనండి.

1. క్రింది వాటిని కాలక్రమములో వ్రాయుము.
   (i) జమిందారీ నిర్మూలన చట్టాలు
   (ii) అధిక దిగుబడినిచ్చే క్రియాశీల రక విత్తనాల్ని ఉపయోగించడం
   (iii) తమిళనాడు మొదటి భూపరిమితి చట్టం

   క్రింద ఇవ్వబడిన సంకేతాల నుండి జవాబును ఎంచుకోండి.

   (అ) ii, i, iii (ఆ) i, iii, ii
   (ఇ) iii, ii, i (ఈ) ii, iii, i

2. భారత ప్రభుత్వము _____ రకపు అభివృద్ధికి కట్టుబడి ఉంది.
   (అ) పెట్టుబడి విధానము
   (ఆ) సామ్యవాద విధానము

12th_History_Telugu_Medium_Chapter_9.indd 158 15/03/2023 14:26:50

(ఇ) దైవిక విధానము

(ఈ) పరిశ్రమ రంగము

3. భారతదేశ రాజ్యాంగములో మొదటి సవరణ ఎప్పుడు జరిగింది?
(అ) 1951 (ఆ)1952 (ఇ)1976 (ఈ) 1978

4. ఇచ్చిన సమాధానం క్రింది వాటి నుండి సరియైన సమాధానమును ఎన్నుకోండి.

అ. పారిశ్రామిక అభివృద్ధి విధాన తీర్మానం	-	1. 1951-56
ఆ. భారతదేశ విజ్ఞాన సంస్థ	-	2. రెండవ పంచవర్ష ప్రణాళిక
ఇ. మహలోనో బిస్	-	3. 1909
ఈ. మొదటి పంచవర్ష ప్రణాళిక	-	4. 1956

	అ	ఆ	ఇ	ఈ
(అ)	1	2	3	4
(ఆ)	3	1	4	2
(ఇ)	4	3	2	1
(ఈ)	4	2	3	1

5. భూసంస్కరణ చట్టము తమిళనాడులో రెండవసారి ఎప్పుడు అమలు పరచబడినది?
(అ) 1961 (ఆ) 1972 (ఇ) 1976 (ఈ) 1978

6. భూదాన ఉద్యమమును స్థాపించినదెవరు?
(అ) రామ్‌మనోహర్ లోహియా

(ఆ) జయప్రకాశ్ నారాయణన్

(ఇ) వినోబా భావే

(ఈ) సుందర్‌లాల్ బహుగుణ

7. **కథనము (A):** భూస్వామ్యాన్ని రద్దుచేయడం ప్రధాన ఉద్దేశములో కొంత భాగాన్ని మాత్రమే చేరుకొంది.
కారణము (R) : చాలా మంది భూస్వాములు కౌలుదారులను తొలగించి, తమ నియంత్రణలో వ్యవసాయం చేసే హక్కును పొందారు.
(అ) కథనము, కారణము రెండును సరియైనవి. కారణము కథనమును వివరించును.

(ఆ) కథనము, కారణము రెండును సరియైనవి. కారణము కథనమునకు సరియైన వివరించుట లేదు.

(ఇ) కథనము సరి; కారణము సరికాదు.

(ఈ) కథనము సరికాదు; కారణము సరి.

8. పారిశ్రామిక అభివృద్ధి మరియు నియంత్రణ చట్టము ఏ సంవత్సరములో ఆమోదించబడినది?
(అ) 1951 (ఆ) 1961 (ఇ) 1971 (ఈ) 1972

9. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిని హామీ చట్టం ఏ సంవత్సరములో ఆమోదించబడింది?
(అ) 2005 (ఆ) 2006 (ఇ) 2007 (ఈ) 2008

10. భారత ప్రభుత్వరంగ సంస్థలు ఏ సంవత్సరములో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నాయి?
(అ) 1961 (ఆ) 1991 (ఇ) 2008 (ఈ) 2005

11. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREG) ఒక వ్యక్తికి ఎన్ని రోజులు ఉపాధిని అందిస్తుంది?
(అ) 200 (ఆ)150 (ఇ)100 (ఈ)75

12. టాటా ప్రాథమిక పరిశోధనా సంస్థ ఎప్పుడు స్థాపించబడినది?
(అ) 1905 (ఆ) 1921 (ఇ) 1945 (ఈ) 1957

13. 1951లో భారతదేశములో ఎన్ని ప్రభుత్వ సంస్థలు కార్యాచరణలో నుండెను?
(అ) 5 (ఆ) 7 (ఇ) 6 (ఈ) 225

II. సంక్షిప్త సమాధానాలు వ్రాయుము

1. దేశము స్వాతంత్ర్యము పొందినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థపై వ్యాఖ్యను వ్రాయండి.

2. జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వములోని క్రొత్త ప్రభుత్వము యొక్క బాధ్యతలు ఏమిటి?

3. సామ్యవాద సామాజిక వ్యవస్థను గురించి మీకు ఏమి తెలియును.

4. భారత స్వాతంత్ర్యము తరువాత ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటుపై రెండు ముఖ్యమైన అభిప్రాయాలను తెలుపుము.

5. భూదాన ఉద్యమమును గూర్చి వ్రాయండి.

12th_History_Telugu_Medium_Chapter_9.indd 159 15/03/2023 14:26:50

III. క్లుప్తముగా సమాధానం ఇవ్వండి

1. కౌలు సంస్కరణల లక్ష్యాలు ఏమిటి?
2. భారతదేశములో హరిత విప్లవం (Green Revolution) యొక్క పరిణామాలు ఏమిటి?
3. 1980లో కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఏకైక గ్రామీణాభివృద్ధి కార్యక్రమమును వివరించండి?
4. భారతీయ వ్యవసాయము వెనుకబడుటకు కారణమేమి?
5. ప్రభుత్వ రంగ సంస్థలు కనిష్ట ప్రతిభ కనపరచడానికి కారణాలేవి?

IV. వివరముగా జవాబులిమ్ము

1. గ్రామీణ పునర్నిర్మాణమునకు సంబంధించి భారతప్రభుత్వము తీసుకొన్న చర్యలను తెలపండి.
2. స్వతంత్ర భారతదేశములో విద్యాభివృద్ధిని అంచనా వేయండి.
3. మొదటి రెండు పంచవర్ష ప్రణాళికల విజయాలను అంచనా వేయండి.
4. భారత స్వాతంత్ర్యము తరువాత శాస్త్రీయ పరిశోధన మరియు సాంకేతిక సంస్థల అభివృద్ధిపై పరిశీలన చేయుము.

V. కార్యాచరణ

1. సరళీకరణ, ప్రపంచీకరణ మరియు ప్రపంచీకరణ విధానాల అనుకూల మరియు ప్రతికూల ఫలితాలను గూర్చి తరగతిలో చర్చ జరుపుము.

పరిశీలనా గ్రంథాలు

1. Gaurav Dutt and Ashwani Mahajan Sundaram, *Indian Economy,* S. Chand and Co., 2015.
2. C.S. Murty, "Agrarian Relations and Policy", in Kanakalatha Mukund (ed.) *Andhra Pradesh Economy in Transition,* (1990), Centre for Economic and Social Studies and Booklinks Corporation, Hyderabad.
3. Official Websites of the Council for Scientific and Industrial Research (CSIR), Indian Council of Agricultural Research (ICAR) and Ministry of Human Resources Development (MHRD).

పదకోశము

socialism	a political and economic theory which advocates that the means of production, distribution and exchange should be owned by the community as a whole.	సామ్యవాదము
reconstruction	the process of rebuilding or creating something again.	పునర్నిర్మాణము
zamindari system	a system of landholding and tax collection in British India.	జమీందారివ్యవస్థ
tenancy	occupancy of land, a house, under a lease or on payment of rent	అద్దె (కౌలు)
legislation	the act of making or enacting laws.	చట్టం
land ceiling	quantum of land to be owned by an individual or a family under the prescribed law	భూపరిమితి
public sector	economic fields under the control of state	ప్రభుత్వరంగము
literacy	the quality or state of being literate, especially the ability to read and write.	అక్షరాస్యత

12th_History_Telugu_Medium_Chapter_9.indd 160 15/03/2023 14:26:50

అధ్యాయము
10

ఆధునిక ప్రపంచము – హేతువాద యుగము

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు క్రింది అంశాలను గూర్చి అవగాహన చేసుకొంటారు.

- ఇటలీలో పునరిజ్జీవనం మరియు పశ్చిమ ఐరోపాలో దాని వ్యాప్తి.
- కొత్త భూభాగములు మరియు సముద్ర మార్గాల ఆవిష్కరణ.
- వాణిజ్య విప్లవము మరియు దాని ప్రభావం.
- ప్రొటెస్టంట్ సంస్కరణ మరియు కాథలిక్ వ్యతిరేక సంస్కరణ.
- పశ్చిమ ఐరోపాలో రాచరిక ప్రభుత్వాల (monarchies) పెరుగుదల మరియు జాతీయ రాజ్యముల ఆవిర్భావం.

పరిచయం

15 మరియు 16వ శతాబ్దాలలో ఏర్పడిన మూడు గొప్ప సంఘటనలు పునరుజ్జీవనం, భౌగోళిక ఆవిష్కరణలు మరియు సంస్కరణలు, మధ్యయుగాల నుండి ఆధునిక యుగ పరివర్తనను సూచిస్తున్నాయి. పునరుజ్జీవనం యొక్క సారాంశం మానవులకు ప్రకృత్తి కేంద్రీకృతంగా ఏర్పడిన మతమును రెండవ స్థానానికి పరిమితం చేసింది. ఆధునిక ప్రపంచం ఏర్పడుటలో పునరుజ్జీవనం తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఇది ఐరోపా యొక్క భౌగోళిక ఊహలను ప్రేరేపించింది కొలంబసు విజయం విదేశీ సంస్థలను ఎంతో ప్రోత్సహించింది. కాథలిక్ చర్చికి వ్యతిరేకంగా చేసిన తిరుగుబాట్లు మతం యొక్క ముఖచిత్రాన్ని మార్చివేసి, మత వైఖరులందు ప్రధాన మలుపును గుర్తించింది. రాచరిక ఏకీకరణకు మరియు స్థిరపరచుటకు చేపట్టిన ప్రయత్నాల పలితంగా స్పెయిన్, ఫ్రాన్స్ మరియు ఇంగ్లాండులందు జాతీయ రాజ్యాలు ఏర్పడుటకు మార్గ మేర్పడెను.

10.1 ఇటలీలో పునరుజ్జీవనం మరియు పశ్చిమ ఐరోపాలో దాని వ్యాప్తి

పునరుజ్జీవనం యొక్క ముఖ్యత్వము (Significance of Renaissance)

లాటిన్ నుండి ఉద్భవించిన పునరుజ్జీవనం (Renaissance) అనే పదానికి "పునర్జన్మ" (rebirth) లేదా పునర్వికాసము (revival) అని అర్థం. ఇది గ్రీకు మరియు రోమను ప్రాంతాలలో శాస్త్రీయ సాహిత్య అధ్యయనం పట్ల ఏర్పడిన తక్షణ ఆసక్తిని గుర్తించును. ఏదేమైన, ఈ అభివృద్ధి సమయంలో పునరుజ్జీవనం ప్రాచీన గ్రీకు మరియు రోమన్ శాస్త్రీయ సాహిత్యాన్ని నేర్చుకోవడమే కాదు, దానిని పునరుద్దరించడం కూడా. కళ, సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, తత్వశాస్త్రం, విద్య, మతం మరియు రాజకీయ రంగాలలో కొత్త విజయాలు రూపొందాయి. పునరుజ్జీవనం అనేక ఆలోచనలను కలిగి యుండెను. వాటిలో గుర్తించదగినవి మానవతావాదం, సంశయవాదం, వైయక్తికవాదం, మరియు లౌకికవాదం.

12th_History_Telugu_Medium_Chapter_10.indd 161 15/03/2023 14:55:56

మతగురువులు, ప్రభువుల భాగస్వామ్యం లేకుండా, సామాన్య ప్రజల భాగస్వామ్యాన్ని పొందడమే పునరుజ్జీవనం యొక్క విశిష్టత.

పునరుజ్జీవనానికి కారణాలు (Causes of Renaissance)

(i) శిలువ (Crusades) యుద్ధముల అనుభవ పాఠాలు, (శిలువ యుద్ధముల ముఖ్య ఉద్దేశము పవిత్ర భూమిని ముస్లిం పాలన నుండి విముక్తి కలిగించ వలయునని క్రైస్తువులు భావించుట). వెనిస్, ఫ్లోరెన్స్, జేనోవా, లిస్బన్, పారిస్, లండన్, ఆంట్వెర్ప్ (Antwerp), హాంబర్గ్ మరియు నురేమ్బెర్గ్ వంటి స్వతంత్ర వాణిజ్య నగరాల పెరుగుదల; అనేక మంది సందర్శకుల తాకిడి పారిస్(ఫ్రాన్స్), ఆక్స్ఫర్డ్ (ఇంగ్లాండు) మరియు బోలోగ్నో (ఇటలీ)లలో విశ్వవిద్యాలయాల స్థాపన పునరుజ్జీవన పుట్టుకకు అవసరమైన ప్రాథమిక పరిస్థితులను సృష్టించాయి.

(ii) తాత్విక చర్చలు పదకొండవ శతాబ్దం ప్రారంభంలో ప్రారంభమై, తద్వారా పలువురు మేధావులు రూపొందిరి. రోజర్ బేకన్ (1214 – 1294) పదమూడవ శతాబ్దపు ప్రముఖ మేధావులలో ఒకరు. ఆక్స్ఫర్డ్‌కు చెందిన ఇంగ్లీష్ ప్రొఫెసర్ 'రోజర్‌బేకన్'ను "ఆధునిక ప్రయోగాత్మక విజ్ఞాన పితామహుడు" అని పిలుస్తారు. మానవాళిని మతం మరియు అధికారం ద్వారా కాకుండా హేతుబద్ధీకరణ ద్వారా పరిపాలించాలని ఆయన కోరుకున్నారు.


రోజర్‌బేకన్

(iii) 1393లో కాన్స్టాంటినోపుల్‌కు చెందిన ప్రసిద్ధ పండితుడు మాన్యువల్ క్రిసలోరాస్, తురుష్కుల నెదిరించి యుద్ధం చేయుటకు పాశ్చాత్య దేశాల సహాయం కోసం బైజాంటైన్ చక్రవర్తి చేసిన అభ్యర్థనతో వెనిస్‌ను సందర్శించాడు. క్రిసలోరాస్ ఫ్లోరెన్స్ విశ్వవిద్యాలయంలో గ్రీకు సాహిత్య అధ్యాపకునిగా ఉద్యోగం లభించింది. ఇతర బైజాంటైన్ పండితులు పదిహేనవ శతాబ్దం ప్రారంభంలో ఇటలీకి వలస వచ్చారు. ఈ పండితులచే ప్రేరణ పొందిన ఇటాలియన్ పండితులు వ్రాతప్రతుల పరిశోధన కొరకు కాన్స్టాంటినోపుల్ మరియు బైజాంటియం నగరాలను 1413 – 1423 మధ్య సంవత్సరలో జియోవన్నీ బొరిస్పాచే సోపోకిల్స్, యూరిపైడ్సె మరియు తుసిడైడ్స్ రచనలలో సహా దాదాపు 250 వ్రాత ప్రతులు తీసుకురాబడెను. 1453లో కాన్స్టాంటినోపుల్ పతనం తరువాత, పశ్చిమ ఐరోపాకు శాస్త్రీయ పండితులు వలసలు చేపట్టడంతో శాస్త్రీయ అధ్యయనాలకు ప్రోత్సాహం లభించింది.

(iv) బైజాంటైన్ ప్రపంచం క్రైస్తవమతానికి పండితులను మరియు తత్వవేత్తలను మాత్రమే కాకుండా కాగితాన్ని కూడా అందించింది. నిజానికి క్రీ.పూ. (క్రీస్తుపూర్వం) రెండవ శతాబ్దంలో చైనా దేశం కాగితాన్ని కనిపెట్టినప్పటికి జర్మీనీకి పద్నాలుగో శతాబ్దంలో మాత్రమే లభించింది. కదిలే టైప్‌రైటర్లు మరియు ముద్రణ యంత్రాలను జోహన్నెస్ గుటెన్‌బర్గ్ కనుగొన్నారు. ముద్రణ తరువాత ప్రపంచ మేధోజీవితం ఇంకా ఎక్కువ ఉద్వేగాన్ని పొంది, విజ్ఞానం వేగంగా వ్యాపించింది.

పునరుజ్జీవనానికి పుట్టినిల్లు ఇటలీ (Italy as the birthplace of Renaissance)

పునరుజ్జీవనోద్యమానికి మాతృభూమి అయిన ఇటలీలో ప్రారంభమైన పునరుజ్జీవనము, పశ్చిమ ఐరోపాలోని ఇతర నగరాలకు వ్యాపించింది. ఇటాలియన్లు తాము రోమన్ వారసులం అనే నమ్మకాన్ని సమర్థించారు. వారి వారసత్వం

12th_History_Telugu_Medium_Chapter_10.indd 162 15/03/2023 14:55:56

గురించి గర్వించారు. లాటిన్ క్రైస్తవం కల్గిన ఇతర ప్రాంతాల కంటే అధిక లౌకిక సంస్కృతిని ఇటలీ కల్గియుండెను. పాతకాలపు చర్చిలు మరియు చిత్రలేఖనాలు మబ్బుగా ఉన్నాయని మరియు ప్రాచీన సంప్రదాయాలు ఇబ్బందికరంగా ఉన్నాయని వారు అర్థం చేసుకున్నారు. తమ అభిరుచులను నెరవేర్చుకొనెడి ప్రయత్నంలో, వారు లాటిన్లో వ్రాసిన పుస్తకాలను కనుగొన్నారు. వారి పూర్వీకులు వ్రాసిన విధంగానే లాటిన్ రాయడం నేర్చుకున్నారు. వారు గ్రీకు భాషను కూడా నేర్చుకున్నారు. మరియు పెరికిల్స్ కాలానికి చేందిన ఏథెన్స్ ప్రజల అద్భుత రచనలు మరియు గ్రీకు మరియు రోమన్ సంస్కృతుల పూర్వపు రచనలను కనుగొన్నారు. ఇటాలియన్ విశ్వవిద్యాలయాలు ప్రధానంగా న్యాయశాస్త్రం మరియు తత్వశాస్త్రం అధ్యయనం కోసం స్థాపించబడినవి.

మెడిసి కుటుంబము – ఇటలీలోని సగరములలో ఫ్లోరెన్స్ ఒకటి. ఇది మెడిసి అనే శక్తివంతమైన వ్యాపార కుటుంబం చేత ప్రభావితమైంది. 1434 మరియు 1464 మధ్యకాలంలో ఇటలీ అంతటా అనేక శాఖలలో బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహించెడి కోసియో డి మెడిసి ప్రభుత్వ పనితీరుపై పరోక్షనియంత్రణ కలిగి ఉన్నారు. అతని మరణానికి తరువాత, అతని మనవడు లోరెంజో బాధ్యతలు స్వీకరించి ప్రభుత్వాన్ని నియంత్రించారు. అతడిని " లో రెంజో ది మాగ్నిఫిసెంట్ " అని పిలిచేవారు. ఈ కాలంలో మెడిసి కుటుంబం మైఖెలాంజెలో మరియు లియోనార్డో డావిన్సీతో సహా చాలా మంది కళాకారులను పోషించింది.

ఇటలీ మధ్యధరా సముద్ర ప్రాంత మధ్యలో అమరియున్నందున, తూర్పు దేశాలతో వాణిజ్య పునరుద్ధరణ ద్వారా ఇటాలియన్ నగరాలు ఎంతో ప్రయోజనం పొందాయి. పద్నాలుగో శతాబ్దంలో సముద్ర మార్గ వ్యాపారంలో నిమగ్నమైన ఇటాలియన్ నగరాలు సంపన్న నగరాలుగా మారాయి. ఫ్లోరెన్స్‌లోని మెడిసి కుటుంబం మరియు మిలన్‌లోని స్ఫోర్జా కుటుంబం పునరుజ్జీవనోద్యమ కాలంలో సంపన్న కుటుంబాలుగా మారాయి.

ఇటలీ పునరుజ్జీవనోద్యమంలో గొప్ప చిత్రకారులను ఆదరించిన ఘనత ఐదవ నికోలస్, రెండవ పియస్, రెండవ జూలియస్ మరియు పదవ లియో మొదలగు పోప్ (Pope) లకు చెందును.

పునరుజ్జీవనోద్యమానికి మాతృభూమిగా ఫ్లోరెన్స్ (Florence as Home of Renaissance)

సాహిత్యంలో పునరుజ్జీవనం



దాంటే



పెట్రార్క్

పదమూడవ మరియు పద్నాలుగో శతాబ్దాలలో ఫ్లోరెన్స్ ఇద్దరు గొప్ప ఇటాలియన్ భాషా కవులైన డాంటే (Dante) (1265 - 1321) మరియు పెట్రార్క్‌ను కలిగియుండెను. డాంటే యొక్క 'డివైన్ కామెడీ' (divine comedy) మధ్య యుగ సంస్కృతికి సంక్షిప్తరూపం. ఇది దైవిక కృప ద్వారా మానవాళికి మోక్షం, మానవ ప్రేమ, దేశప్రేమ, సహజ దృగ్విషయాలపై ఆసక్తి, స్వేచ్ఛా మరియు ఐక్య ఇటాలియన్ దేశం కోసం కోరిక వంటి అనేక ఇతర ఇతివృత్తాలతో నిండి ఉండినది.

పెట్రార్క్ (1304-1374) లాటిన్ మరియు ఇటాలియన్ రెండు భాషలలోను రచనలు చేసారు. దార్శనిక మానవతావాది అయిన ఇతడు 'ఇటాలియన్ సాహిత్య పునరుజ్జీవన పితామహుడు' (Father of Italian Renaissance Literature) గా పరిగణించబడెను. పెట్రార్క్ యొక్క పరిశోధనా గుణం మరియు శాస్త్రీయ రచయితలపై అభిమానం

12th_History_Telugu_Medium_Chapter_10.indd 163 15/03/2023 14:55:56

అతని సాహిత్య ప్రయాణానికి తోడ్పడింది. గ్రీకు మరియు రోమనుల వ్రాత పత్రాల కోసం మతగురువుల గ్రంథాలయాలను శోధించెను. సిసిరో లేఖలను ఆయన తిరిగి కనుగొనడం 14వ శతాబ్దపు ఇటలీ చరిత్రలో ఒక మఖ్యమైన ఘట్టముగా చెప్పబడుచున్నది.



బోకాసియో

ఫ్లోరెన్స్ నగరమునకు చెందిన జియోవన్నీ బోకాసియో (1313–1375) ప్లేగ్ అనే ప్రాణాంతక వ్యాధి బారి నుండి రక్షించుకొనుటకు ఫ్లోరెన్స్ వెలుపల ఒక విలాస భవనములో బస చేసిన సమయంలో ఏడుగురు – యువతులు, ముగ్గురు యువకులు చెప్పిన 100 కథలను డెకామెరాన్ అను పేరుతో పుస్తకముగా ప్రచురించెను.

నికోలో మాకియవెల్లి (1469–1527)

నికోలో మాకియవెల్లి యొక్క 'ది ప్రిన్స్' అనే రచన పాలకులకు రాజకీయ మార్గదర్శిగా యుండినది. తాను పరిపాలించు దేశపు రాజ్యాధికారం మరియు రక్షణ ఆ దేశ పాలకుని ముఖ్య బాధ్యత అని విశ్వసించెను. న్యాయం, కరుణ మరియు ఒప్పందాల అమలు అనునవి ముఖ్య బాధ్యతలకు ఆటంకముగా ఉండరాదు. ప్రతి మానవుడు స్వప్రయొజనాలను కలిగియుండుట సహజము మరియు తనపై దేశ ప్రజలు విశ్వాసము, ఆప్యాయతను ఎల్లప్పుడు చూపుదురని పాలకులు అభిప్రాయపడరాదు అని ఇతడు గట్టిగా నమ్మెను.'ది ప్రిన్స్' అనే గ్రంథములో ఒకే సమయములో మానవుడుగా, మృగముగా, సింహముగా, నక్కగా మారుటకు తెలిసియండవలెనని మాకియవెల్లి చెప్పిరి. ఎప్పుడు తన కార్యచరణ తనకు వ్యతిరేకముగా మారుతుందని తెలియనంత వరకు తన మాటను ఒకరు కాపాడుకొన లేరు. అందువలన చెప్పరాదు, ఎల్లప్పుడు నిజాయతీగా ఉండటం అనునది మిక్కిలి అనుకూలము కాదు. అయితే నిజంగానే భక్తి, మానవత్వం, నిజాయితి ఉన్నట్లుగా కనబడడం (నటించడం) ప్రయోజనాన్ని ఇచ్చును. మంచి ప్రవర్తనా గుణము మిక్కిలి ప్రయోజనాన్ని ఇచ్చును అని అతడు చెప్పెను.



మాకియవెల్లి

కళలందు పునరుజ్జీవనం

లియోనార్డో డా విన్సీ (1452–1519)



లియోనార్డో డా విన్సీ

ఫ్లోరెన్స్‌లోని ఒక చిత్రకారుడు, అతను చిత్రించిన అన్ని చిత్రాలను మరియు అవి ఒక దానితో ఒకటి ఎలా సంబంధం కలిగి ఉన్నాయో అర్థం చేసుకోవాలనుకున్నాడు. అతడే లియోనార్డో డా విన్సీ పొలములో పనిచేయు పనిపిల్ల కుమారుడు. అతడు లాటిన్ మరియు గణితమును స్వయంగా నేర్చుకున్నాడు. ఇతడు శిల్పి, గొప్ప ఆలోచనాపరుడు, విజ్ఞానవేత్త, అతడు సమాధుల నుండి శవాలను తీసుకుని, వాటిని ఖండించిచూసి, మానవ శరీర నిర్మాణం – గురించి సమగ్రంగా తెలుసుకున్నాడు. వాటిని తన చిత్రాలలో ఖచ్చితంగా చిత్రీకరించడానికి ప్రయత్నించాడు. మానవ శరీరంలోని రక్త ప్రసరణ వ్యవస్థను కనుగొన్న మొదటి వ్యక్తి ఇతడే. అతని బహుముఖ ప్రతిభ వలన డావిన్సీ "పునరుజ్జీవన మానవునికి గొప్ప ఉదాహరణగా పరిగణించబడుతున్నాడు".



(చివరి విందు) లాస్ట్ సప్పర్

12th_History_Telugu_Medium_Chapter_10.indd 164 15/03/2023 14:55:57

"వర్జిన్ ఆఫ్ ది రాక్స్" ది లాస్ట్ సప్పర్ (చివరి విందు) మరియు మోనాలిసా మొదలగునవి డావిన్సీ చిత్రించిన ఉత్తమ కళాఖండాలు (paintings), వర్జిన్ ఆఫ్ ది రాక్స్ చిత్రలేఖనంలో కన్య అయిన మేరి చీకటి నుండి బయటికి వచ్చు చుండును. బాప్టిస్ట్ యువ జాన్ క్రీస్తుశిశువును కలిగియుండును. ఆశ్రయం కోసం దొమినికన్ సన్యాసులుచే శిలువ వేయబడటానికి ముందు యేసు క్రీస్తు శిష్యులతో చేసిన చివరి విందును (Last supper) చిత్రించాడు. ప్రఖ్యాతిగాంచిన మోనాలిసా పెయింటింగ్ ఫ్లోరెన్సుకు చెందిన సంపన్న వ్యాపారి ఫ్రాన్సిస్కోడెల్ జియోకొండో భార్య అయిన 'లిసాగెరార్దిని' యొక్క చిత్రంగా పరిగణించబడుతున్నది. జియోకొండో దీనిని ధృవీకరించెను.


మోనాలిసా

మైఖేలాంజెలో (1475-1564)

1460లలో బైబిల్ హీరో డేవిడ్ యొక్క చక్కని చిత్రాన్ని చిత్రించిన ప్రారంభ చిత్రకారులలో డోనాడెల్లో ఒకరు. అతడు పునరుజ్జీవన శిల్పిగా పరగణించబడే మైఖేలాంజెలో డి లోడోవికో బ్యూనారోటి మైఖేలాంజెలో సిమోనిచే ప్రభావితం చెందాడు. రోము నందు పోప్ నిర్మించిన కేథడ్రల్ ఆఫ్ సే పేటర్స్‌కు మైఖేలాంజెలో సొగసులు దిద్దెను. అతని సెయింట్ పీటర్స్ గోపురం, డేవిడ్ వాస్తవ విగ్రహం మరియు సిస్టిన్ బాపెల్ పై కప్పులపై ఉన్న అద్భుతమైన చిత్రాలు పునరుజ్జీవనోద్యమ కళకు అద్భుతమైన ఉదాహరణలు. ఇతడు "వర్జిన్‌మేరి యొక్క పియాట్టా విగ్రహాన్ని, మరణించిన యేసుక్రీస్తుకు ప్రక్కన దీనంగా ఉన్న వర్జిన్ మేరి విగ్రహాన్ని చెక్కెను. ఈ శిల్పం మధ్య ఇటలీలోని గెరారా నుండి తెచ్చిన ఒకే పాలరాయితో చెక్కబడింది.


మైఖెలాంజ్‌లో

రఫెల్ (1483-1520)

రఫెల్ యొక్క ప్రఖ్యాత చిత్రలేఖనం మడోన్నా మరియు శిశువు (*Madonna and Child*). ఈ చిత్రలేఖనమునందు వర్జిన్ మేరి మరియు శిశువు యేసుక్రీస్తుల ప్రతిరూపాలు చిత్రంపబడియున్నది. పోప్ రెండవ జూలియస్ యొక్క గ్రంథాలయ గోడలపై మతసంబంధితమైన వివిధ ఇతివృత్తాలను రఫెల్ చిత్రించెను. వాటిలో ఒక ఇతివృత్తం స్కూల్ ఆఫ్ ఏథెన్స్. ఇది పునరుజ్జీవనోద్యమ కళపై శాస్త్రీయ ప్రభావాన్ని ఎత్తి చూపింది. ఇతడు లియోనార్డో మరియు మైఖేలాంజెలో చిత్రాలతో పాటు తానున్నట్లుగా చిత్రించుకున్నాడు.


రఫెల్

విజ్ఞానశాస్త్రము మరియు సాంకేతిక శాస్త్రము (Science and Technology)

15వ శతాబ్దము నుండి 17వ శతాబ్దముల మధ్యకాలం విజ్ఞానశాస్త్రము అతివేగముగా అభివృద్ధి చెంది శాస్త్రీయ విప్లవానికి దారి తీసింది. ఈ కాలపు శాస్త్రవేత్తలు చర్చిని వ్యతిరేకించ వలసి వచ్చింది ఎందుకంటే ప్రజలు దేవున్ని ప్రశ్నించడం, ఆలోచించడం మరియు ఆచరణాత్మక ప్రయోగాలలో పాల్గొనడం చర్చికి ఇష్టంలేదు.


నికోలస్ కోపర్నికస్

పోలిష్ దేశ శాస్త్రవేత్త నికోలస్ కోపర్నికస్ (1473-1543) సౌర కుటుంబములో సూర్యుడు కేంద్రముగా ఉండి, భూమి మరియు ఇతర గ్రహాలు సూర్యుని చుట్టూ తిరుగుతున్నాయి అనే సౌరకేంద్రీయ (heliocentric) సిద్ధాంతాన్ని ప్రతిపాదించెను. భూమి కేంద్రముగా (geocentric) గ్రహాల కదలికలు ఉన్నాయనెడి చర్చి సిద్ధాంతానికి

12th_History_Telugu_Medium_Chapter_10.indd 165 15/03/2023 14:55:59

ఇది పూర్తి వ్యతిరేకము. చర్చి అభిప్రాయానికి వ్యతిరేకము అన్ని క్రైస్తవ సంప్రదాయములకు వ్యతిరేకముగా భావించిబడెను. దీనివలన తన జీవితపు చివరిదశ వరకు ఖగోళవస్తువుల భ్రమణము అనెడి తన రచనల ప్రచురణను వాయిదా వేశాడు. గియొర్డానో బ్రూనో అనే ఇటాలియన్ భూమి సూర్యుని చుట్టూ తిరుగుతుందని చెప్పడంతో, రోమన్ చర్చి అతడిని అగ్నిలో కాల్చివేసెను.

హీలియోసెంట్రిక్ సిద్ధాంతానికి అతి ముఖ్యమైన ఖగోళ ఆధారాలను గొప్ప ఖగోళ శాస్త్రవేత్త అయిన గెలీలియో గెలీలీ (1564-1642) అందించారు. గెలీలియో గెలీలీ తాను కనుగొన్న టెలిస్కోపు సాయంతో బృహస్పతి (గురువు) గ్రహము యొక్క ఉపగ్రహాలు, శని యొక్క వలయాలు మరియు సూర్యునిపై ఉన్న మచ్చలను కనుగొన్నాడు. ఇతడు పడువా విశ్వవిద్యాలయంలో (Republic of Venice) వైద్యశాస్త్ర మరియు గణితశాస్త్ర ఆచార్యుడుగా మెడిసి కుటుంబంచేత నియమించబడెను. అతడు విజ్ఞానమును చర్చినుండి విడదీయు ప్రయత్నములు చేసెను. సూర్య కేంద్ర సిద్ధాంతం ప్రకారము సూర్యుని కేంద్రముగా కలిగి గ్రహములు భ్రమణము చెందునని తెలిపిన కోపర్నికస్ అభిప్రాయము ఇతడు అంగీకరించాడు. చర్చికి వ్యతిరేక అభిప్రాయం తెలిపిన కారణముగా ఇతనిపై వ్యాజ్యం వేయబడి గృహనిర్బంధములో ఉంచబడెను.


గెలీలియో గెలీలీ

పదహారవ శతాబ్దపు అతి ముఖ్యమైన శాస్త్రవేత్తలలో ఒకరు విలియం హార్వే (1578-1657). ఇతడు మానవ శరీరంలోని రక్త ప్రసరణను నిరూపించాడు.


విల్లియం హార్వే

పశ్చిమ ఐరోపాలో పునరుజ్జీవన వ్యాప్తి (Spread of Renaissance in Western Europe)

ఇంగ్లాండులో పునరుజ్జీవనం (Renaissance in England)

పునరుజ్జీవనం ఇటలీలో మాత్రమే కాకుండా, ఫ్రాన్స్ మరియు జర్మనీతో సహా ఐరోపాలోని అనేక ప్రాంతాలలో ప్రభావాన్ని చూపింది. ఇది ఇంగ్లాండుపై లోతైన ముద్ర వేసింది. మొదటి ఎలిజబెత్ (1558-1603) పాలనా కాలాన్ని "ఎలిజబెతన్ యుగం" అని పిలుస్తారు. ఎలిజబెతన్ యుగం ఆంగ్ల పునరుజ్జీనోద్యమంలో చాలా మంది పండితులను ఉత్పత్తి చేసింది, వారిలో ముఖ్యమైన వారు విల్లియంషేక్స్పియర్, క్రిస్టోఫర్ మార్లో మరియు ఫ్రాన్సిస్ బేకన్. క్రిస్టోఫర్ మార్లో ఒక ఆంగ్ల నాటక రచయిత. ఇతని ముఖ్యమైన రచనలలో డిడో, ది క్వీన్ ఆఫ్ కార్తేజ్ మరియు టాంబుర్లైన్ ది గ్రేట్ ఉన్నాయి.


మొదటి ఎలిజబెత్

విలియం షేక్స్పియర్ ఆంగ్లంలో గొప్ప రచయిత. స్ట్రాట్ఫోర్డ్ అపాన్ ఏవాన్లో జన్మించిన ఇతడు 38 నాటకాలు మరియు పెక్కు పద్యగేయాలను మానవ భావోద్వేగాలైన ప్రేమ, కోపం, విషాదం, అసూయ మరియు మోసం వంటి భిన్నాంశాలతో రచించెను. ఇతని హాస్య నాటకాలల్లోని ఏస్ యు లైక్ ఇట్ (*As You Like It*) టేమింగ్ ఆఫ్ దిష్రూ (*The Taming of the Shrew*) మరియు ఎ మిడ్సమ్మర్ నైట్స్ డ్రీం వైల్ ఓథెల్లో (*A Midsummer Night's Dream* while *Othello*), హామ్లెట్ (*Hamlet*), కింగ్లియర్ (*King Lear*), రోమియో అండ్ జూలియట్ (*Romeo and Juliet*) వంటివి విషాదాంత నాటకాలకు ఉదాహరణలు. లండన్లోని గ్లోబ్ థియేటర్లో ప్రదర్శించిన అతని నాటకాలు అత్యంత ప్రాచుర్యం పొందాయి. పారిశ్రామిక విప్లవం తరువాత బ్రిటన్

12th_History_Telugu_Medium_Chapter_10.indd 166 15/03/2023 14:55:59

సామ్రాజ్యము అవతరించుటతో ఆంగ్ల భాషపై గొప్ప ప్రభావాన్ని చూపిన అతని నాటకాలు ప్రపంచమంతటా వ్యాపించాయి.

ఫ్రాన్సిస్ బేకన్‌ను "అనుభవవాద పితామహుడి"గా భావిస్తారు. ఆగమన తార్కిక సిద్ధాంతం (నిర్దిష్ట వివరాల ఆధారంగా సాధారణీకరణ చేయగల తార్కిక ఆలోచ విధానం మరియు నిగమన తార్కికానికి వ్యతిరేకమైనది) శాస్త్రీయ జ్ఞానానికి ఆధారం అని ఆయన వాదించారు. ఇతని "నోవం ఆర్గనం" *(Novum organum)* లాటిన్లో వ్రాయబడిన ప్రసిద్ధ తాత్విక రచన. ఇది సహజ దృగ్విషయాన్ని అధ్యయనం చేయడానికి, వివరించడానికి మరియు వాస్తవాలను క్రమబద్ధంగా పరిశీలించడంతో సాధనంగా వ్యవహరిస్తుంది.

10.2 తూర్పు ప్రాంతాలకు క్రొత్త సముద్ర మార్గాల ఆవిష్కరణ

టర్కీ యొక్క విజయాలు మరియు కాన్స్టాంటినోపుల్ పతనం, తూర్పు సముద్ర మార్గాలను కనుగొనడానికి యురోపియన్ జాతీయ దేశాలను ప్రేరేపించాయి. ఈ దేశాలు ఒట్టోమన్ నియంత్రణలో ఉన్న పాత భూ మార్గములపై ఆధారపడటానికి ఇష్టపడలేదు. ఈ ప్రయత్నాల ద్వారా యూరోపియన్లు కొత్త భౌగోళిక ఆవిష్కరణలు మరియు అట్లాంటిక్ మహాసముద్రానికి ఆవలనున్న కొత్త ప్రపంచం గురించి తెలుసుకొనడానికి దోహదం చేశాయి.

సముద్ర మార్గాల అన్వేషణకు దారితీసిన కారకాలు (Multiple factors lead to the exploration of sea)

(అ) శిలువ యుద్ధాల సమయంలో యుద్ధ వీరులు తూర్పు దేశాల నుండి పెద్ద మొత్తంలో వస్తువులను తీసుకువచ్చారు. యూరోపియన్లు తూర్పు దేశాల నుండి సుగంధ ద్రవ్యాలను తీసుకురావాలని కోరుకున్నారు. ఆ సమయంలో అరబ్బులు భారతదేశం మరియు ఇతర తూర్పు ఆసియా దేశాలలో సముద్ర వాణిజ్యాన్ని నియంత్రించుచుండిరి. వారు ఆసియాలోని వివిధ ప్రాంతాల నుండి సరుకులను ఇటాలియన్లతో మార్పిడి చేసుకున్నారు, తరువాత ఐరోపాలో వ్యాపారం చేశారు. యూరోపియన్ శక్తులు, ముఖ్యంగా పోర్చుగల్ మరియు స్పెయిన్, ఆసియా దేశాలతో ప్రత్యక్ష వాణిజ్యాన్ని కలిగి ఉండాలని కోరుకున్నాయి. అందువల్ల వారు కొత్త మార్గాల అన్వేషణను ప్రోత్సహించారు. అధిక లాభార్జన అనెడి నిర్ణయాత్మక ఆర్థిక అంశమే క్రొత్త వాణిజ్య మార్గాలను కనుగొనాలనే కోరికను బలపరచింది.

(ఆ) తూర్పు దేశాల వస్తువులకు గిరాకీ పెరగడంతో, యూరోపియన్ దేశాలు ఎక్కువ లాభాలను ఆర్జించాలని మరియు సముద్రమార్గ వాణిజ్యాన్ని నియంత్రించాలని కోరుకున్నాయి. అందువల్ల వారు సముద్ర అన్వేషణలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపారు.

(ఇ) మూర్ఖులను ఎన్నికలలో పోటీ చేయనివ్వండి మరియు సాహసవంతులు వెళ్ళండి, అన్వేషించండి అనెడి వాక్యాల స్ఫూర్తితో ధనము మరియు కీర్తి రెండింటినీ పొందవలెననే కోరిక వలన చాలా మంది రెండవ దానిని ఎన్నుకొనిరి.

(ఈ) మతాన్ని వ్యాప్తి చేయాలనే ఆత్రుత (క్రైస్తవ మతం) కూడా ప్రేరణగా పనిచేసింది. ప్రారంభకాలంలో కొత్త భూభాగాల అన్వేషణకు ఇది ప్రాథమిక అంశం కాదు. తరువాత కాలంలో దేవుని వాక్కును వ్యాప్తి చేసే సంస్కరణ ప్రాముఖ్యత పొందింది.

(ఉ) పునరుజ్జీవనం కారణంగా అనేక రంగాలలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందింది. అలాంటి ఒక రంగం దేశపట రచనాశాస్త్రం కార్టోగ్రఫీ (మ్యాప్ – మేకింగ్). సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సాధారణ శకం

12th_History_Telugu_Medium_Chapter_10.indd 167 15/03/2023 14:55:59

(క్రీ.శ) మొదటి దశ శతాబ్దానికి చెందిన టోలెమి యొక్క ప్రపంచ పటము మరలా చిత్రించబడింది. పునరుజ్జీవనకాలపు భూగోళ శాస్త్రవేత్త గె రార్డస్ మెర్కేటర్ అక్షాంశం మరియు రేఖాంశాలను ఉపయోగించి నావికుల ఉపయోగం కోసం దేశ పటాలను అభివృద్ధి చేశాడు.

(ఊ) క్రొత్తగా రూపొందించిన ఓడ రూపకల్పన సుదూర ప్రాంతాల మరియు సాహస ప్రయాణాలకు ఎంతగానో సహాయపడింది. లోతులోని జలాల్లో తేలికపాటి కారవెల్ ఓడల నిర్మాణం కూడా ఒక కొత్త సాంకేతిక పురోగతి.

(ఎ) తుపాకీ మరియు ఇతర ఆయుధాల వాడకం వల్ల అపాయకరమైన సముద్ర ప్రయాణాల రక్షణ పెరిగింది.

(ఏ) నావికుల దిక్సూచి ఐరోపాలో కనుగొనడం వలన నావికులు ప్రయాణించే దిశను నిర్ణయించడానికి ప్రశాంత రాత్రి మరియు ప్రకాశవంత నక్షత్రాలపై ఆధారపడాల్సిన అవసరం లేకపోయెను.



నావికుల దిక్సూచి

పోర్చుగీసుల ప్రయత్నాలు (Initiatives of Portugal)

ఐరోపా యొక్క నైరుతి భాగంలో ఉన్న ఒక చిన్న దేశము పోర్చుగల్ (పోర్చుగీసు) కానరీలు, మదీరా మరియు అజోరస్‌లను కనుగొనడం ద్వారా, పోర్చుగల్ అన్వేషణల్లో మొదటి స్థానంలో నిలిచింది. 1442 లో ప్రిన్స్ హెన్రీ (ద నావిగేటర్) అను దేశమతో పోర్చుగీసు నావికులు, ఆఫ్రికాలోని గినియా తీరానికి చేరుకున్నారు. తరువాత 1488లో బార్తోలోమెవ్ డి యాజ్ అనునతడు "కేప్ ఆఫ్ గుడ్ హోప్‌ను" చేరుకున్నాడు.



నావికుడు హెన్రీ

నావికుడు హెన్రీ, పోర్చుగీసు యువరాజు. అతడు సముద్రంలోకి ప్రవేశించనప్పటకీ, పోర్చుగల్‌లోని సాగ్రెస్ వద్ద నౌకాయాన పాఠశాలను ప్రారంభించాడు. అతడు నావికులు ప్రణాళికాబద్ధమైన సముద్ర ప్రయాణాలను చేయుటకొరకు సహాయపడుటకు కార్టోగ్రాఫర్స్, ఓడ నిర్మాణ సిబ్బందిని, పరికరాలు (instrument) తయారుచేయు కార్మికులను నియమించాడు.

క్రిష్టోఫర్ కొలంబస్ (1451-1506) (Christopher Columbus (1451-1506))



కొలంబస్

జెనోవాకు చెందిన ఇటాలియన్ క్రిష్టోఫర్ కొలంబస్ స్పానిష్ పాలకులైన ఫెర్డినాండ్ మరియు ఇసాబెల్లా యొక్క ఆదరణ పొందటానికి ముందు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. 1492 ఆగష్టు 3వ తేది కొలంబస్ మూడు చిన్న నౌకలతో (ది శాంటా మారియా, ది పింటా మరియు ది నినా) కాడిజ్ సమీపంలోని పలోస్ నౌకాశ్రయం నుండి బయలుదేరెను. రెండు నెలలు, 9రోజుల సముద్రయానం తరువాత 1492లో అతను ' భారతదేశం' అని నమ్ముతున్న భూభాగాన్ని చేరుకున్నాడు. కానీ, నిజానికి అది అమెరికా అనుబడు ఒక క్రొత్త ఖండం. అక్కడ నుండి బంగారు, ప్రత్తి, వింత జంతువులు మరియు క్రైస్తవ మతాన్ని స్వీకరించి కాటుక దిద్దబడిన విశాలమైన కళ్ళు కల్గిన ఇద్దరు భారతీయులతో స్పెయిన్ వెళ్ళాడు. తాను కనుగొన్న భూమి భారతదేశం అని తన చివరి రోజుల వరకు అతడు నమ్మినందున, వారు భారతీయులు (ఇండియన్స్)గా పిలువబడిరి.

12th_History_Telugu_Medium_Chapter_10.indd 168 15/03/2023 14:55:59

వాస్కోడాగామా (Vasco da Gama)

కొలంబస్ సాధించిన విజయం, వాస్కోడాగామా తూర్పు ప్రాంతలవైపు తన చారిత్రాత్మక సముద్రయానమును (1497) ప్రారంభించడానికి ప్రేరేపించింది. అతను లిస్బన్ నుండి నాలుగు నౌకలతో ప్రయాణించి మొజాంబిక్ ద్వీపానికి చేరుకున్నాడు. అక్కడి నుండి దక్షిణం వైపు ప్రయాణించి కేరళలోని కోజికోడ్ సమీపంలో ఉన్న కపాడ్ అనే బీచ్ చేరుకున్నాడు. భారతదేశంలోని భూభాగాన్ని చేరుకోవడం ద్వారా అతడు భారదేశంలో ప్రత్యక్ష వాణిజ్యం ద్వారాలు తెరిచాడు. ఈ సముద్రయానం భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో వలస ఆధిక్యతకు దారితీసింది. ఆ విధముగా ఏర్పడిన వలసాధిక్య ప్రాంతం గోవా.



వాస్కోడాగామా

పోప్ ఆజ్ఞాపత్రం (Papal Bull (1493))

పోర్చుగీసువారు సముద్ర సాహస యాత్రలను స్పానిష్ రాజులకు భయమును కల్గించింది. దీనికి పరిష్కారం కనుగొనమని పోప్ ఆరవ అలెగ్జాండర్‌ని కోరాడు. 1493లో పోప్ ఒక అధాకారిక శాసనమ జారీ చేశాడు. ఈ ప్రకటన కేప్ వర్డె ద్వీపాలకు పశ్చిమాన 320 మైళ్ళ దూరంలో ఉత్తర – దక్షిణ ధృవాల మధ్య విభజన హద్దురేఖను గీసింది. ఈ రేఖకు పశ్చిమాన రూపొందెడి క్రొత్త ఆవిష్కరణలు స్పెయిన్‌కు చెందుతాయని ప్రకటించింది. ఈ ప్రకటన పోర్చుగల్‌కు ఆమోదం కాదు. మరుసటి సంవత్సరం (1494) పోర్చుగల్ స్పెయిన్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకొనిరి, టోర్డెసిల్లాస్ ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఒప్పందం ఉత్తర – దక్షిణ సరిహద్దురేఖ యొక్క భావనను గౌరవించింది. కానీ హద్దును కేప్ వర్డె ద్వీపాలకు పశ్చిమాన 1,185 మైళ్ళకు మార్చింది. మరియు దాని తూర్పున కనుగొనబడే ఆవిష్కరణలు పోర్చుగల్‌కు చెందుతాయని అంగీకరించింది. ఇది ఆరు సంవత్సరాల తరువాత 1500 సం॥ ఏప్రిల్‌లో పోర్చుగల్‌కు ప్రయోజనంగా మారింది. పెడ్రో అల్వారెస్ కాబ్రాల్ బ్రెజిల్ తూర్పు తీరంలో అడుగుపెట్టినప్పుడు, దీనిపై పోర్చుగల్ అధికార హక్కును పొందగల్గింది.

పోర్చుగల్ దేశ యాత్రికుడు పెడ్రో కాబ్రాల్ (Portuguese Navigator Pedro Cabral)

1500 సం॥ పెడ్రో కాబ్రాల్ పశ్చిమదిశగా సముద్రయానం చేసి బ్రెజిల్‌ను కనుగొన్నాడు. పెడ్రో కాబ్రాల్ ఈ ద్వీపానికి "ఐలాండ్ ఆఫ్ ది ట్రూ క్రాస్" అని పేరు పెట్టెను. తదనంతరం బ్రెజిల్ పోర్చుగీసుల వలస స్థావరంగా మారింది. దీనిని గూర్చిన వివరాలు 11వ పాఠ్యవిభాగంలో ఇవ్వబడింది.



పెడ్రో కాబ్రాల్

వాస్కోడాగామా మార్గాన్ని అనుసరించి కాబ్రాల్ భారతదేశానికి ప్రయాణించి కోజీకోడ్ చేరుకున్నాడు. ప్రారంభంలో పోర్చుగీసుల పట్ల విముఖత చూపిన పాలకుడు జమోరిన్ తరువాత కాబ్రాల్ ఒక కోటను నిర్మించి వాణిజ్యాన్ని కొనసాగించడానికి అనుమతించాడు. ఏదేమైనా త్వరలో అరబ్ వ్యాపారులతో విభేదాలు తలెత్తాయి, ఫలితంగా ఒక పెద్ద అరబ్బు సైన్యం పోర్చుగీసుల వ్యాపార కేంద్రంపై దాడిచేసి చాలా మంది పోర్చుగీసు సైనికులను చంపింది. కాబ్రాల్ పోర్చుగల్ బలగాలతో ప్రతీకారం తీర్చుకున్నాడు. అతడు 10 అరబ్ ఓడలను స్వాధీనం చేసుకొని వారి సిబ్బందిని ఉరితీశాడు, తరువాత అతను దక్షిణాన కొచ్చిన్ (ప్రస్తుత కొచ్చి) కి బయలుదేరాడు. అక్కడ అతనికి ఘనమైన స్వాగతం మరియు వ్యాపారం చేయడానికి అనుమతి లభించాయి. కన్నానూర్ (ఇప్పుడు కన్నూరు) వద్ద ఓడరేవును స్థాపించిన తరువాత కాబ్రాల్ జనవరి 16, 1501న ఆరు నౌకల నిండా మసాలా దినుసులతో పోర్చుగల్‌కు తిరుగు ప్రయాణమైయ్యాడు. మార్గంలోనే రెండు నౌకలు గల్లంతయ్యాయి. చివరికి జూన్ 23, 1501న నాలుగు నౌకలు పోర్చుగల్ చేరుకున్నాయి.

12th_History_Telugu_Medium_Chapter_10.indd 169 15/03/2023 14:56:00

మెగల్లన్ నౌకాయాత్ర (Voyage of Magellan)

పోర్చుగీసు నావికుడైన ఫెర్డినాండ్ మెగల్లన్ ప్రపంచాన్ని అన్వేషించడానికి స్పానిష్ మద్దతు ఇచ్చింది. ఐదు నౌకలతో అతడు 1519లో సెవిల్లె నుండి పడమర వైపు ప్రయాణించాడు. అతడు దక్షిణ అమెరికా అగ్రము వద్ద ఒక జలసంధిని కనుగొని, దానికి మెగల్లన్ జలసంధి అని పేరు పెట్టాడు. అక్కడి నుండి అనుచరులలో గొప్ప దక్షిణ సముద్రాన్ని (Great South Sea) చేరుకొన్నాడు. సముద్రం ప్రశాంతంగా ఉండటంతో అతను దానిని " పసిఫిక్ మహాసముద్రం" అని పిలిచాడు (పసిఫిక్ అంటే స్పానిష్ భాషలో ప్రశాంతమైనది). సముద్రయానంలో మెగల్లన్ వ్యాధి బారినపడిన చాలామంది అనుచరులను మరియు రెండు నౌకలను కోల్పోయాడు. ఫిలిప్పీ దీవులలో మెగల్లన్ చంపబడ్డాడు. చివరికి 1522లో విట్టోరియా (లేదా) విక్టోరియా అనుబడు ఒకే ఒక నౌక మాత్రమే 18 మంది నావికులతో సెవిల్లెకు తిరిగి వచ్చెను. ప్రపంచాన్ని ప్రదక్షిణ చేసిన మొదటి "నౌకగా విట్టోరియా" ప్రఖ్యాతి చెందింది.



మెగల్లన్

తురుష్కులు, ఫ్రెంచీయులు, ఆంగ్లేయులు మరియు జర్మన్లు ఆసియాకు కొత్త సముద్రమార్గాల ప్రాముఖ్యతను అంతవరకు గుర్తించలేదు. ఆమెరికాను యూరోపియన్‌లు కనిపెట్టడం ఫలితంగా రాజకీయ ప్రాముఖ్యతను వారు అర్థం చేసుకొనవలసిన పరిస్థితిలో ఉండిరి. స్పెయిన్ దేశపు యుద్ధ విజేతయగు 'హెర్నాన్ కోర్టెస్' స్పెయిన్ కొరకు కొద్ది మంది వీరులతో మెక్సికో సామ్రాజ్యాన్ని జయించాడు. 1530 లో పిజారో (Pizarro) పనామా జలసంధిని దాటి దక్షిణ అమెరికాలోని ఇన్‌కా (Inca) సామ్రాజ్యాన్ని పతనం గావించి 'పెరూ' అనే మరో దేశాన్ని స్వాధీనం చేసుకొనెను.

ఇతర ముఖ్యమైన యూరోపియన్ సాహసయాత్రలు (Other Important European Expeditions)

పోర్చుగీసు మరియు స్పెయిన్ నౌకాదళాల అడుగుజాడలను అనుసరించి, ఇతర యూరోపియన్ దేశాలు కూడా ప్రపంచాన్ని అన్వేషించడం ప్రారంభించాయి. ఇటాలియన్ అన్వేషకుడైన జాన్ కాబోట్ ప్రపంచ వ్యాప్తంగా కొత్త భూభాగాలను కనుగొనటానికి ఇంగ్లాండు చేత నియమించబడ్డాడు. తన సముద్రయానంలో అతను కెనడాను కనుగొని, దానిని ఆంగ్లేయులు వలస స్థావరంగా మార్చాడు. మరొక ఇటాలియన్ జియోవన్నీ డా వెర్రాజానో ఫ్రెంచ్ కోసం భూములను అన్వేషించారు. అతను తూర్పు కెనడాలోని మాగాణాలను (provinces) స్వాధీనం చేసుకున్నాడు. హెన్రీ హడ్సన్ అనే ఆంగ్ల అన్వేషకుడు ఉత్తర అమెరికా నుండి ఫసిఫిక్ మహాసముద్రానికి సముద్రమార్గాన్ని కనుగొనాలని ప్రయత్నించాడు. ఈ ప్రయత్నంలో విఫలమైనప్పటికీ, అతను కనుగొనిన ప్రాంతంలో ప్రవహించు నదిని అతని జ్ఞాపకార్థం నేడు 'హడ్సన్ నది' ఆని వ్యవహరిస్తున్నారు.

స్పానిష్ ఆయుధాల విపత్తు ప్రభావం : ఆయుధాలు మరియు ఉక్కు కత్తులతో సాయుధమైన సైనికులను 'అజ్టెక్‌లు' కలిగి ఉండిరి. అయితే ఒక్కో స్పానిష్ సైనికుడు డజన్ల కొద్దీ శత్రు సైనికులను చంపగల్గిన సమర్థతను కల్గియుండెను. యూరోపియన్ ఆయుధాల భయంకర ప్రభావాన్ని గురించి "వారు అకస్మాత్తుగా కత్తిపోటుకు గురియ్యారు" అని ఒక దేశీయ చరిత్రకారుడు పేర్కొన్నాడు. ఇతరులను అదే పరిధిలో ఒక్క వేటుతో నరికి చంపారు. శత్రు సైనికులు యుద్ధభూమి నుండి పారిపోవడానికి ప్రయత్నించారు. వారిలో ధైర్యం నశించింది. మశూచి వ్యాప్తి అజ్టెక్‌లను బలహీనపరిచింది. దీని వలన మరింత సైన్యాన్ని సమకూర్చుకోడానికి కార్టెజ్‌కు అవకాశం లభించింది. తత్ఫలితంగా అతడిని విజయం వరించింది.

12th_History_Telugu_Medium_Chapter_10.indd 170 15/03/2023 14:56:00

12th_History_Telugu_Medium_Chapter_10.indd 171 15/03/2023 14:56:00

ఇంగ్లాండు నుండి పెరుగుతున్న పోటీ కారణంగా, స్పెయిన్ మరియు ఇంగ్లాండుల మధ్య వివాదం ఏర్పడింది. స్పెయిన్ నుండి వ్యతిరేకత ఉన్నప్పటికీ, ఫ్రాన్సిస్ డ్రేక్ కాలిఫోర్నియా ప్రాంతాన్ని ఆంగ్లేయుల కోసం స్వాధీనం చేసుకున్నాడు. ఇది ఇరు దేశాల మధ్య యుద్ధానికి దారితీసింది. 1588లో స్పెయిన్ రాజు రెండవ ఫిలిప్ ఇంగ్లండుపై దాడి చేయడానికి 130 నౌకాదళాలు మరియు 31,000 మంది సైనికులను పంపించెను. అయితే, ఆంగ్లేయులు తేలికపాటి యుద్ధ విమానాలతో స్పానిష్ నౌకాదళాలను సులభంగా నాశనం చేశారు. ఇది ఆధునిక ప్రపంచంలో ఒక బలమైన శక్తిగా బ్రిటిష్‌వారు అవతరించడానికి కారణమైనది.

10.3 వాణిజ్య విప్లవం

పునరుజ్జీవనం మరియు సంస్కరణలకు తోడుగా ప్రాథమిక ఆర్థిక మార్పులు కూడా రూపొందాయి. ఈ ఆర్థిక మార్పుల ఫలితంగా మధ్యయుగాల చివరిలో స్థిరమైన, స్థానికీకరించిన, లాభాపేక్షలేని, సాపేక్ష ఆర్థిక వ్యవస్థ ఏర్పడింది. పద్నాలుగు మరియు తరువాతి శతాబ్దాలలో బలమైన "ఆర్థికవిప్లవం" రూపొందింది. ఇది క్రమాభివృద్ధి ద్వారా సాధ్యమైంది.

ఆర్థిక (అ) మధ్యధరా సముద్ర వాణిజ్యాన్ని ఇటాలియన్ నగరాలు స్వాధీనం చేసుకున్నాయి. (ఆ) ఇటాలియన్ నగరాలు మరియు ఉత్తర ఐరోపాలోని హాన్సిటీగ్ లీగ్ (ట్రేడ్ అసోసియేషన్) కు చెందిన వ్యాపారుల మధ్య వాణిజ్యం అభివృద్ధి చెందినది (ఇ) వెనిస్ యొక్క 'డుకా' నాణెం మరియు ఫోరెన్స్ యొక్క ఫ్లోరిన్ నాణెం ప్రవేశపెట్టబడ్డాయి. (ఈ) వాణిజ్యం, షిప్పింగ్ మరియు మైనింగ్ వ్యాపారం ద్వారా పెద్ద మొత్తంలో లాభాలను వ్యాపారులు పొందిరి. (ఉ) యుద్ధ సామాగ్రి కొరకు అధిక గిరాకీ మరియు అధిక పన్నులు లభించెడి వాణిజ్యానికి నూతన చక్రవర్తులు పోత్సాహాన్ని అందించిరి. పైన పేర్కొనిన ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కారణాల వల్ల ఇటలీ యొక్క నియంత్రణ లేకుండా తూర్పున కొత్త మార్గాన్ని కనుగొనటానికి స్పానిష్ మరియు పోర్చుగీస్ వ్యాపారులు ఇచ్చిన ప్రేరణ వాణిజ్య విప్లవానికి దారి తీసింది.

వాణిజ్య విప్లవం యొక్క ముఖ్యమైన ఫలితాలు (Important Results of Commercial Revolution)

వాణిజ్య విప్లవం యొక్క ముఖ్యమైన అంశం బ్యాంకింగ్ వృద్ధి. వడ్డీకి రుణాలు ఇవ్వడం, బ్యాకింగ్ మధ్యయుగాల మతవిశ్వాసం ప్రకారం గౌరవనీయ వ్యాపారం కాదు. కానీ, పద్నాలుగో శతాబ్దం నాటికి లాభార్జన కోసం రుణాలు ఇవ్వడం ఒక స్థిర వ్యాపార సాధనంగా మారింది. బ్యాంకింగ్ వ్యవస్థ యొక్క నిజమైన వ్యవస్థాపకులు ఇటాలియన్ నగరాల గొప్ప వాణిజ్య కేంద్రాలు. పదిహేనవ శతాబ్దం నాటికి, బ్యాంకింగ్ వ్యాపారం దక్షిణ జర్మనీ మరియు ఫ్రాన్స్‌కు వ్యాపించింది. ప్రైవేటు ఆర్థిక సంస్థల పెరుగుదల తరువాత ప్రభుత్వ భ్యాంకుల స్థాపన జరిగింది. మొదటిది బ్యాంక్ ఆఫ్ స్వీడన్ (1657). బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు 1694 లో స్థాపించబడింది.

గనుల త్రవ్వకం (mining) మరియు లోహాల శుద్ధీకరణ (smelting) వంటి కొత్త పరిశ్రమలు సాంకేతిక పురోగతి ద్వారా ఉత్తేజ పరచబడ్డాయి వ్యాపార వ్యవస్థలో కూడా మార్పు వచ్చింది. వాణిజ్య నియంత్రణ సంస్థలు ఏర్పడ్డాయి అటువంటి నియంత్రణ సంస్థను ఒక ఉమ్మడి లక్ష్యంతో ఏర్పాటు చేయడానికి వ్యాపారులు కలిసి వచ్చారు. దీనికి మంచి ఉదాహరణ నెదర్లాండ్స్ మరియు జర్మనీల మధ్య వాణిజ్యం కోసం స్థాపించబడిన 'మర్చంట్ అడ్వెంచర్' అనబడు ఆంగ్ల సంస్థ.

మధ్య యుగాల చివరిలో చేతి వృత్తిపనివారి ఉత్పత్తి వ్యవస్థ నిలిచిపోయింది. పదిహేడవ శతాబ్దంలో నియంత్రణ సంస్థలు "జాయింట్ – సాక్" కంపెనీ అనబడు నూతన వాణిజ్య సంస్థల పర్యవేక్షణలోకి తేబడెను.

పరిమిత బాధ్యత కలిగిన జాయింట్ వెంచర్ అనునది డచ్ దేశపు భావన పెద్ద సంఖ్యలో ప్రజలందు సాహసిక మరియు లాభాపేక్ష వ్యాపారాన్ని

12th_History_Telugu_Medium_Chapter_10.indd 172 15/03/2023 14:56:00

వ్యాప్తి చేయడం ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి వీలు కల్పించింది.

తరువాతి దశలో, వాణిజ్య విప్లవ విధానంలో భాగంగా కొత్త సూత్రాలు మరియు పద్ధతులు అనుసరించబడి వాణిజ్యవాదం (mercantilism) ఏర్పడింది. వాణిజ్యవాదం అనేది జాతీయ శ్రేయస్సును ప్రోత్సహించడానికి మరియు జాతీయశక్తిని పెంచడానికి ప్రభుత్వ జోక్యంతో రూపొందిన వ్యవస్థ ప్రభుత్వ జోక్యం యొక్క ఉద్దేశ్యం కేవలం ఉత్పత్తి మరియు వాణిజ్య పరిమాణాన్ని విస్తరించడమే కాదు, ఎక్కువ ధనాన్ని రాష్ట్ర ఖజానాలోకి తీసుకురావడం కూడా.

వాణిజ్య విప్లవం యొక్క ఇతర ముఖ్యమైన ఫలితాలు మధ్య తరగతి ప్రజలు ఆర్థిక శక్తిగా ఎదగడం. మధ్య తరగతి ప్రజలు వ్యాపారులు, బ్యాంకర్లు, ఓడ యజమానులు, ప్రధాన పెట్టుబడిదారులు మరియు పారిశ్రామిక వేత్తలుగా ఉన్నారు. భూస్వామ్యవాదానికి వ్యతిరేకంగా రాజుకు మద్దతు ఇవ్వడం ఫలితంగా వారి ఆర్థిక శక్తి పెరిగింది.

వాణిజ్య విప్లవం యొక్క ముఖ్యమైన ప్రతికూల ఫలితం బానిసత్వ పునరుద్ధరణ. మొదటి సహస్రాబ్ది చివరి నాటికి బానిసత్వం యూరోపియన్ సంఘము నుండి కనుమరుగైంది. కానీ, స్పానిష్, పోర్చుగీసు మరియు ఇంగ్లీషు కాలనీలలో మైనింగ్ మరియు తోటల పెంపకం అభివృద్ధి బానిసలను నైపుణ్యం లేని కార్మికులుగా నియమించటానికి దారి తీసింది. స్థానిక అమెరికన్లను బానిసలుగా చేసే ప్రయత్నం విఫలమైంది ఎందుకంటే వారిని నిర్వహించడం చాలా కఠినం అని నిరూపణ అయింది. కావున, ఆఫ్రికన్లను దిగుమతి చేసుకోవడం ద్వారా సమస్య పరిష్కరించబడింది. 11 మిలియన్లకు పైగా ఆఫ్రికన్లను అమెరికాకు ఎగుమతి చేసిన ఈ దుర్మార్గపు అట్లాంటిక్ బానిస వ్యాపారం కథ ఆధునిక ప్రపంచం రూపొందుతున్న సమయంలో సిగ్గుచేటైన విషయం

చివరికి, వాణిజ్య విప్లవం పారిశ్రామిక విప్లవానికి దారితీసింది. పెట్టుబడిదారులు (capitalists) మరియు వ్యాపారులు ఆధారంగా ఒక విధానాన్ని అనుసరించడం ఫలితంగా ఉత్పత్తి సాధనాల అభివృద్ధి ఉత్తేజితమైంది. పారిశ్రామిక ఉత్పత్తికి ప్రధాన ఉదాహరణగా పత్తి దుస్తుల తయారీ.

10.4 ప్రొటెస్టంట్ సంస్కరణ మరియు కాథలిక్ వ్యతిరేక సంస్కరణ ఉద్యమము

మధ్యయుగ ఐరోపాలలో ఎక్కువ మంది క్రైస్తవులు దేవుని శక్తిని విశ్వసించారు. దేవునిపై నమ్మకం ఉండడం వల్ల చర్చిలు తమకు మరియు దేవునికి మధ్య ఒక వారధిగా పని చేస్తాయని కాథలిక్కులు అంగీకరించారు. పుట్టుక నుండి మరణం వరకు సామాన్య ప్రజల అన్ని కార్యకలాపాలకు చర్చి కేంద్ర ప్రజల బిందువుగా మారింది. కాలక్రమేణా, చర్చి అధికారము అనేక రెట్లు పెరిగినది. ఐరోపాలో చర్చిల అధికారము పెరుగుతున్నట్లు రాజులు మరియు ప్రజలు భావించడం ప్రారంభించారు. అప్పుడప్పుడు పోప్ యొక్క అధికారాన్ని ధిక్కరించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ వ్యతిరేకతను క్రూరంగా, హింసాత్మక ధోరణితో అణిచివేయు విచారణ సంఘమును ఏర్పరచెను. చర్చి యొక్క పనులను ప్రశ్నించు ప్రజలను ఈ విచార సంఘము సమాజ వ్యతిరేకులుగా (లౌకిక వాదులుగా), మహిళలను మంత్రగత్తెలుగా చిత్రించెను. చర్చి యొక్క సంపూర్ణశక్తికి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటును ప్రొటెస్టంట్ అని పిలుస్తారు. ఎందుకంటే ఇది రోమన్ కాథలిక్ చర్చి యొక్క సిద్ధాంతాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపింది. ఈ ఉద్యమాన్నే క్రైస్తవ సంస్కరణ అంటారు. ఇది అవినీతికి వ్యతిరేకంగా మరియు చర్చి యొక్క అధికార వాదానికి వ్యతిరేకంగా జరిగిన ఒక ప్రజా తిరుగుబాటు. ప్రతిస్పందనగా విశ్వసనీయ రోమన్



పదవ పోప్ లియో

12th_History_Telugu_Medium_Chapter_10.indd 173 15/03/2023 14:56:01

చర్చి సభ్యులు చర్చిని, దాని దుర్వినియోగాలను సంస్కరించడానికి కొన్ని ప్రయత్నాలు చేశారు. సంస్కరణ ఉద్యమం యొక్క ఈ దశను (సంస్కరణ వ్యతిరేక ఉద్యమం (కౌంటర్ రిఫార్మేషన్) అని పిలుస్తారు. ఇది నిరసనకారులకు వ్యతిరేకంగా కఠినంగా వ్యవహరించింది.

సంస్కరణ ఉద్యమానికి కారణాలు (Causes for the Reformation Movement)

చర్చి అధికారుల అవినీతి

పాపులను క్షమించుటకు ధనమును తీసుకొనెడి (ఒకరి పాపమును క్షమించి పవిత్రతను అందించెడి పోప్ పాప క్షమాపణకు ధనము పొందడం) అవసరమైన వారికి ఉద్యోగాలు ఇవ్వడం మరియు డబ్బు కోసం చర్చి సేవలను అమ్మడం వంటి అకృత్యాలకు పాల్పడిరి. ప్రభువు నుండి పాప క్షమాపణం పొందుటకు పేద ప్రజలు డబ్బు ఇవ్వలేక కష్టపడిరి. ఆరవ అలెగ్జాండర్, రెండవ జూలియస్ మరియు పదవ లియోవంటి కొంత మంది పోప్‌లు ఇటువంటి పద్ధతులపై పాలకులలో పోరాడారు. పోపు పదవ లీయోవుకు డబ్బు ఇచ్చి ఆల్బెర్ట్ ఆఫ్ మెయింజ్ ఆర్చ్ బిషప్ అయ్యాడు. పీటర్స్ ఒసిలికా చర్చి నిర్మించుటకు సగం డబ్బు వినియొగించబడుతుందని చెప్పి పోప్ దీనిని సేకరించినట్లు చెప్పబడింది.

మెడిసి కుటుంబం వంటి సంపన్న వ్యాపార కుటుంబాలకు చెందిన కొందరు సభ్యులు తమ సంపదన పెంచుకోవటానికి మరియు తమ అక్రమ సంతానానికి ఇవ్వడానికి పోప్ పదవిని చేపట్టిరి. వీరు అనుభవం లేని యువకులను బిషప్ పదవులను నియమించారు. వివిధ చర్చిల నుండి ఆదాయాన్ని పొందని మతాచార్యులు (Clergymen) వాటిలో ఏ చర్చికీ వెళ్ళింది లేదు. ఈ చర్చిని రైతులు "అణచివేత భూస్వామి" గా చూశారు. చాలామంది యువరాజులు చర్చిల యొక్క అపారమైన ఆస్తులపై కన్నేసిరి.

క్రైస్తవ సంస్కరణ ఉద్యమం వెనుక ప్రజలు

సంస్కరణ ఉద్యమములో కొంత మంది మార్గదర్శకులు ఉన్నారు. 'ఎరాస్మస్' చర్చి పద్ధతులు మరియు బోధనలను నిరసించెను. అతని ఉత్తమ రచన 'ది ప్రైజ్ ఆఫ్ ఫాలీ (1511) మతబోధకులు మరియు క్రైస్తవ మత ధర్మవేత్తలను తీవ్రంగా విమర్శించింది. అతనికి రెండు శతాబ్దాల ముందు సంస్కరణల కోసం జాన్ వైక్లిఫ్ మరియు జాన్‌హుస్ పనిచేశారు. దేవుని సందేశం లాటిన్లో బోధించకుండా ప్రజల భాషలో బోధించబడింది.


జాన్ వైక్లిఫ్

జాన్ వైక్లిఫ్, ఒక ఆంగ్ల మతాధికారి. ఇతడు "బైబిలు" గ్రంధాన్ని ఆంగ్లంలోకి అనువదించిన మొదటి అనువాదకుడిగా ప్రసిద్ధి చెందాడు. తన జీవిత కాలములో రోమ్ కోపం నుండి తప్పించుకోగలిగాడు. కానీ 1415లో ఆయన మరణించిన ముప్పై ఒక (31) సంవత్సరాల తరువాత చర్చి కౌన్సిల్ అతని ఎముకలను తవ్వి కాల్చాలని ఆదేశించింది. ఈ ఆదేశాలు ఖచ్చితంగా అమలు చేయబడెను.

వైక్లిఫ్ యొక్క ఎముకలు కాలిపోయినప్పటికి అతని అభిప్రాయాలను సులభంగా అణచివేయలేక పోయిరి. ఈ సమాచారం బోహేమియాకు వ్యాపించి, జాన్ హస్‌ను (John Huss) ప్రభావితం చేసింది. ప్రేగ్ విశ్వవిద్యాలయ అధిపతి అయిన హస్ అభిప్రాయ భేదం వలన పోప్ చేత బహిష్కరించబడ్డాడు. అతను తన పట్టణంలో ప్రాచుర్యం పొందడంతో ప్రాణహాని నుండి తప్పించుకున్నాడు. చక్రవర్తి ఎలాంటి ముప్పు వాటిల్లదని అభయమిస్తూ, చర్చి సమావేశంలో పాల్గొనాలని ఆహ్వానించడంతో స్విట్జర్లాండ్‌లోని కాన్స్టాన్స్‌కు చేరుకున్నాడు. అక్కడ చర్చి కౌన్సిల్ సమావేశం జరుగుతున్నప్పుడే, తన తప్పును ఒప్పుకోమని అతనిపై ఒత్తిడి తెచ్చారు. అతను నిరాకరించగా, ముప్పు వాటిల్లదని చక్రవర్తి చేసిన వాగ్దానం ఉన్నప్పటికీ, అతన్ని సజీవ దహనం చేశారు.

12th_History_Telugu_Medium_Chapter_10.indd 174 15/03/2023 15:58:28

క్రైస్తవ సంస్కరణ ఉద్యమాన్ని ముగ్గురు సంస్కర్తలు మూడు వేర్వేరు ప్రదేశాలలో నిర్వహించి, ప్రాచుర్యం పొందారు. వారు విట్టెన్‌బర్గ్‌లో మార్టిన్ లూథర్, జూరిచ్‌లో ఉల్రిచ్ స్వింగ్లీ మరియు జెనీవాలో జాన్ కాల్విన్

మార్టిన్ లూథర్ (1483-1546) (Martin Luther (1483–1546))

మార్టిన్ లూథర్ అనే క్రైస్తవ మతగురువు రోమన్ వ్యతిరేకంగా జర్మనీలో తిరుగుబాటు చేశాడు. రోమ్ సందర్శన తరువాత అతను చర్చి యొక్క అవినీతి మరియు విలాసాలతో విసుగు చెందాడు ఇతడు రోమన్ చర్చికి వ్యతిరేకంగా 95 తీసిస్ (95 Theses) అనబడు ఫిర్యాదులను వ్రాసి, విట్టెన్‌బర్గ్‌లోని చర్చి తలుపుల మీద వ్రేలాడదీశాడు. చర్చిని సంస్కరించడానికి అతను కొన్ని మరిమిత సూచనలు చేశాడు. అతని ఆలోచనలను విస్తృతంగా ప్రచారం జరగడానికి ముద్రణ సాధనాలు కీలకమైన పాత్ర పోషించినవి. అతను బైబిల్ మాత్రమే అత్యున్నతమని పోప్ మరియు బిషప్‌లు కాదని వాదించాడు. బాప్టిజం మరియు హోలీ కమ్యూనియన్ అనే రెండు ప్రధాన ఆచారాలను మాత్రమే బైబిల్ అంగీకరింస్తుందని ఆయన నమ్మాడు. ప్రభువుపై నమ్మకం ఉంచడం ద్వారా మాత్రమే మోక్షం పొందవచ్చని ఆయన అన్నారు. ఈ విధముగా ప్రొటెస్టంట్ తిరుగుబాటు ప్రారంభమైంది. లూథర్ బైబిల్‌ను జర్మన్లోకి అనువదించాడు మరియు లూథరన్ ప్రొటెస్టంట్లు కొన్ని నియమ నిబంధనలను నిర్దేశించారు. వారు పోప్ యొక్క అధికారాన్ని అంగీకరించలేదు. వారు తమకు సొంత చర్చిలు మరియు పాలనా యంత్రాంగమును కల్గియుండిరి మరియు బైబిలును యొక్క ఆధిపత్యాన్ని మాత్రమే విశ్వసించారు. మతగురువులకు నిబంధనలు సడలించబడ్డాయి. దీని ద్వారా వారు వివాహ జీవితాన్ని గడపడానికి అనుమతి ఇవ్వబడింది.



మార్టిన్ లూథర్ మరియు 95 తీసిస్

లూథర్‌ను వార్మ్స్ సమావేశానికి హాజరుకావాలని పోప్ ఆహ్వానించాడు. మరియు అతనితో శాంతి చర్చలు జరిపేందుకు ప్రయత్నించాడు. ఆ చర్చలు విఫలమయ్యాయి. లూథర్ పుస్తకాలు నిషేధింపబడి దహనం చేయబడ్డాయి. పవిత్ర రోమన్ ప్రభుత్వ చట్టాల నుండి అతడిని బహిష్కరిస్తూ పోప్ ఆదేశాలు చేశాడు.

మార్టిన్ లూథర్ యొక్క ప్రగతిశీల ఆలోచనలు చాలా మందిని ఆకర్షించాయి. వారిలో ఒకరు కులరహిత సమాజం కోసం పోరాడిన థామస్ ముంట్సర్. దీని తరువాత జర్మనీలోని అనేక ప్రాంతాల్లో వ్యవసాయ తిరుగుబాట్లు ప్రొటెస్టంట్లు ప్రాచుర్యం పొందడంతో జరిగాయి. జర్మనీలో అంతర్యుద్ధం జరిగింది. యుద్ధం ముగింపులో, ఉత్తర జర్మనీ ప్రొటెస్టంట్ దేశంగా మారింది. అదే సమయంలో, దక్షిణ జర్మనీ కాథలిక్ దేశంగా కొనసాగింది.

జ్వింగ్లీ (1484-1531) (Zwingli (1484–1531))



జ్వింగ్లీ

హల్ద్రిచ్ జ్వింగ్లీ స్విట్జర్లాండ్‌లో ప్రొటెస్టంట్ ఉద్యమం ప్రారంభించాడు. అతను డచ్ మానవతావాది ఎరాస్మస్ చేత ప్రభావితమయ్యాడు. లూథర్ యొక్క కొన్ని దృక్కోణాలతో అతను ఏకీభవించలేదు. క్రీస్తు బ్రెడ్ మరియు వైన్లో కాకుండా విశ్వాసి హృదయంలో నివసిస్తున్నాడని జ్వింగ్లీ నమ్మాడు. కాథలిక్ చర్చికి

12th_History_Telugu_Medium_Chapter_10.indd 175 15/03/2023 15:58:29

వ్యతిరేకంగా సంస్కరణవాద అభిప్రాయాలను తెలియజేస్తూ అరవై ఏడు వ్యాసాలు రాశాడు. మతగురువుల బ్రహ్మచర్యాన్ని, మఠాల నిర్మాణం వ్రతము, ఉపవాసం మరియు తీర్థయాత్రలను జ్వింగ్లీ వ్యతిరేకించారు బలమైన ప్రొటెస్టంట్ ఉద్యమం కోసం జ్వింగ్లీ మరియు లూథర్‌ల సమైక్యతకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.

యేసు క్రీస్తు పవిత్ర చివరి విందుకు సమానమైన మతకర్మను కాథలిక్కులు వారి చర్చిలలో అనుసరించిరి. యేసుక్రీస్తు త్యాగాల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమానికి కాథలిక్కులు హాజరయ్యారు. రొట్టె మరియు ద్రాక్షరసాలను యేసుక్రీస్తు శరీరంలో మాంసం మరియు రక్తంగా నమ్ముతారు.

జాన్ కాల్విన్ (1509- 1564) (John Calvin (1509–1564))

ప్రొటెస్టంట్ ఉద్యమానంతర నాయకులలో ఒకరు జాన్‌కాల్విన్. ఫ్రాన్స్ ప్రొటెస్టంట్ అయిన అతను చర్చి పరిపాలనా చర్యలను వ్యతిరేకించాడు. పోప్‌కు వ్యతిరేకంగా వ్యవహరించుటచే చర్చి నుండి బహిష్కరించబడ్డాడు. తరువాత స్విట్జర్లాండులోని జెనీవాలో స్థిరపడ్డాడు.


జాన్ కాల్విన్

అతని లాటిన్ పుస్తకం, ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ ది క్రిస్టియన్ రిలిజియన్, అతని ఆలోచనలను ప్రతిబింబించుచున్నది. కాల్విన్ ఒక అద్భుతమైన ఆచరణశీలి. కొంతకాలం అతను జెనీవా నగర పాలనను నియంత్రించాడు. బైబిల్ బోధనల ఆధారంగా చక్కటి వ్యవస్థీకృత సమాజాన్ని సృష్టించడానికి ఆయన చాలా కష్టపడ్డారు. కాల్వినిజం అతని జీవిత కాలంలో గొప్పగా ప్రాచుర్యం పొందింది. కాల్వినిజం ఐరోపాలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించంది. కాల్వినిజం ఫ్రాన్స్‌లో హుగ్రోస్, ఇంగ్లాండులో ప్యూరిటాన్లు మరియు స్కాట్లాండ్‌లో ప్రెస్బిటేరియన్లుగా గుర్తింపబడిరి.

ఆంగ్లేయ సంస్కరణలు (The English Reformation)

ఇంగ్లాండులో సంస్కరణ కార్యకాలాపాలు తత్వవేత్తలచే ప్రారంభించబడలేదు. కానీ రాజులే స్వయంగా ప్రారంభించచారు. ఎనిమిదవ హెన్రీ పరిపాలనలో చర్చి పరిపాలన నుండి ప్రభుత్వమును వేరుచేసెను. ప్రారంభకాలంలో కాథలిక్‌గా ఉండిన అతను, తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం ప్రొటెస్టంట్లకు మద్దతు ఇచ్చాడు.ఆన్ బోలిన్ అనెడి మహిళను వివాహం చేసుకోవడం కోసం, తన భార్య, అరాగన్ రాణీయగు కేథరిన్‌కు విడాకులిచ్చెను. 1534లో అతను సర్వాధికార చట్టాన్ని (Supremacy Act) అమలు చేశాడు మరియు రోమ్‌తో ఇంగ్లాండ్‌కు ఉన్న సంబంధాలను తెంచుకున్నాడు. అతను ఆంగ్లికన్ చర్చిని స్థాపించాడు మరియు మఠాలు మరియు అన్ని క్రైస్తవ సంస్థలకు చెందిన చర్చి ఆస్తులను జప్తు చేయాలని ఆదేశించాడు. ప్రొటెస్టంట్ ఉద్యమం ప్యూరిటన్ ఉద్యమం పేరుతో ఇంగ్లాండులోని అనేక ప్రాంతాలకు మరియు దాని వలస కాలనీలకు వ్యాపించింది.

సంస్కరణ ఉద్యమం యొక్క ఫలితాలు (Effects of the Reformation)

(అ) యూరోపియన్ దేశాలలో విభాగాలు : చర్చి పరిపాలనలో చీలిక దేశంలో మతపరమైన విభజనకు కారణమైంది. ఉత్తర జర్మనీ లూథరన్ క్రైస్తవాన్ని దక్షిణ జర్మనీ కాథలిక్కు క్రైస్తవాన్ని కొనసాగాయి. ఇంగ్లాండు ప్రొటెస్టంట్ క్రైస్తవాన్ని పొందింది. స్కాట్లాండు మరియు ఐర్లాండు ప్రజలు బలమైన కాథలిక్ మద్దతుదారులుగా మారారు.

(ఆ) అక్షరాస్యత : సంస్కరణ ఉద్యమానికి చెందిన విభిన్న మతబోధనలను ముద్రించడానికి తద్వారా సామాన్య ప్రజలకు వాటిని సులభంగా

12th_History_Telugu_Medium_Chapter_10.indd 176 15/03/2023 14:56:01

చేరవేయడానికి ముద్రణా యంత్రాలు తోడ్పడ్డాయి. బైబిల్ చదవడానికి మరియు అర్థం చేసుకోవడానికి ప్రజలను ప్రోత్సహించారు. మాతృభాషను ఉపయోగించడం మరియు బైబిల్‌ను ఇతర భాషలలోకి అనువదించడం ద్వారా మత బోధనలు సులభంగా సాధారణ ప్రజలకు చేరుకోవడానికి కొత్త మార్గాలను చూపించింది.

(ఇ) మహిళల స్థితి : చర్చిలలో బ్రహ్మచర్యం పాటించడాన్ని వ్యతిరేకిస్తున్నందున ప్రొటెస్టంట్ పూజారులు వివాహం చేసుకున్నారు. ఆ విధంగా ఇంటిలో మరియు చర్చిలలో మహిళల స్థితి బలోపేతం అయింది. బైబిలు చదడనికి ప్రోత్సహించబడిన స్త్రీలు కూడా ప్రొటెస్టంట్ మతాచారం ప్రకారం పిల్లలను పెంచడానికి ప్రోత్సహించబడిరి. తద్వారా మహిళల అక్షరాస్యత మెరుగుపడింది.

(ఈ) కాలనీల కోసం పోటి : కాథలిక్కులు మరియు ప్రొటెస్టంట్లు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను తమమత శాఖలోకి మార్చాలని కోరుకున్నారు. దక్షిణ అమెరికాను స్పానిష్ ఆక్రమించిన తరువాత, జెస్యూట్ సన్యాసులు (కాథలిక్కులను వ్యాప్తి చేయడానికి ఏర్పడిన రోమన్ కాథలిక్కుల కొత్త సమూహం) ప్యూరిటన్లు, కాథలిక్కులు మరియు ఆంగ్లికన్లు తమ చర్చిలను ఉత్తర అమెరికాలోని 13 ఆంగ్ల వలసాధిక్య కాలనీలలో స్థాపించారు.

(ఉ) రాజుల అధికారం : ఎనిమిదవ హెన్రీ వంటి కొంతమంది రాజులకు చర్చి మరియు ప్రభుత్వం రెండింటికి నాయకత్వం వహించు అధిక అధికారాలను ఈ సంస్కరణ ఉద్యమం ఇచ్చింది.

(ఊ) క్రైస్తవ మతం యొక్క వ్యాప్తి : వలసాధిక్య కాలనీలలో బంగారం మరియు వెండి కనుగొనబడిన తరువాత, యూరోపియన్ దేశాలు క్రైస్తవ వాలంటీర్ల ముసుగులో ప్రపంచంలోని అనేక ప్రాంతాలకు నావికులను పంపించాయి. తరువాతి తరం కాథలిక్కులు క్రైస్తవ దాతృత్వ క్రమంలో సంస్కరణ వ్యతిరేక చర్యలను ఎదుర్కోవలసి వచ్చింది. మొదట క్రైస్తవ స్వచ్ఛంద సంస్థ తరువాత తుపాకి పడవ తరువాత భూభాగాల దురాక్రమణ మొదలగు కాథలిక్కుల సంస్కరణ చర్యలను తర్వాతి తరాలు ఎదుర్కోవలసి వచ్చింది.

కాథలిక్ వ్యతిరేక సంస్కరణ ఉద్యమం (Catholic Counter Reformation)

యేసు సంఘము (జీసస్ సొసైటి)



ఇగ్నేషియస్ లయోలా

కాథలిక్ చర్చి ప్రొటెస్టంట్ ఉద్యమం యొక్క పెరుగుదలను జాగ్రత్తగా మరియు ఆందోళనతో గమనించింది. మార్టిన్ లూథర్ ప్రఖ్యాతి చెందియున్న కాలంలో స్పెయినుకు చెందిన ఇగ్నేషియస్ లయోలా 1534 ఆగస్టు 15 న పారిస్ (ఫ్రాన్స్) లో ఒక క్రొత్త చర్చిని నిర్మించాడు. బ్రహ్మచర్యం, విధేయం, పేదరికం, జెరూషలేముకు పవిత్ర యాత్ర వంటివి పాటిస్తామని అతను మరియు అతని ఆరుగురు విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రతిజ్ఞ చేసారు.అతని విద్యార్థులలో ఒకరు ఫ్రాన్సిస్ జేవియర్ తర్వాతికాలంలో ఇతడు భారతదేశం మరియు జపాన్ దేశాలకు క్రైస్తవ మిషనరీ వాలంటీర్‌గా నియామకం అయ్యాడు. రోమన్ దేవాలయనికి, పోప్‌కు నిజముగా సేవ చేయుటకు అవసరమైన శిక్షణ ఇచ్చుటకు ఈ సంస్థ స్థాపించబడింది. ప్రజలకు కాథలిక్కు బోధించుటకు విద్యను ఒక సాధనంగా ఈ సంస్థ ఉపయోగించింది. కాథలిక్కు సమాజమును మెరుగుపరచడకు వారు వివిధ విద్యా సంస్థలను ఏర్పాటు చేశారు. చర్చిని నిజంగా మెరుగుపరచడంలో సొసైటీ ఆఫ్ జీసస్

12th_History_Telugu_Medium_Chapter_10.indd 177 15/03/2023 14:56:01

విజయవంతమైంది. జెసూట్స్ అని పిలువబడే క్రైస్తవ మత గురువులు ఐరోపాలో చర్చిల ప్రమాణాలను పెంచడానికి సహాయపడ్డారు.

రోమన్ చర్చి అవలంభించిన చర్యలలో ఎక్కువగా ప్రొటెస్టంట్ ఉద్యమం వల్ల కలిగే ముప్పు, చర్చి నుండి దుర్వినియోగాలను తొలగించడం, పోపు యొక్క అధికారము పునరుద్ఘాటించడం మరియు ఏడు మతకర్మల విశ్వాసాన్ని పునరుద్దరిండం (బాప్టిజం నిర్ధారణ, పవిత్ర పాప క్షమాపణ, ఆనారోగ్యానికి సేవ, ఆర్డినేషన్ లేదా పవిత్ర ఉత్తరువులు మరియు వివాహము) వంటివి ఉన్నాయి. ఈ ఉద్యమాన్ని కౌంటర్ రిఫార్మేషన్ అంటారు. కౌంటర్ రిఫార్మేషన్‌ను సూచించే మూడు ప్రధాన సంఘటనలు కౌన్సిల్ ఆఫ్ ట్రెంట్, మత విచారణసంఘం మరియు కాథలిక్ మతపాఠశాలల స్థాపనం.

ట్రెంట్ సభ (Council of Trent)(1545-1563)



ట్రెంట్ సభ

కాథలిక్ చర్చిని సంస్కరించడానికి మూడవ పోప్ పాల్ కార్డిబల్స్‌ను నియమించారు. ట్రెంట్ కౌన్సిల్ పద్దెనిమిది సంవత్సరాలలో మూడుసార్లు సమావేశమైంది. మోక్షానికి ఏడు మత కర్మలకు కట్టుబడి ఉండటంతో పాటు బైబిల్ మరియు చర్చిల బోధనలపై విశ్వాసం ఉంచాలని ట్రెంట్ కౌన్సిల్ చెప్పింది. మతాచార్యుల బ్రహ్మచర్యం మరియు పోప్ యొక్క అధికార ఆధిపత్యం సమర్థించబడ్డాయి. కౌన్సిల్ చర్చిలోని దుర్వినియోగాలను తొలగించింది. అవి చర్చిసేవలను అమ్మడం, అవసరమైనవారికి పని కల్పించడం, బిషప్‌లు తమ నియంత్రణలో చర్చిలను సందర్శించడం మొదలగునవి. ట్రెంట్ కౌన్సిల్ క్రైస్తవ గ్రంథాల్లో ప్రస్తావింపబడిన అక్షరాస్యత యొక్క అవసరాన్ని నొక్కి చెప్పింది. చర్చిలలో క్రీస్తు మరియు మేరీల విగ్రహారాధనకు మద్దతు ఇచ్చింది. ఈ ట్రెంట్ కౌన్సిల్ కారణంగా కాథలిక్ మతం చక్కగా వ్యవస్థీకృతమైంది.

మత విచారణ న్యాయస్థానం (Inquisition)

మత విశ్వాస వ్యతిరేకులను (లౌకిక వాదులను) శిక్షించుటకు ప్రత్యేక చర్చి కోర్టులు ఏర్పాటు చేయబడ్డాయి. మత విశ్వాసులమని ఒప్పుకోవటానికి వారు అనేక పద్ధతులను ఉపయోగించారు. కొరడా దెబ్బల నుండి సజీవ దహనం వరుకు ఖఠిన శిక్షలు విధించబడెను. ప్రొటెస్టంట్లలో వ్యవహరించడానికి రోమన్ న్యాయ వ్యవస్థ స్థాపించబడింది. మంత్రగత్తెలను పట్టుకుని నాశనం చేయడం సాధారణ పద్ధతి విడాకులు తీసుకున్న లేదా ఒంటరి మహిళలను మంత్రగత్తెలు అని పిలుస్తారు. వీరి వలననే పంటలు సాగుబడి కాలేదు మరియు వ్యాధులు వ్యాప్తి చెందుతాయని దుష్ప్రచారం చేయబడెను. అలాంటి మహిళలను బంధించి చంపారు. ఐరోపాలో సుమారు 1 లక్ష 10 వేల మందిని విచారించారు. అందులో 60 వేల మంది విచారణ తరువాత చంపబడినట్లు చెప్పబడుచున్నది.

ప్రతిసంస్కరణ (కౌంటర్ సంస్కరణ) యొక్క ప్రభావాలు (Effects of Counter Reformation)

ప్రతిసంస్కరణ చర్యలు ఫలితంగా యూరప్ మత ప్రాతిపదికన విభిజించబడింది. పెద్ద సంఖ్యలో, మత దేశాలతో యుద్ధాలు జరిగాయి. పవిత్ర రోమన్ సామ్రాజ్యములోని వివిధ ప్రావిన్సులలో (మాగాణాలలో) 1618 నుండి 1648 వరకు కొనసాగిన ముప్పై సంవత్సరాలు యుద్ధం ఈ విభజనకు ఒక ఉదాహరణ ప్రొటెస్టెంట్ చర్చిలు కఠినమైనవి కాథలిక్ చర్చిలు మరింత అలంకారంగా

12th_History_Telugu_Medium_Chapter_10.indd 178 15/03/2023 14:56:03

మారాయి. రెండు మత వర్గాలు తమ మత మరియు ఆధ్యాత్మిక ఆలోచనలను వ్యాప్తి చేయడానికి విద్యను ఒక సాధనంగా ఉపయోగించాయి.

10.5 కొత్త రాచరికాల అభివృద్ధి/జాతీయ రాజ్యాల ఆవిర్భావం

భూస్వామ్య వ్యవస్థ కాలంలో రాజులు, శత్రువులతో యుద్ధం చేయుటకు అవసరమైన ఆయుధాలను మరియు మందు గుండు సామగ్రిని పొందుటకుగాను భూస్వాములతో ఒప్పందాలను కుదుర్చుకున్నారు, ప్రతిఫలంగా రాజులు వారికి నైట్‌హుడ్ బిరుదు (knighthood), పన్నురహిత భూములను ఇచ్చారు. ఈ సంబంధం ఇరువైపులా సహాయకరంగా వుండినది. పునర్జీవనం మరియు సంస్కరణ ఉద్యమాల కాలంలో కొత్త శక్తివంతమైన రాచరిక ప్రభుత్వాలు బలోపేతం అయ్యాయి. ఈ కాలములో ప్రభువులు – రాజులు మధ్య సంబంధం క్షీణించడానికి ప్రారంభించినది.

కారణములు (Causes)

భూస్వామ్య వ్యవస్థ పతనం (Decline of Feudalism)

ఈ పద్ధతిలో మధ్యయుగ రాజులు ప్రభువుల దయపై ఆధారపడి యుండిరి. రాజుల శత్రువులతో ఎప్పుడైన చేతులు కలపడానికి ప్రభువులు సిద్ధంగా వుండిరి. ప్రభుత్వపు అద్దె భూములపై రాజులకు ఏ విధమైన నియంత్రణ లేకుండెను. ప్రభువులు స్వంత భూములను కలిగియుండడంతో పాటు, తమను రక్షించుకోవడానికి సైన్యాన్ని కూడా కలిగియుండిరి. ఈ వ్యవస్థలో రాజుల స్థితి మరియు అధికారము తక్కువగానే వుండినది. మధ్యయుగంలో ఐరోపాను తాకిన ప్లేగు వ్యాధి ప్రభుత్వ పాలనను బలహీనపరచినది. వేలాది మంది రైతులు, కార్మికులు మరణించడంతో ప్రభువులు తమ కార్మికులను కోల్పోవడంతోపాటు పన్ను ఆదాయాన్ని కూడా కోల్పోయారు. క్రూసేడు యుద్ధాల సమయంలో అనేక మంది ప్రభువులు మరణించిరి. కొత్త రాచరిక ప్రభుత్వాల ఏర్పాటును దృఢపరుచుటతో భూస్వామ్య వ్యవస్థ యొక్క పతనం ముఖ్య పాత్ర పోషించినది.

మందుగుండు సామగ్రి వంటి యుద్ధ పద్ధతులు పలు మార్పులను తీసుకువచ్చింది. 30 సంవత్సరాల యుద్ధంల్లో వీరోచిత సైనిక (knights) యుద్ధ వ్యూహాలు బలహీనపడెను. వీరోచిత సైనికుల (knights) కంటే ఆంగ్లేయుల విల్లు మరియు మందుగుండు సామగ్రి ఎక్కువ నష్టాన్ని కలిగించాయి.

చర్చి నిర్వాహణ ఖ్యాతి క్షీణించడం (Growing Unpopularity of the Church)

మధ్యయుగంలో చర్చి అనునది ఒక ప్రబలమైన సంస్థగా వుండినది. తన నియంత్రణలో అధిక భూభాగాలను అది కలిగియుండినది. మఠాలు, కాన్వెంట్ పాఠశాలలు మరియు భవనాలు వంటి చర్చి సంస్థలు అధికంగా భూములను స్వాధీనం చేసుకున్నాయి. ఈ భూములకు పన్ను మినహాయింపు కలిగియుండెను. చర్చిల పరిపాలనలో సామ్రాజ్యంలో వుండిన ప్రజల మొత్తం ఉత్పత్తిలో 10% ను "టైత్" (tithe) పన్నుగా విధించంబడినది. (వసూలు చేయబడినది) ప్రభుత్వం కంటే చర్చి పరిపాలన సంపన్నమైనదిగా వుండినది. ఆర్థిక మరియు మత అధికారములను ఉపయోగించిన చర్చి పరిపాలన రాజుల కంటే ఎక్కువ ప్రాముఖ్యతను కలిగియుండెను. చర్చి తనకంటూ స్వంత న్యాయవ్యవస్థను కలిగి యుండినది. బిషప్‌లు, సన్యాసినులు మరియు ఫాదర్ వంటి చర్చి నిర్వాహకులు తప్పు చేస్తే, వారిని శిక్షించడానికి ప్రత్యేక కోర్టులు కూడా ఏర్పాటు చేయబడినది. ప్రభుత్వ న్యాయాలయాలు వీరిని శిక్షించడానికి వీలుకాదు. దీనిచే రాజుల న్యాయాలయాలకు ఉండిన అధికారాల కంటే ఈ ప్రత్యేక న్యాయాలయాలకు అధికారములు ఎక్కువగా వుండెను. ఇది రాజుల



ఏడవ పోప్ గ్రెగోరి

12th_History_Telugu_Medium_Chapter_10.indd 179 15/03/2023 14:56:03

అధికారాలను మరింత తగ్గించింది. ప్రభువులు మరియు క్రైస్తవ సభ కార్యకలాపాల నుండి బహిష్కరించుట అను శక్తివంతమైన చర్యను పోప్ తీసుకున్నారు. ఏడవ పోప్ గ్రెగోరి తన ఆదేశాలను ధిక్కరించినందుకు జర్మనీకి చెందిన నాల్గవ హెన్రీను చర్చి కార్యకలాపాల నుండి తొలగించాలని ఆదేశించాడు. కాబట్టి రాజులు చర్చి పరిపాలనకు వ్యతిరేకించలేని నిస్సహాయ స్థితిలో ఉండిరి. కాని, చర్చి పరిపాలనలో ప్లేగు వ్యాధికి కారణాన్ని విరించలేకపోవడంతో దాని పరిస్థితి క్షీణించింది. పోప్ అధికారములను ఉన్నత పదవులలో ఉన్నవారు తరచుగా ప్రశ్నించసాగిరి.

స్పెయిన్ జాతీయ రాజ్యముగా అవతరించుట (Spain as Nation-State)

స్పెయిన్‌లోని చాలా ప్రాంతాలు అరబ్ రాజుల వారసులైన ముస్లిం రాజులైన మూర్స్ నియంత్రణలో ఉండినవి. అరగొన్ మరియు కాస్టైల్ అను రెండు ముఖ్య సామ్రాజ్యములు వుండినవి. స్పెయిన్ దేశపు చరిత్రలో ఒక మలుపుగా అరగోన్ రాజైన ఫేర్డినాండ్ కాస్టిల్ యువరాణి ఇసబెల్లాను వివాహము చేసుకొన్నాడు. మూర్స్‌ను తిరిమికొట్టడానికి వారు కలిసిపోరాడారు మరియు స్పెయిన్‌ను స్వాధీనం చేసుకోవడానికి తీవ్రంగా కృషి చేశారు. 1479లో రాజు మరియు రాణి అధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకొన్నారు. రాజు, సభ (కౌన్సిల్) నుండి ప్రభువులను తొలగించడంలో వారిని నియంత్రణలోకి తీసుకువచ్చారు. స్పెయిన్ ఒక ప్రత్యేక దేశంగా ఉద్భవించినది.

స్పెయిన్‌ను ఒకటిగా ఐక్యపరిచి పరిపాలించిన ఫెర్డినాండ్ – ఇసబెల్లా ఇద్దురూ కాథలిక్కుల పట్ల తీవ్ర భక్తి భావం కలిగియుండిరి. మూర్స్‌ల పరిపాలనలో స్పెయిన్ (ఆర్థిక వ్యవస్థను) నియంత్రించిన యూదులు ఎక్కువ స్వేచ్ఛను అనుభవించిరి. ఇప్పుడు మూర్స్ మరియు యూదులు క్రైస్తవ మతమునకు మార్పుచెందునట్లు నిర్భంధించబడిరి. స్పెయిన్ దేశపు న్యాయవ్యవస్థను రాజు స్థాపించారు. దీని మూలంగా మత మార్పిడి చెందిన మూర్స్ మరియు యూదులు తీవ్ర నిఘాలో ఉంచబడిరి. మత విశ్వాసం లేనివారు విచారించి, హింసించి, దహనం చేయబడ్డారు. రాజుల ఆస్థానం చర్చి కంటే అధిక (ఎక్కువ) అధికారమును కలిగియుండినది.

కొలంబస్ అమెరికాకు సముద్ర మార్గాన్ని కనుగొనుట మరియు అజ్టెక్ రాజ్యాలను స్వాధీనం చేసుకొనుట వంటివి స్పెయిన్ యొక్క సంపన్నతను పెంచుటకు మార్గం చూపింది. దీనితో సుసంపన్నమైన స్పెయిన్ ఐరోపా రాజకీయాల్లో ముఖ్యమైన పాత్ర పోషించడానికి ప్రారంభించింది.

జాతీయ రాజ్యంగా ఇంగ్లాండు

రాజ సింహాసనాన్ని దక్కించుకొనుటకై యార్క్ మరియు లంకాస్టర్ అను రెండు రాజు కుటుంబాల మధ్య వారసత్వపోరు ఏర్పడినది. దీని కారణంగా గులాబీల యుద్ధం జరిగింది (వారు వరసగా తెలుపు మరియు ఎరుపు గులాబీలను ధరించారు అందుకే ఈ పేరు వచ్చింది) ఈ అంతర్యుద్ధంలో హెన్రీ ట్యూడర్ విజయం సాధించి, ఇంగ్లాండులో కొత్త రాచరిక ప్రభుత్వాన్ని ఏర్పరచెను 'హెన్రీ VII' అని బిరుదు పొందిన అతను యార్క్ కుటుంబానికి చెందిన ఎలిజబెత్‌ను వివాహం చేసుకోవడానికి నిశ్చితార్థం చేసుకొన్నాడు. ఈ విధంగా ఇంగ్లాండు ఒక జాతీయ రాజ్యముగా మారింది.

తన పాలనకు ప్రభువుల వల్ల ఏర్పడిన ముప్పును తొలగించాలని ఏడవ హెన్రీ నిర్ణయించుకున్నాడు. ప్రభువులు ప్రత్యేక అధికారముద్రను, దుస్తులను మరియు సైనిక వ్యవస్థను కలిగియుండిరి. హెన్రీ రాజైన తర్వాత ఈ ఆచారాన్ని రద్దు చేశాడు. అతడు వ్యాపార వర్గాలు మరియు కొంతమంది మైనారిటీ ప్రభువుల మద్దతుతో పార్లమెంటులో చట్టాలను ఆమోదించాడు. తిరుగుబాటు చేయు ప్రభువులను రాజు సభ యొక్క విచారణకు గురిచేయడానికి "స్టార్ ఛాంబర్" అనెడి ప్రత్యేక న్యాయస్థానమును అతడు ఏర్పాటు చేసెను. ప్రభువుల వద్దనుండి

12th_History_Telugu_Medium_Chapter_10.indd 180 15/03/2023 14:56:03

ప్రభుత్వం జరిమానాలు వసూలు చేయడం వలన ప్రభుత్వ ఆదాయం పెరిగింది. పన్ను వసూలు చేయు హక్కును కూడా పార్లమెంటు రాజుకు ఇచ్చినది. 1485 నుండి 1509వ సం॥ వరకు పరిపాలించిన ఏడవ హెన్రీ ప్రభుత్వంపై పూర్తి నియంత్రణను సాధించాడు. అతను తన పెద్ద కుమార్తెకు స్కాట్లాండ్ యువరాజుతో పెళ్ళి (వివాహం) జరిపించడంతో స్కాట్లాండ్ తో సంబంధాలను బలపరిచాడు. అతను తన కుమారునికి స్పెయిన్ యువరాణితో వివాహం జరిపించడంతో స్పెయిన్‌తోను వైవాహిక సంబంధాన్ని కొనసాగించాడు.

ప్రభువుల అనుచరులకు గుర్తింపు చిహ్నాలు (ముద్ర) మరియు యూనిఫాంలు ఇచ్చే వ్యవస్థ అమలు చేయబడినది. ప్రభువుల ఆస్తికి సంబంధించిన కేసులను విచారించడానికి స్టార్ ఛాంబర్ అను పేరున న్యాయస్థానమును ఏడవ హెన్రీ స్థాపించెను. కోర్టు విచారణ జరిపిన వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ గోడపై నక్షత్రాలు పెయింట్ చేయబడినందున ఈ పేరు వచ్చింది.

జాతీయ రాజ్యంగా ఫ్రాన్సు

బర్గుండి అనునది ఫ్రాన్స్‌కు తూర్పున ఉన్న ఒక శక్తివంతమైన దేశం నామమాత్రంగా ఫ్రెంచి చక్రవర్తి నియంత్రణలో వుండిన బర్గుండి అను తిరుగుబాటు తత్వం పొందిన ప్రాంతాన్ని ఆంగ్లేయులు, ఫ్రాన్సుకు వ్యతిరేకంగా ఆక్రమించిరి. ఫ్రాన్సు యొక్క సంపన్నమైన పశ్చిమ భాగంకూడా చాలాకాలంగా బ్రిటీష్, వారి నియంత్రణలో ఉండెను. ఫ్రాన్సును పరిపాలించిన వాలోయిస్ రాజవంశం బ్రిటీష్ నియంత్రణ నుండి ఫ్రెంచి భూభాగాన్నితిరిగి పొంచడానికి మరియు నిలుపుకోవడానికి పోరాడింది. తత్ఫలితంగా 14 వ శతాబ్ద ప్రారంభం నుండి 15 వ శతాబ్దం మధ్య వరకు ఫ్రెంచి మరియు ఇంగ్లాండుల మధ్య "100 సంవత్సరాలు యుద్ధం" జరిగింది, ఈ ముద్ధంలో ఫ్రెంచి రాజు ఏడవ చార్లెస్ కోసం జోన్ ఆఫ్ ఆర్క్ అనే యువతి ధైర్యంగా పోరాడి ఓర్లియన్స్ యుద్ధాన్ని గెలిచింది. జోన్ ఆఫ్ ఆర్క్‌కు మెయిడ్ ఆఫ్ ఓర్లిన్స్ (Maid of Orleans) బిరుదు ఇవ్వబడింది. కానీ, ఆంగ్లేయులు ఆమెను పట్టుకుని, ఆమెకు ప్రేతాత్మలు మార్గనిర్దేశం చేశాయని ఆరోపిస్తూ, కోర్టు విచారణ జరిపి, ఆమెను మంత్రగత్తెగా ముద్రవేసి, 1430లో స్టేక్స్ నందు సజీవ దహనం చేశారు. (1920లో కాథలిక్ చర్చిచే ఆమెకు 'పవిత్రత' (సెయింట్ హుడ్) ప్రధానం చేయబడింది. జోన్ ఆఫ్ ఆర్క్ యొక్క మరణం తర్వాత (నూరు) 100 సంవత్సరాలు యుద్ధాన్ని కొనసాగించిన ఫ్రెంచి ప్రభుత్వం దానిలో విజయం సాధించింది. ఆంగ్లేయులను దేశం నుండి బహిష్కరించిన తర్వాత, ఏడవ చార్లెస్ యొక్క కుమారుడు పదకొండవ లుయీ బర్గుండీకి వెనుదిరిగిరి. ఈ తిరుగుబాటు ప్రాంతం చివరకు 1483లో ఫ్రాన్సు నియంత్రణలోకి వచ్చింది. ఫ్రాన్సులో ఒక బలమైన కేంద్ర రాచరిక పరిపాలన ఉద్భవించినది. పదకొండవ లూయీ ఫ్రాన్సును బలోపేతం చేసి ఐక్యపరచెను.


పదకొండవ లూయీ

ఫ్రెంచ్ చరిత్రలో మొట్టమొదటిసారిగా రాజుల క్రింద పనిచేయు ప్రభువులపై ఆధారపడకుండా ఒక శాశ్వత సైన్యం సృష్టించబడినది. రాజసభలో ప్రభువుల కంటే ఎక్కువగా న్యాయవాదులు ఉండిరి. దీనితో ప్రభుత్వ వ్యవహారాలలో ప్రభువుల ఆధిపత్యం తగ్గిపోయింది.

పాఠ్య సారాంశము

- ఇటాలియన్ పునరుజ్జీవనము మరియు పశ్చిమ ఐరోపాలో దాని వ్యాప్తి గురించి చర్చించబడినది.
- ప్రముఖ పండితులు, కళాకారులు మరియు శాస్త్రవేత్తల ప్రత్యేక దృష్టిలో కళ మరియు సాహిత్యములో ఏర్పడిన పునరుజ్జీవనమును గురించి వివరించబడింది.

12th_History_Telugu_Medium_Chapter_10.indd 181 15/03/2023 14:56:03

- పదిహేనవ మరియు పదహారవ శతాబ్దాలలో భౌగోళిక అవిష్కరణలకు దారితీసిన అంశాలు అన్వేషించబడ్డాయి.
- పోర్చుగల్ మరియు స్పెయిన్ దేశాల కార్యములను ఎత్తి చూపబడినది.
- సముద్ర యాత్రల్లో ఇతర యూరోపియన్ దేశాల ప్రయత్నాలు కూడా వివరించబడ్డాయి.
- వాణిజ్య విప్లవము మరియు దాని పతనము వివరించబడింది.
- సంస్కరణోద్యమమునకు కారణాలు అన్వేషించబడ్డాయి
- మార్టిన్ లూథర్, శ్యుంగ్లీ మరియు కాల్విన్ యొక్క రచనలు, ఆంగ్ల సంస్కరణ ఉద్యమం యొక్క ప్రత్యేక స్వభావంపై దృష్టి సారించబడ్డాయి.
- కాథలిక్ చర్చి యొక్క ప్రతిసంస్కరణ కార్యకలాపాలు మరియు దాని ప్రభావాలు వివరించబడ్డాయి.
- పశ్చిమ ఐరోపాలో కొత్త రాచరికాల పెరుగుదలకు దారితీసిన పరిస్థితులు అన్వేషించబడ్డాయి.
- స్పెయిన్, ఇంగ్లాండు మరియు ఫ్రాన్స్‌లు జాతీయ రాజ్యాలుగా ఏర్పడిన విధానము వివరించబడినది.



మూల్యాంకనము



I. సరియైన సమాధానములను ఎన్నుకొనుము.

1. క్రింది వానిలో స్వేచ్ఛా వాణిజ్య నగరం కానిది ఏది?

(అ) నూరెంబర్గ్ (ఆ) ఆంట్వెర్ప్

(ఇ)జెనోవా (ఈ)సెయింట్ పీటర్స్‌బర్గ్

2. క్రింది వాటిలో మతాన్ని రెండవ స్థానంలోకి నెట్టినది ఏది?

(అ) పునరుజ్జీవనము

(ఆ) మత సంస్కరణ

(ఇ) భౌగోళిక ఆవిష్కరణ

(ఈ) వాణిజ్య విప్లవము

3. క్రింది పోప్‌లందు ఎవరు ఇటాలీయన్ పునరుజ్జీవనానికి మద్దతుగా వ్యవహరించలేదు?

(అ) ఐదవ నికోలస్ (ఆ) రెండవ జూలియస్

(ఇ) రెండవ పియాస్ (ఈ)మూడవపాల్

4. ఎవరి విజయం విదేశీ సంస్థలను బాగా ప్రేరేపించింది?

(అ) మార్కోపోలో (ఆ) రోజర్ బేకన్

(ఇ) కొలంబస్ (ఈ) బార్తోలో మెవ్‌డయాస్

5. **కథనం (A) :** క్రీ.పూ రెండవ శతాబ్దంలో చైనాలో కాగితము కనుగొనబడింది.

కారణం (R) : కదిలే అచ్చుయంత్రమును (ప్రింటింగ్ ప్రెస్) జర్మనీ కనుగొంది.

(అ) కథనం మరియు కారణం రెండూ సరియైనవి, కారణం కథనాన్ని వివరిస్తుంది.

(ఆ) కథనం మరియు కారణం రెండూ సరియైనవి, కానీ కారణం కథనాన్ని వివరించలేదు.

(ఇ) కథనం సరియైనది, కారణం తప్పు.

(ఈ) కథనం తప్పు, కారణం సరి.

6. క్రిందివానిలో ఏది పునరుజ్జీవనోద్యమంలో అభివృద్ధి చేయబడిన ఆలోచన కాదు?

(అ) హేతువాదం (ఆ) సంఘర్షణవాదం

(ఇ) అరాజత్వవాదం (ఈ) ప్రత్యేకత

7. ఆధునిక ప్రయోగశాస్త్రాల పితామహుడిగా ఎవరిని భావిస్తారు?

(అ) అరిస్టాటిల్ (ఆ) ప్లాటో

(ఇ) రోజర్ బేకాన్ (ఈ) ల్యాండ్ స్టైనర్

12th_History_Telugu_Medium_Chapter_10.indd 182 15/03/2023 14:56:03

8. మతంలేదాఅధికారంద్వారాకాకుండామానవాళిని హేతుబద్ధంగా పరిపాలించాలనుకున్నది ఎవరు?

(అ) డాంటే (ఆ) మాకియవెల్లి

(ఇ) రోజర్ బేకన్ (ఈ) పెట్రార్క్

9. తురుష్కులపై వ్యతిరేక యుద్ధంలో పాశ్చాత్య దేశాల సహాయం కోసం ఇటలీకి వెళ్ళినది ఎవరు?

(అ). జియోవన్నీ అవురిస్పా

(ఆ) మాన్యువల్ క్రిసోలోరాస్

(ఇ) రోజర్ బేకన్

(ఈ) కొలంబస్

10. **కథనం (A) :** గెలీలియో గెలీలీని చర్చి వ్యతిరేక ధోరణులపై క్రైస్తవ చర్చి విచారించింది.

కారణం (R) : గ్రహాలు సూర్యుని చుట్టూ తిరుగుతాలయని కోపర్నికస్ యొక్క సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని అతను అంగీకరించాడు.

(అ) కథనం మరియు కారణం రెండూ సరియైనవి, కారణం కథనాన్ని వివరిస్తుంది.

(ఆ) కథనం మరియు కారణం రెండూ సరియైనవి, కానీ కారణం కథనాన్ని వివరించలేదు.

(ఇ) కథనం సరి, కారణం తప్పు.

(ఈ) కథనం తప్పు, కారణం సరి.

11. క్రింది వాటిలో సరియైన నివేదిక ఏది?

నివేదిక I : ఇటాలియన్లు తాము పురాతన వైకింగ్స్ వారసులం అనే నమ్మకాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నించారు.

నివేదిక II : తుపాకులు మరియు మందుగుండు సామాగ్రి ద్వారా సముద్ర ప్రయాణ ఆపదలు తగ్గాయి.

నివేదిక III : క్రైస్తవ మతాన్ని వ్యాప్తి చేయాలనే ఆసక్తి నూతన భూభాగాల ఆవిష్కరణను ప్రోత్సాహించింది.

నివేదిక IV : ఫెర్డినాండ్ మెగల్లన్ పశ్చిమంవైపు బ్రెజిల్‌ను కనుగొన్నాడు.

(అ). **I, II** మరియు **III** (ఆ). **II** మరియు **III**

(ఇ). **I** మరియు **III** (ఈ). అన్నీయు సరి

12. క్రిందివానిలో లియోనార్డోడావిన్సీ గీసిన చిత్రలేఖనం కానిది ఏది?

(అ). వర్జిన్ ఆప్ ధి రాక్స్

(ఆ). ది లాస్ట్ సప్పర్ (చివరి విందు)

(ఇ). మోనాలిసా

(ఈ). మడోనా అండ్ చైల్డ్

13. పోప్ నిర్మించిన రోమ్‌లోని సెయింట్ పీటర్స్ చర్చికి సొగసులద్దినవారు ఎవరు?

(అ) డోనాటెల్లా

(ఆ) రాఫెల్

(ఇ) లియోనార్డో డా విన్సీ

(ఈ) మైఖేలాంజెలో

14. క్రింది వాటిలో సరియైన జతకానిది ఏది?

(అ) మార్లో – డో

(ఆ) షేక్స్పియర్ – కింగ్‌లియర్

(ఇ) ఫ్రాన్సిస్ బేకన్ – నొవమ్ – ఆర్గనం

(ఈ) రోజర్ బేకన్ – డెకామెరాన్

15. **కథనం (A) :** తురుష్కుల ఆక్రమణలు మరియు కాన్స్టాంటినోపుల్ పతనం తూర్పున సముద్ర మార్గాన్ని కనుగొనడానికి ప్రోత్సహించింది.

కారణం (R) : తూర్పు నుండి లభించు వస్తువుల పై డిమాండ్ పెరగడంతో ఐరోపా (యూరోపియన్) దేశాలు సముద్ర వాణిజ్యాన్ని పరిమితం చేయాలని కోరాయి.

12th_History_Telugu_Medium_Chapter_10.indd 183 15/03/2023 14:56:03

(అ) కథనం మరియు కారణం రెండూ సరియైనవి, కారణం కథనాన్ని వివరిస్తుంది.

(ఆ) కథనం మరియు కారణం రెండూ సరియైనవి, కానీ కారణం కథనాన్ని వివరించలేదు.

(ఇ) కథనం సరి, కారణం తప్పు.

(ఈ) కథనం తప్పు, కారణం సరి.

16. మెగల్లన్ మరణం తరువాత తిరిగి వచ్చిన ఓడ ఏది?

(అ) శాంటా మారియా (ఆ) పింటా

(ఇ) నినా (ఈ) విక్టోరియా

17. స్పెయిన్ కోసం మెక్సికోను జయించినది ఎవరు?

(అ) పెడ్రో కాబ్రాల్ (ఆ) కొలంబస్

(ఇ) హెర్నాన్ కార్ట్స్ (ఈ) జేమ్స్‌కుక్

18. ఇంగ్లాండులో ఎనిమిదవ హెన్రీచే సుప్రిమసి చట్టము ఏ సంవత్సరములో ఆమోదించబడింది?

(అ) 1519 (ఆ) 1532

(ఇ) 1533 (ఈ) 1534

19. కథనం : మహమ్మారి అయిన ప్లేగు వ్యాప్తికి కారణాలను వివరించలేనందున ప్లేగు చర్చి యొక్క స్థానాన్ని బలహీనపరచింది.

కారణం : పోపు యొక్క అధికారం గొప్ప సవాళ్లను ఎదుర్కొంది.

(అ) కథనం మరియు కారణం రెండూ సరియైనవి, కారణం కథనాన్ని వివరిస్తుంది.

(ఆ) కథనం మరియు కారణం రెండూ సరియైనవి, కానీ కారణం కథనాన్ని వివరించలేదు.

(ఇ) కథనం సరి, కారణం తప్పు.

(ఈ) కథనం తప్పు, కారణం సరి.

20. ఏడవ గ్రెగోరి చేత కాథలిక్ చర్చి యొక్క కర్యకలాపాల నుండి బహిష్కరింపబడిన పాలకుడు ఎవరు?

(అ) ఏడవ హెన్రీ (ఆ) ఎనిమిది హెన్రీ

(ఇ) రెండవ హెన్రీ (ఈ) నాల్గవ హెన్రీ

II. సంక్షిప్తంగా సమాధానం ఇవ్వండి.

1. ఎరాస్మస్ క్రైస్తవ సంస్కరణలకు ఎలా మార్గం సుగమం చేశాడు?
2. ఫ్లోరెన్స్‌లోని మెడిసి కుటుంబం గురించి వ్రాయండి?
3. 1493 పోప్ యొక్క డిక్రీ గురించి మీకు ఏమి తెలియును?
4. స్పెయిన్ నావికాదళం యొక్క ముఖ్యత్వము ఏమిటి?
5. వార్మ్స్ కౌన్సిల్ యొక్క వ్యక్తీకరణ ఏమిటో నివేదించండి?
6. (స్టార్) ఛాంబర్‌ను సృష్టించిన ఉద్దేశ్యం ఏమిటి? దానిని ఎందులకు అలా పిలిచారు?
7. మధ్య యుగం చివరిలో భూస్వామ్య వ్యవస్థ ఎందుకు విఫలమైంది?
8. స్పెయిన్‌లో మతపరమైన న్యాయస్థానం ఏమి చేసింది?
9. ట్రెంట్ కౌన్సిల్ యొక్క లక్ష్యం ఏమిటో తెలపండి.
10. జోన్ ఆఫ్ ఆర్క్‌ను చరిత్రలో ఎందుకు జ్ఞాపికి ఉంచుకో వలసి ఉంది?

III. క్లుప్తంగా సమాధానం ఇవ్వండి.

1. ఇటలీ ఎందుకు పునరుజ్జీవనోద్యమానికి మాతృభూమిగా మారింది?
2. ఇంగ్లాండులో జరిగిన పునరుజ్జీవనోద్యమము యొక్క సాహిత్య విజయాలను పేర్కొనండి.
3. ఇటాలియన్ మరియు ఆంగ్లేయ నావికుల యొక్క సాధనలు ఏమిటి?

12th_History_Telugu_Medium_Chapter_10.indd 184 15/03/2023 14:56:03

4. వాణిజ్య విప్లవం యొక్క ప్రతికూల ప్రభావాలు ఏమిటి?
5. ఐరోపాలో ప్రతిసంస్కరణోద్యమమునకు జీసస్ సంఘము చేసిన సేవలను చర్చించుము.
6. 1492లో కొలంబస్ చేపట్టిన సముద్రయానం గురించి వ్రాయుము.
7. పోర్చుగీసు నావికుడు పేడ్రో కాబ్రాల్ చేపట్టిన భారత పర్యటన గురించి ప్రస్తావించండి.

IV. వివరంగా సమాధానం ఇవ్వండి.

1. ఇటలీ యొక్క పునరుజ్జీవనానికి ఫ్లోరెన్స్ ప్రజలు చేసిన సేవలను విశ్లేషించుము.
2. బ్రిటన్, ఫ్రాన్స్ మరియు స్పెయిన్ రాజ్యాలుగా ఏర్పడుటను గూర్చి సమగ్ర నివేదికను రూపొందించుము.
3. తూర్పున నూతన సముద్ర మార్గాలను కనుగొనడంలో పోర్చుగల్ మరియు స్పెయిన్ యొక్క ప్రయత్నాలను వివరించండి. ఇది ఆధునిక ప్రపంచ ఆర్థిక చరిత్రలో చాలా ముఖ్యమైన సంఘటనగా ఎందుకు పరిగణించబడుతుంది?
4. ప్రొటెస్టంట్ సంస్కరణ ఉద్యమానికి కారణాలు ఏమిటి? జర్మనీలో ఈ ఉద్యమాన్ని మార్టిన్ లూథర్ ఎలా సమన్వయం చేశారు?

V. కృత్యము

1. ఉపాధ్యాయులు హేతువాద యుగము యొక్క అర్థం మరియు ప్రాముఖ్యతను విద్యార్థులతో చర్చించాలి.
2. కొలంబస్, వాస్కోడాగామా మరియు మెగల్లన్ ప్రయాణించిన సముద్ర మార్గాలను ప్రపంచపటములో గుర్తించండి.
3. పునరుజ్జీవనానికి సంబంధించిన వీడియో చిత్రాలను విద్యార్థులు యూ– ట్యూబ్‌లో చూడవచ్చును.
4. విద్యార్థులు ఉత్తర మరియు దక్షిణ అమెరికా స్థానికులపై యూరోపియన్లు చేసిన మారణహోమం గురించిన సినిమాలు/ వీడియో రికార్డింగ్లను కూడా చూడవచ్చును.

పరిశీలనా గ్రంథాలు

- Peter Burke. *The Italian Renaissance.* Cambridge: Polity Press, 2010.
- Cameron Euan. *Early Modern Europe.* Oxford: Oxford University Press, 2001.
- E. H. Gombrich. *A Little History of the World.* London: Yale University Press, 2008.
- Stephen J.Lee *Aspects of European History 1494–1789.* London: Routledge, 1978.
- Edward McNall Burns, *Western Civilizations*, Vol. 2, New York: W.W. Norton, 1973.

అంతర్జాల వనరులు

- https://www.history.com/topics/reformation/martin-luther-and-the-95-theses
- http://www.newworldencyclopedia.org/entry/John_Calvin
- http://www.bbc.co.uk/history/british/tudors/english_reformation_01.shtml kids.britannica
- http://www.vcsd.k12.ny.us/cms/lib/NY24000141/Centricity/Domain/941/Impact%20of%20the%20Reformation%202.ppt
- https://www.coreknowledge.org/wp-content/uploads/2017/03/CKHG-G5-U5-about-the-counter-reformation.pdf

12th_History_Telugu_Medium_Chapter_10.indd 185 15/03/2023 14:56:03

A-Z పదకోశము

scepticism	doubt about the truth of something, disbelief	(సందేహం) మత అపనమ్మకము, నిరాశవాదం.
irksome	irritating, teasing	ద్వేషపూరితమైన / అవమానించు.
antagonise	act in opposition to, counteract	విరోధ భావము.
polish	relating to Poland or its people or its language	పోలండు దేశం, ప్రజలు మరియు భాషను సూచించును.
heresy	a belief that rejects the orthodox tenets of a religion	మత వ్యతిరేక విధానము.
empiricism	the doctrine that holds that the most reliable source of knowledge is from experience or experimentation	జ్ఞానం అనుభవం నుండి ఉద్భవించిందనే సిద్ధాంతం.
demarcation	dividing line	సరిహద్దులు / ఎల్లలను నిర్ణయించుట.
retaliate	revenge, avenge	పగ, ద్వేషం.
supercede	replace, take the place of	ఒకరి స్థానంలో మరొకరిని ఉంచడం. పక్కకు నెట్టు.
lucrative	producing a sizeable profit, money spinning	లాభదాయకమైన, ఆదాయము కల్గిన.
disavow	refuse to acknowledge	అనంగీకారం, బాధ్యతను నిరాకరించుట.
confiscation	seizure of property	జప్తు చేయుట.
schism	a division, split	ఉపశాఖ, విభజన బృందం.
reconciliation	restoring friendly relations	రాజీపడు, స్నేహపూరితమైన.
adherence	faithfully following a party or religion	అనుసరించుట, సమ్మతించుట.
diocese	the territorial jurisdiction of a bishop	బిషప్ అధికారమునకు లోబడిన ప్రదేశము.
catechism	religious instruction in question and answer form	ప్రశ్న మరియు జవాబు రూపంలో ఉండే మతపరమైన బోధనా గ్రంథం.
recantation	withdrawal of an early assertion	చెప్పిన మాటను వెనుకకు తీసుకొనుట.
inquisition	interrogation, cross-examination	క్రైస్తవ మత సంబంధిత న్యాయ విచారణ స్థలము.
ecclesiastical	associated with church	క్రైస్తవ చర్చితో సంబంధం కలిగిన.
turbulent	characterised by unrest, troubled	ఆశాంతి, సమస్యాత్మకమైన, అల్లకల్లోలం

12th_History_Telugu_Medium_Chapter_10.indd 186 15/03/2023 14:56:04



అంతర్జాల కృత్యము (ICT CORNER)

ఆధునిక ప్రపంచము: హేతువాద యుగము

ఈ కృత్యము ద్వారా ప్రపంచ చరిత్ర యొక్క నేపథ్యము, కాలక్రమానుసారము మరియు భౌగోళిక అన్వేషణలను గురించి తెలుసుకొంటారు.



సోపానము - 1 బ్రౌజర్‌ను ఓపెన్ చేసి క్రింద ఇవ్వబడిన URL ను ఎంటర్ చేయుము లేదా QR సంకేతమును స్కాన్ చేయుము.

సోపానము - 2 ఏదేని భౌగోళిక ప్రాంతమును (ఉదా॥ ఐరోపా) మరియు కాల వ్యవధి (ఉదా॥ స.శ. 1400 – 1600) సెలెక్ట్ చేయుము.

సోపానము - 3 ప్రపంచ పునరుజ్జీవన కళల గ్యాలరీని తిలకించడానికి స్క్రోల్ చేసి క్లిక్ చేయండి.



సోపానము 1



సోపానము 2



సోపానము 3

Web URL: https://www.metmuseum.org/toah/chronology/

M7DI2

*చిత్రములు సూచన కొరకు మాత్రమే.

*పుటను ఓపెన్‌చేయడానికి బ్రౌజర్‌కు అవసరమైనచో జావాస్క్రిప్ట్ లేదా ఫ్లాష్ ప్లేయర్‌ను అనుమతించుము.

12th_History_Telugu_Medium_Chapter_10.indd 187 15/03/2023 14:56:05

అధ్యాయము

11

విప్లవాల యుగము

అభ్యసన లక్ష్యాలు

క్రింది వాటిని గూర్చి అవగాహన చేసుకొనుట.

- అమెరికా స్వాతంత్ర్య యుద్ధమునకు కారణాలు, యుద్ధ క్రమము మరియు ఫలితములు గురించి తెలుసుకొనుట.
- ఫ్రెంచి విప్లవము, దానికి కారణాలు, యుద్ధ క్రమమును ఐరోపా మరియు ప్రపంచ దేశాలపై దాని ప్రభావాన్ని గూర్చి అర్థముచేసుకోవడం.
- లాటిన్ అమెరికా విప్లవం గూర్చి అర్థం చేసుకోవడం.
- మొదట ఇంగ్లాండ్ తరువాత జర్మనీ మరియు అమెరికాలలో పారిశ్రామిక విప్లవ ప్రారంభాన్ని గూర్చి అర్థం చేసుకోవడం.

పరిచయం

18వ శతాబ్దపు ప్రారంభంలో భౌగోళిక ఆవిష్కరణలు, పునర్జీవనం, మత పునర్జీవనం మరియు రాచరిక పాలనాపతనం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా రాజకీయ, మత, సామాజిక మరియు ఆర్థిక పరిస్థితులు మారడం ప్రారంభించాయి. 18వ శతాబ్దపు చివరిలో రెండు విప్లవాలు ఏర్పడినవి. అవి: అమెరికా విప్లవము (1775-83), ఫ్రెంచి విప్లవము (1789-95). ఇవి రాచరిక ప్రభుత్వాలను పడగొట్టడంతో పాటు, దాని తరువాతి మానవజాతి చరిత్రపై శాశ్వత ప్రభావాన్ని చూపింది. పారిశ్రామిక విప్లవం 18వ శతాబ్దంలో ప్రారంభమైంది. ఇది ప్రజల జీవనశైలిలో అనేక మార్పులు తీసుకొచ్చినది. వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థ నుండి పారిశ్రామిక ఆధారిత ఆర్థిక వ్యవస్థకు పరివర్తన చెందు క్రొత్తయుగములోకి ప్రవేశించింది. ఈ పాఠంలో పై తెలిపిన ప్రపంచ ప్రాముఖ్యత పొందిన విషయాలను గూర్చి అర్థము చేసుకుందాము.

11.1 అమెరికా స్వాతంత్ర్య యుద్ధము

అన్వేషణ యుగములో సాహసోపేత అన్వేషకులు నూతన ప్రపంచం అని పిలవబడిన భూభాగములను కనుగొనుటతోపాటు, రాజుల సహకారంతో నూతన వాణిజ్య మార్గములను కనుగొన్నారు. ఇది సమాచార అభివృద్ధి మరియు లాభాలను నిర్ధారించాయి. క్రొత్త ప్రాంతములను కనుగొనుట వలన వాణిజ్య స్థావరములు ఏర్పరచుటయందు దృష్టి సారించిరి. స్పెయిన్ మరియు పోర్చుగల్ నూతన భూభాగ అన్వేషణలో ఆధ్యులుగా ఉన్నను, ఇంగ్లాండ్ ప్రపంచ వ్యాప్తంగా వలస రాజ్యములు స్థాపించి, వాటిని విజయవంతముగా ఎక్కువ కాలము నియంత్రించెను. మొట్టమొదట ఇంగ్లాండువారు ఉత్తర అమెరికాలో స్థిరపడినప్పటికీ కాలక్రమేణా జర్మన్లు, స్వీడన్లు, ఫ్రెంచి, ఇటాలియన్లు మరియు డచ్చివారు కూడా అమెరికాకు వెళ్ళి స్థిరపడిరి. మిక్కిలి వేగవంతముగా ఆర్థిక అభివృద్ధి చెందుతున్న కాలములో, ఐరోపాలో జనాభా పెరుగుదల నూతన ప్రపంచములో స్థాపించబడిన వలసరాజ్యములు తమ వైపు ఆకర్షించబడినవి.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 188 15/03/2023 15:00:44

1607 లో మొదటి కింగ్ జేమ్స్ వర్జీనియాకు ఒక బృందాన్ని పంపించి, అక్కడ వలస రాజ్యమును ఏర్పరచెను. దానికి 'జేమ్స్ టౌన్ (Jamestown) అని పేరు పెట్టెను. తర్వాత ఇంగ్లాండు నుండి ప్రయాణికులు 'మే ఫ్లవర్' *(Mayflower)* అనే నౌకలో ప్రయాణించి 'మసాచుసెట్స్'లోని ప్లైడ్రౌత్ వద్ద వలస రాజ్యములను స్థాపించిరి. మెల్లగా ఇతర దేశములు కూడా వలసరాజ్యములును స్థాపించిరి. 1624లో డచ్చివారు 'హడ్సన్' నదీముఖద్వారము సమీపంలో ఒక వలస రాజ్యమును స్థాపించి, దానికి 'ఆమ్స్టర్ డామ్' అని పేరు పెట్టిరి. తరువాత ఇంగ్లాండువారు డచ్చి వారి నుండి దానిని ఆక్రమించుకొన్న తరువాత 'న్యూయార్క్' అని పేరు మార్చారు. వలస రాజ్యాల జనాభాలో బానిసలైన ఆఫ్రికన్ల శాతం 1700 సంవత్సరపు ప్రారంభంలో పెరిగింది. 1770లో రెండు మిలియన్ల కంటే అధికమైన ప్రజలు ఇంగ్లాండుకు చెందిన 13 ఉత్తర అమెరికా వలస రాజ్యాలలో నివసిస్తూ, అనేక పనులను చేపట్టారు.

1587లో సర్ వాల్టర్ రాలే అనుమతడు ఉత్తర కరోలినాకు సమీపమున ఉన్న రోవనోకే ద్వీపంలో ఒక వలస రాజ్యం ఏర్పాటు చేశాడు. వర్జీన్ రాణి మొదటి ఎలిజిబెత్ జ్ఞాపకార్థంగా ఈ ద్వీపమునకు 'వర్జీనియా' అని పేరు పెట్టాడు. కానీ స్థానిక భారతీయుల నుండి తీవ్ర వ్యతిరేకత కారణంగా చాలామంది స్థిరనివాసులు ఇంగ్లండుకు తిరిగి వచ్చారు. కొన్ని సంవత్సరాల తర్వాత ఇంగ్లీషు నావికులు అక్కడికి వెళ్ళినప్పుడు వలస యొక్క జాడలేదు. రోవనోక ద్వీపము కోల్పోయిన వలసరాజ్యం అయ్యింది.



మేఫ్లవర్ నౌక

పదమూడు వలస రాజ్యాలలో ప్రజల జీవనము: (Life in the Thirteen Colonies)

వలస రాజ్యముల విధానంలోను మరియు లక్షణాలలో చాలా తేడాలు ఉన్నాయి. అవి ఉత్తర మరియు దక్షిణ వలస రాజ్యములుగా విభజించబడ్డాయి. దక్షిణ భాగము చాలా సారవంతమైన భూభాగము. వ్యవసాయము ప్రజల ప్రాథమిక జీవనోపాధి. ఆఫ్రికా నుండి తీసుకువచ్చిన బానిసలు పెద్ద తోటలలో వ్యవసాయ పనులు చేయుచుండిరి. ఈ భూములలో ప్రధానంగా ప్రత్తి, గోధుమ మరియు పొగాకును పండించెడివారు. మరోవైపు ఉత్తరాది వారికి వ్యవసాయ భూములు లేవు. వారు కలప మిల్లులు (Saw Mills) మరియు ఓడల తయారీ నిలయాలు మరియు ధాన్యం మిల్లులు ఏర్పరచుకొనిరి. ఇనుము మరియు వస్త్రాలు ఉత్పత్తి చేయబడ్డాయి. ఓడ రేవులు సముద్ర వాణిజ్యాన్ని ప్రోత్సహించాయి.

అట్లాంటిక్ మహాసముద్రము దాటిన బానిస వ్యాపారం మానవ చరిత్రలో ఒక మరక. 17వ శతాబ్దం ప్రారంభమైనప్పుడు పోర్చుగీసువారు ఆఫ్రికన్ బానిస వ్యాపారాన్ని ప్రారంభించారు. ఇతర క్రైస్తవ యూరోపియన్ దేశాలు దీనిని అనుసరించాయి. యునైటెడ్ స్టేట్స్ (U.S) తీసుకు వచ్చిన మొదటి బానిసలు 1619లో ఒక డచ్ ఓడలో వచ్చారు. ఆఫ్రికాలోని సందేహించని గుణంగల నీగ్రోలను బంధించి, న్యూ వరల్డ్ (U.S.A)లోని తోటల పనికి అమ్మడం ద్వారా అధిక డబ్బు సంపాదించగలమని గ్రహించిన మొదటి ఆంగ్లేయుడు జాన్ హాకిన్స్. అతని సంపన్న విజయం మరియు గొప్ప లాభాల కారణంగా అతను మొదటి ఎలిజబెత్ రాణిగారిచే నైట్‌హుడ్ బిరుదును పొందాడు. 11 మిలియన్ల పైగా ఆఫ్రికన్లు బానిసలుగా అమెరికాకు వచ్చారని అంచనా వేయబడినది.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 189 15/03/2023 15:00:44



అస్థిర యూరోపియన్ జీవన విధానంతో విసుగు చెందిన ప్రజలు ఒక స్వతంత్ర జీవితాన్ని గడపడానికి వలస రాజ్యములకు వచ్చారు. వారు మత స్వేచ్ఛను ఆస్వాదించాలనుకున్నారు మరియు తమకు నచ్చిన మతాన్ని అనుసరించాలని కోరుకొన్నారు. (ఉదా: పూరిటన్స్ (Puritans). ఈ వలస రాజ్యములను ఆంగ్ల ప్రభుత్వముచే నియమించబడిన గవర్నర్లు అను ఆంగ్లేయ ప్రతినిధులు పాలించిరి. గవర్నర్లు పార్లమెంటుకు సమానమైన ఒక అసెంబ్లీ కూడా కలిగి ఉండిరి. మహిళలకు ఓటు హక్కు తిరస్కరించబడియుండెను. పురుషులలో కూడా, భూయజమానులు మరియు పన్ను చెల్లింపుదారులకు మాత్రమే ఓటు హక్కు కల్పించబడినది. ప్రారంభంలో వారు అమెరికన్ ఇండియన్స్ అని పిలువబడే స్థానిక అమెరికన్లతో సామరస్యపూర్వక సంబంధం కలిగి ఉండిరి. (అప్పుడప్పుడు రెడ్ ఇండియన్స్ అని ఎగతాళి చేయబడ్డారు). కానీ, కాలక్రమేణా స్థానిక వాసులు తమ భూములను కోల్పోయారు లేదా సర్వనాశనం చేశారు.



యూరోపియన్లు మరియు స్థానికుల మధ్య ఘర్షణ

1492లో క్రిస్టోఫర్ కొలంబస్ కరేబీయను చేరుకునే సమయానికి, ఈ ప్రాంతంలో సుమారు 10 మిలియన్ల స్థానిక అమెరికన్లు నివసిస్తున్నారు. కానీ, 1900లో వారి సంఖ్య 3,00,000లకు తగ్గింది. స్థానికులను నిర్మూలించడానికి యూరోపియన్లు అనుసరించిన వ్యూహాలలో ఒకటి వ్యాధిని వ్యాప్తి చేయుట. 1763 నాటి గొప్ప తిరుగుబాటు పెన్సిల్వేనియాలో ఆంగ్లేయుల సైన్యమును బెదిరించింది. అవసరమైన వస్తువుల కొరత కారణంగా కలత మరియు కొంతమంది స్థానిక అమెరికన్ల హింసాత్మక కృత్యముల వలన రెచ్చగొట్టబడిన ఉత్తర అమెరికాలో వుండిన ఆంగ్ల సైన్యాధిపతి సర్ జెఫ్రీ హామ్‌హెర్స్ట్, పెన్సిల్వేనియాలోని పిట్ కోటలో ఉండిన కల్నల్ హెన్రీ బోక్‌వెట్ ఇట్లు వ్రాసెను. 'దుప్పట్లు మూలంగా ఎర్ర ఇండియన్లలో (మసూచి) వ్యాధిని వ్యాప్తి చేయు ప్రయత్నాన్ని మీరు బాగా చేయవచ్చును. అంతేకాక అణగారిన ఈ జాతి ప్రజలను కూకటి వ్రేళ్ళతో సహా పెకిలించుటకు ఇతర విధానములను కూడా ప్రయోగించండి'. తత్ఫలితంగా అప్పటికే మసూచి వ్యాధితో బాధపడుతున్న వారికి స్వంతమైనవారు ఉపయోగించిన దుప్పట్లు ఎర్రఇండియన్ల స్థానిక ప్రజల మధ్య వినియోగం చేయబడినవి. వలసవాదులు బంగారాన్ని వెతుకు ప్రయత్నంలో (1848) గిరిజన ప్రజల గ్రామములలో దాగియుండి క్రూరముగా దాడి చేసిరి. స్థిరనివాసులకు అమెరికా స్థానిక ప్రజలకు మధ్య అనేక యుద్ధాలు జరిగి అధిక మొత్తములో ఆస్తి, ప్రాణ నష్టం జరిగి, అణచివేత వాదమునకు మరియు కఠిన జాత్యాహంకారమునకు దారి తీసినది.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 190 15/03/2023 15:00:45

అమెరికా స్వాతంత్ర్య యుద్ధము: - కారణాలు (The American War of Independence : Causes)

వలస రాజ్యముల పాలన:- సముద్రయాన చట్టములు.

(Colonial Governance: Navigation Acts)

వలస రాజ్యములను తన సొంత దేశంలో భాగంగా భావించిన ఇంగ్లాండ్, వలసరాజ్య ప్రజల ప్రయోజనాలను విస్మరించి, తన సొంత ప్రయోజనం కోసం పరిపాలన కొనసాగించింది. సముద్రయాన చట్టములను రూపొందించడం ద్వారా ఇంగ్లాండ్ తన వలస రాజ్యాల నుండి అన్ని వస్తువులను ఆంగ్లేయుల ఓడల ద్వారా మాత్రమే ఎగుమతి చేయాలని నిర్బంధించింది. వస్త్రాలు వంటి కొన్ని వస్తువులను వలస రాజ్య దేశాలు ఉత్పత్తిని నియంత్రించడానికి మరియు నిరోధించడానికి చట్టాలు రూపొందించబడ్డాయి.

సప్తవర్ష యుద్ధము (1756-63):- The Seven Years War (1756–63)

సప్తవర్ష యుద్ధములో ఇంగ్లాండు జోక్యం చేసుకొంది. ఇంగ్లాండుపై వలస రాజ్యాల తిరుగుబాట్లు ప్రత్యక్ష ఫలితం. యుద్ధ సమయంలో వలస దేశాల శాసనసభలు మాతృభూమి ఆశించిన సహకారాన్ని అందించలేదు. వారు పరిమిత వస్తువుల సరఫరాకు అనుకూలంగా ఓటు వేశారు మరియు అమెరికన్లు ఉపయోగించే కొన్ని వస్తువులపై పన్ను విధించే ఇంగ్లాండ్ (U.K) ప్రయత్నాలను వ్యతిరేకించారు. ఇంతలో ఇంగ్లాండువారు కెనడాను జయించడం మరియు ఫ్రెంచి (ఫ్రాన్స్) వారి గురించి భయాలు తొలగడం ఇంగ్లాండ్ సురక్షితంగా ఉందని అనుకొన్నది. దీనికి విరుద్ధంగా, ఈ సంఘటనలు వలస దేశాలను భయపెట్టాయి మరియు మునుపెన్నడూ లేని విధంగా ఇంగ్లాండ్ ఆదేశాలకు లొంగడానికి అవి నిరాకరించాయి.

వలస రాజ్యములపై పన్ను విధింపు: (Taxes on Colonies)

చక్కెర, చక్కెర పాకం (మొలాసిస్) పై పన్ను విధింపు: (Taxes on Sugar and Molasses)

ఇతర యూరోపియన్ దేశాలతో శాశ్వత యుద్ధాల వల్ల కలిగే ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి ఇంగ్లాండ్ తన వలస రాజ్యాలపై కొత్త పన్నులను విధించింది. మొదటి పన్ను 1764లో చక్కెర మరియు చక్కెర ఇతర ఉత్పత్తి అయిన మొలాసిస్(చక్కెర పాకం) పై విధించబడింది. ఉత్తర అమెరికాలోని అన్ని వలస రాజ్యములు ఈ పన్నును చెల్లించవలెనని బలవంతము చేయబడినది. వలస రాజ్యములు "ప్రాతినిధ్యం లేకుండా పన్ను లేదు" అనే నినాదాన్ని లేవనెత్తి దానిని వ్యతిరేకించారు.

స్టాంప్ చట్టము (1765): (Stamp Act)

1765లో స్టాంపులపై క్రొత్త పన్ను చట్టం ప్రవేశపెట్టబడింది. ఇది వలస రాజ్యాల ప్రజలు అన్ని చట్టపరమైన పత్రాలపై ఆదాయ స్టాంపులను అతికించడానికి మరియు స్టాంపుల ఉపయోగం కోసం పన్నులు చెల్లించడానికి నిర్బంధించబడినది. వలస రాజ్యాల ప్రజలు వాటిని కొనడానికి నిరాకరించడంతో ఆంగ్ల వ్యాపారులు వలస రాజ్యాల ప్రభుత్వాలను ఈ చట్టాన్ని రద్దు చేయమని బలవంతం చేశారు.

టౌన్ షెండ్ చట్టము: (Townshend Act)

1766లో స్టాంపు చట్టం రద్దు చేయబడినను, తరువాతి సంవత్సరములోనే మరొక చట్టము రూపొందించబడినది. దీని ప్రకారంగా ఇంగ్లాండ్ నుండి దిగుమతి చేయబడిన కొన్ని వస్తువుల మీద పన్ను విధించబడినది. ఇంగ్లాండు ఆర్థికమంత్రి చార్లెస్ టౌన్ షెండ్‌చే ప్రవేశపెట్టబడినందు వలన అతని పేరు మీదుగా ఈ చట్టమును "టౌన్ షెండ్ చట్టము" అని పిలిచిరి.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 191 15/03/2023 15:00:45

బోస్టన్ మారణకాండ (హత్యా కాండం):-
(Boston Massacre)

1770లో ఇంగ్లాండు నూతన ప్రధానమంత్రి లార్డ్ నార్త్ తేయాకు మీద తప్ప మిగిలిన వస్తువుల మీద పన్నులను రద్దు చేసెను. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వలస రాజ్యాల మీద పన్ను విధించే హక్కు ఇంగ్లాండు పార్లమెంటుకు ఉందని నిర్ధారించుట కొరకే తేయాకు మీద పన్నును రద్దు చేయకుండా కొనసాగించారు. బోస్టన్ వీధుల గుండా ఆంగ్ల దళాలు (ర్యాలీ) కవాతు చేయడంతో అమెరికన్లు ఆంగ్లేయులను విమర్శించారు. కోపంతో ఉన్న ఆంగ్ల సైన్యము అమెరికా ప్రజలపై కాల్పులు జరిపాయి. బోస్టన్ మారణకాండ బ్రిటిష్ వారి సామ్రాజ్యవాద మరియు మిలిటెంట్ స్వభావాన్ని వెలుగులోకి తెచ్చింది.

బోస్టన్ టీ పార్టీ (1773):-
Boston Tea Party (1773)

బోస్టన్ మారణకాండ తరువాత, 100 మంది తిరుగుబాటుదారులు స్థానిక అమెరికన్ల మారు వేషముతో బోస్టన్ హార్బర్ (ఓడరేవు) వద్ద తేయాకు తీసుకెళ్తున్న మూడు నౌకలపైకి ఎక్కి 342 పెట్టెలను సముద్రంలోనికి విసిరి పారేశారు. ఈ సంఘటనను బోస్టన్ టీ పార్టీ అని పిలిచెదరు.

ఇంగ్లాండు పార్లమెంటు కఠినమైన వ్యతిరేక చర్యలను చేపట్టినది. మసాచుసెట్స్ గవర్నర్ జనరల్‌గా గేజ్ (Gage) నియమింపబడిరి. వలస రాజ్యాలనుఅణగద్రొక్కడానికి ఉత్తర్వులు జారీచేస్తూ సైన్యమును పంపబడెను.



బోస్టన్ టీ పార్టీ

అసహన చట్టాలు (1774):-
Intolerable Acts (1774)

బోస్టన్ టీ పార్టీ సంఘటనకు ఆగ్రహించిన ఇంగ్లండ్ పార్లమెంటు బోస్టన్ ఓడరేవు (Boston harbour) బిల్లును ఆమోదించింది. దీని ప్రకారము బోస్టన్ ఓడరేవులో సముద్రంలోనికి విసిరిన తేయాకుకు వలస రాష్ట్రములు నష్టము చెల్లించునంతవరకు మూసివేయునట్లు ప్రకటించారు. రెండవది ఇంగ్లాండ్ పార్లమెంటు "మసాచుసెట్స్ ప్రభుత్వ చట్టాన్ని" ఆమోదించినది. దీని ప్రకారము మసాచుసెట్స్‌లో ఎన్నికైన స్థానిక కౌన్సిల్‌ను రద్దు చేయడానికి మరియు గవర్నర్ గేజ్ యొక్క అధికారాన్ని పెంచడానికి ఇది మార్గాన్ని సుగమం చేసింది. మూడవదిగా, తీవ్రమైన నేరాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆంగ్ల అధికారులను ఇతర వలస రాజ్యాలలో లేదా ఇంగ్లాండులో విచారించడానికి (న్యాయ నిర్వహణ) చట్టము ఆమోదింపబడింది.

క్యూబెక్ చట్టము:- (Quebec Act)

1774వ సం॥ ఇంగ్లాండు పార్లమెంటులో ఆమోదించిన క్యూబెక్ చట్టము, ఓహియో (Ohio) మరియు మిసిసిపి అనే రెండు నదుల మధ్య ఉన్న భూమిని క్యూబెక్‌కు కేటాయించింది. ఇందువలన న్యూయార్క్, పెన్సిల్వేనియా, వర్జీనియా రాష్ట్రాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. అదే భూభాగాన్ని ఈ వలస రాజ్యములకు చార్టర్ మూలముగా మంజూరు చేయబడిన ప్రాంతములగును. ఫ్రెంచ్ పౌర చట్టములు మరియు రోమన్ కాథలిక్కుల చట్టములు ఈ క్రొత్త ప్రాంతంలో పనిచేయడానికి అనుమతించడం వల్ల ప్రొటెస్టంట్ వలస రాజ్యాలు కూడా కోపంగా ఉన్నాయి.

1774 లో ఆమోదించబడిన అసహన చట్టం ఫలితంగా వలస రాజ్యములు ఫిలడెల్ఫియాలో మొట్టమొదటి ఖండాంతర కాంగ్రెస్ మహాసభ (Continental Congress) ఏర్పాటు చేయబడినది. జార్జియా మినహాయించి సమావేశానికి హాజరైన

12th_History_Telugu_Medium_Chapter_11.indd 192 15/03/2023 15:00:45

ఇతర ప్రతినిధులు కూడా అసహన చట్టాలను తొలగించాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ఆంగ్లేయ వస్తువులను బహిష్కరించాలని కాంగ్రెస్ సమావేశము (మహాసభ) నిర్ణయించింది. వారు ఆలివ్‌శాఖ (శాంతి చర్య) లో ఇంగ్లాండ్ రాజు మూడవ జార్జ్‌కు విన్నపము పంపారు. దీనినే ఆలివ్‌శాఖ విన్నపము అని పిలుస్తారు. కానీ, రాజు శాంతి చేయడానికి నిరాకరించారు.

యుద్ధ ప్రారంభము: – (Outbreak of War)



థామస్‌జెపర్సన్

అదే సమయంలో, 1775లో మసాచుసెట్స్‌లోని లెక్సింగ్టన్ వద్ద, రైతులు బ్రిటిష్ వారితో పోరాడిన తరువాత బంకర్ కొండపై ఆంగ్ల సైన్యమును ముట్టడి చేయడానికి బోస్టన్‌కు వెళ్ళారు. జూలై 4, 1776న మొత్తం 13 వలసరాజ్యాలు ఇంగ్లాండ్ నుండి స్వాతంత్ర్యం ప్రకటించాయి. స్వాతంత్ర్య ప్రకటనను రూపొందించడంలో థామస్‌జెపర్సన్ కీలక పాత్ర పోషించారు. ఇది యునైటెడ్ స్టేట్స్ (U.S.A) అనే స్వతంత్ర దేశం యొక్క చరిత్ర ప్రారంభాన్ని సూచిస్తుంది.

స్వాతంత్ర్య ప్రకటన 1776: స్వాతంత్ర్య ప్రకటనను రిచర్డ్ లీ ప్రతిపాదించాడు. అతను వలస రాజ్యములు స్వతంత్రముగా ఉండాలని ప్రతిపాదించాడు. ప్రకటనను వ్రాయడానికి ముసాయిదా కమిటీని ఏర్పాటు చేసారు. ఈ కమిటీలో థామస్ జెఫర్సన్, బెంజిమెన్ ఫ్రాంక్లిన్ మరియు జాన్ ఆడమ్స్ సభ్యులుగా ఉన్నారు.

ఆంగ్ల సైన్యమునకు విలియం హోవే నాయకత్వం వహించగా అమెరికా సైన్యమునకు జార్జ్ వాషింగ్టన్ నాయకత్వం వహించారు. యుద్ధము యొక్క ప్రారంభ దశలో హోవే వాషింగ్టన్, బ్రూక్లిన్, న్యూయార్క్ మరియు న్యూజెర్సీ మొదలగు ప్రాంతములను ఓడించాడు. పిమ్మట వాషింగ్టన్ తన యుద్ధతంత్రముల ద్వారా ఆంగ్ల సైన్యమును ఓడించెను. 1777లో సరటోగా యుద్ధంలో ఆంగ్ల సైన్యాధికారి బుర్గోయిన్ లొంగిపోవలసి వచ్చింది. చివరిగా 1781లో ఆంగ్ల సైన్యం యార్క్‌టౌన్ వద్ద అమెరికా సైన్యమునకు లొంగిపోయాయి. ఈ విజయంతో ఉత్తర వలస రాజ్యములు స్వాతంత్ర్యము పొందాయి. కానీ, యుద్ధము ముగియు సమయము వరకు 'హోవే' న్యూయార్క్‌ను తన వశమే ఉంచుకొనియుండెను.



అమెరికా స్వాతంత్ర్య యుద్ధము

వలస రాజ్యాలతో ఐరోపాశక్తుల సంఘీభావం: Solidarity of European Powers with Colonists

అమెరికా స్వాతంత్ర్య యుద్ధ సమయములో ఇంగ్లాండుతో స్నేహంగాలేని యూరోపియన్ దేశాలు అమెరికా వలస రాజ్యములకు తమ మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నాయి. ప్రష్యా, స్వీడన్ మరియు డెన్మార్క్‌తో సహా ఉత్తర యూరోపియన్ దేశాలు ఇంగ్లాండుకు వ్యతిరేకంగా సాయిధ తటస్థతను అనుసరించాయి. ఒకవైపు తన ప్రత్యర్థుల నుండి శత్రుత్వాన్ని, మరోవైపు తటస్థ దేశాల వ్యతిరేకతను ఎదుర్కొనవలసినందున ఇంగ్లాండ్ గందరగోళంలో పడింది.

ఫ్రాన్స్ దేశస్తులు, వారి తరువాత స్పెయిన్‌వారు, డచ్చివారు ఈ స్వాతంత్ర్య యుద్ధంలో అమెరికా

12th_History_Telugu_Medium_Chapter_11.indd 193 15/03/2023 15:00:45

వలస రాజ్యమునకు సహాయపడిరి. కెనడాను కోల్పోయినందుకు ప్రతీకారంగా ఫ్రాన్స్ అమెరికన్లకు సహాయం అందించింది. వ్యక్తిగత స్వేచ్ఛ గురించి ఆలోచనలతో స్థిరనివాసులకు సహాయం చేయడానికి ఫ్రాన్స్ నుండి (స్వచ్ఛంద సభ్యులు) వాలంటీర్లు అట్లాంటిక్ మహాసముద్రం మీదుగా తిరిగివచ్చారు. ఆ ఆలోచనలు బౌర్బన్ రాజుల నియంత్రణపై అసహనాన్ని కలిగించాయి.

థామస్ (టామ్) పెయిన్ మరియు ఇంగిత జ్ఞానం (Thomas (Tom) Paine and *Common Sense)*

ఆంగ్లేయుడు థామస్ పెయిన్ ఇంగితజ్ఞానం (1776) పేరుతో ఒక కరపత్రం రాశారు. అందులో వలస రాజ్యాల డిమాండ్లను సమర్థిస్తూ వాదనలు రాశాడు. అతడు స్వేచ్ఛను గురించి హాబ్స్, లోకే, వోల్టేయిర్ (Voltaire) మరియు రూసో (Rousseau) ఆలోచనలను ఎన్నుకున్నాడు మరియు సాధారణ ప్రజలకు అర్థమయ్యే విధంగా రాశాడు. 1,50,000 కాపీలు విక్రయించిన కరపత్రాలు ప్రజలపై రెచ్చగొట్టే ప్రభావాన్ని చూపింది.

సంపన్నులైన వ్యాపారులు మరియు పెద్ద భూస్వాములు ఆంగ్ల రాచరికం పట్ల విధేయులుగా ఉండిరి. వారు ముఖ్యంగా న్యూయార్క్ మరియు పెన్సిల్వేనియా ప్రాంతములలో పెద్ద సంఖ్యలో ప్రజలమీద పలుకుబడి కలిగి ఉండిరి. వలస రాజ్య ప్రజలను రెండు విభాగములుగా విభజించారు. దేశభక్తుల విభాగము స్వాతంత్ర్యమును (విముక్తిని) కోరారు. విశ్వాసుల విభాగము ఇంగ్లాండు రాచరికం పట్ల విధేయత చూపాలని కోరింది. టోరీలు అని అని పిలువబడే విశ్వాసులు ఆంగ్లికన్ చర్చికి చెందినవారు, కాబట్టి ఆంగ్ల పాలనను ఇష్టపడ్డారు. ఆ విధంగా స్వాతంత్ర్య యుద్ధముల మధ్య అంతర్యుద్ధం అనివార్యమైంది.

ఫారిస్ ఒప్పందం (Treaty of Paris)

యుద్ధాన్నికొనసాగించడంలో ప్రయోజనం లేదని ఇంగ్లాండు పార్లమెంటు 1783లో తీర్మానించింది.



జార్జి వాషింగ్టన్

ప్రధానమంత్రి నార్త్ ప్రభువు తన పదవికి రాజీనామా చేశారు. కింగ్ జార్జ్ హౌస్ ఆఫ్ కామన్స్ (House of Commons) పై నియంత్రణ కోల్పోయాడు. క్రొత్త ప్రధానమంత్రి రాకింగ్ హోమ్ ప్రభువు శాంతి చర్చలు ప్రారంభించాడు. 1783 పారిస్‌లో ఇంగ్లాండ్ మరియు అమెరికా మధ్య శాంతి ఒప్పందం సంతకం చేయబడినది. జార్జి వాషింగ్టన్ (1732-99) అమెరికా మొదటి అధ్యక్షుడయ్యాడు. అమెరికా వ్యవస్థాపకులలో ఒకరు జార్జ్‌వాషింగ్టన్. అతను అమెరికా విప్లవంలో అత్యుత్తమ సైనిక దళపతిగా మరియు వివేకవంతమైన రాజకీయ నాయకుడిగా కీలక పాత్ర పోషించాడు.



పారిస్ ఒప్పందంపై సంతకం చేయుట.

ఒప్పందంలోని ముఖ్య నిబంధనలు: (Important Provisions of the Treaty)

- 13 వలసరాజ్యముల స్వాతంత్రమ్యును, అమెరికా సంయుక్త రాష్ట్రములు అను పేరు మీదుగా క్రొత్త దేశమును సృష్టించడానికి ఇంగ్లాండ్ అంగీకరించింది.
- పశ్చిమాన మిసిసిపీ నది, దక్షిణమున 31వ సమాంతర రేఖ సరిహద్దుగా ఉన్న ప్రాంతాలు యునైటెడ్ స్టేట్స్‌కు చెందినవి.
- ఇంగ్లాండ్‌కు చెందిన వెస్టిండీస్, ఇండియా, ఆఫ్రికా ప్రాంతాలను ఫ్రాన్స్ పొందింది.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 194 15/03/2023 15:00:46

- స్పెయిన్ ఇంగ్లాండు నుండి ఫ్లోరిడాను పొందింది.
- హాలండ్ మరియు ఇంగ్లాండ్ యుద్ధానికి పూర్వం గల యథాతథ స్థితిని కొనసాగించాయి.

అమెరికా విప్లవం యొక్క ప్రాముఖ్యత: (Significance of American Revolution)

- అమెరికా విప్లవం ప్రపంచ చరిత్రలో పలు అనుసంధానములను ఏర్పరచినది.
- ప్రజాస్వామ్యం, గణతంత్రం వంటి సిద్ధాంతాలు మరింత విస్తృతంగా వ్యాప్తి చెందినవి.
- రాజకీయ మరియు సామాజిక మార్పులు ప్రజాస్వామ్యం మరియు సమానత్వం మీద ఆధారపడి ఉన్నాయి.
- అమెరికా సంయుక్త రాష్ట్రములు (యునైటెడ్ స్టేట్స్) వలసదారులందరికీ స్వేచ్ఛ మరియు అవకాశాలను అందించే దేశం.
- విద్య యొక్క ప్రాముఖ్యత ముఖ్య స్థానమును పొందినది.
- అమెరికా విప్లవం వలసవాదానికి ఎదురుదెబ్బ. వలస యజమానులకు వ్యతిరేకంగా వలస రాజ్యాలు స్వాతంత్ర్యమును డిమాండ్ చేయడం ప్రపంచంలో వివిధ ప్రాంతాలకు వ్యాపించింది.
- ఈ విప్లవం ప్రతి వ్యక్తికి వాక్ స్వాతంత్ర్యం, మత స్వాతంత్ర్యం మరియు సమాన అవకాశం ఇవ్వబడిన స్వేచ్ఛా సమాజం ఏర్పడటానికి మార్గం సుగమం చేసింది.

11.2 ఫ్రెంచి విప్లవము

పద్దెనిమిదవ శతాబ్దంలో ఐరోపాను వివిధ రాజవంశములకు చెందిన రాజులు పరిపాలించిరి. రాజులు సంపూర్ణ అధికారములను చెలాయించారు. వారు భూస్వాములు మరియు మతాధికారుల ఆదరణతో వంశపారంపర్యంగా రాచరిక హక్కులను అనుభవించిరి. ఫ్రాన్స్‌లో సాధారణ ప్రజలు పన్ను చెల్లించే విధంగా భూస్వాములు మరియు మతాధికారులు పన్నులు చెల్లించరు. ఈ నేపథ్యంలోనే ఫ్రెంచి విప్లవం జరిగింది. ఈ విప్లవం స్వేచ్ఛ, సమానత్వం మరియు సోదర భావానికి (liberty, equality, fraternity) మద్దతు ఇచ్చింది.

పద్దెనిమిదవ శతాబ్దంలో ఫ్రాన్స్: (France in Eighteenth Century)



16వ లూయీ మరియు మేరీ ఆంటోనేట్

ఫ్రెంచి విప్లవమునకు ముందు ఫ్రాన్స్ రాజకీయ మరియు సామాజిక వ్యవస్థలను ప్రాచీన పరిపాలన విధానమని పిలువబడినది. ఆంగ్ల భాషలో ఓల్డ్ ఆర్డర్ (old order) అని పిలుస్తారు. ఈ నియమం ప్రకారం ప్రతి ఒక్కటి ఒక విభాగానికి (ఎస్టేట్) కు చెందినవి. అన్ని హక్కులు మరియు హోదాలు మూడు దశల ద్వారా వచ్చింది. మతాధికారులు, భూస్వాములు మరియు సాధారణ ప్రజలు. బౌర్బన్ రాజ వంశమునకు చెందిన యువరాజు లూయిస్ XVI చేత పరిపాలించబడినది. అతను ఆస్ట్రియ యువరాణి మేరీ ఆంటోనిట్టేను వివాహం చేసుకొన్నాడు. రాజు పూర్తి అధికారములను పొంది ఉండెను. అతను విలాసవంతమైన జీవితమును గడిపాడు.

ప్రభుత్వం పేదల మీద పన్ను విధించి ధనికులకు పన్నును తొలగించింది. పంట దిగుబడి తగ్గినందువల్ల ఆహార ధాన్యాల కొరత ఏర్పడినది. ప్రజలు ఆకలితో అలమటిస్తూ మనశ్శాంతిని కోల్పోయిరి. తమ యొక్క రాజు మరియు ప్రభుత్వము మీద కోపంతో పారిస్ నగర జనసమూహము 1789 జూలై 14 బాస్టిల్ కోటను ధ్వంసం చేశారు. బాస్టిల్ కోట పతనము ప్రపంచ చరిత్రలో క్రొత్త అధ్యాయము ను సూచిస్తుంది. ఈ విప్లవం అకస్మాత్తుగా వ్యాపించుటకు అనేక కారణాలు గలవు.


బాస్టిల్ కోట పతనము

12th_History_Telugu_Medium_Chapter_11.indd 195 15/03/2023 15:00:46

రైతుల పరిస్థితి: (Conditions of Peasantry)

ఫ్రాన్స్ సమాజంలో ఎక్కువ భాగం రైతులు. వారు బానిసలు. వారంలో కొన్ని రోజులు జీతం లేకుండా తమ ప్రభువులకు పనిచేయాల్సి ఉండెను. ప్రభువుల అనుమతి లేకుండా వివాహము చేసుకొనుట, భూమిని అమ్ముటకు సాధ్యము లేదు. ప్రభువులకు భూస్వాముల వద్ద నుండి బకాయిలు వసూలు చేసే హక్కు, రైతులు రొట్టె తయారీకి ఉపయోగించే పొయ్యి మీద పన్ను, గొర్రె, పశువుల మీద పన్ను విధించుటకు హక్కు కలిగి ఉండిరి. ఒక రైతు తన ఆదాయంలో 80 శాతం వివిధ రకాల పన్నులను, పన్నును వసూలు చేసే వారికి చెల్లించుచుండిరి అని అంచనా వేయబడింది. వారిలో 1/3 వంతు ప్రజలు సంవత్సరంలో 1/3వంతు రోజులు మూడవ రకం బంగాళాదుంపలు తప్ప భుజించుటకు వేరే ఆహారము లేదని కార్లైల్ (Carlyle) వ్రాసియున్నాడు.

మూడు ఎస్టేటులు (Three Estates)

ఫ్రాన్స్ సమాజములో మూడు ముఖ్య విభాగములు (*estates*) ఉండెను. అవి వరుసగా మత గురువులు, ప్రభువులు (భూములు కలిగిన ఉన్నత వర్గం వారు) మరియు హక్కులు లేని సాధారణ ప్రజలు. మతాధికారులు మరియు ప్రభువులు ప్రత్యేకమైన హక్కులు అనుభవించువారు. రాజు విధించు పన్నుల నుండి వారికి మినహాయింపు లభించినది. ప్రత్యేక హక్కుల కారణంగా మొదటి రెండు వర్గాలకు చెందిన వారికి పన్ను మినహాయింపు ఇవ్వబడినందున మూడవ వర్గానికి చెందినవారు మాత్రమే పన్నుల భారాన్ని ఎదుర్కోవలసి వచ్చినది. ముఖ్యమైన పన్నులు ఏవనగా టైతే (*tithe*) అనబడు చర్చిలచే వసూలు చేయబడు పన్ను, టైలీ (*Taille*) అను పేరుతో వసూలు చేయు నేల పన్ను, గాబెల్లే ఉప్పు పన్ను మరియు పొగాకుపై పన్ను అనునవి ముఖ్యమైన పన్నులగును.

భూ మాన్య చట్టాలను రైతులు స్వయంగా ఎదిరించుటకు సాధ్యం లేదు. కాబట్టి వారు బయటి నుండి సహాయం మరియు నాయకత్వాన్ని ఆశించారు. పెరుగుతున్న బూర్జువా (మధ్యతరగతి సమూహం) రాజకీయ అధికారాన్ని తమ ఆర్థిక ఆధిపత్యమునకు సమానంగా పొందాలని ఆశించారు. ఈ బూర్జువాలే ఫ్రెంచి విప్లవానికి సాధనంగా వ్యవహరించారు.

> బూర్జువా విద్యావంతులైన మధ్యతరగతి ప్రజలను కలిగి ఉండిరి. రచయితలు, వైద్యులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, న్యాయమూర్తులు మరియు పౌర సేవకులు ఈ తరగతిని సృష్టించిరి.

ఆర్థిక దివాలా: (Financial Bankruptcy)

బ్రిటీషు సామ్రాజ్యంతో ఫ్రాన్స్ కొనసాగించిన వరుస యుద్ధం ఖజానాకు ఎంతో ఖర్చు పెట్టింది. ఇంగ్లాండ్ మరియు ప్రష్యాతో ఏడు సంవత్సరాల యుద్ధానికి ఫ్రాన్స్ పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేసింది. ఇంగ్లాండుతో జరిగిన యుద్ధానికి అమెరికా కంటే ఎక్కువ ఖర్చు చేసింది. అమెరికా వలస రాజ్యాలకు తన శక్తికి మించి సహాయపడడానికి ఫ్రాన్స్ తనవంతు కృషి చేసింది. వడ్డీకి అప్పులు ఇచ్చే రుణదాతల నుండి ప్రభుత్వం ఎక్కువ రుణాలు తీసుకొన్నందువలన ప్రభుత్వం తీసుకొన్న రుణాలపై అధిక వడ్డీ చెల్లించాల్సి వచ్చింది. అప్పులు తీర్చడానికి సాధారణ ప్రజలపై అధిక పన్నులు విధించింది. ప్రభువులు మరియు మతాధికారులు తమ పన్ను మినహాయింపును వదులుకోవడానికి మరియు దేశాన్ని కాపాడటానికి ఇష్టపడలేదు. రాజు లూయి XVI యొక్క దుబారా మరియు అసమర్థ పాలన ఆర్థిక పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసింది.

మేధావుల పాత్ర: (Role of Intellectuals)

1789 విప్లవానికి చాలా కాలము ముందు మేధో రంగంలో విప్లవం జరిగింది. జ్ఞానోదయం ద్వారా ప్రేరేపించబడిన తెలివైన ప్రజలు (ఫ్రెంచ్ భాషలో తత్వవేత్తలు అని పిలుస్తారు) అన్ని జ్ఞాన విభాగాలను కారణాలుగా చూడటం ప్రారంభించారు. ఫ్రెంచి విప్లవం విస్ఫోటనం కోసం సమాజాన్ని సిద్ధంచేయడంలో వారు కీలక పాత్ర పోషించారు. వోల్టేర్ మరియు రూసో రచనలు విప్లవానికి

12th_History_Telugu_Medium_Chapter_11.indd 196 15/03/2023 15:00:46

ఉత్ప్రేరకంగా ఉన్నాయి. మాంటెస్క్యూ (1689–1755) తన పుస్తకము చట్టాలసారము (*The Spirit of Laws*) ద్వారా అధికార కేంద్రీకృతమును వ్యతిరేకించెను. అధికారాలను శాసనసభ, చట్టసభ మరియు న్యాయ వ్యవస్థలుగా విభజించాలని ఆయన వాదాడారు. వోల్టేర్ (Voltaire) (1694–1778) "16వ లూయి కాలము" (*The Age of Louis XIV*) అను తన గ్రంథములో ఫ్రెంచి మతతత్వాన్ని, మూఢనమ్మకాలను వ్యతిరేకించడంతో పాటు రాచరికం క్రింది ఫ్రెంచి పరిపాలనను విమర్శించాడు. రూసో (1712–1778) తన "సోషల్ కాంట్రాక్ట్" (*Social Contract*) అనే పుస్తకంలో మానవుడు మరియు పాలకుల మధ్య సంబంధాన్ని ఒక ఒప్పందం ద్వారా పరిపాలించాలని వాదించాడు. పాలకులు న్యాయంగా పరిపాలిస్తే అతనిని ప్రజలు గౌరవిస్తారు మరియు పాలకుడు ఒప్పందానికి విరుద్ధంగా అవినీతికి పాల్పడినట్లయితే దండింపబడవలెనని తెలిపెను. ఆంగ్ల తత్వవేత్త అయిన జాన్ లోకే (John Locke) తన "రెండు ప్రభుత్వ గ్రంథములు" (Two Treatises of Government') అనే పుస్తకములో (divine right) దైవిక హక్కుల సిద్ధాంతాన్ని మరియు అపరిమిత రాచరికమును వ్యతిరేకించారు. దీదరోట్ (Diderot) మరియు ఇతరులు ప్రచురించిన నిఘంటువులో (Encyclopaedists) ఇలాంటి వ్యాఖ్యలు చేశారు.

రూసో యొక్క పుస్తకం 'ది సోషల్ కాంట్రాక్ట్' మనిషి పుట్టినప్పుడు స్వేచ్ఛగా జన్మించాడని, కానీ, ప్రతి చోటా గొలుసుతో బంధించబడ్డాడు ('Man is born free but everywhere he is in chains') అని పేర్కొనెను.



రూసో వోల్టేర్ మాంటెస్క్యూ

ఫ్రెంచి విప్లవం: (The French Revolution)

ప్రారంభం: (The Beginning)

ఫ్రెంచి విప్లవం మే 1789లో ఎస్టేట్ జనరల్ (Estates-General) సమావేశంతో ప్రారంభమైంది. ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యల కారణంగా, త్రైపాక్షిక సమావేశం అవసరమైంది. త్రైపాక్షిక సమావేశం వెర్సైల్ ప్యాలెస్‌లో జరిగింది. మొదటి రెండు విభాగాలు నుండి మతాధికారులు మరియు భూస్వాములు 300 మంది ప్రతినిధులను పంపారు. మూడవ విభాగం 600 మంది ప్రతినిధులను పంపింది. మొదటి రెండు వర్గాల ప్రతినిధులను వెనుక భాగంలో నిలబెట్టారు. ఈ సమావేశంలో ప్రతినిధులు ఎలా ఓటు వేస్తారనే ప్రశ్న తలెత్తింది. ప్రతి విభాగానికి ఒక ఓటు సంప్రదాయ విధానము కొనసాగాలని లూయి XVI కోరుకొన్నారు. కానీ, మూడవ విభాగం ప్రతినిధులు ప్రతి సభ్యునికి ఒక ఓటు కావాలని డిమాండ్ చేశారు.

టెన్నిస్ కోర్టు ప్రమాణం: (Tennis Court Oath)



మిరాబు



అబెసీయస్

సమాజంలోని మూడవ విభాగం యొక్క అభ్యర్థన తిరస్కరించబడిన తరువాత వారు జూన్ 17, 1789న జాతీయ అసెంబ్లీని సమావేశపరిచారు. తరువాత వారు ఎస్టేట్‌ను విడిచిపెట్టి జూన్ 20, 1789న టెన్నిస్ కోర్టులో సమావేశమయ్యారు. రాజు అధికారాలను తగ్గించి, క్రొత్త రాజ్యాంగాన్ని రూపొందించాలి, అంతవరకు ఇక్కడి నుండి వెను తిరిగి వెళ్ళమని శపథం చేశారు. దీనినే టెన్నిస్ కోర్టు ప్రతిజ్ఞ అని పిలుస్తారు. ఈ వ్యతిరేకతకు మిరాబు అను ప్రభువు మరియు అబెసీయస్ అనే మత గురువు నాయకత్వం వహించారు.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 197 15/03/2023 15:00:46



టెన్నిస్ కోర్టు ప్రమాణం

బాస్టిల్ పతనము: (The Storming of the Bastille)

మూడవ విభాగం ప్రతినిధులు జాతీయ అసెంబ్లీని ఏర్పాటు చేయడంలో తీవ్రముగా నిమగ్నమై ఉండగా, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు మరియు వ్యాపారులు ధాన్యాన్ని నిల్వ చేయడం వల్ల సామాన్య ప్రజలు బాధపడుచుండిరి. ఆవేశపడిన మహిళలు మార్కెట్టు ప్రాంతాన్ని ముట్టడించి తిరుగుబాటు చేశారు. అశాంతిని చూసిన రాజు సైనికులను ఫారిస్ వీధుల్లోకి పొమ్మని ఆదేశించారు. దీనికి ఆగ్రహించిన ప్రజలు ఫారిస్‌లోని ప్రధాన జైలు అయిన బాస్టిల్ జైలును కూల్చివేసి, 14 జూలై 1789న ఖైదీలను విడుదల చేశారు.

ప్రస్తుతం, జూలై 14ను ఫారిస్‌లో బాస్టిల్ దినం లేదా ఫ్రెంచి జాతీయ దినముగా కొనియాడుతున్నారు.

జాతీయ అసెంబ్లీ: (National Assembly)

బాస్టిల్ పతనము (కూల్చివేత) ద్వారా ప్రోత్సహించబడిన జాతీయ అసెంబ్లీ భూ వ్యవస్థను రద్దు చేసింది. సంఘటనల మలుపుతో దిగ్భ్రాంతి చెందిన రాజు జాతీయ అసెంబ్లీ ఏర్పాటును అంగీకరించాడు. చర్చి తన హక్కులను వదులుకోవాలని మరియు టైత్ పన్నును రద్దు చేయమని ఆదేశించాడు. 1791లో జాతీయ అసెంబ్లీ రాజ్యాంగం రూపొందించింది. దీని ప్రకారం రాజు యొక్క అధికారాలు తగ్గాయి. కొత్త రాజ్యాంగము 3 వేర్వేరు అంశాలను సిఫారసు చేసింది. అవి చట్టాలను రూపొందించడం, చట్ట అమలు మరియు న్యాయ వ్యవస్థ. జాతీయ అసెంబ్లీలో సభ్యులు ఓటర్లు అనబడు సమూహముచే పరోక్షముగా ఎన్నుకోబడుదురు. వీరు 25 సంవత్సరాలు నిండియుండి, పన్ను చెల్లించే మగ ఓటర్లుచే ఎన్నుకోబడుదురు అని నూతన రాజ్యాంగము తెలిపినది. ఈ విధంగా అధికసంఖ్యాక పౌరులకు ఓటు హక్కు లభించలేదు.

రాజ్యాంగ ముసాయిదా (Constitution Making)

రాజ్యాంగాన్ని జాతీయ రాజ్యాంగ సభ రూపొందించింది. మానవ మరియు పౌర హక్కుల ప్రకటన 1789 ఆగస్టు 26 ఆమోదించబడినది. రాచరికం యొక్క న్యాయ పాలనకు మద్దతు ఇచ్చే ఈ ప్రకటన వ్యక్తిగత మరియు సామూహిక హక్కులను నిర్వచించింది. దీని అర్థం చట్టం ద్వారా అంగీకరించబడినవి (ఆర్టికల్ 7) మినహా ఇతర కేసుల ఆధారంగా ఏ మానవుడిపై అభియోగాలు, అరెస్టులు లేదా ఖైదు చేయరాదని పేర్కొన్నది. అంతేకాకుండా ప్రజల అనుమతిలేకుండా పన్నులు పెంచరాదు (ఆర్టికల్ 14). "ప్రజలందరు పుట్టుకతో స్వేచ్ఛగాను హక్కులు సమముగా పొందియున్నారు" అని తెలిపే (ఆర్టికల్ 1) లో జాఫర్‌సన్ యొక్క ప్రభావాన్ని ప్రభావితం చేయుచున్నది.

మానవ మరియు పౌర హక్కుల ప్రకటనలో ఉపోద్ఘాతం మరియు 17 విభాగాలు ఉన్నాయి. మొదటి విభాగం "మానవులు పుట్టుకతోనే స్వేచ్ఛగా మరియు హక్కులలో సమానంగా ఉంటారు. రాజకీయ ఏకీకరణ యొక్క ఉద్దేశ్యం స్వేచ్ఛ, ఆస్తి రక్షణ మరియు అణచివేత నిరోధకత అని వర్ణించిన హక్కులను పరిరక్షించడమే" అని పేర్కొంది. ఇది వాక్ స్వాతంత్ర్యము మరియు మత స్వాతంత్ర్యమును కాపాడుతుంది మరియు చట్టం ముందు నిర్వహించాలని పట్టుబట్టింది. ప్రజలందరు వారి వారి ఆదాయ వనరుల ప్రకారం పన్నులు చెల్లిస్తే చాలని ఇది భరోసా ఇస్తుంది. ఈ ప్రకటన 1791లో ఏర్పరచబడిన రాజకీయ వ్యవస్థకు ఉపోద్ఘాతము అయినది.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 198 15/03/2023 15:00:47

ఫ్రెంచి విప్లవంలో మహిళలు ప్రత్యేక పాత్ర పోషించారు. ఫారిస్‌లోని పేద ప్రాంతాల మహిళలు 20,000 మంది సాయుధ పురుషులతో కలిసి వెర్సైల్ ప్యాలెస్ (రాజభవనం) కు వెళ్ళారు. వారు ప్యాలెస్‌లోకి ప్రవేశించి, రాజును తమతో పాటు పారిస్‌కు రమ్మని బలవంతం చేశారు. పారిస్‌లో అతనిని ప్రజల నిఘాలో ఉంచారు. చాలా మంది మహిళలు చురుకైన రాజకీయ కార్యకర్తలు అయ్యారు. మానవుల మరియు పౌరసత్వ హక్కుల ప్రకటనలో మహిళలను మినహాయించినందుకు అసంతృప్తి చెందిన ఒలింపే-డి కోజస్ అనే మహిళ, మహిళల సమానత్వంను ముందుంచి, మహిళలు మరియు పౌరసత్వ హక్కుల ప్రకటనను గూర్చి రాశారు.



వెర్సైల్ వైపు మహిళల కవాతు

ఆస్ట్రియా మరియు ప్రష్యా మీద యుద్ధము: War against Austria and Prussia

ఒకవైపు రాచరికం రాజకీయ వ్యవస్థకు కట్టుబడి ఉన్న రాచరికానికి అంగీకరించింది. మరోవైపు రహస్యంగా ఆస్ట్రియా మరియు ప్రష్యా సహాయం కోరింది. పొరుగు ప్రభుత్వాలు ఫ్రాన్స్‌లో జరిగిన సంఘటనలను ఆందోళనతో చూస్తున్నాయి. ప్రజా తిరుగుబాటు రాచరికమును అంతం చేస్తుందనే భయంతో, ఆ దేశాలు విప్లవాన్ని నియంత్రించడానికి దళాలను పంపాయి. అదేసమయంలో జాతీయ అసెంబ్లీ ఆస్ట్రియా మరియు ప్రష్యాపై యుద్ధం ప్రకటించింది. ఇది విన్న ఫ్రాన్స్‌లోని వివిధ ప్రజలు విదేశీ శక్తులను ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యారు. మార్సెల్లెస్ నుండి ప్రజాసమూహం పాటలు పాడుతూ ఫారిస్ వైపు కవాతు చేశారు.

రూజెట్ డిలిస్లే మార్సెల్లెస్ నుండి ఫ్రెంచి దళాలకు (1792) ఒక పాటను సమకూర్చారు. దీనిని లా మార్సెల్లెస్ అని పిలిచేవారు. జూలై 14, 1795న ఆమోదించిన ఒక చట్టం ఈ పాటను ఫ్రాన్స్ జాతీయ గీతంగా ప్రకటించింది.

క్లబ్‌లు ఏర్పాటు (సమూహాలు ఏర్పాటు): (Formation of Clubs)

జాతీయ అసెంబ్లీ ఏర్పడిన తర్వాత కూడా సామాన్య ప్రజల బాధలు కొనసాగాయి. పెద్ద సంఖ్యలో సామాన్య ప్రజలకు ఓటు హక్కు ఇవ్వనందున, మెజారిటీ ప్రజలు శాసనసభను ధనికుల స్థానంగా చూశారు. పారీస్ నగరం యొక్క క్రొత్త సాయుధ శక్తి నేషనల్ గార్డ్ (National Guard) చేతిలో ఉంది, మధ్యతరగతి నుండి సమీకరించబడిన ఈ సైన్యానికి, అమెరికా స్వాతంత్ర్య యుద్ధంలో ఫ్రెంచ్ ప్రభుత్వానికి సలహాదారునిగా పనిచేసిన "లాఫాయెట్" దీనికి నాయకత్వం వహించారు. రాజు, పూర్వకులీన వర్గం, మధ్యతరగతి మరియు ఫారిస్ నగర ప్రజలు బాస్టిల్ కోట పతనం యొక్క మొదటి వార్షికోత్సవాన్ని జరుపుకొంటున్నప్పుడు స్వాతంత్ర్య మరియు ఆనందము యొక్క సాధారణ భావం నెలకొంది. కానీ ఈ ఐక్యత ఎక్కువ కాలం కొనసాగలేదు. అసంతృప్తి చెందినవారు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి రాజకీయ కమిటీలను ఏర్పాటు చేయడం ప్రారంభించారు. ఈ విధంగా ఫారిస్‌లో ప్రసిద్ధ జాకోబిన్ క్లబ్ ఏర్పడింది. దాని సభ్యులు సమాజంలో అత్యంత పేదలు, చిన్న వ్యాపారులు, చేతివృత్తుల వారు, కూలి కార్మికులు. వారి నాయకుడు 'మాక్స్ మిలియన్ రోబెస్పియర్' (Maximilian



గిరోడియన్‌లు మరియు జాకోబిన్స్

12th_History_Telugu_Medium_Chapter_11.indd 199 15/03/2023 15:00:47

Robespierre) సాధారణంగా అవసరాల క్రింద ధరించే ప్యాంటుకు బదులుగా జాకెబ్ ప్రజలు పొడుగాటి చేతుల ప్యాంటు ధరించారు. తమను తాము వేరుచేసుకోవడానికి "తమ ప్యాంటును అవసరాల క్రింద కట్టనివారు" అని తమను తామే పిలుచుకొనిరి. డాంటేన్ (Danton) అనే న్యాయవాది కార్డిల్లెరా క్లబ్‌లో ప్రభావవంతమైనవాడు.

గిరోండియన్లు మరియు జాకోబిన్లు (Girondins and Jacobins)

లాపాయెట్ యొక్క రాజకీయ వ్యవస్థతో కట్టుబడి ఉన్న రాచరికం ఫ్రెంచి రాజకీయాల్లో రెండేళ్ళ పాటు భారీగా కొనసాగింది. జూన్ 1791లో ఫారిస్ నుండి తప్పించుకొని సరిహద్దును దాటి వ్యతిరేక విప్లవాత్మక శక్తులతో చేరడానికి రాజు చేసిన ప్రయత్నం ఒక వలసవాద శక్తితో విఫలమైంది. అయినప్పటికీ ఆహార కొరత, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగులు, చేతివృత్తులవారు, చిన్న వ్యాపారులు మరియు కార్మికులను నిరాశపరిచింది. ప్రజల ఉద్వేగాన్ని, అణచివేతను నియంత్రించుటకు సాధ్యం కాలేదు. జాకోబిన్ సమూహములోని గిరోండియన్లు వారి నాయకుడు బ్రిస్సాట్‌ను (Brissot) బ్రిస్సాటిన్స్ (Brissotins) అని కూడా పిలుస్తారు. రోబిస్పియర్ లేదా డాంటెన్ (Danton) వలె తీవ్రంగా లేరు. వారిలో విభేదాలు ఉన్నప్పటికీ రోబోస్పియర్ తప్ప మరెవరు విదేశీ శక్తులకు వ్యతిరేకంగా యుద్ధం చేయడం ద్వారా పరిస్థితులను విశ్వసించలేదు. అటువంటి విప్లవానికి ఇది తలుపులు తెరుస్తుందని రోబోస్పియర్ వాదించారు. కానీ యుద్ధం గిరోడియన్ల రాజును సామరస్యంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకుండా నిరోధించడమో, పిమ్మట 1792 ఏప్రిల్ లో ఆస్ట్రియా మరియు ప్రష్యాపై యుద్ధం ప్రకటించారు.

నేషనల్ కన్వెన్షన్ (National Convention)

గిరోండియన్ల కార్యక్రమం విపత్తుగా ముగిసింది. కోపంతో ఉన్న జాకోబ్ సమూహ సభ్యులు లూయి XVI యొక్క అధికారిక నివాసమైన ప్యాలెస్ (రాజభవనము) లోకి ప్రవేశించారు. వారు కాపలాదారులను చంపి రాజును చెరపట్టారు. క్రొత్తగా ఏర్పడిన అసెంబ్లీ అనబడే నేషనల్ కన్వెన్షన్ రాజును జైల్లో పెట్టడానికి మరియు దేశానికి క్రొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి ఎన్నికలు జరిపించడానికి ఓటు వేసింది. సంపద లేదా హోదాతో సంబంధం లేకుండా 21 సంవత్సరములు పైబడిన ప్రతి ఒక్కరికి ఎన్నికల్లో ఓటు వేయు హక్కు కల్పించింది.

సెప్టెంబర్ మారణకాండ (September Massacres)

రాచరికం పడగొట్టబడిన తరువాత జైలు శిక్ష అనుభవిస్తున్న రాజకీయ ఖైదీలు ప్రతికూల విప్లవకారులతో చేరుతారని ప్రజలు విశ్వసించారు. ఫలితంగా జైళ్ళపై దాడి చేశారు. రాజ కుటుంబానికి మద్దతుదారులుగా భావించిన వారందరూ చంపబడ్డారు. ఈ మారణకాండ సెప్టెంబర్ 2, 1792న పారిస్‌లోని అబే (Abbaye) జైలులో ప్రారంభమైంది మరియు తరువాతి నాలుగు రోజులు నగరంలోని ఇతర జైళ్ళలో కొనసాగింది. సెప్టెంబర్ మారణకాండ అని పిలువబడే ఈ దురాగతములో 1200 మంది చంపబడ్డారు. ఈ మారణకాండ వార్తలు విప్లవం యొక్క భయానకానికి సాక్ష్యంగా ఇతర దేశాలకూ వ్యాపించాయి. ఇందుకోసం గిరోన్‌డిన్లు తమ భయంకరమైన శత్రువులను, ముఖ్యంగా మారాట్ (Marat), డాంటేన్, మరియు రోబిస్పియర్‌లను నిందించారు.

జాతీయ అసెంబ్లీ విధులు (Work of the National Convention)

సెప్టెంబర్ 20, 1792న విప్లవ దళాలు 'వాల్మీ' వద్ద దాడి చేయు శత్రువును ఎదుర్కొన్నాయి. మరుసటి రోజు క్రొత్త శాసనసభ అయిన జాతీయ అసెంబ్లీ, రాచరికమును రద్దు చేసి ఫ్రాన్స్‌ను గణతంత్రముగా ప్రకటించింది.

జనవరి 21, 1793న కింగ్ లూయి XVI ప్రజల ట్రిబ్యునల్ ముందు విచారింపబడి, గిలెటిన్ చేత చంపబడ్డాడు. తన ప్రజలకు వ్యతిరేకంగా ఒక విదేశీయుడి సహాయం కోరడం అతడు చేసిన నేరం.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 200 15/03/2023 15:00:47

కొంతకాలం తర్వాత మేరీ అంటోనిట్టే శిరచ్ఛేదం చేయబడింది.



లూయి XVI గిలోటిన్ చేత చంపబడటం

ఈ పరిస్థితిలో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఆకలి పెరిగినది. పారిస్ ప్రజలు ధరలను నియంత్రించాలని ఆహార ధాన్యాల సరఫరాను క్రమపరచి ప్రజలకు ఆహారం అందించాలని, ధాన్యములు నిల్వ చేసిన వారు మరియు సట్టా వ్యాపారులు (speculators) మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పారిస్ ప్రజలు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడానికి ఎటువంటి ప్రయత్నం చేయని జాతీయ అసెంబ్లీ బదులుగా పారిస్ ప్రజలపై సైనిక దాడి జరిపింది. చాలామంది జనరల్స్ ప్రతిపక్షంలో చేరడంతో సైన్యము పరాజయం చవిచూసింది. పశ్చిమ ప్రావిన్స్‌లోని ఐండి ప్రాంతంలో విశ్వాసమును కోల్పోయిన రైతులు రాచరిక మద్దతుదారులతో చేయికలిపారు. చివరికి (మే 29, 1793) మితవాదులు మరియు అనుకూల రాజులు లియోన్స్‌ను ఆక్రమించారు. ఈ ప్రాంతం పట్టు పరిశ్రమకు, జర్మనీ మరియు ఇటలీకి చెందిన అనేక మంది సంపన్న వ్యాపారులకు నిలయం.

జాకోబిన్స్ పాలన (Rule of Jacobins)

విప్లవము ప్రారంభము మొదలు గత నాలుగు సంవత్సరాలలో జరిగిన ప్రయోజనాలను కోల్పోవటానికి రోబోస్పియర్ ఇష్టపడలేదు. అందువలన అతడు తన నియంతృత్వ పాలనను ప్రారంభించాడు. శిరచ్ఛేదం కోసం జాకబ్ ప్రజలు గిరోండియన్లు సమూహములోని నాయకులను గిలోటిన్ యంత్రానికి పంపారు మరియు డాంటేన్‌ను గిలోటిన్‌కు పంపారు.

1793–1794 మధ్య కాలము తీవ్రమైన సంస్కరణలు చేపట్టిన కాలం. 1794 ఫిబ్రవరి 4న జాకోబియన్లు అధికంగా ఉండే శాసనసభ ఫ్రాన్స్‌లోని అన్ని ప్రాంతాల్లో బానిసత్వాన్ని రద్దు చేయాలని నిర్ణయించింది. ప్రజలు పొందు గరిష్ట వేతనము నిర్ణయించబడింది. రొట్టె, మాంసము వంటి ఆహార పదార్థములను పంపిణీ చేశారు. వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వం ధరలను నిర్ణయించింది. సర్ మరియు మేడమ్ అను పదములకు బదులుగా పౌరుడు, పౌరురాలు అనే పదాలు వాడుకలోకి వచ్చాయి. చర్చిలు వంటి మత ప్రదేశాలను సైనిక శిబిరాలుగా మార్చారు. ప్రభుత్వం మరియు సమాజంలోని అట్టడుగువారు తీవ్రం కావడంతో కోపంగా ఉన్న సభ్యులు రోబోస్పియర్‌కు వ్యతిరేకంగా తిరగబడ్డారు. అతనిని దోషిగా నిర్ధారించి 1794లో లో ఉరి తీశారు.

డాక్టర్ జోసెఫ్–ఇగ్నేషియస్ గిల్లటిన్ అనబడు ఒక ఫ్రెంచ్ వైద్యుడు మరణశిక్ష విధించిన దోషులను త్వరగా చంపే యంత్రం గురించి ఒక కథనంలో రాశారు . అతను అలాంటి యంత్రాన్ని కనిపెట్టనప్పటికీ, దానికి అతని పేరు పెట్టారు. యంత్ర ఆవిష్కర్త ఆంథోనిలూయీ అని పేర్కొనబడినది.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్: (The Directory)

రోబోస్పియర్‌ను తొలగించిన వారు కూడా ఎక్కువ కాలం అధికారంలో ఉండలేదు. విప్లవాన్ని ద్వేషించిన వారు వీధులను ఆక్రమించి, విప్లవాత్మక భావజాలానికి మద్దతు ఇచ్చే వారిపై దాడి చేశారు. ఏప్రిల్ మరియు మే 1795లో రెండు తిరుగుబాట్లు జరిగాయి. క్రొత్తగా ఏర్పడిన ధర్మిటోరియన్ సమూహానికి విధేయులైన శక్తులచే వారు అణగద్రొక్కబడారు. ఇంతలో శరణార్థులు (*Emigres*) దేశానికి తిరిగి రావడం ప్రారంభించారు. రాచరికం

12th_History_Telugu_Medium_Chapter_11.indd 201 15/03/2023 15:00:47

త్వరలో పునరుద్ధరింపబడుతుందని వారు ప్రగల్భాలు పలికారు.

శరణార్థులు: రాజకీయ కారణాల కోసం తమ దేశమును వదిలి విదేశాలకు వలస పోయినవారు శరణార్థులు (ఏమిగ్రీస్) అనబడుదురు. ఫ్రాన్స్‌లో అప్పటి పరిస్థితుల్లో విప్లవం ప్రారంభమైన సంవత్సరములలో దేశాన్ని వదిలి పారిపోయిన ప్రభువులను శరణార్థులు అని పిలిచేవారు.

అక్టోబరు 1795లో రాచరికం యొక్క మద్దతుదారులు పారీస్ వీధుల్లో తిరుగుబాటు చేశారు. మాజీ జాకబ్ మరియు సైన్యంలో అభివృద్ధి చెందుతున్న అధికారి నెపోలియన్ బోనపార్టే సైన్యానికి నాయకత్వం వహించి తిరుగుబాటుదారులకు సహాయం చేయడానికి బయలుదేరారు. రక్తపాతానికి భయపడి, ధర్మడోరియన్లు ఐదుగురు సభ్యుల బోర్డు డైరెక్టర్లకు అధికారాన్ని అప్పగించడానికి అంగీకరించారు. నాలుగు సంవత్సరాల కాలంలో నెపోలియన్ ఏదో ఒక సాకు ఉపయోగించడం ద్వారా ఎక్కువ అధికారం పొందినవాడయ్యాడు. ఇది 1799లో సైనిక తిరుగుబాటును నిర్వహించుటకు నెపోలియన్‌కు అన్ని అధికారాలు ఇచ్చింది. 1804లో నెపోలియన్ తననుతాను పోప్‌గా, ఫ్రాన్స్ చక్రవర్తిగా పట్టాభిషేకం చేసుకొన్నాడు.

ఫ్రెంచి విప్లవ ప్రభావం: (Impact of French Revolution)

- ఫ్రెంచి విప్లవం ఫ్రాన్స్‌పై మాత్రమే కాకుండా ఐరోపాలోని అన్ని ప్రాంతాలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. 19వ మరియు 20వ శతాబ్దాల వలసవాద వ్యతిరేకత కూడా మేధావుల కదలికలను ప్రేరేపించింది.
- ఫ్రెంచి విప్లవము ఫ్రాన్స్‌లోని లూయి XVI పాలనకు ముగింపు పలికింది.
- సామాజిక అసమానతలు తగ్గించింది. పుట్టుక ఆధారంగా సమాజంలోని కొన్ని వర్గాలకు ఇచ్చిన హక్కులు హరించబడ్డాయి.
- ఈ విప్లవం ఎన్నికల హక్కులతో కూడిన రిపబ్లికన్ ప్రభుత్వ వ్యవస్థను ప్రవేశపెట్టింది.
- భూస్వామ్య పద్ధతి రద్దు చేయబడింది.
- బానిసత్వాన్ని పూర్తిగా రద్దు చేయడానికి కొన్ని సంవత్సరాలు పట్టింది. కానీ ఫ్రెంచి విప్లవం బానిసత్వాన్ని రద్దు చేసింది.
- చర్చి తన ఆధిపత్యము కోల్పోయింది. ఇది రాష్ట్ర పరిధిలో ఉన్న స్థాయికి చేరుకుంది. మత స్వేచ్ఛ మరియు మత సహనం స్థాపించబడ్డాయి.
- మానవ మరియు పౌర హక్కుల ప్రకటన వ్యక్తిగత మరియు మానవ హక్కుల యొక్క ప్రాముఖ్యతను వెలుగులోకి తెచ్చింది.
- ప్రభుత్వం యొక్క శాసనసభ కార్యనిర్వాహక మరియు న్యాయ వ్యవస్థ అను అంగములు ముఖ్యత్వం పొందినవి. అవి ఒకటినొకటి అన్వేషిస్తూ సమతుల్యము చేసుకొనెను. ఈ అమరిక ఒక నిర్దిష్ట కేంద్రంలో అధికారాలు పేరుకు పోవడాన్ని నిరోధించింది.
- ఐరోపా అంతటా ఫ్రెంచి విప్లవం నిరంకుశ పాలనను పడగొట్టడం ద్వారా అధికార సమాజాన్ని స్థాపించగలదని ప్రజలకు నమ్మకాన్ని కలిగించింది.

11.3 లాటిన్ అమెరికాలో విప్లవము:

16వ శతాబ్దంలో లాటిన్ అమెరికా యొక్క ప్రాంతములు స్పానిష్‌చే స్వాధీనం చేసుకొనబడినవి. పోర్చుగీసువారు మరియు ఫ్రెంచివారు కూడా అక్కడికి వెళ్ళిరి. ఇన్‌కాస్ మరియు అజ్‌టెక్‌లు (Incas , Aztecs) వంటి దక్షిణ అమెరికా సంస్కృతుల రాజకీయ అధికారం ఈ వలసవాద శక్తులచే నాశనం చేయబడినవి. అక్కడున్న స్థానిక మత విశ్వాసములను ఒక ముగింపుకు తీసుకొచ్చిన వలసవాద శక్తులు, ఆ ప్రాంతములో కాథలిక్ మతమును పరిచయము చేసినవి. లాటిన్ అమెరికాలో వలసవాద శక్తుల పరిపాలన చాలా క్రూరముగా నుండెను. అది మారణహోమాలు మరియు స్వదేశి

12th_History_Telugu_Medium_Chapter_11.indd 202 15/03/2023 15:00:47

తెగలను నిర్దాక్షణ్యంగా క్షీణింపచేయుటవంటి చర్యల మూలముగా గుర్తింపబడినది. స్థానిక ప్రజలు వలస స్థావరముల యజమానుల తోటలలోను, గనులలోను బానిసలుగా పనులు చేయవలసియుండెను. వలసవాద శక్తులు చక్కెర, కాఫీ, బంగారం, వెండి మొదలగు వాటిని ఐరోపా దేశములకు ఎగుమతి చేయుచుండిరి.



కాంక్విస్టాడోర్స్ యొక్క దారుణాలు.

లాటిన్ అమెరికా ప్రస్తుతము మధ్య అమెరికాలోను, దక్షిణ అమెరికాలోను ఉన్న మెక్సికో,



బ్రెజిల్, అర్జెంటీనా, పెరు, చిలీ, వెనిజులా మరియు కరీబియన్ దేశములను కలిగియున్నది.

హైతియన్ల విప్లవము: (The Haitian Revolution)

ప్రారంభములో సెయింట్-డొమింగో (Saint-Domingue) (ఫ్రెంచ్‌వారు తమ వలస స్థారములను ఆ విధముగా పిలిచిరి) అని పిలువబడిన హైతి, కరీబియన్ సముద్రంలో ఉన్న ఒక ధనికమైన ఫ్రెంచి స్థావరము (1659-1804) అగును. అది ఐరోపా యొక్క ఇతర కరీబియన్ మరియు అమెరికన్ స్థావరముల కంటే అధికముగా చక్కెరను ఉత్పత్తి చేయు తోటలను కలిగియుండెను. ఈ దీవి యొక్క స్వదేశి తెగలు బంగారము కొరకు గనులను త్రవ్వవలయునని బలవంతపెట్టబడిరి. ఐరోపా వ్యాధుల వలనను, పని చేయు స్థలములో గల (అనానుకూల) క్రూరమైన వాతావరణము వలనను ఈ ప్రజలు వినాశనమునకు గురియైరి. 16వ శతాబ్దం యొక్క చివరలో ఈ తెగలు నిజముగానే అదృశ్యమైనవి. పశ్చిమ హిస్పానియోల ప్రాంతమునకు చెందిన భూయజమానులు అధిక సంఖ్యలో ఆఫ్రికా బానిసలను దిగుమతి చేసుకొనిరి. 1789లో 5,56,000 అని లెక్కించబడిన సెయింట్-డొమింగో యొక్క జనాభా 5,00,000 ఆఫ్రికా బానిసలను, 32,000 వలసవాదులను (శ్వేతజాతీయులు), 24,000 స్వతంత్ర అఫ్రాంచీలు (*affranchis*) లేక ములాట్టోలు (mulattoes) (ఆఫ్రికా మరియు ఐరోపా సంతతికి చెందిన మిశ్రమ నల్ల జాతీయులు) మొదలగు వారిని కలిగియుండెను.

బాస్టిల్ చెరసాల పడగొట్టబడిన వార్త బయటకు వచ్చినప్పుడు రాయల్ గవర్నర్‌కు వ్యతిరేకంగా ఆయుధములతో కూడిన ధిక్కరణ ఒకటి సంభవించెను. ములాటో తెగకు చెందిన విన్సెంట్ ఓజ్ అనునతడు స్థావరములలో (colonies) చేపట్టవలసిన సంస్కరణల కొరకు పారిసియన్ చట్టసభ



విన్సెంట్ ఓజ్

12th_History_Telugu_Medium_Chapter_11.indd 203 15/03/2023 15:00:48

(Parisian assembly) యొక్క మద్దతును కూడగట్టిరి. 1790వ సంవత్సరపు చివరిలో అతని నాయకత్వంలో తిరుగుబాటు జరిగెను. కానీ, తిరుగుబాటు విఫలమై అతడు ఖైదు చేయబడి ఉరితీయబడెను. 1791 మే మాసములో ఫ్రెంచి యొక్క విప్లవవాద ప్రభుత్వము ధనికులుగానున్న ములాటోలకు పౌరసత్వమును ఇచ్చినది. వారు స్వతంత్రముగా బానిసలను కలిగియుండిరి. కానీ, హైతి యొక్క ఐరోపా ప్రజలు ఈ చట్టమును గౌరవించలేదు. రెండు మాసములలోనే ఐరోపా శ్వేత జాతీయులకు, ములాటోలకు మధ్య ఘర్షణలు చెలరేగెను. నల్లజాతి బానిసలకు సంబంధించినంతవరకు, ఏ విధమైన మార్పు లేకుండా వారు కష్టపడి పనిచేస్తూ మరణించుచుండిరి అని భావించిరి. కానీ, అందరూ ఆశ్చర్యపడే విధముగా ఆగస్టు మాసంలో వేలకొలది బానిసలు తిరుగుబాటులో పాల్గొనిరి.

ఐరోపా శ్వేతజాతీయులు బానిసల యొక్క తిరుగుబాటును అణచివేయుటకు ములాటోలను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నించినవి. 1792 ఏప్రిల్‌లో ఫ్రెంచి జాతీయ అసెంబ్లీ (French National Assembly) ములాటోలందరికీ పౌరసత్వమును ఇచ్చినది. పోటీ మరియు కక్షలతో కూడిన సమూహములతో దేశము నలిగిపోయినది. అది సాంటో డొమింగోలో ఉన్న స్పానిష్ వలసవాదులు లేక జమైకాలో నున్న బ్రిటిష్ దళముల చేతులలో ఉండెను. 1793లో శాంతిభద్రతలను నిర్వహించుటకు ఫ్రెంచి ప్రభుత్వము లెగర్-ఫెలిసిట్ సొంతోనాక్స్ అను ఒక కమిషనర్‌ను పంపినది. అతడు తన సైన్యములో చేరిన బానిసలందరికీ స్వాతంత్ర్యమును ఇచ్చెను. వెంటనే అతను బానిసత్వమును సంపూర్ణముగా నిషేధించెను. ఈ తీర్మానమును పిదప ఫ్రెంచి ప్రభుత్వం అధికార పూర్వకముగా ప్రకటించెను.

1790ల చివరలో అంతకుమునుపు బానిసగానున్న వారును, సైన్యాధికారియు అయిన టూసెయింట్ ఎల్ ఓవర్చర్ అనునతడు కొన్ని ప్రాంతములను తన ఆధీనములోనికి తెచ్చుకొనెను. ఇతని దళముల యొక్క ఆధీనములో ఉన్న సెయింట్ డొమింగోను ఆక్రమించుకొనుటకు నెపోలియన్ 12,000 మంది సైనికులను ఓడలో పంపెను. దీని తర్వాత జరిగిన యుద్ధము దీర్ఘమైన మరియు రక్తసిక్తమైన యుద్ధముగా మారినది. యుద్ధములో ఫ్రెంచి దళములు విజయమును సాధించినవిగా వుండెను. టూసెయింట్ ఎల్ ఓవర్చర్ శత్రువుతో రాజి కుదుర్చుకొనుటకు అవకాశం ఉన్నట్లుగా, మోసముగా నమ్మించబడిరి. తర్వాత అతడు అపహరింపబడి, చంపబడెను. ఈ నేపథ్యంలో అతని యొక్క మాజీ దళపతి డెసలైన్స్ (Dessalines) పరిస్థితులను నియంత్రణలోనికి తెచ్చి నల్లజాతీయుల నిరోధకతను చక్కదిద్దెను. ఇతడు నెపోలియన్ దళములను ఓడించెను. హైతి 1804లో సెయింట్- డొమింగో నల్లజాతీయుల స్వతంత్ర దేశమయ్యెను.



టూసెయింట్ ఎల్ ఓవర్చర్

వెనిజులా మరియు న్యూ గ్రానడా(ప్రస్తుత కొలంబియా): (Venezuela and New Granada (now Columbia)

హైతియన్ విప్లవముచే ఉత్తేజితులైన వెనిజులా యొక్క బానిస ప్రజలు 1790లో తిరుగుబాటులో పాల్గొనిరి. క్రియోల్స్ (మిశ్రమ ఐరోపియన్లు, నల్లజాతీయుల సంతతి) అనబడే ఒక జాతి ప్రజలు తమ తోటల ఆర్థికమునకు లాభమును చేకూర్చు స్వతంత్ర వాణిజ్యమును (free trade) ఇంకను విస్తరింపవలెనని ఆశించిరి. అదే సమయములో స్పానిష్‌వారు నియంత్రణను తొలగించినచో విప్లవములు జరిగి తమ అధికారము దూరమగునేమోనని భయపడిరి. కాబట్టి వారు న్యూగ్రానడాలో గల వైశ్రాయికి మిక్కిలి విశ్వాసము గల ఒక విభాగమును రూపొందించిరి.

బలహీనమైన స్పెయిన్ రాజు చార్లెస్ IV తన కుమారుడు ఫెర్డినాండ్‌కు అనుకూలముగా పదవీ

12th_History_Telugu_Medium_Chapter_11.indd 204 15/03/2023 15:00:48

విరమణ చేసెను. కానీ, వారిద్దరిని జైలులో పెట్టి నెపోలియన్ తన సోదరుడైన జోసెఫ్ అనునతనిని 1808లో స్పెయిన్‌కు రాజు చేసెను. చార్లెస్‌ను మరియు ఫెర్డినాండ్‌ను పదవి నుండి తొలగించినందువలన స్పెయిన్ ఆరు సంవత్సరముల కాలము వరకు స్థిరమైన ప్రభుత్వము లేని దేశముగా ఉండెను. స్పెయిన్‌లో ఏర్పడిన రాజకీయ సంక్షోభం దాని స్థావరములకు తమ హక్కులను సాధించుకొను అవకాశం కల్పించినది. వెంటనే దేశభక్తి గల తిరుగుబాటుదారులు విప్లవాత్మక ప్రభుత్వమును ఏర్పాటు చేసిరి. ఆ ప్రభుత్వము 1810లో కొన్ని సాంఘిక మరియు ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టినది.



సైమన్ బొలివర్

వెనిజులాలో సైమన్ బొలివర్ నాయకత్వంలోని దేశభక్తులు తాము స్పెయిన్ నుండి వైదొలుగుతున్నట్లు మరుసటి సంవత్సరములో ప్రకటించిరి. 1812లో సంభవించిన భూకంపము దేశభక్తుల ఆధీనములో ఉన్న ప్రాంతములలో తీవ్ర నష్టమును కలిగించినది. దీనినొక అవకాశముగా చేసుకొని స్పెయిన్ ప్రభుత్వము యొక్క నమ్మకస్థులైన బలగాలు దేశభక్తుల సైన్యంపై దాడి చేసి, సైమన్ బొలివర్‌ను మరియు ఇతరులను న్యూగ్రానడాలో శరణార్థులుగా మార్చిరి. (వైశ్రాయ్ యొక్క పాలనలోని ప్రాంతమునకు హృదయము వంటిదిగా ఈ ప్రాంతము ఉండెను).

1813లో మళ్ళీ కొత్త సైన్యముతో వెనిజులాకు తిరిగి వెళ్ళిన బొలివర్ "మరణానికి యుద్ధము" (War to the death) అనే నినాదంతో యుద్ధమును ప్రారంభించెను. జోస్ థామస్ బోవెస్ (Jose Tomas Boves) అనునతని నాయకత్వమున పోరాటం చేసిన నమ్మకస్తులు బొలివర్‌ను మాతృ దేశమునుండి తరిమివేయుటలో మళ్ళీ విజయము సాధించిరి. 1815 చివరలో వెనిజులాలోను, స్పానిష్ దక్షిణ అమెరికా వ్యాప్తంగా జరిగిన పోరాటములన్నియు దాదాపుగా పతనమైనవిగా పరిగణించబడినవి. ఫెర్డినాండ్ VII చే పంపబడిన పెద్ద సైన్యము వెనిజులాను మరియు న్యూగ్రానడాలోని అధిక భాగమును తిరిగి స్వాధీనం చేసుకొనుటలో విజయం సాధించినది. 1816లో బొలివర్‌చే చేపట్టబడిన మరొక దండయాత్ర అపజయము పొందినది.

కానీ, మరుసటి సంవత్సరములో (1817) ఒక పెద్దదైన పునరుద్ధరించబడిన స్వాతంత్ర్య పోరాటము ఉద్భవించినది. దేశం యొక్క ఉత్తర భాగంలో విజయము సాధించిన పోరాటము ఆండీస్ పర్వత ప్రాంతములోను వ్యాపించినది. పోరాటముల తర్వాత సైమన్ బొలివర్ ఒక బలమైన సైనిక మరియు రాజకీయ శక్తిగా అవతరించెను. ఈ తరుణములో లానెరో (*llaneros*) అనబడే మిశ్రమ జాతికి చెందిన ఒక సమూహము జోన్ ఆంటోనియా ఫయజ్ అనునతని నాయకత్వంలో జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనిరి. 1918-19లో దేశభక్తుల దళములు పొందిన విజయములలో వీరు అపరిమితమైన పాత్ర పోషించిరి. తూర్పు ఆండీస్ పర్వత ప్రాంతముల వరకు తన సైనిక దళములను నడిపించిన బోలివర్ బోయకా (Boyaca) యుద్ధములో తన శత్రువులను తీవ్ర పరాజయం పొందునట్లు చేసెను.



బోయకా యుద్ధము

దేశము యొక్క ఉత్తర భాగములో పొందిన విజయములను ఏకీకృతం చేయు కార్యము చాలా శ్రమతో కూడియుండెను. 1819లో బొలివర్‌చే అంగోస్టురా (Angostura) అనే ప్రాంతములో ఏర్పాటు చేయబడిన సమావేశములో, ప్రస్తుత వెనిజులా, కొలంబియా, పనామా, ఈక్వెడార్ మొదలగు వాటితో కూడిన ఒక యూనియన్ అయిన గ్రాన్ కొలంబియా (Gran Colombia) కు బొలివర్ అధ్యక్షుడిగా ఎన్నుకొనబడెను. కానీ, ఆ ప్రాంతంలో

12th_History_Telugu_Medium_Chapter_11.indd 205 15/03/2023 15:00:48

నెలకొన్న తీవ్రమైన విభజనల వలన గత స్పానిష్ వలస స్థావరములు అన్నింటిని కలిపి ఒకే దేశముగా లాటిన్ అమెరికా ఐక్య దేశము అని పేరు మార్చవలెను అనే ఆశ నెరవేరలేదు. ఇంకనూ వెనిజులా యొక్క అధిక భాగము కొలంబియా యొక్క ఆండిస్ పర్వత ప్రాంతము మరియు సంపూర్ణ ఈక్వెడార్ అను ప్రాంతముల ప్రభుత్వం యొక్క విశ్వాసపాత్రులైన మద్దతుదారుల ఆధీనములో ఉండెను. 1820లో పరిస్థితులు అనుకూలంగా మారెను. రాజు యొక్క సైనిక దాడులలో పాల్గొనుటకు కేడిజ్ (Cádiz) అను స్థలములో వేచియున్న సైనిక దళాలు విప్లవంలో పాల్గొనిరి. చివరికి 1821లో న్యూ గ్రానడా మరియు వెనిజులా స్వాతంత్ర్యం పొందినవి. అదే సంవత్సరము కొలంబియా యొక్క కుకుటా అనబడే నగరములో జరిగిన సమావేశంలో కేంద్రీకృత గ్రాన్ కొలంబియా యొక్క అధ్యక్షుడిగా బొలివర్ ఎన్నుకొనబడెను.

సైమన్ బొలివర్: బొలివర్ కరాకస్ (Caracas) ప్రాంతములోని ఒక ప్రాచీన అరిస్టోక్రాటిక్ (కులీన) క్రియోల్ కుటుంబమునకు చెందినవారు. ఒక సిద్ధాంతకర్తగాను, సైన్యమునకు నాయకుడుగాను అతడు ఉద్యమమునకు ఒక ప్రాథమిక ముఖ్యత్వము కలిగిన వాడుగా ఉండెను. తన యొక్క ప్రసిద్ధి చెందిన "జమైకా ఉత్తరము" (Jamaica Letter) అను లేఖలో (1815లో దేశ బహిష్కరణ గావింపబడినపుడు) దేశ భక్తులు అనేక సార్లు ఓడింపబడినను స్వాతంత్ర్యముపై తనకున్న అపార విశ్వాసమును ధ్రువీకరించెను. స్పానిష్ వారి వలస వాదమును విమర్శించిన అతడు స్వయం ప్రతిపత్తి కలిగిన కేంద్రీకృత గణతంత్ర ప్రభుత్వమును ఏర్పాటు చేయుటయే గత కాలనీలకు ఉన్న ఏకైక మార్గం అని అభిప్రాయపడెను. చివరికి అతడు ఆశించిన గణతంత్రము అనునది ఓలిగార్చిక్ ప్రభుత్వము అయినది. ఒక దేశము జాతుల ఆధారముగా విభజింపబడినచో అక్కడ ధర్మబద్ధమైన ప్రభుత్వం పనిచేయుటకు అవకాశం లేదు అని నమ్మెను. 19వ శతాబ్దము యొక్క రెండవ సగంలో మరియు 20వ శతాబ్దంలో కూడా లాటిన్ అమెరికా విముక్తి ఉద్యమములకు వామపక్షములను (left-wing) ఉత్తేజితులను చేయు ఒక శక్తిగా బొలివర్ అవతరించిరి.

మెక్సికన్ విప్లవము: (Mexican Revolution)

మెక్సికో స్వాతంత్రమును ఆలస్యముగానే పొందెను. మెక్సికోలో క్రియోల్స్ మరియు ద్వీపకల్పస్థులు అను రెండు బలమైన విభాగములు ఉండెను. వీరు స్పెయిన్‌లోనో లేక పోర్చుగల్‌లోనో జన్మించిన వలసవాద నాయకులు అగుదురు. మెక్సికో సమాజములో బలమైన వారికి స్పెయిన్ నుండి విడిపోయినచో తమ పారంపర్య అంతస్తును, అధికారమును కోల్పోయే పరిస్థితులు ఉండెను. 1808-1810లకు మధ్య కాలములో ఈ ప్రాంతములో స్పెయిన్ యొక్క అధికారమును కాపాడుకొనుటను ద్వీపకల్పస్థులు దూకుడుగా వ్యవహరించిరి. స్పానిష్ రాజు లేని సమయములో పరిపాలనను ఏ విధముగా చేయవలెనను ప్రశ్నకు సమాధానం కోసం ఒక సమావేశం ఏర్పాటు చేయవలెనను తీర్మానమును మెక్సికో నగరం యొక్క ముఖ్య విభాగమైన ద్వీపకల్పస్థులు ఎదిరించిరి. వారు వైశ్రాయ్‌ను తొలగించి క్రియోల్స్‌ను హింసించిరి. తమచే ఆధిపత్యము చెలాయించుటకు వీలగును అని గ్రహించిన బలహీనమైన వైశ్రాయ్‌లను ఆహ్వానించిరి. ఎట్లయినను ద్వీపకల్పస్థుల ఈ ప్రయత్నము వలన స్వాతంత్ర పోరాట ఆవిర్భావమును నివారించుటకు వీలుకాలేదు.



మిగువల్ హిడల్ గో



జోస్ మరియా మోర్‌లాస్

మిగువల్ హిడల్ గో అనబడు కాథలిక్ పూజారి మెక్సికో విప్లవమునకు నాయకత్వం వహించెను. పేద ప్రజలకు ఆదరణగా ఉన్న

12th_History_Telugu_Medium_Chapter_11.indd 206 15/03/2023 15:00:48

అతడు స్థానిక అమెరికనుల దుర్భర జీవనగతులను చూచి, వారిపై జాలి కలిగియుండెను. డోలోరస్ చర్చిలో అతడు చేసిన ఉద్వేగభరిత ప్రసంగములలో మెక్సికో స్వాతంత్రమును కోరెను. స్పెయిన్ మరియు క్రియోల్స్‌ల సైన్యమునకు వ్యతిరేకముగా మెస్టిజోస్ జాతి ప్రజలతో కూడిన ఒక విప్లవ దళమునకు అతడు నాయకత్వము వహించెను. అయినను అతడు 1811లో ఓడించబడి, చంపబడెను. తర్వాత ఈ ఉద్యమమునకు నాయకత్వం వహించిన జోస్ మరియా మోర్‌లాస్ 1813లో స్పెయిన్ నుండి స్వతంత్ర ప్రకటన చేసెను. అతడు కూడా 1815లో ఓడింపబడెను.

మెక్సికోకు చెందిన క్రియోల్స్ లేదా ధనిక వ్యాపారస్తులు స్పెయిన్ దేశం యొక్క అభివృద్ధి పనులను పర్యవేక్షించుచుండిరి. స్పెయిన్‌లో రాచరిక పాలనను పడగొట్టి నూతన రాజ్యాంగమును రూపొందించుటకు ఒక సంస్థ సిద్ధమగుచుండెను. ఇది తమ అధికారమును తగ్గించి వేయునని భావించిన క్రియోల్స్ 1821లో స్వతంత్ర ప్రకటన చేసిరి. దీనిలో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ స్వాతంత్రం ప్రకటనా సంస్థకు నాయకత్వం వహించిన సైనిక అధికారియే గతములో మరియా మోర్‌లాస్ ను ఓడించినవారు అగుదురు. తనను తానే చక్రవర్తిగా ప్రకటించుకొన్న ఇతని యొక్క క్రూరమైన పాలన 1824లో పడగొట్టబడినది. మెక్సికో తనను తానే ఒక గణతంత్ర దేశముగా ప్రకటించుకొనెను.

బ్రెజిల్ యొక్క స్వాతంత్ర్యము: (Independence of Brazil)



డామ్ పెడ్రో

బ్రెజిల్ పోర్చుగల్ యొక్క వలస స్థావరముగా నుండెను. 1808లో నెపోలియన్ పోర్చుగల్ మీద దాడి చేసినపుడు పోర్చుగల్ రాజు డాంజోవో (John VI) బ్రెజిల్‌కు తప్పించుకొని పారిపోయెను. అక్కడ అతడు భూసంస్కరణలను పరిచయము చేయుట, సైన్యమును ఏర్పాటు చేయుట, వైద్య మరియు ఆర్ట్స్ కళాశాలలను స్థాపించుట వంటి చర్యలను చేపట్టి బ్రెజిల్ అన్ని రంగములలో ముందంజవేయునట్లు చేసెను. నెపోలియన్ ఓడింపబడిన తర్వాత కూడా పోర్చుగీసు రాజు బ్రెజిల్‌లోనే నివాసం ఉండిరి. కానీ అతని అధికారమునకు వ్యతిరేకముగా సవాళ్లు ఎదురైనపుడు, బ్రెజిల్ కాలనీని తన కుమారుడైన డామ్ పెడ్రో (Dom Pedro) చేతులకు అప్పగించి పోర్చుగల్‌కు వెళ్ళుటకు తీర్మానించుకునెను.

బ్రెజిల్ యొక్క ఎగువ తరగతి ప్రజలు ఆఫ్రికా బానిసలను కలిగియుండిరి. అది పోర్చుగల్‌తో సంబంధమునకు సానుకూలంగా అమరినది. తోటల యజమానులు ఆఫ్రికా బానిస వ్యాపారముపై ఆధారపడియుండిరి. ఆ వ్యాపారమును పోర్చుగల్ నియంత్రించెను. 1800లో బ్రెజిల్ యొక్క మొత్తము జనాభాలో సుమారు సగం మంది బానిసలుగా ఉండిరి. దీనివలన క్రియోల్స్ రాజకీయ కార్యక్రమాలకు దూరంగానున్నందువలన సమాజములో తమ కంటే తక్కువగా ఉన్న వారి మీద ఆధిపత్యము చలాయించుటకు అవకాశముగా నుండెను. కాబట్టి పోర్చుగల్‌లో ఉన్న అధికారులు బ్రెజిల్‌లో జోవో చేపట్టిన సంస్కరణలను ఒక ముగింపునకు తీసుకువచ్చిరి. డామ్ పెడ్రోను బ్రెజిల్‌కు తరలించాలని భావించిరి. అయితే డామ్ పెడ్రో బ్రెజిల్‌కు స్వాతంత్ర్యమును ప్రకటించి, అక్కడే నివసించుటకు తీర్మానించెను. 1822 లో బ్రెజిల్ పోర్చుగల్ నుండి స్వాతంత్ర్యం పొందెను. దక్షిణ అమెరికా రాజ్యాంగమునకు లోబడిన మొదటి రాచరిక ప్రభుత్వముగా అది మారినది. పెడ్రో I దాని యొక్క మొదటి చక్రవర్తి అయ్యెను.

ఇతర విప్లవములు: (Other Revolts)



సాన్ మార్టిన్

అర్జెంటీనా యొక్క స్వేచ్ఛావాది అయిన సాన్ మార్టిన్, చిలి యొక్క స్వేచ్ఛావాది అయిన బెర్నాండో ఓ హిగ్గిన్స్ అనునతనితో కలిసెను. ఇద్దరు కలిసి 1818లో

12th_History_Telugu_Medium_Chapter_11.indd 207 15/03/2023 15:00:48

చిలీ దేశానికి, 1820లో పెరు దేశమునకు స్వాతంత్ర్యమును సాధించి పెట్టుటలో విజయము సాధించిరి. బొలివర్ మరియు సాన్ మార్టిన్ ఈక్వెడార్‌లో గల గువాయాకిల్ పోర్టులో లాటిన్ అమెరికా యొక్క ఏకీకరణ నిమిత్తం భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించుటకు సమావేశమైరి. ఐరోపా తరహాలో, రాజ్యాంగముతో కూడిన రాచరిక ప్రభుత్వమును ఏర్పాటు చేయవలెనని సాన్ మార్టిన్ భావించగా, బొలివర్ గణతంత్ర ప్రభుత్వమును ఏర్పాటు చేయుటకు ఆశించెను. వారి మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. విశ్రాంతి పొందిన సాన్ మార్టిన్ సంపూర్ణ అధికారమును బొలివర్‌కు అప్పగించెను. 1826లో సమస్త దక్షిణ అమెరికా కాలనీలకు బొలివర్ స్వాతంత్ర్యం సాధించి పెట్టెను.

అన్ని కాలనీలు (స్థావరములు) స్వాతంత్ర్యము పొందిన తరువాత, అన్ని లాటిన్ అమెరికా దేశములను ఏకీకరణ చేసి గ్రాన్ కొలంబియా అనే పేరుతో ఒకే దేశంగా మార్చుటకు ప్రయత్నం చేసెను. కానీ కొండలతోను, అరణ్యములతో కూడిన కఠినమైన భౌగోళిక పరిస్థితులతోను, అధికారం కొరకు పోరాటముల వలనను అతని కోరిక నెరవేరలేదు. దక్షిణ అమెరికాలోని అనేక దేశములు తమను గణతంత్ర దేశముగా ప్రకటించుకొన్నను, స్పెయిన్ యొక్క నియంత్రణ నుండి స్వేచ్ఛను పొందినను అవి అధిక మొత్తంలో విదేశీ శక్తుల పైనే ఆధారపడియుండెను. 19వ శతాబ్దంలో అమెరికా మరియు ఫ్రాన్స్ మెక్సికో మీద దాడి చేసినవి. అర్జెంటీనా, చిలీ వంటి దేశముల మీద ఇంగ్లాండు చాలా కాలము వరకు తన ఆధిపత్య ప్రభావమును కలిగియుండెను. ప్రతి యొక్క లాటిన్ అమెరికా దేశములోను ఓలిగార్కిక్ సమూహాలు వ్యతిరేక లిబరల్ పార్టీలను మరియు కన్సర్వేటివ్ పార్టీలను నడిపించి ప్రత్యేక హక్కులతో కూడిన సామాజిక నిర్మాణమును పరిరక్షించినవి. ఒకవైపు సర్వ హక్కులను కలిగియుండిన సంపన్న భూయజమానులు, మరోవైపు పేదరికముతో కూడిన సాధారణ ప్రజలు అనునదే ఆ సంఘముల యొక్క ఆశ్చర్యకరమైన విషయముగా ఉండెను.

20వ శతాబ్ధములో ముఖ్యముగా రెండవ ప్రపంచ యుద్ధమునకు తర్వాత, అమెరికా తన సరళమైన నియంతృత్వ ప్రభుత్వముల ద్వారా (అరటిపండు గణతంత్రములు (banana republics) అని పేర్కొనబడినవి) ఈ దేశములను నియంత్రించి నందువలన దక్షిణ అమెరికా సమస్యాత్మక ఖండముగానే నుండెను.

11.4 పారిశ్రామిక విప్లవం:

ఫ్రెంచి విప్లవం అనంతరం నెపోలియన్ విమోచన క్రయధనమును (ransom) పొందుటకు ఐరోపా మొత్తమును తన ఆధీనములో ఉంచుకొని ఉన్నప్పుడు మానవజాతి చరిత్రపై దాడి చేయుటయే తన యొక్క కర్తవ్యముగా కలిగిన మరొక విప్లవము ఇంగ్లాండులో జరుగుచుండెను. అదియే పారిశ్రామిక విప్లవము. పారిశ్రామిక విప్లవము అనునది అధిక మొత్తంలో వస్తువులను పెద్ద పెద్ద కర్మాగారములలో ఉత్పత్తి చేయు విధానమును కలిగియున్నది అగును. ఇది చేతివృత్తుల వారి యొక్క కుటీర పరిశ్రమలలోనో లేదో వర్క్‌షాప్‌లోనో వస్తువులను తయారుచేయు ప్రాచీన పద్ధతికి వ్యతిరేకమైనది.

ప్రత్తి వస్త్ర పరిశ్రమలలో విప్లవమును సృష్టించిన కొన్ని ముఖ్యమైన ఆవిష్కరణలు (inventions) పుట్టుకయే పారిశ్రామిక విప్లవం యొక్క మొదటి దశ అగును. నీటి ఆవిరి ఉపయోగము, నేల బొగ్గు సహాయముతో ఇనుమును కరిగించు పాత పద్ధతిని వదిలివేయునట్లు చేసినది. నేలబొగ్గు మరియు ఇనుము కర్మాగారములు చాలా వేగంగా అభివృద్ధి చెందినవి . తర్వాత సమాచార ప్రసార విధానంలో అనేక మార్పులు సంభవించినవి. ఒక ప్రాంతం

రెండవ పారిశ్రామిక విప్లవం అనునది (1870–1914) ఉక్కు ఉత్పత్తిలోను పెట్రోలియం, విద్యుత్ వంటి రంగములలోను కొత్త కొత్త ఆవిష్కరణలకు సాక్ష్యంగా నిలిచినది. ఐరోపా మొత్తము మరియు ఉత్తర అమెరికా ఈ కాలములో మొదటిదశ పారిశ్రామిక విప్లవ ప్రభావం యొక్క అనుభూతి పొందుటను ప్రారంభించినవి.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 208 15/03/2023 15:00:48

నుండి మరొక ప్రాంతమునకు వెళ్ళునటువంటి మొదటి ప్రయాణికుల రైలు (1830), నీటి ఆవిరి పడవ (steam boat), విద్యుత్ టెలిగ్రాఫ్ (1835) మొదలగునవి వాడుకలోనికి వచ్చినవి. ఒక శతాబ్ద కాలములో ఇంగ్లాండు పూర్తిగా మార్చి వేయబడినది.

ముఖ్యమైన లక్షణములు: (Main Features)

పారిశ్రామిక విప్లవం యొక్క ముఖ్యమైన లక్షణం పరిశ్రమలకు విజ్ఞాన శాస్త్రమును అనువర్తనము చేయుటయే అగును. ఇనుము, ఉక్కు మొదలగువాటి యొక్క ఉపయోగము, నేలబొగ్గు మరియు నీటి ఆవిరి వంటి ఇంధనముల కొరకు కొత్త ముడి పదార్థముల ఉపయోగము, ఉత్పత్తిని పెంచు కొత్త యంత్రముల ఆవిష్కరణ, కార్మాగార పద్ధతి (factory system) అని పిలువబడి, పనులను నిర్వహణ చేయు నూతన పద్ధతులు, పరిశ్రమలలో నున్న శ్రమ విభజన (labour) ప్రత్యేక వృత్తి నైపుణ్య విధానములు, రవాణాలోను మరియు సమాచార ప్రసారములలోను ఏర్పడిన పరిణామాలు వంటివి అధిక పరిమాణంలో వస్తువులను ఉత్పత్తి చేయుటకు తోడ్పడినవి.

ఇంగ్లాండులో పారిశ్రామిక విప్లవం ఏర్పడుటకు కారణములు: (Causes of Industrial Revolution in England)

వివిధ కారణముల వలన పారిశ్రామిక విప్లవం మొట్టమొదటిగా ఇంగ్లాండులో ప్రారంభమైనది .

అ) వాణిజ్య విప్లవం యొక్క ప్రభావము: వ్యాపార మరియు వాణిజ్య రంగములలో ఏర్పడిన విప్లవాత్మక మార్పుల వలన పెట్టుబడిదారులు (capitalists) అనబడు ఒక కొత్త పదము ఉద్భవించినది. వీరు తమ వద్దనున్న మిగులు సంపదను పెట్టుబడి పెట్టుట కొరకు అవకాశముల కోసం వెదికిరి. దీని ఫలితముగా ఉత్పత్తి రంగం యొక్క అభివృద్ధికి కావలసిన పెట్టుబడి మరింతగా లభ్యమైనది.

ఆ) విదేశీ స్థావరములను స్థాపించు పోటీకి ఇంగ్లాండు ఆలస్యముగా దిగినను కాలక్రమంగా ఇంగ్లాండు ఆధిపత్యము పొందెను. స్పెయిన్, పోర్చుగల్, ఫ్రాన్స్ వంటి ఐరోపా శక్తులను అది ఓడించినది. 18వ శతాబ్దం యొక్క ప్రారంభంలో ప్రపంచంలో నాలుగవ భాగము ఇంగ్లాండు యొక్క స్థావరంగా నుండెను. అది ప్రపంచ జనాభాలో 25 శాతం ప్రజలను (ఆఫ్రికా, అమెరికా, ఆసియా) పరిపాలించినది. అందువలన ఈ కాలనీలలో పారిశ్రామిక ఉత్పత్తుల అవసరము పెరుగుచునేయుండెను.

ఇ) ఇంగ్లాండులో జనాభా అభివృద్ధికి అనుగుణముగా మార్కెట్‌లు కూడా విస్తరించినవి. 1600లో నాలుగు మిలియన్లుగా నున్న ఇంగ్లాండు జనాభా 1700లో ఆరు మిలియన్లుగాను 18వ శతాబ్దం చివరిలో తొమ్మిది మిలియన్లుగాను పెరిగినది.

ఈ) వివిధ కాలనీల యొక్క, ముఖ్యముగా భారతదేశం యొక్క సంపద దోచుకోబడి ఇంగ్లాండుకు తీసుకొని వెళ్ళబడినది. అందువలన పరిశ్రమలలో పెట్టుబడి పెట్టుటకు కావలసిన మూలధనము విరివిగా లభించినది.

ఉ) ఇతర ఐరోపా దేశములతో పోల్చినపుడు ఇంగ్లాండు చాలా ఉదారవాదం కలిగిన దేశంగా ఉండెను. దాని యొక్క రాజకీయ స్థిరత్వము పరిశ్రమల అభివృద్ధికి అనుకూలమైన పరిస్థితులను సృష్టించినది.

ఊ) నేలబొగ్గు మరియు ఇనుము వంటి ముడిపదార్థములు ఇంగ్లాండులో అధిక పరిమాణములో లభించుట పారిశ్రామిక అభివృద్ధికి మరొక కారణము అగును. 1800లో ఇంగ్లాండు 10 మిలియన్ టన్నుల నేలబొగ్గును లేదా ప్రపంచ మొత్తము నేలబొగ్గు ఉత్పత్తిలో 90 శాతమును ఉత్పత్తి చేసినది.

ఋ) పారిశ్రామిక విప్లవమునకు పూర్వము వ్యవసాయ రంగంలోను ఇంగ్లాండు వేగవంతమైన అభివృద్ధిని సాధించినది. యంత్రీకరణము (mechanisation) మూలముగా అధిక పరిమాణములో భూములు వ్యవసాయమునకు ఉపయోగింపబడినవి. ధనిక ప్రైవేటు భూ యజమానుల నియంత్రణలో చిన్న

12th_History_Telugu_Medium_Chapter_11.indd 209 15/03/2023 15:00:49

పరిమాణములోని భూములు ఏకీకృతం చేయబడి పెద్ద ఆవరణములుగా మార్చబడినవి. క్రొత్త వ్యవసాయ టెక్నిక్‌లలో పంట మార్పిడి పద్ధతులను పరిచయము చేసినందువలన వ్యవసాయ దిగుబడులు అధికమైనవి. కానీ ఇది వ్యవసాయ కూలీల మధ్య నిరుద్యోగము (unemployment) నకు కారణమైనది. అన్నింటినీ కోల్పోయి దివాళా తీసిన రైతులు నగరములకు వలసపోయిరి. 19వ శతాబ్దం మధ్యలో ఈ విధముగా వెళ్ళినవారే అనేక పరిశ్రమలకు శ్రామిక శక్తిని ఇచ్చువారుగా వుండిరి.

బూ) ఇంగ్లాండు తన యొక్క తీరప్రాంతమంతా బాగా స్థాపించబడిన ఓడరేవులను కలిగియుండెను. అది స్వదేశీ మరియు విదేశీ వాణిజ్యమును సులభతరము చేసినది.

ఎ) ఇంగ్లాండు యొక్క భౌగోళిక అమరిక, భూభాగము నుండి కొద్ది దూరంలోనే అమరియుండుట, విదేశీ దాడుల నుండి సురక్షితం అనునవి పారిశ్రామిక విప్లవం ఏర్పడుటకు కారణంగా ఉండెను.

ఐ) ఇంగ్లాండు దీవులలో నెలకొన్న సమశీతోష్ణ వాతావరణము ప్రత్తి వస్త్రముల ఉత్పత్తికి అనుకూలముగా ఉండెను.

పారిశ్రామిక విప్లవకాలములోని ముఖ్యమైన ఆవిష్కరణలు (Important Inventions during Industrial Revolution)

పరిశ్రమల వ్యవస్థ : పారిశ్రామిక విప్లవమునకు ముందు వస్తువుల ఉత్పత్తి అనునది వర్క్‌షాప్‌లలో లేదా కార్మికుల కుటీరములలో జరిగినది. కుమ్మరివారు (Potters), చక్రములను తయారు చేయువారు (wheel makers), బండ్లను తయారు చేయువారు, నేత పని చేయువారు (cart makers) తమ నైపుణ్యం మరియు బలముతో కావలసిన వస్తువులను ఉత్పత్తి చేసిరి. కొత్త ఆవిష్కరణలు వచ్చిన తర్వాత ఈ పనులను యంత్రములు చేసినవి. యంత్రములను తగు సమయములో ఆపరేట్ చేయుటకు ప్రత్యేక నైపుణ్యం పొందిన లేక పాక్షిక నైపుణ్యం పొందిన కార్మికులు అవసరమైరి. పరిశ్రమలు పెద్ద మొత్తములో వస్తువులను ఉత్పత్తి చేయు ప్రాంతముగా మారినవి.

ప్రత్తి పరిశ్రమలు: ప్రత్తి పరిశ్రమలో మాత్రమే మొట్టమొదటిగా కర్మాగారములు స్థాపించబడినవి. స్పిన్నింగ్ జెన్నీ, ఫ్లయింగ్ షటిల్, వాటర్ ఫ్రేమ్ మరియు మ్యూల్ మొదలగువాటిని కనుగొన్నందువలన ఇది సాధ్యమైనది. ఫ్లయింగ్ షటిల్ 1733లో జాన్‌కే అనునతనిచే కనుగొనబడినది. ఈ ఆవిష్కరణకు ముందు నేతపనివారు తమ చేతిలోని నాడాలో నున్న దారమును తన ముందు పొడవుగా నుండు దారమునకు మధ్య మెల్లగా పంపించి తీసుకొనవలెను. ఫ్లయింగ్ షటిల్ కనుగొనబడిన తర్వాత ఈ పని వేగముగా జరిగి నేతపనివారి ఉత్పత్తి రెట్టింపు అయినది. 1764లో స్పిన్నింగ్ జెన్నీ అనబడే యంత్రము జేమ్స్ హార్గ్రీవ్స్ అనునతనిచే కనిపెట్టబడినది. సాంప్రదాయ పద్ధతులలో ఒకే ఒక దారమును మాత్రమే తీయవచ్చును. కానీ ఈ యంత్రము ఒకే సమయములో 8 దారములను స్పిన్నింగ్ చేసినది. రిచర్డ్ ఆర్క్ రైట్ అనునతనిచే 1769లో రూపొందించబడిన వాటర్ ఫ్రేమ్ అనే యంత్రముతో ఒకే సమయములో 128 దారములను తీయుటకు వీలయ్యెను. స్పిన్నింగ్ జెన్నీని మరియు వాటర్‌ఫ్రేమ్‌ను కలయిక చేసి సామ్యూల్ క్రామ్‌టన్ "మ్యూల్" అనబడు యంత్రమును కనిపెట్టెను. ఈ యంత్రము సహాయముతో నేత ప్రక్రియను ఎక్కువ నియంత్రణలో వుంచుకొనుటకు వీలగుటయేకాక ఒకే సమయంలో వివిధ రకములైన దారములను తీయుటకు వీలయ్యెను.



స్పిన్నింగ్ జెన్నీ

12th_History_Telugu_Medium_Chapter_11.indd 210 15/03/2023 15:00:49

ఇంగ్లాండు 1700లో 500 టన్నుల ప్రత్తిని మాత్రమే దిగుమతి చేసుకొనెను. స్పిన్నింగ్ మరియు వీవింగ్ (నేతపని) మొదలగు వాటిలో కొత్త ఆవిష్కరణలు చేయబడుటతో పాటు, వస్త్రములు పరిశ్రమలలో అధిక మొత్తంలో ఉత్పత్తి అయినందువలన ప్రత్తి యొక్క అవసరము నాటకీయంగా పెరిగినది. 1860 నుండి ప్రతి సంవత్సరము ఇంగ్లాండ్ 5,00,000 టన్నుల ప్రత్తిని దిగుమతి చేసుకొనెను. 19వ శతాబ్దపు ప్రారంభంలో ఇంగ్లాండ్ యొక్క వస్త్ర పరిశ్రమల కేంద్రముగా మాంచెష్టర్ నగరం "కాటనోపోలిస్" (Cottonopolis)అను మారు పేరు పొందినది.

ఇనుము పరిశ్రమలు: సాంప్రదాయముగా ఇనుము అనునది ఇనుప ధాతువును వేడిచేసి కరిగించి సంగ్రహించబడినది. దీనికి పెద్ద మొత్తములో బొగ్గు అవసరమయ్యెను. బొగ్గు వంట చెరుకును కాల్చుట మూలముగా పొందబడినది. 1700 చివరలో అడవులు నరికి వేయబడుట వలన బొగ్గు ఉత్పత్తికి కావలసిన ముడిసరుకు తరిగిపోయినది. 1709లో ఇంగ్లాడ్‌లో ఈ సమస్యను పాక్షికముగా పరిష్కరించ వీలైనది. అప్పుడు అబ్రహం డర్బీ అనబడు డెర్బిషైర్‌కు చెందిన నేలబొగ్గును గనుల యజమాని ఇనుప ధాతువును కరిగించుటకు నేలబొగ్గు ఉపయోగించవచ్చును అను విషయమును కనిపెట్టెను. కానీ, గనులలో చేరు నీరు నేలబొగ్గు తీయుటకు పెద్ద అడ్డంకిగా ఉండినది. 1712లో మొట్టమొదటిగా థామస్ న్యూకోమెన్ నేలబొగ్గు గనుల నుండి నీటిని బయటికి పంపుటకు నీటిని తోడు యంత్రమును అభివృద్ధి చేసెను. 1769లో జేమ్స్‌వాట్ దీనిని ఇంకనూ అభివృద్ధి చేసిరి. అతడు మరియు పరిశ్రమల వ్యవస్థాపకుడు అయిన మాథ్యూ జాల్‌టన్ కలిసి 500 ఆవిరి యంత్రములను తయారుచేసిరి. అవి నూతన పరిశ్రమలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయుటకు ఉపయోగించబడినవి. విద్యుచ్ఛక్తి ద్వారా పనిచేయు యంత్రముల రాకతో పరిశ్రమల వ్యవస్థ విస్తృతస్థాయిలో పెరుగుదలను పొందినది.



గనుల నుండి నేలబొగ్గును వెలికి తీయు న్యూకోమెన్ యంత్రము

నేలబొగ్గు పొగలేని ఇంధనము మరియు కొయ్యబొగ్గు కంటే అధిక ఉష్ణమును ఉత్పత్తి చేయును. దీని కారణముగానే ఇనుము పరిశ్రమలు బొగ్గు గనుల సమీపములో ఏర్పాటు చేయబడియుండును. అధిక పరిమాణములో ఇనుము ఉత్పత్తి వలన గృహ వినియోగ వస్తువులైన స్పూన్లు, పెనుము (pans) మొదలగునవి ఇనుముతో తయారు చేయబడినవి . పరిశ్రమలు కూడా బలమైన దిమ్మలను ఉపయోగించి కట్టబడినవి.

అతిపెద్ద నిర్మాణములలో ఇనుమును ఉపయోగించుటను చూసి ఆకర్షితులైన ఫ్రెంచివారు 1889లో 324 మీటర్ల ఎత్తుగల ఈఫిల్ టవర్‌ను (Eiffel Tower) పారిస్‌లో నిర్మించిరి.

ఆవిరి యంత్రములు: ఆవిరి యంత్రములకు ముందుగానే నీటి ఆవిరి పడవ (steamboat) రవాణా సాధనంగా పనిచేసెను. 1802లో క్లైడ్ కాలువ యొక్క ముందు భాగములో ఒక నీటి ఆవిరి పడవ ఉండెను. 1804లో మొదటి రైలు ఇంజిన్ తయారు చేయబడినది. 1830లో లివర్ పూల్‌కు మాంచెష్టర్‌కు మధ్య మొదటి ప్రయాణీకుల రైలు మార్గము ప్రారంభించబడినది. జార్జ్ స్టీఫెన్‌సన్ యొక్క "రాకెట్" అను రైలు ఇంజిన్ ఒక గంటకు 30 మైళ్ళకు పైగా వేగముతో పనిచేసెను. ఆ కాలములో ఇది ఊహకు అందని విషయముగా ఉండెను.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 211 15/03/2023 15:00:49



నీటి ఆవిరి యంత్రము–రాకెట్

1807లో రాబర్ట్ ఫుల్టన్ అనబడే అమెరికా దేశీయుడు విజయవంతమైన నీటిఆవిరి పడవను రూపొందించెను. 1838 ఏప్రిల్‌లో సైరస్ మరియు గ్రేట్ వెస్టర్న్ అనబడు మొదటి నీటి ఆవిరి ఓడలు అట్లాంటిక్ మహాసముద్రమును దాటెను. ఆంగ్లేయ ఇంజనీర్ అయిన ఇసాంబర్డ్ కింగ్డమ్ బ్రూనెల్ 1843లో " SS గ్రేట్ బ్రిటన్" అనబడు సంపూర్ణముగా ఇనుముతో చేయబడిన ఓడను రూపొందించెను. ఈ ఓడ స్క్రూ ప్రొపెల్లర్ల ద్వారా ముందుకు పోయినది. దీనికి ముందు స్క్రూప్రొపెల్లర్లకు బదులుగా తెడ్డు చక్రాలు (paddle wheels)ఉపయోగింపబడినవి.

రహదారులు: ఉత్పత్తుల పెరుగుదల మూలముగా, మంచి రహదారులను కలిగియుండుట ముఖ్యమయ్యెను. కానీ, రహదారులు అధ్వాన్నంగా ఉండుటవలన ప్రయాణ సమయము అధికమగుటతో పాటు కఠినముగా కూడా ఉండెను. అతిపెద్ద పారిశ్రామికవేత్తలు తెచ్చిన ఒత్తిడి కారణంగా రహదారులను నిర్వహణ చేయుటకు వ్యక్తులు నియమింపబడిరి. వీరు రహదారులను సరిగ్గా నిర్వహణ చేయుటకు ప్రజల నుండి రహదారి పన్ను (toll) వసూలు చేసిరి. జాన్ లాడన్ మెక్ ఆడమ్ (John Loudon McAdam)అనునతడు తక్కువ ఖర్చుతో బలమైన రహదారులను నిర్మించు పద్ధతిని కనిపెట్టెను.

మెకాడమైజేషన్ (Macadamisation) అనగా పగులగొట్టబడిన కంకరరాళ్ళను వరుస పొరలుగా పరచి, దాని మీద వేడియైన థార్ (tar) ను పోసి రోడ్లను వేయుట అగును.

1835లో మొదటి విద్యుత్ టెలిగ్రాఫ్ ఆచరణలోనికి వచ్చినది. 16 సంవత్సరముల తరువాత ఇంగ్లాండుకు ఫ్రాన్సుకు మధ్య సముద్రగర్భ కేబుల్ వేయబడినది. కొన్ని సంవత్సరములలో టెలిగ్రాఫ్ విధానం ప్రపంచమంతా వ్యాపించినది. అతిపెద్ద చిమ్నీలను (పొగగొట్టములు) కలిగిన ఆధునిక పరిశ్రమలు లంకషెర్‌లోని మాంచెష్టర్ మరియు స్కాట్‌ల్యాండ్‌లోని గ్లాస్‌గో అను నగరములంతటా ఆక్రమించినవి. 1750లో ఇంగ్లాండులోని లండన్ మరియు ఎడిన్‌బర్గ్ అను రెండు నగరములలో 50,000 కంటే అధికముగా ప్రజలు నివసించుచుండిరి. 1851లో ఈ విధమైన నగరముల సంఖ్య 29 అయినది.



జాన్ మెక్ ఆడమ్



పారిశ్రామిక నగరము – మాంచెష్టర్

పారిశ్రామిక విప్లవం యొక్క రెండవ దశ: జర్మనీ మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాలు USA (Second Stage of Industrial Revolution : Germany and the USA)

పారిశ్రామిక విప్లవం యొక్క రెండవ దశకు సంబంధించిన ముఖ్యమైన ఆవిష్కరణలలో అనేకమైనవి వ్యక్తిగత ఆవిష్కర్తల మెదడు నుండి కాకుండా, భౌతిక లేక రసాయనశాస్త్రవేత్తల ప్రయోగశాలల నుండి ఉద్భవించినవి. స్వయంచాలక

12th_History_Telugu_Medium_Chapter_11.indd 212 15/03/2023 15:00:49

యంత్రముల పరిచయము, భారీ ఉత్పత్తిలో అపారమైన పెరుగుదల, తయారీ విధానములోని అతిసూక్ష్మ విభాగాలలో పని విభజన మొదలగునవి రెండవదశ పారిశ్రామిక విప్లవము యొక్క ఇతర ముఖ్యమైన లక్షణాలు అగును.

18వ శతాబ్దం అంతటా పశ్చిమ ఐరోపాలో స్థిరమైన పారిశ్రామిక అభివృద్ధి మరియు గొప్ప వాణిజ్య కార్యకలాపాలు జరిగినవి. బ్యాంకుల అభివృద్ధి మరియు రహదారులు, కాలువలు అనబడు స్వదేశీ రవాణాలో ఏర్పడిన పురోభివృద్ధి దీనికి ఉదాహరణ అగును. ఫ్రాన్సు మరియు ప్రష్యాలో ప్రభుత్వ సహకారంతో పనిచేయు పరిశ్రమలు ఉండెను. లే క్రూసాట్‌లో నెలకొనియున్న గాజు పరిశ్రమ, సైలోషియా యొక్క పట్టుఉత్పత్తి మొదలగునవి అతి ముఖ్యమైన పరిశ్రమలు. ఐరోపా ఖండం యొక్క వాణిజ్యము మరియు పరిశ్రమల అభివృద్ధి నెపోలియన్ యుద్ధాల వలన కుంటుపడినది. శాంతి నెలకొన్న తరువాత ఇంగ్లాండ్ యొక్క యంత్రములు ఫ్రాన్స్‌లోను మరియు జర్మనీలోను స్వేచ్ఛగా పరిచయము చేయబడినవి. నెపోలియన్ పతనమునకు తర్వాతి 30 సంవత్సరములలో పశ్చిమ ఐరోపా మొత్తములో నీటి ఆవిరి శక్తి చాలా వేగముగా ఉపయోగములోనికి వచ్చినది. 1847 చివరలో పారిస్, లియాన్స్, మార్సిలెస్, బోర్డియాక్స్, టౌలౌస్ (Toulouse) వంటి ఫ్రెంచి నగరములలో భారీ పరిశ్రమలు స్థాపించబడినవి. ఆంగ్లేయ శాస్త్రవేత్త అయిన మైకేల్ ఫారడే విద్యుత్ శక్తిని కనుగొనెను. కొన్ని సంవత్సరముల తరువాత అమెరికా శాస్త్రవేత్త థామస్‌ఆల్వా ఎడిసన్ తాను కనుగొన్న విద్యుత్ బల్బులను గృహములలో వినియోగించే విధముగా అభివృద్ధి చేసెను. దీనివలన 1870లో విద్యుత్ జనరేటర్లు తయారు చేయబడినవి. దీని వలన విద్యుత్ ప్రజా వినియోగమునకు సాధ్యమైనది.



డీజిల్ ఇంజెన్



రుడాల్ఫ్ డీజిల్

జర్మనీలో ప్రష్యా యొక్క నాయకత్వంలో పనిచేసిన దేశములు తయారీలోనూ మరియు పారిశ్రామిక ఉత్పత్తులలోను ఇంగ్లాండు యొక్క మెలకువలను ఉపయోగించిరి. స్వేచ్ఛా వాణిజ్యమును సాధారణ విధానముగా కలిగిన దేశములతో కూడిన జోల్‌వరైన్ అనబడు ఒక యూనియన్ ప్రష్యాచే ఏర్పాటు చేయబడినది. దీని మూలముగా సుంకపు కేంద్రములు తొలగింపబడినవి. 1871లో జరిగిన జర్మనీ ఏకీకరణ వేగవంతమైన పారిశ్రామిక అభివృద్ధికి కారణమైనది. విద్యుత్ ఆవిష్కరణ మరియు వినియోగముతోపాటు రూడాల్ఫ్ డీజల్ కనుగొన్న డీజిల్ ఇంజిన్ అనునవి జర్మనిని ఐరోపాలో మోటారు వాహన ఉత్పత్తిలో ప్రధానమైన దేశముగా మార్చినది. డైమ్‌లర్ మరియు బెంజ్ అను రెండు మోటారు వాహనములు జర్మనీలోను మరియు ప్రపంచములోను అతి ప్రసిద్ధి చెందిన బ్రాండ్లుగా మారెను. జర్మనీ ఇనుము, ఉక్కు పరిశ్రమలో తన ముద్రను వేసినది. వ్యవసాయంలో రసాయనములను ఉపయోగించుటలోను, వస్త్ర పరిశ్రమలలో రంగు (dye)లను ఉపయోగించుటలోను, విద్యుత్ వాహనముల ఉత్పత్తిలోను జర్మనీ తన వంతు పాత్ర పోషించినది.



వెర్నర్ వాన్ సీమెన్స్

19వ శతాబ్దము యొక్క చివరలో జర్మనీ అతిపెద్ద పారిశ్రామిక దేశముగా ఉద్భవించినది. పారిశ్రామిక విప్లవం యొక్క పుట్టినిల్లు అయిన ఇంగ్లాండును మించి అమెరికా యొక్క పోటీదారుగా తనను తాను నిరూపించుకొన్నది. విద్యుత్తులో జర్మనీ యొక్క సీమెన్స్ (Siemens)వంటి కంపెనీలు ఇతర దేశములలో నున్న తమ వంటి ప్రతిరూపాలను ప్రతిబింబించునవిగా మారెను.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 213 15/03/2023 15:00:49

రసాయనములలో పొటాషియం లవణము తయారీ, రంగులు. ఔషధ ఉత్పత్తుల తయారీ, సింథటిక్స్ తయారీ మొదలగు వాటిలో జర్మనీ రాణించినది. బేయర్ (Bayer) మరియు హోచెస్ట్ (Hoechst) వంటి కంపెనీలు జర్మనీ యొక్క రసాయనిక పరిశ్రమకు ప్రధాన కేంద్రములుగానున్నవి.

అమెరికాలో పారిశ్రామిక విప్లవము: (Industrial Revolution in USA)



సామ్యూల్ స్లేటర్

19వ శతాబ్దము యొక్క ప్రారంభంలో అమెరికా సంయుక్త రాష్ట్రములు పెద్ద మొత్తములో ఒక వ్యవసాయ దేశముగా ఉండెను. కాలనీల సంఖ్య (వలస స్థావరాలు) పెరుగుటకు అనుగుణంగా జనాభా కూడా పెరిగినది. పరిశ్రమల స్థాపనలో అనుభవం గడించిన ఆంగ్లేయ పౌరుడైన సామ్యూల్ స్లేటర్ అనబడు అమెరికా యొక్క రోడ్డు ఐలాండ్‌కు చెందిన పారిశ్రామికవేత్త అంతకు మునుపే ఒక పరిశ్రమ స్థాపనలో విజయం సాధించిన మోసన్ బ్రౌన్ అనునతనితో కలిసి పని చేయుటకు ఆశపడెను. బ్రౌన్ కూడా దానికి సమ్మతించిన పర్యవసానముగా ఆ మిల్లు 1793లో పనిచేయడం ఆరంభించినది. అదియే అమెరికా యొక్క జలశక్తి రోలార్ (water-powered roller)చే పనిచేయబడిన మొట్టమొదటి వస్త్రపరిశ్రమ అగును. 1800లో ఇతర పారిశ్రామికవేత్తలు అనేక మంది స్లేటర్ యొక్క మిల్లు వంటి అనేక పరిశ్రమలను స్థాపించిరి.



థామస్ ఆల్వా ఎడిసన్



అలెగ్జాండర్ గ్రహంబెల్

అమెరికా అధ్యక్షుడు అయిన ఆండ్రూ జాక్‌సన్ స్లేటర్‌ను "అమెరికా పారిశ్రామిక విప్లవం యొక్క పిత" అని ప్రశంసించిరి.

అమెరికా అంతర్యుద్ధమునకు (Civil war) పూర్వమే సామ్యూల్ F.B. మోర్స్ టెలిగ్రాఫ్‌ను, ఇలియాస్ హోవ్ అనునతడు కుట్టు యంత్రమును కనుగొనిరి. అంతర్యుద్ధానికి (Civil war) తర్వాత పారిశ్రామీకరణ చాలా వేగవంతమయ్యెను. 1869లో ప్రజలను, ముడిపదార్థములను మరియు తయారీ వస్తువులను రవాణా చేయుటకు ఖండాంతర రైలు మార్గమును ఏర్పాటు చేయు పని పూర్తయ్యెను. థామస్ ఆల్వా ఎడిసన్‌చే కనుగొనబడిన విద్యుత్‌దీపము (1879) మరియు అలెగ్జాండర్ గ్రహంబెల్‌చే కనుగొనబడిన టెలిఫోన్ (1876) సమస్త ప్రపంచమును మార్చి వేసినది.

ఒక గ్రామ సమూహముగా నున్న అమెరికాను ఒక నగర సమూహముగా మార్చివేయు కార్యక్రమమును పారిశ్రామిక విప్లవము వేగవంతం చేసెను. తోటల్లో పెరిగిన యువత నగరములలో అవకాశములు అధికముగా లభించినందువలన నగరములకు వలస వెళ్ళిరి. ఇంతకు ముందెన్నడూ లేని విధముగా నగరీకరణ మరియు వలసల విస్తరణ అమెరికాలో సంభవించినది. దాని పర్యవసానంగా 1860–1900 సంవత్సరముల మధ్య కాలములో 14 మిలియన్ల ప్రజలు అమెరికాకు వలస వచ్చి, వివిధ రకముల పరిశ్రమలలో కార్మికులుగా పనిచేసిరి.

పారిశ్రామిక విప్లవం యొక్క ప్రభావము: (Impact of Industrial Revolution)

- పునరుజ్జీవనం జీవితం పట్ల వైఖరిని మార్చుకుంటే, పారిశ్రామిక విప్లవం వ్యవసాయ కాలం నుండి జీవిత గమనాన్ని మార్చింది. మిల్లుల యంత్రీకరణ ఫలితంగా ఉత్పత్తి విపరీతంగా పెరిగింది. కావున సంపద కూడా పెరిగింది. కానీ పెరుగుతున్న సంపద క్రొత్త కర్మాగారాలను కలిగివున్న చిన్న సమూహానికి వెళ్ళింది.
- పారిశ్రామిక విప్లవం ఉత్పత్తి సమస్యలను పరిష్కరించింది. కానీ కొత్తగా సృష్టించిన సంపదను పంపిణీ చేసే సమస్యలను అది పరిష్కరించలేదు.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 214 15/03/2023 15:00:49

- యంత్రాలను ఉపయోగించి వస్తువులను ఉత్పత్తి చేసే వారు చేతి వృత్తులను నాశనం చేశారు. వేలాది మంది చేతివృత్తులవారు, నేత కార్మికులు నిరుద్యోగులుగా మారారు.
- పారిశ్రామిక విప్లవం యొక్క మొదటిదశలో యంత్రములు పరిచయము చేయు సందర్భంలో మహిళలు మరియు పిల్లలు దగ్గర నుండి తక్కువ వేతనమునకు శ్రమ పొందడం వల్ల దైహిక బలముగల పురుషులు ఉద్యోగముల నుండి తొలగించబడ్డారు. అంతేగాక అనేక పరిశ్రమలు, గనులు అపాయకరమైనవిగాను మరియు అపరిశుద్ధముగా ఉండినవి.
- పారిశ్రామిక విప్లవం యొక్క అతి ముఖ్యమైన పరిణామం ఫ్యాక్టరీ యజమానులు మరియు ఫ్యాక్టరీ కార్మికులు అనే రెండు తరగతులు సృష్టింపబడినవి. బలమైన ఆర్థికాభివృద్ధికి కొత్త పెట్టుబడిదారులకు పూర్తి స్వేచ్ఛ తప్పనిసరి అని యజమానులు పట్టుబడ్డారు. తమ ఉత్పత్తి వస్తువులను కాపాడుటకు సుంకపు పన్ను విధించుట, కార్మికుల సమ్మెలను నిర్మూలించుట అనే రెండు విషయములలో ప్రభుత్వము జోక్యము చేసుకొనుటను ఫ్యాక్టరీ యజమానులకు విసుగెత్తింది.
- కొత్త తరగతియైన ఫ్యాక్టరీ కార్మికుల బాధలు అధికరించాయి. నెపోలియన్ యుద్ధాల ముగింపుతో బలమైన నిరశనలు చెలరేగాయి. యంత్రాల విచ్ఛిన్నం, పెద్ద ఎత్తున ప్రదర్శనలు మరియు కార్మిక సంఘాల ఏర్పాటుతో సహా పలు చర్యలు తీసుకోబడ్డాయి.

పీటర్ లూ హత్య: 1819వ సంవత్సరము పారిశ్రామిక మాంద్యము మరియు ఆహార ధాన్యముల ధర అధికమగుట ఏర్పడిన సంవత్సరమగును. మహిళలు, పిల్లలతో సహా 60,000 మంది అసంతృప్తి చెందిన ప్రజలు హెన్రీహంట్ అను ఉగ్రవాద నాయకుని అధ్యక్షతలో సమ్మెలో పాల్గొన్నారు. వారెవరు ఆయుధములు ధరించలేదు. సమ్మె కూడా శాంతియుతంగా జరిగినది. జన సమూహమును మరియు వారి మనోభావాలను చూసి భయపడిన అధికారులు మాంచెస్టర్ యోమేన్రీ (yeomanry) దళాలను జనంపై దాడి చేయాలని ఆదేశించారు. ఈ ఘటనలో 700 మందికి పైగా గాయపడ్డారు మరియు 17 మంది మరణించారు. హంట్ మరియు ఉగ్రవాద నాయకులను అరెస్టు చేసి, విచారించి శిక్ష విధించారు.

టోల్ పుటిల్ కేసు: ఇంగ్లాండులోని విగ్ (Whig) ప్రభుత్వం కార్మిక వర్గములలో పెరుగుతున్న అసంతృప్తిని చూసి భయపడుతూ 1834 ప్రతిపాదించిన వేతన కోతలకు వ్యతిరేకముగా కార్మికులను సమైక్యపరుచుట వలన 6మంది టోల్ పుటిల్ కార్మికులను అరెస్టు చేసిరి. వాళ్ళు నేరస్తులుగా తీర్మానించబడి శిక్షగా ఆస్ట్రేలియాలోని దండనా కాలనీకి పంపబడిరి. వారు ఆరు మంది కార్మికుల కొరకు తమజీవితాలను అంకితము చేసిన త్యాగమూర్తులగుదురు.

అమెరికాలో బహిరంగ రైల్వే సమ్మె 1877: కర్మాగారాల్లో పని పరిస్థితులు, అధిక పనివేళలు, తక్కువ వేతనాలు, మహిళలు మరియు పిల్లల శ్రమను దోపిడీ చేయడం వంటివి అమెరికాలో కార్మిక సంఘాల ఏర్పాటుకు దోహదపడ్డాయి. అంతర్యుద్ధం తరువాత కార్మికులు సమ్మెకు దిగారు. వీటిలో అతి పెద్దది 1877లో జరిగిన రైల్వే కార్మికుల సమ్మె. దీర్ఘకాలిక మాంద్యం రైల్వేలలో వేతన సమ్మెలకు దారి తీసింది. నేరదర్యాప్తు సంస్థలు, నేషనల్ గార్డ్స్ మరియు ఫెడరల్ ఆర్మీ సంయుక్తంగా కలిసి ఈ సమ్మెను అణగదొక్కాయి.

హే మార్కెట్ మరణ కాండ: మే 4, 1886న చికాగోలోని హే మార్కెట్ స్క్వేర్లో (Haymarket Square) కార్మికులు నిరసన తెలిపారు. రోజుకు ఎనిమిది గంటలు పని వేళలను కోరుతూ పోరాడు కార్మికులకు మద్దతుగాను, అంతకు ముందు రోజు పోలీసుల దాడిలో అనేక మంది కార్మికులను చంపినందుకు నిరసనగా శాంతియుత కవాతు ప్రారంభమైనది. జనాన్ని చెదరగొట్టడానికి ప్రయత్నించినపుడు ఎవరో పోలీసులపై డైనమైట్ బాంబు విసిరారు. ప్రేలుడు తరువాత జరిగిన కాల్పుల్లో ఏడుగురు పోలీసు అధికారులు, నలుగురు పౌరులు మరణించారు. అనేక మంది గాయపడ్డారు. మే 1, 1887 ను హే మార్కెట్ సంఘటన జ్ఞాపకార్థం కార్మిక దినోత్సవం లేదా మేడే లేదా ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకొంటారు.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 215 15/03/2023 15:00:49

పాఠ్య సారాంశము.

- ఇంగ్లాండు యొక్క దోపిడీ పన్ను చర్యలు మరియు (కాలనీ ప్రజలు)వలస వాదుల వ్యతిరేకత అనునవి ఏ విధముగా అమెరికా స్వాతంత్ర్య యుద్ధం అకస్మాత్తుగా వ్యాపించుటకు కారణమయ్యెనో వివరించబడినది.
- స్వాతంత్ర్య యుద్ధం యొక్క క్రమం మరియు దాని యొక్క ఫలితములు, ఈ విప్లవము యొక్క ముఖ్యత్వము అనునవి అంచనా వేయబడివి.
- రైతుల దుఃఖ పరిస్థితులు, ఫ్రెంచి ప్రభుత్వము యొక్క దివాళా తీసిన ఖజానా, మేధావుల విప్లవాత్మక అభిప్రాయములు ఏ విధముగా 1789వ సంవత్సరములో ఫ్రెంచి విప్లవమునకు దారితీసెను అను విషయములు వివరించబడినది.
- జాతీయ అసెంబ్లీ రూపొందించబడి, అది ప్రకటించిన మానవ మరియు పౌర హక్కులను గురించి వివరించబడినది.
- ఫ్రెంచి రాజుకు మరణదండన విధించుట, రాచరిక పాలన రద్దు, జెకోబియన్ల ఆధీనములో నున్న జాతీయ కన్వెన్షన్ చేపట్టిన విధులు వివరింపబడెను.
- ఫ్రెంచి ఆధీనములో ఉన్న సెయింట్ డొమింగ్‌లో ఏర్పడిన విప్లవము, దాని తర్వాత లాటిన్ అమెరికా దేశములైన వెనిజులా, కొలంబియా, మెక్సికో, బ్రెజిల్‌లలో ఏర్పడిన విప్లవములు చాలా బాగా వివరించబడినవి.
- ఇంగ్లాండులో ఏర్పడిన పారిశ్రామిక విప్లవం యొక్క ముఖ్యమైన లక్షణములు, కనుగొనబడిన యంత్రములు, ప్రత్తి మరియు ఇనుము పరిశ్రమలలో నీటి ఆవిరిని ఉపయోగించినందువలన ఏర్పడిన విప్లవాత్మక మార్పులు, రవాణా, సమాచార ప్రసారం మొదలగువాటిలో ఏర్పడిన మార్పులను గురించి పేర్కొనబడినది.
- పశ్చిమ ఐరోపాలో, ముఖ్యముగా జర్మనీలోను మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాలలోను జరిగిన రెండవ పారిశ్రామిక విప్లవం గూర్చి పరిశోధన చేయబడినది.
- పారిశ్రామిక విప్లవం యొక్క ప్రభావము మరియు వ్యవస్థీకృత కార్మిక వర్గం యొక్క ఉద్యమము మీద ఇంగ్లాండులోను, అమెరికాలోను చేపట్టిన ప్రభుత్వ హింస మొదలగునవి వివరించబడినది.

మూల్యాంకనము

4NH7I

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము:

1. ఉత్తర అమెరికాలో మొట్టమొదటిగా స్థిరపడిన ఐరోపియన్లు _____

   అ) పోర్చుగీసువారు ఆ) స్పానిష్

   ఇ) డానీష్ ఈ) ఆంగ్లేయులు.

2. న్యూ ఆమ్‌స్టర్‌డామ్‌కు _____ అను మరొక పేరు.

   అ. వాషింగ్టన్ ఆ. న్యూయార్క్

   ఇ. చికాగో ఈ. ఆమ్‌స్టర్ డామ్.

3. **కథనము (A):** ఇంగ్లండు నావికా చట్టములను ఆమోదించింది.

   కారణము (R): వలస దేశముల యొక్క ఉత్పత్తి వస్తువులు ఆంగ్లేయుల ఓడల్లో మాత్రమే ఎగుమతి చేయవలెనని ఈ చట్టము ఆదేశించినది.

   అ. కథనం మరియు కారణము రెండును సరైనవి. కారణము కథనమును వివరించుచున్నది.

   ఆ. కథనము మరియు కారణము రెండును సరైనవి. కానీ కారణం కథనమును వివరించుట లేదు.

   ఇ. కథనము సరి కారణము తప్పు.

   ఈ. కథనము తప్పు కారణము సరి.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 216 15/03/2023 15:00:49

4. **కథనము (A):** 1770లో ఇంగ్లాండు తేయాకు తప్ప మిగతా వస్తువుల మీద గల సుంకమును రద్దు చేసెను.

కారణము (R): వలస దేశముల మీద ప్రత్యక్షముగానో లేక పరోక్షముగానో పన్ను విధించు హక్కు, (బ్రిటిష్) ఇంగ్లాండ్ పార్లమెంటుకు గలదు అను దానిని ధ్రువీకరించుట కొరకే తేయాకు మీద గల పన్నును నిలుపుకొనిరి.

అ. కథనం మరియు కారణము రెండును సరైనవి. కారణము కథనమును వివరించుచున్నది.

ఆ. కథనము మరియు కారణము రెండును సరైనవి. కానీ కారణం కథనమును వివరించుట లేదు.

ఇ. కథనము సరి కారణము తప్పు.

ఈ. కథనము తప్పు కారణము సరి.

5. బోస్టన్ టీ పార్టీ జరిగిన సంవత్సరము _____

అ. 1775 ఆ. 1773

ఇ. 1784. ఈ. 1799

6. **కథనము (A):** జర్మనీ తప్ప మిగతా వలస దేశములకు (కాలనీలు) చెందిన ప్రతినిధులు అసహన చట్టములను రద్దు చేయాలని కోరిరి.

కారణము (R): అప్పటివరకు ఆంగ్లేయుల వస్తువులను బహిష్కరించవలెనని కాంగ్రెస్ తీర్మానించెను.

అ. కథనం మరియు కారణము రెండును సరైనవి. కారణము కథనమును వివరించుచున్నది.

ఆ. కథనము మరియు కారణము రెండును సరైనవి. కానీ కారణం కథనమును వివరించుట లేదు.

ఇ. కథనము సరి కారణము తప్పు.

ఈ. కథనము తప్పు కారణము సరి.

7. క్రింద ఇవ్వబడిన కథనములలో ఏది/ఏవి సరియైనవి/సరియైనది?

కథనము I: 1776 జూలై 4న 13 వలస రాజ్యములు (కాలనీలు) ఇంగ్లాండ్ నుండి స్వాతంత్ర్యము పొందినట్లు ప్రకటించుకొన్నవి.

కథనము II: స్వాతంత్ర్య ప్రకటనలో తయారీలు థామస్ జాఫర్‌సన్ ముఖ్యపాత్రను పోషించెను.

అ. I ఆ. II

ఇ. రెండును తప్పు ఈ. రెండును సరి

8. అమెరికా స్వాతంత్ర్య యుద్ధములో ఆంగ్ల సైన్యమునకు నాయకత్వం వహించిన వారు _____

అ. రిచర్డ్ లీ ఆ. జార్జ్ వాషింగ్టన్

ఇ. విలియం హోవే ఈ. రాకింగ్ హోమ్.

9. క్రింది కథనములలో ఏది/ఏవి సరియైనది/సరియైనవి?

కథనము I: ఫ్రెంచి సమాజము అధిక భాగము వ్యవసాయదారులతో రూపొందినది.

కథనము II: ఫ్రెంచి వ్యవసాయదారులు తోట కూలీలుగా ఉండిరి.

కథనము III: వారమునకు కొన్ని రోజులు తమ ప్రభువులకు వేతనము తీసుకొని పనిచేయవలెను.

అ. I మరియు II ఆ. II మరియు III

ఇ. I మరియు III ఈ. అన్నియు సరియైనవి.

10. టెన్నిస్ కోర్టు ప్రమాణమునకు దారితీసిన నిరసనకు నాయకత్వం వహించిన ప్రభువు _____

అ. మారట్ ఆ. డాంటేన్

ఇ. లఫాయట్ ఈ. మిరాబు.

11. **కథనము (A):** అభివృద్ధి చెందుతున్న బూర్జువాలు తమ సమాజమునకు సరితూగిన రాజకీయ అధికారమును కోరిరి.

కారణము (R): ప్రభుత్వములో తమ గళాన్ని వినిపించవలెనని ఆశించిరి.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 217 15/03/2023 15:00:50

అ. కథనం మరియు కారణము రెండును సరైనవి. కారణము కథనమును వివరించుచున్నది.

ఆ. కథనము మరియు కారణము రెండును సరైనవి. కానీ కారణం కథనమును వివరించుట లేదు.

ఇ. కథనము సరి కారణము తప్పు.

ఈ. కథనము తప్పు కారణము సరి.

12. క్రింది వాటిని జతపరచి సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

అ. మౌంటెస్క్యూ	–	1. జాకోబిన్లు
ఆ. వాల్టేర్	–	2. ఆంగ్ల తత్వవేత్త.
ఇ. బీభత్స పాలన	–	3. 14 వ లూయి కాలము.
ఈ. జాన్ లాక్	–	4. స్పిరిట్ ఆఫ్ లాస్

అ. 1 3 4 2 ఆ. 4 3 1 3

ఇ. 4 1 2 3 ఈ. 1 4 3 2

13. బాస్టిల్ జైలు పతనము _____ లో జరిగెను.

అ. జూన్ 5, 1789

ఆ. జూలై 14, 1789

ఇ. నవంబర్ 11, 1789

ఈ. మే 1, 1789

14. ఫ్రెంచి విప్లవ సమయములో ప్రకటించబడిన మానవ మరియు పౌర హక్కుల ప్రకటనలో మహిళలను మినహాయించినందువలన దానిమీద అసంతృప్తిని కలిగియుండినవారు _____

అ. ఒలింపే-డి-కోజస్ ఆ. మేరి ఆంటోనైట్

ఇ. రోజట్-డి-లిస్లీ ఈ. రోబిస్పియర్

15. లూయా XVI యొక్క అధికార నివాసము గల స్థలము _____

అ. వర్సైల్స్ ఆ. టౌలన్

ఇ. మార్సేల్స్ ఈ. ట్యులెరస్

16. _____ ప్రారంభములో సెయింట్ డొమింగో అని పిలువబడెను.

అ. మెక్సికో ఆ. పనామా

ఇ. హైతీ ఈ. హవానా

17. మెక్సికోలో తిరుగుబాటుకు నాయకత్వం వహించినవారు _____

అ. సైమన్ బొలివర్

ఆ. జోస్ మరియా మోర్లాస్

ఇ. పెర్డినాండ్-డి-లెసెప్స్

ఈ. మిగువల్ హిడల్గో

18. _____ అర్జెంటీనాకు స్వాతంత్ర్యం సాధించి పెట్టిన వారు.

అ. సాంగ్ మార్టిన్

ఆ. డామ్ పెడ్రో

ఇ. బెర్నార్డో-ఓ హిగ్గిన్స్

ఈ. మరినా మార్లోస్

19. కాటనో పోలిస్ అను మారు పేరు కలిగిన నగరం _____

అ. మాంచెష్టర్ ఆ. లంకా షైర్

ఇ. లివర్పూల్ ఈ. గ్లాస్గో

20. క్రింది వాటిని జతపరచి సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

అ. మైకేల్ ఫారడే.	–	1. ఆర్క్ రైట్
ఆ. ఎలియాస్ హోవే	–	2. రాబర్ట్ ఫుల్టన్
ఇ. నీటి చట్రము	–	3. విద్యుచ్ఛక్తి
ఈ. ఆవిరి పడవ	–	4. కుట్టు మిషన్.

	అ	ఆ	ఇ	ఈ
అ.	1	3	4	2
ఆ.	1	4	2	3
ఇ.	3	4	1	2
ఈ.	3	4	2	1

12th_History_Telugu_Medium_Chapter_11.indd 218 15/03/2023 15:00:50

II. సంక్షిప్త సమాధానము వ్రాయుము

1. ఉత్తర అమెరికా యొక్క ఐరోపా వలస రాజ్యములు (కాలనీలు) స్థానిక ప్రజల మీద ఏ విధమైన ప్రభావమును చూపించినవి?
2. బోస్టన్ టీ పార్టీని గురించి నీకేమీ తెలియును?
3. అమెరికా స్వాతంత్ర యుద్ధములో థామస్ పెయిన్ యొక్క మేధో సహకారమును తెలుపుము?
4. సరటోగో యుద్ధం యొక్క ముఖ్యత్వం తెలుపుము?
5. ప్రాచీన పరిపాలన విధానములోని మూడు ఎస్టేట్లను గూర్చి చర్చించుము?
6. మానవ మరియు పౌర హక్కుల ప్రకటన యొక్క సారాంశమును తెలుపుము?
7. లాటిన్ అమెరికా స్వాతంత్ర్యములో సైమన్ బొలివర్ యొక్క పాత్రను సంక్షిప్తముగా వ్రాయుము?
8. పారిశ్రామిక విప్లవం యొక్క ప్రధాన లక్షణములను వివరించుము?
9. సామ్యూల్ స్లేటర్ అమెరికా పారిశ్రామిక విప్లవం యొక్క పిత అని ఎందుకు పిలువబడెను?
10. ఫీటర్ లూ మారణకాండ (Peterloo Massacre)యొక్క నేపథ్యము ఏమి?

III. క్లుప్తముగా జవాబులు వ్రాయుము:

1. 1783లో సంతకము చేయబడిన పారిస్ ఒప్పందం యొక్క ముఖ్య షరతులను వివరించుము.
2. అమెరికా విప్లవం యొక్క ప్రాముఖ్యతను విశ్లేషించుము.
3. 1789వ సంవత్సరపు విప్లవమునకు చాలా కాలము మునుపే వాస్తవ ఆలోచనలలో ఒక విప్లవము జరిగినది. వివరించుము.
4. "సెప్టెంబర్ మారణకాండ" దేనివలన జరిగెను?
5. దక్షిణ అమెరికాలో మొట్టమొదటిసారిగా బ్రెజిల్‌లో రాజ్యాంగ నిబద్ధత కల్గిన కూడిన రాచరిక ప్రభుత్వం ఏర్పాటుకు దారితీసిన పరిస్థితులను తెలుపుము.
6. పారిశ్రామిక విప్లవం యొక్క రెండవ దశలో జర్మనీలో ఏమి సంభవించెను?

IV. వివరముగా జవాబులు వ్రాయుము:

1. అమెరికా స్వాతంత్ర్య యుద్ధమునకు కారణములు, దాని క్రమము మరియు ఫలితముల గురించి చర్చించుము.
2. బాస్టిల్ పతనము నుండి రోబోస్పియర్ హత్య వరకు గల ఫ్రెంచి విప్లవం యొక్క క్రమమును వివరించుము.
3. "అమెరికా విప్లవం మరియు ఫ్రెంచ్ విప్లవం అను రెండు విప్లవములు హైతీలో విప్లవం ఏర్పడుటకు దోహదము చేసినవిగా నుండెను" – ఈ కథనమును నిర్ధారించుము.
4. పారిశ్రామిక విప్లవం ఎందుకు మొదట ఇంగ్లాండులో ప్రారంభమయ్యెను?

V. కృత్యములు:

1. అమెరికా విప్లవం విజయం సాధించకపోయినచో ఏమి సంభవించి యుండును అను దాని గురించి ఒక చర్చకు ఏర్పాటు చేయుము.
2. ప్రాచీన పాలనా విధానములోని మూడు ఎస్టేట్‌ల వలె విద్యార్థులను మూడు జట్లుగా విభజించి, 16 వ లూయిచే 1789 మేలో సమావేశపరచబడిన జాతీయ అసెంబ్లీ వంటి నమూనా చట్టసభను నడిపించవచ్చును.
3. యంత్రములు మరియు పరిశ్రమలు పరిచయమైన సందర్భంలో ఇంగ్లాండులో చేతివృత్తులు ఏవిధముగా నాశనమయ్యెనో విద్యార్థులకు తెలిపి, అదే విధమైన సందర్భము భారతదేశములో బ్రిటిష్ సామ్రాజ్యోద్యమమునకు తర్వాత ఏర్పడిన విషయమును వివరించుము.

పరిశీలన గ్రంథాలు

- William Doyle, *The Oxford History of the French Revolution*, Oxford University Press, 1989.
- Edward McNall Burns, *Western Civilizations,* Vols. 1 & 2, New York: W.W. Norton, eighth edition, 1973.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 219 15/03/2023 15:00:50

- Thomas H. Holloway, *A Companion to Latin American History,* Blackwell, 2011.
- Jeremy D. Popkin, *A Short History of the French Revolution,* Routledge, 2018.
- Chris Harman, *A People's History of the World,* Delhi: Orient Longman, 2007.
- Gordon S Wood, *The American Revolution: A History,* Modern Library, 2002.
- *Encyclopaedia Britannica*

A-Z పదకోశము

adventurous	willing to undertake any task involving risks	సాహసోపేతమైన.
transatlantic	across the Atlantic Ocean	అట్లాంటిక్ మహాసముద్రము మీదుగా.
Puritans	English Protestants in the 16th and 17th centuries who demanded the simplification of doctrine and worship	16, 17వ శతాబ్దములలో సిద్ధాంతము మరియు ఆరాధనలో సరళీకరణ ఉండవలెనని కోరిన బ్రిటిష్ ప్రొటెస్టంట్‌లు.
extirpate	destroy completely	పూర్తిగా నాశనము చేయుట, నిర్మూలించుట.
massacre	mass murder	ఊచ కోత, మారణహోమము.
byproduct	a product made during the manufacture of something else / a secondary product	ఉప ఉత్పత్తి.
replica	an exact copy or model of something	ప్రతి రూపము.
status quo	the existing state of affair	యధాతథ స్థితి.
bourgeoisie	the middle class / the capitalist class who own means of production and possess most of society's wealth	మధ్యతరగతి ప్రజలు/ఉత్పత్తులను, సమాజములోని అత్యధిక సంపదను తమ వద్ద ఉంచుకొన్న పెట్టుబడిదారుల వర్గము.

12th_History_Telugu_Medium_Chapter_11.indd 220 15/03/2023 15:00:50

అధ్యాయము

12

ఐరోపాలో అశాంతి

అభ్యసన లక్ష్యాలు

క్రింది ఇవ్వబడిన అంశములను విద్యార్థులకు పరిచయం చేయుట.

- సామ్యవాద ఆలోచనలు మరియు కమ్యూనిజం పుట్టుక
- ఇంగ్లాండులో చార్టిస్ట్ ఉద్యమము
- ఫ్రాన్సులో జూలై–1830 మరియు ఫిబ్రవరి –1848లో జరిగిన విప్లముల ప్రాముఖ్యత
- ఇటలీ ఏకీకరణలో మాజిని, కపూర్ మరియు గరిబాల్డిల ముఖ్యపాత్ర
- జర్మన్ ఏకీకరణలో బిస్మార్క్ అనుసరించిన "రక్తము మరియు ఉక్కు విధానం".
- జర్మనీ మరియు అమెరికా (1873–1896) దేశాల్లో ఏర్పడిన సుదీర్ఘకాల ఆర్థికమాంద్యం మరియు దాని ప్రభావము

పరిచయం

19వ శతాబ్దములో ఫ్రాన్సు దేశములో జరిగిన పలురకములైన అభివృద్ధి చర్యలు ఐరోపాను శక్తివంతమైన ఖండముగా మార్చినది. ఆస్ట్రియా, రష్యా, ప్రష్యా మరియు ఫ్రాన్సుల మధ్య "పవిత్ర కూటమి" ఏర్పరచి, తద్వారా ఐరోపాలో చెలరేగిన ప్రజాస్వామ్యము మరియు జాతీయవాద భావజాలాన్ని అణచివేయడానికి ప్రయత్నించిన "ఆస్ట్రియా –హంగేరి" ప్రధానమంత్రి క్లెమన్స్‌వాన్ మాటర్నిక్ యొక్క చారిత్రాత్మక ప్రకటన ఇలా పేర్కొన్నది. "ఫ్రాన్స్ తుమ్మితే ఐరోపాకు జలుబు పట్టుకొన్నది." ఫ్రాన్సులో 1789, 1830 మరియు 1848 సం॥లలో విప్లవపోరాటములు చెలరేగటం వలన అవి ఫ్రాన్స్ తుమ్మిన సంవత్సరాలుగా భావింపబడినది. స్వాతంత్ర్య ఆలోచన ఫలితంగా 1789లో సంభవించిన ఫ్రెంచ్ విప్లవము నందు తారతకమంత్రములైన "స్వేచ్ఛ, సమానత్వం మరియు సోదరభావము" అనునవి విలీనమైనవి. విప్లవకారక శక్తులను, అది పెంచి పోషించిన ఆలోచనలను, విప్లవము యొక్క సంభవములను "నెపోలియన్ బోనోపార్టే" అణచివేసెను. అతని కొన్ని సంవత్సరాల పాలన విజయవంతమైన మార్గములో పయనించినది.



నెపోలియన్ బోనపార్ట్

1805వ సంవత్సరంలో సముద్రముపైన ఆధిపత్యం సాధించలేనందువలన, బ్రిటీషువారిపై అతని నావికాదళం అపజయము పొందినది. 1808వ సం॥ స్పెయిన్ దేశము యుద్ధము ప్రకటించెను. వెల్లింగ్‌టన్ నాయకత్వములో బ్రిటీషు సైనికదళము, ఫ్రెంచ్ సైనికదళమును ద్వీపఖండము నుండి పారద్రోలింది.

నెపోలియన్ 600,000 మంది యోధులు కలిగిన గొప్ప సైనిక బృందంతో 1812వ సం॥ రష్యాపై దండయాత్ర చేసెను. అయితే, ఫ్రెంచ్ సైనికదళం అపజయం పొంది, వెనుకకు మరలించబడినది.

12th_History_Telugu_Medium_Chapter_12.indd 221 15/03/2023 15:16:31

నెపోలియన్ పదవిని కోల్పోయిన తరువాత (1814) 'ఎల్బా'లో తలదాచుకొనెను. అయితే అధికారమును మరల పొందవలెనన్న భావనతో 1815వ సం॥ ఫ్రాన్సుకు తిరిగివచ్చాడు. అయిననూ అతను ఆంగ్ల, బెల్జియం మరియు పర్షియన్ల సేనలు 'వాటర్‌లూ' అనుచోట అతనిని ఓడించినవి. చివరికి నెపోలియన్ పడమటి అట్లాంటిక్‌లోని 'సెయింట్ హెలన్' అను దీవికి పంపబడెను. అక్కడ తన శేష జీవితమును కొనసాగించి మరణించెను.

నెపోలియన్ పతనము తరువాత నలభై సంవత్సరాలు అస్థిర శాంతి నెలకొన్నది. 1854 నుండి 1871 మధ్యకాలంలో జరిగిన యుద్ధాలకు రెండు కారకాలు దోహదం చేశాయి. (I) రాచరికం యొక్క పునర్జీవనము మరియు విప్లవ కాలమందలి అకృత్యాలు మరియు అణచివేత చర్యలు మరలా ప్రారంభంకావడం. పాతరోజులు తిరిగి వచ్చిన తరువాత పాలకులు గతంలోని పాఠములను మరచిపోయి, తిరిగి నియంతృత్వం వైపుగా పయనించిరి. (II) వియన్నా కాంగ్రెస్‌లో (1815) పాల్గొన్న దౌత్యవేత్తలు జాతీయవాద సూత్రములను విస్మరించి, అమలుచేయలేని భౌగోళిక సరిహద్దులను నిర్ణయించారు.



వియన్నా కాంగ్రెస్ (1815)

వియన్నా కాంగ్రెస్ మాటర్నిక్ అధికారంలోని రాచరికం యొక్క పురోగతికి మద్ధతిచ్చిననూ, నూతన సాంప్రదాయ శక్తులు యూరప్ సమాఖ్య ద్వారా ఆధిపత్యాన్ని ప్రదర్శించాయి. స్వాతంత్ర్య



12th_History_Telugu_Medium_Chapter_12.indd 222 15/03/2023 15:16:31

ఉద్యమాలను అవి తీవ్రముగా అణచివేశాయి. విదేశీయుల సహాయంతో ప్రజా తిరుగుబాటును అణచివేసేందుకు నేపుల్స్(1820)లో ఆస్ట్రియన్ దళాలు మరియు స్పెయిన్‌లో ఫ్రెంచ్ దళాలు (1822) చొరవ చూపాయి. ఐరోపాలోని ఏ దేశంలోను స్వాతంత్ర్యానికి కొంచెం కూడా చోటు లేకుండెను. అమెరికా విప్లవము మరియు ఫ్రెంచ్ విప్లవుల ఫలితంగా రెండు దేశముల ప్రజాస్వామ్యము మరియు రాజకీయ స్వేచ్ఛను గురించిన ఆలోచనలను సుసంపన్నం చేయడానికి మరియు విస్తృతపరచుటకు స్వతంత్ర ఆలోచనాపరులు మద్ధతునిచ్చారు. ప్రగతిశీల ఆలోచనాపరులు మరియు ఉదారవాద సిద్ధాంతకర్తలు, ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనముపై విశ్వాసం కలిగియుండాలని కృషితో సాధించడానికి ప్రయత్నించారు. కానీ ప్రజాస్వామ్యము పేదరికమును నిర్మూలించడానికి మరియు వర్గవ్యత్యాసాలను తొలగించడానికి స్పష్టమైన పరిష్కారాలను అందించలేదు. 19వ శతాబ్దమున ఐరోపా దేశములో పెట్టుబడిదారీ విధానము, సామ్రజ్యవాదము, జాతీయవాదము మరియు బహుళజాతీయవాదము, శ్రేయస్సు, పేదరికము మొదలగునవి విచిత్ర కలయికతో కూడియుండెను.

పారిశ్రామిక విప్లవము గృహనిర్మాణమునకు సంబంధం ఉన్న వృత్తిని అంతంచేసి, కార్మికులను కర్మాగారముల వద్ద స్థిరపడటానికి బలవంతంచేసింది. వారికోసం పొడవైన నివాస భవంతులు కట్టించారు. వారి వేతనం ఆమోదయోగ్యం కానిది (చాలా తక్కువ) మరియు పనిగంటలు పదిహేను నుండి పద్దెనిమిది గంటలుగా కేటాయించబడెను. మహిళలు మరియు పిల్లలు పెద్దసంఖ్యలో పనిచేయుచుండిరి. కర్మాగారములు కొద్దిమంది పెట్టుబడిదారీ యజమానుల ఆధీనంలో ఉండినది. వీరి ఉద్దేశం సంయమనం లేకుండా ఎక్కువ లాభాలను కూడబెట్టడం. ప్రారంభంలో కార్మికులు సమన్వయము లేకుండా తమ యజమానులపై పూర్తిగా ఆధారపడి జీవించెడివారు. కార్మికులలో సమగ్ర వ్యవస్థ మరియు సంఘీభావము ఉంటే మాత్రమే శాశ్వత పురోగతి సాధ్యమగును. అట్లులేనిచో శాశ్వత అభివృద్ధి జరుగుటకు వీలులేదని భావించిరి. కాబట్టి, త్వరలోనే వర్తక సంఘములను ఏర్పాటు చేయవలెనని కోరినారు. వర్తక సంఘములు చట్టవిరుద్ధమని ప్రారంభకాలంలో ప్రభుత్వములు ప్రకటించాయి. మునుపటి అధ్యాయంలో పేర్కొన్నవిధంగా చాలామంది ముఖ్యనాయకులు ఖైదుచేయబడినారు మరియు దేశం నుండి బహిష్కరించబడినారు. 1824వ సం॥ కార్మిక సంఘములు చట్టపరమైన గుర్తింపును పొందినవి. కార్మిక సంఘములు అభివృద్ధి పొందిన తరువాత ప్రత్యామ్నాయ పెట్టుబడి విధానముగా రూపుచెంది, దేశములను సాంఘీకరించడానికి, ఆకృతిపరచడానికి, కార్మికుల కోరికలను పరిరక్షించడానికి అనేకమందికి మార్గదర్శకంగా యుండినవి. ఫ్రాన్సులోని ప్యారిస్ కమ్యూన్ ప్రకారము బ్రిటీషు కార్మిక వర్గ పోరాటం చార్టిస్ట్ ఉద్యమంగా పరిణామం చెంది, పెట్టుబడిదారీ విధానం కోసం తీవ్రముగా పోరాడిన బూర్జువాదేశ

యూరప్ సమ్మేళనం: నెపోలియన్ పాలనానంతరం ప్రధాన యూరోపియన్ శక్తులైన ఆస్ట్రియా,ప్రష్యా, రష్యా మరియు బ్రిటన్‌లచే, ఐరోపా యొక్క గొప్పతనము మరియు అధికార సమతాస్థితిని పరిరక్షించుట కొరకు 'యూరప్ సమ్మేళనం' ఏర్పరచబడెను. 1815-1848 సం॥ మధ్యకాలంలో యధాతథ స్థితిని కాపాడుకోవాలనే ఉద్ధేశ్యాన్ని వ్యక్తంచేసిన ఈ అగ్రశక్తులు పౌరకలహాలతో బెదిరింపులకు గురియైన దేశముల అంతర్గత వ్యవహారములలో జోక్యము చేసుకొన్నది. దీనినే మెటర్నిక్ కాలమని అంటారు.



మెటర్నిక్

12th_History_Telugu_Medium_Chapter_12.indd 223 15/03/2023 15:16:31

సహకారంతో కార్మిక సంఘాలను అణచివేయడానికి తీసుకొన్న చర్యలను గురించి ఈ పాఠములో మనము చదువగలను.

నెపోలియన్ పరిపాలనలో ఇటలీ మూడు రాజకీయ విభాగములుగా విభజింపబడెను. ఐక్య ఇటలీకి ఉద్దేశించిన ఈ ప్రయత్నానికి 1815లో జరిగిన వియన్నా కాంగ్రెస్ ముగింపు తెచ్చినది. ఎనిమిది రాష్ట్రములుగా విభజింపబడిన ఉత్తర ఇటలీని పూర్తిగా జర్మన్ మాట్లాడు ఆస్ట్రియన్లకు అప్పగించారు. జర్మనీ కూడా 38 రాష్ట్రముల సమాఖ్యగా ఏర్పడి, ఆస్ట్రియన్ నాయకత్వముచేత నిర్వహించబడినది. అయితే, ఇటలీ మరియు జర్మనీలలో జాతీయవాద భావనలు మసకబారలేదు. ఇటలీ మరియు జర్మనీ తమ సరిహద్దులలో ఉన్న ప్రాంతములతో ఐక్యమై ప్రత్యేక దేశాలను ఏర్పాటు చేసుకొన్నాయి.

12.1 సోషలిస్టు భావజాలం పెరుగుదల మరియు జాతీయవాదము యొక్క పుట్టుక



ఎటియన్నె-గ్రాబియల్ మోర్యాలీ

నవీన కాలంలో సోషలిస్టు ఉద్యమ మద్ధతుదారులు మరియు ఆర్థిక వేత్తలచే ఆహారము మరియు వస్తువుల ఉత్పత్తి మరియు వినియోగంపై పలు పరిశోధనలు చేపట్టబడెను. ఆదర్శ ప్రపంచ అలోచనాపరుడు 'ఎటియన్నె-గ్రాబియల్ మోర్యాలీ' యొక్క పుస్తకం "కోడ్-డి-లా-నేచర్" (1755)లో వ్యక్తిగత ఆస్తులను ఖండించి సామాజిక జాతీయవాద సంస్థలను ప్రతిపాదించెను. ఇతడు 19వ శతాబ్దములోని సోషలిస్టు సమాజానికి ఒక మార్గదర్శకుడుగా నిలబడెను. ఫ్రెంచ్ విప్లవ కాలంలో ప్రసిద్ధ విప్లవకారుడైన 'ఫ్రాంకోయిస్ బాబేఫ్' రైతులు మరియు కార్మికుల అవసరములను విప్లవము వెల్లడించలేదనెను. వ్యక్తిగత ఆస్తి హక్కును ఖండించిన ఇతడు, భూములను జాతీయ హక్కుగా చేయాలని పిలుపునిచ్చెను.

దార్శనిక సామ్యవాదం (Utopian Socialism)

ఐరోపాలో ప్రారంభకాల సోషలిస్టులు ఎవ్వరూ విప్లవకారులు కాదు. వారు సమాజములోఉన్న ప్రతి ఒక్కరి యొక్క పనిని మరియు వారి ప్రయత్నాల ఫలితమును పంచుకొన్నారు. అదేవిధంగా, సహకార సమాజమును ప్రతిపాదించిరి. కార్ల్‌మార్క్స్ మరియు ఫ్రెడ్రిక్ ఎన్‌గల్స్ తమకు ముందు నివసించుచుండిన సామ్యవాదులను గుర్తించుటకు 'దార్శనిక సామ్యవాదము' అను పదమును ఉపయోగించిరి. ఇది ఉత్పత్తి మూలాధార వనరులను ఉమ్మడి ఆస్తిగా భావించెడి ఆదర్శ సమాజమును ఏర్పాటుచేయుటలో ఎక్కువ ఆసక్తిని చూపినది. వీరు పేదరికం మరియు నిరుద్యోగ సమస్యలులేని సమాజంగా మార్పులు తెచ్చుటకు అనేక విధములైన దూరదృష్టి ఆలోచనలను ప్రవేశపెట్టిరి. వీరు ఐరోపా మరియు అమెరికాలో పలువందల రకాలైన ఆదర్శసమూహాలను ఏర్పరచిరి. "క్లాడి హెన్రి సెయింట్ సైమన్ ప్రాన్‌కోయిస్ -మ్యారై చార్లెస్ - ఫోరియర్" మరియు "రాబర్ట్ ఓవన్" మొదలగువారు ప్రముఖ దార్శినిక సామ్యవాదులు.

క్లాడి హెన్రీ సెయింట్ సైమన్ (1760-1825) (Claude Henri Saint-Simon (1760–1825))



సెయింట్ సైమన్

సెయింట్ సైమన్, బ్రిటీషువారికి వ్యతిరేకంగా అమెరికన్ స్వాతంత్ర్య యుద్ధంలో పాల్గొన్న ఉన్నత వర్గానికి చెందిన ఫ్రెంచ్ పౌరుడు. విజ్ఞానము దాని అభివృద్ధిపై ఎక్కువ నమ్మకము కలిగిన ఇతను సమకాలిక ఫ్రెంచ్ సమాజము ఫ్యూడలిజంపై

12th_History_Telugu_Medium_Chapter_12.indd 224 15/03/2023 15:16:32

ఆధారపడియున్నదని విమర్శించెను. ఇతను సామాజిక నిర్మాణములో మాతాధికారులున్న చోటును విజ్ఞానశాస్త్రవేత్తలతో నింపవలెనని ఆదేశించారు. రాజకీయంగా ప్రభావవంతమైన ధనవంతులు, పేదలకు వ్యతిరేఖముగా తమ స్థానమును నిలబెట్టుకోవడానికి పేదల జ్ఞానాభివృద్ధిని అడ్డుకొనడం ద్వారా సాధించగలిగారని సూచించెను. తన "క్రొత్త క్రైస్తవ మతం" పుస్తకంలో పేదల ప్రగతికి క్రైస్తవమత సూత్రాలను అనుసరించాలని వక్కాణించెను.

చార్లెస్ ఫోరియర్ (Charles Fourier (1772–1837))

ప్రారంభకాల ఆదర్శవాద సామ్యవాదులలో చార్లెస్ ఫోరియర్ ఒకరు. సాంఘిక వాతావరణము మానవాళికి ఆందోళన కలిగించే ముఖ్యకారణమని ఆయన అభిప్రాయం. ప్రతి ఒక్కరికి కనీస అవసరాలను నెరవేర్చడం ద్వారా ఆర్థిక మరియు సామాజిక అసమానతలను అధిగమించవచ్చునని చార్లెస్ వాదించారు. మానవ స్వభావం మంచితనాన్ని కలిగి ఉన్నదని పేర్కొన్న ఇతడు '.అసలు పాపం" అను మత సాంప్రదాయమును తిరస్కరించాడు. సయోధ్య అనునది విశ్వం యొక్క నియమం అని గ్రహించిన ఇతను, ప్రకృతికి అనుగుణమైన నిజాలన్నియు సమాజానికి కూడా నిజమని తెలియజేశాడు. ఇతడు 'ఫాలన్‌స్టెర్స్' అని పిలువబడు ఒక సహకార సమాజమును ఊహించెను. లాభము మరియు నష్టములను సరి సమానముగా స్వీకరించుటకు ఇది తోడ్పడగలదని అతడు భావించెను.



చార్లెస్ ఫోరియర్

రాబర్ట్ ఓవన్ (1771–1858) (Robert Owen (1771–1858))

మాంచెష్టర్ నగరములోని కర్మాగార యజమానుల్లో మానవత్వము కలిగియున్నటు వంటివారు రాబర్ట్ ఓవన్. కర్మాగార కార్మికుల దుర్భర జీవితాన్ని చూసి అతను విభ్రాంతి చెందెను. తన కర్మాగారములోని కార్మికుల సంక్షేమము కొరకు అనేక సంస్కరణలను ప్రవేశపెట్టి, వారి అభివృద్ధికి పాటుపడెను. పిదప తన కర్మాగారములో పదేళ్ళు వయస్సుకు లోపల ఉన్న పిల్లలను నియమించడానికి నిరాకరించెను. కాలక్రమేణా ఇతను వ్యక్తిగత ఆస్తులు మరియు లాభములపై మరింత విమర్శలు చేశాడు. ఇతను సహకార సంఘాలను ఏర్పాటుచేసి తద్వారా వ్యవసాయ ఉత్పత్తులను మరియు కర్మాగార ఉత్పత్తులను అభివృద్ధిచేయుటలో ముందంజ వేసెను. అతని యొక్క పుస్తకం "ఎ న్యూ వ్యూ ఆఫ్ సొసైటీ" (A New View of Society) 1818వ సం॥ ప్రచురించబడింది. ఇందులో జాతీయ విద్యావిధానం, నిరుద్యోగులకు ప్రభుత్వ ఉపాధి కల్పించడం మరియు పేదరిక వ్యతిరేక చట్టములపై విపులంగా చర్చించియుండెను. ఇతని చర్యలకు బ్రిటీష్ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలుపుతూ 1819వ సం॥ కర్మాగార చట్టమును ప్రవేశపెట్టెను. రాబర్ట్ ఓవన్ 1920వ మధ్యకాలంలో సహజీవనము మరియు సహకారం ఆధారంతో దార్శనిక సామ్యవాదం అను సిద్ధాంతమును అభివృద్ధి చేసెను. అతని ఇతర గొప్ప కార్యకలాపములు 'గ్రాండ్ నేషనల్ కన్సాలిడేటెడ్ ట్రేడ్ యూనియన్ (1834), కోఆపరేటివ్ కాంగ్రెస్ (1831–1835)' అను సంఘాలను ఏర్పాటు చేయుట.



రాబర్ట్ ఓవన్

దారిద్ర్య నివారణ చట్టాలు: వృద్ధులు, రోగులు, పేదలు మరియు నిరుద్యోగులకు ఉపశమనం కలిగించడానికి క్వీన్ ఎలిజబెత్ (1597–98) కాలంలో బ్రిటన్‌లో ఈ చట్టములు అమలుచేయబడినవి.)

12th_History_Telugu_Medium_Chapter_12.indd 225 15/03/2023 15:16:32

ఫియరీ జోసెఫ్‌ప్రౌధన్ (1809-1865) (Pierre-Joseph Proudhon (1809–1865))

ఫ్రెంచ్ అరాజరిక ఆలోచనాపరుడైన ఫియరీ జోసెఫ్‌ప్రౌధన్ సోషలిస్టు భావాల వ్యాప్తికి ముఖ్యకారకుడు. ఇతను మధ్యతరగతి ఆదర్శవాద సామ్యవాదులవలె కాకుండా కార్మిక వర్గంలో పుట్టి పెరిగినవారు. సహకార సామాజిక వ్యవస్థల నుండి ప్రేరణపొందిన ప్రౌధన్ ఇతర అరాజరిక అలోచనాపరులతో కలిసి దేశాన్ని వ్యతిరేకించిన విప్లవమును విశ్వసించారు. అతను "ఆస్తులు అంటే ఏమిటి?" శీర్షికతో కరపత్రాలను ముద్రించెను. అందులో "అన్ని ఆస్తులు దొంగలించబడ్డాయి" అని తెలిపెను. సామాజిక సంస్థల ఏర్పాటుకు కార్మికులే ఆధారం అని అతని నమ్మకం. అన్ని రకాలైన ప్రభుత్వాలు అణచివేతను చేపట్టునని ఇతను అభిప్రాయపడెను. దేశ రాజరిక ప్రభుత్వం స్థానంలో స్వయం ప్రత్తిపత్తి కలిగిన సామాజిక సంఘాల సమాఖ్య ఉద్భవించాలని పట్టుబట్టారు. 1848-49 వరకు జాతీయ అసెంబ్లీలో సభ్యుడిగా ఉండినప్పుడు పొందిన అనుభవం అసంతృప్తిగానే ఉండినది. 19వ శతాబ్దపు మధ్యకాలంలో అతని ఆలోచనలు ఫ్రాన్స్‌లోని శ్రామిక ప్రజలలో ప్రభావితమైనది. అతని అడుగు జాడలను అనుసరించిన కొందరు 1864వ సం॥ 'అరవై అంశాల ప్రకటన'ను వెలువరచిరి. 1789వ సం॥ జరిగిన ఫ్రెంచ్ విప్లవము రాజకీయ సమానత్వమును మాత్రమే తీసుకొని వచ్చినదని, ఆర్థిక సమానత్వమును కాదని ఈ ప్రకటనలో నివేదించబడెను. కార్మిక వర్గానికి కార్మికులే ప్రాతినిధ్యం వహించాలని ఇతను పట్టుబట్టాడు. 1863వ సం॥ ఫ్రెంచ్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో మూడు కార్మికవర్గములకు చెందిన అభ్యర్థులను పోటీచేయించిరి. అయితే వారు ఎన్నికలలో విఫలమయ్యారు. ప్రజా సమ్మె ద్వారా ప్రభుత్వాన్ని పడగొట్టి, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకోబడిన సహకార సంఘాలతో ఏర్పడిన ప్రభుత్వాన్ని ఏర్పరచాలని కోరుకొన్న రష్యా అరాజరికవాద ఆలోచనాపరుడు "మైకేల్ అలెగ్జాన్‌డ్రోవిక్ బాకునిన్" ను, ప్రౌధన్ ఆలోచనలు బలంగా ఆకట్టుకొన్నాయి.



ప్రౌధన్

అరాజరికవాదం (Anarchism): రాచరిక ప్రభుత్వం మరియు సమాజవ్యవస్థను ఎలాంటి బలప్రయోగం చేయకుండా, తొలగించి స్వచ్ఛంద ప్రతిపదిక కలిగిన సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలెనని విశ్వసించెవారు, "అరాచరిక వాదులు" అనబడిరి.

లూయా జీన్ జోసఫ్ బ్లాన్క్ (1811-1882) (Louis Jean Joseph Charles Blanc (1811-1882))



లూయా బ్లాన్క్

అత్యంత ప్రభావ శీలి, ఫ్రెంచ్ సోషలిస్టు లూయా బ్లాన్క్ 1839లో ''రెవ్యూ-డు-ప్రోగ్రెస్'' అను ఆధునిక భావజాల పత్రికను ప్రారంభించి, తద్వారా ఆధునిక ఆలోచనలను అభివృద్ధి చేశాడు. లూయా బ్లాన్క్ యొక్క ముఖ్యమైన వ్యాసములు "కార్మికుల సంఘము" (ఆర్గనైజేషన్ ఆఫ్ లేబర్) అనుపేరుతో 1839వ సం॥ ధారావాహికంగా ప్రచురించబడెను. జాతీయనిధులతో కార్మిక నియంత్రిత "సాంఘిక కార్ఖానా"ల ద్వారా అందరికీ ఉద్యోగ అవకాశములు కల్పించవచ్చునని, తద్వారా క్రమక్రమముగా సోషలిస్ట్ సమాజాన్ని సాధించవచ్చునని లూయా బ్లాన్క్ తన రచనలలో పేర్కొనెను. అధికార ప్రభుత్వ మద్దతు లేకుండాసోషలిస్టు సమాజమును సాధించలేమని లూయా బ్లాన్క్ వాదించాడు. నిరుద్యోగులకు ఉద్యోగఅవకాశాలు కల్పించడానికి తన పలుకుబడిని ఉపయోగించాడు. ఫ్రాన్సు దేశములో 1848వ సం॥ ఏర్పడిన తాత్కాలిక ప్రావిన్సియల్ ప్రభుత్వంలో ఇతడు సభ్యుడిగా నియమింపబడెను. తన పరపతిని ఉపయోగించి నిరుద్యోగులకు పలు కార్ఖానాలను

12th_History_Telugu_Medium_Chapter_12.indd 226 15/03/2023 15:16:32

(శిక్షణాలయాలు) నిర్వహించుట ద్వారా వారికి ఉపాధి కల్పించుటకు మార్గము చేసెను.

కార్ల్‌మార్క్స్ మరియు వైజ్ఞానిక సోషలిజం (Karl Marx and Scientific Socialism)



కార్ల్‌మార్క్స్



ఫ్రెడరిక్ ఏంగెల్స్

కార్ల్‌మార్క్స్ (1818–1883) మరియు ఫెడరిక్ ఏంగెల్స్ (1820–1895) సోషలిజం ఆలోచనల వ్యాప్తికి గొప్ప సేవను అందించారు. కాలక్రమేణా వారి ఆలోచనలు మార్క్సిజం లేదా కమ్యూనిజం అని పిలువబడెను. వారు తమ సోషలిజం ఆలోచనలు "వైజ్ఞానిక సోషలిజం" కు సంబంధించినవని పేర్కొన్నారు. మార్క్స్ మరియు ఏంగెల్స్ 1848వ సం॥ విప్లవకాలంలో "ది కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టో" అను పుస్తకమును ప్రచురించిరి. అందులో కార్మికులను సమీకరిస్తూ ఇవ్వబడిన అత్యంత ప్రసిద్ధి చెందిన "ప్రపంచ కార్మికులారా! ఏకంకండి! మీరు కోల్పోవునది ఏమియూ లేదు, ధరించిన సంకెళ్ళు తప్ప!" అను వాక్యం చోటుచేసుకొన్నది.

పెట్టుబడిదారీ విధానం భూస్వామ్య వ్యవస్థను మార్చిన విధంగానే సోషలిజం పెట్టుబడిదారీ విధానమును మార్చగలదని మార్క్స్ యొక్క నమ్మకం. కార్మిక ప్రోత్సాహక సంపన్నులు మరియు కార్మిక వర్గాల మధ్య భారీ సామాజిక అసమానతలు ఉన్నాయని మార్క్స్ తన సిద్ధాంతములో పేర్కొన్నాడు. ఎక్కువ సంఖ్యలోని ఉద్యోగులు తమ వర్గ స్పృహతో ప్రగతి సాధించుటకు, అదేవిధంగా పాలకవర్గ స్పృహతో జీవించెడి అల్పసంఖ్యాక ప్రజలను వ్యతిరేకించుటకు విద్యా ప్రగతి కారణమని భావించెను. ఏదో ఒక వర్గ స్పృహతో కార్మికులు అధికారమును స్వాధీనము చేసుకొని క్రొత్త సామాజిక క్రమానికి పునాదివేస్తారని ఆయన ఒక ప్రవచనంగా చెప్పినారు.

1867లో కార్ల్‌మార్క్స్ తన పుస్తకం "దాస్ క్యాపిటల్" యొక్క మొదటి సంపుటిలో పెట్టుబడిదారీ విధానంపై పలు విమర్శలను గుప్పించాడు. ఈ పుస్తకములో కార్మిక వర్గము (శ్రామికులు) పెట్టుబడిదారులచే దోపిడీచేయబడుదురని కార్ల్‌మార్క్స్ తెలియజేసిరి. 1864లో అతని ధృఢమైన ఆలోచనతో "అంతర్జాతీయ పురుష కార్మికుల సంస్థ" ను ఏర్పాటు చేసెను. అంతర్జాతీయ శ్రామిక ప్రజల సమాఖ్యను ఏర్పాటు చేయడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశం. అంతర్జాతీయ కార్మిక ఉద్యమములో మితవాదుల జోక్యంలేకుండా 'పెర్డినాండ్ లాసాల్లే మరియు బాకునిన్' వంటి సోషలిస్టులు ప్రవేశించకుండా మార్క్స్ కడు జాగ్రత్తగా వ్యవహరించాడు. అంతర్జాతీయ కార్మిక వ్యవస్థను ఏకీకృతం చేయడానికి ఆయన చేసిన ప్రయత్నాలు విఫలమై, 1876లో అవి పూర్తిగా కుప్పకూలింది. ఏదేమైనా ఐరోపాలో అనేక సోషలిస్ట్ పార్టీలు ఉద్భవించాయి. అవి: 1875లో జర్మన్ సోషియల్ డెమోక్రటిక్ పార్టీ, 1879లో బెల్జియన్ సోషలిల్ట్ పార్టీ, 1871లో ప్యారిస్ కమ్యూన్, 1905లో సోషలిస్ట్ పార్టీ. రెండవ అంతర్జాతీయ సభ 1889లో ప్యారిస్‌లో ప్రారంభమై మొదటి ప్రపంచ యుద్ధము ప్రారంభమైనంత వరకు సోషలిస్ట్ ఉద్యమాలపై తన ప్రభావములను చూపింది.

ఇంగ్లాండులో రాజ్యాంగ సంస్కరణోద్యమము (Chartism in England)



ప్రజల హక్కుల శాసన ఉద్యమం

ఇంగ్లాండు యొక్క కార్మిక వర్గ ఉద్యమాలు అక్కడ పనిచేయు శాసన సంస్కరణోద్యమము యొక్క

12th_History_Telugu_Medium_Chapter_12.indd 227 15/03/2023 15:16:33

నేపథ్యం ఆధారంగా రూపొందియుండెను. రాజ్యాంగ సంస్కరణ ఉద్యమమనగా కలహము లేదా తిరుగుబాటు కాదు. ఇది ఒక వ్యవస్థీకృత ఉద్యమం. 1830లో ఫ్రెంచ్ విప్లవము యొక్క ప్రభావము ఇంగ్లాండులో పోరాట రూపాన్ని సంతరించుకొన్నది మరియు దానిని కార్మికులచే తిరుగుబాటుగా మార్చింది. తిరుగుబాటు యొక్క విభిన్న ధోరణులు కలిసి ప్రజా హక్కుల శాసనసంస్కరణ ఉద్యమమునకు కారణమైనది. రాజ్యాంగవాదులు, వారి ఆలోచనలను 'ద ఫ్యూర్ మ్యాన్స్ గార్డియన్', 'ద చార్టర్' 'ద నార్తర్న్ స్టార్', 'ద చార్టిస్ట్ సర్యూలర్' వంటి వార్తాపత్రికల ద్వారా ప్రచారం చేసిరి. 1837లో ప్రారంభించబడిన, చార్టిస్ట్ ఉద్యమ ప్రధాన పత్రిక 'ద నార్తర్న్ స్టార్' త్వరలో టైమ్స్ పత్రికకు సమానంగా పంపిణీ చేయబడింది. ప్రతి పారిశ్రామిక ప్రాంతంలోని కర్మాగారములలో, ప్రజా ఆహారనిలయములలో, నిరక్షరాస్యులకు ప్రచురించిన వ్యాసములలోని సమాచారములు చదివి వినిపించబడినది.



విలియం లోవెట్ట్

1838-39వ సం॥ మధ్యకాలంలో జరిగిన సమావేశములలో కొన్ని లక్షల మంది కార్మికులు పాల్గొన్నారు. లండన్‌కు చెందిన 'విలియం లోవెట్టా అసోసియేషన్ ఆఫ్ వర్కింగ్‌మెన్' సభ్యుడు విలియం లోవెట్ ఈ సమావేశాలలో రాజ్యాంగవాదులు కోరుకొన్న ఆరు ముఖ్యాంశాలను పరిచయం చేసెను. వాటిపై లోతైన చర్చలను అధ్యయనాన్ని చేపట్టారు. ఆరు ప్రధాన అంశాలు క్రింది విధంగా ఉన్నవి.

1) అందరికీ ఓటు హక్కు
2) రాజకీయ బెదిరింపుల నుండి తప్పించుకొనుటకు బ్యాలెట్ కాగితములపై ముద్రవేయడం
3) అభ్యర్థులకు ఆస్తిని అర్హతగా నిర్ణయించకూడదు.
4) పేదలను ఎన్నికలలో పోటీచేయుటకు, ఎన్నికకావడానికి ఆర్థిక ప్రోత్సాహకమును మరియు పదవులను ఇవ్వడం
5) సమాన ఎన్నికల జిల్లాల ఏర్పాటు మరియు సమాన ప్రాతినిధ్యం కల్పించడం
6) వార్షిక పార్లమెంటుల ఏర్పాటు

ప్రజా వ్యతిరేకత, అశాంతి ఏర్పడుతుందనే పుకార్లతో భయపడిన ప్రభుత్వము, సైన్యమును కర్మాగారములు ఉన్న ప్రాంతములకు తరలించెను. లాంకాషైర్ అను నగరంలో కార్మికులు 1842వ సం॥ సమ్మెకు దిగిరి. వీరు కర్మాగారములకు వెళ్ళి ఇతర కార్మికులను కూడా తమతోపాటు పోరాటంలో పాల్గొనమని నిర్బంధిచుట ద్వారా, పోరాటములో ఉద్రిక్త పరిస్థితులను కల్పించిరి. 1848వ సం॥ ఫిబ్రవరి విప్లవము యొక్క ప్రభావము ఐరోపా అంతటా వ్యాపించడంతో పెద్ద సంఖ్యలో కార్మికులు సంఘర్షణకు సిద్ధమయ్యారు. అల్పసంఖ్యాక మధ్యతరగతి ప్రజల మద్ధతుతో ప్రభుత్వము స్థిరంగా నిలబడినది. దక్షిణ లండన్ నందలి కెన్నింగ్‌టన్‌లో 50,000 మంది కార్మికులు సమావేశమైన్నుడు, రాజ్యాంగ ఉద్యమ నాయకులు కూడా సరియైన పరిష్కారమును నిర్ణయించలేకపోయిరి. అదేసమయములో ప్రభుత్వము చాలామందిని ఖైదుచేసి అందులో సగం మందిని లండన్‌లోని సైనిక శిబిరంలో ఉంచింది.

రాజ్యాంగ సంస్కరణోద్యమము వివిధ సమూహములతో మరియు వివిధ రకాలైన ఆలోచనలతో నిండియుండెను. దీని నాయకులు ప్రభుత్వ మద్ధతుదారులు మరియు ప్రభుత్వ వ్యతిరేకవాదులు అనెడి రెండు వర్గాలుగా ఉండిరి. ఇందువలన రాజ్యాంగ శాసనత్వవాదము విజయవంతము కాలేదు. సంస్కరణోద్యమ కోరికలు 1832 సం॥ సంస్కరణ చట్టములో చేర్చకపోయినప్పటికీ, తదనంతరం 1867 మరియు 1884 సం॥ నాటి పార్లమెంటరీ సంస్కరణ చట్టాలలో గణనీయంగా చేర్చబడినవి.

జూలై విప్లవము (1830)
(July Revolution (1830))

బోర్‌బన్ రాజు పదవ చార్లెస్ నవంబరు26, 1830వ సం॥ నాలుగు అత్యవసర చట్టాలను రూపొందించాడు. తద్వారా 1) ప్రతినిధుల సభను

12th_History_Telugu_Medium_Chapter_12.indd 228 15/03/2023 15:16:33



జూలై విప్లవము

రద్దుచేయడం 2) పత్రికా స్వేచ్ఛను రద్దుచేయడం 3) నాల్గింట మూడువంతులు ఓటర్ల ఓటు హక్కులను రద్దుచేయడం 4) ప్రతినిధులను ఎన్నుకోవడానికి క్రొత్త ఎన్నికలను ప్రకటించడం వంటి ఉత్తర్వులను ఆయన జారీచేశారు. దీని వలన 1795వ సం॥ తరువాత ప్యారిస్ ప్రజలు తిరుగుబాటు చేస్తూ, పెద్ద సంఖ్యలో బయటకు వచ్చారు. రాజుగారి బలగాలు తిరుగుబాటును అణచలేకపోయాయి. పదవ చార్లెస్ విదేశాలకు తరలింపబడెను. అతని తరువాత అతని బంధువు ఓర్లీన్స్ నగరమునకు చెందిన లూయిస్ ఫిలిప్ మధ్యతరగతి ప్రజల మద్ధతుతో పదవిని చేపట్టెను. ఈ వ్యూహం ఫ్రాన్స్‌లో విజయవంతమైనది. కానీ, ఐరోపాలోని ఇతర ప్రాంతములలో తిరుగుబాటు నిరంతరం కొనసాగింది. నెదర్లాండులో విప్లవం విజయవంతం అయిన తరువాత బెల్జియం విభజింపబడి, దానికి స్వాతంత్ర్యము ప్రకటించబడినది. తురుష్కుల పాలనలో అవస్థలు అనుభవించిన గ్రీకులు. గొప్ప శక్తుల మద్ధతుతో 1832వ సం॥ విముక్తి పొందారు. కానీ రష్యన్ చక్రవర్తికి వ్యతిరేకంగా పొలాండు చేపట్టిన పోరాటం పరాజయం పొందినది.



పదవ చార్లెస్

ఫిబ్రవరి విప్లవము (1848)
(February Revolution (1848))



ఫిబ్రవరి విప్లవము

ప్యారిస్ నగరములో, ఫిబ్రవరి నెలలో ఉద్భవించిన ప్రజాతిరుగుబాటు సంస్కరణ నినాదాలు వారి దేశభక్తిని ప్రతిబింబించుటతోబాటు, సైనికులు, అంతఃపురం, రాజభవనముల లోకి ప్రవేశించింది. ఫిబ్రవరి 1848లో కింగ్ లూయీ-ఫిలిప్ పదవీచ్యుతి చేయబడి దేశం విడిచి వెళ్ళెను. ఫ్రెంచ్ విప్లవకారుడు లామార్టే వెనుక నిరసనకారులు దన్నుగా నిలిచారు. కొంతకాలం పిదప లూయీ బ్లాన్క్ కూడా వారితో వచ్చి చేరాడు. ఏప్రిల్ 1848 ఎన్నికలలో పురుషులందరికి ఓటు హక్కు కల్పించబడి, మితవాదులు అధిక సంఖ్యలో ఎన్నుకొనబడ్డారు. అయితే, సోషలిస్టులు కొద్ది మంది మాత్రమే ఎన్నికయ్యారు. క్రొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు లూయీ బ్లాన్క్ రూపొందించిన కార్మిక కార్ఖానాలను మూసివేసిరి. ఇది సామాజిక క్రమాన్ని ప్రమాదంలో పడేయవచ్చని వారు వాదించిరి. దీని వలన కార్మికులు ప్రతీకారం ప్రభుత్వమును వ్యతిరేకించి పోరాటాలు చేశారు. ఈ పోరాటంలో జూన్ 24 మరియు 26ల మధ్య వేలాదిమంది మరణించారు. 11,000 మంది విప్లవకారులు జైలుపాలైనారు మరియు దేశము నుండి బహిష్కరించబడ్డారు. ఇది "జూన్ రక్తపు రోజులు" అని పిలువబడెను. అసెంబ్లీ ఆమోదించిన క్రొత్త రాజ్యాంగం ప్రకారము ఎన్నికలు జరిగినవి. నెపోలియన్ బోనాపార్టే అల్లుడు



లూయి ఫిలిప్

12th_History_Telugu_Medium_Chapter_12.indd 229 15/03/2023 15:16:34

లూయీ నెపోలియన్ అధ్యక్షుడిగా ఎన్నికై, డిసెంబరు 1848లో అధికారం చేపట్టారు. కొంతకాలం తర్వాత, అతను ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి, తద్వారా జనవరి 1852లో తనకుతానే ఫ్రాన్స్ చక్రవర్తిగా ప్రకటించుకొనెను. అతను తనకు 3వ నెపోలియన్ అను బిరుదును ప్రకటించుకొనెను.

1848వ సం॥ జాతీయవాదము విజయవంతమైన సంవత్సరముగా ప్రఖ్యాతి చెందెను. ఐరోపా మధ్యవర్తిగా మరియు జాతీయవాదము యొక్క గొప్ప శత్రువుగా పరిగణింపబడిన 'మాటర్నిక్' వియన్నాను వదలి మారువేషంలో బయలుదేరవలసివచ్చినది. హంగేరీ మరియు బోహేమియా జాతీయ విముక్తిని ప్రకటించాయి. మిలాన్ నుండి ఆస్ట్రియన్లు బహిష్కరింపబడిరి. వెనీస్ నగరము విముక్తిపొందిన గణతంత్ర రాజ్యంగా మారింది. సార్డినియా రాజు 'చార్లెస్ ఆల్బర్ట్', ఆస్ట్రియాపై యుద్ధమును ప్రకటించెను. ఈ నియంతృత్వం కొంతకాలము అదృశ్యమైనట్లు కనిపించింది. కానీ, నిజంగా అలాజరగలేదు. వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో చక్రవర్తులు విప్లవకారులపై దాడులుచేయడం ప్రారంభించారు. తద్వారా బెర్లిన్, వియన్నా మరియు మిలాన్ ప్రాంతములలో వ్యాప్తి చెందుచున్న ప్రజాస్వామ్య ఉద్యమాలను విజయవంతముగా అణచివేశారు. మరుసటి సంవత్సరం వ్యతిరేక విప్లవం ఖండమంతటా విజయవంతముగా వ్యాపించినది.

దక్షిణ ఐరోపా మరియు తూర్పు ఐరోపాలో జాతీయవాదము (Nationalism in southern and eastern Europe)

ఐరోపాలో జాతీయ ఐక్యతను సాధించిన మొట్టమొదటి దేశాలు ఫ్రాన్సు, స్పెయిన్ మరియు ఇంగ్లాండు. కళలు మరియు సాహిత్య రచనలకు ఎనలేని కృషిచేసిన ఇటలీ ఈ రాజకీయ మార్పులలో పాల్గొనలేదు. ఇటలీకి సంబంధించిన నగరములైన రోమ్, ఫ్లోరెన్స్. వెనీస్, నేపుల్స్ మరియు మిలాన్ మొదలగునవి ఇతర ద్వీపాలకు రాజధానులుగా ఉండెను. కాబట్టి అవి అప్పుడప్పుడు పోరాటాలకు గురియైన సందర్భములు ఏర్పడినవి. అంతేకాక పునరుజ్జీవనోద్యమములో మేధోస్వేచ్ఛ విముక్తి కలిగియుండెనేగానీ, రాజకీయ స్వేచ్ఛ విముక్తికి నోచుకోలేదు. తత్ఫలితంగా ఇటలీలోని పలు రాజ్యములు, బహుచింతనలు ,జాగృతిని కలిగియుండినను ఫోరెన్స్ నందలి మెడిసిలాగ మిలాన్‌లో విస్కాంటి క్రూర పరిపాలన మరియు మధ్య ఇటలీకి చెందిన నిజార్ బోర్జియా మొదలగు నిరంకుశ పరిపాలనలు కూడ కొనసాగెను. ఇటలీ యొక్క వాస్తవిక పరిస్థితిని జర్మనీ ప్రతిబింబించెను. పవిత్ర రోమన్ సామ్రాజ్యము పేరుకు మాత్రమే గొప్ప సామ్రాజ్యముగా ఉండినది. క్రియాత్మకంగా, జర్మనీకి మూడువందల నుండి నాలుగు వందల ప్రత్యేక దేశాలు ఉన్నాయని చెప్పబడినది. రాజులే ఈ దేశాలను దుర్మార్గపు భూస్వాముల కబంధ హస్తాల నుండి రక్షించి, పాలించిరి. జాతీయవాదం వ్యాప్తి చెందుచున్న 19వ శతాబ్దంలో ఇటలీ మరియు జర్మనీలందు జాతీయవాద పరిస్థితులు తలెత్తడం ప్రారంభించాయి.

ఇటలీ ఏకీకరణ (Unification of Italy)

నెపోలియన్ కాలమునకు పూర్వము ఇటలీ చిన్న రాజ్యములు మరియు సామంత రాజ్యాలను కలిగి అస్తవ్యస్తంగా ఉండెను. దీనిని నెపోలియన్ మూడు విభాగాలుగా విభజించెను. ఈ ఏకీకరణ చర్యను వియన్నా కాంగ్రెస్ నాశనం చేసింది. ఇటలీ యొక్క ఉత్తర భాగమును ఎనిమిది రాష్ట్రములుగా విభజించి జర్మన్ మాట్లాడే ఆస్ట్రియన్లకు అప్పగించారు. 19వ శతాబ్దంలో 12 గొప్ప రాజ్యాలు మరియు అనేక చిన్న భూభాగాలు ఇటలీలోనే ఉండెను. ఇవి కేవలం భౌగోళిక వ్యక్తీకరణ మాత్రమే అని మెటర్నిక్ తెలియజేసెను. వాయువ్య ఫ్రెంచ్ సరిహద్దులలో ఉండిన ఫియడ్మాండ్ సార్డినియా సామ్రాజ్యము ఇటలీని ఏకం చేయడంలో కీలకపాత్ర పోషించింది. దానికి తూర్పున గల లొంబార్డి మరియు వెన్నిస్ ప్రాంతములు ఆస్ట్రియన్ సామ్రాజ్య నియంత్రణలో

12th_History_Telugu_Medium_Chapter_12.indd 230 15/03/2023 15:16:34



ఉండెను. ఇది టస్కాని, ఫార్మా మరియు మొడినా వంటి చిన్న దేశములను కూడా నియంత్రించినది. మధ్యలోని పోప్ పాలనా ప్రాంతములు రోమన్ క్యాథలిక్ చర్చి యొక్క నియంత్రణలో ఉండెను. దక్షిణ భాగములో ఉన్న రెండు సిసిలియన్ రాజ్యములు లేదా నేపుల్స్ మరియు సిసిలీ బోర్బన్ రాజవంశ నియంత్రణలో ఉండెను.

నెపోలియన్ పాలనలో ఏకరీతి పరిపాలనను అనుసరించడం వలన, ఇటలీలో మొట్టమొదటిసారిగా జాతీయ ఐక్యతా భావం ఏర్పడింది. ఇటలీలో తలెత్తిన జాతీయవాద ఆసక్తి, వియన్నా కాంగ్రెస్ రాచరికం తిరిగి స్థాపించడం మరియు చిన్న రాజ్యముల ఏర్పాటు వంటి చర్యల ద్వారా రూపాంతరం చెందినది. స్వాతంత్ర్య ఆలోచనలు మరియు దేశభక్తిని నొక్కి చెప్పిన కార్బోనారి వంటి రహస్య సమూహములు 1820లో మరింత విస్తృతంగా వ్యాప్తిచెందినవి. ఈ సమూహముల ఉదారవాద ఆలోచనలను మరియు జాతీయవాదమును పునరుద్ధరించాయి. నేపుల్స్, పియడ్మాండ్ మరియు లొంబార్డి ప్రాంతములలో విప్లవము చెలరేగింది. అయితే వాటిని ఆస్ట్రియా అణచివేసింది.

ఫ్రాన్సులో 1830వ సం॥ జరిగిన విప్లవ ప్రభావ ఫలితంగా మోడినా, ఫార్మా మరియు పోప్ నియంత్రణ ప్రాంతములలో తిరుగుబాట్లు చెలరేగినా, అవి ఆస్ట్రియాచేత అణచివేయబడినది. ఫ్రాన్స్‌లో ఫిబ్రవరి విప్లవము తరువాత ఫియడ్మాండ్-సార్డినియా, సిసిలి మరియు పోప్ ఆదిపత్య ప్రాంతములు మిలాన్, లొంబార్డి మరియు వెనిషియా మొదలగు ప్రాంతములలో ప్రజావిప్లవాలు రూపొందాయి. దీని ఫలితంగా , సిసిలీ, పియడ్మాండ్ -సార్డినియా మరియు పోప్ పరిపాలనా ప్రాంతములు ఉదరవాద రాజ్యంగమును జారీచేయడం జరిగింది. ఉద్యమ

12th_History_Telugu_Medium_Chapter_12.indd 231 15/03/2023 15:16:34

ఉద్దీపన పొందిన పియడ్మాండ్–సార్డీనియాల రాజు చార్లెస్ ఆల్బర్ట్, లొంబార్డి మరియు వెనిషియాపై దండయాత్ర చేసెను. రష్యా సైన్యము యొక్క సహాయము పొందిన ఆస్ట్రియన్లు చార్లెస్ ఆల్బర్ట్‌ను ఓడించిరి. ఆస్ట్రియా యొక్క ఆక్రమణ నుండి పియడ్మాండ్–సార్డినియాను కాపాడిన చార్లెస్ ఆల్బర్ట్ ఓటమికి కారణమన్న నిందను తాను అంగీకరించి, పదవి నుండి వైదొలగి అతని కుమారుడైన రెండవ విక్టర్ ఇమ్మాను వేల్‌ను రాజుగా నియమించెను. పియడ్మాండ్–సార్డీనియా లాగానే కొన్ని చిన్న రాజ్యములలో కూడా తిరుగుబాటు అణచివేత చర్యలు ఉన్నప్పటికీ, అచ్చట ఉదారవాదం మరియు జాతీయవాదం మనుగడలో ఉండెను.

మజిని, కౌంట్ క్యామిల్లో–డి–క్యావెర్ మరియు గ్యూసెప్ గరిబాల్డీ మొదలగు ముగ్గురు నాయకులు ఇటలీ ఏకీకరణలో ముఖ్యపాత్రను పోషించిరి. ఇటలీ ఏకీకరణలో కౌంట్‌క్యామిల్లీ–డి–క్యావెర్ మెదడుగా, మజిని ఆత్మగా మరియు గారిబాల్డి యుద్ధవీరుడుగా వర్ణించబడిరి.

మజిని (1805–1872)
(Mazzini (1805–1872))


మజిని

గియూసెప్ మజిని ఇటలీ ఏకీకరణకు పునాదులు వేసెను. జెనోవాలోని ఒక సంపన్న కుటుంబంలో జన్మించిన ఇతడు న్యాయ విద్యను అభ్యసించి పట్టభద్రుడయ్యాడు. చిన్న వయస్సులోనే రాజకీయాల చేత ప్రేరేపించబడి, ఇటలీ జాతీయ స్వాతంత్ర్యాన్ని కాంక్షించెను. ఇతను కార్బోనేరి కార్యకలాపాలలో పాల్గొన్నందువలన ఖైదు చేయబడెను. కాలక్రమేణా అతను రాచరికానికి వ్యతిరేకంగా బహిరంగ ప్రచారములో పాల్గొనడం ద్వారా ప్రయోజనము పొందుతానన్న నమ్మకముతో తెరవెనుక కార్యకలాపాలపై ఆధారపడెను. గొప్ప నాగరికత కలిగిన ఇటలీ ప్రపంచములోని మిగిలిన దేశములకు సమర్థవంతమైన నాయకత్వమును అందించగలదని ఆయన ఆశాభావమును తెలియజేశారు. ప్రజాస్వామ్య ఇటలీ ఏర్పాటుదిశగా 1831వ సం॥ "యంగ్ ఇటలీ ఉద్యమము" ను ప్రారంభించెను. ఇటలీ ఏకీకరణ కోసం చేసిన పోరాటముల వలన అతను దేశం నుండి బహిష్కరింపబడెను. ఉత్తర ఇటలీలో విప్లవము చెలరేగిన సందర్భమును ఉపయోగించి 1848వ సం॥ మరలా రోమ్‌కు తిరిగివచ్చాడు. పోప్‌ను తొలగించి, ఇటలీకి రిపబ్లిక్‌ను ప్రకటించిన తరువాత, రూపొందిన ముగ్గురు సభ్యుల కార్యనిర్వాహక కమిటీలో మజిని కూడా ఒక సభ్యుడు. అయితే, 1848లో విప్లవము విఫలంకావడంతో, ఫ్రెంచి దేశం సహాయంతో పోప్ మరల రోమ్ సింహాసనాన్ని అధిష్టించెను. దీని వలన మజిని ఉద్యమ ప్రచార కార్యకలాపాలు మరియు ఉద్యమ ప్రణాళికలను రూపొందించుటలో తీవ్రంగా నిమగ్నమయ్యెను.

కౌంట్‌క్యావెర్ (1810–1861)
(Count Cavour (1810–1861))


కౌంట్‌క్యావెర్

ఇటలీ జాతీయవాదము వైపు ఆకర్షింపబడిన నాయకులలో కౌంట్‌క్యావెర్ ఒకరు. ఇతను 1847లో ఒక వార్తాపత్రికను ప్రచురించెను. ఇటలీ యొక్క సంకీర్ణ ఉద్యమానికి ప్రతిరూపంగా ఆ వార్తాపత్రికకు "ఇల్ రిసార్గిమెంటో" అని పేరు పెట్టారు. ఇల్ రిసార్గిమెంటో (ఇటలీ ఆత్మయొక్క పునరుత్థానం) అనునది ఒక సైద్ధాంతిక మరియు సాహిత్య ఉద్యమం. ఇది ఇటలీ ప్రజల జాతీయ ఆత్మసాక్షిని ప్రేరేపించుటకు సహాయపడింది. సార్డీనియా ప్రధానమంత్రియైన క్యావర్ ఇటలీ ఏకీకరణలో కీలక పాత్ర పోషించాడు. సార్డీనియా నాయకత్వంలో ఏకీకరణను సాధించడానికి దౌత్యం

12th_History_Telugu_Medium_Chapter_12.indd 232 15/03/2023 15:16:34

మరియు యుద్ధముల కలయికను అతను కోరాడు. అంతర్జాతీయ దేశాల మద్ధతు లేకుండా ఇటలీ ఏకీకరణ సాధించలేమని క్యావర్ గ్రహించాడు. లాంబార్డి మరియు వెనిషియాల నుండి ఆస్ట్రియాను బహిష్కరించడానికి గొప్ప శక్తుల మద్ధతు అవసరమని గ్రహించెను. ఇతను క్రిమియన్ యుద్ధములో పియడ్మాండ్-సార్డీనియాను పాల్గొన జేయడం ద్వారా, ఇంగ్లాండు మరియు ఫ్రాన్సుల మద్ధతు పొందాడు. 1858 జూలై నెలలో ఇతను ఫ్రాన్స్‌కు చెందిన మూడవ నెపోలియన్‌తో ఒక ఒప్పందమును కుదుర్చుకొన్నాడు. తద్వారా ఫియడ్మాండ్-సార్డీనియా వివాదం విషయంలో ఆస్ట్రియాకు వ్యతిరేకంగా ఉండి, క్యావర్‌కు మద్ధతునివ్వడానికి ఫ్రాన్స్ సమ్మతించెను.

ఆస్ట్రియాతో యుద్ధము (1859) (War with Austria, 1859)

కౌంట్‌క్యావర్ ఆస్ట్రియా సరిహద్దులలో తన బలగాలను మోహరించి, యుద్ధమునకు సన్నద్ధతగా ఉండెను. సైనిక దళాల ఉపసంహరణకు ఆస్ట్రియా విధించిన గడువు ముగిసిన తరువాత కూడా కౌంట్‌క్యావర్ తన సేనలను అక్కడే ఉంచెను. తత్ఫలితంగా ఆస్ట్రియా ఏప్రిల్-1859లో ఫియడ్మాండ్-సార్డీనియాలపై దాడిచేసింది. ఫ్రెంచ్ దళాలతో పొత్తుపెట్టుకొన్న సార్డీనియా దళాలు ఆస్ట్రియాను ఓడించాయి. 'సల్ఫ్యారినో' అను యుద్ధములో వారు సాధించిన విజయం అత్యంత ప్రాముఖ్యతను పొందింది. కానీ, యుద్ధము కొనసాగుతున్న తరుణంలో జూలై 11, 1859వ సం॥ విల్లాఫ్రాంకా అనుచోట ఫ్రాన్స్‌కు చెందిన మూడవ నెపోలియన్, ఆస్ట్రియన్ చక్రవర్తి 2వ ఫ్రాన్సిస్ జోసెఫ్‌లు శాంతి ఒప్పందం కుదుర్చుకొన్నారు. ఫ్రాన్స్ చేసిన మోసంతో క్యావెర్ నిరుత్సాహం చెంది, తన పదవికి రాజీనామా చేసెను. పిదప ఫియడ్మాండ్-సార్డీనియా మరియు ఆస్ట్రియా దేశాలు 1859 నవంబర్‌లో 'జూరిచ్' ఒప్పందముపై సంతకం చేశాయి. దీని ప్రకారము ఆస్ట్రియా లాంబార్డీని వదలిపెట్టి వెనిషియాను తన స్వాధీనంలోఉంచుకొనెను.

క్యావెర్ మరలా 18లో ప్రధానమంత్రిగా నియమింపబడెను. పార్మా, మోడినా మరియు టుస్కా దేశాలను ఫియడ్మాండ్-సార్డీనియా సామ్రాజ్యం ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా స్వాధీనం చేసుకొన్నది. అదేవిధంగా ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా, సవాయి మరియు నైస్ ప్రాంతములు ఫ్రెంచ్ నియంత్రణలోకి వచ్చాయి.

దక్షిణ ఇటలీపై గరిబాల్డి దండయాత్ర (Garibaldi and the Conquest of Southern Italy)


గియూసెప్ గరిబాల్డి

గియూసెప్ గరిబాల్డి (1807-1882) గొరిల్లా యుద్ధ పద్ధతి ద్వారా ఇటలీ ఏకీకరణలో కీలక పాత్ర పోషించెను. ఇతడు మజిని ప్రారంభించిన 'యువ ఇటలీ ఉద్యమము'లో పాల్గొని అతని సిద్ధాంతములచే ప్రేరేపించబడినాడు. మజిని చేపట్టిన ఫియడ్మాంట్ తిరుగుబాటులో పాల్గొనిన ఇతడు తర్వాత దక్షిణ అమెరికాలో ఆశ్రయం పొందెను. అక్కడ అర్జెంటీనా ఆక్రమణల నుండి రియోగ్రాండే మరియు ఉరుగ్వే ప్రాంతములను స్వాధీనం చేసుకోవడానికి ఉగ్రవాదులతో కలిసి పనిచేశాడు. అందుకే అతనిని 'రెండు ప్రపంచాల నాయకుడు' అని పిలిచిరి. తరువాత 1843వ సం॥ ఇటాలియన్ లెజియన్ అను సంస్థను ప్రారంభించాడు. స్వచ్ఛంద కార్యకర్తలతో నిండిన ఈ సైన్యము 'ఎర్రచొక్కాలు' అని పిలువబడెను.

రాచరిక పాలనకు వ్యతిరేకంగా పోరాడుతున్న సిసిలియన్ ప్రజల పిలుపును గరిబాల్డి అంగీకరించాడు. అతను 1000 మంది స్వచ్ఛంద కార్యకర్తలచో జెనోవా నౌకాశ్రయాన్ని వదిలి సిసిలీకి వెళ్ళాడు. వారు రహస్యంగా సిసిలీ తీరప్రాంతములలో అడుగుపెట్టి 20,000 మంది సైనికులతో కూడిన నేపుల్స్ సైనిక పటాలమును తమ ప్రాణములకు

12th_History_Telugu_Medium_Chapter_12.indd 233 15/03/2023 15:16:35

నష్టము కలుగకుండా ఓడించారు. అనంతరం వారు నేపుల్స్‌పై దండెత్తి స్థానిక ప్రజల సహకారంతో ప్రభుత్వ దళాలను ఓడించారు. ఏదేమైనా గరిబాల్డి ఆక్రమణ యొక్క ఉద్దేశమును అనుమానించిన క్యావర్, రోమ్‌పై గరిబాల్డి దాడిచేయకుండా నిరోధించడానికి, ఫియడ్మాండ్ దళాలను పంపించెను. రెండవ విక్టర్ ఇమ్మాన్యుయేల్‌కు తన విజయాన్ని అంకితము చేసిన గరిబాల్డి, తన శేషజీవితాన్ని స్వస్థలమైన కాప్రేరా ద్వీపంలో గడుపవలెనని నిర్ణయించుకొని వెనుకకు మరలెను.

సిసిలి, నేపుల్స్ మరియు పోప్ నియంత్రిత ప్రాంతములందు ప్రజాభిప్రాయ సేకరణ జరిపి తద్వారా ఆ ప్రాంతాలు ఫియడ్మాంట్-సార్డీనియాతో విలీనం చేయబడెను. యుద్ధము ముగింపులో ఆస్ట్రియన్ దేశము వెనీషియా మరియు పోప్ నియంత్రిత రోమ్‌పై ఆధిపత్యం సాధించినది. ఇతర ఇటలీ ప్రాంతములు పియడ్మాంట్‌తో అనుసంధానించబడినవి. ఇటలీ పార్లమెంటు 1861-మే నెలలో కింగ్ రెండవ విక్టర్ ఇమ్మానుయేల్‌ను ఇటలీ రాజుగా ప్రకటించింది. 1866లో జరగిన ఆస్ట్రియా-ప్రష్యా యుద్ధములో ఇటలీ ప్రష్యాతో జతకట్టడం ద్వారా వెనీషియాను బహుమతిగా పొందినది. 1871లో జరిగిన ఫ్రాన్కో-ప్రష్యన్ యుద్ధము నుండి ఫ్రెంచ్ దళాలు వెనుదిరగడం వలన ఇటలీ రోమ్‌ను స్వాధీనం చేసుకొను అవకాశమును ఉపయోగించుకొన్నది. ఈ విధంగా ఇటలీ ఏకీకరణ సంపూర్ణమైంది.



కింగ్ విక్టర్ ఇమ్మాన్యువేల్

జర్మనీ ఏకీకరణ (Unification of Germany)

ఒకే సాధారణ భాష మరియు అనేక ప్రత్యేకతా లక్షణాలు ఉన్నప్పటికీ జర్మన్ ప్రజలు జర్మన్‌ను పలు చిన్న రాష్ట్రాలుగా విభజింపసాగిరి. జోహన్ వాన్ హెర్డర్ (1744-1803) మరియు ఫ్రెడరిక్ స్ల్లెగల్ (1772-1829) జర్మన్ దేశము యొక్క గతచరిత్రను శ్లాఘిస్తూ, జాతీయ జర్మన్ ఆలోచనను ప్రోత్సహించారు. 'నాగరికత' అనునది సామాన్య 'పోక్' ప్రజల 'సంస్కృతి' యొక్క ఉత్పత్తి అని నమ్మిన హెర్డర్ జర్మనీ ఏకీకరణకు జర్మనీ విశిష్టత అనెడి ప్రత్యేక ఆలోచనను ప్రోత్సహించెను. జె.జి.ఫిచ్టే (1762-1814) అనునతడు జర్మన్ జాతీయతపై వరుస ప్రసంగాలను అందించెను. ఇతర జీవన విధానాల కంటే జర్మన్ జీవన విధానం (స్ఫూర్తి) చాలా గొప్పదని అతడు చెప్పెను. ఈ వ్యాఖ్యలు జర్మను ప్రజలందు జాతీయ భావాలను రేకెత్తించెను.



జె. జి. ఫిచ్టే

నెపోలియన్ కాలమునకు పూర్వం జర్మనీలో 360 చిన్న భూభాగాలు ఉండెను. నెపోలియన్ రైన్ సమాఖ్యను ఏర్పరచడం ద్వారా తనకు తెలియకుండానే జర్మన్ జాతీయవాద స్ఫూర్తికి ప్రేరణనిచ్చాడు. ఇదియే జర్మనీకి మొట్టమొదటగా జాతీయ భావనను కల్పించింది. అయితే, దీనిని 39 రాష్ట్రములతో కూడిన జర్మన్ కాన్ఫెడరేషన్‌గా మార్చిన వియన్నా కాంగ్రెస్ దీనిని ఆస్ట్రియా నియంత్రణలో ఉంచింది.

ఫిచ్టే తన ప్రసంగాలను అందించుచుండిన సమయంలో ఉమ్మడి జర్మన్‌లోని ప్రష్యా భూభాగాలను ఆస్ట్రియా ఆక్రమించినది. ఈ చర్య ప్రష్యాలో తన ప్రాచీనతను దక్కించుకోవాలనే కాంక్షను రగిల్చింది. కావున, ప్రష్యా తన సైన్యమును సంస్కరించి, ఆధునీకరించి మరింత బలోపేతం చేసింది. అర్హత ప్రాతిపదికన సైనిక నియామకాలు చేపట్టింది. తద్వారా ఉదారవాదం మరియు ఆధునికీకరణతో కూడిన జాతీయవాదం ప్రష్యాలో అంకురించింది.

1848లో తీవ్ర ప్రజా ఒత్తిడి వలన, ప్రజలచే ఎన్నుకొనబడిన శాసనసభను ప్రవేశపెట్టడానికి పరిస్థితులు దారితీసింది. అదే సంవత్సరంలోనే ఫ్రాంక్‌ఫర్డ్ అసెంబ్లీని ఏర్పాటు చేశారు. సభ్యులలోని ఎక్కువ మంది ఉదారవాదులు, జాతీయ జర్మనీ ఏర్పాటు సాధ్యమేనని వాదించిరి. 'జర్మన్ దేశము యొక్క రాజ్యాంగమేమిటి?' అను ప్రశ్నపై వీరు భిన్న స్వరాలను వినిపించారు. 'గ్రేట్ జర్మనీ' రూపొందాలని

12th_History_Telugu_Medium_Chapter_12.indd 234 15/03/2023 15:16:35

డిమాండ్ చేసిన ప్రతినిధులు అందులో హంగేరిని మినహాయించిన ఆస్ట్రియాతో సహా వీలైనంత ఎక్కువ జర్మనులు ఉండవలెనని, దీనికి చక్రవర్తిగా ఆస్ట్రియా రాజును నియమించాలని భావించిరి. కొంతమంది ప్రతినిధులు 'చిన్న జర్మనీ' ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. ఆస్ట్రియాను జర్మన్ దేశము నుండి మినహాయించాలని మరియు కిరీటాన్ని ప్రష్యా రాజుకు అర్పించాలని వీరు వాదించారు. చివరికి అసెంబ్లీ నుండి ఆస్ట్రియా తొలగింపబడింది. అసెంబ్లీ ఒక రాజ్యాంగమును రూపొందించెను. లిటిల్ జర్మన్లు ప్రష్యా రాజైన ఫ్రెడరిక్ విలియమ్‌కు రాచరిక బాధ్యతను అప్పగించాలని తలంచిరి. అయితే, అసెంబ్లీచే ఇవ్వబడు రాచరిక హోదాను ఇష్టపడని ప్రష్యా రాజు ఆ ప్రతిపాదనను తిరస్కరించెను. ప్రష్యా చాన్సలర్ అయిన 'ఒట్టోవాన్ బిస్మార్క్' జర్మనీ రాష్ట్రములను ఏకం చేయవలెనను లక్ష్యంతో ప్రష్యాను శక్తివంతమైన రాజ్యంగా మార్చెను. ఈ ఏకీకరణను సాధించడానికి అతను "రక్తం మరియు ఉక్కు" విధానమును అనుసరించెను. ఆస్ట్రియా మరియు ఫ్రాన్స్‌లతో సాయుధ పోరాటం లేకుండా జర్మనీ ఏకీకరణ సాధ్యంకాదని అతడు గ్రహించాడు. ఇతని దౌత్యపరమైన చర్యలు ఆస్ట్రియా, ఫ్రాన్సులతో సంఘర్షణకు దారితీసింది. బిస్మార్క్ రష్యాతో చర్చలు జరిపెను. ఫలితంగా ప్రష్యా మరియు ఆస్ట్రియా వివాదంలో రష్యా తటస్థతను పాటించింది. జర్మనీ ఏకీకరణకు బిస్మార్క్ మూడు యుద్ధములు చేయవలసి వచ్చినది.



బిస్మార్క్

బిస్మార్క్ ఉద్ఘాటన: దీర్ఘకాలిక సమస్యలను ఒట్టి ప్రసంగాలతో, అధిక సంఖ్యాక తీర్మానాలతో పరిష్కరించడం సాధ్యంకాదు. అది రక్తం మరియు ఉక్కుతోనే సాధ్యమగును.

స్లెస్విగ్-హోల్ష్టిన్ (Schleswig-Holstein Question)

స్లెస్విగ్ – హోల్ష్టిన్ సమస్య – స్లెస్విగ్ మరియు హోల్ష్టిన్ అనునవి డెన్మార్క్ నియంత్రణలో ఉండిన జర్మనీ రాష్ట్రములు. 1863లో డెన్మార్క్ రాజు ఈ రెండు ప్రాంతాలను తన రాజ్యాలలో విలీనం చేశాడు. డెన్మార్క్‌పై ఉమ్మడి సైనిక చర్యను చేపట్టుటకు బిస్మార్క్ ఆస్ట్రియాను ప్రతిపాదించాడు. 1864లో ప్రష్యా మరియు ఆస్ట్రియా సంయుక్త దళాలు డెన్మార్క్‌ను ఓడించాయి. వియన్నా ఒప్పందము ద్వారా, డెన్మార్క్ తన ఆధీనంలోని రెండు జర్మనీ ప్రాంతాలను ప్రష్యా-ఆస్ట్రియాకు అప్పగించింది. అయితే, స్లెస్విగ్ మరియు హోల్ష్టెయిన్‌ల భవితవ్యంపై తలెత్తిన విభేదాలు తీవ్రరూపం దాల్చాయి. వాటిని జర్మన్ కాన్ఫెడరేషన్‌లో భాగంచేయాలని ఆస్ట్రియా ఆశించగా, వాటిని ప్రత్యేక పరిపాలనలో నిర్వహించవలెనని బిస్మార్క్ భావించెను. 1865లో గాస్టీన్ సమావేశ ఒప్పందం ద్వారా హోల్ష్టెయిన్, ఆస్ట్రియా నియంత్రణలోను, స్లెస్విగ్ ప్రష్యా నియంత్రణలోను ఉంటుందని తీర్మానింపబడెను. అధిక జర్మన్ జనాభాతో నిండియున్న హోల్ష్టెయిన్, ప్రష్యా భూభాగంలో ఉండుటచే పరిపాలనా నిర్వహణ ఆస్ట్రియాకు కష్టతరంగా మారింది. జర్మనీ కాన్ఫెడరేషన్ యొక్క 'డయట్' సభకు ఆస్ట్రియా ఈ విషయమును తీసుకెళ్ళడం ద్వారా, ఇది గాస్టీన్ సమావేశ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. తత్ఫలితంగా హోల్ష్టెయిన్‌ను ఆక్రమించుకొమ్మని బిస్మార్క్ ప్రష్యా దళాలను ఆదేశించెను.

ఆస్ట్రియా – ప్రష్యా యుద్ధం (1866) (Austro-Prussian War of 1866)

బిస్మార్క్, తన దౌత్యము ద్వారా, రష్యా మరియు ఫ్రాన్స్ యొక్క తటస్థతను సాధించెను.



ఆస్ట్రియా – ప్రష్యా యుద్ధం

12th_History_Telugu_Medium_Chapter_12.indd 235 15/03/2023 15:16:35

ఆస్ట్రియాను వెనీషియా నుండి తరిమికొట్టడానికి ఫియడ్మాంట్-సార్డీనియా వద్దతు అతనికి లభించింది. ఆస్ట్రియాకు ఏ పెద్ద శక్తి నుండి మద్దతు లభించదని గ్రహించిన బిస్మార్క్ ప్రష్యాపై దండెత్తమని ఆస్ట్రియాను ప్రోత్సహించెను. తత్ఫలితంగా ఏర్పడిన ఆస్ట్రియా-ప్రష్యా యుద్ధము 'ఏడువారముల యుద్ధము'ని పిలువబడెను. బొహీమియాలోని సడోవా లేదా కొన్నిగ్రాట్జ్ వద్ద జరిగిన యుద్ధములో ప్రష్యా, ఆస్ట్రియాను ఓడించినది. ప్రష్యన్ సైన్యము ఆస్ట్రియాలోకి ప్రవేశించి, వియన్నాను స్వాధీనం చేసుకొనుటకు ప్రయత్నించగా, దీనిని బిస్మార్క్ తీవ్రంగా వ్యతిరేకించెను. ఈ యుద్ధము ప్రేగ్ ఒప్పందము ద్వారా ముగింపుకు వచ్చెను. జర్మన్ సమాఖ్య నుండి ఆస్ట్రియా వైదొలగింది. ఉత్తర రాష్ట్రములు ప్రష్యా ఆధ్వర్యంలో ఉత్తర జర్మనీ సమాఖ్యగా ఏర్పడినది. యుద్ధములో ఓడినప్పడికీ ప్రష్యాకు మద్దతు ఇచ్చినందుకు ప్రతిఫలంగా ఇటలీకి వెనిషియా బహుమతిగా లభించెను. ఉత్తర జర్మన్ సమాఖ్య 'యైనే' నదికి ఉత్తరాన 22 రాష్ట్రములను కలిగియుండెను. జూలై-1, 1867 నుండి క్రొత్త రాజ్యాంగము అమల్లోకి వచ్చెను. బిస్మార్క్ దక్షిణాది రాష్ట్రాల పట్ల స్నేహపూర్వక విధానమును అనుసరించెను.

ఫ్రాన్సు - ప్రష్యా యుద్ధము (1870-71)
(Franco-Prussian War of 1870-71)

పిదప బిస్మార్క్ దక్షిణ జర్మనీ రాష్ట్రములను ఏకీకరణ చేయడానికి, ప్రష్యా మరియు ఫ్రాన్స్‌ల మధ్య విభేదాలను సృష్టించుటపై దృష్టి నిలిపెను. స్పానిష్ సింహాసన వారసత్వ సమస్య రూపంలో ఆ అవకాశం దొరికినది. స్పెయిన్ విప్లవానంతరం 'రాణి ఇసబెల్లా' దేశబహిష్కరణ చేయబడి, ప్రష్యా రాజుకు సమీప బంధువగు 'ప్రిన్స్ లియోపోల్డ్'కు సింహాసనం అందివ్వబడెను. దీని వలన ఫ్రాన్స్



12th_History_Telugu_Medium_Chapter_12.indd 236 15/03/2023 15:16:35

కోపోద్రిక్తం చెందెను. సింహాసనాన్ని అధిష్టించడానికి ప్రిన్స్‌లియోపోల్డ్ తిరస్కరించడంతో యుద్ధముప్పు తప్పింది. దీనితో బిస్మార్క్ నిరాశ చెందెను.



ఫ్రాంకో-ప్రష్యన్ యుద్ధము

ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి గ్రామోంట్, ఎమ్స్ అనుచోట ప్రష్యారాజును కలసుకొనుట ద్వారా, బిస్మార్క్‌కు మరో అవకాశం లభించింది. భవిష్యత్తులో స్పెయిన్ సింహాసనమును ఆశించబోదని వాగ్దానము చేయవలెనని ప్రష్యా రాజును గ్రామోంట్ నిర్భంధము చేసెను. ప్రష్యారాజు ఈ విషయమును గురించి ఒక సందేశాన్ని (టెలిగ్రామ్) బిస్మార్క్‌కు పంపెను. తమ మంత్రి అవమానింపబడెనని ఫ్రెంచీయులు; తమ రాజుకు తగిన గౌరవం ఇవ్వలేదని ప్రష్యన్లు భావించెడి విధంగా బిస్మార్క్ ఆ సందేశాన్ని మార్చి రూపొందించెను. ఈ విధంగా ఎమ్స్ సందేశం ఫ్రాన్స్, ప్రష్యాల యుద్ధమునకు దారితీసెను.

1870, సెప్టెంబరు 2న జరిగిన సెడాన్ యుద్ధములో ఫ్రాన్స్ ఓడింపబడింది. ఫ్రెంచ్ రాజు మూడవ నెపోలియన్ లొంగిపోయెను. అయితే, బిస్మార్క్ తన దండయాత్రను ప్యారిస్ వరకు కొనసాగించి, దానిని స్వాధీనం చేసుకొన్నాడు. 1871లో ఏర్పడిన ఫ్రాంక్‌ఫర్డ్ ఒప్పందము వలన యుద్ధము ముగిసింది.



మూడవ నెపోలియన్

బిస్మార్క్ ఫ్రాన్స్‌పై కఠినమైన ఆంక్షలు విధించాడు. ఈ ఒప్పందము ప్రకారము, ఫ్రాన్స్ అల్సేస్-లోరైన్ ప్రాంతములను విడిచిపెట్టడానికి, భారీ యుద్ధ నష్టపరిహారమును చెల్లించడానికి అంగీకరించింది. వర్సైల్స్ రాజభవనము నందు, ప్రష్యారాజు మొదటి విలియం (ఉత్తర జర్మనీ సమాఖ్య మరియు దక్షిణాది జర్మనీ రాష్ట్రములకు) రాజుగా నియమింపబడెను. ఈ విధంగా, దౌత్యము మరియు యుద్ధాల ద్వారా జర్మనీ ఏకీకరణ సాధించబడింది.

ఫ్రాన్స్‌లో మూడవ రిపబ్లిక్ స్థాపన: (The Founding of the Third Republic in France)

సెడాన్ యుద్ధము తరువాత మూడవ నెపోలియన్ ఖైదు చేయబడి, అతని ప్రభుత్వమును ప్యారిస్‌లోని రిపబ్లికన్ల బృందము పడగొట్టినది. క్రొత్త రాజ్యాంగమును రూపొందించే వరకు దేశమును పాలించుటకు తాత్కాలిక ప్రభుత్వము ఏర్పాటు చేయబడెను. ఫిబ్రవరి 1871లో జాతీయ రాజ్యాంగ సభకు ఎన్నికలు జరిగినవి. ఎన్నికైన సభ్యులలో ఎక్కువ మంది రాచరిక మద్ధతుదారులు. దీనిని ఫ్రెంచ్ ప్రజలు రాచరికమును ఇష్టపడుతారని కాకుండా, శాంతి కోసం పరితపించారని చెప్పవచ్చును. రాచరిక మద్ధతుదారులలో ఏకాభిప్రాయం లేకపోవుటచే, దాదాపు నాలుగు సంవత్సరాలపాటు ఎలాంటి ప్రభుత్వాన్ని ఏర్పరచాలనెడి అంశానికి తుదిరూపాన్ని ఇవ్వడంలో ఖచ్చితమైన నిర్ణయం తీసుకోలేదు. చివరిగా జనవరి-1875లో జాతీయ అసెంబ్లీ రిపబ్లిక్ ప్రభుత్వ రూపాన్ని నిర్ణయించింది. ఇది ఫ్రాన్స్‌లో మూడవ రిపబ్లిక్ స్థాపనకు సంకేతమైనది.

ప్యారిస్ కమ్యూన్ - 1871 (Paris Commune, 1871)

అధిక ధనరాశులపై ఆరాటం మరియు ఫ్రెంచ్ ఆధీనంలోని అల్సేస్-లోరైన్లను స్వాధీనం చేసుకొను ఉద్దేశ్యంతో ప్రష్యన్ సైన్యము ప్యారిస్‌ను ముట్టడించింది. ఐదు నెలల ప్యారిస్ ముట్టడి ద్వారా ప్రజలు ఆకలికి అలమటించి మరియు శీతాకాలంలో తమ ఇళ్ళను వేడిచేయడానికి ఇంధనం కూడా

12th_History_Telugu_Medium_Chapter_12.indd 237 15/03/2023 15:16:36

లేకుండా నమ్మశక్యంకాని కష్టపరిస్థితులకు గురియైనారు. కార్మికులు, చేతివృత్తులవారు మరియు అనేక కుటుంబీకులు, వస్తువుల ధరలు పెరగడంతో అనేక బాధలను భరించవలసినదిగా ఉండెను. అధిక సంఖ్యలో రాచరికవాదులు జాతీయ అసెంబ్లీకి తిరిగి వచ్చినపుడు ప్యారిస్ ప్రజలు వారిని తిరస్కారంగా చూసిరి. దీనికి తోడు 71 సం॥ ముదుసలికి నాయకత్వ బాధ్యతలను అప్పగించడం రాచరికంపై ప్రజల నమ్మకాన్ని వమ్ముచేసింది. పారిస్‌లో మరలా విప్లవం చెలరేగింది. ప్రష్యా ఒప్పందాల ప్రకారము, ప్రభుత్వ సైన్యం రద్దుచేయబడినందున, ప్యారిస్ ప్రజలే ఆయుధాలను ధరించవలసి వచ్చెను. కార్మిక వర్గానికి చెందిన నేషనల్ గార్డ్స్‌తో సాయుధ ప్రజలు జతగూడి ప్రభుత్వ సైనికులపై తిరగబడిరి. విప్లవ సమూహంపై తుపాకీ పేల్చమని 'లెకోయ్ట్' అనబడు సైనికాధికారి మూడుసార్లు ఆదేశించెను. కానీ, సైనికులు స్పందించకుండా నిశ్చలంగా ఉండిరి. జనసమూహము సైనికులతో సోదరభావము కలిగి లెకాయ్టే మరియు అతని అధికారులను ఖైదు చేశారు. ఆ రోజు థైయర్స్ మరియు అతని ప్రభుత్వము, రాజధాని నుండి పారిపోయింది. ప్రపంచములోని ఒక గొప్ప నగరము సాయుధ కార్మికుల చేతిలో నిలిచింది.



ప్యారిస్ కమ్యూన్

ప్యారిస్ కమ్యూన్ కార్మికుల ప్రయోజనాలకు అనుగుణంగా బేకరీలలో రాత్రి పనిని నిషేధించడం, యజమానులు మూసివేసిన ఏదైనా వర్క్‌షాపులు లేదా కర్మాగారములోని కార్మికులను సంక్షేమ సంస్థలకు అప్పగించడం, వితంతువులకు ఫించన్లు మరియు ప్రతి బిడ్డకు ఉచిత విద్యను అందించుట మరియు విప్లవకాలంలో పొందిన ఋణాలపై బలవంతపు వసూళ్ళను నిలుపుదలచేయడం వంటి కార్మిక సంక్షేమ చర్యలపై ప్యారిస్ కమ్యూన్ దృష్టిపెట్టెను. అదేసమయములో రిపబ్లికన్ ప్రభుత్వము కమ్యూన్‌ను అణచివేయడానికి సాయుధ దళాలను ఏర్పాటు చేసింది. యుద్ధ ఖైదీలను విడుదల చేయడానికి బిస్మార్క్‌ను ఒప్పించడంలో ఇది విజయవంతమైనది. వర్సైల్స్ నందు విముక్తిపొందిన యుద్ధఖైదీలతో క్రొత్తగా నియామకం పొందిన గ్రామీణ ప్రాంత సైనికులు జతచేరిరి. నేషనల్ గార్డ్స్ కమిటీలో కమ్యూన్‌లో అధికంగా బ్లాంక్విస్ట్‌లు మరియు ప్రౌడనిస్టులు ఉండిరి. ప్యారిస్‌లో జరిగిన సంఘటనలపై మార్క్స్ దృష్టి నిలుపలేక పోయెను. అతి శీఘ్రకాలంలోనే థైయర్స్ కమ్యూన్‌ను నిర్మూలించెను. ఆ తరువాత హింసాకాండ తీవ్రరూపం దాల్చింది. కమ్యూన్ కోసం పోరాడిన ప్రజలు విచారణ చేయకుండానే కాల్చి చంపబడ్డారు. గస్తీదళాలు పేద ప్రజలను ఇష్టానుసారం చిత్రహింసలు చేసి చంపిరి. ఈ హింసాకాండలో దాదాపు 20,000 నుండి 30,000 మంది ప్రజలు మరణించినట్లు అంచనా, ఖైదు చేయబడిన 40,000 మంది కమ్యూన్ సభ్యులలో 5000 మంది దేశం నుండి బహిష్కరించబడిరి. ప్యారిస్ కమ్యూన్ గురించి కార్ల్‌మార్క్స్ క్రింది విధంగా వ్యాఖ్యానించారు, "పెట్టుబడిదారీ ప్రపంచానికి ఇది క్రొత్త సవాలు, పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా రూపొందిన శ్రామిక వర్గానికి ఇది ఒక ప్రేరణ శక్తి".

సుదీర్ఘకాల ఆర్థిక మాంద్యము (1873-1896) (The Long Depression (1873–1896))

1865–1873 సం॥ మధ్యకాలంలో ప్రపంచం గణనీయ ఆర్థికాభివృద్ధిని సాధించింది. 1870–1873 మధ్య జరిగిన జర్మనీ ఏకీకరణ ఒక అసాధారణమైన దృగ్విషయమునకు దారితీసింది. ఈ కాలంలో 857 క్రొత్త కర్మాగారాలు స్థాపించబడెను. ఇది

12th_History_Telugu_Medium_Chapter_12.indd 238 15/03/2023 15:16:36

జర్మనీ చరిత్రలోనే నూతనాధ్యాయము. రైల్వే వ్యవస్థ అభివృద్ధి 1865–1875 మధ్యకాలంలో దాదాపు రెట్టింపు అయినది. కొన్ని వేలమంది జర్మనులు తమ దేశభక్తి మరియు క్రొత్త జర్మన్ సామ్రాజ్య ఉద్భవముపై విశ్వాసమును ఉంచి మొదటిసారిగా స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టారు.

అంతర్యుద్ధం ముగిసిన తరువాత యునైటెడ్ స్టేట్స్ (అమెరికా) ఆర్థికమాంద్యానికి గురియైనది. ఇది పెద్ద వ్యాపార సంస్థల విస్తరణ మరియు జాతీయ కార్మిక సంఘముల సహకారంతో రూపొందిన భారీ వ్యవసాయ ప్రగతి ద్వారా గుర్తించబడింది. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 1870–1900 సం॥ మధ్య కాలము 'గిల్డెడ్ యుగం' అని పిలువబడెను. వేగవంతమైన పారిశ్రామికీకరణ విస్తరణ 1860 నుండి 1890 మధ్యకాలంలో 60% నిజమైన వేతన వృద్ధికి దారితీసింది. కార్మికుల సగటు వార్షిక వేతనం (పురుషులు, మహిళలు మరియు పిల్లలు) 1880 లో 380 నుండి 1890 లో 564 వరకు పెరిగినది. అయినప్పటికీ, గిల్డెడ్ యుగము కూడా పేదరికము మరియు అసమానతల యుగమే. ఎందుకనగా మిలియన్లమంది వలసదారులు పేదరికము వలన యునైటెడ్ స్టేట్స్‌కు వలస వెళ్ళారు. అయితే కొంతమంది అత్యధిక సంపదను కలిగియుండుట బహిరంగంగానే కనిపించెను.

దీని తరువాత గొప్ప ఆర్థికమాంద్యం ఏర్పడినది. 1873 మే నెలలో వియన్నా స్టాక్‌మార్కెట్ పతనం ద్వారా ఆ సంకేతాలు వెలువడ్డాయి. ఈ ఆర్థిక మాంద్యం ప్రపంచ వ్యాప్తంగా 1896 వరకు కొనసాగడం వలన "సుదీర్ఘకాల ఆర్థికమాంద్యము" అని పిలువబడింది. ఇది ఐరోపా మరియు అమెరికాను చాలా ప్రభావితం చేసింది. అమెరికా రైలు మార్గాల రవాణా దివాళా తీశాయి. జర్మనీ షేర్లు 60 శాతము వరకు తగ్గింది. ధరలు తగ్గడం వలన వ్యవసాయం ఎక్కువగా ప్రభావితమైనది. అనేక దేశాలు పోటీని తట్టుకోవడానికి రక్షణాత్మక సుంకాలను విధించాయి.



1873లో మాంద్య భయము

గిల్డెడ్ యుగం శ్రామిక వర్గముల సామూహిక సమీకరణ చెందిన యుగం. సోషలిజం, కార్మిక సంక్షేమ సంఘాలు పలు దేశాల్లో విస్తరించాయి. పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానము అమెరికాలో గరిష్టస్థాయికి చేరుకొన్నప్పుడు ప్రతి సం॥ దాదాపు 1,00,000 మంది కార్మికులు సమ్మెకు దిగారు. ఉదాహరణకు 1892లో దేశవ్యాప్తంగా సుమారు 1,64,000 మంది కార్మికులు 1,298 సమ్మెలందు పాల్గొన్నారు. కార్మికుల వేతనములు, పనివేళలు, పని పరిసరాలు వంటి కార్మిక సంక్షేమాలను పరిరక్షించడమే లక్ష్యంగా పలు కార్మిక సంఘాలు ఉద్భవించాయి.

కార్మిక సంఘముల పెరుగుదలను ఓర్చుకోలేని పెట్టుబడిదారులు ఎదురుదాడిని ప్రారంభించిరి. సోషలిస్టులు హింసకు గురియైనారు. 1892లో కార్నెగీ స్టీల్ కంపెనీకి చెందిన హోమ్‌స్టెడ్ స్టీల్ వర్క్స్ కర్మాగారం వద్ద జరిగిన సమ్మె కార్మిక సంఘ సభ్యులు మరియు సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి సంస్థను నియమించిన కిరాయి కూలీల మధ్య జరిగిన పోరాటం తుపాకి యుద్ధానికి దారి తీసింది. ప్రభుత్వము కంపెనీ యాజమాన్యానికి మద్ధతు ఇచ్చింది. దీని ఫలితంగా ఉక్కు కార్మికులు చివరికి సమ్మెను విరమించారు. 1894వ సం॥ అమెరికన్ రైల్వే యూనియన్ పాల్గొన్న జాతీయ రైలు సమ్మె అయిన "పుల్‌మాన్ స్ట్రైక్" సాయుధ పోలీసులచే అణచివేయబడినది. నిరసనకారులను కాల్చడానికి

12th_History_Telugu_Medium_Chapter_12.indd 239 15/03/2023 15:16:36

పింకర్టన్ ప్రైవేట్ డిటక్టివ్లను కర్మాగార యాజమాన్యం నియమించింది.



పుల్మాన్ స్ట్రైక్

జర్మనీలో సోషలిస్ట్ డెమోక్రెటిక్ పార్టీ ఒకే ప్రజాదారణ పొందిన పార్టీగా ఉద్భవించినది. అయినప్పటికీ బిస్మార్క్ సోషలిజం యొక్క పెరుగుదలకు తనిఖీ చేయడానికి, సోషలిస్ట్ వ్యతిరేక చట్టాలను ప్రవేశపెట్టెను. ఐనప్పటికీ సోషలిస్ట్ డెమోక్రెటిక్ పార్టీకి ప్రజా మద్ధతు పెరిగింది. 1890 తరువాత సోషలిస్ట్ వ్యతిరేక చట్టాలను రద్దుచేయడంలో సోషలిస్ట్ కార్మిక సంఘాలు బహిరంగంగా పనిచేయగలిగాయి. 1887వ సం॥ రిచ్స్టాగ్ నందు 3శాతంగా ఉండిన సభ్యత్వము, 1903 నాటికి 20 శాతానికి పెరిగింది.



అగ్గిపెట్టెల తయారీలో బాలికల కార్మికుల సమ్మె

1880వ సం॥ బ్రిటన్లో 'బ్రియంట్' మరియు 'మే మ్యాచ్ ఫ్యాక్టరీ'లో పనిచేస్తున్న మహిళలు మరియు యుక్త బాలికలు చేపట్టిన ప్రసిద్ధ 'మ్యాచ్ గర్ల్స్ స్ట్రైక్' అను సమ్మె విజయవంతముగా ముగిసింది. లండన్ నౌకాశ్రయంలో 1889వ సం॥ 'డాక్ సమ్మె' ప్రారంభమైనది. కార్డినల్ మానింగ్ అనునతడు జోక్యం చేసుకొని. డాక్ యజమానులతో సమ్మె కార్మికుల తరుపున మధ్యవర్తిత్వం వహించి చర్చలు జరిపాడు. 1890లో బ్రిటీషు యజమానులు అమెరికా దేశాల్లో లాగానే కిరాయి సమ్మె అణచివేతదార్లను ఉపయోగించి సమ్మెను నిర్వీర్యం చేశారు. నూతన కార్మిక సంఘాలను నిర్మూలించుట, కార్మికులను ఆకలితో అలమటింపజేయుట, స్వచ్ఛందంగా పరిశ్రమలను మూసివేయుట వంటి తీవ్రమైన చర్యల ద్వారా కార్మికులను భయభ్రాంతులకు గురిచేసిరి.

పాఠ్యసారాంశము

- కార్మికవర్గ ఉద్యమాల పెరుగుదలకు మరియు సోషలిజానికి దారితీసిన పారిశ్రామిక విప్లవము మరియు ప్రజాస్వామ్య విప్లవం కోసం పోరాడటానికి ఉదారవాదం మరియు జాతీయవాదం చేతులు కలపడం గురించి వివరించబడినది.
- ప్రారంభకాల సోషలిస్టులు మరియు మార్క్స్ యొక్క పాత్ర గురించి చర్చించబడ్డాయి.
- ఇంగ్లాండులోని చార్టిస్ట్ ఉద్యమం మరియు లక్ష్యాలను సాధించకుండా, దాని విషాదకరమైన ముగింపు విశ్లేషించబడెను.
- 1830 మరియు 1848 మధ్యకాలంలో పశ్చిమ ఐరోపాలో జరిగిన విప్లవములు మరియు ఉదారవాద భావనను విడనాడి విభజన దిశగా పయనించిన జాతీయవాదం యొక్క దుందుడుకు స్వాభావిక మార్పిడి గురించి వివరించబడెను.
- జాతీయ రాజ్యాలుగా ఉద్భవించిన ఇటలీ మరియు జర్మనీలలో జాతీయవాదం యొక్క ప్రాబల్యం వివరింపబడింది.

12th_History_Telugu_Medium_Chapter_12.indd 240 15/03/2023 15:16:37

- 1873-1896 కాలంనాటి సుదీర్ఘ ఆర్థికమాంద్యం సమయంలో పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క అంతర్నిర్మిత బలహీనతలు మరియు పెట్టుబడిదారులు, శ్రామికుల పోరాటాలను ప్రభుత్వ సహకారంతో ఎలా నిర్దాక్షిణ్యంగా అణచివేశాయో విశ్లేషింపబడెను.

మూల్యాంకనము

A7QTL

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. నెపోలియన్ మొట్టమొదటగా దేశబహిష్కరణ చేయబడి కారాగారంలో ఉంచబడిన స్థలం _____

అ) ఎల్బా ఆ) సెయింట్ హెలనా

ఇ) కోర్సికా ఈ) వాటర్లూ

2. బ్రిటీషు, బెల్జియన్ మరియు ప్రష్యన్ మిత్రరాజ్య దళాలు, నెపోలియన్‌ను ఓడించిన స్థలమగు వాటర్లూ ఉన్న దేశము _____

అ) ఫ్రాన్స్ ఆ) జర్మనీ

ఇ) బెల్జియం ఈ) ఇటలీ

3. **కథనము (A)** : ఆదర్శవాద సోషలిస్టులు మోడల్ కమ్యూనిటీలను సిఫారసు చేశారు. ఇక్కడ ఉత్పత్తి సాధనములు సమిష్టిగా ఉన్నవి.

కారణము (R) : వారు పేదరికం మరియు నిరుద్యోగంలేని సోషలిస్ట్ సమాజం యొక్క దూరదృష్టి ఆలోచనలను ప్రోత్సహించారు.

అ) A మరియు R రెండూ సరియైనవి; R A కు సరియైన వివరణ.

ఆ) A మరియు R సరియైనవి; అయితే R A కు సరియైన వివరణ కాదు.

ఇ) A సరియైనది మరియు R సరికాదు.

ఈ) A సరికాదు, అయితే R సరియైనది.

4. ఇంగ్లాండులో కార్మిక సంఘములు చట్టబద్ధం చేయబడిన సంవత్సరం _____

అ) 1815 ఆ) 1822

ఇ) 1824 ఈ) 1827

5. క్రింది పదాలను జతకూర్చి, సరియైన జవాబును ఎన్నుకొనుము.

అ) క్రొత్త క్రైస్తవ మతము – 1) విలియం లోవెట్

ఆ) ఎ న్యూవ్యూ ఆఫ్ సొసైటీ – 2) లూయిస్ బ్లాంక్

ఇ) రెవ్యూ-డూ-ప్రోగ్రెస్ – 3) సెయింట్ సైమన్

ఈ) ద పీపుల్స్ చార్టర్ – 4) రాబర్ట్ ఓవెన్

అ) 2,3,4,1 ఆ) 3,4,2,1

ఇ) 1,4,3,2 ఈ) 3,1,2,4

6. _____ సంవత్సరం మార్క్స్ మరియు ఏంగెల్స్ కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టోను ప్రచురించిరి.

అ) 1842 ఆ) 1848

ఇ) 1867 ఈ) 1871

7. **కథనము (A) :** చార్టిస్ట్ ఉద్యమము అనునది అల్లర్లు లేదా తిరుగుబాటు కాదు.

కారణము (R) : ఇది కార్మికవర్గము యొక్క వ్యవస్థీకృత ఉద్యమము.

అ) A మరియు R రెండూ సరియైనవి; R, A కు సరియైన వివరణ.

ఆ) A మరియు R సరియైనవి; అయితే R, A కు సరియైన వివరణ కాదు.

ఇ) A సరియైనది మరియు R సరికాదు.

ఈ) A సరికాదు, అయితే R సరియైనది.

12th_History_Telugu_Medium_Chapter_12.indd 241 15/03/2023 15:16:37

8. _____ అనునది చార్టిస్ట్ ఉద్యమం యొక్క ప్రధాన వార్తాపత్రిక

అ) ద ఫ్యూర్‌మ్యాన్స్ గార్డియన్

ఆ) ద చార్టర్

ఇ) ద నార్తర్న్ స్టార్

ఈ) ఇల్ రిసార్గిమెంటో

9. నెపోలియన్ బోనోపార్టె మేనల్లుడైన లూయీ నెపోలియన్ _____ బిరుదును స్వీకరించును.

అ) నెపోలియన్ II ఆ) నెపోలియన్ III

ఇ) డ్యూక్ ఆఫ్‌ఆర్లియన్స్ ఈ) నెపోలియన్ IV

10. "కోడ్-డి-లా-నేచుర్" గ్రంథ రచయిత _____

అ) చార్లెస్ ఫోరియర్

ఆ) ఎటియన్ గ్యాబ్రియల్

ఇ) సెయింట్ సైమన్

ఈ) బ్యాకునిన్

11. కథనము **(A)** : 1848 సం॥ జాతీయవాదమునకు ప్రత్యేకమైన విజయాలను అందించిన సంవత్సరము

కారణము **(R)** : నిరంకుశవాదం కొంతకాలం కనుమరుగైనట్లు అనిపించింది.

అ) A మరియు R రెండూ సరియైనవి; R, A కు సరియైన వివరణ.

ఆ) A మరియు R సరియైనవి; అయితే R, A కు సరియైన వివరణ కాదు.

ఇ) A సరియైనది మరియు R సరికాదు.

ఈ) A సరికాదు, అయితే R సరియైనది.

12. రెండవ అంతర్జాతీయ సంఘం _____ లో స్థాపించబడెను.

అ) ప్యారిస్ ఆ) బెర్లిన్

ఇ) లండన్ ఈ) రోమ్

13. యంగ్ ఇటలీ ఉద్యమము ప్రారంభమైన సంవత్సరం _____

అ) 1822 ఆ) 1827

ఇ) 1831 ఈ) 1846

14. _____ తర్వాత పార్మా, మోడెన్నా మరియు టస్కానీలను పియడ్మాంట్-సార్డీనియా రాజ్యంలో విలీనం చేశారు.

అ) ప్రజాభిప్రాయ సేకరణ

ఆ) చార్లెస్ ఆల్బర్ట్ దండయాత్ర

ఇ) సోల్ఫెరినా ఒప్పందము

ఈ) విల్లా ఫ్రాంకా ఒప్పందము

15. _____ "రెండు ప్రపంచముల నాయకుడు" అని పిలువబడెను.

అ) చార్లెస్ ఆల్బర్ట్ ఆ) బిస్మార్క్

ఇ) నెపోలియన్ III ఈ) గరిబాల్డీ

16. _____ దేశముల మధ్య "ఏడువారముల యుద్ధము" జరిగినది.

అ) డెన్‌మార్క్ మరియు ప్రష్యా

ఆ) ఫియడ్మాంట్-సార్డీనియా మరియు ఆస్ట్రియా

ఇ) ఫ్రాన్స్ మరియు ప్రష్యా

ఈ) ఆస్ట్రియా మరియు ప్రష్యా

17. _____ ఫలితంగా ఫ్రాంకో-ప్రష్యన్ యుద్ధము ప్రారంభమైనది.

అ) గ్యాస్టిన్ సమావేశము

ఆ) ఎమ్స్ టెలిగ్రామ్

ఇ) ప్రేగ్ ఒప్పందము

ఈ) ఆల్సెస్-లోరైన్ ఆధిపత్య వివాదము

18. _____ జర్మన్ దేశానికి వరుస ప్రసంగాలను అందించెను.

అ) జోహన్‌వాన్ హెర్డర్

ఆ) ఫ్రెడ్రిక్ షెలిగల్

12th_History_Telugu_Medium_Chapter_12.indd 242 15/03/2023 15:16:37

ఇ) జె.జి.పిక్టే

ఈ) ఒట్టోవాన్ బిస్మార్క్

19. **కథనము (A) :** జె.జి.పిక్టే జర్మనీ ప్రజలయెడ జాతీయవాద ఆలోచనలను ప్రోత్సహించెను.

కారణము (R) : యంగ్ ఇటలీ ఉద్యమానికి ఫిక్టే నాయకుడు

అ) A మరియు R రెండూ సరియైనవి; R, A కు సరియైన వివరణ.

ఆ) A మరియు R సరియైనవి; అయితే R, A కు సరియైన వివరణ కాదు.

ఇ) A సరియైనది మరియు R సరికాదు.

ఈ) A సరికాదు, అయితే R సరియైనది.

20. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

అ) మెటర్నిక్	–	1. ఫియడ్మాంట్ – సార్డీనియా పాలకుడు
ఆ) పదవ చార్లెస్	–	2. ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి
ఇ) గ్రామోంట్	–	3. ఫ్రెంచ్ రాజు
ఈ) చార్లెస్ ఆల్బర్ట్	–	4. ఆస్ట్రియా–హంగేరి ఛాన్సలర్

అ) 1, 3, 4, 2 ఆ) 4, 2, 1, 3

ఇ) 4, 1, 2, 3 ఈ) 4, 3, 2, 1

II. సంక్షిప్తముగా జవాబులను వ్రాయుము.

1. 1848వ సం॥ జూన్ 24 నుండి 26 మధ్య కాలము వరకు ఎందుకు " జూన్ నెత్తుటి రోజులు"గా పరిగణింపబడెను.
2. మెటర్నిక్ యుగంలో 'కన్సర్ట్ ఆఫ్ యూరప్' (ఐరోపా సమాఖ్య) యొక్క పాత్ర ఏమిటి?
3. మెటర్నిక్, ఇటలీని 'కేవలం భౌగోళిక వ్యక్తీకరణ'గా ఎందుకు వర్ణించాడు?
4. దారిద్ర్య నివారణ చట్టాలను గురించి పేర్కొనుము.
5. 1864వ సం॥ ప్రారంభింపబడిన మొదటి అంతర్జాతీయ పురుష కార్మికుల సంస్థ యొక్క సేవలను తెలుపుము.
6. ఇటలో ఏకీకరణకు కార్బోనారి చేసిన సేవలను తెలుపుము?
7. "ప్రాంకోయిన్ బాబేఫ్" ఎవరు?
8. జోల్వెరిన్ యొక్క ప్రాముఖ్యత ఏమిటి?
9. గిల్డెడ్ యుగమును గురించి నీకు ఏమి తెలియును'
10. అమెరికా ఆర్థిక చరిత్రలో 1873వ సం॥ యొక్క ప్రాముఖ్యత ఏమిటి?

III. క్లుప్తముగా జవాబులను వ్రాయుము.

1. "ఫ్రాన్స్ తుమ్మితే ఐరోపాకు జలుబు చేసింది" – వివరించుము.
2. పారిశ్రామిక విప్లవమే సోషలిజం ఆలోచనకు పునాది – నిరూపించుము.
3. రాబర్ట్ ఓవెన్ తన కర్మాగారములలో కార్మికుల పరిస్థితిని మెరుగుపరుచుటకు చేపట్టిన ఆదర్శనీయ చర్యలను తెలుపుము.
4. 1830–జూలైలో రూపొందిన ఫ్రెంచ్ విప్లవము ఇతర ఐరోపా ప్రాంతములను ఎట్లు ప్రభావితం చేసింది?
5. ప్యారిస్ కమ్యూన్ ఏర్పడుటకు దారితీసిన సంఘటనలను తెలుపుము.
6. పేదలు మరియు కార్మికవర్గ ప్రయోజనముల కొరకు ప్యారిస్ కమ్యూన్ అనుసరించిన అభివృద్ధి చర్యలను తెలుపుము.
7. బ్రిటన్ మరియు అమెరికాలో సుదీర్ఘ ఆర్థికమాంద్యకాలంలో చెలరేగిన కార్మిక వర్గ పోరాటములను గురించి వ్రాయుము.

IV. విపులముగా జవాబులు వ్రాయుము.

1. 19వ శతాబ్దపు ముఖ్యమైన సమిష్టివాద ఆలోచనాపరులను గుర్తించి, సోషలిజం వ్యాప్తికి వారుచేసిన సేవలను పేర్కొనుము.

12th_History_Telugu_Medium_Chapter_12.indd 243 15/03/2023 15:16:37

2. ఐరోపాలోని ఇతర ప్రాంతములలో 1848నాటి ఫ్రెంచ్ విప్లవము యొక్క రాజకీయ పతనమును గురించి తెలుపుము.
3. ఇటలీ ఏకీకరణ ఎలా సాధించబడినది?
4. బిస్మార్క్ "ఐక్య జర్మనీ" యొక్క నిజమైన రూపశిల్పిగా ఎందుకు పరిగణింపబడెను?

V. కృత్యము

1. విద్యార్థులు నెపోలియన్ బోనోపార్టే చేసిన ప్రధాన ఐరోపా యుద్ధముల గురించిన సమాచారమును సేకరించుము.
2. 1830 సం॥ జూలై విప్లవమునకు 1848సం॥ ఫిబ్రవరి విప్లవముతో పోల్చి చూడుము.
3. జాతీయ వ్యతిరేక మరియు విప్లవ వ్యతిరేక భావజాలం ఉన్నప్పటికీ, మెటర్నిక్ మూడు దశాబ్దాలకు పైగా యూరప్‌పై ఆధిపత్యం ఎలా చెలాయించాడో వివరించుము.
4. గిల్డెడ్ యుగంలో అమెరికా గణనీయ ఆర్థిక వృద్ధిని నమోదు చేస్తుండిన సమయంలో అమెరికన్ ప్రజలు పేదరికంలో మగ్గిరి, ఎందుకో కనుగొనండి.

పరిశీలన గ్రంథాలు

- Edwards Mcnall Burns, ed., *World Civilizations: Their History and their Culture,* vol. II, W.W. Norton & Co., New York, 1991.
- Albert S.Lindemann, *A History of Modern Europe: From 1815 to the Present,* Wiley-Balckwell, West Sussex, UK, 2013.
- B.V. Rao, *History of Modern Europe, A.D. 1789-2013,* Sterling Publishers, New Delhi, 2014.
- Chris Harman, *A People's History of the World, Orient Longman,* 2007.
- *Encyclopaedia Britannica*

12th_History_Telugu_Medium_Chapter_12.indd 244 15/03/2023 15:16:37

పదకోశము

turmoil	confusion, disorder, unrest	అశాంతి, అల్లకల్లోలము
fraternity	brotherhood	సోదరభావము
foster	nurture, grow, bring up	పెరుగుదల
exile	deport or expel from a country	బహిష్కరణ
despotically	in a harsh and oppressive manner	నిరంకుశంగా
tenement	dwelling, residence	నివసించు
abominably	in an offensive and hateful manner	ద్వేషించుట
unbridled	not controlled	హద్దులేని
unscrupulous	without principles	నిష్కపటమైన
physiocrat	one who believes that the inherent natural order governing society is based on land.	అంతయు భూమి నుండియే అనే సిద్ధాంతము
denounce	reject, condemn	ఖండించు, నిరాకరించు
utopia	ideally perfect state, an imaginary place considered to be perfect	ఆదర్శధామం, దార్శనిక
dogma	a belief especially political or religious one.	మతపరమైన లేదా రాజకీయపరమైన విషయములపై నమ్మకము
envisage	predict or foresee	ఎదిరించు
recourse	choice, alternative	మార్పు
antagonism	hostility	వైరము, పగ, క్రోధము
prophesy	prediction, forecast	దీర్ఘదర్శనం, ముందు ఆలోచన
suffrage	right to vote, franchise	ఓటు హక్కు
intimidation	frightening, terrorising	బెదిరించుట, భయపెట్టుట
insurrection	revolt, uprising	తిరుగుబాటు
abdicate	resign from one's office or step down from the throne; fail to fulfill responsibility	పదవిని పరిత్యజించుట
swarmed	moved in	కదలిక
retaliate	make an attack in return for a similar attack	దెబ్బకు దెబ్బతీయు, ప్రతిఘటించు, ప్రతీకారము తీర్చుకొను
plebiscite	referendum poll	అభిప్రాయ సేకరణ
brunt	full force of a blow or an attack	వేగవంతముగా
proliferation	rapid increase in the number	పునరుత్పాదన, విస్తరణ

12th_History_Telugu_Medium_Chapter_12.indd 245 15/03/2023 15:16:37

అధ్యాయము

13

సామ్రాజ్యవాదము – దాని అభిఘాతములు

అభ్యసన లక్ష్యాలు

- వ్యాపార విపణిని చేపట్టుట కొరకు గుత్తాధిపత్య పారిశ్రామిక విధానము మరియు ఆర్థిక విధానాల సమ్మేళనం ఫలితంగా రూపొందిన సామ్రాజ్యవాదమును గురించి గ్రహించుట.
- వలసాధిక్య పోటీతత్వం వలన ప్రపంచ దేశాల నడుమ ఏర్పడిన సంఘర్షణలు మొదటి ప్రపంచ యుద్ధానికి దారితీసిన విధానాన్ని అర్థం చేసుకొనుట.
- మొదటి ప్రపంచ యుద్ధం రూపొందుటకు గల కారణాలు, యుద్ధ క్రమము మరియు యుద్ధఫలితాలను గురించి అవగాహన పొందుట.
- రష్యా విప్లవము మరియు దాని ప్రాముఖ్యతను గురించి గ్రహించుట.
- 1930 కాలఘట్టంలోని ఆర్థిక మాంద్యమును గురించి తెలుసుకొనుట.
- ఇటలీ మరియు జర్మనీ దేశాల్లో రూపొందిన ఫాసిజ వ్యతిరేక విప్లవాలను అంచనా వేయుట.

పరిచయం

పదొనిమిదవ శతాబ్దమంతయూ నిలకడ కలిగిన పారిశ్రామిక అభివృద్ధి రూపొందుటతో పాటు, వాణిజ్య లావాదేవీలు ఊపందుకున్నాయి. తత్ఫలితంగా, ఐరోపా ఒక ఆధిపత్యశక్తిగా అవతరించి, ఆసియా, ఆఫ్రికాలు వలసాధిక్య రాజ్యాలుగా మార్చబడి, దోపిడీకి గురయ్యాయి. ప్రపంచ గుత్తాధిపత్యాన్ని ఇంగ్లాండు సాధించినట్లుగా ఐరోపాలో ఒక మాయా ప్రతిబింబం రూపొందినది. 1870 నుండి 1914 వరకు రవాణా మరియు సమాచార వినిమయంలో ఏర్పడిన విప్లవం ప్రపంచ ఆర్థిక ప్రగతికి దోహదపడింది. ఒకవైపు నీటి ఆవిరి ఓడలు, తంతి–తపాలా తీగలు ఖండములను ఐక్యపరచగా, మరోవైపు ప్రపంచపు లోపలి తీరాలను రైల్వే మార్గాలు రేవు పట్టణాలతో అనుసంధానించాయి. ఐరోపా మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాల ద్రవ్యనిధులు ప్రపంచ వాణిజ్యాన్ని పెంచి పోషించాయి. విపణి (మార్కెట్టు) మరియు ముడి సరుకుల అవసరాలు పెరుగుటతోపాటు, పెట్టుబడిదారుల శక్తులు పోటీతత్వంతో దోపిడీయే లక్ష్యంగా సామ్రాజ్య విస్తరణకు నడుం బిగించాయి. విపణి అవసరాలు, తీవ్ర వ్యాపార పోటీ, వలసాధిక్య పోరాటాలు ప్రపంచ దేశాల మధ్య పలు సంఘర్షణలకు దారితీశాయి. తన స్థాయికి తగిన గౌరవం లభించలేదన్న అక్కసు బ్రిటనుతో సామరస్యంకాని ధోరణిని జర్మనీకి కలుగజేసింది. పరస్పర అపనమ్మకం, తీవ్ర సంఘర్షణల ఫలితంగా మొదటి ప్రపంచ యుద్ధానికి అంకురార్పణ జరిగింది. ఈ యుద్ధంలో జర్మనీ మరియు దాని మిత్రదేశాలు ఘోరంగా ఓడిపోయాయి. దీని తర్వాత శాంతి ఒప్పందం కొరకు 1919లో వర్సైల్స్ మహాసభ ఏర్పాటు జరిగింది. వర్సైల్స్ తీర్మానంలోని ప్రధానాంశాలు నానాజాతి సమితి ఏర్పాటు మరియు తద్వారా భవిష్యత్తులో శాంతి పరిరక్షణకు చేపట్టిన ప్రతిజ్ఞ. మొదటి ప్రపంచ యుద్ధ ఫలితంగా ఏర్పడిన ద్రవ్యోల్బణం (ఆర్థికమాంద్యం) మరియు ఆహారధాన్యాల కొరత రష్యా విప్లవానికి

12th_History_Telugu_Medium_Chapter_13.indd 246 15/03/2023 15:30:45

దారితీసింది. మరోవైపు శాంతి ఒప్పందం వలన ఏర్పడిన అసంతృప్తి, రాజకీయ అస్థిరత్వం, ఆర్థిక మాంద్య ప్రభావం వంటి కారణాలు ఇటలీ మరియు జర్మనీ దేశాల్లో సామ్యవాద (ఫాసిజం) ప్రభుత్వాల ఏర్పాటుకు దారితీసింది.

13.1 సామ్రాజ్యవాదం – వికాసము

అ) పారిశ్రామిక పెట్టుబడుల ఆధిక్యత – స్వేచ్ఛా వాణిజ్య భావన (Dominance of Industrial Capital and Advocacy of Free Trade)

17వ శతాబ్ద కాలంలో ఒక దేశ వాణిజ్యం ఆధారంగానే ఆ దేశానికి గౌరవం లభించేది. సహజంగానే వ్యాపార వర్గాల ఆకాంక్షలు మరియు దేశాల జాతీయ ఆకాంక్షలు ఏకసారూప్యతను పొందాయి. వాణిజ్య యుగమంతా (1600–1700) పారిశ్రామిక విప్లవానికి దోహదపడిన మూలధన పెట్టుబడి ఐరోపా ఖండమంతా విస్తరించింది. హాలండు, ఫ్రాన్సు, ఇంగ్లాండు మొదలగు సామ్రాజ్యవాద శక్తులు వలసాధిపత్య దేశాలుగా రూపొంది, సముద్రాంతర విపణి సామ్రాజ్యాలుగా రాణించాయి. అయితే, పారిశ్రామిక విప్లవ ఫలితాలను పరిపూర్ణముగా పొంది, సంపూర్ణముగా వినియోగించుకొని, ప్రబల వాణిజ్య శక్తిగా రూపొందిన దేశం ఇంగ్లాండు మాత్రమే. ప్రారంభములో ఇంగ్లాండు దేశానికి ఎగుమతి విపణులు ఐరోపాలోనే అమరియుండెను. అయితే, ఇతర దేశాలు పారిశ్రామిక రంగములో కాలూనడం వలన, మిగులు ఉత్పత్తులను ఎగుమతి చేయుటకు తగిన విపణులను వెదకాల్సిన అవసరం ఏర్పడింది.



వాణిజ్య యుగము

వాణిజ్యవాదం (Mercantilist) ప్రారంభ కాలం నుండియే పలు ఎదురుదాడులను ఎదుర్కొంది. ఫ్రాన్సులో పారిశ్రామిక రంగముపై విధించిన తీవ్ర ఆంక్షలు, స్వేచ్ఛా వాణిజ్య ఆకాంక్షలకు దారి తీసింది. చివరికి పారిశ్రామిక ఆంక్షలన్నింటినీ పూర్తిగా రద్దు చేయాలనెడి కోరిక బలపడింది. ఫ్రాన్సు దేశపు సహజ వాణిజ్య విశ్వాసులు (Physiocrats) స్వేచ్ఛా వాణిజ్యమును అమలుపరచాలని కోరిరి. 'డి గవర్నే' అనబడు ఫ్రెంచి వాణిజ్యవేత్త ప్రతిపాదించిన ప్రభుత్వ ఆంక్షల రహిత "స్వేచ్ఛా వాణిజ్యం" (Laissez-faire) అను వ్యాఖ్య ప్రపంచ ప్రసిద్ధి చెందెను. స్కాటిష్ తత్వవేత్త, ఆర్థిక నిపుణుడగు 'ఆడం స్మిత్' రచించిన " *An Inquiry into the Nature and Causes of the Wealth of Nations* " (1776) అను గ్రంథంలో వాణిజ్య శక్తుల వలసాధిక్య సిద్ధాంతాలను తీవ్రంగా విమర్శించెను. స్వేచ్ఛా వాణిజ్యము, స్వేచ్ఛా విపణులను ఇతడు ఆదరించెను. స్మిత్ రచించిన వెల్త్ ఆఫ్ నేషన్స్ గ్రంథం రాజకీయవేత్తలను అమితంగా ఆకర్షించుటతోపాటు, 19వ శతాబ్దపు స్వేచ్ఛా వాణిజ్య యుగానికి మార్గం కల్పించింది.



ఆడం స్మిత్

తన గుత్తాధిపత్య వ్యాపారం వలన అపరిమిత లాభార్జన గడించిన ఇంగ్లాండు, 1833లో స్వేచ్ఛా వాణిజ్యాన్ని అమలుచేయుటకు తీర్మానించెను. తత్ఫలితంగా బెల్జియం, నెదర్లాండు, నార్వే, ఫియట్మండు, పోర్చుగల్, స్పెయిన్ మరియు స్వీడన్ దేశాలు కూడా స్వేచ్ఛా వాణిజ్యాన్ని ఆదరించాయి. దీని ఫలితముగా వాణిజ్య మార్గాల నిడివి తగ్గి, పశ్చిమ ఐరోపా దేశాల ఆర్థిక ప్రగతి పెంపొందెను. స్వేచ్ఛాయుత పెట్టుబడిదారీ విధానం (ఎలాంటి షరతులు, ఆంక్షలు లేని స్వేచ్ఛాయుత వాణిజ్యం) గుత్తాధిపత్య పెట్టుబడి విధానంగా రూపుదాల్చింది. పోటీ అనెడి పేరుతో చిన్న వాణిజ్యాలు భారీ వాణిజ్యాలచే అణగదొక్కబడెను లేదా అనుసంధానింపబడెనని 'మార్క్స్' అభిప్రాయపడెను.

12th_History_Telugu_Medium_Chapter_13.indd 247 15/03/2023 15:30:45

19వ శతాబ్ద మధ్యకాలంలో భాగస్వామ్య వాణిజ్యం (partnerships), ఉమ్మడి వాటా సంస్థ (joint-stock companies), సంరక్షక సంస్థ (trusts), ఉత్పత్తి కూటమి (cartels) మొదలగు వాణిజ్య విధానాలు రూపొందాయి. అధిక పరపతి కలిగియుండిన ట్రస్టులు మరియు కార్టెల్‌లు ప్రభుత్వాలను ప్రభావితం చేయుచుండెను.

వస్తూత్పత్తి మరియు ధరల నిర్ణయ, నియంత్రణ కొరకు ఉత్పత్తిదారులు లేదా అధిక సంఖ్యాక ఉత్పత్తిదారులు ఒక్కటిగా చేరి రూపొందించు అమరికయే సంరక్షక సంస్థ. (Trust) అమెరికా సంయుక్త రాష్ట్రాల భారీ పరిశ్రమలన్నియూ 'ట్రస్టు–అసోసియేషన్' ద్వారానే నిర్వహింపబడుచుండెను. ఇవి వస్తూత్పత్తి కొరకు కావలసిన ముడి పదార్థాలు మొదలుకొని వస్తు సరఫరా కొరకు అన్ని కార్యకలాపాలను పర్యవేక్షించుచుండెను. ఒక వ్యక్తిగత సంస్థలో అంగముగా ఉండి, తమ వస్తు విక్రయ కార్యకలాపాలను నిర్వహించెడి ఒక అమరికయే 'ఉత్పత్తి కూటమి'. (cartel) ప్రపంచ విపణిలో జర్మను ఉత్పత్తిదారుల క్రియాశీలతను గరిష్ట స్థాయిలో పెంపొందించుట ద్వారా 'కార్టెల్‌లు' విస్తృతంగా వ్యాపించాయి.

13.2 వలస విస్తరణ పోటీ – యుద్ధం వైపు పయనం

అ) ముడి సరుకులు మరియు వస్తూత్పత్తి విపణి వలసల వ్యాప్తికి మార్గం చేయుట (Markets for Raw Materials and Manufactured Goods leading to Colonisation)

19వ శతాబ్దపు ద్వితీయార్ధంలో పలు ప్రపంచ దేశాలు తమ మిగులు ఉత్పత్తుల సమస్యను నివారించుట కొరకు బహిరంగ విపణులను అన్వేషించాల్సిన నిర్బంధంలో ఉండెను. ఇంగ్లాండు లాంటి దేశాలు వలస రాజ్యాలపై ఆధిపత్యం సాధించుట ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం పొందగలమని భావించాయి. ధాన్యాలు, పత్తి, రబ్బరు, ముడి చమురు, ధాతు లవణాలు, ఖనిజ పదార్థాలు వంటి ముడి పదార్థాలుతమ పరిశ్రమలకు భారీగా అవసరమని తలంచిన ఇంగ్లాండు వంటి దేశాలు వాణిజ్య విపణితో బాటు, వలస రాజ్యాల అధికారాన్ని కూడా హస్తగతం చేసుకోవాలని భావించాయి. తద్వారా రూపొందిన పెట్టుబడిదారీ విధానం, గుత్తాధిపత్య విపణి, మూలవనరుల హస్తగతం, అధికార కాంక్ష వంటి కారణాలు సామ్రాజ్యవాదం (imperialism) రూపొందుటకు ప్రధానంగా దోహదపడ్డాయి.

ఇంగ్లాండు 1870కు తర్వాత ఫ్రాన్సు, బెల్జియం, ఇటలీ, జర్మనీ వంటి మిగులు ఉత్పత్తి దేశాలతో కలిసి, వస్తు విక్రయ విపణి కల్గిన వలస రాజ్యాల నియంత్రణకు పోటీపడెను. 1898లో స్పెయిన్‌ను ఓడించి, ఫిలిప్పీన్స్‌ను తన నియంత్రణలోకి తెచ్చుట ద్వారా అమెరికా కూడా వలసాధిపత్య పోటీలో ప్రవేశించెను. ఇందులో చెప్పుకోదగిన వింత ఏమిటంటే, ఇండియా, చైనా, ఆఫ్రికా వంటి ఏదేశంలో ఐననూ ప్రాదేశిక సమగ్రతను సాధించుటకైన ప్రయత్నాన్ని చేపట్టినది ఏదో ఒక సామ్రాజ్యవాద ప్రతినిధి, మత ప్రబోధకులు లేదా గుత్తాధిపత్య వ్యాపార సంస్థ కావడమే. ఇరవై సంవత్సరాల లోపు కాలంలోనే బ్రిటను, ఫ్రాన్సు, జర్మనీ, బెల్జియం, పోర్చుగల్, ఇటలీ రాజ్యాలు మధ్య ఆఫ్రికాను పూర్తిగా తమ హస్తగతం చేసుకున్నాయి.

1876లో ఆఫ్రికాలోని 10 శాతం భూభాగం మాత్రమే ఐరోపా నియంత్రణలో ఉండెను. అయితే, 1900లో ఆఫ్రికా పూర్తిగా వలసాధిక్యతకు లోబడియుండెను. ఇందులో అధిక భూభాగాన్ని బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం దేశాలు ఆక్రమించుకొని, మిగిలిన స్వల్ప భూభాగాన్ని జర్మనీ, ఇటలీ లకు వదలివేశాయి. బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా, జర్మనీ దేశాలు చైనాలోని ఆధిక్యతా మండలాలను ఆక్రమించాయి. కొరియా, తైవాన్ లను జపాన్ ఆక్రమించెను. ఇండో–చైనాను ఫ్రాన్సు ఆక్రమించెను. అమెరికా స్పెయిన్ నుండి ఫిలిప్పిన్స్‌ను లాక్కొంది. బ్రిటన్, రష్యాలు ఇరాన్‌ను పంచుకొన్నాయి.

ఆఫ్రికాలో కూడా మిగతా దేశాల్లోలాగానే వలసాధిపత్య పోరాటాలు రూపొంది, సాంప్రదాయ

12th_History_Telugu_Medium_Chapter_13.indd 248 15/03/2023 15:30:45

ఆదివాసీ ప్రజలు ఓటమి చెందిరి. బ్రీచ్ లోడింగ్ తుపాకులు మరియు గాట్లింగ్ మెషిన్‌గన్ (Breech-loading rifles and Gatling machine guns) వంటి ఆధునిక యుద్ధ పరికరాలు ఐరోపాసేనల విజయానికి దోహదపడ్డాయి.

ఆఫ్రికా విభజన: బెల్జియం రాజైన రెండవ లియోపాల్ట్ 1876లో సర్వదేశ ఆఫ్రికా సంఘము ద్వారా నిశితంగా పరిశోధించి, నాణ్యమైన రబ్బరు ఉత్పత్తి ప్రదేశాన్ని గుర్తించి, తన దేశంలో విలీనం చేసుకొనెను. ఆ ప్రదేశమే నేటి 'బెల్జియన్ కారింగో'. అదేవిధంగా 'టునీష్' ను విలీనం చేసుకోవాలన్న ఇటలీ ఆశలపై నీళ్ళు చల్లి, 1881లో టునీష్ ను ఫ్రెంచి (ఫ్రాన్సు) ఆక్రమించెను. అదేలాగ 1891లో ఐవరీకోస్ట్‌ను, 1892లో డహోమేను, 1895లో మడగాస్కర్‌ను ఫ్రెంచీయులు ఆక్రమించిరి. దక్షిణా ఆఫ్రికాలోని నడాల్, ట్రాన్స్‌వాల్ మరియు ఇతర ఆఫ్రికా ప్రాంతాలను ఆక్రమించుకొనిరి. బ్రిటన్ 1883వ సం.. ఈజిప్టుపై ఆధిపత్యం సాధించింది. గోల్డ్‌కోస్ట్ కాలనీలు, ఉగాండా, జాంజిబార్, తూర్పు ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాలు మరియు రొడీషియా ఆంగ్ల సామ్రాజ్యంలో భాగమయ్యెను. 1884–1890 మధ్యకాలంలో టాగోలాండ్, ది కామరూన్స్, జర్మన్ నైరుతి ఆఫ్రికా, జర్మన్ తూర్పు ఆఫ్రికా ప్రాంతాలను జర్మనీ చేపట్టెను, ఆ కాలంలో ఐరోపా శక్తుల మధ్య ఏర్పడిన వలసాధిక్య సంఘర్షణల ఫలితంగా "చీకటి ఖండము"గా వర్ణించబడిన ఆఫ్రికాను వలసాధిపత్య దేశాలు పంచుకొన్నాయి. లైబీరియా, మొరాకో, అబిసీనియా దేశాలు మాత్రమే విలీనం కాకుండా నిలిచి ఉండెను.

ఆ) గుత్తాధిపత్య పెట్టుబడిదారీ విధానము సామ్రాజ్యవాదానికి దారితీయుట. (Monopoly Capitalism leading to full-fledged Imperialism)

గుత్తాధిపత్య వ్యాపారాలు యజమానులకు అపార లాభాన్ని అందించాయి. సంపద అపారంగా పెరిగింది. పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు అధిక లాభాలను ఆర్జించగలవని గ్రహించారు. తమ మిగులు సంపదను రైల్వే మార్గాల నిర్మాణం, విద్యుదుత్పత్తి, రవాణా వసతులు అవసరమైన దేశాలలో పెట్టుబడిగా ఉంచారు. సంపదను ప్రత్యక్ష పెట్టుబడిగా మాత్రమే కాకుండా, ఋణాల రూపేణా అందించడానికి 'మాతృదేశం' అనుమతించెను. తద్వారా ఇంగ్లాండు తన సంపదను రైలు మార్గాల నిర్మాణం, రైలు పెట్టెలు, రైలు ఇంజన్లు మరియు ఇతర యంత్రాల ఉత్పత్తిలో మూలధనంగా ఉంచింది. తద్వారా లభించిన అధిక లాభాలు ఇంగ్లాండుకు తరలింపబడి, పెట్టుబడిదారులకు పంచిపెట్టబడెను. దీనితో పెట్టుబడిదారులు, ఉత్పత్తిదారులు వలసాధిక్యత తమకు లాభసాటిగా ఉన్నదని గ్రహించారు. తద్వారా మరింత పెట్టుబడి పెట్టడానికి ఉత్సాహం చూపసాగిరి. దీనినే ధనము, పరిశ్రమల మధ్య గల సమైక్య బంధముగా ఆర్థిక నిపుణులు వర్ణిస్తారు. ఈ సమైక్య బంధం ద్వారా వస్తు విపణిలో, పెట్టుబడి విపణిలో లాభార్జనను ప్రాతిపదికగా కల్గియుండుటయే సామ్రాజ్యవాదం యొక్క ప్రధాన లక్షణం.

సామ్రాజ్యవాదమును ఆంగ్లేయ ఆర్థిక నిపుణుడు జాన్. A. హాబ్సన్ క్రింది విధంగా నిర్వచించెను. "పారిశ్రామికవేత్తలు/ఉత్పత్తిదారులు తమ సంపద తరలింపు మార్గాలను విస్తరించి, విదేశీ విపణులు, విదేశీ నిధులను వినియోగించుకొని, స్వదేశంలో విక్రయం చేయలేని ఉత్పత్తులను, విపణిలో ఉంచలేని పెట్టుబడిని విదేశాల్లో విక్రయించుటకు చేపట్టు మార్గమే సామ్రాజ్యవాదం".


జాన్. A. హాబ్సన్

ఇ) రక్షణాత్మకవాదం – రాజకీయ ఘర్షణలు (Protectionism and Consequent Political Friction)

1870వ సం॥ వియన్నా, న్యూయార్కులో ఏర్పడిన ద్రవ్యోల్బణం, అమెరికా మరియు ఐరోపా

12th_History_Telugu_Medium_Chapter_13.indd 249 15/03/2023 15:30:45

దేశాలందు భారీ ఆర్థిక మాంద్యాన్ని కలుగజేసింది. ఆర్థికమాంద్యం వలన వస్తూత్పత్తి, ధరలు, వేతనాలు తీవ్రంగా బాధింపబడెను. పశ్చిమ ఐరోపా దేశాల విపణులందు తక్కువ ధరలు కల్గిన ధాన్యాలు దిగుమతి చేయబడి, ద్రవ్యోల్బణం వలన బాధింపబడిన స్వదేశీ ఉత్పత్తిదార్లకు మరింత క్షోభను కలుగజేశాయి. తత్ఫలితంగా ప్రజలు స్వేచ్ఛా వాణిజ్యమును గురించి ప్రశ్నించసాగిరి. ఈ పరిస్థితిని చక్కదిద్దుటకు జర్మనీ ఆర్థిక రక్షణ చర్యలను చేపట్టుటకు ప్రారంభించెను. సామ్రాజ్యవాద జర్మనీ పారిశ్రామిక మరియు వ్యవసాయ వస్తు దిగుమతులపై 1879వ సం॥ సుంకాల చట్టం (Tariff Act) రూపొందించి సుంకాలను విధించెను. వెంటనే ఇతర దేశాలు కూడా దీనిని అమలుపరిచాయి. బ్రిటన్ తన వలసాధిక్య వాణిజ్య విధానాలను మార్పు చేయతలంచి, 1898లో ఫ్రాన్సు మరియు జర్మనీలతో ఏర్పరచుకున్న వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకొనెను. ఈ విధంగా ఐరోపా సామ్రాజ్యవాద శక్తులు వాణిజ్య సుంకాలు, ప్రతి-సుంకాల చర్యలను చేపట్టుట వలన, రక్షణాత్మక వాదం (protectionism) పతాక స్థాయికి చేరుకోవడంతోపాటు, రాజకీయ అస్థిరత్వానికి దారితీసింది. ఇలాంటి ఘర్షణ, అస్థిరత్వం ఆయాదేశాల సైనిక బలంపై ఆధారపడియున్నదని సామ్రాజ్యవాద అధినేతలు శీఘ్రమే గ్రహించారు. దీనివలన వారు తమ తమ సైనిక బలాన్ని, ఆయుధ సంపత్తిని బలపరచుకొనెడి నేపథ్యంలో సహజంగానే యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి.

13.3 మొదటి ప్రపంచ యుద్ధము

అ) యుద్ధపూర్వ అధికార రాజకీయాలు (Pre-War Power Politics)

ఐరోపా (Europe)

నూతన శతాబ్ద ప్రారంభంలో జర్మనీ, ఐరోపా ఖండంలోనే అత్యంత బలమైన పారిశ్రామిక శక్తిగా ఎదిగియుండెను. అయిననూ, ప్రపంచంలో అధిక భూభాగం ఇతర సామ్రాజ్యవాద శక్తుల అధీనంలోనే ఉండెను. రెండవ కైజర్ విల్లియం చక్రవర్తి నేతృత్వంలోని జర్మనీ గరిష్ట సంఖ్యలో వలసాధిక్యతను నెలకొల్పాలని భావించెను. ఉత్తర ఆఫ్రికాను వశపరచుకోవాలని భావించుచుండెను. జర్మన్ పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాద శక్తులు తూర్పుదిక్కువైపు విస్తరించాలని గాఢంగా అభిలషించుట వలన, జర్మన్ ప్రభుత్వం కూడా బెర్లిన్ నుండి బాగ్దాద్ వరకు రైలు మార్గాలను విస్తరించి, తద్వారా అట్టోమాన్ సామ్రాజ్యముపై (Ottoman Empire) ఆర్థిక నియంత్రణ పొందాలని తలంచెను.



రెండవ కైజర్ విల్లియం



ఫ్రాంకో ప్రష్యీన్ యుద్ధము

1871 సం. జరిగిన ఫ్రాంకో- ప్రష్యన్ యుద్ధంలో తాను కోల్పోయిన అల్సేస్ మరియు లొరెయిన్‌లను మరలా దక్కించుకోవాలనెడి లక్ష్యం ఫ్రాన్సుకు తీవ్రంగా ఉండెను. దీంతోబాటు అధిక ఖనిజ వనరులు నిండిన మొరాకోను ఆఫ్రికాలోని తమ సామ్రాజ్యంతో కలుపుకోవాలని కూడా ఫ్రాన్సు భావించింది. మధ్యధరా సముద్ర ప్రాంతాలపై ఆధిపత్యం సాధించుటకు, ఇస్తాంబుల్‌ను చేజిక్కించుకొనుటకు రష్యా అనుకూలంగా ఉండుట వలన, బాస్పోరస్ మరియు డార్డినెల్లస్ ప్రాంతాలను (ఆ సమయంలో టర్కీ నియంత్రణలో ఉన్నాయి) తాను చేజిక్కించుకోవాలని భావించెను. టర్కీ ఐరోపా నుండి వైదొలగుటచేత, బాల్కన్ ప్రాంతంపై తాను హక్కు కోరాలని రష్యా భావించెను. ఇటలీ విదేశాంగ విధాన మూలాలు ఆస్ట్రియా, టర్కీ విస్తరణపై దృష్టిని ఉంచెను. అధిక సంఖ్యలో ఇటలీ సంతతి ప్రజలతో నిండిన ట్రయస్టీ మరియు అడ్రియాటిక్ తీర ప్రదేశాలపై ఆస్ట్రియా ఆధిపత్యం అస్థిరతను

12th_History_Telugu_Medium_Chapter_13.indd 250 15/03/2023 15:30:46

కల్గియుండెను, ఇటలీ ట్రిపోలి మరియు ఇతర ఉత్తరాఫ్రికా ప్రాంతాలను ఆక్రమించడాన్ని టర్కీ తీవ్రంగా అడ్డగించెను. బ్రిటన్ భారీ పారిశ్రామిక ప్రగతిని, విశాల సామ్రాజ్యమును కల్గియుండిననూ, తక్కువ ధరకలిగిన జర్మన్ మరియు అమెరికా దేశాల వస్తువులు బ్రిటన్ విపణిని ఆక్రమించుటచే, ఈ రెండు దేశాలతో పోటీచేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.

ఆసియా

ఆసియాలో 'మెయ్‌జి శకము' (1867–1912) నందు జపాన్ గొప్ప పారిశ్రామిక శక్తిగా అవతరించెను. జపాను ప్రజలందరూ విద్యాజ్ఞానాన్ని కల్గియుండిరి. వీరిలో పురోగామి జాతీయ వాదం నిండియుండి, తమదేశం కూడా ప్రపంచ శక్తులందు ఒకటిగా ఉండాలనెడి అభిలాష తీవ్రంగా ఉండెను. దీని వలన చైనా ఆక్రమణపోటీలో జపాన్ కూడా దిగింది. స్వతంత్ర దేశంగా ఉండిన కొరియాపై దండెత్తి, అక్కడి చైనా సేనలను తరిమికొట్టింది. చైనా–జపాను యుద్ధానంతరం రూపొందిన షిమనోసికి ఒప్పందం (Treaty of Shimonoseki) ప్రకారం ఫార్మోసా, ఆర్థర్ రేవు మరియు లియోటుంగ్ ద్వీపకల్పం జపానుకు లభించాయి. చిన్నదేశమైన జపాన్ చైనాను ఓడించడం ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది. ఉన్నపళంగా జపాన్ అభివృద్ధిని చూసి భయపడిన ఐరోపాశక్తులు లియోటుంగ్ ద్వీపకల్పమును తిరిగి అప్పగించేటట్లుగా జపానుపై ఒత్తిడి తెచ్చాయి. ఈ "మూడుదేశాల మధ్యవర్తిత్వమును" (Triple Intervention–1895లో ఫ్రాన్సు, ఇంగ్లాండు, రష్యా దేశాల జోక్యం) తీవ్రంగా వ్యతిరేకించిన జపాన్ అతిపెద్ద యుద్ధానికి ప్రణాళిక రచించి యుద్ధసన్నద్ధమైంది.

గొప్ప శక్తుల ఆకర్షణ వలయంలో జపాను (Japan in "Charmed Circle of Great Powers")

చైనా, జపాను యుద్ధం కంటే 1904–05లో జరిగిన జపాన్–రష్యా యుద్ధంలో జపాన్ రష్యాను ఓడించడం ప్రాముఖ్యతను సంతరించుకొంది. 'త్రిపక్ష జోక్యము'నకు అనంతరం, రష్యా దక్షిణ మంచూరియాను ఆక్రమించుకొనెను. 1920లో జపాన్ ఇంగ్లాండ్‌తో స్నేహంచేసి, తద్వారా తన సేనలను ఉపసంహరించుకోవాలని రష్యాపై ఒత్తిడి తెచ్చింది. రష్యా జపాన్‌ను తక్కువగా అంచనా వేసి నిర్లక్ష్యం చేసింది. తత్ఫలితంగా 1904లో రష్యా–జపాన్‌ల మధ్య యుద్ధం ప్రారంభమైంది. ఈ యుద్ధంలో జపాన్ రష్యాను ఓడించెను. అమెరికా మధ్యవర్తిత్వం వలన జపాన్ పోర్ట్స్‌మవుత్ ఒడంబడికపై సంతకం చేసి ఆర్థర్ ఓడరేవును తిరిగి స్వాధీనం చేసుకొంది. ఈ యుద్ధం ద్వారా జపాన్ గొప్పశక్తుల ఆకర్షణ వలయంలోకి ప్రవేశించెను.

1905 కు తర్వాత జపాన్ యొక్క 'సాయుధ బల దౌత్యం' (Strong-arm Diplomacy of Japan after 1905)

ఒక ప్రముఖ జపాన్ దౌత్యవేత్తను కొరియా దేశస్థుడు హత్యచేసిన సంఘటన, 1910లో జపాన్ కొరియాపై దండెత్తుటకు కారణమయ్యెను. చైనాలో 1912వ సం॥ మంచు వంశం పతనం చెందుటచే ఏర్పడిన రాజకీయ అనిశ్చితి జపాన్ సరిహద్దుల వ్యాప్తికి మరొక అవకాశాన్ని కలుగజేసింది. 1915లో గద్దెనెక్కిన చైనా గణతంత్ర అధినేత యువాన్ షికాయ్ ఎదుట జపాన్ 21 కోరికలను ఉంచింది. చైనా సముద్రతీర మాగాణమైన షాంటుంగ్‌పై జర్మనీకిచ్చిన హక్కులను జపాన్‌కు బదలాయించుట, మంచూరియాపై జపాన్ ఆధిపత్యాన్ని అంగీకరించుట, చైనాప్రభుత్వ యంత్రాంగంలో జపాన్ సలహాదారులను నియమించుకొనుట వంటివి ఇందులోని ముఖ్యమైన కోరికలు. జపాన్ కోరిన అధిక సంఖ్యాక కోరికలను చైనా అంగీకరించక తప్పలేదు.

(ఆ) యుద్ధ కారణాలు (Causes of the War)

(i) కూటమి విధాన పరిణామం (The Evolution of the System of Alliances)

కూటమి విధానం 1870లో ప్రారంభమైనట్లుగా చెప్పవచ్చును. కూటమి విధాన రూపకర్త 'బిస్మార్క్' అల్సేస్ మరియు లొరెయిన్‌లను కోల్పోయిన ఫ్రాన్సు ప్రతీకార చర్యలకు పాల్పడగలదని బిస్మార్క్ భయపడెను. కావున ఫ్రాన్సును ఏకాకి చేయవలెనని తలంచిన బిస్మార్క్ 1873లో జర్మనీ,

12th_History_Telugu_Medium_Chapter_13.indd 251 15/03/2023 15:30:46

ఆస్ట్రియా మరియు రష్యా దేశాల త్రిపక్ష కూటమికి (మూడు రాజ్యాల) కూటమి ప్రయత్నించి విఫలుడయ్యెను. అయితే తన ఇంటా, బయటా బానిసల నుండి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆస్ట్రియా మాత్రం జర్మనీతో అవగాహనా బంధాన్ని ఏర్పరచుకోవడానికి ఉత్సాహం చూపింది. 1882లో ఇటలీ చేరికతో ఇది త్రిపక్ష(మూడు దేశాల) కూటమి గా మార్పు చెందినది.



బిస్మార్క్

జర్మనీ చర్యలకు ప్రతీకారం తీర్చుకోదలచిన ఫ్రాన్సు 1894వ సం॥ రష్యాతో ఒక రహస్య సైనిక ఒప్పందముపై సంతకం చేసెను. జర్మనీ లేదా జర్మను నియంత్రిత ఆస్ట్రియా, ఇటలీ సేనలు ఫ్రాన్సు లేదా రష్యాపై యుద్ధం ప్రకటించినచో ఫ్రాన్సు-రష్యాలు పరస్పర సైనిక సహకారం అందజేసుకోవడమే ఆ ఒప్పంద ఉద్దేశం. మరోవైపు బ్రిటన్ తన ఏకాంతం విడనాడి జపాన్‌తో మైత్రిని ఏర్పరచుకొనెను. ఫ్రాన్సు రష్యాకు మిత్రదేశమగుటచేత, జపాన్ బ్రిటనుతో (1902) స్నేహం చేసెను. ఆంగ్ల-జపాన్ కూటమితో మేల్కొనిన ఫ్రాన్సు బ్రిటన్ స్నేహం కోరి, మొరాకో, ఈజిప్టు చిక్కుముడుల పరిష్కారానికి ఉత్సాహం చూపెను. ఇది పరస్పర మైత్రికి (1904) దోహదపడెను. మొరాకాలో ఫ్రాన్సుకు స్వతంత్ర స్వేచ్ఛ నివ్వడం ద్వారా ఇంగ్లాండు ఫ్రాన్సు అంగీకారంతో ఈజిప్టును ఆక్రమించెను. 1907లో బ్రిటన్ రష్యాతో మరో ఒప్పందం కుదుర్చుకొని పర్షియాను పలు ఆధిక్యతా మండలాలుగా విభజించెను. ఈవిధంగా బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా దేశాలు 'మిత్రపక్ష కూటమి'గా రూపొందాయి.

1907లో ఐరోపా గొప్పశక్తులు రెండు భిన్న ధృవాలుగా విడిపోయాయి. అవి: త్రిపక్ష కూటమి (జర్మనీ, ఆస్ట్రియా-హంగేరి, ఇటలీ) మరియు మిత్రపక్ష కూటమి (బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా)

(ii) 1905 - 1913 మధ్యకాలంలో అంతర్జాతీయ సంక్షోభాలు (International Crises between 1905 and 1913)

మొరాకో (Morocco)

ఇంగ్లాండుతో ఏర్పరచుకొన్న అవగాహనను (పరస్పర మైత్రి -1904) ఆసరాగా తీసుకొని ఫ్రాన్సు మొరాకాలో తన రాజకీయ కార్యకలాపాలను కొనసాగించాలని భావించెను. 1905లో మొరాకాలోని ఫెజ్ (Fez) నగరాన్ని సందర్శించిన ఒక ఫ్రెంచి రాయబార బృందం ఆప్రాంతం ఫ్రాన్సు సంరక్షణ భూభాగంగానే భావించింది. దీనిని జర్మనీ ఆక్షేపించింది. ఈ సమస్యను ఐరోపా మహాసభలో చర్చకు ఉంచాలని ఫ్రాన్సు భావించెను. అల్జిమర్స్‌లో జరిగిన ఐరోపా మహాసభలో దీనికి పరిష్కారం లభించలేదు. అయిననూ బ్రిటను జర్మనీకి వ్యతిరేకంగా ఫ్రాన్సును ఆదరించడం స్పష్టమైనది.

అగాదిర్, 1911 (Agadir, 1911)

ఒక సంవత్సరం లోపలనే ఫ్రాన్సు మరలా మొరాకాలో తన కార్యకలాపాలను చురుకుగా కొనసాగించింది. ప్రతిగా జర్మను 'పాండర్' అని పిలువబడు తుపాకులు ధరించిన సైన్యాన్ని మొరాకాలోని అగాదిర్ ఓడరేవులో మోహరించడం ద్వారా, ఆప్రాంతంపై తమకు గల ఆసక్తిని వ్యక్తం చేసెను. బ్రిటన్ నుండి రాగల నిర్బంధాన్ని పరిగణించి, ఈ సమస్యను పొడిగించుటకు జర్మనీ సాహసించలేదు. అయితే ఫ్రాన్సు మొరాకాలో తన ప్రాబల్యాన్ని దక్కించుకొనుట కొరకు పశ్చిమ ఆఫ్రికాలో జర్మనీకి పలు రాయితీలను కల్పించెను.

బోస్నియా సంక్షోభం (Bosnian Crisis)

అంతవరకు ఆస్ట్రియా నియంత్రణలో ఉండిన బోస్నియా (సెర్బియా ప్రజలున్న ప్రాంతం) హెర్జిగోవినాను 1908లో తమ భూభాగంతో విలీనం చేసుకోబోతున్నట్లుగా ఆస్ట్రియా-హంగేరి అకస్మాత్తుగాప్రకటించడం పలు సంక్షోభాలకు దారితీసింది. రష్యన్ యుద్ధ నౌకలు బాస్పోరస్ మరియు డార్డానెల్లస్ ప్రాంతాల గుండా మధ్యదరా సముద్రంలోకి ఎలాంటి ఆటంకం లేకుండా ప్రయాణించుటకు అవసరమైన సముద్రమార్గమును

12th_History_Telugu_Medium_Chapter_13.indd 252 15/03/2023 15:30:46

ఏర్పరచుకొనుటకు ఆ దేశం చేపట్టిన ఎత్తుగడయే ఈ విలీన ప్రకటన యొక్క ఉద్దేశం. దీని వలన కోపోద్రిక్తులైన తురుష్కులు చేసేదేమీలేక మిన్నకుండిపోయారు. కోపోద్రిక్తమైన సెర్బియా రష్యా సహాయాన్ని కోరింది. జపాన్ యుద్ధ నష్టాల నుండి బయటపడలేక సతమతమవుతున్న రష్యా తాను ఆస్ట్రియా–హంగేరితో శత్రుత్వం పెంచుకొంటే జర్మనీ కోపానికి గురికావలసి వస్తుందని భావించి ఈ విషంలో జోక్యం చేసుకోలేదు. కావున సెర్బియా రష్యాలు తగిన సమయం కోసం వేచియుండక తప్పలేదు.

బాల్కన్ యుద్ధాలు (The Balkan Wars)

18వ శతాబ్దపు ప్రథమార్ధంలో టర్కీ నైరుతి ఐరోపాలో తిరుగులేనిశక్తిగా ఉండెను. టర్కీ రాజ్య సరిహద్దులు బాల్కన్ ప్రాంతంలో హంగేరి నుండి పోలండు వరకు విస్తరించియుండెను. (మధ్యదరా సముద్రం మరియు నల్లసముద్రానికి మధ్యగల ఈశాన్య ఐరోపా ప్రాంతమే బాల్కన్) 18వ శతాబ్దపు ద్వితీయార్ధంలో టర్కీ ఎదుర్కొన్న రాజకీయ మరియు ఆర్థిక అనిశ్చితి కారణంగా, గ్రీసు మొదలగు పలు దేశస్థులు టర్కీని ఆక్రమించుకొనిరి.

మొదటి బాల్కన్ యుద్ధం (Balkan War I)

మాసిడోనియాను ఆక్రమించుట కొరకు రష్యా, గ్రీసు, సెర్బియా, బల్గేరియా. మాంటినిగ్రో దేశాలు సంయుక్తంగా కలిసి 1912, మార్చి నెలలో ఏర్పరచినదే బాల్కన్ సమాఖ్య (Balkan League). మాసిడోనియా విభిన్న తెగలకు చెందిన ప్రజా నేపథ్యమును కల్గియుండెను. కావున అక్టోబర్ 1912లో ప్రారంభమైన బాల్కన్ యుద్ధము తురుష్కులు అణచివేయబడుటతో, రెండు నెలలలోపే ముగింపుకు వచ్చెను. తురుష్కులు ఐరోపా మాగాణాల నుండి తరిమికొట్టబడిరి. అయితే, జయించిన ప్రాంతాలను పంచుకోవడంలోనే సమస్య ప్రారంభమైంది. చివరికి 1913, మే నెలలో కుదిరిన లండన్ ఒడంబడిక ప్రకారం, మాసిడోనియా రెండుగా విభజించబడి 'అల్బేనియా' అనెడి క్రొత్త దేశం రూపొందింపబడెను.

రెండవ బాల్కన్ యుద్ధం (Balkan War II)

మొదటి బాల్కన్ యుద్ధంలో విజయం సాధించిన దేశాలు మాసిడోనియా విభజనలో ఒకదానితోఒకటి కలహించుకొన్నాయి. బల్గేరియన్లు తమ మిత్రదేశాలైన సెర్బియా, గ్రీసులపై దండెత్తి ఓటమి చెందారు. ఈ అవకాశాన్ని వినియోగించుకున్న తురుష్కులు తాము కోల్పోయిన అడ్రినోబిల్‌ను తిరిగి చేజిక్కించుకొనుటకు ప్రయత్నించిరి. ఆగష్టు 1913లో రూపొందిన బుకారెస్ట్ ఒప్పందంతో రెండవ బాల్కన్ యుద్ధం ముగిసింది.

బాల్కన్ సంక్షోభం వలన రెండు విషయాలు స్పష్టమయ్యాయి, మొదటిది బల్గేరియన్లు తాము మోసగించబడ్డామని భావించి, ప్రతిగా సెర్బియన్లపై ప్రతీకారం తీర్చుకోవాలని తలంచిరి. రెండవది సెర్బియన్లు మితిమీరిన విజయోత్సాహంలో మునిగితేలారు. అప్పటి నుండి ఆస్ట్రియన్లకు వ్యతిరేకంగా చెలరేగిన పోరాటాలు సెర్బియాలోను, దాని ప్రక్క దేశమైన బోస్నియాలోను తీవ్ర పరిణామాలను కలుగజేసింది.

తక్షణ కారణాలు (Immediate Cause)

బాల్కన్ యుద్ధాల ఉచ్ఛ సన్నివేశాలు బోస్నియాలోని సరాజివోలో చోటుచేసుకొన్నాయి. ఆస్ట్రియా–హంగేరి చక్రవర్తి ఫ్రాన్స్ జోసెఫ్ వారసుడు, ఆర్చ్‌డ్యూక్ హోదాలో ఉండిన ఫ్రాన్స్ ఫెర్డినాండ్‌ను 1914, జూన్ 24న సెర్బియా దేశస్థుడైన ప్రిన్సిప్ ఘోరంగా హత్య చేసెను. ఈ హత్యలో సెర్బియా జోక్యం కలదని ఆస్ట్రియా ఆరోపించింది.



ఫ్రాన్స్ ఫెర్డినాండ్

ఒక నెల రోజుల్లో ఎలాంటి షరతులు లేకుండా లొంగిపోవాలని బెల్‌గ్రేడ్‌కు హుకుం జారీ చేసింది. సెర్బియా ఇచ్చిన వివరణను, మధ్యవర్తిత్వ చేపట్టిన జర్మనీ ప్రయత్నాలను ఆస్ట్రియా తోసిపుచ్చింది. యుద్ధం వ్యాప్తి కాకుండా నిరోధించుటకు బ్రిటన్ తీవ్రంగా ప్రయత్నించింది. ఆస్ట్రియా జూలై 28న సెర్బియాపై యుద్ధాన్ని ప్రకటించి, బెల్‌గ్రేడుపై బాంబుల వర్షం

12th_History_Telugu_Medium_Chapter_13.indd 253 15/03/2023 15:30:46

12th_History_Telugu_Medium_Chapter_13.indd 254 15/03/2023 15:30:48

కురిపించింది. సెర్బియాకు సహాయంగా నిలవాలని రష్యా తన సేనలను సమాయత్తం చేసేలోగానే జర్మనీ ఆగష్టు 1న రష్యాపై, దాని మిత్రదేశమైన ఫ్రాన్స్‌పై యుద్ధాన్ని ప్రకటించెను.

యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొనడానికి బ్రిటన్ వెనుకాడింది. అయితే, బ్రిటీషు చక్రవర్తి సాయం కోరుతూ, ఆగష్టు 3న బెల్జియం రాజు వద్ద నుండి వర్తమానం అందింది. బెల్జియం ఏ దేశంతోనూ జతకట్టని తటస్థ దేశం. అయిననూ బెల్జియంపై జర్మనీ దాడి చేసింది. బెల్జియం తటస్థతను జర్మనీ పోగొట్టడం తీవ్రంగా పరిగణించబడింది. తన రక్షణను అధిగమించి బెల్జియం తీరంపై ఎవరూ దాడి చేయరాదనెడి బ్రిటన్ విధాన నిర్ణయానికి తీవ్ర విఘాతం కలగడంతో జర్మనీతో పోరాటానికి బ్రిటన్ సమాయత్తమైంది. తత్ఫలితంగా ఆగష్టు 3న బెల్జియం భూభాగం నుండి వెంటనే నిష్క్రమించాలని బ్రిటన్ జర్మనీకి హుకుం జారీ చేసింది. ఆగష్టు 4న బ్రిటను, జర్మనీలు యుద్ధంలో తలపడ్డాయి.

(ఇ) యుద్ధ క్రమము (Course of the War)

యుద్ధ వ్యాప్తి (War Spreads)

యుద్ధంలో బ్రిటన్ ప్రవేశించడంతో, శీఘ్రకాలంలోనే ఇతర దేశాలు కూడా యుద్ధంలో పాల్గొన్నాయి. మాంటినిగ్రోకు మద్దతుగా ఆగష్టు7న సెర్బియా యుద్ధంలోకి ప్రవేశించెను. దూరప్రాచ్య జర్మను ప్రాంతాలను రెండు వారాల్లోగా చేపట్టాలని తలంచిన జపాన్ జర్మనీతో తలపడెను. అక్టోబరు నందు నల్లసముద్రంలోని రష్యన్ ఓడరేవులపై టర్కీ బాంబులను కురిపించెను. మిత్రపక్ష కూటమి దేశాలు (Triple Entente powers) ఆస్ట్రియా మరియు టర్కీ ప్రాంతాలకు ఇస్తామని హామీ ఇవ్వడంతో 1915, మే వరకు తటస్థంగా ఉండిన ఇటలీ కూడా వారికి మద్దతుగా యుద్ధరంగంలో దూకింది.

కేంద్ర శక్తులు – మిత్రదేశాల కూటమి (Central Powers and Allies)

యుద్ధంలో పాల్గొనిన దేశాలు కేంద్రశక్తులు మరియు మిత్రపక్ష దేశాలు అని రెండు రకాలుగా వర్గీకరించబడెను. జర్మనీ, ఆస్ట్రియా–హంగేరి, టర్కీ మరియు బల్గేరియాలు కేంద్రశక్తులుగా చెప్పబడెను. కేంద్రశక్తులను వ్యతిరేకించిన రష్యా, ఫ్రాన్సు, బ్రిటన్, ఇటలీ, అమెరికా సంయుక్తరాష్ట్రాలు, బెల్జియం, సెర్బియా, రోమానియా మరియు గ్రీసు మొదలగు తొమ్మిది దేశాలు మిత్రపక్షాలుగా వ్యవహరింపబడెను. అధిక సంఖ్యాక అమెరికన్లు తాము యుద్ధంలో తటస్థంగా ఉండాలని భావించడం వలన, అమెరికా ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొనకుండా బ్రిటన్, ఫ్రాన్సులకు నైతిక మద్దతును, ఖరీదు కట్టలేనంత యుద్ధపరికరాలను అందించింది.



సరిహద్దు యుద్ధాలు (Battle of the Frontiers)

పశ్చిమ యుద్ధరంగం, 1914 (Western Front, 1914)

తాము తటస్థంగా ఉండిననూ తమపై దాడిచేసిన జర్మనీ చర్యను ఖండించడం తప్ప, బెల్జియం దేశం వేరేమీ చేయలేకపోయెను. దీని వలన ముందడుగు వేస్తున్న జర్మను సేనలను నిలువరించాల్సిన బాధ్యత ఫ్రాన్స్‌కు ఏర్పడింది. ఎంత ప్రతిఘటించిననూ ముందంజ వేస్తున్న జర్మన్ సేనలను పూర్తిగా నిలువరించడం వీలుకాలేదు. జర్మను యొక్క మొదటి సైనిక పటాలం పారిస్ నగరం నుండి 20 మైళ్ళ లోపలకు చొచ్చుకొని వచ్చింది. దీనివలన భీతిల్లిన ఫ్రెంచి ప్రభుత్వం బోర్డియాక్స్ నగరానికి మకాం మార్చింది.

తూర్పు యుద్ధ రంగం, 1914 (Eastern Front, 1914)

తూర్పు భాగంలో రష్యాసేనలు ప్రష్యా దేశపు తూర్పు ప్రాంతాల వరకు చొచ్చుకెళ్ళింది. టాన్నెన్‌బర్గ్ యుద్ధంలో చురుకుగా వ్యవహరించిన వాన్ హిండన్‌బర్గ్ వలన, రష్యా భారీగా నష్టపోయింది. దీని తర్వాత జర్మన్ జనరల్ హిండన్–బర్గ్ రష్యాకు చెందిన పోలాండుపై దాడిచేసెను. అయితే, రెండువైపులా చిక్కుకుపోయిన జర్మనీకి, తూర్పు ప్రాచ్యంలో తన విజయపరంపరను కొనసాగించడానికి చాలినంత ఆర్థికబలం లేకుండెను.

12th_History_Telugu_Medium_Chapter_13.indd 255 15/03/2023 15:30:48

తూర్పు యుద్ధరంగంలో మిత్రదేశాల కూటమి భారీగా నష్టపోయిననూ శత్రువుల కళ్ళు కప్పడానికి తద్వారా ఫ్రాన్సుపై ఒత్తిడి తగ్గించడానికి అవకాశం లభించింది. 1914, సెప్టెంబరు 6 నుండి 13 వరకు జరిగిన మార్నే యుద్ధంలో ముందంజ వేసిన జర్మన్ సేనలను ఫ్రాన్సు దిగ్విజయంగా నిలువరించెను. సెప్టెంబరు 13 నాటికి జర్మనులు దాదాపు 50 మైళ్ళ దూరం తరిమికొట్టబడిరి. తత్ఫలితంగా పారిస్ నగరం జర్మన్ దాడి నుండి రక్షింపబడింది.

జర్మన్ వలస స్థావరాల ముట్టడి (Conquest of German Colonies)

సముద్ర రవాణా ఆధిపత్యం పొందియుండిన బ్రిటన్, తన వలస స్థావరాలకు అత్యవసర సేవలేవియూ అందించలేని స్థితికి జర్మనీని అడ్డుకొనెను. తత్ఫలితంగా తూర్పు ఆఫ్రికాలోని జర్మన్ ఆధిపత్య ప్రాంతాలతోపాటు ఇతర జర్మన్ వలస స్థావరాలు యుద్ధం ప్రారంభమైన కొన్ని నెలల్లోపే ఆక్రమణకు గురయ్యెను.

పశ్చిమ యుద్ధరంగం, 1915 (Western Front, 1915)

ఫ్రాన్సును నాశనం చేయాలన్న జర్మన్ మొదటి ప్రయత్నం విఫలం చెందగా పశ్చిమరంగంలోని శత్రుసేనలు ఇంగ్లీషు కాలువ నుండి స్విట్జర్లాండు వరకు దాదాపు 650కి.మీ దూరం భారీ కందకం (గాడి) త్రవ్వి 'ఖనక యుద్ధ' పద్ధతిని అనుసరించాయి. సరిహద్దు ముళ్ళకంచెకు ఇరువైపుల నుండి సైనికులు శత్రుపక్షాలపై యంత్ర తుపాకులు, ఫిరంగులతో పరస్పరం దాడి చేస్తూ యుద్ధ ఘర్షణను (war of attrition) కొనసాగించిరి.

సోమ్ మరియు వెర్డూన్ యుద్ధాలు, 1916 (Battles of Somme and Verdun, 1916)

దీర్ఘకాలం జరిగెడి భారీ యుద్ధం వలన తొందర్లోనే ఫ్రెంచీయులు నిర్వీర్యం కాగలరని జర్మనులు భావించియుండిరి. దీని వలన ప్రసిద్ధ సైనిక కోటగా పేరుగాంచిన వెర్డూన్‌పై 1916 ఫిబ్రవరి నుండి జూలై వరకు జర్మనులు దాడిని కొనసాగించారు. ఇరువైపులా భారీ నష్టం వాటిల్లింది. ఫ్రాన్సులోని ముఖ్యభూభాగం దాడికి లోనుకాగా, దాని భారం బ్రిటన్‌పై పడింది. ఫలితంగా ఆంగ్లేయులు సోమ్ నదీతీరాన జర్మనులపై దాడి జరిపిరి. రెండు మిలియన్ల మంది పాల్గొనిన వెర్డున్ యుద్ధము, దాని తర్వాత జరిగిన సోమ్ యుద్ధాలు మిత్ర దేశాలకు అనుకూలించాయి.

> ఖనక యుద్ధము (**Trench Warfare**) తుపాకీ గుళ్ళు, తూటాలతో నిండిపోయిన మొదటి ప్రపంచ యుద్ధ వాతావరణం, సైనికులు తమ శరీరాలను, ప్రాణాలను రక్షించుకొనుటకు అనుగుణమైన కందకంలో దాగియుండి శత్రువులపై దాడిచేయు యుద్ధ విధానం వైపు మళ్ళించింది. సైనికులచే త్రవ్వబడిన కందకాలు, గుంతలు వంటివి తుపాకీ గుళ్ళు వెలువరించెడి నిప్పురవ్వల నుండి రక్షించుకొనుటకు దోహదపడ్డాయి. జర్మనులు తమ సైనికులకు విద్యుత్తు మరియు పడక వసతి కలిగిన కందకాలను ఏర్పరచి ఇచ్చిరి. ప్రపంచ యుద్ధానికి సాక్ష్యంగా నిలిచిన ఖనక యుద్ధరీతిలోని కందకాలు రెండు నుండి నాలుగు కందకాలకు వెళ్ళేటట్లు అనువుగా అమర్చబడ్డాయి. ఒకవేళ కందకంలోకి శత్రువులు కాల్పులు జరిపిననూ కొన్ని అడుగులకు పైన తూటా ప్రవేశించలేని విధంగా ఈ కందకాల గోడలు సమాంతరంగా కాకుండా అస్తవ్యస్తంగా నిర్మించబడెను. ముఖ్య కందకాలను ఒకదానితో ఒకటి అనుసంధానించెడి విధంగా వెనుకవైపు వరుసగా కందకాలు రూపొందింపబడెను. వీటి ద్వారా ఆహారం, ప్రేలుడు పదార్థాలు, సైనిక బలగాలు, ఉత్తరాలు మరియు ఉత్తర్వులు చేరవేయబడును.

జట్‌లాండ్, 1916 (Jutland, 1916)

ప్రఖ్యాతి గాంచిన సముద్ర యుద్ధము డెన్మార్క్‌నందలి జట్‌లాండ్ (Jutland) ద్వీపకల్పమునకు సమీపంలో 1916, మే నెలలో జరిగింది. ఇది ఒక అసంకల్పిత యుద్ధం. మొదటి ప్రపంచ యుద్ధంలోని సుదీర్ఘ నౌకాయుద్ధంగా జట్‌లాండ్ యుద్ధం గుర్తించబడింది. జలాంతర్గాములను ఎదుర్కోగల సత్తాకల్గిన మిత్ర దేశాల నౌకలను నిర్వీర్యం చేయుటకు ఎలాంటి ఆయుధాలు లేవని

12th_History_Telugu_Medium_Chapter_13.indd 256 15/03/2023 15:30:48

జర్మనీ ప్రభుత్వం ప్రకటించిన వెంటనే జట్‌లాండ్ నౌకాయుద్ధాలు (1916) ముగింపుకు వచ్చాయి.

Q నౌకలు, U పడవలు (Q Ships and U Boats): మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఉపయోగించిన అతి భయంకర ఆయుధం జలాంతర్గామి లేదా U పడవ. బ్రిటన్ నౌకలన్నింటినీ ముంచివేయగల్గిన వ్యూహాన్ని జర్మనులు అనుసరించారు. ఒకే నెలలో 8,80,000 టన్నుల నౌకాభారాన్ని జర్మనులు సముద్రం పాలు గావించారు. అయితే, బ్రిటన్ తన Q నౌకల ద్వారా జర్మన్‌ను తిప్పికొట్టింది. బ్రిటన్ తన 200లకు పైబడిన ఆవిరి నౌకలు, మత్స్యవేట నౌకలు, సరుకు ఓడల ద్వారా దాడులను చేపట్టనని భ్రమను కలుగజేయడం ద్వారా, U-పడవల తాకిడిని ఎదుర్కొంది. తద్వారా జర్మన్‌ను నౌకాదాడులకు పురిగొల్పి, ఉన్నట్లుండి తన సైనిక బలం, ఆయుధాల ద్వారా వారిని ఎదుర్కొనెడి వ్యూహాన్ని బ్రిటన్ అనుసరించెను.

తూర్పు యుద్ధ రంగము, 1917 (War in Eastern front, 1917)

1917 ఫిబ్రవరిన రష్యాలో జార్ చక్రవర్తుల (Tsarist) పాలన ముగింపుకు రావడంతో తూర్పు ప్రాచ్యంలో కేంద్రశక్తులు ఆధిక్యతను పొందాయి.

గల్లిపోలి దండయాత్ర - 1915-16 (The Gallipoli Campaign of 1915-16) : డార్డనెల్లస్ దండయాత్ర అని కూడా పిలువబడుతున్న గల్లిపోలి దండయాత్ర, మిత్రపక్ష శక్తులచే ఐరోపా నుండి రష్యా వరకు గల సముద్ర మార్గంపై పెత్తనం చెలాయించుటకు చేపట్టబడి, చివరికి అపజయంతో ముగిసింది. తగినంత నిఘా సమాచారం లేకపోవడం, యుద్ధప్రాంత పరిస్థితులను సరిగ్గా అంచనా వేయకపోవడం, తురుష్కులు తీవ్ర ప్రతిఘటన వంటి కారణాల వల్ల ఈ అపజయం లభించింది. కొంత మాత్రమే ముందంజ వేసి, భారీ నష్టాన్ని పొందిన మిత్రపక్ష సేనలు అక్టోబరు నెల ప్రథమార్ధం వరకు అలాగే పరితపించాయి.

దీనివలన జర్మనీ పశ్చిమ ప్రాచ్యంవైపు దృష్టి సారించింది. శాంతిని ఆశించిన సోవియట్ రష్యా 1918, మార్చ్ 3న జర్మనీతో బ్రెస్ట్-లిటోవ్స్క్ (Brest-Litovsk) ఒడంబడికను కుదుర్చుకొనెను.

కాంబ్రాయ్ యుద్ధం (The Battle of Cambrai): 1917, నవంబరు మరియు డిశెంబరు నెలల్లో కాంబ్రాయ్ వద్ద జరిగిన యుద్ధంలో బ్రిటన్ మొట్టమొదటి సారిగా భారీ యుద్ధ ట్యాంకులను మోహరించింది. యుద్ధరంగంలో ఒక్కసారిగా 340 యుద్ధ ట్యాంకులు ప్రత్యక్షమవడంతో జర్మన్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యింది.

యుద్ధంలో అమెరికా ప్రవేశం (America's Entry into the War)

జలాంతర్గాముల దాడి తీవ్రం కావడంతో అమెరికా యుద్ధంలో కాలూనింది. 1915 మేలో ఆంగ్లేయులకు చెందిన లైనర్ రకపు 'లూసిటానియా' నౌకను జర్మన్ జలాంతర్గామి ముంచివేసింది. అందులోని 128 మంది అమెరికన్లు దుర్మరణం చెందారు. దాదాపుగా రెండు సంవత్సరాల కాలం పాటు తటస్థం పాటించిన అమెరికా రిపబ్లికన్ అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్, అమెరికన్ల ఒత్తిడికి తలొంచి, 1917 ఏప్రిల్‌లో జర్మనీపై యుద్ధం ప్రకటించెను. అపార సంపద కల్గిన అమెరికా యుద్ధరంగంలో కాలుమోపడంతో, మిత్రరాజ్యాల విజయం తథ్యమని ముందుగానే నిశ్చయమైంది.



లూసిటానియా

కూటమిదేశాలు జర్మనీతో విడిపోవుట (Allies Deserting Germany)

ఫ్రాన్సిస్ జోసెఫ్‌కు తర్వాత గద్దెనెక్కిన చార్లస్ చక్రవర్తి 1918, నవంబరు 3న 'యుద్ధవిరమణ' ఒప్పందంపై సంతకం చేయడం, కేంద్రశక్తుల

12th_History_Telugu_Medium_Chapter_13.indd 257 15/03/2023 15:30:48

నుండి ఆస్ట్రియా వెలివేతకు కారణమైంది. యుద్ధం ముగియుటకు కొన్ని వారములే ఉన్న తరుణంలో, మిత్ర పక్షదేశాలు జర్మనీ కూటమి నుండి వైదొలిగాయి. యుద్ధంలో మొదటగా లొంగిపోవడానికి ముందుకొచ్చిన దేశం బల్గేరియా. తురుష్కులు 'యుద్ధవిరమణ' ఒప్పందం చేసుకోవాలని భావించిరి. గత్యంతరం లేని పరిస్థితుల్లో జర్మనీ ఒంటరిగానే యుద్ధం చేయాల్సివచ్చింది. జర్మన్ సేనల మానసిక స్థైర్యం తగ్గిపోయింది. మిత్రదేశాల అడ్డంకులు జర్మనులకు పలు ఇబ్బందులను కల్గించాయి. కైజర్ సింహాసనం నుండి వైదొలగి, హాలెండుకు పారిపోయెను. ఈ సమయంలో సోషలిస్టు నాయకుడు 'ఫ్రెడరిక్ ఎబర్ట్' ప్రభుత్వ ఆపద్ధర్మ అధినేతగా, రెయిస్టాక్ నందు నియమింపబడి, యుద్ధ విరమణ ఒప్పందంపై సంతకం చేయడానికి సమాలోచనలు జరిపెను. చివరికి నవంబరు 11న లొంగిపోతున్నట్లు జర్మనీ ప్రకటించెను.

ఈ) పారిస్ శాంతి సమావేశం (Peace Conference in Paris)



పారిస్ శాంతి సమావేశం

1919, జనవరిలో పారిస్‌నందు శాంతి ఒప్పంద సమావేశం ప్రారంభమైంది. ఉడ్రోవిల్సన్ (అమెరికా), లాయిడ్ జార్జ్ (ఇంగ్లాండు ప్రధానమంత్రి) మరియు జార్జెస్ క్లెమన్‌సీ (ఫ్రాన్స్ ప్రధానమంత్రి) ఈ సమావేశంలో ప్రముఖ పాత్ర పోషించిరి. ఉడ్రోవిల్సన్ ప్రతిపాదించిన 14 అంశాల సూత్రాలే ఈ శాంతి ఒప్పందానికి ప్రాతిపదికగా నిలిచింది.

మరో యుద్ధం సంభవించగలదన్న భయానక పరిస్థితులు నెలకొనడం వల్ల, శాంతి ఒప్పందాన్ని ఆమోదించాల్సిన నిర్బంధ స్థితి జర్మనీకి ఏర్పడింది. 1919, జూన్ 28న వర్సెయిల్స్ "అద్దాల భవనం" (Hall of Mirrors) నందు పారిస్ ఒప్పందంపై ప్రాతినిధ్య దేశాలు సంతకం చేశాయి.

అమెరికా అధ్యక్షుడు ప్రతిపాదించిన శాంతి ఒప్పందంలోని 14 అంశాలు

1. బహిరంగ (దాపరికం లేని) ఒడంబడికలను ఏర్పరచుకొనుట. 2. సముద్రజలాలపై నియంత్రణలు సడలింపబడుట. 3. దేశాల మధ్య ఆర్థిక ఆంక్షలు ఎత్తివేత. 4. యుద్ధ పరికరాల ఉత్పత్తిని తగ్గించడం. 5. వలసాధిక్య ప్రాంతాల సమస్యలను సంబధిత ప్రజాభీష్టానికి అనుగుణంగా పరిష్కరించుకోవడం. 6. రష్యా తనకు అనుగుణమైన ఎలాంటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నా, దానికి ఇతర దేశాలు బేషరతు మద్దతు ప్రకటించడం. 7. బెల్జియం స్వతంత్ర దేశంగా మార్పుచెందుట. 8. అల్సేస్, లొరెయిన్‌లను తిరిగి రష్యాకు అప్పగించుట. 9. జాతీయ సరిహద్దురేఖల ఆధారంగా ఇటలీ సరిహద్దును పునర్నిర్మాణం గావించుట. 10. జాతీయ స్వీయ నిర్ధారణ. 11. రుమేనియా, సెర్బియా, మాండినెగ్రోలు మరలా ఏర్పాటు చేయబడి, సెర్బియాకు సముద్ర మార్గం కల్పించుట. 12. టర్కీ ప్రజలకు స్వయంప్రతిపత్తి అందించడంతో బాటు, నల్ల సముద్రం నుండి మధ్యదరా సముద్రం వరకు గల మార్గాలను "శాశ్వతంగా తెరచి ఉంచుట". 13. పోలిష్ (Polish) ప్రజల కోసం ప్రత్యేకంగా స్వతంత్ర పోలండ్‌ను ఏర్పరచి, సముద్ర మార్గం కల్పించుట. 14. నానాజాతి సమితిని ఏర్పాటు చేయుట.

వేర్వేరు ఒడంబడికలు రూపొందింపబడి, ఆస్ట్రియా (సెయింట్ జెర్మన్ ఒడంబడిక), హంగేరి (ట్రయనాన్ ఒడంబడిక), బల్గేరియా (నుయిల్లీ ఒడంబడిక) మరియు టర్కీ (సెవ్రస్ ఒడంబడిక)లతో చేరి మిత్రపక్షాలు సంతకం చేశాయి. టర్కీతో ఏర్పడిన ఒప్పందాన్ని సుల్తాను అంగీకరించిననూ, కమాల్ పాషా మరియు అతని అనుచరులు వ్యతిరేకించడంతో ఆ ఒప్పందం వీగిపోయింది.

ఉ) వర్సెయిల్స్ ఒడంబడిక-ముఖ్యాంశాలు (Provisions of the Versailles Treaty)

వర్సెయిల్స్ ఒడంబడికలోని ప్రధానాంశాలు సంక్షిప్తంగా క్రింద ఇవ్వబడినవి. అల్సేస్,

12th_History_Telugu_Medium_Chapter_13.indd 258 15/03/2023 15:30:48

లొరెయిన్‌లను జర్మనీ ఫ్రాన్సుకు అప్పగించాలి. సార్ లోయలోని నేలబొగ్గు గనిని ఫ్రాన్సుకు అప్పగించాలి. సార్ ప్రాంతాన్ని 1935 వరకు నానాజాతి సమితి నేతృత్వంలో ఉంచాలి. తదనంతరం ప్రజాభిప్రాయ సేకరణ ప్రాతిపదికగా సార్ ప్రాంతాన్ని నానాజాతి సమితి నేతృత్వంలో ఉంచడమో లేదా జర్మనీకి అప్పగించడమో నిర్ణయం చేయాలి. రష్యా, ఆస్ట్రియా, జర్మనీలచే ఆక్రమించబడిన పోలండు భూభాగాలను సంఘటితం గావించి, బాల్టిక్ సముద్రానికి జర్మన్ ఓడరేవు డాన్‌జిగ్‌తో అనుసంధానింపబడిన సముద్రమార్గమును నానాజాతి సమితి యొక్క రాజకీయ నియంత్రణలోకి తీసుకురావాలి. జర్మనీ పొందియుండిన హక్కులు, అధికార పత్రాలు, బాహ్య సముద్ర (సముద్రానంతర) భూభాగాలను కూటమి దేశాలకు అప్పగించాలని నిర్బంధించబడెను. జర్మనీ వలసాధిక్య ప్రాంతాలన్ని నానాజాతి సమితి నియంత్రణలోకి తేబడాలి.

ఫ్రాన్స్, బెల్జియంలపై దాడిచేయుటకు అనువైన రైన్ లోయయందు సైన్యాన్ని మోహరించుటకు లేదా నిర్మాణాలు చేపట్టుటకు జర్మనీపై నిషేదం విధింపబడెను. రైన్‌ల్యాండును కూటమిదేశాలు స్వాధీనం చేసుకోవాలని తీర్మానింపబడెను. రైన్ నది తూర్పుతీర ప్రాంతాలకు సైనిక నియంత్రణ నుండి విముక్తి కల్పించాలి. తూర్పు ఐరోపాలో బ్రెస్ట్-లిటోవ్‌స్కి ఒప్పందం ప్రకారం రష్యా జర్మనీకి అప్పగించిన ఫిన్‌లాండ్, ఎస్టోనియా, లాడ్వియా, లితువేనియా ప్రాంతాలను స్వతంత్రదేశాలుగా ప్రకటించాలి. దాదాపు ఒక శతాబ్దకాలం పాటు తన ఉనికిని కోల్పోయిన పోలండు పలు పోలిష్ ప్రాంతాల చేరికతో పునరుజ్జీవం చెందెను.

జర్మనీ నిస్సహాయస్థితిలోకి నెట్టబడి, దానికి సొంతమైన జలాంతర్గాములు, యుద్ధనౌకలను విడనాడవలసి వచ్చెను. సైనిక లేదా నౌకాబల ప్రయోజనార్థం ఎలాంటి విమానాలను జర్మనీ ఉపయోగించకుండా నిషేధింపబడింది. సైనికాధికారులు, ఇతర సిబ్బంది సంఖ్య మొత్తంగా 1,00,000కు మించరాదని నిర్ణయింపబడెను, జర్మనీ, ఆస్ట్రియాలు సమాఖ్యగా రూపొందడం నిరోధింపబడి, ఆస్ట్రియాను స్వతంత్ర దేశంగా అంగీకరించాలని నిర్దేశింపబడెను.

యుద్ధ నష్టాలకు, యుద్ధ పరిణామాలకు జర్మనీ మరియు దాని మిత్ర దేశాలే ప్రధాన కారణమని నిర్ణయింపబడెను. 1921లో యుద్ధ నష్టాలు లెక్కింపబడి, 33 మిలియన్ డాలర్లుగా నిర్ణయింపబడెను.

జర్మన్ చక్రవర్తి రెండవ విల్లియంపై అంతర్జాతీయ ప్రవర్తనా నియమావళిని అతిక్రమించుట, ఒప్పందాల పవిత్రతను గౌరవించక పోవుట వంటి తీవ్ర ఆరోపణలు చేయబడెను. అతడిని ప్రత్యేక ధర్మాసనం (ట్రిబ్యునల్) విచారించవలెనని కోరబడెను. అయితే, చక్రవర్తిని అప్పగించుటకు నెదర్లాండు ప్రభుత్వం నిరాకరించడం వల్ల, న్యాయ విచారణ నిర్ణయం విరమించుకోబడెను.

13.4 రష్యా విప్లవము - దాని పర్యవసానాలు

పరిచయం

మొదటి ప్రపంచ యుద్ధం యొక్క ముఖ్యమైన ఫలితం "రష్యా విప్లవము". రష్యాలో జార్ చక్రవర్తి ప్రభుత్వం మొదటి ప్రపంచ యుద్ధం ఏర్పరచిన నష్టాలను ఎదుర్కోలేక తీవ్రంగా సతమతమైంది. కార్మికులతో నిండిన నగరాలు, గ్రామాలు ఉండడానికి చోటులేక, తినడానికి తిండిలేక ప్రజలు అలమటించిరి. తత్ఫలితంగా, 1917వ సం.. మార్చినెలలో పెట్రోగ్రాడ్ వద్ద నిరసనలు, ప్రదర్శనలతో తొలి విప్లవం (ఫిబ్రవరి విప్లవం) ప్రారంభమైంది. ఈ విప్లవం రష్యాలోని ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేదు. చక్రవర్తి పాలన తొలగింపబడి, మధ్యంతర ప్రభుత్వం ఏర్పరచబడిన తర్వాత కూడా రష్యా ప్రభుత్వం యుద్ధాన్ని కొనసాగించుచుండెను దీనివలన నవంబరు నెలలో రెండవ గొప్ప విప్లవం (అక్టోబర్ విప్లవం) రూపొంది, లెనిన్ నేతృత్వంలో బొల్షేవిక్ (Bolsheviks) ల అధికారం స్థాపించబడి, రష్యాలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పరచబడింది.

12th_History_Telugu_Medium_Chapter_13.indd 259 15/03/2023 15:30:48



ఫిబ్రవరి విప్లవము

అ) విప్లవ కారణాలు (Causes of the Revolution)

జార్ చక్రవర్తుల నిరంకుశ పాలన (Autocratic Rule of Tsars)

19వ శతాబ్దంలో రష్యా నిరంకుశ పోకడలుకల్గిన జార్ చక్రవర్తుల పాలనలో ఆర్థిక, సాంఘిక అభివృద్ధికి నోచుకోక వెనుకబడియుండెను. ప్రజాజీవనం దుర్భరంగా ఉండేది. ప్రజలు తమ అభిప్రాయాలను బయటకు చెప్పుకునే స్వేచ్ఛ లేకుండెను. పండితులు, నిపుణులు, విశ్వవిద్యాలయ ఆచార్యులు, విద్యార్థులు, శాస్త్రవేత్తలు మరియు రచయితలు మొదలగువారు తమ అసంతృప్తిని వెలిబుచ్చిన కారణంచేత జైలుపాలు చేయబడిరి. దేశం నుండి బహిష్కరణ చేయబడిరి. కావున, జార్ చక్రవర్తుల పాలన అంతమయ్యే సమయం కోసం ప్రజలందరూ వేచి చూడసాగిరి.

రైతుల పరిస్థితి (Conditions of Peasantry)

ప్రాథమికంగా రష్యా ఒక వ్యవసాయ నేపథ్యదేశము. రష్యా జనాభాలో దాదాపు సగం మంది వ్యవసాయ బానిసలుగా అంకితమై ఉండిరి. రష్యన్ రైతులు స్థానిక భూస్వాముల పొలాల్లో వారంలో కొన్ని రోజులు తప్పనిసరిగా పనులు చేయాలని, వారి అనుమతి లేనిదే వివాహం చేసుకోరాదని నిర్బంధింపబడిరి. చిన్న పొరపాటుకే వ్యవసాయ బానిసలు పెద్ద శిక్షను అనుభవించాల్సి ఉండెను. రష్యా చక్రవర్తి మొదటి నికోలస్ పాలనా కాలంలో దాదాపు 500 లకు పైగా బానిసల అల్లర్లు ఏర్పడిననూ, అవి నిర్దాక్షిణ్యంగా అణచివేయబడ్డాయి. 1816లో రెండవ అలెగ్జాండర్ చక్రవర్తి "దాస్య విమోచనశాసనం" (edict of emancipation) ప్రకటించడం ద్వారా వ్యవసాయ బానిసలందరికీ విముక్తి కల్పించెను. అయితే, వారి జీవనాధారమైన వ్యవసాయ భూములు వారికి ఇవ్వబడలేదు. దీనివలన రైతులు రష్యా విప్లవానికి తొలి సమిథలుగా మారిరి.

వ్లాడిమిర్ ఇలిచ్ లెనిన్ (1870-1924) (Vladimir Ilyich Lenin (1870–1924): లెనిన్ మధ్య వోల్గా ప్రాంతంలో జన్మించాడు. జార్ చక్రవర్తిని హత్య చేయుటకు ప్రయత్నించాడనే ఆరోపణతో, ఇతడి పెద్ద సోదరుడు 1887వ సం.. ఉరితీయబడ్డాడు. కార్ల్‌మార్క్స్ సిద్ధాంతాలకు ఆకర్షితుడైన లెనిన్, స్వాతంత్ర్యానికి మార్గము ప్రజాఉద్యమమే అని విశ్వసించెను. సెయింట్ పీటర్స్ బర్గ్ నందు కార్మికవర్గానికి "మార్క్సిజం" బోధిస్తూ కాలం గడిపాడు. దీనివలన 1895లో ఖైదు చేయబడి సైబీరియా చెరసాలలో బంధింపబడెను. 1900లో విడుదలైన లెనిన్ ఐరోపా నగరాలలో మకాం మారుస్తూ కాలం గడిపాడు. 1903న వామపక్ష పార్టీకి చెందిన సోషియల్ డెమోక్రటిక్ పార్టీకి ఎంపికైన 43 సభ్యుల కాంగ్రెస్ లండన్‌కు చేరుకొంది. అచ్చట వ్యవస్థ మరియు సిద్ధాంత భేదాలు తలెత్తడంతో, కాంగ్రెస్‌లో చీలిక ఏర్పడింది. లెనిన్ బోల్షివిక్స్ అనెడి (బోల్షింట్వో) అల్ప సంఖ్యాక వర్గపు ఆదరణ పొందెను. తర్వాతి కాలంలో ఇదియే బోల్షివిక్ పార్టీగా అవతరించెను. ఇతని ప్రత్యర్థి వర్గం 'మెన్సింట్వో' (*menshinstvo*) లేక మెన్సివిక్స్ (mensheviks) అని పిలువబడిరి.



లెనిన్

పారిశ్రామిక మాంద్యము మరియు కార్మికుల దుర్భర జీవితము (Industrial backwardness and abominable living condition of working class)

రష్యా ఆలస్యంగానే పారిశ్రామిక రంగంలో అడుగుపెట్టింది. కావున, ఇతర ఐరోపా దేశాల కంటే రష్యా వెనుకబాటుతనాన్ని పొందియుండెను. రష్యన్ కార్మికులు అణచివేతకు గురయ్యిరి. కార్మిక

12th_History_Telugu_Medium_Chapter_13.indd 260 15/03/2023 15:30:49

సంఘాలు, సమ్మెలు నిషేధింపబడెను. రష్యా కార్మిక వర్గాలు తమ వ్యతిరేకతను, అసంతృప్తిని వ్యక్తీకరించుటకు ఒక సందర్భం ఎప్పుడు లభిస్తుందా అని ఎదురుచూస్తుండిరి.

శూన్యవాదుల భాగస్వామ్యం (Role of Nihilists)

రష్యాను ఎదిరించి దయాదాక్షిణ్యాలకు తావివ్వకుండా పోరాటం ప్రారంభించిన యువకులు, తీవ్రవాద చర్యలకు మద్దతిచ్చేవారు, ఉన్నత వర్గాలకు చెందనివారు "శూన్యవాదులు" అని ప్రత్యర్థులచే పిలవబడిరి. రెండవ అలెగ్జాండర్ చక్రవర్తిని హత్య చేయుటకు చేపట్టిన ప్రయత్నం విఫలం చెందిన అనంతరం, అనుమానితులను ఆడామగా తేడా లేకుండా శూన్యవాదులుగా ముద్రవేసి, వారిని సైబీరియా కారాగారంలో బంధించినా, రష్యాలో విప్లవ కార్యకలాపాలు ఏమాత్రం తగ్గలేదు. బాధిత అల్పసంఖ్యాక యూదులు మరియు పోలండు సంతతికి చెందిన 'పోలుల' చేరికతో విప్లవకారుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

> సాంప్రదాయ సామాజిక అమరికను ప్రశ్నించెడి ఉద్యమానికి 'శూన్యవాదం' (Nihilism) అనిపేరు. ఇది ప్రభుత్వం, క్రైస్తవ దేవాలయం, కుటుంబం వంటి వ్యవస్థల అధికారాన్ని తోసిపుచ్చింది. శూన్యవాదం యొక్క ప్రాథమిక సిద్ధాంతం "విజ్ఞానమే సత్యము" (scientific truth).

మార్క్సిజం – దాని ప్రభావం (Marxism and Its Influence)

సోషలిస్టు విప్లవానికి శ్రామిక ప్రజలు ఎంత అవసరమో, మధ్య తరగతి ప్రజల అవసరం కూడా అంతే ఉండాలని కార్ల్ మార్క్స్ మరియు ఎంగిల్స్ విశ్వసించిరి. వెనుకబాటు రష్యాలో విజయవంతమగు ఒక సోషలిస్టు ఉద్యమం ఏర్పడుటకు అవకాశమున్నదని వారు భావించలేదు. అయితే, అరాజకత్వం మరియు విభిన్న రకాల సామాజిక వాదం వంటి తీవ్రవాద పోకడలను కల్గిన మార్క్సిజం సిద్ధాంతాలు అణగారిన ప్రజా సమూహాలలో బాగా వ్యాప్తి చెందెను. కావున, బలోపేతమైన మార్క్సిజ వర్గాలకు లెనిన్ ఒక ఆకర్షణీయ, సమర్థ నాయకుడిగా ఎన్నికైనాడు.

జార్ చక్రవర్తి రెండవ నికోలస్ యొక్క నిరంకుశత్వం (Autocracy of the Tsar Nicholas II)


రెండవ నికోలస్

రోమనోవ్ వంశానికి చెందిన రెండవ జార్ నికోలస్‌కు రాజకీయ అనుభవం చాలా స్వల్పం. ఇతడు ఆధిక్యతా భావం కలిగిన తన భార్య అలెగ్జాండ్రా చెప్పుచేతల్లో నడుచుకొనేవాడు. వలసాధిక్య పోటీలో తాను వెనుకబడరాదని భావించిన నికోలస్ మంచూరియాలోకి ప్రవేశించాలన్న ప్రోద్బలం వలన, 1904లో రష్యా జపానుతో యుద్ధం చేయాల్సి వచ్చింది. అయితే, యుద్ధంలో రష్యా ఘోర పరాజయం పొందడంతో, రష్యాలో సమ్మెలు, అల్లర్లు తీవ్ర రూపం దాల్చాయి. చక్రవర్తిపై వ్యతిరేకత పెరిగింది. 1905 జనవరి 23న ఫాదర్ గేపన్ నేతృత్వంలో పురుషులు, స్త్రీలు మరియు చిన్న పిల్లలు పాల్గొనిన ఒక భారీ ఊరేగింపు (కవాతు) జరిగింది. జాతీయ ప్రతినిధిత్వ సభ మరియు వ్యవసాయ, పారిశ్రామిక సంస్కరణల్లో మార్పును కోరుతూ ఈ ఊరేగింపు శాంతియుతంగా సాగింది. అయితే, పోలీసులు మరియు సైనికులు ఊరేగింపుపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో కొన్ని వందలమంది మరణించగా, కొన్ని వేలమంది ప్రజలు గాయాలపాలైరి. 'రక్తసిక్త ఆదివారం (బ్లడ్డీ సండే)' అని పిలువబడిన ఈ ఘోర సంఘటన పలు అల్లర్లకు, సమ్మెలకు, హింసాత్మక దాడులకు, చివరికి మాస్కో గవర్నరు జనరల్‌ను బాంబు దాడితో హత్యచేయుటకు దారితీసింది.

నికోలస్ చక్రవర్తి రాజ్యాంగ శాసనం ఏర్పరచుటకు, 'డ్యూమా' అనెడి ప్రజాశాసన సభను (పార్లమెంటు) ఏర్పాటు చేయాల్సిన నిర్బంధానికి లోనయ్యెను. వీటితో తృప్తి చెందని వామపక్షాలు సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో 'సోవియట్' అనబడు కార్మిక ప్రతినిధుల సభను ఏర్పరిచాయి. ఇతర నగరాల్లోను 'సోవియట్'లు ఏర్పరచబడెను. మధ్యతరగతి ప్రజల తరపున 'డ్యుమా' గళమెత్తింది. దీని వలన ప్రభుత్వానికి మితవాదులు మద్దతు

12th_History_Telugu_Medium_Chapter_13.indd 261 15/03/2023 15:30:49

పల్కగా, వామపక్షాలు వ్యతిరేకించాయి. అయితే, జార్ చక్రవర్తి చర్యలను ఖండించినప్పుడల్లా డ్యుమా రద్దు చేయబడి, మరలా ఎన్నికలు జరుపబడుతుండెను. ప్రభుత్వ విధానాల్లో మార్పు తీసుకురాలేని డ్యుమా 1917లో ఏర్పడిన విప్లవంతో పూర్తిగా రద్దుచేయబడెను.

జార్ చక్రవర్తి వ్యతిరేకత - డ్యుమా రద్దు (Opposition to the Tsar and Dissolution of Duma)

రష్యా ఫ్రాన్సు మరియు బ్రిటన్‌లతో జతకట్టడం వలన మొదటి ప్రపంచ యుద్ధ ప్రారంభకాలంలో రాచరిక పాలన తాత్కాలికంగా బలపడియుండెను. తన రాజభవనం లోపల విప్లవం చెలరేగగలదని ఏర్పడిన పుకార్లను నమ్మిన రెండవ నికోలస్, తానే సర్వన్యాధ్యక్షుడిగా బాధ్యతను చేపట్టెను. చక్రవర్తిపై, రాణిపై ప్రభుభక్తి కలిగి అధికారిక కార్యకలాపాలలో చురుకుగా వ్యవహరించెడి 'రస్‌పుతిన్' 1916న చంపబడటంతో మరింత సందిగ్ధ వాతావరణం నెలకొంది. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని 'సోవియట్ సభ్యులు' ఖైదు చేయబడిరి.

ప్రసిద్ధ తిరుగుబాట్లు (Popular Uprisings)

సోషలిస్టులు 1917, ఫిబ్రవరి 23న అంతర్జాతీయ మహిళా కార్మికుల రోజును అనుసరించుచున్న సమయంలో తన పదవిని ఎవరూ కదిలించలేని రీతిలో చక్రవర్తి పదవిని దక్కించుకొనియుండెను. అయితే, మార్చి 2 ఉదయాన గద్దె దిగాల్సిన పరిస్థితి ఎదురైంది. సమ్మెకు ముందుగా పిలుపు ఇవ్వకపోయిననూ, మహిళా నేత కార్మికులుగా పనిచేస్తున్న కొందరు సైనికుల భార్యలు, కర్మాగారంలో ఆహార (రొట్టె) కొరత ఏర్పడడాన్ని నిరసిస్తూ ఇతర మహిళా కార్మికులతో కలిసి పెట్రోగ్రాడ్ ఫ్యాక్టరీ సమ్మెలో పాల్గొనాల్సిన పరిస్థితి ఎదురైంది. కార్మికులకు రొట్టె (Bread for workers) నినాదాలతో వేలాదిమంది అతివాద మహిళా కార్మికులు వీధుల్లో కవాతు చేస్తూ, ఫ్యాక్టరీ వైపు దూసుకెళ్ళి లోపల పనిచేస్తున్న ఇతర కార్మికులను 'బయటకు రండి' 'పనిని ఆపండి' అని అరుస్తూ పోరాటం జరిపిరి. తత్ఫలితంగా మరుసటి రోజు (ఫిబ్రవరి 24) 4,00,000 మంది కార్మికులు సమ్మెలో పాల్గొనిరి.

జార్ చక్రవర్తి గద్దె దిగుట (Abdication of Tsar)

రష్యా ప్రభుత్వం సమ్మెను అణచడానికి సైనికులను పురిగొల్పింది. అయితే సమ్మె, ప్రదర్శనలు నాలుగవ రోజుకు చేరుకోవడంతో సైనిక శిబిరంలోనే పోరాటం మొదలైంది. జార్‌చక్రవర్తి సైనిక చట్టాన్ని ప్రయోగించెను. అయితే రాజాజ్ఞను ప్రజలకు చాట్టింపువేయడానికి సిబ్బంది ఎవరూ పనిలో లేకపోవడం వలన, ఈ వార్త నగరవాసులకు అందలేదు. జార్ చక్రవర్తి పెట్రోగ్రాడ్‌కు పయనమయ్యెను. అతడు ప్రయాణిస్తున్న రైలును రైల్వే సిబ్బంది మార్గమధ్యంలోనే ఆపివేశారు. దీని వలన భీతిచెందిన కొందరు పెట్రోగ్రాడ్ సైనికాధిపతులు, మరికొందరు రాజకీయ నేతలు వెంటనే 'పదవి దిగిపొమ్మని' చక్రవర్తికి సూచించిరి. ప్రజా ఉద్యమం చెలరేగి ఒక్క వారం ముగిసిన దశలో మార్చి 15న రెండవ నికోలస్ చక్రవర్తి పదవిని కోల్పోయెను.

తాత్కాలిక మధ్యంతర ప్రభుత్వము (Provisional Government)

ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణకు రెండు సమాంతర వ్యవస్థలు ఏర్పరచబడెను. మొదటి వ్యవస్థ సంపన్న వర్గానికి ప్రాతినిధ్యం వహించి పాత డ్యుమాలో పనిచేసిన మధ్యతరగతి రాజకీయ నేతలతో నిండి ఉండెను. రెండవ వ్యవస్థ కార్మికులకు ప్రాతినిధ్యం వహించెడి ప్రతినిధి బృందం లేదా 'సోవియట్' సభ్యులను కలిగి ఉండెను. సోవియట్ సభ్యులు రహస్య జీవితం గడుపుతున్న వామపక్షవాదుల సూచనలను అనుసరించిరి. డ్యుమా సభ్యులు సోవియట్‌ల మద్దతుతో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిరి. సోవియట్‌లపై అధిక సంఖ్యాక మెన్సవిక్ ఆధిక్యత చెలాయించగా, అల్పసంఖ్యాక బోల్ష్‌విక్‌లు ఎలాంటి నిర్ణయం చేయలేకుండా ఉండెడివారు. ఇలాంటి తరుణంలో లెనిన్ రాక అక్కడి పరిస్థితులను పూర్తిగా మార్చివేసెను.

12th_History_Telugu_Medium_Chapter_13.indd 262 15/03/2023 15:30:49

– తాత్కాలిక ప్రభుత్వం విఫలమగుట

విప్లవం చెలరేగిన సమయంలో లెనిన్ స్విట్జర్లాండులో ఉండెను. పోరాటాన్ని కొనసాగించడానికే అతడు ఆశించెను. "అన్ని అధికారాలూ సోవియట్లకే" అనెడి లెనిన్ వాక్యాలు కార్మిక నేతలందరినీ అతని వైపుకు చేర్చింది. యుద్ధకాల కరువుతో బాధింపబడిన ప్రజలను 'రొట్టె, శాంతి, నేల' అనెడి లెనిన్ మాటలు తీవ్రంగా ఆకర్షించెను.

అయితే, తాత్కాలిక ప్రభుత్వం రెండు పెద్ద తప్పిదాలు చేసెను. రైతులకు భూమిని తిరిగి అప్పగించాలనెడి కోరికపై నిర్ణయాన్ని తెలపడంలో తీవ్ర జాప్యం చేయడంతోపాటు, యుద్ధ కొనసాగింపు విషయంలోను జాప్యం చేసింది. విసిగిపోయిన రైతులు తమ పనులను త్యజించి, భూఆక్రమణదారులతో చేతులు కలిపిరి. దీనివలన బోల్షివిక్‌ల ఆధ్వర్యంలో పెట్రోగ్రాడ్ నందు జరుగుతున్న విప్లవం తీవ్రరూపం దాల్చింది. రష్యా ప్రభుత్వం 'ప్రావ్‌డా' (Pravda) వార్తాపత్రికను నిషేధించుటతో పాటు ఫిన్‌లాండ్‌లో తలదాచుకుంటున్న లెనిన్ మినహాయించి, తక్కిన బోల్షివిక్ నాయకులందరినీ ఖైదు చేసింది. లియోన్‌ట్రాట్‌స్కీ కూడా ఖైదు చేయబడెను. ఉదారవాదులు మరియు మితవాద సోషలిస్టులు ఏకం కావడంతో కెరన్‌స్కీ ప్రధానమంత్రి అయ్యెను. పదవీచ్యుతిని ఎదుర్కొన్న కెరన్‌స్కీ ప్రభుత్వాన్ని, సోవియట్‌లను రద్దుపరచ తలంచెను. అయితే, అతని ప్రయత్నాన్ని సోవియట్‌లు ముఖ్యంగా ప్రజాదరణ పొందియున్న బోల్షివిక్‌లు అడ్డుకొనిరి.

'ప్రావ్‌దా' (*Pravda*) అను రష్యన్ పదానికి 'సత్యం' అని అర్థం. ఇది 1918 నుండి 1991 వరకు సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ యొక్క అధికారిక పత్రికగా ఉండెను.

లెనిన్ నాయకత్వంలో బోల్షివిక్ పార్టీ ప్రభుత్వ బాధ్యతను చేపట్టుట (Takeover by the Bolshevik Party under Lenin's leadership)

లెనిన్ అక్టోబరు నెలలో ఒక విప్లవం ఏర్పరచవలసిందిగా కేంద్రబోల్షివిక్ ప్రతినిధి బృందాన్ని కోరెను. ట్రాట్‌స్కీ ఒక సమగ్ర ప్రణాళికను రచించెను. ప్రధానమంత్రి యొక్క అధికారిక కార్యాలయం, శీతాకాల విడిది కేంద్రం మొదలగు ముఖ్య ప్రదేశాలు సాయుధ కార్మికులు, విప్లవకారులచే నవంబరు 7న ముట్టడి చేయబడి, స్వాధీనం చేసుకోబడ్డాయి. 1917 నవంబరు 8న నూతన కమ్యూనిస్టు పార్టీ అధికారిక బాధ్యతలను స్వీకరించెను. దీని అధ్యక్షునిగా 'లెనిన్' నియమించబడెను. బోల్షివిక్ పార్టీ 'రష్యన్ కమ్యూనిస్టు పార్టీ' అని పేరు మార్చబడెను.

రష్యా విప్లవ ఫలితాలు (Outcome of the Revolution)

తాత్కాలిక ప్రభుత్వ పతనానికి కారణం, అది మొదటి ప్రపంచ యుద్ధంలో మొండిగా ముందుకు పోవడమేనని లెనిన్ భావించెను. వెంటనే లెనిన్ శాంతి ప్రక్రియను ప్రారంభించెను. నూతన ప్రభుత్వ నిర్మాణ ప్రక్రియలందు దృష్టి పెట్టిన లెనిన్, కేంద్రశక్తులు విధించిన కఠిన ఆంక్షలను అలక్ష్యం చేసెను. దీని వలన 1918 మార్చి నెలలో బ్రెస్ట్–లిటోవ్‌స్క్ ఒప్పందం చేయబడింది.



బ్రెస్ట్ – లిటోవ్‌స్క్ ఒడంబడిక

రష్యా విప్లవ ప్రభావాలు (Influence of the Russian Revolution)

రష్యా విప్లవం ప్రపంచ ప్రజల జీవితాల్లో పెను ప్రభావాన్ని కలిగించింది. ఎక్కువ దేశాల్లో కమ్యూనిస్టు పార్టీ ఊపిరి పోసుకొనెను. వలసాధిక్య రాజ్యాలు స్వతంత్రమునకు పోరాడుటకై రష్యా సహాయమొనరించెను. భూసంస్కరణలు, సామాజిక సంక్షేమం, కార్మిక హక్కులు, లింగ సమానత్వం వంటి అంశాలు ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యాయి.

విప్లవానంతరం పది సంవత్సరాల కాలంలో రష్యా సాధించిన వేగవంతమైన అభివృద్ధి, అభివృద్ధి

12th_History_Telugu_Medium_Chapter_13.indd 263 15/03/2023 15:30:49

చెందుతున్న దేశాలకు ఉద్యోగాన్ని అందించుటతోబాటు పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయాన్ని పరిచయం చేసెను. అతి స్వల్పకాలంలోనే నిరక్షరాస్యత, పేదరికం నిర్మూలింపబడి పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో గణనీయ వృద్ధిని సాధించెను. ప్రపంచదేశాలను కుదిపేసిన ఆర్థిక మాంద్యం రష్యా దరిచేరలేదు. మహిళలకు సమాన హక్కులు ఇవ్వబడెను. పరిశ్రమలు, బ్యాంకులు జాతీయీకరణ చేయబడ్డాయి. భూమి సామాజిక సంపదగా ప్రకటింపబడి, పేద రైతులకు పంచి ఇవ్వబడెను.

13.5 నానాజాతి సమితి

నానాజాతి సమితి అనునది అమెరికా అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్ యొక్క మానస పుత్రిక. ప్రపంచ దేశాల సహకారంతో ప్రపంచ శాంతిని ఏర్పరచాలని విల్సన్ భావించెను. పారిస్ శాంతి సమావేశ సమయంలో, మొదటి ప్రపంచ యుద్ధ విరమణ ఒడంబడికలన్నీ సంఘటితం చేయబడిన 'లిఖిత సమ్మతి పత్రం (Covenant) ఒకటి రూపొందింపబడెను. జర్మన్ ఓటమి అనంతరం, సైనికవాదం అంతమొందించాలని, సుహృద్భావ సంబంధాలు దేశాల మధ్య రూపొందాలని విల్సన్ ఆశించెను. దీని వలన ఈ సమావేశంపై విల్సన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొనెను.



నానాజాతి సమితి

అమరిక మరియు అంగములు (Structure and Composition)

నానాజాతి సమితి యొక్క రాజ్యాంగ అమరిక తయారీ సమయంలో బ్రిటన్ మరియు అమెరికా దేశాల ఆదర్శభావాలే పైచేయిగా ఉండెను. సమితియందు ఐదు అంగములు ఉండెను. అవి: సాధారణ సభ, పరిషత్తు, (council) సచివాలయం, శాశ్వత న్యాయస్థానం మరియు అంతర్జాతీయ కార్మిక సంస్థ. సాధారణ సభయందు సభ్యదేశాలన్నీ స్థానం వహించును. సాధారణ సభలో విధాన నిర్ణయాలు చర్చింపబడి ఏకగ్రీవంగా ఆమోదింపబడును. పరిషత్తు సమితి యొక్క కార్యనిర్వాహక అంగముగా ఉండెను. ప్రారంభంలో బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీ, జపాను, అమెరికా దేశాలు మాత్రమే సభ్యదేశాలుగా ఉండెను. ఒక్కో సభ్యదేశానికి ఒక ఓటు కేటాయింపబడెను. నిర్ణయాలన్నీ ఏకగ్రీవం కావాలన్న సందర్భంలో కొన్ని చిన్న దేశాలు కూడా 'వీటో' (Veto - Negative vote – అసమ్మతి) అధికారాన్ని పొందాయి.

సచివాలయము (Secretariat)

నానాజాతి యొక్క సచివాలయము 'జెనీవా'లో ఏర్పరచబడెను. దీని మొదటి ప్రధాన కార్యదర్శిగా బ్రిటన్‌కు చెందిన 'సర్ ఎరిక్ డ్రమోండ్' నియమితులయ్యెను. అంతర్జాతీయ న్యాయస్థానం 'ది హేగ్' నగరంలో ఏర్పరచబడెను. అంతర్జాతీయ కార్మిక సంస్థయందు ఒక సచివాలయం, ఒక సాధారణ మహాసభ ఏర్పరచబడి, ఒక్కో సభ్యదేశం నుండి నలుగురికి ప్రాతినిధ్యం కల్పించబడెను.

సమితి లక్ష్యాలు (Objectives of the League)

నానాజాతి సమితి యొక్క రెండు బృహత్ లక్ష్యాలు ప్రపంచ యుద్ధాల నివారణ మరియు శాంతి స్థాపన ద్వారా ప్రపంచ దేశాల మధ్య సాంఘిక, ఆర్థిక సహకారాలను అభివృద్ధి చేయుట. సమస్యలను గుర్తించి తొలిదశలోనే పరిష్కరించుటకు, మధ్యవర్తిగా ఉండటానికి సమితి ప్రయత్నించెను. మధ్యవర్తిత్వం విఫలమై యుద్ధం అనివార్యమైనచో, యుద్ధానికి కారణమైన వారిపై సభ్యదేశాలు ఆర్థిక ఆంక్షలను, సైనికి ఆంక్షలను విధించాలని నిర్దేశింపబడెను. ఈ నిర్దేశిత లక్ష్యాలను సమితి చేరుకోకపోవడానికి ప్రధాన కారణం మూడు గొప్పశక్తులగు అమెరికా సంయుక్త రాష్ట్రాలు (సభ్య దేశం కాదు), జర్మనీ (యుద్ధంలో ఓడిపోయిన దేశం) మరియు రష్యాల భాగస్వామ్యం లేకపోవుటయే. జర్మనీ 1926లోను, రష్యా 1934లోను సభ్యత్వాన్ని పొందాయి. అయితే, 1933లో జర్మనీ తన సభ్యత్వానికి రాజీనామా చేయగా. 1939లో రష్యా సమితి నుండి బహిష్కరింపబడెను.

12th_History_Telugu_Medium_Chapter_13.indd 264 15/03/2023 15:30:51

నానాజాతి సమితి కార్యకలాపాలు (Activities of the League)

1920 నుండి 1925 వరకు నానాజాతి సమితి పలు సమస్యల పరిష్కారానికి కృషి చేసిననూ, అందులో ప్రధాన విజయాలుగా మూడింటిని చెప్పవచ్చును. 1920లో స్వీడన్ మరియు ఫిన్‌లాండ్ దేశాలు ఆలాండు (Aaland) దీవులపై సార్వభౌమత్వాన్ని ప్రకటించి, సమస్యను లేవదీశాయి. నానాజాతి సమితి ఈ దీవులు ఫిన్‌లాండుకే చెందునట్లుగా చేసింది. తర్వాతి సంవత్సరం సైలీసియాపై భాగం కోసం పోలండు మరియు జర్మనీల మధ్య వివాదం చెలరేగగా, సమితి విజయవంతంగా పరిష్కరించెను. మూడవ వివాదం గ్రీసు, బల్గేరియాల మధ్య 1925లో ఏర్పడింది. బల్గేరియాపై గ్రీసు దాడిచేయగా, నానాజాతి సమితి యుద్ధ విరమణ శాసనం ప్రకటించి యుద్ధాన్ని నిలువరించింది. సమస్య యొక్క పూర్వాపరాలు నిశితంగా విచారింపబడిన తర్వాత గ్రీసు బల్గేరియాకు నష్టపరిహారం చెల్లించాలని సమితి ఆదేశించెను. అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించుటలో, పేద దేశాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టుటతో సమితి తన ఉనికిని ప్రపంచానికి తెలియజెప్పింది. ప్రపంచవ్యాప్త పేదరికం మరియు వాణిజ్య పరిస్థితులను గురించి సమితి ప్రతినిధి బృందాలు బృహత్ సమాచారాన్ని సేకరించాయి. వివాదస్పద భూభాగాల్లో ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా బాధిత ప్రజలకు ఆశ్రయం కల్పించింది. అంతర్జాతీయ చట్టాల రూపకల్పనకు అవసరమైన ప్రాథమిక ప్రక్రియలను చేపట్టింది.

సమితి ధిక్కరణ సంఘటనలు (Incidents of Violations)

ఐరోపా శక్తులు ఎదుర్కొన్న సమస్య "నిరాయుధీకరణ లక్ష్యాన్ని సాధించడం ఎలా?" అనునదే. నిరాయుధీకరణపై సమావేశం ఏర్పాటు చేయుటకు, 1925లో సమితి పరిషత్తు ఒక బృందాన్ని నియమించెను. అయితే, ఈ సమావేశం 1932లో జరిగింది. ఈ సమావేశంలో ఫ్రాన్సుకు సమానంగా ఆయుధాలను సమకూర్చుకొనెడి హోదాను తమకివ్వాలని జర్మనీ కోరెను. దీనిని సమితి నిర్ద్వందంగా తోసిపుచ్చింది. తత్ఫలితంగా హిట్లర్ సమావేశాన్ని బహిష్కరించి, సమితి నుండి కూడా జర్మనీని వెలికి తెచ్చెను.

1920లో పోలండు 'విల్నా'ను స్వాధీనం చేసుకున్న సమయంలో సమితి ఏమీచేయలేక మిన్నుకుండిపోయెను. 1923లో ఇటలీ, గ్రీసుల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనిన సందర్భాలలో సమితి చేపట్టిన మధ్యవర్తిత్వాన్ని ఇటలీ ఆమోదించలేదు. 1931వ సం॥ మంచూరియాపై జపాన్ దాడిచేసినప్పుడు జపాన్ చర్యను సమితి ఖండించింది. దీని వలన జర్మనీలాగానే జపాన్ కూడా సమితి సభ్యత్వానికి రాజీనామా చేసింది. ఇథియోఫియాపై ఇటలీ దాడి చేసినపుడు, సమితి యుద్ధ నివారణప్రయత్నాలు చేపట్టి, యుద్ధ విరమణ శాసనం ప్రయోగించెను. దీనిని వ్యతిరేకించిన ఇటలీ 1937లో సమితి నుండి వైదొలగింది.

దీని తరువాత రైన్‌ల్యాండ్, ఆస్ట్రియా, చెకోస్లోవేకియా మరియు పోలాండు భూభాగాల గురించిన వివాదాలు చెలరేగినపుడు సమితి ఏమీచేయలేక ప్రేక్షకపాత్ర పోషించింది. ఫిన్‌ల్యాండ్‌పై దాడిచేసినందుకు రష్యాను 1939 డిసెంబరులో సమితి నుండి బహిష్కరించుటయే సమితి యొక్క చివరి కార్యకలాపము. దీని తదనంతరం నుండి సమితి సమావేశం ఏర్పాటు కాకుండానే, 1946లో రద్దు చేయబడింది.

సమితి విఫలమగుటకు కారణాలు: (Causes of Failure)

మొదటి ప్రపంచ యుద్ధంలో విజయం పొందిన దేశాలకైన సంస్థగానే నానాజాతి సమితి ప్రతిబింబించెను. ప్రపంచ దేశాల నుండి సభ్యులను కలిగియుండిననూ, ఐరోపా దౌత్యకేంద్రముగా మాత్రమే సమితి రూపొందెను.

రాజకీయ చర్చలందు సభ్యులందరి ఏకాభిప్రాయం అవసరమని సమితి భావించెను. సమితి కంటూ ప్రత్యేక సైనికబలగం లేనందున, సమితి ఆజ్ఞలను అమలుచేయుటకు వీలుకాలేదు.

నానాజాతి సమితి రూపకర్తలు జాతీయవాదము యొక్క తీవ్రతను తక్కువగా అంచనా వేశారని

12th_History_Telugu_Medium_Chapter_13.indd 265 15/03/2023 15:30:51

చెప్పవచ్చు. 'సమిష్టి భద్రత' అనెడి లక్ష్యాన్ని ఆచరణ రూపం ఇవ్వడంలో పలు ఇబ్బందులు ఏర్పడ్డాయి.

నానాజాతి సమితి తన అధికారాన్ని సద్వినియోగం చేసుకోలేకపోవడంతో అసమర్థ అంగంగా మిగిలింది. బదులుగా సభ్యదేశాల దయాదాక్షిణ్యాలు, అనుకూల విధానాలపైనే ఆధారపడింది. నిరంకుశ పాలకులను కలిగిన ఇటలీ, జపాన్, జర్మనీలాంటి దేశాలు సమితి ఆజ్ఞలను వ్యతిరేకించిన సమయాల్లో బ్రిటన్, ఫ్రాన్సు మాత్రమే సమితి యొక్క ప్రధానశక్తులుగా వ్యవహరించాయి. అయితే, నానాజాతి సమితి ఉడ్రోవిల్సన్ యొక్క మానసపుత్రిక కావడంతో, ఈ ఇరుదేశాలు సమితి వ్యవహారాలలో నిరాసక్తతను కనబరిచాయి.

13.6 గొప్ప ఆర్థికమాంద్యం

అమెరికా సంయుక్తరాష్ట్రాల వాణిజ్య విపణి పతనానంతరం ఏర్పడిన ఆర్థిక మాంద్యం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీసింది. ఐరోపా దేశాలు ప్రపంచ యుద్ధంలో మునిగియున్న సమయంలో, అమెరికా తన వాణిజ్య విపణిని విస్తరించుటపై దృష్టిపెట్టెను. పెట్టుబడుల ఆకర్షణ ఎర వేయుటతోబాటు, తన పారిశ్రామిక రంగాన్ని, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసుకొనుటలో నిమగ్నమయ్యెను. యుద్ధపు చివరి అంకంలో అమెరికా అతిపెద్ద సంపన్నదేశంగా అవతరించెను.

మొదటి ప్రపంచ యుద్ధం ఊహకందనంత ఆర్థిక భారాన్ని ఐరోపా దేశాలపై మోపింది. యుద్ధంలో బాధింపబడిన అధిక దేశాలకు అమెరికా ఆర్థిక సాయం చేసియుండెను. దీని వలన అమెరికా విదేశీ విపణలందు పెట్టుబడులు పెట్టసాగెను. అయితే, ఆ పెట్టుబడుల ఫలితాలను రాబట్టడానికి కొంత సమయం అవసరమవుతుంది. ఈ మధ్యకాలంలో స్వదేశీ వాణిజ్యం పతనం చెందడం వలన, బయట ఉంచిన పెట్టుబడులు గత్యంతరం లేనిపక్షంగా తిరిగి వెనక్కి తీసుకోబడ్డాయి. అమెరికా పెట్టుబడులు వెనక్కి రావడం వలన ఎగుమతుల పరిమాణం, విపణి విలువలు గణనీయంగా పడిపోయాయి. తత్ఫలితంగా అమెరికా వాణిజ్య విపణి తీవ్రంగా బాధింపబడింది.

అమెరికా వాణిజ్య విపణి పతనం (US) (Stock Market Crash in the US)



స్టాక్ మార్కెట్ పతనం

అమెరికాలో మొదటి స్టాక్‌మార్కెట్ల పతనం (వాణిజ్య విపణి పతనం) 1929, అక్టోబరు 24న ఏర్పడింది. దీనివలన ప్రజలు (మదుపరులు) తమ వ్యాపార వాటాలను అమ్మకం చేయుట ద్వారా విపణి నుండి వైదొలిగిరి. అయితే, వాటాలను కొనుగోలు చేయుటకు ఎవరూ లేకపోయిరి. దీని తర్వాత అమెరికా బ్యాంకులు పతనం (దివాలా) చెందసాగాయి. బయటి దేశాలలో ఉంచిన పెట్టుబడులను ఉపసంహరించుకోవాల్సిందిగా అమెరికన్ మదుపర్లు నిర్బంధింపబడిరి. జర్మనీకి అమెరికా చేయతలచిన భారీ ఆర్థికసాయం నిలిపివేయబడుటచేత అక్కడి రెండు భారీ బ్యాంకులు దివాలా తీసాయి. ఇతర దేశాల్లోని బ్యాంకులకు ధారాళంగా ఋణాలను అందించిన 'ఇంగ్లాండు బ్యాంకు' కూడా దివాలా తీసింది.

గొప్ప ఆర్థిక మాంద్యం – ఫలితాలు (Results of the Depression)

ఇంగ్లాండు ఖర్చులందు కోత, అధిక పన్నులు విధింపు ప్రక్రియ చేపట్టిననూ, ఆర్థికమాంద్యం నుండి బైటపడలేకపోయింది. ఆర్థికమాంద్యం నివారణ చర్యలు, స్వదేశీ విపణుల ప్రోత్సాహక చర్యలు చేపట్టడం ద్వారా, తమ ద్రవ్య విలువను తగ్గించుకోవడానికి పలు దేశాలు చర్యలు చేపట్టాయి. ద్రవ్యోల్బణం ఋణదాతలు ఋణాలు ఇవ్వకుండా నిలిపివేసేటట్లు చేసింది. దీని వలన ప్రపంచ వ్యాప్త ఋణ పరివర్తనలు మందగించింది. ప్రపంచ దేశాలు చేపట్టిన ఆర్థిక రక్షణ చర్యల ఫలితంగా ఆర్థిక వ్యవస్థ తీవ్ర పతనాన్ని చవిచూసింది. దీని ప్రభావం అత్యంత తీవ్రంగా దీర్ఘకాలం కొనసాగడం వలన, ఆర్థిక

12th_History_Telugu_Medium_Chapter_13.indd 266 15/03/2023 15:30:51

నిపుణులు, చరిత్రకారులు ఈ సంఘటనను 'గొప్ప ఆర్థిక మాంద్యం'గా వర్ణించిరి.

రాజకీయ పెనుమార్పులు (Reflection in Politics)

ఆర్థికమాంద్యం పలుదేశాల రాజకీయ పరిస్థితులందు పెను మార్పులకు కారనమైంది. ఇంగ్లాండు నందు 1931న జరిగిన ఎన్నికల్లో 'లేబర్ పార్టీ' చిత్తుగా ఓడిపోయింది. ఆర్థికమాంద్యానికి ముందు అమెరికా అభివృద్ధి కారణంగా వర్ణింపబడిన 'రిపబ్లికన్ పార్టీ' ఆర్థికమాంద్యానికి తర్వాత వరుసగా 20 సంవత్సరాలపాటు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. జర్మనీ మరియు ఇటలీయందు ఫాసిజం పార్టీ అధికారాన్ని చేపట్టింది. అమెరికాలోని అర్జెంటీనా, బ్రెజిల్, చిలీ వంటి దేశాల్లోనూ అధికార మార్పిడి జరిగింది.

13.7 ఫాసిజం మరియు నాసిజం – పుట్టుక

మొదటి ప్రపంచ యుద్ధానికి తర్వాత ఐరోపా దేశాలు తమ ప్రభుత్వం మరియు ఆర్థిక వ్యవస్థను సంపన్న ప్రభువులు, వాణిజ్యవేత్తలు, పెట్టుబడిదార్ల నేపథ్యంతో ఏర్పరచుటయా లేదా వీరందరూ చేరిన సంఘటిత మిశ్రమ ప్రభుత్వమా అనెడి ప్రధాన సమస్యను ఎదుర్కొన్నాయి. పైన పేర్కొన్న సంపన్న వర్గాలు సామాన్య ప్రజలు మరియు రైతుల ఆదరణను పొందియుండలేదు. ఆధునిక పరిస్థితులందు తమను అణచివేయుటకు ప్రయత్నించెడి వారిని సామాన్య ప్రజలు తిరస్కరించుటకు సిద్ధమైయుండిరి. 1917వ సం॥ రష్యా ప్రభుత్వాన్ని నిరంకుశ ప్రభుత్వంగా మధ్యతరగతి వర్గం (Bourgeoisie) మార్చిన కొంతకాలానికి బోల్షివిక్‌లచే ఆ ప్రభుత్వమే మార్చబడింది. బ్రిటన్‌లో లేబర్ పార్టీ సంక్షేమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇటలీ, జర్మనీ వంటి దేశాలు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రారంభంలో ప్రజా ఉద్యమాలను గౌరవించిననూ, తర్వాత ఫాసిజం మార్గానికి మారాయి.

(అ) ఇటలీ ఫాసిజం

ప్రాచీన రాచరిక పాలనకు ఎదురుతిరిగిన తొలి పశ్చిమ ఐరోపా దేశం 'ఇటలీ'. మొదటి ప్రపంచ యుద్ధంలో ఐదున్నర మిలియన్లకుపైగా ఇటాలియన్లు పాల్గొనగా 7,00,000 మంది మరణించారు. యుద్ధ నష్టాలు కూడా భారీస్థాయిలో ఉండెను. సోషలిస్టులు, ఆస్ట్రియా కాథలిక్కుల ఆదరణ పొందని ఈ యుద్ధం వలన ఇటలీ పలు రకాల వినాశాలను ఎదుర్కొంది. వర్సెయిల్స్ ఒడంబడిక ద్వారా స్వల్ప నివారణ పొందడంవలన, జాతీయవాదులుకూడా అసంతృప్తితో ఉండిరి. యుద్ధం వలన ఆర్థికమాంద్యంతో పాటు, ప్రతిద్రవ్యోల్బణం, పారిశ్రామిక వినాశనం, లాభాపేక్ష వంటివి అధికరించాయి. సమ్మెలు, పోరాటాలు అధికరించాయి. వర్సెయిల్స్ అవమానానికి కారణం పాలకులేనని ప్రజలు విశ్వసించిరి.

సోషలిస్టు సంస్థల వికాసం (Rise of Socialist Organisations)

కష్టాలు ఎదురైన చోట సోషలిస్టు భావాలు వికసించాయి. అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థతో ఐక్యమగుటకు 1918లో ఇటాలియన్ సోషలిస్టులు ఓటు వేసిరి. 1919 నవంబరులో జరిగిన ఎన్నికలందు మూడింట ఒక వంతు ప్రతినిదులను సోషలిస్టులు పొందగల్గిరి. గ్రామీణస్థాయిలోనూ విప్లవతత్వం ప్రజాదారణ పొందింది. పెద్దక్షేత్రాల అధికారాన్ని ఎదురించిన ఎరుపుదళాలు (Red Leagues), కౌలు అద్దెను తగ్గించాలని భూస్వామ్య వర్గాలపై ఒత్తిడి తెచ్చిరి. తమ భూమిని రక్షించెడి ఉద్దేశంలేని ఫాసిజ విధానాలు భూస్వామ్య వర్గాలకు తక్కువ ప్రమాదం కలిగించేటట్లుగానే తోచింది.

ముస్సోలిని వికాసం (The Rise of Mussolini)



ముస్సోలిని

బెనిట్టో ముస్సోలిని (1883–1945) ఒక కంసాలి కుటుంబంలో జన్మించాడు. ప్రాథమిక ఉపాధ్యాయునిగా జీవితం ప్రారంభించిన ముస్సోలిని, ఉన్నత చదువులకు స్విట్జర్లాండుకు వెళ్ళాడు. అక్కడ సోషలిస్టు భావాలు కలిగిన పత్రికా విలేఖరిగా పనిచేశాడు. ప్రఖ్యాతిగాంచిన సోషలిస్టు దినపత్రిక 'అవంతి'కి సంపాదకునిగా పనిచేశాడు. 1919లో

12th_History_Telugu_Medium_Chapter_13.indd 267 15/03/2023 15:30:51

ప్రారంభింపబడిన ఫాసిస్టు పార్టీలో చేరాడు. అధికార ప్రాబల్యం, సమర్థత, క్రమశిక్షణ కలిగిన ఫాసిజం పార్టీకి వ్యాపారవేత్తలు, జాతీయవాదులు, మాజీ సైనికులు, మధ్యతరగతి ప్రజలు అసంతృప్తి చెందిన యువత మొదలగువారు పూర్తి మద్ధతును ఇచ్చారు. ఫాసిస్టులు తమ ప్రత్యర్థులపై కత్తి, లాఠీ, తుపాకీ వంటి ఆయుధాలతో నిరాటంకంగా దాడిచేసిరి.

యుద్ధానంతర అల్లర్లను అణచి వ్యవస్థీకరించుటలో నియమిత పార్లమెంటరీ స్థాయీ ప్రభుత్వం విఫలం కావడంతో, తత్ఫలితంగా ఫాసిజం నిరంకుశతత్వం పుట్టుకొచ్చెను. డెమక్రటిక్ పార్టీ నాయకుల దూరదృష్టిలేని, ధృడ సంకల్పంలేని చర్యలు ముస్సోలిని విజయానికి అనుకూలించాయి. సోషలిస్టులు మరియు ప్రత్యర్థుల మధ్య కొనసాగిన సమస్యల ఫలితంగా చెలరేగిన అంతర్యుద్ధం (civil war) నల్లచొక్కాలు ధరించిన ఫాసిజవాదులు (black-shirted Fascists) 1922, అక్టోబరులో రోమ్ నగరంలో జరిపిన 'కవాతు'తో ముగిసింది. ఫాసిస్టుల బలప్రదర్శనచే ఆకర్షితుడైన మూడవ ఇమాన్యుయేల్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని ముస్సోలినిని ఆహ్వానించెను.

ఫాసిజం (నియంతృత్వం/నిరంకుశవాదం)

ఫాసిజం అనెడి పదము 'ఫాసెస్' (*Fasces*) అనెడి లాటిన్ పదం నుండి ఏర్పడింది. దీని గుర్తు 'కర్రలతో ఆవరింపబడిన గొడ్డలి' ఇది రోమను దేశపు అధికారానికి చిహ్నంగా చెప్పబడుతుంది.

విప్లవవాద అధికారం, ఉన్నత జాతీయవాదం కలగలిసిన సర్వాధికారం, ప్రత్యర్థులను మట్టుపెట్టే సమర్థత, సమాజమును, ఆర్థిక వ్యవస్థను సమన్వయపరిచెడి విధానాలను కలిగియుండి, 21వ శతాబ్దపు ప్రారంభంలో ఆధిక్యత చెలాయించిన రాజకీయ వ్యవస్థయే 'ఫాసిజం'

ముస్సోలిని నేతృత్వంలో ఫాసిజవాదులు (Fascists under Mussolini)

1924వ సం॥ జరిగిన ఎన్నికలందు ఫాసిజవాదులు ప్రజలను భయపెట్టి, 65 శాతం ఓట్లతో గెలుపొందిరి. ఎన్నికల విశ్వసనీయతను ప్రశ్నించిన సోషలిస్టు నాయకుడు 'మట్టియోట్టి' (*Matteotti*) హత్యగావింపబడెను. దీని వలన ప్రతిపక్షాలు పార్లమెంటరీ సమావేశాన్ని బహిష్కరించి నిరసన తెలియజేశాయి. ప్రతిపక్షాలకు పత్రికా స్వాతంత్ర్యానికి నిషేధం విధించుట ద్వారా ముస్సోలిని పరిస్థితులను నియంత్రించెను. ప్రతిపక్ష నాయకులు కొందరు హత్యచేయబడిరి. మరికొందరు ఖైదు చేయబడిరి.

తనను తాను 'రెండవ డ్యూస్' (నాయకుడు)గా ప్రకటించుకొన్న ముస్సోలిని, 1926వ సం॥ శాసనాలను చేయగలిగిన 'నియంత'గా (dictator) రూపొందెను. సమ్మె, పరిశ్రమ బంద్‌లను నిషేధిస్తూ శాసనాలు రూపొందించెను. పారిశ్రామిక సంఘాలు, కార్మిక సిబ్బందిని సంఘటితం గాంచి, పాలక సమితి (కార్పొరేషన్) ఏర్పరచి తద్వారా జీతభత్యాలు, వృత్తి సంబంధిత సమస్యలు పరిష్కరింపబడెను. ఇతర ప్రజలు కూడా వృత్తుల ఆధారంగా పలు పాలకసమితుల ద్వారా పరిపాలన చేయబడిరి. ఇవన్నియూ సంఘటితంగా ఒక 'పాలక మంత్రి' నేతృత్వంలో పర్యవేక్షింపబడెను.

1938లో పార్లమెంటు రద్దుచేయబడి, ఫాసిజ పార్టీ మరియు కార్పోరేషన్లు కలగలిసిన పాలకమండలి ఏర్పరచబడెను. దీని వలన ఆర్థిక వ్యవస్థపై ముస్సోలిని పట్టు మరింత బిగిసింది. పరిపాలన మరియు సైనికదళాలు ముస్సోలిని నియంత్రణలోకి తేబడింది. ఈ విధంగా ముస్సోలిని పార్లమెంటును, కార్మిక సంఘాలను, ఇతర ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్మూలించెను.

ముస్సోలిని – పోప్ ఒడంబడిక (Mussolini's Pact with Pope)

ఫాసిస్టు పార్టీకి మరింత గౌరవాన్ని చేకూర్చదలచిన ముస్సోలిని, వాటికన్ సిటీని స్వతంత్ర రాజ్యముగా ప్రకటించి, రోమను కేథలిక్కులను తనవైపు ఆకర్షించుకొనెను. బదులుగా రోమన్ కేథలిక్ చర్చి ఇటలీ సార్వభౌమత్వమును అంగీకరించెను. ఇటలీ యొక్క జాతీయ మతంగా 'రోమన్ కేథలిక్' గుర్తింపబడి, పాఠశాలల్లో మతవిద్య నిర్బంధం చేస్తూ శాసనం రూపొందింపబడెను. ఈ అంశాలన్నియూ 1929లో లేటరన్ ఒడంబడిక

12th_History_Telugu_Medium_Chapter_13.indd 268 15/03/2023 15:30:51

(Lateran Treaty) లో పొందుపరచబడి ముస్సోలిని – పోప్‌లు సంతకమొనర్చిరి.



లేటరన్ ఒడంబడిక

గొప్ప ఆర్థిక మాంద్య కాలం (Great Depression Years)

1929వ సం॥ అమెరికా అతిపెద్ద ఆర్థికమాంద్యంలో చిక్కుకొంది. దీని ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చెంది, 1931లో ఐరోపా వాణిజ్యం మరియు ఆర్థిక వ్యవస్థ పతనమైంది. ఈ సమయంలో ఇటలీలోని ఫాసిస్టు ప్రభుత్వం ప్రజాపనుల శాఖలోని వంతెనల నిర్మాణం, రహదారులు మరియు కాలువల నిర్మాణం, పాఠశాలలు, ఆసుపత్రుల నిర్వహణ వంటి అభివృద్ధి పనులను చూపెట్టి తనకెలాంటి ధోకాలేదని బుకాయించిననూ, వాస్తవానికి నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేకపోయెను. 1935లో నానాజాతి సమితి పతనమైన తర్వాత, ఇటలీలో ప్రత్యేకించిన గొప్ప ఆర్థిక వ్యవస్థను సృష్టించాలని తలచిన ముస్సోలిని ఇతియోఫియాపై దాడిచేసెను. ఇది ప్రజల దృష్టిని ఆర్థిక సమస్యలుపై నుండి ప్రక్కకు మళ్ళించెను. ఇతర ఐరోపా అధినేతలను ఆశ్చర్యంలో ముంచెత్తి, ముస్సోలిని విజయం సాధించెను. ఇలా ఆశ్చర్యపడిన వ్యక్తులలో మ్యూనిచ్ కేంద్రంగా ఎదుగుతున్న జాతీయవాది, యూదుల (Jewis) వ్యతిరేఖి అయిన 'అడాల్ఫ్ హిట్లర్' కూడా ఒకరు.

(ఆ) యుద్ధానంతరం జర్మనీ

జర్మనీలో నియంతృత్వవాదం (ఫాసిజం) వికాసం చెందడానికి పలు కారణాలు కలవు. అందులో ముఖ్యమైనది 'ప్రపంచ యుద్ధంలో అవమానకరంగా ఓడిపోవడం'. 1871 నుండి 1914 సం॥ మధ్యకాలంలో ఆర్థిక, రాజకీయ మరియు సాంస్కృతిక రంగాల్లో జర్మనీ పలు విజయాలను చేజిక్కించుకొంది. జర్మనీ విశ్వవిద్యాలయాలు, విజ్ఞానం, తత్వశాస్త్రం, సంగీతం వంటివి ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. జర్మనీ పలు పారిశ్రామిక ఉత్పత్తిరంగాల్లో బ్రిటన్ మరియు అమెరికాలపై పైచేయి సాధించింది. దీని తదనంతరం జరిగిన మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఓటమి ప్రజలకు విరక్తిని కలిగించింది. వర్సెయిల్స్ ఒడంబడిక (Treaty of Versailles) ద్వారా చెల్లించిన నష్టపరిహారం, విధింపబడిన ఆంక్షలు అసంతృప్తిని, కష్టాలను రూపొందించింది. ఈ పరిస్థితికి కారణం ప్రత్యర్థులు దేశవిద్రోహులుగా పనిచేయడమేనని సోషలిస్టులు, యూదులు పరస్పరం ఆరోపణలు చేసుకొనిరి.

జర్మనీ ఎల్లప్పుడూ ఒక సైనికదేశంగానే ఉండెను. సైన్యము భద్రతకు మాత్రమే కాకుండా, జాతీయ గొప్పదనానికి చిహ్నంగా పరిగణింపబడెను. ఇట్టి జర్మనీ మొదటి ప్రపంచ యుద్ధంలో ఓడిపోవడం వలన ప్రజలకు నిరాశ, విరక్తితోపాటు ఆర్థికమాంద్యం కూడా తోడవడంతో రిపబ్లిక్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తిని మిగిల్చింది.

1920లో జర్మనీ (Germany in the 1920s)



అడాల్ఫ్ హిట్లర్

మొదటి ప్రపంచ యుద్ధానంతరం జర్మనీలో పలు పక్షాలు ఒకటిగా చేరి ప్రజాప్రభుత్వాలను ఏర్పరిచాయి. 1919 నుండి 1925 వరకు సోషలిస్టు నేత 'ఎబర్ట్' (Ebert) ఆధ్వర్యంలోనూ, తర్వాత 1929 వరకు అబరల్ డెమోక్రటిక్ పార్టీకి చెందిన 'స్ట్రెస్సీమాన్' 1933కు ముందున్న కాలము 'వెయ్‌మర్ ప్రజాస్వామ్యం' (Weimar Republic) అని పిలువబడెను.

ఈ మధ్యకాలమునందు ఒక సాధారణ జర్మన్ పౌరుడు 'యుద్ధ నష్టాల్లో కూరుకున్న దేశంలో జీవించడం ఎలాగ అన్న సమస్యను గురించి మాత్రమే ఆలోచించుచుండెను. 1923వ సం॥ 'రూర్' ప్రాంతాన్ని ఫ్రెంచివారు ఆక్రమణ చేసుకోగా, కోపోద్రిక్తులైన కార్మికులు సమ్మెలో పాల్గొనడం ద్వారా తమ వ్యతిరేకతను తెలియజేసిరి. ఇది కొన్ని తెరవెనుక

12th_History_Telugu_Medium_Chapter_13.indd 269 15/03/2023 15:30:51

చర్యలకు దోహదపడింది. బెర్లిన్ నగరంలో 'లుండన్ డార్ఫ్' అనునతడు మాజీ సైనికులను రహస్య కార్యకలాపాల కోసం సంఘటితం గావించెను. అలాగే ఒక మాజీ సైనికాధికారి నేతృత్వంలో మ్యూనిచ్ నగరంలో మరొక బృందం రహస్య కార్యకలాపాలు ఆచరించుచుండెను. అతడెవరో కాదు, 'నేషనల్ సోషలిస్టు జర్మన్ వర్కర్స్ పార్టీ' రూపకర్త 'అడాల్ఫ్ హిట్లర్'.

జర్మన్ ఫాసిజం – పరిణామాభివృద్ధి (Evolution of German Fascism)

మొదటి ప్రపంచ యుద్ధంల హిట్లర్ బవేరియా సైన్యంలో పనిచేసెను. ఇతడు యూదులపై, మార్క్సిస్టులపై తీవ్ర వ్యతిరేక భావాన్ని కలిగియుండెను. గొప్ప ఉపన్యాసకుడైన హిట్లర్, శ్రోతలు మంత్రముగ్దులయ్యేటట్లు ప్రసంగాలిచ్చేవాడు. 1923లో బవేరియాను చేజిక్కించుకోవడానికి హిట్లర్ విఫలయత్నం చేసెను. సరియైన ప్రణాళిక లేకుండా మ్యూనిచ్ శివారు ప్రాంతాలందు చేపట్టిన ఈ విప్లవము అతడిని కారాగారంలో నెట్టింది. కారాగారంలో గడిపిన కాలంలో ఇతడు తన భావాలోచనలను క్రోడీకరించి 'మెయిన్ కాంఫ్ (*Mein Kampf* నా – పోరాటం) అనెడి స్వీయ చరిత్రను రచించెను.

1929వ సం॥ జర్మను ప్రభుత్వ బలహీనతలు రెండు బయల్పడెను. 'స్ట్రెస్సిమాన్' మరణంతో రాజకీయ శూన్యత నెలకొనడం మొదటిది కాగా; రెండవది అమెరికా మార్కెట్ల పతనం ఆర్థిక మాంద్యాన్ని కల్గించుటతోబాటు అమెరికా అందించియున్న ఆర్థిక సాయాన్ని గడువు కాలానికి ముందే తిరిగి చెల్లించాలని జర్మనీని నిర్బంధించడం. బలహీనపడిన జర్మనీ 1931లో ఏర్పడిన ఆర్థికమాంద్యం కోరల్లో చిక్కుకొంది. 1932లో జరిగిన ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ 60,00,000 ఓట్లను పొందింది. దీనివలన సంపన్న భూస్వాములు పెట్టుబడిదార్లు ఫాసిజం వైపు మొగ్గిరి. ఈ సదవకాశాన్ని వినియోగించుకున్న హిట్లర్, జర్మనీ అధికారాన్ని చేపట్టెను.

మూడవ జర్మన్ పార్లమెంటు (The Third Reich)

సోషియల్ డెమోక్రాట్లతో కలిసి పనిచేయడానికి కమ్యూనిస్టులు నిరాకరించడంతో రిపబ్లికన్ ప్రభుత్వం కుప్పకూలింది. దీని తరువాత హిట్లర్‌ను తమ నియంత్రణలో ఉంచుకోవాలని భావించిన పారిశ్రామికవేత్తలు, బ్యాంకు అధినేతలు మరియు ప్రభుత్వ పలుకుబడి కలిగిన నేతలందరూ కలిసి, 1933న అధ్యక్షుడు 'వాన్ హిండన్‌బర్గ్'పై ఒత్తిడి తెచ్చి, హిట్లర్‌ను ప్రధానాధికారిగా (ఛాన్సలర్) నియమించిరి. 'మూడవ జర్మన్ పార్లమెంటు' అని పిలువబడిన హిట్లర్ యొక్క నాజీ ప్రభుత్వం, మొదటి ప్రపంచ యుద్ధానికి తర్వాత జర్మనీలోని పార్లమెంటరీ ప్రభుత్వానికి చరమగీతం పాడింది.

హిట్లర్ జర్మను జాతీయ పతాకంలో వెయిమర్ రిపబ్లిక్ చిహ్నాన్ని తొలగించి, 'స్వస్తిక్' చిహ్నమును ముద్రించెను. జర్మను పూర్తిగా ఒక నియంతృత్వ ప్రభుత్వంగా మార్చబడింది. హిట్లర్ యొక్క నాజీ పార్టీ తప్ప, మిగిలిన అన్ని రాజకీయ పార్టీలపై అనర్హత వేటు వేయబడింది. గోధుమ రంగు చొక్కా (Brown-shirts), మోకాళ్ళ వరకు బూట్లు కలిగిన నాజీ సైనికుల సంఖ్య రోజురోజుకూ విపరీతంగా పెరగసాగింది. 'హిట్లర్ యువసేన' (Hitler-youth) మరియు జర్మన్ లేబర్ ఫ్రంట్ ఏర్పరచబడెను. కార్మిక సంఘాలు రద్దుచేయబడి, కార్మిక నాయకులందరూ ఖైదు చేయబడిరి. కార్మికులందరూ జర్మన్ లేబర్ ఫ్రంట్‌లో సభ్యత్వం పొందాల్సిందిగా నిర్బంధింపబడిరి. సమ్మెలు చట్టవిరోధమని ప్రకటింపబడెను. కార్మికుల వేతనాలను ప్రభుత్వమే నిర్ణయించెను. లేబర్ ఫ్రంట్‌ను పారిశ్రామిక నియంత్రణకై వినియోగించిరి. వార్తా పత్రికలు, నాటకరంగాలు, చలనచిత్రాలు, ఆకాశవాణి మరియు విద్యారంగం ప్రభుత్వ ప్రత్యక్ష నియంత్రణలోకి తేబడెను.

ప్రజాభిప్రాయ ప్రాతిపదికగా నిర్దిష్ట ప్రణాళికతో విధానాలను రూపొందించగల సమర్థుడగు "జోసఫ్ గోబెల్స్" నేతృత్వంలో నాజీ ప్రభుత్వ విధానాలు ప్రచారం చేయబడెను. "ఒక తప్పు లేదా అబద్ధము మరలా మరలా చెప్పబడినపుడు, అదే నిజము అని నమ్మబడునని" గోబల్స్ తెల్పెను. జర్మన్ గూఢచారి పోలీసు వ్యవస్థ "గెస్టపో" (Gestapo)ను మరియు హిట్లర్ యొక్క అంగరక్షక వ్యవస్థను "హిమ్లర్" (Himmler) పర్యవేక్షించుచుండెను.

12th_History_Telugu_Medium_Chapter_13.indd 270 15/03/2023 15:30:51

నాజీల యూదు సిద్ధాంతము (Nazi Policy towards Jews)

యూదు వ్యతిరేక భావాలను నింపుకొన్న హిట్లర్ ప్రభుత్వం యూదు నిర్మూలనా సిద్ధాంతాన్ని అనుసరించినది. ప్రభుత్వంలోని యూదు సిబ్బంది ఉద్వాసనకు గురైరి. విశ్వవిద్యాలయాలలో యూదులకు ప్రవేశం నిరాకరింపబడెను. యూదులు పౌరసత్వం ఇవ్వకుండా బాధింపబడిరి. యూదులు వ్యాపారాలు నిషేధింపబడెను, యూదులకు చెందిన సంస్థలపై దాడులు జరుపబడెను. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనపుడు యూదు మకాంలకు విద్యుత్ ముళ్ళకంచెలు ఏర్పరచబడి, ఇరుకైన గదులందు యూదులు బంధింపబడిరి. నిర్బంధ పనులు చేయుటకు నియోగింపబడిరి. చాలినంత ఆహారం అందింపబడలేదు. యూదు బందీఖానాలు మరణనిలయాలుగా మార్చబడెను. విషవాయుగదులందు యూదులు బంధించి చంపబడిరి. నాజీల పరిభాషలో "తుది పరిష్కారం" (The Final Solution) అని వర్ణింపబడెను. ఈ చర్య ద్వారా దాదాపు 6 మిలియన్ల యూదులు చంపబడిరి. యూదులు మాత్రమే కాకుండా, పలు సంచారజాతి ప్రజలు, ఎరుకజాతి ప్రజలు, స్వలింగ సంపర్కులు మరియు ఉన్మాదులు కూడా చంపబడిరి. ఇది కాకుండా, హిట్లర్‌ను వ్యతిరేకించిన లక్షలకొలది జర్మన్ ప్రజలు కూడా చంపబడిరి.

వర్సెయిల్స్ ఒడంబడికను అతిక్రమించుట (Defiance of the Treaty of Versailles)

1934లో హిండన్‌బర్గ్ మరణించిన పిదప, చాన్సెలర్‌గా ఉండిన హిట్లర్, తనకు తాను జర్మనీ అధ్యక్షుడుగాను మరియు సర్వసైన్యాధిపతిగాను ప్రకటించుకొనెను. 1938 నాటికి నాజీ ప్రభుత్వం జర్మను సైన్యంపై పూర్తి నియంత్రణను పొందియుండెను. జర్మన్ యొక్క సాయుధసైనిక సంపత్తిని పెంపొందించుట మరియు జర్మన్ గౌరవానికి భంగం కల్గించిన వర్సెయిల్స్ ఒడంబడికను అతిక్రమించుట అనునది హిట్లర్ యొక్క విదేశీ సిద్ధాంతంలోని ప్రధానాంశాలు. హిట్లర్ వర్సెయిల్స్ ఒప్పంద అతిక్రమణకు చేపట్టిన ఉద్దేశపూర్వక చర్యలే రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీసింది.

పాఠ్యసారాంశము

- లాభకర వాణిజ్యవాదం పారిశ్రామిక పెట్టుబడిదారీవాదంగా, తర్వాత ఆర్థిక పెట్టుబడివాదముగాను, తదనంతరం సామ్రాజ్యవాదంగా రూపుదాల్చుకొనెను.
- మిగులు ఉత్పత్తుల విక్రమ విపణి (Market) మరియు ముడిపదార్థాల సేకరణ పోటీ ఫలితంగా రూపొందిన వలసలు ఐరోపా దేశాల మధ్య సంఘర్షణలకు దారితీశాయి.
- జపాన్ యొక్క సామ్రాజ్యవాదం, ఆసియాలో వలసల అభివృద్ధి విధానాలు ప్రస్తావింపబడెను.
- ఐరోపాలో రెండు ప్రధాన శక్తులు "మిత్రపక్ష కూటమీ" మరియు "మిత్రదేశాల కూటమి"గా చీలిపోవుట వర్ణింపబడింది.
- మొదటి ప్రపంచ యుద్ధానికి ముఖ్య కారణాలు, జర్మన్ యొక్క అధికార వైఖరి, ఫ్రాన్సు భూభాగాలను, జర్మనీ ఆక్రమించుట, అల్సేస్ మరియు లొరెయిన్ సమస్య, జపాన్ యొక్క రాజ్య విస్తరణ విధానం, బాల్కన్ రాజకీయ శక్తులు వంటి అంశాలు వివరింపబడెను.
- సరిహద్దులు, ఇతర వేదికలపై రూపొందిన మొదటి ప్రపంత యుద్ధ విశేషాలు వర్ణింపబడ్డాయి.
- రష్యా విప్లవ కారకాలు విప్లవ క్రమము మరియు విప్లవ ప్రభావాలు విశ్లేషింపబడెను.
- అమెరికా జలాంతర్గాములను జర్మనీ ముంచివేయడం, అమెరికా యుద్ధరంగ ప్రవేశం, మిత్రదేశాల విజయం వంటి అంశాలు విపులంగా చర్చింపబడెను.
- పారిస్ శాంతి సమావేశం మరియు యుద్ధ ఫలితాలు వివరింపబడెను.
- నానాజాతి సమితి ఏర్పాటు–ప్రపంచ శాంతిని నెలకొల్పుటలో సమితి సేవలు విమర్శనాత్మకంగా చెప్పబడెను.
- ఫాసిజ ప్రభుత్వాల వికాసం మరియు పతనం గురించి వివరింపబడెను.

12th_History_Telugu_Medium_Chapter_13.indd 271 15/03/2023 15:30:51

మూల్యాంకనము

I. సరియైన జవాబును ఎంపికచేయుము

1. ముందంజ వేయుచున్న జర్మన్ సైన్యాలను అడ్డగించి, ఫ్రాన్స్ సేనలు విజయం పొందిన యుద్ధము పేరేమి?
   అ) మార్నే యుద్ధం ఆ) టన్నెన్‌బర్గ్ యుద్ధం
   ఇ) వెర్డూన్ యుద్ధం ఈ) సోమ్ యుద్ధం
2. లాసెజ్ ఫెయిర్ (Laissez Faire) అను పదమును పరిచయం చేసిన వ్యక్తి
   అ) జాన్ A. హాబ్సన్ ఆ) కార్ల్ మార్క్స్
   ఇ) ఫిషర్ ఈ) గవర్నే
3. *'An inquiry into the Nature and causes of the Wealth of Nations'* పుస్తక రచయిత _____
   అ) ఆడంస్మిత్ ఆ) థామస్ పైనీ
   ఇ) క్వెస్నే ఈ) కార్ల్‌మార్క్స్
4. ఇంగ్లాండు స్వేచ్ఛా వాణిజ్య విధానాన్ని అనుసరించిన సంవత్సరం _____
   అ) 1833 ఆ) 1836
   ఇ) 1843 ఈ) 1858
5. **కథనం (A) :** 19వ శతాబ్దపు ద్వితీయార్ధంలో అధిక దేశాలు మిగులు ఉత్పత్తి సమస్యను ఎదుర్కొన్నాయి.
   కారణం (R) : మిగులు ఉత్పత్తులు నూతన వాణిజ్య విపణి అన్వేషణకు దేశాలను ఒత్తిడి చేసింది.
   అ) కథనం, కారణం రెండూ సరి. కథనానికి కారణం సరియైన వివరణ
   ఆ) కథనం, కారణం రెండూ సరి. కథనానికి కారణం సరియైన వివరణ కాదు.
   ఇ) కథనం సరి; కాని కారణం సరికాదు.
   ఈ) కథనం సరికాదు; కాని కారణం సరి.
6. 1879వ సం॥ సుంకముల చట్టమును అమలు చేసిన దేశం _____
   అ) జర్మనీ ఆ) ఫ్రాన్సు
   ఇ) బ్రిటన్ ఈ) అమెరికా సంయుక్త రాష్ట్రాలు
7. _____ న కు తర్వాత షిమనోసెకి ఒప్పందం ఏర్పడింది.
   అ) రష్యా–జపాను యుద్ధం
   ఆ) రెండవ ఓపియం యుద్ధం
   ఇ) రెండవ ఆంగ్లో–చైనా యుద్ధం
   ఈ) చైనా–జపాను యుద్ధం
8. 'పోర్ట్స్ మవుత్ ఒడంబడిక'కు మధ్యవర్తిత్వం వహించిన దేశం _____
   అ) స్పెయిన్
   ఆ) బ్రిటన్
   ఇ) అమెరికా సంయుక్త రాష్ట్రాలు
   ఈ) ఫ్రాన్సు
9. నూతన చైనా రిపబ్లిక్ అధ్యక్షుని ఎదుట 21 కోరికల చిట్టా సమర్పించిన దేశం ఏది?
   అ) ఫ్రాన్సు ఆ) రష్యా
   ఇ) జపాన్ ఈ) బ్రిటన్
10. అల్బేనియా' అనెడి నూతన దేశం ఏర్పడుటకు కారణమైన ఒడంబడిక _____
    అ) బుకారెస్ట్ ఒడంబడిక – 1913
    ఆ) వర్సెయిల్స్ ఒడంబడిక – 1919
    ఇ) లండన్ ఒడంబడిక – 1913
    ఈ) సెయింట్ జర్మయిన్ ఒడంబడిక
11. 'కేంద్రశక్తు'ల కూటమిలో భాగస్వామ్యం వహించని దేశమేది?
    అ) బల్గేరియా ఆ) ఆస్ట్రియా–హంగేరి
    ఇ) టర్కీ ఈ) మాంటినిగ్రో
12. పారిస్ ముట్టడిని ముందస్తుగానే గ్రహించిన థ్రెంచి ప్రభుత్వము _____ కు మకాం మార్చింది.
    అ) మార్సెల్లస్ ఆ) బోర్డియాక్స్
    ఇ) లియోన్స్ ఈ) వర్సెయిల్స్

12th_History_Telugu_Medium_Chapter_13.indd 272 15/03/2023 15:30:51

13. వర్సైయిల్స్ ఒడంబడికలో చేర్చబడని అంశమేది?

అ) జర్మనీ ఆక్రమించిన అల్సేస్-లొరెయిన్‌లను ఫ్రాన్సుకు తిరిగి అప్పగించుట

ఆ) సార్ లోయను ఫ్రాన్సుకు అప్పగించుట

ఇ) రెయిన్‌లాండ్‌ను మిత్రదేశాల కూటమి స్వాధీనం చేసుకొనుట

ఈ) డాంజిగ్‌ను పోలండు నియంత్రణలో ఉంచుట

14. సరికాని జతను గుర్తించుము.

ఆ) దాస్య విమోచన ప్రకటనం – రెండవ అలెగ్జాండర్

ఆ) రక్తసిక్త ఆదివారం – రెండవ నికోలస్

ఇ) రష్యాలో 500 బానిస అల్లర్లు – మొదటి నికోలస్

ఈ) బ్రెస్ట్-లిటోవెస్కి ఒప్పందం – మూడవ అలెగ్జాండర్

15. **కథనం (A) :** నానాజాతి సమితి తన అధికారాన్ని ఆచరణలో ఉంచలేని నిస్సహాయ స్థితిలో ఉండెను.

కారణం (R) : 'సమిష్టి భద్రత' సిద్ధాంతమును ఆచరణాత్మకంగా అమలుచేయుటకు వీలుకాలేదు.

అ) కథనం, కారణం రెండూ సరి. కథనానికి కారణం సరియైన వివరణ

ఆ) కథనం, కారణం రెండూ సరి. కథనానికి కారణం సరియైన వివరణ కాదు.

ఇ) కథనం సరి; కాని కారణం సరికాదు.

ఈ) కథనం సరికాదు; కాని కారణం సరి.

16. **కథనం (A) :** ప్రపంచదేశాలను బాధించిన గొప్ప ఆర్థికమాంద్యం సోవియట్ యూనియన్‌పై ఎలాంటి ప్రభావాన్ని చూపలేదు.

కారణం (R) : భూమి సామాజిక ఆస్తిగా పరిగణింపబడి, పేద రైతులకు పంచిపెట్టబడెను.

అ) కథనం, కారణం రెండూ సరి. కథనానికి కారణం సరియైన వివరణ

ఆ) కథనం, కారణం రెండూ సరి. కథనానికి కారణం సరియైన వివరణ కాదు.

ఇ) కథనం సరి; కాని కారణం సరికాదు.

ఈ) కథనం సరికాదు; కాని కారణం సరి.

17. నానాజాతి సమితి యొక్క మొదటి సెక్రటరీ జనరల్ అయిన ఎరిక్ డ్రమ్మండ్ _____ దేశానికి చెందిన వ్యక్తి.

అ) ఫ్రాన్సు ఆ) దక్షిణాఫ్రికా

ఇ) బ్రిటన్ ఈ) అమెరికాసంయుక్త రాష్ట్రాలు

18. నానాజాతి సమితి రద్దుచేయబడిన సంవత్సరం _____

అ) 1939 ఆ) 1941

ఇ) 1945 ఈ) 1946

19. హిట్లర్‌ను జర్మనీ చాన్సలర్‌గా నియమించిన వ్యక్తి ఎవరు?

అ) జనరల్ లుండరాఫ్

ఆ) వాన్ హిండన్‌బర్గ్

ఇ) జనరల్ స్మట్స్

ఈ) ఆల్ఫ్రెడ్‌వాన్ బెత్‌మాన్

20. ముస్సోలిని సంపాదకునిగా పనిచేసిన పత్రిక పేరేమి?

అ) అవంతి ఆ) ప్రావ్‌దా

ఇ) మార్క్సిస్టు ఈ) మెయిన్‌కాంప్

II. ఒకట్రెండు వాక్యాల్లో జవాబులిమ్ము.

1. జర్మనీ ఫ్రాన్సును ఏకాకిగా చేయతలంచుటకు కారణమేమి?
2. 1904లో బ్రిటన్ మరియు ఫ్రాన్సుల మధ్య కుదిరిన 'పరస్పర మైత్రి' (Entente Cordiale) ఒప్పందం యొక్క ముఖ్యత్వమేమిటి?
3. బాల్కన్ సంక్షోభం ఏర్పరచిన ప్రభావాలేవి?
4. 'మూడు రాజ్యాల జోక్యం' (మిత్ర పక్షాల జోక్యం) అనగానేమి?

12th_History_Telugu_Medium_Chapter_13.indd 273 15/03/2023 15:30:52

5. మొదటి ప్రపంచ యుద్ధకాలంలో తూర్పురంగమునందు వాన్ హిండన్‌బర్గ్ చేపట్టిన చర్యలేవి?
6. జట్‌ల్యాండ్ యుద్ధము యొక్క ముఖ్యత్వమును తెల్పుము.
7. 'శూన్యమత వాదము' (Nihilism) అనగానేమి?
8. 1925లో గ్రీసు మరియు బల్గేరియాల మధ్య ఏర్పడిన వివాదమును నానాజాతి సమితి ఏవిధంగా పరిష్కరించెను?
9. ముస్సోలిని అధికారిక పాలనకు లేటరన్ ఒడంబడిక ఎట్లు తోడ్పడెను?
10. 'మూడవ పార్లమెంటు' (Third Reich) అంటే ఏమిటి?

III. సంక్షిప్త రూప సమాధానాలిమ్ము.

1. మొదటి మొరాకో సంక్షోభం ఎట్లు ఏర్పడెను?
2. ఖనక యుద్ధం (Trench war) ఏవిధంగా జరిగెను?
3. ప్రమాదకరమైన U పడవలు మరియు Q నౌకలను గురించి నీవు గ్రహించినదేమి?
4. యుద్ధంలో అమెరికా ప్రవేశానంతరం రూపొందిన వరుస యుద్ధ సన్నివేశాలను వర్ణించుము.
5. రష్యా విప్లవం ప్రపంచముపై ఏర్పరచిన ప్రభావాలేవి?
6. నానాజాతి సమితి విజయవంతంగా పరిష్కరించిన సమస్యలేవి?
7. గొప్ప ఆర్థికమాంద్యం రాజకీయాలపై ఎటువంటి ప్రభావాన్ని చూపించెను?

IV. విపులంగా జవాబులిమ్ము.

1. మొదటి ప్రపంచ యుద్ధం ఏర్పడుటకు గల కారణాలను మరియు యుద్ధ ఫలితాలను వివరించుము.
2. 'మార్న్ అగ్నిరవ్వను ఇవ్వగా, లెనిన్ జ్యోతిని వెలిగించెను' – ఈ వ్యాఖ్యను స్పష్టీకరించుము.
3. 'వర్సెయిల్స్ ఒడంబడిక జర్మనీ దృష్టిలో ఒక క్రూరమైన మరియు అవమానకరమైన సంఘటన' – ఈ వ్యాఖ్యను నిరూపించుము.
4. ఇటలీలో ముస్సోలిని, జర్మనీలో హిట్లర్ ఫాసిజ ప్రభుత్వాన్ని ఏర్పరచుటకు అనుకూలించిన పరిస్థితులను వర్ణించుము.

V. కార్యకలాపాలు

1. You Tube ద్వారా మొదటి ప్రపంచయుద్ధ సంఘటనలను విద్యార్థులు వీక్షించుటకు అవకాశం కల్పించాలి.
2. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు మరియు యుద్ధానంతరం ప్రపంచ భౌగోళిక పటాలను సరిపోల్చుట ద్వారా యుద్ధ ప్రాంతాలను విద్యార్థులచే గుర్తింపజేయాలి.
3. నానాజాతి సమితి యొక్క విజయాలు మరియు వైఫల్యాలు అను అంశంపై విద్యార్థులచే చర్చావేదిక (debate) ఏర్పాటు చేయాలి.
4. 'ఫాసిజం'పై ఖాన్ అకాడమీ రూపొందించిన వీడియోలను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు గూగుల్‌లో చూసి వినియోగించుకోండి.

పరిశీలనా గ్రంథాలు

- R.D. Cornwell, *World History in the Twentieth Century* (London: Longman, 1972).
- Edward McNall Burns, *Western Civilizations,* vol. 2 (New York: W.W. Norton, 1972).
- Richard Overy (ed.) *Complete History of the World* (London: Harper Collins, 2007).
- Chris Harman, *A People's History of the World* (New Delhi: Orient Longman, 2007).
- H.A. Davies, *An Outline History of the World* (Oxford: Oxford University Press, 2006).
- K.A. Manikumar, *A Colonial Economy in the Great Depression: Madras (1929–1937),* (Hyderabad: Orient Longman, 2003).

12th_History_Telugu_Medium_Chapter_13.indd 274 15/03/2023 15:30:52

పదకోశము

onslaught	a sudden and severe onset of trouble	అకస్మాత్తుగా జరిగెడి తీవ్రమైన దాడి.
Mercantilism	the theory that trade generates wealth and a government should encourage it by protecting domestic trade from foreign competition.	విదేశీ వాణిజ్య పోటీల నుండి స్వదేశీ వాణిజ్యాన్ని రక్షించుటకు ఒక దేశం అనుసరించెడి వాణిజ్య విధానం.
ammunition	any nuclear, chemical or biological material that can be used as a weapon of destruction	పెను విధ్వంసాన్ని ఏర్పరచెడి సామర్థ్యం కలిగిన అణు లేదా రసాయనిక జీవ ఆయుధము.
trawler	a fishing boat	చేపలు పట్టుటకు ఉపయోగించే పడవ.
armistice	a formal agreement to stop fighting for a particular time.	నిర్ణీత కాలానికి యుద్ధం ఆపుదల చేయాలని చేసుకొనెడి అధికారిక ఒప్పందం.
covenant	agreement by legal deed	అధికారిక ఒప్పందం.
serf	a person who is tied to the land and to its holder, the land lord.	భూస్వామి వద్ద వ్యవసాయ పనులు చేయుటకు నియోగింపబడు వ్యక్తి.
abominable	detestable, hateful	విరోధ భావం.
proletariat	working class	శరీర కష్టాన్ని నమ్ముకొని జీవించేవారు.
anarchism	belief in the abolition of state and organisation of society on a voluntary, cooperative basis without recourse to force or compulsion	వంశపారంపర్య రాజపాలనను నిర్మూలించి, నిర్బంధంలేని, స్వేచ్ఛాయుత సమిష్టి ప్రభుత్వాన్ని ఏర్పరచుటకైన విశ్వాసం.
abdication	a formal resignation and renunciation of power, stepping down	తనంతట తాను పదవిని విడిచిపెట్టుట.
confiscation	seizure of property	ఆస్తులను స్వాధీనం చేసుకొనుట.
cudgel	a short, thick stick used as a weapon	ఆయుధంలా ఉపయోగించెడి ధృడమైన చిన్నకర్ర.
jackboot	a heavy military boot extending above the knee	మోకాళ్ళ వరకు ధరించెడి బూట్లు.
lunatic	a person who is mentally ill	మానసిక రోగి.
annulling	abolishing, invalidating	తొలగించడం, విలువలేకుండా చేయడం.

12th_History_Telugu_Medium_Chapter_13.indd 275 15/03/2023 15:30:52

అంతర్జాలకృత్యము (ICT CORNER)

సామ్రాజ్యవాదము – దాని అభిఘాతములు

ఈ కృత్యము ద్వారా మొదటి ప్రపంచ యుద్ధ సంఘటనలను స్పష్టంగా గ్రహించవచ్చును.



కృత్యసోపానాలు

సోపానము – 1 ఇవ్వబడిన URL లేదా QR సంకేతాన్ని ఉపయోగించి అంతర్జాల పుటకు వెళ్ళుము.

సోపానము – 2 తెరపై కనబడు **'Enter'** పై క్లిక్ చేసి, తెరపై ప్రత్యక్షమగు కాలరేఖలయందు ఏదేని ఒక సంవత్సరాన్ని ఎంపిక చేసుకొనుము. (ఉదా॥1914)

సోపానము – 3 తెరపై కనబడు ప్రపంచ పటమునందు ' **box** ' ను క్లిక్ చేయడం ద్వారా మొదటి యుద్ధ సంఘటనలను అధ్యయనం చేయవచ్చును.



సోపానము 1



సోపానము 2



సోపానము 3

Web URL: https://www.abmc.gov/sites/default/files/interactive/interactive_files/WW1/index.html

V9FCQ

*చిత్రాలు సూచన కొరకు మాత్రమే

* పేజీని లోడ్ చేయడానికి బ్రౌజర్‌కు అవసరమైతే, ఫ్లాష్ ప్లేయర్ లేదా జావా స్క్రిప్ట్‌ను అనుమతించండి

12th_History_Telugu_Medium_Chapter_13.indd 276 15/03/2023 15:30:54

అధ్యాయము

14

రెండవ ప్రపంచ యుద్ధము మరియు వలస దేశాలపై దాని ప్రభావము

అభ్యసన లక్ష్యాలు

క్రింది విషయములను పరిచయం చేయుట.

- రెండవ ప్రపంచ యుద్ధమునకు కారణములు, దాని క్రమము మరియు ఫలితములు.
- చైనీయుల విప్లవము.
- ఇండోనేషియా మరియు ఫిలిప్పైన్స్‌లో ఉద్భవించిన జాతీయవాద ఉద్యమాలు మరియు స్వాతంత్ర పోరాటములు.

పరిచయం

మొదటి ప్రపంచ యుద్ధము తరువాత సామూహిక భద్రత కోసం సృష్టించబడిన నానాజాతి సమితి క్షీణించినది (వైఫల్యమైనది). 1939 సెప్టెంబరులో యూరఫ్ మరో పెద్ద యుద్ధాన్ని ఎదుర్కొన్నది. 1939 నుండి 1945 వరకు జరిగిన యుద్ధం, 1914 నుండి 1918 వరకు జరిగిన మునుపటి ప్రపంచ యుద్ధాన్ని మించినదిగా యుండెను. దీనికి జపాన్ తీసుకొన్న నిర్ణయం ముఖ్య కారణాలలో ఒకటి. దీని ఫలితంగా తీవ్రమైన ప్రాణనష్టం, ఆస్తి నష్టం మరియు ఆర్థిక నష్టం జరిగింది. రెండవ ప్రపంచ యుద్ధము తరువాత వలస దేశాలలో అశాంతి నెలకొంది మరియు జాతీయవాద తిరుగుబాట్లు తీవ్రమయ్యాయి. ఇందువలన ఆసియా మరియు ఆఫ్రికాలలో వలస వాదమును నిర్మూలించుటకు పోరాటం ప్రారంభమైనది. ఆగ్నేయాసియాలో డచ్చివారు విజయం సాధించి యుద్ధాన్ని చేపట్టారు. కానీ చివరకు డచ్చు వలస స్థావరంగా వుండిన తూర్పు ఇండియా దీవులైన ఇండోనేషియాకు 1949లో స్వాతంత్రాన్ని ప్రకటించారు. ఈ పాఠం ఇండోనేషియాలో మరియు అమెరికా స్థావరమైన ఫిలిప్పైన్స్ దేశంలో ఏర్పడిన పురోగతిని వివరిస్తుంది. చైనాలో అవినీతిపరులు మరియు అసమర్థులైన జాతీయవాదులను ప్రజలు బహిష్కరించిరి. అక్కడ జరిగిన అంతర్యుద్ధం ఫలితంగా మావో–ట్సే–తుంగ్ (Mao-Tse-Tung) నాయకత్వంలో చైనా ప్రజల రిపబ్లిక్ (పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా) ఏర్పడింది.

14.1 రెండవ ప్రపంచ యుద్ధ కారణములు

యుద్ధ ప్రారంభంలో బ్రిటన్ మరియు ఫ్రాన్స్, జర్మనీని వ్యతిరేకించినవి. ఇటలీ మొదట తటస్థముగా నుండి తరువాత జర్మనీని ఆదరించుట మొదటి ప్రపంచ యుద్ధ ఇరువైపులను గుర్తుచేయను. ముఖ్యమైన తేడా ఏమిటంటే జపాన్ పాశ్చాత్య శక్తులకు (Western powers) వ్యతిరేకముగా జర్మనీతో చేరినది. యుద్ధం ప్రారంభమై రెండు సంవత్సరములు గడచినా రష్యా, అమెరికా ఏ విషయంలోను జోక్యం చేసుకోలేదు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో యుద్ధ విధానాలు అధిక మార్పులను కలిగియుండెను. సొరంగ (ట్రెంచ్) యుద్ధ విధానాలు, వైమానిక బాంబు దాడిగా

12th_History_Telugu_Medium_Chapter_14.indd 277 20-04-2022 12:23:15

మార్పు చెందినవి. సాధారణ ప్రజలను, యుద్ధ వీరులను గుర్తించడంలో రెండవ ప్రపంచ యుద్ధం విఫలమైంది. కాబట్టి యుద్ధం వలన బాధింపబడిన వారి సంఖ్య చాలా ఎక్కువ.

యుద్ధం ప్రారంభమగుటకు గల కారణములను గురించి మొదట తెలుసుకొందాం.

అ) శాంతి ఒప్పందం యొక్క అసమంజసమైన స్వభావం (The Unjust Nature of the Peace Treaty)

మొదటి ప్రపంచయుద్ధ ముగింపులో జర్మనీపై పలు కఠినమైన నిబంధనలను విధించారు. దాని కట్టుబాటులో ఉండిన వలస రాజ్యాలు పంచుకోనబడినందున దాని సైనిక బలం చాలా తక్కువగా మారినది. ఆల్సేస్ మరియు లొరైన్ ప్రాంతాలు ఫ్రాన్స్‌కు అప్పగించబడినది. స్సార్ లోయలో తాత్కాలికంగా సైన్యాన్ని వుంచుకొనుటకు జర్మనీ ఒప్పుకొనవలసిందిగా నిర్బంధించబడినది. జర్మనీ పారిశ్రామిక ప్రాంతమైన సైలేసియా (Silesia) ను పోలాండ్ కు అప్పగించాల్సి వచ్చినది. అంతేకాక చెల్లించుటకు సాధ్యం కానీ, మొత్తం (6,600 మిలియన్ పౌండులు) యుద్ధ నష్టపరిహారంగా జర్మనీని కోరారు. ఇలాంటి అంశాలు జర్మనీలో తమకు అన్యాయం జరిగిందని గ్రహించటానికి దారితీసింది. ఇది నాజీ పార్టీ రాజకీయ విజయానికి దారి తీసింది. ఇటలీ మరియు ఇటలీ జనాభాను అత్యధికంగా కలిగిన భాగమైన డాల్మేషియాను ఇటలీ నుండి విభజించి యుగోస్లోవియాకు అప్పగించడం వలన ఇటలీ బాధించబడినది. చిన్న రిపబ్లిక్‌గా రూపాంతరం చెందిన ఆస్ట్రియా, జర్మనీతో కలిసిన ఫ్రాన్స్‌కు ప్రమాదం ఏర్పడునని భావించి అది జర్మనీ నుండి విభజింపబడినది.

ఆ) నానాజాతి సమితి (League of Nations) యొక్క వైఫల్యం (Failure of the League of Nations)

మరొక యుద్ధం జరుగకుండా ఆపుట కోసం ఏర్పడిన బహుళ దేశాల సంస్థ "నానాజాతి సమితి". కాలక్రమేణా ఇది విజేతల కూటమిగా మరియు ఓడిపోయిన వారికి వ్యతిరేకంగా మారినది. వర్సైల్స్ ఒప్పందం సంతకం చేయబడినప్పుడే మరొక యుద్ధమునకు బీజము నాటబడినది.

1918 నుండి 1933 వరకు యుద్ధమును ఆపు ఉద్దేశంతో అనేక సమావేశాలు జరుపబడినవి. 1925లో స్విట్జర్లాండ్‌లోని లొకార్నోలో యూరోపియన్ శక్తులు కూడి చర్చించినపుడు జర్మనీ మరియు ఫ్రాన్స్ వర్సైల్స్ ఒప్పందంలో ఉన్నట్లుగా రైన్ సరిహద్దును గౌరవించుటకు అంగీకరించాయి. దీనికి తర్వాత చాలా ప్రశంసలు అందుకొన్నఅంశం. 1928లో జరిగిన కెల్లాగ్ – బ్రియాండ్ (Kellogg–Briand) ఒప్పందం. ఆ సమయంలో US (అమెరికా) నానాజాతి సమితిలో సభ్యత్వం లేకున్నను, సమావేశాలలో పాల్గొన్నది. ఈ ఒప్పందం ఫలితంగా ప్రపంచ దేశాలన్నీ యుద్ధాన్ని వదలుకోవాలనుటను తమ దేశ జాతీయ విధానంగా అంగీకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కానీ ఈ వాగ్దానాన్ని పాటించని దేశాలపై చర్యలు తీసుకునే అధికారం నానాజాతి సమితికి లేదు.



కెల్లాగ్ – బ్రియాండ్ ఒప్పందం

హిట్లర్ 1933లో (పదవి) అధికారం చేపట్టినపుడు, నానాజాతి సమితి జెనివాలో (Geneva) నిరాయుధీకరణ సమావేశాన్ని నిర్వహించినది. ఫ్రాన్స్‌కు సమానంగా జర్మనీ కూడా తిరిగి ఆయుధాల కూర్పుకు డిమాండు చేసింది. ఇది సమస్యగా మారింది. ఈ కోరికను ఫ్రెంచ్ అంగీకరించలేదు, అదే సమయంలో బ్రిటన్ జర్మనీ కోరికను అంగీకరించుటకు సిద్ధంగా వుండెను. ఫ్రాన్స్ వ్యతిరేకతకు ప్రతీకారంగా హిట్లర్ ఆ సమావేశం నుండి, నానాజాతి సమితి నుండి

12th_History_Telugu_Medium_Chapter_14.indd 278 20-04-2022 12:23:15

జర్మనీని ఉపసంహరించుకున్నాడు. తన నిర్ణయాన్ని ప్రజాభిప్రాయ సేకరణకు విడిచిన హిట్లర్‌కు మద్దతుగా ప్రజల ఆధరణ లభించింది. దీనితో ఉత్సాహపడిన హిట్లర్ మార్చి (March) 1935లో తప్పనిసరి సైనిక సేవ కోసం పట్టుబట్టి దీని మూలంగా 5 లక్షల మంది యువకులతో కూడిన పెద్ద సైన్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించెను. ఇది వర్సైల్స్ ఒప్పందాన్ని ఉల్లంఘించిన మొదటి సంఘటన. బ్రిటన్, ఫ్రాన్స్ మరియు ఇటలీ వంటి దేశాలు నానాజాతి సమితిలో కూడి జర్మనీ చర్యలను ఖండించినవి, కానీ, వేరే ఏమియూ చేయవీలుకాలేదు. బ్రిటన్ జర్మనీతో నౌకాదళ ఒప్పందాన్ని కుదుర్చుకొనెను. దీనితో బ్రిటన్ నిర్మాణ పనులలో 35% వరకు జర్మనీ పొందుటకు అనుకూలమైనది.



నానాజాతి సమితి, జెనివా

ఇటలీ ఎథియోపియా మీద 1935లో దాడిచేసెను. రాజు హేల్ సెలాసి (Haile Selassie) నానాజాతి సమితిలో విజ్ఞప్తి చేసినను, ఏ విధమైన ప్రయోజనం లేకుండెను.

ఇ) 1930లలో ఏర్పడిన గొప్ప ఆర్థిక మాంద్యత (Economic Depression of 1930s)

రెండవ ప్రపంచ యుద్ధ ప్రారంభానికి ప్రధాన కారణం గొప్ప ఆర్థిక మాంద్యత అగును. గొప్ప మాంద్యం ఆర్థిక జాతీయవాదానికి ఆజ్యం పోసింది. నిరుద్యోగం మరియు పారిశ్రామిక స్తబ్దతతో ప్రభావితమైన ప్రభుత్వాలు దిగుమతి చేసుకున్న వస్తువులపై అధిక పన్నులు విధించడం ద్వారా స్థానికంగా తయారైన వస్తువుల వినియోగాన్ని మరియు అనుబంధ మార్కెట్‌ను రక్షించడానికి ప్రయత్నించాయి. తత్ఫలితంగా ఇది విస్తరణవాద విధానానికి మార్గం సుగమం చేసింది మరియు సమస్య పరిష్కరించడానికి పొరుగు దేశాలపై దాడి చేయడమే పరిష్కారం అను స్థితికి చేరుకుంది. మొదటి కదలికను జపాన్ చేసింది. ప్రపంచ ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కోవటానికి 1931లో చైనాలోని మంచూరియా యొక్క ఉత్తర భాగాన్ని ఆక్రమించింది. జపాన్ యొక్క ఎగుమతులలో పట్టువస్త్రాలు మరియు పత్తి వస్త్రాల ముడి పదార్థముల క్షీణతను స్థిరపరచుటకు మంచూరియాను ఆక్రమించి మార్కెట్‌గా మార్చవచ్చని జపాన్ సైనికవాదులు సలహా ఇవ్వడంతో ఆ దేశం యుద్ధానికి దిగింది.

ఈ) జర్మని పెద్ద వ్యాపారస్తుల ఆకాంక్షలు మరియు దేశభక్తుల మనోవేదన (Aspirations of German Big Business and Grievances of German Patriots)

బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా సంయుక్త రాష్ట్రములు మరియు సోవియట్ రష్యా వంటివి ప్రపంచంలోని అతి ఎక్కువ భూభాగాన్ని తమ కాలనీలుగా (వలసరాజ్యాలుగా) కలిగియుండినవి. ఐరోపా ఖండములో గొప్ప పారిశ్రామిక దేశమైన జర్మనీ ఏ కాలనీలను కలిగియుండలేదు. ఇది జర్మనీ పెద్ద వ్యాపార సంస్థలు వర్సైల్స్ ఒడంబడిక నిబంధనలను మీరుటకు రెచ్చగొట్టేదిగా మారింది. జర్మనీ పోలాండు కోల్పోయిన ప్రాంతములను, జర్మన్ భాష మాట్లాడు ఆస్ట్రియా దేశమును మరియు సుడటన్‌లాండ్ అను చెక్ రిపబ్లిక్ దేశపు సరిహద్దు ప్రాంతములను జర్మనీతో చేర్చుకోవాలని కోరుకొన్నది. నాజీ పాలనలో పెద్ద వ్యాపార సంస్థలు మరియు నాజీ విధానాలు కూడా ఈ ధోరణికి అనుగుణంగా వుండెను.

బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా సంయుక్త రాష్ట్రములు మరియు సోవియట్ రష్యా వంటి దేశముల సామ్రాజ్యములు మొత్త భూవైశాల్యములో (1/4) నాలుగులో ఒక భాగం కలిగియుండినవి, వీటికి పోల్చితే జర్మనీ, ఇటలీ, జపాన్ వంటివి చాలా

12th_History_Telugu_Medium_Chapter_14.indd 279 20-04-2022 12:23:15

చిన్నవి. జర్మనీ దేశభక్తులు సగటు జర్మన్ స్థావరం 0.004 చదుర మైళ్ళు మాత్రమే, కానీ సగటు బ్రిటీష్ వ్యక్తి సామ్రాజ్యవాదం చెందిన 3 చదుర మైళ్ళులో వనరులు మరియు ఆర్థిక అవకాశాలను ఉపయోగించుచున్నారని ఎత్తి చూపారు.

ఉ) ముస్సోలిని యొక్క విస్తరణ విధానం (Mussolini's Expansionist Policy)

సోమాలిలాండ్, ఎరిట్రియా మరియు లిబియా వంటి దేశాలను స్వాధీనం చేసుకొన్న ముస్సోలిని యొక్క ఇటలీ, ఎథియోపియాను స్వాధీనం చేసుకోవడానికి మరియు అల్బేనియాను (Albania) యుగోస్లేవియా నుండి వేరుచేయడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నది. సైనిక ప్రభుత్వ పెట్టుబడిదారి విధానంతో ఆర్థిక విధానమును చేపట్టిన ఆ దేశం, ఆయుధ నిర్మిత విస్తరణను కోరుకొన్నది. ఆయుధ పరిశ్రమలకు కావలసిన ముడిపదార్థములను పొందుటకు ఉన్న ఏకైక మార్గం ఇతర దేశాలపై దాడి చేయడం.



ముస్సోలిని మరియు హిట్లరు

ముస్సోలిని ఎథియోపియాపై దాడిచేయుటను బ్రిటన్ మరియు ఫ్రాన్స్ ఖండించడంతో హిట్లరుకు ఇటలీతో స్నేహం పెంచుకొనుటకు అవకాశాన్ని కల్పించినవి. ఇది రోమ్ – బెర్లిన్ సమ్మేళన (Axis) ప్రారంభమునకు దారితీసింది.

ఊ) జపాన్ యొక్క సామ్రాజ్యవాద విధానం (Japan's Imperial Policy)

జర్మనీ విధానాన్ని తూర్పు ఆసియాలో జపాన్ అనుకరించింది. ఇది అప్పటికే తైవాన్ మరియు కొరియాను వలస రాజ్యములుగా మార్చుకొన్నది మరియు మంచూరియాను నియంత్రించింది. సైనిక ప్రభుత్వాన్ని తొలగించి ప్రభుత్వాన్ని వశపరచుకొన్న (1936కు తర్వాత) దాని దురాశతో కూడిన దృష్టి డచ్ ఈస్ట్ ఇండియా ప్రాంతములపై, బ్రిటిష్ వలస రాజ్యములైన మలయా, సింగపూర్, ఇండో–చీనా ప్రాంతములోని ఫ్రెంచ్ వలస రాజ్యములపై మరియు అమెరికా ఆక్రమిత ఫిలిపైన్స్‌పై కూడా పడింది.

ఋ) యుద్ధం ప్రారంభమునకు హిట్లర్ యొక్క బాధ్యత (Responsibility of Hitler for the War)

(i) సార్ ప్రాంతమును జర్మనీతో కలుపుకొనుట:

వర్సైల్స్ ఒడంబడిక ప్రకారం జనవరి 1935లో సార్ ప్రాంతములో సాధారణ ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించవలెను. ఆ ప్రాంత ప్రజలు జర్మనీ లేక ఫ్రాన్స్ లేక నానాజాతి సమితి యొక్క కట్టుబాటులో ఉండాలి అనుటను ఆ ప్రజలే నిర్ణయించుకోవాలి. ఓటు వేసిన వారిలో 90% మంది జర్మనీతో చేరాలని కోరుకున్నారు. అందుచే మార్చి 1935లో స్సార్ ప్రాంతము జర్మనీతో విలీనమైనది. ఇది హిట్లర్‌కు గొప్ప మనోబలాన్ని ఇచ్చినది.

(ii) రైన్‌లాండ్ విలీనమగుట:

వర్సైల్స్ ఒప్పందం ప్రకారం జర్మనీ తన సైన్యమును రైన్‌లాండ్ నుండి ఉపసంహరించుకొనవలెను. కానీ 1936లో హిట్లర్ ఈ ఒప్పందాన్ని మీరి తిరిగి ఆ ప్రాంతంలో తన సైన్యాన్ని నిలిపారు. ఫ్రెంచ్ వారిని ఖండించియున్నట్లయితే జర్మన్లు వెనుతిరిగి ఉండవచ్చు. జర్మనీ కంటే ఫ్రెంచ్ సైనిక బలం అధికంగా వున్నప్పటికీ, గొప్ప మాంధ్యం యొక్క ప్రభావం, దాని వలన ఏర్పడిన రాజకీయ అస్థిరత ప్రధానమంత్రి ఎడ్వర్డ్ దలాడియర్ (Edouard Daladier) పదవి రాజీనామ చేయడం వల్ల వర్సైల్స్ ఒడంబడికను జర్మనీ ఉల్లంఘనను ఫ్రాన్స్ అడ్డుకోలేకపోయింది.

12th_History_Telugu_Medium_Chapter_14.indd 280 20-04-2022 12:23:15



రైన్‌లాండ్‌లో జర్మనీ సామ్రాజ్యోద్యమం

(iii) ఆస్ట్రియాను బలవంతంగా జర్మనితో కలుపుకొనుట

హిట్లర్ ఆస్ట్రియాలో జన్మించినందున, అది జర్మనీలో ఒక భాగంగా ఉండాలనే కోరుకున్నాడు. హిట్లర్ ఆస్ట్రియా ప్రధానమంత్రియైన షుస్చ్నిగ్ (Schuschnigg) ను ఫిబ్రవరి 1938లో బవేరియన్ ఆల్ప్స్ పర్వతములో గల నగరమైన బర్చెట్స్‌గాడెన్ (Berchtesgaden) కు చర్చల నిమిత్తంగా ఆహ్వానించెను. ఈ కార్యక్రమంలో ఆస్ట్రియా ప్రధానమంత్రికి నాజీపార్టీని వారి దేశంలో అంగీకరించవలసిందిగా, ఆ దేశపు ఆర్థికతను జర్మనీతో విలీనంచేయవలసిందిగాను, మీరినచో దాడిని ఎదుర్కోవలసి వుంటుందని ఏకైక ఎంపిక ఇవ్వబడి, హెచ్చరించబడినది. రోమ్ – బెర్లిన్ యాక్సిస్ (Axis) ఏర్పరచినందున ఆస్ట్రియా ఇటలీ ఆదరణను కోల్పోయినది. వేరే మార్గం తెలియక షుస్చ్నిగ్ ఆ ఎంపికను అంగీకరించెను. హిట్లర్ యొక్క బలవంతంతో దీని గురించి ప్రజాదరణకు విడుచుటను త్రోసిపుచ్చి ఆస్ట్రియా ప్రధాని వారి దేశంలో నాజీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసెను. దీని తర్వాత జర్మనీ సైనిక దళాలు వియన్నాలోనికి ప్రవేశించి ఆ దేశముపై నియంత్రణను ప్రారంభించాయి.

(iv) సుడటన్‌లాండ్‌ను ఆక్రమించుట:

ఐరోపాలోని ముఖ్య శక్తుల నుండి ఎటువంటి వ్యతిరేఖతను ఎదుర్కొనని హిట్లర్ తన దృష్టిని జెకోస్లోవేకియా మీద మరల్చెను. జూన్ 1938లో హిట్లర్ సుడటన్‌లాండ్‌ను ఆక్రమించు తన ఉద్దేశమును సైన్యమునకు ఆదేశాల ద్వారా తెలియపరచెను. సుడటన్‌లాండ్‌లో నివసించు జర్మన్‌లపై కఠినముగా వ్యవహరించుచున్నారని అసత్య ప్రచారాన్ని నాజీ పార్టీ ప్రచారం చేసినది. ఫ్రాన్స్ మరియు జెకోస్లోవేకియాలతో మాట్లాడిన బ్రిటిష్ ప్రధానమంత్రి నెవిల్లే చాంబర్లిన్, సగానికి ఎక్కువగా జర్మన్ ప్రజలు గల ప్రాంతాలను జర్మనీకి అప్పగించడానికి అంగీకరించారు. కానీ, యుద్ధాన్ని ఆశించిన హిట్లర్ దానిని అంగీకరించలేదు. దీని గురించి ప్రధాన ప్రజాభిప్రాయసేకరణ జరుపుటకూ అతడు ఇష్టపడలేదు. కావున ప్రజాభిప్రాయసేకరణ జరుపుటకు ముందే అతడు తన సైనిక బలంతో సుడటన్‌లాండ్‌ను ఆక్రమించెను.

మ్యూనిచ్ ఒప్పందం (Munich Agreement)

లండన్ యొక్క భావన హిట్లర్‌పై యుద్ధం చేయడమే. కానీ చాంబర్లిన్ మరియు ఫ్రెంచ్ ప్రధాన మంత్రి సమరసపరచుట అను (appeasement) విధానమును ముందుంచి ఎలాగైనా శాంతిని నెలకొల్పుటకు ప్రయత్నించిరి. ఆ తరువాత జరిగిన మ్యూనిచ్ సమావేశంలో బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ మరియు ఇటలీ వంటి దేశముల ప్రధాన మంత్రులు చర్చలు జరిపి హిట్లర్ నిర్బంధం మేరకు అక్టోబర్ 1లో సుడటన్‌లాండ్‌ను జర్మనీ సైన్యము ఆక్రమించవచ్చని, జెకోస్లోవేకియా ప్రాంతాలను పోలాండు మరియు హంగేరిలకు విభజించి ఇవ్వాలని నిర్ణయించారు.



మ్యూనిచ్ ఒప్పందం

12th_History_Telugu_Medium_Chapter_14.indd 281 20-04-2022 12:23:15



12th_History_Telugu_Medium_Chapter_14.indd 282 20-04-2022 12:23:18

(v) జెకోస్లోవేకియాపై వ్యతిరేక దాడి

చెక్ దేశస్తులు తాము మోసపోయామని భావించిరి. జెకోస్లోవేకియా యొక్క కొత్త సరిహద్దులు మ్యూనిచ్ సమావేశంలో నాలుగు గొప్ప శక్తులచే హామి ఇవ్వబడింది. చాంబర్లీన్ ప్రకారం ఈ చర్య ఐరోపాలో గొప్ప యుద్ధాన్ని నివారించడానికి సహాయపడినదిగా పరిగణించాలి. కానీ, జెకోస్లోవేకియా మరియు చెక్ జాతి ప్రజల మధ్య ఏర్పడిన విరుద్ధమైన ధోరణిని కారణం చూపి హిట్లర్ జెకోస్లోవేకియా లోనికి జర్మనీ దళాలను పంపెను.

నాజీ–సోవియట్ ఒప్పందం (Nazi–Soviet Pact)

బ్రిటన్ మరియు ఫ్రాన్స్ దేశాలు పోలాండుకు ఇచ్చిన నమ్మకమైన వాగ్దానాలను రష్యా సహాయం లేకుండా బలహీనంగా పరిగణించబడ్డాయి. 1939 వేసవి ప్రారంభంలో బ్రిటన్ మరియు ఫ్రాన్స్‌లు రష్యాతో చర్చలు ప్రారంభించాయి. పరస్పర విశ్వాసం లేకపోవడం మరియు జర్మనీతో యుద్ధానికి రష్యా ఇష్టపడకపోవడం వల్ల, చర్చలలో ఎటువంటి పురోగతి లేదు. రష్యన్లు తమ భూభాగాలకు భద్రత మరియు శాంతిని కోరుకున్నారు. ఈ రెండింటిని జర్మనీ దృవీకరించుటకు ముందుకు రావడంతో ఆగష్టు 1939లో క్రెమ్లిన్ (Kremlin) నగరంలో నాజీ–సోవియట్ (దురాక్రమణ రహిత) ఒప్పందం సంతకం చేయబడినది. ఈ ఒప్పందం యొక్క రహస్య నిబంధనలు: తూర్పు ఐరోపాను జర్మనీ, రష్యా యొక్క ప్రభావ ప్రాంతంగా పరిగణించుట మరియు పోలాండ్‌ను విభజించుకొనడం.



నాజీ–సోవియట్ ఒప్పందం

(vi) పోలాండుపై దాడి మరియు యుద్ధ ప్రారంభము:

ఐరోపా మొత్తాన్ని ఆక్రమించు ఉద్దేశం కలిగిన హిట్లర్, మొదట 1939 సెప్టంబర్ 1లో పోలాండ్ తన మిత్ర దేశాలైన బ్రిటన్ మరియు ఫ్రాన్స్‌తో కలిసి తన దేశాన్ని చుట్టుముట్టి ద్వంసం చేయడానికి ప్రణాళిక వేయబడినది అనియూ, పోలాండులో నివసించు జర్మన్ ప్రజలను హింసిస్తారని ఆరోపించి ఆ దేశంపై దాడి చేసారు. రెండు రోజులలో బ్రిటన్ జారీ చేసిన తుది హెచ్చరిక విషయాలు: జర్మనీ దళాలు పోలాండు నుండి వైదొలగకపోతే, బ్రిటన్ మరియు జర్మనీ యుద్ధభూమిలో కలుసు కోవాల్సి ఉంటుంది. బ్రిటన్ జారీచేసిన ఈ హెచ్చరికను హిట్లర్ విస్మరించడంతో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమయ్యెను.



హిట్లర్

యుద్ధం యొక్క వివిధ దశలు (Stages of War)

ఐరోపాలో యుద్ధం:

యుద్ధం ప్రారంభమైన కొన్ని సంవత్సరాలలో జర్మనీ అజేయ శక్తిగా మారియుండినది. రెండే వారాలలో పోలాండును ఓడించినది. మాస్కోలో 1939 సెప్టంబరులో చేసుకోబడిన రెండవ ఒప్పందం ప్రకారం ఆ దేశాన్ని సోవియట్ మరియు జర్మనీ విభజించుకొనిరి. 1940 ఏప్రిల్‌లో జర్మనీ నార్వేను ఆక్రమించింది. దీనితో తన దేశానికి స్వీడన్ నుండి ఇనుపధాతువును (ఇనుప ఖనిజాన్ని) పొందవచ్చునని నిర్ధారించుకొని, బ్రిటన్‌పై దాడి చేయుటకు అనుకూలంగా నావికాదళ స్థావరము, మరియు విమానదళ స్థావరమును హిట్లర్ పొందెను. తమ బ్లైట్జ్‌క్రిగ్ (*blitzkrieg*) అను మెరుపువేగ వైమానిక దాడి మూలంగా 1940 మే 10లో నెదర్‌లాండ్, లక్సెంబర్గ్, బెల్జీయం మరియు ఫ్రాన్స్ దేశాలపై జర్మనీ దాడిచేసింది.

12th_History_Telugu_Medium_Chapter_14.indd 283 20-04-2022 12:23:19

ఆరు వారాలలో అన్ని దేశాలు ఓడించబడి ఐరోపా ఖండము నుండి బ్రిటన్ తొలగించబడినది. సుమారు 1,98,000 బ్రిటిష్ దళాలు, అలాగే 1,40,000 మిత్రరాజ్యాల దళాలు, ముఖ్యంగా ఫ్రెంచ్ దళాలు (1940 మే – జూలై) డంకిర్క్ (Dunkirk) తీరానికి భారీ కాల్పుల మధ్య తరిమికొట్టబడి, అక్కడి నుండి పడవలు మరియు చిన్న నౌకల్లో బయలుదేరవలసి వచ్చింది. ఈ విధంగా డంకిర్క్ నుండి బహిష్కరించబడిన వీరులే దేశాన్ని వదలి వెళ్ళి ఫాసిస్టులకు వ్యతిరేకంగా ఫ్రెంచ్ ప్రభుత్వాన్ని నడుపుచుండిన జనరత్ డి కొలిన్ నేతృత్వంలోని స్వాతంత్ర ఫ్రెంచ్ సైన్యంగా కేంద్రీకృతం అయ్యారు. డంకిర్క్ బహిష్కరణ సంఘటన జరగక వుండినచో, జర్మనీ యొక్క వినాశక కృత్యాలకు గురైన దేశాలను తిరిగి ఐక్యపరచుటకు బ్రిటన్ చేత వీలమ్యేదికాదు.



డంకిర్క్ బహిష్కరణ

హిట్లర్ విజయం గమనించిన ఇటలీ జర్మనీతో కలిసి 1940 జూన్‌లో ఫ్రాన్స్‌పై మరియు సెప్టంబరులో ఈజిప్టుపై దాడి చేసింది. ఈ సమయంలో జపాన్ కూడా కేంద్రక శక్తులతో చేతులు కలిపింది. బ్రిటన్ శాంతి ప్రక్రియను నిర్వహిస్తుందని హిట్లర్ భావించెను. కానీ చాంబర్లీన్ తరువాత ప్రధానిగా వచ్చిన విన్‌స్టన్ చర్చిల్ రాజీకి నిరాకరించారు. లొంగిపోవడానికి బలవంతం చేసే (విధంగా) ప్రయత్నంలో, జర్మనీ వైమానిక దళం ఓడరేవులు, విమానాశ్రయాలు మరియు పారిశ్రామిక పార్కులు వంటి వాటిపై దాడి చేసింది. 1940 సెప్టంబరులో లండన్ మీద బాంబు వేయబడింది. ఈ సంఘటన ఆపరేషన్ బ్లిట్జ్ (operation *Blitz*) అని పిలువబడింది. లండన్ మరియు ఇతర పారిశ్రామిక నగరాలపై 1940 అక్టోబరు నుండి బాంబు దాడి అనునది దినచర్యగా మారినది. కానీ, రాడార్ (RADAR) ఆవిష్కరణతో సుదూర విమానాల ఆగమనాన్ని తెలిసిన రాయల్ ఎయిర్ ఫోర్స్ విమానాలు (స్పిట్ ఫైర్ మరియు హరికేన్స్ వంటివి) జర్మనీ బాంబర్లను తాకి అధిక నష్టమును ఏర్పరచాయి. బ్రిటన్ యుద్ధంలో (1940 జూలై నుండి అక్టోబర్ వరకు వైమానిక దాడులు) హిట్లర్ తన మొదటి ఓటమిని చవిచూసెను. కానీ, జర్మనీ యొక్క U-నౌకలు (జర్మనీ జలంతర్గాములు) అట్లాంటిక్ సముద్రంలో జరిపిన దాడులు బ్రిటన్ వ్యాపారమును అధికంగా బాధించినది.



జర్మన్ యూ-నౌక

1940 నవంబరులో రష్యాపై దాడి చేయాలన్న జర్మనీ నిర్ణయం బాల్కన్ (ఏప్రిల్) ప్రాంతంలో యుగోస్లేవియా మరియు గ్రీస్ దేశములకు వ్యతిరేకంగా చేయబడిన ప్రచారము వలన వాయిదావేయబడినది. సోవియట్ యూనియన్ పై దాడి జూన్ 22, 1941లో ప్రారంభమైనది. పలు వరుస విజయాల తరువాత, జర్మన్ దళాలు లెనిన్‌గ్రాడ్ మరియు మాస్కోను సమీపించెను. 1941 లో హిట్లర్ సామ్రాజ్య విస్తరణ ఐరోపాలో గరిష్ట స్థాయికి చేరుకుంది.

జర్మన్ పాలన విస్తరించిన అన్ని ప్రాంతములు అణచివేత, అమానవీయత మరియు దోపిడికి గురయ్యాయి. ఫ్రాన్సు నుండి రష్యా వరకు ఏడు మిలియన్లకు పైగా ఐరోపియన్లు బానిసలుగా మార్చబడి జర్మనీకు తీసుకువెళ్ళారు. జర్మనీ యొక్క యుద్ధ వ్యయాలలో మూడింట ఒక వంతు ఆక్రమిత ఐరోపా ప్రాంతముల నుండి వసూలుచేయబడినది.

12th_History_Telugu_Medium_Chapter_14.indd 284 20-04-2022 12:23:19

నాజీ మతతత్వ హింసను యూదులు, కమ్యూనిస్టులు మరియు సంచార జాతుల వారిపై చూపబడింది. యూదులను నిర్భంద శిబిరాలలో (concentration camps) నిర్భందించబడిరి. సుమారు అరవై లక్షల మందిని ప్రభుత్వ – ప్రాయోజిత మారణహోమం కొరకు వృత్తిపరమైన హత్య వ్యూహం (హోలోకాస్ట్ (Holocaust) నకు లోబరచి చంపిరి.

ఆసియా మరియు ఫసిఫిక్‌లో జరిగిన యుద్ధము: (The War in Asia and the Pacific)

సోవియట్ యూనియన్‌లో జర్మనీ పొందిన విజయాలు జపాన్ నాయకులను ఆగ్నేయ ఆసియా మరియు పసిఫిక్ ప్రాంతములపై దాడి చేయుటకు ప్రేరేపించాయి. 1941 నవంబరులో అమెరికా సంయుక్త రాష్ట్రములపై దాడి చేయుటకు నిర్ధారించబడినది. డిసంబర్ 7న జపాన్ వైమానిక దళాలు హవాయ్ దీవులలో వున్న అమెరికన్ నౌకాదళమునకు చెందిన "ఫెర్ల్ నౌకాశ్రయము" (Pearl Harbour)పై బాంబు దాడులు చేసి అధిక నష్టాన్ని ఏర్పరచినది. దీని తర్వాత జపాన్ ఆంగ్లేయ వలస రాజ్యములైన బర్మా, మలయ, సింగపూర్ (చాలా అవమానకరంగా ఈ ప్రాంతపు ప్రజలను జపానుల దయకు వదలి ఆంగ్లేయులు తప్పించుకొని పారిపోయిరి) మరియు డచ్చు ఈస్ట్ ఇండిస్ ప్రాంతాలను ఆక్రమించిరి.

ఫెర్ల్ హార్బర్ సంఘటన మరియు దాని వైఫల్యం: (Pearl Harbour Incident and its Fallout)



జపాన్ ఫెర్ల్ నౌకాశ్రయంపై జరిపిన దాడి అమెరికన్ ప్రజల మనోభావము బాధింపబడుటకు బదులుగా, జపాన్‌పై ప్రతీకార చర్య తీసుకొనుటకు ప్రేరేపించింది. అప్పటి వరకు సాధారణంగా యుద్ధంలో జోక్యం చేసుకొనని అమెరికా జపాన్‌పై యుద్ధం ప్రకటించి పూర్తి ప్రపంచ యుద్ధానికి దారితీసింది. బ్రిటన్ మరియు చైనా అమెరికాతో చేతులు కలిపాయి. ఇటలీ, జపాన్ మరియు జర్మనీ ఐక్యమైన సందర్భంలో అమెరికా అధ్యక్షుడైన రూజ్‌వెల్ట్ కౌలుకు ఇచ్చు పద్ధతి (Lend-Lease system) ద్వారా ఫాసిస్ట్ వ్యతిరేక దేశాలకు సహాయం చేస్తానని హామి ఇచ్చారు. అమెరికా సంయుక్త రాష్ట్రములు ప్రత్యక్షంగా పాల్గొనుట ద్వారా, మిత్ర రాజ్యాలు కలిసి తెచ్చిన దానికంటే ఎక్కువ ఓడలు, వాహనాలు మరియు విమానాలు వచ్చి చేరడంతో వాటి సామర్థ్యం పెరిగింది. 1942 ఆగష్టులో మెక్ ఆర్థర్ (MacArthur) నాయకత్వంలోని అమెరికా దళాలు పసిఫిక్ ప్రాంతములో యుద్ధ కార్యలాపాలను జరిపాయి. జపాన్ నౌకాదళ అడ్మిరల్ "యమమోటో" చే ప్రణాళిక చేయబడిన నౌకాయుద్ధం విఫలమైనది.



ఫెరల్ నౌకాశ్రయముపై దాడి

అమెరికా సంయుక్త రాష్ట్రముల నౌకాదళము మిడెవే నౌకా యుద్ధంలో (1942 జూన్ 4 – 7) జపాన్ నౌకాదళాన్ని ఓడించింది. మిత్ర పక్ష దేశాలకు యుద్ధం తమకు అనుకూలంగా మారుచున్నది అను ఆలోచనను కల్గించినది. సాలమన్ దీవులలో (Solomon Islands) జరిగిన గ్వాడల్ కెనాల్ యుద్ధంలో సైన్యం మరియు నౌకాదళం కలిసి అనేక నెలలు (1942 ఆగష్టు 7 నుండి 1943 ఫిబ్రవరి 9 వరకు) దాడిని జరిపాయి. ఈ యుద్ధం కూడా జపానీయులకు గొప్ప ఓటమిని అందెంచింది. దీని తర్వాత అమెరికా ఐక్యదేశాల సైన్యము ఫిలిపైన్స్ ప్రాంతాలను తిరిగి ఆక్రమించడంతోపాటు జపానీయులు తాము ఆక్రమించిన భూభాగాల నుండి క్రమక్రమంగా తొలగించబడిరి. 1944లో బ్రిటిష్ మరియు భారత్ సైన్యం సంయుక్తంగా భారతదేశం యొక్క ఈశాన్య భాగంలో ప్రవేశించడానికి జపాన్ చేసిన ప్రయత్నాలను అడ్డుకొన్నవి. దాని తర్వాత

12th_History_Telugu_Medium_Chapter_14.indd 285 20-04-2022 12:23:19

చైనాతో కలిసి జపాన్‌ను బర్మా, మలయా మరియు సింగపూర్‌ల నుండి తరిమికొట్టి తమ ఆధీనములోనికి తీసుకొన్నాయి.

స్టాలిన్ గ్రాడ్ యుద్ధము, 1942 (The Battle of Stalingrad, 1942)

జర్మనీ యొక్క మెరుపు దాడి యుద్ధ తంత్రం ప్రారంభంలో సోవియట్ రష్యాలో విజయవంతమైనది. కానీ, జర్మనీ దళాలు మాస్కో వరకు వెళ్ళలేకపోయాయి. అది ప్రపంచ చరిత్రలో అధిక రక్తపాతాన్ని చిందించిన యుద్ధాన్ని స్టాలిన్‌గ్రాడ్ ఎదుర్కొన్నది. ఆయుధములు మరియు ట్రాక్టర్లను అధిక సంఖ్యలో ఉత్పత్తి చేస్తున్న అతిపెద్ద పారిశ్రామిక నగరమైన స్టాలిన్‌గ్రాడ్ విజయవంతంగా తమ వశం చేసుకోవచ్చని హిట్లర్ భావించెను. ఇంకా చమురు అధికంగా వున్న "కాకసస్" (Caucasus) ప్రాంతముపై కూడ అతని కన్నుపడింది. అన్నిటికంటే మించి ప్రఖ్యాత సోవియట్ నాయకుడైన జోసఫ్ స్టాలిన్ పేరు మీద ఉన్న ఈ నగరాన్ని ఆక్రమించుట తన గౌరవాన్ని పెంచుతుందని హిట్లర్ బావించెను. కానీ, జర్మనీ సైన్యముచే చాలా కాలం స్టాలిన్ గ్రాడ్‌ను తమ ఆధీనంలో వుంచుకొనటానికి వీలుకాదని స్పష్టంగా తెలిసినా కూడ, హిట్లర్ వెనక్కి తగ్గలేదు. యుద్ధ తంత్రలో భాగంగా చేపట్టే వెనుకకు తగ్గుట అనే ఆలోచన కూడా నాజీల ప్రతిష్టను దెబ్బతీస్తుందని ఆయన భయపడెను. కాబట్టి జాతీయవాద ఆలోచనలతో ఉద్వేగం పొంది నిర్విరామంగా దాడిచేస్తున్న రష్యన్ దళాలకు ధీటుగా కఠిన చలి, ఆకలి మరియు మరణానికి తమ సైన్యాన్ని హిట్లర్ తీర్చదిద్దెను. సోవియట్ దేశము (1942లో) వేసవికాలంలో చేసిన ప్రతీకార దాడి యుద్ధ పరిస్థితిని దాని వైపు మరల్చినది. సైనిక చరిత్రకారులు చాలా మంది యుద్ధక్రమాన్ని స్టాలిన్‌గ్రాడ్ యుద్ధమే మార్చినది అని వ్రాసిరి.

రష్యన్ యొక్క ఎర్ర సైన్యం నిర్వహించిన "గొప్ప దేశాభిమాన యుద్ధంలో" పొందిన విజయం దాని మార్గాన్ని బెర్లిన్ వైపు మరల్చినది. మిత్ర దేశాలైన బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికాతో కలిసి సోవియట్



స్టాలిన్‌గ్రాడ్ యుద్ధము

యూనియన్ జర్మనీని ఓడించటం వలన ఐరోపాలో రెండవ ప్రపంచ యుద్ధము ముగిసినది. ఒక గణాంకం ప్రకారం యుద్ధంలో 2 కోట్ల రష్యన్‌లు ప్రాణాలు కోల్పోయిరి. (వారిలో 1 కోటి 30 లక్షల మంది సైనికులు, 70 లక్షల మంది సాధారణ పౌరులు).

ముస్సోలిని పతనం (Fall of Mussolini)

1942 చివరిలో ఉత్తర ఆఫ్రికాలోని ఎల్ అలమైన్‌లో జర్మని వెనుకబడుటయే మిత్ర దేశాలకు నమ్మకమును కలిగించిన మొదటి సంఘటన. ఎర్విన్ రోమల్ (Erwin Rommel) నాయకత్వంలో జర్మన్ – ఇటలీ ఐక్య దళాలు బ్రిటిష్ దళాలను ఎదిరించి ఉత్తర ఆఫ్రికాలోని ఎడారి ప్రాంతంలో జరిపిన ఎల్ అలమైన్ యుద్ధంలో జర్మని 1943 మేలో లొంగిపోయింది. తరువాత మిత్ర దేశాల సైన్యం సిసిలిపై దాడిచేసిరి. ముస్సోలినికి 1922లో అధికారాన్ని అప్పగించిన రాజైన (చక్రవర్తి) మూడవ విక్టర్ ఇమ్మాన్యువేల్ మళ్ళీ అధికారాన్ని చేపట్టుటతో పాటు, అతనితోపాటు జనరల్ బడోగ్లియో కూడా పదవిని చేపట్టి శాంతిని ఏర్పరచుటకు నడవడికను చేపట్టిరి. ముస్సోలిని గృహనిర్బంధములో ఉంచబడెను. 1943 సెప్టెంబర్ 3లో జనరల్ బడోగ్లియో ప్రభుత్వం సిసిలిలో అధికారపూర్వముగా లొంగిపోవటానికి సంతకం చేసెను.

1943లో మిత్రదేశాలు రెండు ముఖ్యమైన సమావేశాలను జరిపినవి. జనవరి నెలలో చర్చిల్ మరియు రూజ్‌వెల్ట్ కాసాబ్లాంకాలో కలిసి చర్చించారు. దాదాపు నాలుగు సంవత్సరాలుగా

12th_History_Telugu_Medium_Chapter_14.indd 286 20-04-2022 12:23:19

(1940–1944) జర్మనీ యొక్క మాగాణంగా మారిపోయిన ఫ్రాన్స్‌పై దాడి చేయాలన్న నిర్ణయాన్ని ఒక సంవత్సరానికి వాయిదా వేశారు. (ఫ్రాన్స్‌ను ఆక్రమించిన జర్మనీ వద్ద 60 సైనిక విభాగ దళాలు వుండినవి). రెండవ సమావేశం పర్షియాలోని డెహ్రాన్ నగరంలో జరిగినపుడు దానిలో స్టాలిన్ కూడా పాల్గొనెను. అక్కడ చేసిన ప్రణాళిక ప్రకారం ఫ్రాన్స్‌పై ఆంగ్లో – అమెరికన్ ఐక్య దళాలు 1944 జూన్ 6లో దాడి చేయాలని నిర్ణయించారు. మిత్ర దేశాల సైనిక దళాలకు అమెరికన్ జనరల్ ఐసన్‌హోవర్ (Eisenhower) ముఖ్య కమాండర్‌గా నియమించబడ్డారు.

ఆంగ్లో – అమెరికన్ దళాల దాడి మరియు డ్రెస్‌డన్ పై బాంబు దాడి (Invasion of Anglo–American Forces and Bombing of Dresden)

ఐసన్‌హోవర్ నాయకత్వములోని మిత్రదేశాల సైన్యాలు ఫ్రాన్స్‌లోని నార్మాండీపై దాడిచేశాయి. ఆ ప్రాంతమును ఆక్రమించిన జర్మన్ దళాలు పూర్తిగా తొలగింపబడి, 1944 ఆగష్టు 25లో పారిస్ విముక్తి పొందినది. సెప్టెంబర్ నెల ప్రారంభంలో మిత్ర దేశాలు ఫ్రాన్స్ మొత్తాన్ని నియంత్రణకు తీసుకొనుటతో పాటు బెల్జియంను కూడా ఆక్రమించినవి. మిత్రదేశాల బాంబు దాడి (1945 ఫిబ్రవరి 13–15) జర్మని యొక్క డ్రెస్‌డన్ నగరాన్ని పూర్తిగా నాశనం చేసినది. ఈ కాలపు దాడులను జర్మనిపై జరిగిన "టెర్రర్ బాంబుగా" గుర్తించబడినది. ఈ సమయంలో 6,00,000 జర్మన్ పౌరులు చంపబడిరి. క్రమక్రమంగా జర్మనీ దళాలు వెనక్కి నెట్టబడ్డాయి. కానీ, వారి వ్యతిరేకత కొనసాగడంతో యుద్ధం మరో సంవత్సరంపాటు కొనసాగింది.

1945లో జర్మనిపై చివరి దాడి మధ్య జర్మనీ అంతటా పాశ్చాత్య మరియు సోవియట్ దళాలను ముఖాముఖిగా తీసుకువచ్చింది. మధ్య బెర్లిన్‌లో హిట్లర్ దాగియుండిన బంకర్‌ను 1945 ఏప్రిల్ 30లో సోవియట్ దళాలు దరిచేరాయి. హిట్లర్ ఆత్మహత్య చేసుకొనెను. బెర్లిన్‌ను మే 2న సోవియట్ స్వాధీనం చేసుకుంది. సోవియట్ దళాలు అప్పటికే తూర్పు ఐరోపా మరియు పోలాండ్‌ను తమ నియంత్రణకు తీసుకొనిరి.

అణుబాంబుల దాడి మరియు రెండవ ప్రపంచ యుద్ధ ముగింపు (Dropping of Atomic Bombs and the End of World War II)



జపానుపై అణుబాంబు దాడి

జర్మనీ ఓడిపోయినప్పటికీ, జపాన్ సైనిక అధికారులు లొంగిపోవుటకు నిరాకరించిరి. చివరికి అమెరికా 1945 ఆగష్టు 6లో హిరోషిమా నగరంపై అణుబాంబు వేసినది. మూడురోజుల తరువాత (ఆగష్టు 9లో) నాగసాకి నగరంపై మరో అణుబాంబు వేసినది. అణుబాంబు తయారుచేయు పోటీలో అమెరికా సంయుక్త రాష్ట్రము జర్మనీని అధిగమించినది. జపాన్ వెంటనే లొంగిపోవటంతో రెండవ ప్రపంచ యుద్ధము ముగిసింది. సుమారు 60,000 నుండి 80,000 వరకు ప్రజలు బాంబు పడిన హిరోషిమా నగరంలో మరణించినట్లు అంచనా. అణుబాంబు ఏర్పరచిన ప్రమాదకరమైన రేడియేషన్ వల్ల సంవత్సరం ముగింపులోపు ఇంకను 1,40,000 మంది ప్రజలు మరణించినట్లు తెలియుచున్నది. ప్రమాదకరమైన రేడియేషన్ వల్ల క్యాన్సర్ (రక్తపు క్యాన్సర్) మరియు ఇతర వ్యాధులతో తరువాతి దశాబ్దలలో మరణాల సంఖ్య 2,00,000 దాటింది.

యుద్ధ కారణాలను వివరించు చరిత్రకారులు అనేక కారణాలను తెలుపుటలో భిన్నంగా వున్నారు.

12th_History_Telugu_Medium_Chapter_14.indd 287 20-04-2022 12:23:19

మొరటుగా మరియు ప్రతీకారం తీర్చుకొనే విధంగాను వర్సైల్స్ ఒడంబడికను వివరించిరి. అలాంటివారు జర్మని ఆ ఒప్పంద నిబంధనలను మార్చుటకు ప్రయత్నించడాన్ని సమర్థించు విధంగా ఆ దేశము వైపు గల న్యాయమును ఎత్తి చూపుతున్నారు. మరికొందరు ఫ్రాన్స్ మరియు బ్రిటన్ పాటించిన సమరస విధానాన్ని విమర్శించారు. మరికొందరు బ్రిటన్ మరియు ఫ్రాన్స్ సోవియట్ యూనియన్‌తో ఒప్పందం కుదుర్చుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఈ దేశాలు సోవియట్ యూనియన్‌ను విశ్వసించక 1934 నుండి సామూహిక భద్రత కోసం చేసిన ప్రతిపాదనలకు స్పందించలేదు. అయినను పలు చరిత్రకారులు జర్మనీ మరియు హిట్లర్‌లనే యుద్ధం ఏర్పడుటకు కారణంగా భావించుచున్నారు. సామ్రాజ్య విస్తరణ ధోరణి మరియు మతతత్వ (ఆర్యన్) స్వచ్ఛత యొక్క భావజాలంపై ఆధారపడిన, నిజాయితీ, క్రూరమైన సామ్రాజ్య విస్తరణ విధానమును కలిగిన జాతీయవాదం ఆరు సంవత్సరాల ప్రపంచ వినాశనాన్ని సృష్టించిన యుద్ధమునకు దారితీసినదని వారు భావించిరి. "రెండవ ప్రపంచ యుద్ధం హిట్లర్ యుద్ధంగా అతడే ప్రణాళిక చేసి, ప్రారంభించి చివరికి ఓడిపోయాడు కూడా".

శాంతిని నెలకొల్పుట (Peace Making)

రిపబ్లికన్ నాయకుడు రూజ్‌వెల్ట్ మరియు ప్రధానమంత్రి చర్చిల్ సంయుక్తంగా విడుదల చేసిన అట్లాంటిక్ శాసనమే శాంతి ప్రక్రియకు వేదికగా నిలిచింది. దీని ప్రధాన అంశాలు క్రింది ఇవ్వబడినవి.

1. ప్రజల అనుమతి లేకుండా ప్రాంతీయ సరిహద్దులను మార్చుటకు వీలుకాదు.
2. ప్రజలు ప్రభుత్వమును ఎన్నుకొనే పూర్తి హక్కు కలిగి ఉందురు.
3. అన్ని దేశాలతో వ్యాపార సంబంధాలను ఏర్పరచుకొనుటకు, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో లభ్యమగు ముడిసరకులను పొందుటకు సమానత్వం ఏర్పరచుట.
4. స్వేచ్ఛగా సముద్రాలను దాటి వెళ్ళుటకు ఎటువంటి అడ్డంకులు లేకుండుటను నిర్ధారించుట.
5. ఆక్రమణ భయాన్ని ఏర్పరచు దేశాలను నిరాయుధీకరణకు గురిచేయుట.



చర్చిల్, ట్రూమెన్ మరియు స్టాలిన్

ఇది కాకుండా వేరే ఎలాంటి ఇతర శాంతి సమావేశాలు నిర్వహించబడలేదు. పోట్స్‌డామ్ (Potsdam) సమావేశంలో బ్రిటన్, సోవియట్ యూనియన్ మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించిన చర్చిల్, స్టాలిన్, ట్రూమెన్ వంటివారు కలిసి 5 గొప్ప శక్తుల (3 గొప్ప శక్తులతో చైనా మరియు ఫ్రాన్స్‌ను కలిపి) – విదేశాంగ మంత్రుల బృందాన్ని ఏర్పరచి, శాంతిని ఏర్పరచుటకు అవసరమైన తొలి చర్యలు చేపట్టుటకు ఒప్పుకోబడినది. ఈ బృందమే ఐరోపాలో శాంతి ఏర్పరచుటకు అంగీకరించబడిన ముఖ్యమైన సంస్థగా పరిగణించబడినది. ఇటలీ మరియు జర్మనితో ఒప్పందం కుదుర్చుకొనుటకు మునుపే ఇటలీ, హంగేరి, బెల్జియం మరియు రుమేనియాలతో శాంతి ఒప్పందాలు ఏర్పరచబడినవి. బ్రిటన్, అమెరికా సంయుక్త రాష్ట్రము, సోవియట్ యూనియన్ మరియు ఫ్రాన్స్ వంటివి ఇటలీతో కుదుర్చుకోవలసిన ఒప్పంద నిబంధనలను ఏర్పరచుట మరియు అదేవిధంగా గొప్ప మూడు దేశాలు కలిసి మూడు బాల్కన్ ప్రాంతములకు ఒప్పందాలను ఏర్పరచుట, బ్రిటన్, సోవియట్ యూనియన్ మరియు ఫిన్‌లాండ్‌లకు ఒప్పందాలను ఏర్పరచుట అని నిర్ధారించబడినది. దీని తర్వాత ఏర్పరచబడిన ఒప్పందాలు అన్నియు ఒక ఉమ్మడి సంస్థ ముందు వుంచవలసిందిగా తీర్మానించిరి.

12th_History_Telugu_Medium_Chapter_14.indd 288 20-04-2022 12:23:19

శాంతి సమావేశం, 1946
(Peace Conference, 1946)

పారిస్ నగరంలోని లక్సెంబర్గ్ ప్యాలస్‌లో 1946 జూలై 26 నుండి అక్టోబర్ 15 వరకు 21 దేశాలకు చెందిన 1500 ప్రతినిధులు పాల్గొనిన శాంతి సమావేశం జరిగినది. దీర్ఘ సంప్రదింపుల తరువాత చేసిన సిఫార్సులను విదేశాంగ మంత్రుల సమీక్షానంతరం చిన్న మార్పులు చేసి ఆమోదించినది.

ఇటలీ శాంతి ఒప్పందం: ట్రిస్టి గురించిన వివాదం కొన్నేళ్ళుగా కొనసాగినది. ఇటలీ ట్రిస్టిని కోరుకున్నది. సోవియట్ యూనియన్ దానిని యుగోస్లేవియా దేశానికి అప్పగించుటకు వాగ్దానం చేసింది. చివరకు 1954 లో ట్రిస్టిని A మరియు B అను మండలములుగా విభజించిరి. B మండలమును ఇటలీకి, A మండలమును యుగోస్లేవియాకి విభజించి పంచిపెట్టినది. ఇటలీ చెల్లించ వలసిన నష్ట పరిహారాన్ని $26,00,00,000 గా (డాలర్లు) నిర్ణయించారు. దీనిలో ఎక్కువ భాగం గ్రీస్ మరియు యుగోస్లేవియాకు చేరింది.

రష్యా పొందిన నష్టపరిహారం: హంగేరి, బెల్జియం మరియు ఫిన్లాండు వంటి దేశాలు రష్యాకు $10,00,00,000 ఇవ్వవలసివచ్చెను. బల్గేరియా యుగోస్లేవియాకు $2,50,00,000 మరియు గ్రీస్‌కు $40,00,000 ఇవ్వడానికి నిర్ధారించబడినది. రుమేనియా తాను 1919లో తీసుకున్న బెసరేబియా మరియు తరువాత ఆక్రమించిన బుకోవినాను రష్యాకు మళ్ళీ అప్పగించుటకు ఒప్పుకొనెను. బెల్జియం ఒప్పందాలు డాన్యూబ్ మీదుగా ఉచితంగా ప్రయాణానికి మార్గం సుగమం చేసినది. కానీ, దానిని రష్యా అడ్డుకొన్నది. ఒప్పందాలు 1947 సెప్టెంబరు 15 నుండి అమల్లోకి వచ్చాయి. కానీ, దాని నిబంధనలను విచ్ఛిన్నం చేయడం లేదా విస్మరించడం చేశారు.

ఆస్ట్రియా: ఆస్ట్రియా యొక్క దక్షిణ కారింథియా ప్రాంతంలోని ఒక భాగాన్ని యుగోస్లేవియా హక్కు కోరినందున వివాదం చెలరేగింది. యుగోస్లేవియా కూడా $15,00,00,000 పరిహారాన్ని కోరింది. జర్మని యొక్క ఆస్తుల మదింపుపై చర్చలు కొనసాగింది. దానిని మదింపు చేయుటకు నియమించబడిన కమిషన్ 85 సార్లు కలిసి గణించిన కూడా ఆ పనిని చేయుటలో విఫలమైనది. రష్యాకు ఇవ్వవలసిన పరిహారం కొరకు ఆస్ట్రియా యొక్క చమురు వనరులు మరియు నౌకా రవాణా వసతులను ఉపయోగించుకొనటానికి, అలాగే ఆరు సంవత్సరాల లోపు నిర్ణయించిన మొత్తం $15,00,00,000 అంచలంచెలుగా చెల్లించునంత వరకు దానికి సమానమైన జర్మనీ యొక్క ఆస్తులను ఆ దేశం ఉపయోగించుకొనుటకు హక్కు ఇవ్వబడినది. ఆస్ట్రియా ఒక స్వతంత్ర, సార్వభౌమ, ప్రజాస్వామ్య దేశంగా మార్చబడి, 1938లో జర్మనితో బలవంతంగా చేర్చుకోవడానికి ముందు వుండిన అదే సరిహద్దులతో పునర్నిర్మించబడినది. ఆస్ట్రియా జర్మనీతో రాజకీయ లేదా ఆర్థిక సంబంధాలను ఉంచుకోదని అంగీకరించింది.

జర్మనీ : బెర్లిన్‌కు సమీపంలో వున్న పోట్స్‌డామ్ నందు జరిగిన సమావేశంలో ప్రకటించబడిన నిభంధనలు: 1. తూర్పు పర్షియాను రెండు భాగాలుగా విభజించడం: ఉత్తర భాగమును సోవియట్ యూనియన్‌తో, దక్షిణ భాగమును పోలాండులో చేర్చడం. 2. గతంలో స్వతంత్ర నగరంగా వుండిన డాన్జిగ్ నగరమును పోలాండు పొందినది. జర్మని యొక్క సైనిక దళాలు మొత్తము రద్దు చేయబడినది. దానిని నాలుగు పారిశ్రామిక మండలాలుగా విభజించి ఒక్కొక్కటిని సోవియట్ యూనియన్, బ్రిటన్, అమెరికా సంయుక్త రాష్ట్రము మరియు ఫ్రాన్స్ దేశాల నియంత్రణకు తీసుకొనుటకు నిర్ణయించబడినది. ఈ విధంగా యుద్ధానికి ముందుగా వున్న జర్మనీ యొక్క అధిక భాగాలను రష్యా మరియు పోలాండు మధ్య విభజించబడ్డాయి. రష్యా మండలం యొక్క గుండె వలె బెర్లిన్ ఉన్నప్పటికీ, దేశపు మిగిలిన భాగాలను నాలుగు ఆక్రమణ ప్రాంతాలుగా విభజించారు. జర్మన్ డెమోక్రటిక్ రిపబ్లిక్, 1949 ఏప్రిల్‌లో సోవియట్ యూనియన్‌లో చేరుటకు ప్రకటింపబడింది. నాటో (NATO) జర్మనీ యొక్క ఫెడరల్ రిపబ్లిక్‌ను

12th_History_Telugu_Medium_Chapter_14.indd 289 20-04-2022 12:23:19

అంగీకరించుటకు ముందుకొచ్చినది. సెప్టెంబరు నెలలో క్రొత్తగా ఎన్నుకోబడిన పార్లమెంటు జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ పాలనలో అమలులోనికి వచ్చెను.

పోలాండు (Poland)

పోలాండు పశ్చిమాన 200 మైళ్ళు అనగా వేసి సుమారు 69,000 చదుర మైళ్ళు వరకు సోవియట్ యూనియన్ చేతిలో కోల్పోయింది. పశ్చిమ దిశలో కోల్పోయిన దాని కంటే కొంచెం తక్కువ ప్రాంతాలను జర్మనీ నుండి పొందినది. పోలాండు తన తూర్పు మాగాణాలను రష్యాకు అప్పగించి, సోవియట్ రక్షిత పోలాండు ప్రభుత్వం, భిన్న ధ్రువాల ప్రజాస్వామ్య నాయకులను ఐక్యపరచుట ద్వారా పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించారు.

జపాన్ (Japan)

జపాన్ సామ్రాజ్యం యొక్క భవిష్యత్తును నిర్ణయించే ప్రయత్నంలో అధ్యక్షుడు రూజ్‌వెల్ట్, ప్రధానమంత్రి చర్చిల్ మరియు జాతీయవాద చైనాకు చెందిన జనరల్ ఇసిమో చియాంగ్-కై-షేక్ నవంబరు 1943 లో కైరో నందు సమావేశమయ్యారు. కొరియా మినహా, చైనా నుండి స్వాధీనం చేయికున్న భూభాగాలను చైనాకు అప్పగించుటకు జపాన్ అంగీకరించింది. కొరియాను విముక్తి చేసి స్వతంత్ర దేశంగా ప్రకటించింది. జపాన్ 1931 నుండి ఆక్రమించిన అన్ని భూభాగాలను మాత్రమే కాకుండా, ఫార్మోసా (తైవాన్) మరియు ఫసిఫిక్ మహాసముద్రంలో దశాబ్దాల క్రితం ఆక్రమించిన ద్వీపాలను కూడా అప్పగించాలని నిర్ణయించినది.



చర్చిల్ - రూజ్‌వెల్ట్ - స్టాలిన్

క్రిమియాలోని యాల్టాలో జరిగిన సమావేశానికి (ఫిబ్రవరి 1945) తర్వాత, ముగ్గురు గొప్ప నాయకులు రూజ్‌వెల్ట్, చర్చిల్ మరియు స్టాలిన్ జర్మనీని బేషరతుగా లొంగిపోవడానికి ప్రణాళికను ప్రకటించడంతోపాటు, యుద్ధానంతరం జర్మనీ మరియు దాని మిత్రదేశాలపై నియంత్రణను ఏర్పాటు చేయుట, ఐక్యరాజ్య సమితిని ఏర్పాటుచేసి శాంతిని కాపాడుట, ఆర్థిక సంస్థను ఏర్పాటుచేయుట, మొదలగు అంశాలు సమిష్టిగా బ్రెటన్ వుడ్స్ వ్యవస్థ అని పిలువబడినది. ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి (International Monetary Fund), వర్తక మరియు సుంకాలపై సాధారణ ఒప్పందం (General Agreement on Trade and Tariffs) వంటివాటిని ప్రారంభించి, వాటి మూలంగా యుద్ధంలో ఆర్థికంగా వినాశానికి గురైన దేశాలకు పునరావాసం కల్పించడానికి, సహాయపడటానికి వీటిని ఉపయోగించుట గురించి వారు స్పష్టం చేశారు. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత జరిగిన విధంగా కాకుండా ఇప్పుడు రూజ్‌వెల్ట్ ఐక్యరాజ్య సమితిని ప్రపంచ శాంతి సంస్థ సభ్యదేశముగా ఉండుటకు నిర్బంధించాలని తీర్మానించబడినది.

రెండవ ప్రపంచ యుద్ధ ఫలితములు: (Results of the Second World War)

రెండవ ప్రపంచ యుద్ధం ఊహించని పలు బాధలకు గురిచేసినది. సుమారు 6 కోట్ల మంది మరణించడంతోపాటు, ప్రధాన నగరాలైన వార్సా, కీవ్, టోక్యో మరియు బెర్లిన్ వంటివి నేలమట్టమయ్యాయి. ఐరోపాలోని అనేక ఓడరేవులు నాశనమయ్యాయి. ఆసియాలో కూడా ఓడరేవులు నాశనమయ్యాయి. వంతెనలు ధ్వంసమయ్యాయి, రైలు మార్గాలు, యంత్రాలు, రైలు పెట్టెలు కూడా నాశనమయ్యాయి. లక్షల మంది ప్రజలు తమ ఇళ్ళు కోల్పోయారు. గొప్ప శక్తిగా వుండిన జర్మని నాశనమైనది. ఐరోపా తన అంతస్థు మరియు గౌరవాన్ని కోల్పోయింది. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. అమెరికా సంయుక్త రాష్ట్రము మరియు సోవియట్ యూనియన్ అనబడు రెండు

12th_History_Telugu_Medium_Chapter_14.indd 290 20-04-2022 12:23:19

గొప్ప శక్తులకు మధ్య ఏర్పడిన సిద్ధాంతక విభజన యుద్ధానంతర సహకారంపై ఏ విధంగా ప్రభావం చూపిందో తదుపరి పాఠంలో చూద్దాం.

బ్రిటన్ యొక్క ప్రతిష్ఠ పెరుగుతున్నట్లు అనిపించినప్పటికీ, దాని వనరులు క్షీణించి ఆ సామ్రాజ్యపు సరిహద్దులు తగ్గినందున అది ప్రపంచ శక్తిగా తన హోదాను కోల్పోయింది. ఐరోపాలోని అనేక దేశాలలో కొనసాగిన రాచరికానికి ఇది ముగింపు పలికింది. రుమేనియా, యుగోస్లేవియా, బల్గేరియా మరియు ఇటలీలో రాచరికాలు రద్దుచేయబడ్డాయి. బ్రిటన్ మినహా, డెన్మార్క్, నార్వే, స్వీడన్, హాలాండ్ మరియు బెల్జియం వంటి దేశాలలో రాచరికం కొనసాగినా, అదిరాజ్యాంగానికి లోబడి ఉండునట్లు చేయబడింది.

ప్రపంచ శాంతికి ముప్పు కలిగించే ఫాసిస్ట్ భావాజాలాన్ని పడగొట్టుటకు ప్రపంచ దేశాలన్నీ ఐక్యమయ్యాయి. మిత్ర దేశాల విజయం తర్వాత, యుద్ధానికి సామాన్యప్రజల మద్దతు కూడా లభించింది. ఫాసిజానికి వ్యతిరేఖంగా జరిగిన యుద్ధం అట్టడుగు ప్రజలు అధికారంలో పాలుపంచుకొనుటకు దారితీసింది. యుద్ధకాలంలో చాలా మంది ఎదుర్కొన్న విషాదాలు మరియు త్యాగాలు ప్రజాస్వామ్యం మీద విశ్వాసాన్ని బలోపేతం చేశాయి మరియు పౌరులందరికీ ప్రాథమిక అవసరాలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు తెలిసింది. ఉదాహరణంగా 1945 వేసవిలో బ్రిటన్‌లో ఎన్నికైన లేబర్ పార్టీ (welfare state) సంక్షేమ రాజ్యాన్ని సృష్టించే ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ప్రమాదాలు, అనారోగ్యం, వృద్ధాప్యం, నిరుద్యోగం వంటి సమస్యలను ఎదుర్కొంటున్న వారికి సహాయం అందించడమే బ్రిటన్ ప్రభుత్వ బాధ్యతగా పరిగణించబడినది. యుద్ధ సమయంలో మహిళలు ఎదుర్కొన్న సమస్యలు, వారి పాత్రను గౌరవించు విధంగా వారి హక్కులకు వేదిక విస్తరించబడినది. ఫ్రాన్స్ మరియు ఇటలీలలో సుదీర్ఘ నిరీక్షణ తరువాత మహిళలకు ఓటు హక్కు ఇవ్వబడినది.

యుద్ధం యొక్క ప్రధాన ఫలితం వలస దేశాలలో జరిగిన మార్పులే అగును. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకురావడానికి చేసిన పోరాటాలు, స్వాతంత్ర్య సంగ్రామాన్ని తీవ్రతరం చేయడానికి జాతీయవాద శక్తులను ప్రేరేపించాయి. యుద్ధ ప్రారంభకాలంలో జపాన్ ఆగ్నేయాసియాలో పొందిన ఓటమి, అలాగే బ్రిటన్ మరియు ఫ్రాన్స్‌లను జర్మనీ ఓడించటం వంటి సంఘటనలు శ్వేతజాతీయులను మరియు వారి దేశాన్ని ఓడించడం సాధ్యమే అను స్పష్టమైన సంకేతాన్ని పంపింది. పాత సామ్రాజ్యాలు కూడా తమకు సమయం ముగిసిందని గ్రహించాయి. ఉదాహరణమునకు ఇండోనేషియా ద్వీపసమూహంలో ఒక పెద్ద సైన్యాన్ని నిర్వహించడంలోవున్న ఇబ్బందులను డచ్చివారు గ్రహించిరి. ఇండో-చైనాలో, ఫ్రాన్స్ మొదట బ్రిటన్ సహాయముతో, తరువాత అమెరికా సంయుక్త రాష్ట్రాల సహాయంతో స్వతంత్రం పొందిన ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించింది. కానీ, ఫ్రెంచి దళాలు ఓడించబడి 1954లో వారు బహిష్కరించబడ్డారు. 1956లో ఫ్రాన్స్ మరియు బ్రిటన్ సూయజ్ కాలువ సమస్య ద్వారా తమ ప్రపంచ సామ్రాజ్య శక్తిని తిరిగి స్థాపించడానికి ప్రయత్నించినపుడు అది కూడా విఫలమైంది. తరువాత వియాత్నాంపై చేపట్టిన అమెరికా సంయుక్త రాష్ట్రాల యుద్ధం, దానిని సిగ్గుతో తల వంచుకొను విధంగా చేసినది.

14.2 చైనా విప్లవం 1949

చాలా సుదీర్ఘ చరిత్ర కలిగిన చైనా వివిధ చారిత్రక కాలాల్లో ఐరోపా కంటే చాలా అభివృద్ధి చెందిన దేశం. కానీ 1900 నాటికి చైనా అనేక రంగాలలో వెనుకబడివుంది. 1650వ సంవత్సరం నుండి ఆ దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన మంచు రాజవంశం యొక్క నిజాయితీ లేని (అవినీతి) మరియు అసమర్థ పాలన, దాని పతనానికి ముఖ్యమైన కారణం. విద్యాధికులైన మాండరిన్స్ అని పిలువబడే భూస్వాముల వర్గం వారు, ఆ దేశంలో యథాస్థితి కొనసాగి తాము అందుకొంటున్న రాయితీలకు తొందరలేక వుండుటను కోరుకున్నారు.

12th_History_Telugu_Medium_Chapter_14.indd 291 20-04-2022 12:23:19

వ్యవసాయానికి సంబంధించిన అధిక ప్రజలు అధిక అద్దెలు, పన్నులు మరియు భూమి కొరత కారణంగా బాధింపబడిరి. వ్యవసాయ ఉత్పత్తి మందగించినది. సాగుచేయబడు ప్రాంతాలు అధిక జనసాంద్రతతో కూడుకొన్నవి గాను, మరియు అధిక శాతం వ్యవసాయ భూమి ఒక ఎకరానికి తక్కువగానే వుండెను. చైనాలో నేలబొగ్గు మరియు ఇనుప ఖనిజము ఎక్కువ మిగులు ఉన్నప్పటికీ, పారిశ్రామిక అభివృద్ధి మందగతిలో వుండెను.



తైపింగ్ తిరుగుబాటు

రాజకీయ మరియు ఆర్థిక అణచివేత 19వ శతాబ్దంలో అనేక తిరుగుబాట్లకు దారితీసింది. వీటిలో చాలా తీవ్రమైనది తైపింగ్ తిరుగుబాటు (1850–1864). దానిని అణచివేయుటకు ప్రభుత్వమునకు 14 సంవత్సరాలు పట్టిందనే వాస్తవం ప్రభుత్వ బలహీనతను చూపిస్తుంది. పెరుగుచున్న ఐరోపా సంక్షోభం, బ్రిటన్‌తో పాటు ఫ్రెంచి, రష్యా మరియు అమెరికా దేశాల ఒత్తిడి వలన, చైనా విదేశీయులకు తన ఓడరేవులలో వాణిజ్య హక్కులను ఇవ్వవలసి వచ్చింది. బ్రిటిష్‌వారు రెండుసార్లు చైనాతో యుద్ధం చేసిరి. (నల్లమందు యుద్ధాలు (Opium Wars)). ఈ కాలంలో చైనా తైపింగ్ తిరుగుబాటును అణచివేయుటకు తన పూర్తి శక్తిని వినియోగించుచున్నందున, అది విదేశీయులను ఆపలేని పరిస్థితిని ఏర్పరచినది. హాంకాంగ్ నుండి పోర్ట్‌ఆర్థర్ వరకు గల విశాల విస్తీర్ణం ఐరోపా వారి నియంత్రణకు పోయినది. దానిలో షాంఘై (Shanghai) ప్రఖ్యాతిగాంచిన ఓడరేవుగా మారియుండెను.

తైపింగ్ (గొప్ప శాంతి అని అర్థం) తిరుగుబాటు ఒక వ్యవసాయ తిరుగుబాటుగా మాత్రమే ప్రారంభమైనది. కానీ, త్వరలో ఇది హంగ్ హిసియు – సువాన్ అను వ్యవసాయ నేపథ్యం ఉన్న పాఠశాల ఉపాధ్యాయుడి నేతృత్వంలో విప్లవాత్మక ఉద్యమంగా రూపుదిద్దుకొన్నది. అతడు ప్రజలలో సమానత్వం, భూమి సమాన పంపిణీ, పాత సామాజిక భేదాలకు ముగింపు వంటి ఆలోచనలను చేపట్టాడు. 1853లో ఈ ఉద్యమం 2 మిలియన్లకి పైగా సభ్యత్వాన్ని చేర్చుకొని, నాన్కింగ్ (Nanking) ప్రాంతాన్ని విజయవంతంగా తమ కట్టుబాటులో తీసుకొనడంతో పాటు, దేశపు 40% ప్రాంతాలను ప్రత్యేక దేశంగా భావించి ఉద్యమమును నిర్వహించింది. కానీ, తైపింగ్ నాయకత్వం వ్యవసాయ ప్రజల అభ్యున్నతి కోసం ఎటువంటి చర్య తీసుకోలేదు. బ్రిటన్ మరియు ఫ్రాన్స్ సరఫరా చేసిన ఆధునిక ఆయుధాలతో బ్రిటీష్ సైనిక అధికారి మేజర్ గోర్డాన్ నేతృత్వంలోని పునర్నిర్మించిన చైనా సామ్రాజ్యం యొక్క బలగాలు ఈ తిరుగుబాటును అణచివేశాయి. నాన్కింగ్ 1864లో మళ్ళీ సామ్రాజ్యంలో చేర్చబడినది.



మొదటి నల్లమందు యుద్ధం

అబిస్సీనియన్ (నల్లమందు) యుద్ధాలు: చైనాలో మారక ద్రవ్య వ్యసనం వల్ల మానవుల ప్రాణనష్టం మితిమీరినప్పుడు, ఈ అక్రమ నల్లమందు (Opium) వాణిజ్యాన్ని అరికట్టడానికి చైనా ప్రభుత్వం ప్రయత్నించింది. బ్రిటీష్ వారే

12th_History_Telugu_Medium_Chapter_14.indd 292 20-04-2022 12:23:19

చైనాలో నల్లమందు వ్యాపారానికి ప్రాథమిక ఆధారములుగా వుండిరి, మొదటి నల్లమందు యుద్ధం (1842) చివరిలో సంతకం చేయబడిన నాన్కింగ్ ఒప్పందం బ్రిటన్‌కు చైనా తలుపులు తెరచింది. చైనా హాంకాంగ్‌ను విడిచిపెట్టడమే కాక పరిహారంగా కొంత మొత్తాన్ని చెల్లించినది.

మొదటి యుద్ధం కాంటన్ ఓడరేవులో నిలుపబడిన బ్రిటిష్ వారి నమోదుచేయబడిన ఆరో (*Arrow*) అను నౌక యొక్క నావికులను చైనా అధికారులు అక్రమ సరఫరా ఆరోపణతో ఖైదు చేసినందుకుగాను జరిగినది. నౌక చైనీయులకు చెందినది మరియు దానిలో వుండిన నావికులు కూడా చైనీయులే. కానీ, హాంకాంగ్ ప్రభుత్వం ఇచ్చిన అనుమతితో బ్రిటిష్ వారి జెండా ఎగురవేయబడియుండినది. అనుమతించిన కాలము కూడా ముగిసివుండినది. అయినాకూడ ఏదైనా ఒక సందర్భం ఉపయోగించి యుద్ధ వాతావరణం సృష్టించి, దాని మూలంగా అధిక మినహాయింపులు (అవకాశాలు) పొందవచ్చునని ఎదురు చూస్తూవుండిన బ్రిటన్ ఈ సంఘటన ద్వారా తన యుద్ధ నౌకను ఒక దానిని పంపినది. యుద్ధం ప్రారంభమైన కాలంలో తమ దేశానికి చెందిన ఒక మతాధికారి చైనాలో చంపబడ్డారని (ఫిబ్రవరి 1856) కారణం చూపిన ఫ్రాన్స్ కూడా బ్రిటన్‌తో కలిసి దాడి చేసినది. ఈసారి బ్రిటన్ మరియు ఫ్రెంచ్ వారితో కూడిన సైన్యం పెకింగ్ యొక్క వేసవికాల ప్యాలస్‌ను ధ్వంసం చేసింది. చివరికి 1860లో, చైనా, బ్రిటన్ యొక్క శక్తివంతమైన సైనికబలానికి కట్టుబడి బీజింగ్ (Beijing) ఒప్పందమును కుదుర్చుకొనెను. అది చైనా యొక్క ఓడరేవులను వ్యాపారం కొరకు తెరిచింది, యాంగ్జీ వరకు విదేశీ నౌకలు ప్రయాణించడానికి మరియు మతబోధకులు అడ్డంకులు లేకుండా తమ పనులను నిర్వహించుటకు వీలు కల్పించింది. మరీ ముఖ్యంగా ఇది చైనాలో బ్రిటిష్ వారు చట్టపూర్వంగా నల్లమందు వ్యాపారం చేయుటకు అనుకూలంచేసింది.

క్రొత్తగా ఆధునిక యుగానికి ప్రవేశించిన జపాన్ 1894 నుండి తన ఆధిక్య కార్యకలాపాలను ప్రారంభించడం. చైనా యొక్క బలహీనమైన స్థితికి స్పష్టమైన సూచనగా మారినది. ఫార్మోసా జపాన్‌కు చేరుటకు మరియు కొరియా స్వతంత్ర్యం పొందుటకు 1895 లో సంతకముచేయబడిన ఒప్పందమే కారణము. దాని తరువాత వేలాది మంది ఐరోపియ వ్యాపారులు చైనా వాణిజ్యాన్ని దోపిడి చేశారు. క్రైస్తవ మతాధికారులు చైనాలో అడుగుపెట్టి, అంతర్గతంగా వారి విశ్వాసాన్ని వ్యాప్తి చేశారు. ఐరోపావారి కార్యకలాపాలు మరియు స్థానిక పరిపాలనలో వారు చేసిన జోక్యం వారిపై చైనీయులకు ద్వేషం కలిగేలా చేసింది. విదేశీయులపై ద్వేషం ఉచ్చస్థితికి చేరుకున్నప్పుడు, 1900లో వరుసగా రెండు పంట వైఫల్యాలు మరియు పసుపు నది వరదలు వలన ఏర్పడిన నష్టాలు సంభవింపచాయి. దీనితో బాక్సర్ తిరుగుబాటు చెలరేగినది.



బాక్సర్ తిరుగుబాటు

బాక్సర్ తిరుగుబాటు 1901 సెప్టెంబరు 7లో సంతకం చేయబడిన బాక్సర్ నిర్వహణ నియమాలతో (ప్రోటోకాల్) అధికారికంగా ముగింపుకు వచ్చింది. దీని ప్రకారం బీజింగ్ నగరం చుట్టూ వున్న కోటలను అన్నియు ధ్వంసం చేయవలసి వచ్చింది. బాక్సర్లు మరియు తిరుగుబాటులో పాల్గొన్న చైనా అధికారులను శిక్షించారు. విదేశీ రాయబార కార్యాలయాలు తమ స్వీయ భద్రత కోసం బీజింగ్‌లో సైన్యాన్ని నిలుపుకొనుటకు అనుమతించబడినది. రెండు సంవత్సరములకు చైనా ఆయుధాలను దిగుమతి చేసుకొనకూడదని, యుద్ధం బాధిత

12th_History_Telugu_Medium_Chapter_14.indd 293 20-04-2022 12:23:20

బాక్సర్ తిరుగుబాటు (1899-1901): బాక్సర్ అనునది "ఈహెక్వాన్" అను చైనా రహస్య సమాజమును సూచించుటకు విదేశీయులు ఉపయోగించిన పదము. (*Yihequan* అను పదం "న్యాయం మరియు ఐక్యత యొక్క పిడికిలి"). బాక్సర్లు వివిధ వర్గాల నుండి వచ్చినప్పటికీ, చాలా మంది ప్రకృతి వైపరీత్యాల బారిన పడి బాధింపబడిన షాన్డాంగ్ మాగాణానికి చెందిన రైతులు. బాక్సర్ల (ముఖ్య) ప్రధాన లక్ష్యం మంచు వంశాన్ని అంతంచేసి, చైనా నుండి చట్టవిరుద్ధంగా రాయితీలు పొందుతున్న పాశ్చాత్యులను తరిమికొట్టడం. బాక్సర్లు చర్చులకు, విదేశీయుల ఇండ్లకు నిప్పంటించారు. క్రైస్తవ మతానికి మతమార్పిడి పొందిన చైనీయులను చూసిన చోటనే చంపిరి. విదేశీయుల సైన్యం ఒకటి పెకింగ్ నగరాన్ని దోచుకున్నప్పుడు మహారాణి మరియు ఆమె పరివారం పారిపోయారు. సుమారు 1,00,000 మంది ప్రజలు మరణించారు. వీరిలో ఎక్కువ మంది సాధారణ పౌరులు. ఇందులో వేలాది మంది చైనా క్రైస్తవులు మరియు 200 నుండి 250 మంది విదేశీయులు (ఎక్కువగా మతాధికారులు) ఉన్నారు.

దేశాలకు $330 మిలియన్ డాలర్లకు పైగా పరిహారాన్ని చైనా చెల్లించాలని నిర్వహణ నియమాలలో ఉల్లేఖించబడినది.

1911 అక్టోబరు నెలలో వుచాంగ్‌లో నిలుపబడిన దళాలు కలహంలో దిగుట తిరుగుబాటు ప్రారంభమునకు దారితీసింది. తిరుగుబాటుదారులు తొందరగా వుచాంగ్ యొక్క కరెన్సీ మరియు ఆయుధ గిడ్డంగులను స్వాధీనం చేసుకొన్నారు. తరువాత ఒక్కొక్క నగరంగా మంచు పాలకుల మీద యుద్ధం ప్రకటించారు. తిరుగుబాటు యాంగ్జీ లోయలో చెలరేగి మధ్య మరియు దక్షిణ చైనాలో చాలా వరకు వ్యాపించింది. తిరుగుబాటులో పాల్గొన్న మాగాణాలు 1912లో నూతన సంవత్సర పుట్టుక సమయంలో నాన్కింగ్ రాజధానిగా చేసుకొని ఒక రిపబ్లిక్ ఉద్భవించినదిగా ప్రకటించారు. ఈ తిరుగుబాటు వార్త విన్న సన్-యాట్-సేన్, షాంగాయ్ నగరాన్ని చేరిన వెంటనే, చైనా రిపబ్లిక్ యొక్క తాత్కాలిక అధ్యక్షునిగా నియమించబడ్డారు. మంచు పాలనలో మంత్రిగా పనిచేసిన యువాన్-షి-కై బాల చక్రవర్తి ప్రతినిధిగా విప్లవాన్ని అణచివేయు బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు. కానీ, ప్రజల మనోభావాలను గ్రహించిన యువాన్ చక్రవర్తిని రాజీనామా చేయాలని కోరారు.

1912 ఫిబ్రవరి 12లో పదవీ విరమణ ప్రకటనతో మంచు వంశం (క్వింగ్ రాజ వంశం) చైనా రాజకీయాలకు వీడ్కోలు పలికింది. మరుసటి నెలలో, యువాన్‌తో సైనిక కట్టుబాటు వున్నందున, దేశ ప్రయోజనాన్ని గ్రహించి వారికి సాధకంగా సన్-యాట్-సేన్ రాజీనామా చేసారు.

యువాన్-షి-కై యొక్క ప్రజావిరోధ ధోరణి: (Yuan Shih-kai's Unpopularity)

తన నాలుగు సంవత్సరాల పదవికాలంలో యువాన్-షి-కై తాను ప్రజాస్వామ్యమునకు మరియు రిపబ్లికన్‌కు వ్యతిరేకి అని నిరూపించుకున్నాడు. అతను కొమింటాంగ్ (Kuomintang) జాతీయ పార్టీని మరియు దాని పాలనలోవున్న అన్ని మాగాణాలను నిషేధించి, తాను వశపరచుకొనుటకు ప్రయత్నించెను. యువాన్ 1913 అక్టోబర్ 10లో చైనా రపబ్లిక్ యొక్క పూర్తి అధ్యక్షుడయ్యాడు. సరిగ్గా మూడు మాసముల తర్వాత అతడు జాతీయ అసెంబ్లీని రద్దు చేసి, దాని స్థానంలో "రాజకీయ కమిటీ"ని ఏర్పాటుచేసి, దీనితో తగిన రాజ్యాంగ సమ్మేళనాన్ని రూపొందించి, అధ్యక్ష పదవిని నియంతృత్వంగా (సర్వాధికారిగా) మార్చాడు. దీనివలన యువాన్ తన జీవితాంతం అధ్యక్ష పదవిని కొనసాగించడానికి మార్గం సుగమం చేశాడు. మంచూరియా మరియు షాన్డాంగ్ యొక్క ఆర్థిక నియంత్రణను జపాన్ కలిగియుండవలెనన్న జపాన్ కోరికను అంగీకరించుటతో యువాన్ ప్రజల వ్యతిరేకతకు (ద్వేషానికి) గురియైనాడు. 1916వ సం॥ యువాన్ మరణించిన పిదప ఒక

12th_History_Telugu_Medium_Chapter_14.indd 294 20-04-2022 12:23:20

సన్-యాట్-సేన్ (1866-1925)

ఒక బీద కుటుంబంలో జన్మించిన డా॥ సన్-యాట్-సేన్ ఒక మిషన్ పాఠశాలలో చదివిన తర్వాత డాక్టర్ అయ్యాడు. రాజకీయంలో ఆయనకున్న ఆసక్తి క్వింగ్ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా 1895 తిరుగుబాటులో చేరడానికి ప్రేరేపించింది. ఆ తిరుగుబాటు వ్యాప్తి వలన సన్-యాట్-సేన్ తరువాత 16 సం॥ ప్రవాసంలో (బహిష్కరణలో) గడపవలసి వచ్చింది. చైనా విద్యార్థులకు మరియు ప్రవాస చైనీయులకు తన విప్లవాత్మక భావాలను వ్యాప్తి చేయడానికి తన సమయాన్ని వెచ్చించెను. అతడు 1905లో టోక్యోలో ఏర్పాటుచేసిన రాజకీయ పార్టీ కోమింటాంగ్ లేదా జాతీయ ప్రజల పార్టీగా మారింది.



సన్-యాట్-సేన్ మూడు సిద్ధాంతాలను నొక్కిచెప్పారు. జాతీయవాదం, ప్రజాస్వామ్యం మరియు సోషలిజం. సన్-యాట్-సేన్ 1894లో చైనా పునరుజ్జీవన సంఘాన్ని ఏర్పాటు చేశాడు. దానిలో వారి గౌరవానికి విరుద్ధంగా చైనాపై విదేశీయులచే విధించిన "సమతుల్యతను ఉల్లంఘించే రెండు ఒప్పందాలను" ఎత్తి చూపారు. ఈ సంఘం అతి వేగంగా పెరిగింది మరియు పెద్ద సంఖ్యలో యువకులను ఆకర్షించింది. ఇది 1912వ సం॥ తన పేరును కో-మిన్-టోంగ్ అని మార్చింది. ఈ సంస్థ వెనుక ఉన్న చోదక శక్తి అయిన సన్-యాట్-సేన్ ఒక రిపబ్లిక్‌ను కోరుకున్నాడు కానీ, రాజరికాన్ని కాదు.

క్రొత్త అధ్యక్షుడు నియమించబడ్డారు. తదుపరి 12 సంవత్సరములకు ప్రభుత్వం నామమాత్రంగా, తటస్థంగా వుండినది. ఇది గందరగోళ కాలం. అదే సమయంలో చైనా యొక్క ఉత్తరాన మార్క్సిస్ట్ ఆలోచన బలపడింది. తీర నగరాలైన షాంగాయ్ మరియు కాంటన్‌ల మధ్య సన్-యాట్-సేన్ యొక్క కార్యకలాపాలు అధికమయ్యాయి.

చైనా యొక్క కమ్యూనిస్ట్ పార్టీ (The Communist Party of China)

మొదటి ప్రపంచ యుద్ధ సమయములో యువాన్-షి-కై మరణించడంతో వివిధ అధికార బలం, పోటీతత్వం కలిగిన చైనా సైనిక అధికారులచే దేశం విభజింపబడినది. జ్ఞానవంతులైన ప్రజలు చాలామంది అమెరికా సంయుక్త రాష్ట్రాల యొక్క ఉదార విధానాన్ని విశ్వసించారు మరియు అదియే ఈ సమస్యలను పరిష్కరించునని భావించిరి. కానీ, వారు ఆశించిన ప్రయోజనాలు కార్యరూపం దాల్చలేదని నిరాశ చెందారు. లక్షలాది ప్రజలు తమ నిరాశను ర్యాలీలు జరిపించి, ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా వ్యక్తం చేసినప్పటికీ, విద్యార్థులే స్వయంగా పనులను చేపట్టిరి. రష్యన్ విప్లవం 1917లో విస్ఫోటించిన తరువాత మార్క్స్ మరియు లెనిన్ యొక్క రచనలు మరియు ప్రసంగాలు మేధావులలో ప్రాచుర్యం పొందాయి. చైనాలో పెరుగుతున్న పారిశ్రామిక కార్మిక వర్గం బలాన్ని సంపాదించి సమ్మెలు మరియు బహిష్కరణల ద్వారా వ్యక్తపరచడంతో మార్క్సిస్ట్ ఆలోచనల మీద వారికి ఆసక్తి ఏర్పడింది. 1918వ సం॥ మార్క్సిజం అధ్యయనం కోసం ఒక సంఘం పెకింగ్ విశ్వవిద్యాలయంలో ప్రారంభించబడినది. దాని వర్క్‌షాపులకు హాజరైన విద్యార్థులలో చిన్న వయస్కుడు, అసిస్టెంట్ లైబ్రేరియన్ అయిన యా-సే-తుంగ్ ఒకరు.

చైనాలో 1922వ సం॥ వరుసగా సమ్మెలు జరిగాయి. సైనిక చట్టం అమల్లోకి వచ్చినప్పటికీ హాంకాంగ్‌లో సుమారు 2000 మంది నావికులు సమ్మెలో పాల్గొనిరి. త్వరలోనే 1,20,000 కార్మికులు హాజరైన సాధారణ (general) సమ్మెగా మారి, యజమానులే శాంతిని కోరు విధంగా మార్చివేసింది. హంగౌలో బ్రిటీష్ పోలీసులకు మరియు బ్రిటిష్ వారికి సొంతమైన పరిశ్రమలోని కార్మికులకు మధ్య జరిగిన ఘర్షణలో ఘర్షణనే పనిగా మార్చుకొని వున్న ఒక వ్యక్తి జరిపిన కాల్పులలో 35 రైల్వే కార్మికులు

12th_History_Telugu_Medium_Chapter_14.indd 295 20-04-2022 12:23:20

మావో-సే-తుంగ్ (Mao Tse-tung)
(1893-1976)

ఆగ్నేయ చైనాలోని హునన్ ప్రాంతంలో మావో జన్మించిరి. అతని తండ్రి ధనవంతుడైన రైతు మరియు మంచు రాజవంశం యొక్క బలమైన మద్దతుదారుడు. 1911 సం॥ మావో చాంగ్షాలోని (Changsha) జూనియర్ కాలేజీలో చేరాడు. అతడు విప్లవాత్మక సైన్యంలో చేరినప్పటికీ, చాంగ్షాలోని ఉపాధ్యాయ శిక్షణా కళాశాలలో చేరడానికి దాని నుండి వైదొలగెను. అక్కడ 1918 వరకు వుండిన మావో గ్రంథాలయంలో చాలా కాలం గడిపారు. తరువాత అతను పెకింగ్‌కు వెళ్ళి, పెకింగ్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ లైబ్రేరియన్‌గా పనిచేశాడు. దాని తర్వాత సంవత్సరము పూర్తిస్థాయి రాజకీయ కార్యకర్తగా మారిన మావో, హునన్‌లో కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి, తీవ్ర కమ్యూనిస్టు వాదిగా మారారు.

చంపబడినదే కాక కార్మిక సంఘ శాఖ కార్యదర్శి ఒకరు ఉరితీయబడెను. ఇలాంటి అణచివేత చర్యలు కార్మికవర్గ ఉద్యమాన్ని తాత్కాలికంగా మందగతికి మార్చినవి, కానీ, వారి వ్యతిరేకతను అణచివేయలేదు. బదులుగా అది వర్గ అనుభూతిని పెంచింది.

ఇంతలో సన్-యాట్-సేన్ రాజ్యాంగం ఆధారంగా ఒక ప్రభుత్వాన్ని స్థాపించారు. కానీ దాని పరిస్థితి బలహీనంగా వుండినది. అందువలన అతడు తన కోమింటాంగ్‌ను పునర్నిర్మించడానికి సోవియట్ యూనియన్ సహాయం కోరాడు. సోవియట్ యూనియన్ మైఖెల్ బరోడిన్‌ను చైనాకు పంపెను. బరోడిన్ ఒక కమ్యూనిస్ట్ వాది, అతడు కోమింటాంగ్‌ను పునర్నిర్మించి, దానిని కేంద్రీకృత ప్రజల పార్టీగా మార్చాడు మరియు ఒక విప్లవాత్మక దళాన్ని (సైన్యాన్ని) ఏర్పాటుచేయుటకు సహాయపడెను. సోవియట్ అధికారుల సహాయంతో కాంటన్‌లో వాంపోవా (Whampoa) మిలిటరీ అకాడమి స్థాపించబడినది. దాని మొదటి అధిపతిగా చియాంగ్-కై-షేక్ నియమించబడెను. చైనా కమ్యూనిస్ట్ పార్టీకి, కోమింటాంగ్‌కు జరిగిన ఒప్పందం వలన చౌ-ఎన్-లాయ్ (Chou En Lai) ఆ సంస్థలో రాజకీయ కార్యకలాపాలకు బాధ్యత వహించెను.

కోమింటాంగ్ మరియు షియాంగ్-కై-షేక్ (Kuomintang and Chiang Kai-Shek)

1925వ సం॥ సన్-యాట్-సేన్ మరణించిన తర్వాత కొమింటాంగ్ పార్టీ కమ్యూనిస్ట్ విధానాలతో రూపొందింపబడిననూ, కమ్యూనిస్టులు సిద్ధాంతాలను అనుసరించలేదు. కొమింటాంగ్ యొక్క నాయకుడిగా చియాంగ్-కై-షేక్ ఉన్నప్పుడు కమ్యూనిస్ట్ పార్టీ మావో-సె-తుంగ్ మరియు చౌ-ఎన్-లై యొక్క నియంత్రణలో వుండినది. కమ్యూనిస్టుల ప్రభావం కార్మికులు మరియు రైతుల ఆదరణ పెరిగి, పెద్దసంఖ్యలో ప్రజలు సైన్యంలో చేరుటకు ఉత్సాహం చూపిరి. కొమింటాంగ్ భూస్వాములు మరియు పెట్టుబడిదారులకు ప్రాతినిధ్యం వహించునదిగా ఉండినది.


చియాంగ్-కై-షేక్

చియాంగ్-కై-షేక్ "ఉత్తర విస్తరణ" (Northern Expedition) అను ఒక ర్యాలీని క్యాంటన్ నగరంలో ప్రారంభించి, 1925 చివరిలో హాంకాంగ్‌ను స్వాధీనం చేసుకున్నాడు. 1927 మార్చి నెలలో తన ప్రయాణం షాంగాయ్ నగరాన్ని సమీపించినపుడు 6,00,000 కార్మికులు అప్రమత్తులై సాధారణ సమ్మెలకు దిగారు మరియు కార్మిక సంఘాలు నగరాన్ని తమ ఆధీనములోనికి తీసుకొన్నాయి. చియాంగ్-కై-షేక్ అప్పటికే కాంటన్ నగరంలో కార్మికుల ఉద్యమాన్ని తీవ్రంగా అణచివేసి, కమ్యూనిస్టు కార్యకర్తలను ఖైదుచేసి, వారి కార్మిక సంఘాలను తీవ్రంగా బెదిరించాడు. షాంగాయ్ నగరంలో విజయవంతమైన పోరాట శక్తుల వద్దనుండి నగర నియంత్రణను పొందిన అతడు యుక్తితో క్రిమినల్ ముఠాలు, చైనా వ్యాపారవేత్తలు మరియు విదేశీ శక్తుల ప్రతినిధులతో కీలకమైన

12th_History_Telugu_Medium_Chapter_14.indd 296 20-04-2022 12:23:20

వామపక్ష కార్మిక సంఘ కార్యాలయములపై దాడి చేయడానికి కుట్ర పన్నాడు. కార్మికుల కాపలాదారుల ఆయుధాలు దౌర్జన్యంగా లాక్కొనబడెను. నిరసనకారులపై యంత్ర తుపాకులతో (మిషన్ గన్) కాల్పులు జరుపుట వలన వేలాది మంది కార్యకర్తలు ఎదురించి పోరాడి మరణించారు. ధనిక వ్యాపారస్తులు, వడ్డీవ్యాపార్ల (financiers) ఒత్తిడితో చియాంగ్-కై-షేక్ కొమింటాంగ్ పార్టీ నుండి కమ్యూనిస్టు వాదులందరినీ బహిష్కరించారు. అతడు 1928లో పెకింగ్ నగరాన్ని విజయవంతంగా ఆక్రమించెను. చైనాలో మళ్ళీ ఒక కేంద్ర ప్రభుత్వం ఏర్పడినది. కానీ, తరువాతి 18 సంవత్సరములకు అతని ప్రభుత్వం అవినీతి మరియు హింసాత్మక గుంపుల చేతిలో పడి దిగజారింది.

కోమింటాంగ్ యొక్క ప్రభావం నగరప్రాంతాలలో గట్టిగా ఉందని గ్రహించిన మావో రైతాంగాన్ని సమీకరించడానికి తన దృష్టిని మరల్చాడు. కియాంగ్జీ మరియు హుణన్‌ల మధ్య అడవులలో చుట్టుముట్టబడిన పర్వత ప్రాంతాలలో అతడు ఆశ్రయముపొందాడు. ఈ ప్రాంతాలలో మావో మరియు అతని సహచరులు తరువాతి 7 సంవత్సరాలు వుండిరి. కోమింటాంగ్ వినాశన లక్ష్యంతో ఐదు దండయాత్రలు చేసినప్పటికీ, వారు ఆ పర్వతప్రాంతములోనికి ప్రవేశించలేక పోయారు. అంతేకాక మావో యొక్క బలగాలు రోజురోజుకీ విస్తరించాయి. కమ్యూనిస్టు వాదులకు ఈ ప్రాంతంలో చియాంగ్-కై-షేక్ యొక్క దాడుల నుండి రక్షణ దొరకడంతో పాటు, జపానీయుల నిరంతర బెదిరింపుల నుండి, యుద్ధాన్నే పనిగా భావించిన గెరిల్లాల నుండి రక్షించుకొనుటకు అవకాశంగా మారినది.

సుదీర్ఘ ప్రయాణం 1934 (The Long March 1934)

కమ్యూనిస్టుల స్థావరాల చుట్టూ చియాంగ్-కై-షేక్ కోటలను కట్టియున్నందున భద్రత దృష్ట్యా హుణన్‌ను వదలి వెళ్ళుటకు మావో నిర్ణయించాడు. దీనితో 1934లో కమ్యూనిస్టు



సుదీర్ఘ ప్రయాణం

సైన్యము చేపట్టిన ప్రయాణమే "సుదీర్ఘ ప్రయాణం" అని పిలువబడుచున్నది. దారి పొడవునా ప్రయాణం చేస్తున్నవారు కోమింటాంగ్ సైన్యం చేతనూ, స్థానిక యుద్ధ భూస్వాముల (war lords) చేతనూ మరియు స్నేహత్వము లేని గిరిజనులచేతనూ క్రమంగా పలు వేధింపులకు గురి అయిరి. కోమింటాంగ్ సైన్యము యొక్క యంత్ర తుపాకుల కోపం, చెవులను చెవిటి చేయు విధంగా గర్జిస్తున్న గాలిశబ్దము, ప్రయాణము చేయు వారికి గొప్ప ముప్పును (భయాన్ని) ఏర్పరచినది. బయలుదేరిన 1,00,000 మందిలో 1935 సం॥ చివరినాటికి సుమారు 6,000 మైళ్ళను దాటి 20,000 మంది మాత్రము ఉత్తర షేనీని చేరుకున్నారు. అక్కడ మరింత కమ్యూనిస్టు దళాలు వారితో కలియటంతో 1937 నాటికి, మావో-సే-తుంగ్ 10 మిలియన్ల ప్రజల పాలకుడయ్యాడు. షేన్సీ మరియు కన్సూ గ్రామాలలో కార్మికులు మరియు రైతుల సమూహాలను ఏర్పాటు చేసి కమ్యూనిస్టులు చైనాలో అధికారాన్ని చేపట్టుటకు పునాదివేశారు.

జపానీయుల ఆక్రమణ మరియు దాని వైఫల్యం (Japanese Aggression and its Fallout)

జపానీయులు మంచూరియాను సైనిక స్థావరంగా చేసుకొని చైనా యొక్క ఉత్తర మాగాణాలను క్రమంగా ఆక్రమించుకొనుచుండిరి. మావో జపానీయులను వ్యతిరేకించటానికి కొంత కాలం చియాంగ్-కై-షేక్ యొక్క కోమింటాంగ్‌ను అనుసరించుకొని పోవాలని భావించాడు. ఈ

12th_History_Telugu_Medium_Chapter_14.indd 297 20-04-2022 12:23:20

నేపథ్యంలో కమ్యూనిస్టులపై దాడి క్రమక్రమంగా తగ్గినది. అయితే జపానీయుల ఆక్రమణ ప్రణాళికలను అడ్డుకోవడానికి కఠినమైన చర్యలను తీసుకోవాలని నిర్ణయించారు. కానీ, కోమింటాంగ్ యొక్క సైన్యం సులభంగా పడిపోవుట వలన రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో తూర్పు చైనాలో సగాన్ని జపాన్ ఆక్రమించినది. చియాంగ్-కై-షేక్ తన రాజధానిని చుంగ్‌కింగ్‌కు తరలించవలసి వచ్చింది.

కమ్యూనిస్టువాదుల విజయం: (Victory to Communists)

హిరోషిమా మరియు నాగసాకీలపై అణుబాంబు దాడుల కారణంగా 1945 లో జపాన్ లొంగిపోతున్నట్లు ప్రకటించిన వెంటనే చైనాలోని రెండు వర్గాలు జపాన్ నియంత్రణలో వుండిన ప్రాంతాలను ఆక్రమించుటకు తక్షణ చర్య తీసుకున్నాయి. దీనిని గమనించిన అమెరికా రెండు వర్గాలను చర్చలు జరుపవలసిందిగా సూచించినది. 1946లో, జనరల్ జార్జ్ మార్షల్ రెండుసార్లు యుద్ధ విరమణ చర్చకు పిలుపునిచ్చినా ఎటువంటి ప్రయోజనము కలుగలేదు. అమెరికా యొక్క గొప్ప మద్దతుతో కొమింటాంగ్ ప్రభుత్వం ప్రజా నిర్వాహణ, ఓడరేవులు మరియు సమాచార వ్యవస్థను తన నియంత్రణలోనికి తీసుకొనివచ్చినది. కానీ, వ్యవసాయ నేపథ్యం వున్న కొమింటాంగ్ సైనికులు నిరాశ మరియు అసంతృప్తితో వుండిరి. దీనికి విరుద్ధంగా మావో యొక్క సైన్యం నైతికంగాను, క్రమశిక్షణతోను బలంగా వుండినది. అంతర్యుద్ధం ప్రారంభమైనప్పుడు చియాంగ్-కై-షేక్ యొక్క సైన్యం విచ్ఛిన్నమయ్యాయి మరియు దాని సైన్యాధికారులు పార్టీలు మారుటకు ప్రారంభించారు. నగరాలు ఒక దాని తర్వాత ఒకటి పడటం ప్రారంభించాయి. చియాంగ్-కై-షేక్ 1949 వ సం॥ చివరిలో ప్రధాన భూభాగం నుండి పారిపోయి తైవాన్‌లో ఆశ్రయము పొందాడు. 1949లో చైనా రిపబ్లిక్ అయింది.


మావో

14.3 ఇండోనేషియా మరియు ఫిలిపైన్స్‌లలో జరిగిన స్వాతంత్ర పోరాటాలు

భారత స్వాతంత్ర్యం తరువాత మావో విజయం వలస దేశాలలో సామ్రాజ్యవాద శక్తులను ఓడించగలదనే సందేశాన్ని స్పష్టం చేసింది. కానీ, ఆగ్నేయ ఆసియాలో, ముఖ్యంగా ఫిలిపైన్స్ మరియు ఇండోనేషియాలో జాతీయవాదం ప్రారంభంలో మందగతిలో ఉంది. 20వ శతాబ్దపు ప్రారంభం వరకు స్వీయ ప్రభుత్వం నిర్ణయించడంలో గొప్ప పురోగతి ఉండలేదు. మూడున్నర సంవత్సరాలు జపాన్ ఆక్రమణ వలన ఐరోపా సామ్రాజ్యవాద శక్తుల ప్రతిష్ట గణనీయంగా తగ్గిపోయి, ఆక్రమిత దేశాలలో జాతీయ ఉద్యమాలు బలపడి, అధికారాన్ని పొందాయి. కానీ, జపాన్ 1945లో ఓడించబడిన తర్వాత, పాశ్చాత్య శక్తులు తమ పాత సరిహద్దు ప్రాంతాలకు తిరిగి వెళ్ళాయి. వారు మళ్ళీ వలసరాజ్యాల పాలకులుగా బాధ్యత కలిగి వుండాలని ప్రయత్నించినపుడు త్వరలోనే అది అవాస్తవము అని స్పష్టమైనది. దీనితో డచ్ మరియు అమెరికన్లు ప్రపంచ యుద్ధము తర్వాత ఉద్భవించిన కమ్యూనిస్టువాదము వద్దకు అధికారం వెళ్ళకుండునట్లు, స్నేహపూర్వంగా తెలిసిన మితవాద జాతీయవాదుల (దేశభక్తుల) వద్ద అధికారాలను అప్పగించు ప్రయత్నాలను ప్రారంభించిరి.

తూర్పు ఇండియా దీవులు (The East Indies)

1640 సంవత్సరము నుండి జావా, సుమత్రా వంటి ప్రాంతాలను డచ్చి వారు ఆక్రమించుకున్నారు. 19వ శతాబ్దం ద్వితీయ భాగంలో వారు ఈస్ట్ ఇండీస్ యొక్క బాహ్య ద్వీపాలను కూడా ఆక్రమించారు. 19వ శతాబ్దంలో, డచ్చివారు రాజకీయ అధికారానికి బదులుగా ఆర్థిక నియంత్రణకు ప్రాధాన్యతనిచ్చిరి. ఆ దీవులలో ఎక్కువ మంది ప్రజలు చేపలు పట్టడం మరియు వ్యవసాయంలో నిమగ్నమైయుండిరి. ఐరోపీయులకు సొంతమైన చెఱుకు, పొగాకు, తేయాకు మరియు కాఫీ తోటలలో చాలా మంది పనికి నియమించబడిరి. ఈ తోటలలో పెట్టిన పెద్ద

12th_History_Telugu_Medium_Chapter_14.indd 298 20-04-2022 12:23:20

పెట్టుబడులు, చమురు (1900) కనుగొన్న తర్వాత చేసిన ఇతర పెట్టుబడులు, దాని ఫలితంగా వచ్చే ఎగుమతులు మరియు దిగుమతులు ఈ ప్రాంతాన్ని డచ్చివారికి ప్రాధాన్యంగా మార్చినది.



డచ్చి వలస పాలన

తూర్పు ద్వీపాలలో జాతీయవాద ఉద్యమం ఫిలిప్పైన్స్ దేశం కంటే చాలా ఆలస్యంగా ఏర్పడినది. దీనికి డచ్చు వారు పాశ్చాత్య విద్యను ఆలస్యంగా ప్రవేశపెట్టడమే కారణము. ఫిలిప్పైన్స్‌లో యూరేషియన్లు (యూరోపియన్-ఆసియన్ కలిసిన తెగ) తమ సొంతనేల సమస్యలతో తమను తాము గుర్తించుకున్నారు మరియు జాతీయ ఉద్యమానికి నాయకత్వం వహించారు. అంతేకాక డచ్చువారు జాతి పూర్వవిరోధము లేకుండా స్థానికులతో వివాహిక సంబంధాలను ఏర్పరచుకొని యూరెషియన్లను వారి సమాజంతో కలుపుకొనిరి. యూరోపియన్లు కూడా తమ ఆశక్తులు డచ్చివారితో సరితూగునట్లు పరిగణించిరి.

జాతీయవాద ప్రారంభం (Rise of Nationalism)

తూర్పు ఇండియా దీవులలో స్పష్టమైన జాతీయవాదాన్ని వ్యక్తపరచిన మొదటి సంఘటన 1908లో స్థానిక రాజకీయ సంఘం బోయ్‌డి ఓటోమా (*Boedi Oetomo*). అను సంస్థ ఏర్పడటంలో ప్రారంభమైనది. ఈ సంఘం మొదటి డచ్చి వైద్య పాఠశాల విద్యార్థులచే, వారి సీనియర్ విద్యార్థియైన వహిద్దీన్ సుదురోహుసోడో (Wahidin Sudirohusodo) ప్రణాళిక ప్రకారం ఏర్పరచబడినది. స్థానిక పండితులే దేశ విద్యా వికాసానికి మార్గదర్శక నాయకులుగా ఉండాలని ప్రకటించునదే ఈ సంఘం యొక్క ఉద్దేశం. జావా పౌర కార్మికులు మరియు విద్యార్థులను కలిగియున్న సాంస్కృతిక సంస్థగా ఇది మారింది. అయితే కొంతకాలం తర్వాత బోయ్‌డి ఓడోమా స్తంభించిపోవడంతో, సరేకత్ ఇస్లాం అను ప్రఖ్యాతిగాంచిన ముస్లీం కూటమి ఉద్భవించింది.

చైనీయుల ఆర్థిక ఆధిపత్యాన్ని వ్యతిరేకించడానికే సరేకత్ ఇస్లాం సంస్థ ఏర్పడినది. కానీ, క్రమంగా అది ఒక సోషలిస్టు మరియు జాతీయవాద సంస్థగా పరిణామం చెందింది. 1916 లో స్వయంప్రతిపత్తి కోసం తీర్మానాన్ని ఆమోదించినది. రెండు సంవత్సరాలలో దాని సభ్యత్వం 3,50,000 నుండి రెండున్నర మిలియన్లకు పెరిగింది. రష్యా విప్లవం 1917లో ఏర్పరచిన ప్రభావం వల్ల సరేకత్ ఇస్లాం సంస్థలో వుండిన కమ్యూనిస్టువాదులు సంస్థను తమ నియంత్రణకు తీసుకోవడానికి ప్రయత్నించిరి. ఈ ప్రయత్నం విఫలమైనందున, వారు సరేకత్ ఇస్లాంను వదలి 1919లో ఇండోనేషియా కమ్యూనిస్టు పార్టీని స్థాపించారు.

పార్టీ రాజకీయాలు (Party Politics)

అప్పటికే స్థానిక సంస్థలకు అధికార పంపిణీని నొక్కి చెప్పడానికి 1903 లో "అధికార వికేంద్రీకరణ చట్టం" (Decentralisation Law) రూపొందించబడినది. ఆ ప్రాతిపదికన తర్వాతి సంవత్సరం మాగాణ సభలు (Provincial councils) ఏర్పరచబడ్డాయి. కానీ, ఆ ప్రభుత్వంలో ఇండోనేషియావారు ఎటువంటి పాత్రను పోషించలేదు. జాతీయవాదుల వ్యతిరేకత వలన డచ్చి ప్రభుత్వం వోక్స్‌రాడ్ (*Volksraad* 1918) అను ప్రజల పార్లమెంటును బెట్టేవ్రేడెన్, బటావియా (జకార్తా), జావా వంటి ప్రాంతములలో ఏర్పరచినది. అవి 1942 సం॥ వరకు పనిచేశాయి.

1920లలో కమ్యూనిస్టులు మరియు సరేకత్ ఇస్లాం సంస్థలు జాతీయ ఉద్యమంలో ఆధిపత్యం కోసం పోటీపడ్డాయి. కమ్యూనిస్టులు ఈ పోటీలో గెలిచి నాయకత్వం దక్కించుకున్నారు. వారు 1926-27వ

12th_History_Telugu_Medium_Chapter_14.indd 299 20-04-2022 12:23:20

సంవత్సరములలో జరిపిన సమ్మె పశ్చిమ జావా మరియు సుమత్రాలలో పెద్ద తిరుగుబాట్లుగా చెలరేగింది. అయితే, వెంటనే అణచివేయబడినది. వేల మంది ఖైదుచేయబడటంతో ఇది కమ్యూనిస్టులకు తాత్కాలిక ఎదురుదెబ్బగా మారింది.

అదేసమయములో, సుకర్నో అనే యువ ఇంజనీయర్ ఇండోనేషియా జాతీయ పార్టీని స్థాపించాడు. దేశంలో ఉద్భవించిన ఈ మూడవ పార్టీ, పాశ్చాత్య జీవన విధానాన్ని కలిగిన లౌకిక వర్గపు వారి మద్దతు పొందింది. కానీ, 1931 లో పోలీసులు దాని ప్రధాన కార్యాలయంను శోధన చేశారు. సుకర్నో ఖైదు చేయబడి అతని పార్టీ రద్దు చేయబడింది.



సుకర్నో

డచ్చు అణచివేత మరియు జపాన్ ఆక్రమణ: (Dutch Repression and Japanese Aggression)

1930లలో ఏర్పడిన ఆర్థిక మాంద్యం వలన నిరుద్యోగం, వేతన కోతలు మరియు పెరిగిన నిరసనలు వంటి వాటి ఫలితంగా ఏర్పడిన జాతీయవాదమును అడ్డుకొనుటకు ప్రభుత్వం అణచివేత పత్రిక శోధనకు (press censorship) ప్రయత్నించెను. సుకర్నో మరియు ఇతర జాతీయవాద నాయకులు 1942 వ సం॥ వరకు జైలులో గడిచిరి. తూర్పు ఇండియా దీవులలో 1942 మార్చిలో డచ్చివారు జపానులకు లొంగిపోయిరి. జపానీయులను ఎదిరించిన కొందరు రహస్య ప్రతిపక్ష సంస్థలను సంఘటితం చేయుటకు ప్రయత్నించారు. దీనికి విరుద్ధంగా సుకర్నో, హట్టా వ్‌టి నాయకుల మార్గదర్శకంలో వుండిన కొందరు స్వాతంత్ర్యం సాధించడానికి ఉత్తమ మార్గం జపానియులకు మద్దతు ఇవ్వడమే అని భావించిరి. యుద్ధం యొక్క చివరి దశలో, జపాన్ వారు స్వాతంత్ర్య నిబంధనల గురించి ఇండోనేషియా నాయకులతో చర్చించాలని నిర్ణయించుకున్నారు.

స్వాతంత్ర్యం పొందుట: (Coming of Independence)

జపానీయులు బహిష్కరించబడిన తర్వాత, పోట్స్‌డామ్ సమావేశ నిర్ణయం ప్రకారం, 1945 సెప్టెంబరులో బ్రిటీష్ దళాలు ఈస్ట్-ఇండియా దీవులలో దిగాయి. ప్రధానంగా 2,00,000 మంది డచ్చి ఖైదీలను విడుదల చేసిరి. సుకర్నో పాలనలో వున్న జావా, సుమత్రాలను వదలి, మిగిలిన తూర్పు ఇండియా దీవులను డచ్చువారు మళ్ళీ ఆక్రమించిరి. డచ్చువారు సుకర్నో ప్రభుత్వాన్ని అంగీకరించుటకు నిరాకరించిరి. అతడు అధ్యక్ష పదవిని వదులుకోవడానికి ముందుకు రాలేదు. దీనితో బ్రిటిష్ ఆక్రమిత దళాలు జోక్యం చేసుకొని చర్చలు జరిపినందున, డచ్చి-ఇండోనేషియా ఒప్పందం ఏర్పడినది. తత్ఫలితంగా, జావా మరియు సుమత్రాలను స్వతంత్రం పొందిన రిపబ్లిక్కుగా డచ్చివారు అంగీకరించుటంతో పాటు, ఇతర దీవులను ద్వంద్వ పరిపాలన విధానంలో కలిసి ఇండోనేషియా సంయుక్త రాష్ట్రం ఏర్పరచబడినది. అయితే, డచ్చివారు రెండుసార్లు ఇండోనేషియాలో శాంతికి భంగం కలిగించడానికి ప్రయత్నించిరి. కానీ, భారత ప్రధాని నెహ్రూ నేతృత్వంలోని (world opinion) ప్రపంచ భావన మరియు ఐ.రా.స భద్రతా మండలి ఒత్తిడి కారణంగా, 1949 చివరిలో ఇండోనేషియాకు అనుకూలంగా పరిష్కారం ఇవ్వబడినది. ది హేగ్‌లో జరిగిన గుండు బల్ల సమావేశంలో స్వాతంత్ర్యం పొందిన ఇండోనేషియా యొక్క రాజ్యాంగం అంగీకరించబడినది. 1949 డిసంబరులో ఇండోనేషియా స్వాతంత్ర్యం పొందినది.



శాంతి ఒప్పందంపై సంతకం చేయుట

12th_History_Telugu_Medium_Chapter_14.indd 300 20-04-2022 12:23:20

ఫిలిప్పైన్స్ (The Philippines)

రాజు ఐదవ చార్లెస్ యొక్క కుమారుడైన ఫిలిప్ పేరు మీద ఉన్న సుమారు 7,000 ద్వీపాల సమూహం ఫిలిప్పైన్స్. తూర్పు ఇండియా వలె ఫిలిప్పైన్స్‌లోను 16వ శతాబ్దం నుండే ఐరోపియా వారి పాలన వుండినది. మిగువెల్-లోఫెజ్-డి-లెగాస్పి (Miguel Lopez de Legazpi) 1565 ఫిబ్రవరి నెలలో కాలుపెట్టినప్పటి నుండే ఇక్కడ స్పానిష్ వలస పాలన ప్రారంభమైనది. దీనిని అనుసరించి, స్పానిష్ వారు 300 సంవత్సరాలు పాలనచేసి, వారి భాష, సంస్కృతి మరియు మతాలు వంటి వాటిని స్థానిక ప్రజలపై విధించిరి. జాతీయవాదం ఫిలిప్పైన్స్ వారికి ఇతర ప్రాంతములలో కనిపించడానికి ముందే వీరిలో కనిపించినది. కావైట్ (Cavite) ఆయుధాగారంలో (1872 జనవరి 20 లో) 200 ఫిలిప్పైన్స్ దళాలు మరియు కార్మికులు జరిపిన కావైట్ తిరుగుబాటును అనాగరికంగా అణచిన విధము జాతీయవాద అభివృద్ధికి ఎంతో దోహదపడినది. ఫిలిప్పైన్స్ దేశంలోని మేధావులు చేయబడి, కొద్దిసేపటి విచారణకు తర్వాత ముగ్గురు మతాధికారులు (జోస్ పర్గోస్, జసింటో జమోరా మరియు మారియానో గోమజ్)లు బహిరంగంగా ఉరితీయబడి అమరవీరులయ్యారు.



స్పెన్ - అమెరికా యుద్ధము

క్యూబాపై వున్న అమెరికా యొక్క ఆసక్తితో తలెత్తిన రెండు దేశాల మధ్య ఏర్పడిన వివాదం స్పానిష్ - అమెరికా యుద్ధమునకు దారితీసినది. దేశీయ ఒత్తిడితో స్పెయిన్, క్యూబాకు కనీస స్థానిక అధికారాన్ని ఇవ్వాలని నిర్ణయించినది. కానీ, అమెరికా సంయుక్త రాష్ట్రాల కాంగ్రెస్ క్యూబాలో నిలుపబడిన స్పెయిన్ ఆయుధ దళాలను వెంటనే ఉపసంహరించుకోవాలని నిర్బంధించినది. ఇంకా కాంగ్రెస్ ఆయుధ దళాలను ఉపసంహరించుటకొనుటను గమనించుటకు (నిర్ధారించుటకు) తన సైన్యాన్ని ఉపయోగించుకొనుటకు కూడ అధికారం ఇవ్వబడినది. స్పెయిన్ ఆలస్యం చేయుట వలన, 1898 ఏప్రిల్ 25లో అమెరికా యుద్ధాన్ని ప్రకటించింది. దూరంలో వున్న బలమైన శత్రువైన అమెరికాను ఎదుర్కొనుటకు స్పెయిన్ తన సైన్యాన్ని లేక నావికాదళాన్ని సిద్ధంగా ఉంచలేదు. కావున, అమెరికా సులభంగా గెలిచింది. స్పెయిన్ ఫారిస్ ఒప్పందం ప్రకారం (1898 డిసంబరు 10లో సంతకం చేయబడినది) క్యూబాపై కలిగియున్న అన్ని హక్కులను వదిలించుకొనుటతోపాటు, వామ్ మరియు పోర్టోరికో (Puerto Rico) అమెరికా సంయుక్త రాష్ట్రమునకు ఇవ్వబడినది. ఫిలిప్పైన్స్ మీద కలిగియుండిన సార్వభౌమత్వాన్ని స్పెయిన్ అమెరికా సంయుక్త రాష్ట్రములకు ఇవ్వబడినది.

అగ్యునాల్డో మరియు ఇతర కావైట్ తిరుగుబాటుదారులు స్పానిష్ దళాలను వ్యతిరేకించి పలు యుద్ధాలలో విజయాలను పొంది స్పానిష్ వారిని తరిమికొట్టిరి. అగ్యునాల్డో 1898 మే 28లో 18,000 సైనికులను కలిగిన దళాన్ని ఒక దానిని సమీకరించి, చిన్న స్పానిష్ గారిసన్ (garrison) దళాన్ని ఎదురించి అలపన్, ఇమస్, కావైట్ వంటి ప్రాంతాల్లా పోరాడెను. కావైట్‌నువో (Cavite Nuevo) (ప్రస్తుత కువైట్ నగరం) వున్న టియాంట్రో కావైటోనో అను ప్రాంతంలో 300 మంది ఖైదు చేయబడిన స్పానిష్ దళాల ముందు ఫిలిప్పైన్స్ విప్లవకారుల ముందు, ఫిలిప్పైన్స్ జెండాను ఎమిలియో అగ్యునాల్డో మొట్టమొదటిసారిగా అలపన్ విజయానంతరం ఎగురవేసెను. మలాలోస్ రాజ్యాంగ ప్రకటన ద్వారా



ఎమిలియో అగ్యునాల్డో

12th_History_Telugu_Medium_Chapter_14.indd 301 20-04-2022 12:23:21

ఎమిలియో అగ్యునాల్డో క్రొత్త రిపబ్లిక్ యొక్క మొదటి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఎమిలియో అగ్యునాల్డో 1901 మార్చ్ 23లో అమెరికా దళాలచే ఖైదు చేయబడునంతవరకు రిపబ్లిక్ కొనసాగి, తరువాత రద్దుచేయబడినది.

ఫిలిపైన్స్ దేశపు జాతీయవాదులు క్యూబా మాత్రమే అమెరికాకు వివాదిత ప్రాంతము అను ఆలోచన కలిగియుండిరి. కానీ, త్వరలో ఒక నాయకత్వమునకు బదులుగా మరొక నాయకత్వానికి తమ దేశం తీసుకురాబడినదని గ్రహించిరి. స్పానిష్–అమెరికా యుద్ధంలో విసుగు చెందిన వారు గెరిల్లా యుద్ధాన్ని పాటించారు. ఫిలిపైన్స్ జాతీయవాదులు అమెరికా ప్రభుత్వమునకు వ్యతిరేకంగా చేయు కార్యములకు కావలిసినంత ఆదరణ వుండినందువలన ఆ ప్రభుత్వం ఫిలిపైన్స్‌లో ప్రాతినిధ్య సంఘాలను వేగవంతంగా ఏర్పాటుచేయ ప్రయత్నించినది. అమెరికా పాలన ప్రారంభంలో (1902) ప్రధానమైన వలస సంస్థలు అన్నీ ప్రారంభించబడినవి. ఆంగ్ల భాషా విద్యా విధానం, పరీక్ష ప్రాతిపదికన సివిల్ సర్వీస్, ప్రావిన్షియల్ కోర్టులతో కూడిన న్యాయవ్యవస్థ ఏర్పాటు, ఎన్నికల ద్వారా మునిసిపల్ మరియు ప్రావిన్షియల్ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం, చివరకు జాతీయ మండలికి (సభలకు) ఎన్నికలు నిర్వహించి ఎన్నుకొనుట వంటివి దానిలో ఉన్నాయి. 80 మంది సభ్యులను కలిగిన జాతీయ మండలికి జరిగిన ఎన్నికలలో జాతీయవాద పార్టీ మెజారిటీ సాధించింది.

జాతీయవాద పార్టీ స్వయంప్రతిపత్తిని క్రమంగా కోరుతూనే ఉంది. ఆ పార్టీ నాయకుడైన క్విజోన్ మాట్లాడుతూ, "ఇతరుల పాలన స్వర్గంగా వున్నా కూడా దానికన్నా మనల్ని మనం పరిపాలించడం నరకమైనా సరే నేను ఇష్టపడెదను" అనిరి. ఆర్థిక మాంద్య కాలమైన 1930లో వామపక్షముల వరస తిరుగుబాట్లు ఏర్పడినవి. 1930లో ఏర్పడిన పార్టిడో కొమునిస్టా పిలుపినాస్ (Partido Komunista ng Pilipinas (PKP)) పార్టీని అమెరికా సంయుక్త రాష్ట్రముల వలస అధికారులు చట్టవిరుద్ధమని నిషేధించిరి. అయినా కమ్యూనిస్టులు అమెరికా సంయుక్త రాష్ట్రములను, స్వదేశపు స్థానిక ప్రభుత్వమును ఒప్పుకొను విధంగా ఒత్తిడి చేసిరి.

పార్టిడో కొమునిస్టా పిలిపినాస్ (ఫిలిపైన్స్ కమ్యూనిస్ట్ పార్టీ) మరియు హక్ తిరుగుబాటు: అమెరికా ప్రభుత్వంచే పార్టిడో కొమునిస్టా పిలిపినాస్ పార్టీ చట్టవిరుద్ధమని ప్రారంభంలో నిషేధించినప్పటికీ, అది తరువాత చట్టబద్ధంగా అంగీకారాన్ని పొంది జపానీయ ఆధిపత్యాన్ని వ్యతిరేకించిన ప్రజల దళం అనబడు హక్ బాలాహప్ (హక్బాలాహప్) యొక్క నాయకత్వమును దక్కించుకొన్నది. హక్బాలాహప్ ఒక బలమైన గెరిల్లా సంస్థగా అభివృద్ధి చెందుతున్న కాలంలో, మరు ఆక్రమణను ముగించి తిరిగివచ్చిన అమెరికా దళాలు పార్టిడో కొమునిస్టా పిలిపినాస్ సభ్యులపై మరియు హక్ అని పిలువబడిన కమ్యూనిస్టు రైతులపై వారు యుద్ధ సమయంలో సహచరులుగా భావించిన వారే దాడి చేసిరి. ప్రభుత్వ దళాలచే హక్‌ల ప్రాంతాలు దాడికి గురికావడంతో పార్టిడో కొమునిష్టా పిలిపినాస్ గెరిల్లా యుద్ధ విధానాన్ని ఆశ్రయించింది. ప్రారంభంలో దానిని రక్షణాత్మక కారణాల కొరకు మాత్రమే తీసుకోబడింది. కానీ, 1950 నుండి ఆ పార్టీ అధికారాన్ని సంపాదించడానికి ఒక సాధనంగా ఉపయోగించుకున్నది. అయినా 1950ల మధ్య ఫిలిపైన్స్ ప్రభుత్వం, అమెరికా సంయుక్త రాష్ట్రాల మద్దతుతో "హక్ తిరుగుబాటును" అణచివేసింది.

ఫిలిపైన్స్ దేశమునకు 10 సంవత్సములలో అధికారమును అందించుటకు 1934లో ఏర్పరచబడిన



క్వీజోన్

టైడింగ్స్–మెక్‌డఫీ చట్టం (Tydings–McDuffie Act ఫిలిపైన్స్ స్వాతంత్ర్యం చట్టం) రూపొందించబడినది. అంతవరకు అమెరికా సంయుక్త రాష్ట్రములు ఫిలిపైన్స్‌లో దాని సైనిక

12th_History_Telugu_Medium_Chapter_14.indd 302 20-04-2022 12:23:21

దళాలను నిర్వహించునని మరియు విదేశాంగ విధానములను నియంత్రించును. ఈ చట్టం తరువాతి సంవత్సరంలో (1935) ప్రజాభిప్రాయ సేకరణకు ఆమోదించబడినది. క్వీజోన్ 1935 నుండి 1941 వరకు రిపబ్లిక్ అధ్యక్షుడిగా పనిచేశారు. పెరల్ నౌకాశ్రయముపై జపాన్ దాడిచేసిన తర్వాత, ఫిలిపైన్స్‌పై దాడిచేసినది. అమెరికా సంయుక్త రాష్ట్రముల చరిత్రలో ఫిలిపైన్స్‌పై జపాన్ యుద్ధం చేయుటనే ఘోరమైన సైనిక ఓటమిగా పరిగణించబడుతుంది. చంపబడిన 1,00,000 మందిలో 23,000 మంది అమెరికా సైనికులు మిగిలిన వారు ఫిలిపైన్స్ దేశస్థులు.



ఫిలిపైన్స్ స్వాతంత్ర్యము

జపాన్ ఆక్రమణను ముగింపుకు తీసుకోవచ్చిన తర్వాత, అమెరికా సంయుక్త రాష్ట్రము చట్టపూర్వంగా తాను ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చింది. ఎన్నికలు 1946లో జరుపబడి 1946 జులై 4లో ఫిలిపైన్స్ స్వాతంత్ర్యం పొందినది. ఫిలిపైన్స్‌ను వదలి వెళ్ళిన తర్వాత కుడా అమెరికా 1946 నుండి 1954 వరకు హక్‌లకు వ్యతిరేకంగా సైనిక శిక్షణ మరియు ఆర్థిక సహాయం అందించినది. కాలమంతటా ఫిలిపైన్స్ అమెరికా సంయుక్త రాష్ట్రాల విశ్వాసాన్ని పొందిన మిత్రదేశంగానే వుండెను. అమెరికా సంయుక్త రాష్ట్రాల ఆధిపత్యంలో 1954లో ప్రారంభమైన సౌత్ ఈస్ట్ ఆసియా ఒప్పంద సంస్థలో (South East Asian Treaty Organisation (SEATO)) సభ్యత్వం పొందిన మూడు ఆసియా దేశాలలో ఫిలిపైన్స్ ఒకటి.

పాఠ్య సారాంశం

- వర్సైల్స్ శాంతి ఒప్పందపు యొక్క అసమనీతి, నానాజాతి సమితి వైఫల్యం, 1930లలో ఏర్పడిన గొప్ప ఆర్థిక మాంద్యం, ఫాసిజం శక్తులైన ఇటలీ, జర్మనీ మరియు జపాన్‌ల విస్తరణా విధానాలు వంటి అంశాలను వివరించబడియున్నది.
- పెరల్ నౌకాశ్రయముపై జపాన్ జరిపిన దాడి, స్టాలిన్‌గార్డ్ యుద్ధము, డ్రెస్డన్‌పై బాంబు దాడి, హిరోషిమా మరియు నాగసాకిలో అణుబాంబు దాడులు వంటి వాటి ప్రాముఖ్యతను ఎత్తిచూపబడినది.
- కేంద్రక శక్తులు మరియు మిత్రదేశాలతో ఏర్పరచబడిన శాంతియుత సమావేశాలు, ఐక్యరాజ్యసమితి ఏర్పాటు మరియు యుద్ధం యొక్క మొత్తం ఫలితాలు అన్వేషించబడ్డాయి.
- చైనా రైతాంగం యొక్క విషాదాలు మరియు మంచు పాలకులు అవలంబించిన బహిరంగ విధానము, ఆ దేశమును విదేశీ శక్తులైన బ్రిటన్, ఫ్రాన్సు వంటివి వారి ప్రాముఖ్యతకు అనుగుణంగా ప్రాంతాలను విభజించుటకు మార్గం ఏర్పడిన విధానం వివరించియున్నది.
- క్రైస్తవ మత వ్యాప్తి, చైనా పరిపాలనలో విదేశీయుల జోక్యం, చైనా భూభాగాన్ని జపాన్ ఆక్రమించిన తరువాత అక్కడ చెలరేగిన జాతీయవాద విప్లవం గురించి చర్చించబడినది.
- సన్-యాట్-సేన్, మావో-సె-తుంగ్‌లు చైనా ప్రజలను మంచు పాలనకు వ్యతిరేకంగా ఐక్యపరచి ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుటలో వారి పాత్రను వివరించబడినది.
- మావో యొక్క సుదీర్ఘ ప్రయాణము, దాని పర్యవసానాలు, చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడుటకు కారణాలు వివరింపబడెను.
- ఇండోనేషియా మరియు ఫిలిపైన్స్‌లో స్వాతంత్ర్య పోరాట చరిత్ర యొక్క ఆనవాళ్ళు చిత్రీకరించబడ్డాయి.
- మూడేళ్ళకు పైగా జపాన్ ఆక్రమించిన ప్రాంతాల్లో జాతీయ ఉద్యమం పుట్టడం మరియు ఫిలిపైన్స్ మరియు ఇండోనేషియాలో వలస పాలనను పడగొట్టడం ముఖ్యత్వముగా చెప్పబడినది.

12th_History_Telugu_Medium_Chapter_14.indd 303 20-04-2022 12:23:21

మూల్యాంకనము

QXW0E

I. సరియైన సమాధానములను ఎన్నుకొనుము.

1. క్రింది వాటిలో ఏది రెండవ ప్రపంచ యుద్ధము ప్రారంభమగుటకు కారణము కాదు?
   అ) జర్మనితో ఏర్పరచుకొన్న అన్యాయమైన ఒప్పందము.
   ఆ) నానాజాతి సమితి వైఫల్యము.
   ఇ) 1930లో ఏర్పడిన గొప్ప ఆర్థిక మాంద్యం.
   ఈ) వలస దేశాలలో ఏర్పడిన జాతీయవాద ఉద్యమాలు.

2. కెల్లాగ్–బ్రియాండ్ ఒప్పందం _____ సంవత్సరములో సంతకం చేయబడినది.
   అ) 1927 ఆ)1928
   ఇ) 1929 ఈ) 1930

3. **విషయం (A):** నిరాయుధీకరణ సమావేశం నానాజాతి సమితిచే జెనీవాలో జరుపబడినది.
   కారణం (R): ఫ్రాన్స్‌కు సమానంగా జర్మనీ ఆయుధాలను సమకూర్చు కొనుటకు ప్రయత్నించుట చర్చల యొక్క ముఖ్యమైన అంశంగా కనిపించింది.
   అ) A మరియు R రెండూ సరి R, A ను వివరించును.
   ఆ) A మరియు R రెండూ సరి R, A ను వివరించలేదు.
   ఇ) A సరి, కాని R తప్పు.
   ఈ) A తప్పు, కాని R సరి.

4. చైనా నుండి మంచూరియాను జపాన్ ఏ సంవత్సరము దండయాత్ర చేసి స్వాధీనం చేసుకొన్నది?
   అ) 1931 ఆ) 1932
   ఇ) 1933 ఈ) 1934

5. 19వ శతాబ్దపు చివరిలో ఐరోపా ఖండంలోని పారిశ్రామికంగా బలమైన శక్తిగా _____ దేశం ఏర్పడినది.
   అ) ఫ్రాన్సు ఆ) స్పెయిన్
   ఇ) జర్మనీ ఈ) ఆస్ట్రియా

6. వర్సైల్స్ ఒప్పందపు నిబంధనల ప్రకారం జనవరి 1935లో _____ ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ జరుపవలెనని నిర్ణయించబడినది.
   అ) సుడటన్‌ల్యాండ్ ఆ) రైన్‌లాండ్
   ఇ) సార్ ఈ) అల్సేస్

7. **విషయం (A):** రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో యుద్ధ విధానాలు చాలా మారిపోయి వుండినవి.
   కారణం (R): ట్రెంచ్ యుద్ధ విధానం నివారింపబడి, విమాన బాంబు దాడి ప్రబలమైనది.
   అ) A మరియు R రెండూ సరి R, A ను వివరించును.
   ఆ) A మరియు R రెండూ సరి R, A ను వివరించలేదు.
   ఇ) A సరి, కాని R తప్పు.
   ఈ) A తప్పు, కాని R సరి.

8. జర్మనీ 1939లో ఆక్రమణ రహిత ఒప్పందాన్ని _____ దేశంతో ఏర్పరచుకున్నది.
   అ) ఆస్ట్రియా ఆ) ఇటలీ
   ఇ) రష్యా ఈ) బ్రిటన్

9. పెరల్ నౌకాశ్రయంపై జపాన్ దాడి చేయుటకు ప్రణాళిక వేసినవారు _____
   అ) యామమోటో ఆ) షుస్నిగ్
   ఇ) రెండవ విలియం కైసర్ ఈ) హిరోహిటో

10. అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ ప్రవేశపెట్టిన కౌలుకు ఇచ్చు పద్ధతి (Lend-Lease) _____ రూపంలో సహాయపడినది.
    అ) ఫాసిస్ట్ శక్తులతో పోరాడుతున్న దేశాలకు అదనపు దళాలను పంపడం.

12th_History_Telugu_Medium_Chapter_14.indd 304 20-04-2022 12:23:21

ఆ) హిట్లర్ దళాల మారణ దాడుల నుండి యూదులను రక్షించడం.

ఇ) మిత్ర దేశాల వనరులను మెరుగుపరచి, వారికి అవసరమైన ఆయుధాలను, మందు గుండు సామగ్రిని అందించడం.

ఈ) రెండవ ప్రపంచ యుద్ధంలో గాయపడిన వారికి వైద్య సదుపాయాలను కల్పించడం.

11. అమెరికా సంయుక్త రాష్ట్రముల దళాలకు ఆగష్టు 1942న ఫసిపిక్ ప్రాంతంలో నాయకత్వం వహించి నడిపించినవారు _____

అ) మెక్ ఆర్థర్ ఆ) ఐసన్ హోవర్

ఇ) జనరత్ డి గల్లే ఈ) జార్జ్ మార్షల్

12. జపాన్ నౌకాదళాన్ని అమెరికా సంయుక్త రాష్ట్రపు నౌకాదళాలు _____ యుద్ధంలో ఓడించెను.

అ) బ్రిటన్ ఆ) గ్వాడల్ కెనాల్

ఇ) ఎల్ అలామిన్ ఈ) మిడ్ వే

13. జర్మనీ దళాలు మొదటి వెనుకంజ దెబ్బను _____ ప్రాంతంలో ఎదుర్కొన్నాయి.

అ) పోట్స్‌డామ్ ఆ) ఎల్ అలామాన్

ఇ) స్టాలిన్ గ్రాడ్ ఈ) మిడ్ వే

14. క్రింది వాటిలో పోట్స్‌డామ్ సమావేశపు ప్రకటనలో లేనిది ఏది?

అ) తూర్పు పర్షియా రెండు భాగాలుగా విభజింపబడాలి: దానిలో ఉత్తర భాగం సోవియట్ దేశమునకు, దక్షిణ భాగం పోల్యాండ్‌కు చెందును.

ఆ) గతంలో స్వతంత్ర నగరంగా వుండిన డాన్జిగ్‌ను పోలాండ్ నియంత్రణకు తీసుకురాబడును.

ఇ) జర్మనీ నాలుగు పారిశ్రామిక మండలాలుగా విభజించబడి, విభజించబడిన భాగాలను వరుసగా సోవియట్ రష్యా, బ్రిటన్, అమెరికా సంయుక్త రాష్ట్రములు మరియు ఫ్రాన్సు దేశాల నియంత్రణకు ఇవ్వబడును.

ఈ) ట్రిస్టీను A మరియు B మండలంగా విభజించబడి, A మండలాన్ని ఇటలీకి, B మండలాన్ని యుగోస్లేవియాకు ఇచ్చుటకు నిర్ణయించబడినది.

15. క్రింది వాటిలో ఏది రెండవ ప్రపంచయుద్ధపు ఫలితం కాదు?

అ) రెండవ ప్రపంచ యుద్ధం ఐరోపాలోని అనేక రాచరికాలకు మరణ దెబ్బ ఇచ్చింది.

ఆ) బ్రిటన్‌లో లేబర్ పార్టీ ప్రభుత్వం ఒక ప్రజా సంక్షేమ ఆధారిత దేశాన్ని సృష్టించినది.

ఇ) ఫాసిజమ్‌కు వ్యతిరేకమైన పోరాటం సామ్రాజ్య వాదానికి విజయాన్ని సమకూర్చింది.

ఈ) అమెరికా సంయుక్త రాష్ట్రములు మరియు సోవియట్ రష్యాలు ప్రపంచంలో రెండు గొప్ప శక్తులుగా ఉద్భవించాయి.

16. క్రింది వాటిలో ఏది/ఏవి సరియైన జతలు?

1) జనరల్ డి గల్లే – ఫ్రాన్స్

2) హెల్ సెలాసీ – ఎథియోపియా

3) జనరల్ బడోగ్లియో – జపాన్

4) అడ్మిరల్ యమమోటో – ఇటలీ

అ) 1 మరియు 2 ఆ) 2 మరియు 3

ఇ) 3 మరియు 4 ఈ) అన్నియూ

17. ఫ్రాన్స్ రెండవ నల్లమందు (Opium) యుద్ధంలో పాల్గొనిన కారణము.

అ) బ్రిటన్‌కు సహాయం చేయడానికి.

ఆ) ఫ్రాన్స్‌కు ప్రత్యేక ప్రభావ రంగాన్ని సృష్టించడానికి.

ఇ) మతపరమైన కార్యకలాపాలకు అనుమతి కోరుటకు.

ఈ) నల్లమందు వ్యాపారం చేయడానికి ఫ్రాన్సు హక్కును స్థాపించుటకు.

18. "మంచు" రాజవంశపు కాలం _____ సంవత్సరము వరకు కొనసాగింది.

అ) 1908 ఆ) 1911

ఇ) 1912 ఈ) 1916

12th_History_Telugu_Medium_Chapter_14.indd 305 20-04-2022 12:23:21

19. స్పెయిన్ – అమెరికా యుద్ధం _____ వివాదాన్ని ముందుంచి 1898లో జరిగినది.
అ) క్యూబా ఆ) ఫిలిప్పైన్స్
ఇ) పోర్టోరికో ఈ) బటావియా

20. **విషయం (A):** ఫిలిప్పైన్స్ జూలై 4, 1946న స్వాతంత్ర్యం పొందినది.
కారణము (R) : అమెరికా సంయుక్త రాష్ట్రాల ఆధిపత్యంలోని ఆగ్నేయ ఆసియా ఒప్పందంలో ఫిలిప్పైన్స్ చేరింది.
అ) A మరియు R రెండూ సరి R, A ను వివరించును.
ఆ) A మరియు R రెండూ సరి R, A ను వివరించలేదు.
ఇ) A సరి, కాని R తప్పు.
ఈ) A తప్పు, కాని R సరి.

II. లఘు సమాధానములిమ్ము

1. కెల్లాగ్–బ్రియాండ్ ఒప్పందము యొక్క ప్రాముఖ్యతను తెలుపుము.
2. జర్మనీ 1933లో నానాజాతి సమితి నుండి ఎందుకు వైదొలగింది?
3. రోమ్–బెర్లిన్ యాక్సిస్ (Axis) ఏర్పడుటకు నేపథ్యం ఏమిటి?
4. మ్యూనిచ్ ఒప్పందంలోని అంశాలు ఏమిటి?
5. డన్‌కిర్క్ తొలగింపు గురించి మీకు ఏమి తెలుసు?
6. ఫెరల్ నౌకాశ్రయముపై జపాన్ దాడి ప్రాముఖ్యతను వివరించండి.
7. అట్లాంటిక్ చార్టర్ యొక్క ప్రత్యేక అంశాలను జాబితాచేయండి.
8. నాన్కింగ్ ఒప్పందం యొక్క ప్రాముఖ్యతను పరిశీలించండి.
9. ఫిలిప్పైన్స్‌లో 1902లో స్థాపించబడిన అమెరికా పాలన యొక్క తక్షణ పరిణామాలు ఏమిటి?
10. కాయిట్ తిరుగుబాటు యొక్క ప్రాముఖ్యతను అంచనా వేయండి.

III. క్లుప్తంగా సమాధానములిమ్ము.

1. స్టాలిన్‌గ్రాడ్‌ను ఆక్రమించుటకు హిట్లర్ ఎందుకు అధిక ఆశక్తి చూపెను? అది "వాటర్లూ" యుద్ధంగా ఎట్లు మార్పు చెందినదని వివరించండి.
2. మిత్ర దేశాలు జర్మనీపై చేసిన బాంబు దాడి చేసినది, ఉగ్రవాద దాడులకు గుర్తింపుగా మారినది వివరించండి.
3. హక్ తిరుగుబాటు యొక్క ప్రాముఖ్యత ఏమిటి?
4. రెండవ ప్రపంచ యుద్ధపు ప్రధాన ఫలితాలను తెలుపుము.
5. చైనాలో జరిగిన బాక్సర్ తిరుగుబాటు గురించి వ్రాయుము.
6. చైనా జాతీయ రాజకీయాల్లో కొమింగ్‌టాంగ్ పార్టీ యొక్క పాత్ర గురించి చర్చింపుము.
7. ఇండోనేషియా స్వాతంత్ర్యం కోసం సుకర్నో చేసిన సేవలను అంచనా వేయండి.

IV. వివరంగా సమాధానములిమ్ము.

1. రెండవ ప్రపంచ యుద్ధం యొక్క బీజములను వర్సైల్స్ ఒప్పందమే నాటినది అనుటను సరియైన కారణాలతో వివరించండి.
2. రెండవ ప్రపంచ యుద్ధం జరుగుటకు జర్మనీ మరియు హిట్లర్ ఎంత వరకు కారణమైనారని పరిశోధించండి.
3. చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వ ఏర్పాటుకు మావో–సె–తుంగ్ యొక్క పాత్రను వివరించండి.
4. ఇండోనేషియా మరియు ఫిలిప్పైన్స్ దేశాల స్వాతంత్ర్య పోరాటాలలో సాధారణ మరియు విభిన్న అంశాల పోలికను వ్రాయండి.

V. కృత్యములు

1. ఫెరల్ హార్బర్ (Pearl Harbour) మరియు ఫ్రమ్ హియర్ టు ఎటర్నిటి (*From Here to Eternity*) వంటి చిత్రాలను విద్యార్థులు వీక్షించుటకు ఏర్పాటు చేయుట.

12th_History_Telugu_Medium_Chapter_14.indd 306 20-04-2022 12:23:21

2. "రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా జపానుపై చేసిన అణుబాంబు దాడిని న్యాయ సమ్మతమైనదని భావించుచున్నదా?" విద్యార్థుల చర్చావేదికను నిర్వహించుము.

3. ప్రపంచ సరిహద్దు మ్యాప్ నందు రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొనిన దేశాలు, యుద్ధం జరిగిన ముఖ్యమైన ప్రాంతాలు వంటివాటిని విద్యార్థులు గుర్తించుటకు ఉపాద్యాయులు సహకరించుట.

4. యుద్ధ అధికారులైన యువాన్–షి–కై, మేక్ ఆర్థర్, జ్యార్జ్ మార్షల్, జనరల్ బడోగ్లియో మరియు జాతీయవాద నాయకులు/విప్లవకారులైన హంగ్–స్యూ–చువాన్, అగ్యునాల్డో వంటి వారి చరిత్రలను విద్యార్థులు తెలుసుకొనుటకు ప్రయత్నించుట.

పరిశీలనా గ్రంధాలు

- H.A. Davies, *An Outline History of the World,* Oxford University Press, 2006.
- Edward McNall Burns, *Western Civilizations*, vol. 2, W.W. Norton, New York, 1972
- R.D. Cornwell, *World History in the Twentieth Century,* Longman, 1972.
- Richard Overy (ed.), *Complete History of the World*, Harper Collins, 2007
- Amry Vandebosch, "Nationalism in Netherlands East Indies," *Pacific Affairs*, vol.4, no. 12, 1931.
- Eric Hobsbawm, *Age of Extremes: The Short Twentieth Century 1914-1991,* Abacus, 1994.
- Chris Harman, A *People's history of the World*, Orient Longman, 2007.
- *Encyclopaedia Britannica*

12th_History_Telugu_Medium_Chapter_14.indd 307 20-04-2022 12:23:21

A-Z పదకోశము

reparation	payments made by a defeated nation after a war to pay for damages it caused to another nation	యుద్ధంలో ఓడిపోయిన దేశం ఇంకొక దేశానికి అది ఏర్పరచిన నష్టానికి ఇచ్చు పరిహార మొత్తం.
disarmament	reduction of military forces and weapons	సైనిక బలాన్ని మరియు ఆయుధాలను తగ్గించడం.
breach	go against the treaty, violate	ఒప్పందమును ఉల్లంఘించుట.
appeasement	conciliation	సమాధానం చేయుట.
evacuation	removing a person or persons from a place.	ఒక స్థలం నుండి తొలగించుట.
embolden	give the courage to do something	ప్రోత్సహించుట.
concentration camp	a place where large numbers of people are kept as prisoners in extremely bad condition	చిత్రహింసల శిబిరం.
vindictive	revengeful	ప్రతీకారం.
belligerent	one eager to fight; aggressive	పోరాటం, దారుణం.
unprecedented	never done, never known before	అపూర్వమైన, ఇంతకు ముందు జరగని.
quell	crush, suppress	అణచివేయడం.
indemnity	obligation of an individual or a nation to bear the losses of another incurred in a war.	యుద్ధంలో ఓడిపోయిన వారి నుండి కోరబడు పరిహార మొత్తం.
crew	staff who work on board a ship or aircraft	నౌకా/విమానంలోని కార్మికుల బృందం.
treacherously	in a disloyal and faithless manner	నమ్మక ద్రోహం
manifestation	appearance or demonstration	వ్యక్తీకరణ.
languish	to exist in an unpleasant condition	క్రియారహితంగా, వదులుగా.
dodge	to trick to evade	నివారించుట, నిర్ధారించుటకు చేయు ఒక తంత్రం.
persuade	convince someone to do something through reasoning or argument.	చర్చల ద్వారా అంగీకరించుట.
seizure	capture, takeover, annexation	ఆక్రమణ, వశపరచుకొనుట, స్వాధీనంచేసుకొనుట.

12th_History_Telugu_Medium_Chapter_14.indd 308 20-04-2022 12:23:21

అంతర్జాల కృత్యము (ICT CORNER)

రెండవ ప్రపంచ యుద్ధం - వలసదేశాలపై ప్రభావం

ఈ కృత్యము ద్వారా రెండవ ప్రపంచ యుద్ధ సంఘటనలను కాలరేఖా చిత్రాల ద్వారా తెలుసుకొనవచ్చును.



సోపానము 1: ఇవ్వబడిన URL లేదా QR సమకేతం సాయంతో అంతర్జాల పుటను సందర్శించుము.

సోపానము 2: '**map**' పైగల నిర్ణీత ప్రాంతముపై క్లిక్ చేయుము క్రింద చూపబడిన కాలరేఖను ఎంపిక చేయుము (ఉదా - 1939)

సోపానము 3: మ్యాప్ నందలి '**box**' పై క్లిక్ చేయడం ద్వారా మరిన్ని రెండవ ప్రపంచ యుద్ధ సంఘటనలను గురించి తెలుసుకోవచ్చును



సోపానం 1



సోపానం 2



సోపానం 3

Web URL: https://www.abmc.gov/sites/default/files/interactive/interactive_files/WW2/index.html

*చిత్రాలు సూచన కొరకు మాత్రమే

*పేజీని లోడ్ చేయడానికి బ్రౌజర్‌కు అవసరమైతే, ఫ్లాష్ ప్లేయర్ లేదా జావా స్క్రిప్ట్‌ను అనుమతించండి

12th_History_Telugu_Medium_Chapter_14.indd 309 20-04-2022 12:23:22

అధ్యాయము

15

రెండవ ప్రపంచ యుద్ధానంతర ప్రపంచం

అభ్యసన లక్ష్యాలు

TXF0A

క్రింద ఇవ్వబడిన అంశాలను విద్యార్థులకు పరిచయం చేయుట

- రెండవ ప్రపంచ యుద్ధానంతర కాలంలో ద్వి-ధ్రువ ప్రపంచం యొక్క ఆవిర్భావం
- యుద్ధానంతరం అమెరికా నిధులతో ఐరోపా యొక్క పునర్నిర్మాణం, ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభం
- సైద్ధాంతికంగా రెండు భిన్నమైన శిబిరాల ఏర్పాటుకు దారితీసిన సైనిక ఒప్పందాలు, అమెరికా నేతృత్వంలో నాటో మరియు సోవియట్ రష్యా నేతృత్వంలో వార్సా ఒప్పంద దేశాలు.
- అలీన ఉద్యమం మరియు మూడవ ప్రపంచ దేశాలు
- ఐక్యరాజ్యసమితి మరియు ప్రపంచ వివాదాలను పరిష్కరించడంలో దాని పాత్ర
- ఐరోపా యూనియన్ ఏర్పాటు మరియు ఐరోపా ఏకీకరణ
- సోవియట్ యూనియన్ పతనము మరియు ప్రచ్ఛన్న యుద్ధం ముగింపు

పరిచయం

రెండవ ప్రపంచ యుద్ధం (1939-1945) మిత్రరాజ్యాల మరియు అక్ష శక్తుల (కేంద్ర శక్తులు) మధ్య జరిగింది. బ్రిటన్, ఫ్రాన్స్ మరియు రష్యా మిత్రదేశాల శిబిరాన్ని ఏర్పాటు చేశాయి. 1941లో పెర్ల్ నౌకాశ్రయంపై దాడి తరువాత అమెరికా ఈ శిబిరంలో చేరింది. జర్మనీ, ఇటలీ మరియు జపాన్ కేంద్ర శక్తులు మిత్రరాజ్యాల మధ్య సైద్ధాంతిక భేదాలు ఉన్నప్పటికీ, జర్మనీ యొక్క ఫాసిస్ట్ మరియు యుద్ధవైఖరి, అపహాస్య వైఖరులు వారు కలిసి పనిచేయడానికి నిర్బంధపరచినది. సోవియట్ యూనియన్ కమ్యూనిస్ట్ ప్రభుత్వ దేశంగా ఉన్నందువలన, దానితో కలిసి పని చేయడానికి అమెరికా మరియు బ్రిటన్‌లకు అసౌకర్యంగా ఉండినది.

రెండవ ప్రపంచ యుద్ధం చివరలో, రష్యా మరియు అమెరికా అగ్రశక్తులుగా ఉద్భవించాయి. తమ సైద్ధాంతిక ఆధిపత్యాన్ని పొందే ప్రయత్నంలో వారు పరస్పర అనుమానం మరియు అపనమ్మకాన్ని కలిగియుండిరి. ఈ రెండు దేశాలు తమ భావజాలాన్ని బలవంతంగా లేదా ప్రలోభాల ద్వారా వ్యాప్తి చేయడానికి ప్రయత్నించాయి. భిన్న ధ్రువాల ప్రపంచంలో క్రొత్తగా ఉద్భవించిన చాలా దేశాలు అమెరికా లేదా రష్యాతో పొత్తు పెట్టుకోవలసి వచ్చింది. భారతదేశం మొదలగు ఆసియా-ఆఫ్రికన్ దేశాలు తటస్థ స్థితిలో ఉండాలని నిర్ణయించుకున్నాయి. ఈ విధమైన తటస్థదేశాలు (NAM - Non Alignment Movement) కలిసి అలీనోద్యమంను ఏర్పాటుచేసాయి.

రెండవ ప్రపంచ యుద్ధం వలన సంభవించిన విధ్వంసం మరియు స్థానభ్రంశం మొదటి ప్రపంచ యుద్ధం కంటే చాలా ఎక్కువ. కావున, ప్రపంచ

12th_History_Telugu_Medium_Chapter_15.indd 310 21-04-2022 18:10:54

నాయకులు భవిష్యత్తులో యుద్ధాన్ని నిరోధించడానికి ప్రపంచ సంస్థ యొక్క అవసరాన్ని గ్రహించారు. దీనిఫలితంగా ఐక్యరాజ్యసమితి సంస్థ (ఐ.రా.స.) 1945లో స్థాపించబడింది. సభ్య దేశాల మధ్య వివాదాలను పరిష్కరించడంలో ఐ.రా.స. తన వంతు పాత్ర పోషించింది. కానీ, ప్రచ్ఛన్న యుద్ధ పరిస్థితి ఐ.రా.స.ని స్వతంత్రంగా మరియు సమర్థవంతంగా పనిచేయకుండా నిరోధించింది. యుద్ధం యూరోపియన్ ఆర్థిక వ్యవస్థను క్షీణింపజేయడంతోపాటు పశ్చిమ ఐరోపాలోని అనేక నగరాలను నాశనం చేసింది. ఐరోపా రాజ్యాలు విచ్ఛిన్నమైన తమ ఆర్థిక వ్యవస్థ యొక్క పునర్నిర్మాణం కోసం కలిసి ఉండవలసిన అవసరం ఏర్పడినది. ఇదియే కాలక్రమేణా ఒక బలమైన సమిష్టి కూటమిగా ఏర్పడుటకు దారిచూపినది.

ఈ అధ్యాయంలో మనం రెండు అగ్రశక్తుల ఆవిర్భావం, తమ పలుకుబడి విస్తరించడానికి వారు పన్నిన వ్యూహాలు, అలీనోద్యమం యొక్క ఆవిర్భావం, యుద్ధానంతర వివాదాలను పరిష్కరించడంలో ఐ.రా.స. పాత్ర, యుద్ధానంతరం ఐరోపాలో పునర్నిర్మాణం మరియు ఐరోపా సమితి స్థాపన మరియు చివరికి సోవియట్ యూనియన్ పతనంతో ప్రచ్ఛన్న యుద్ధం ముగింపు మొదలగు అంశాలను గురించి చర్చిద్దాం.

15.1 ఐరోపాలో యుద్ధానంతర పరిస్థితులు

మొదటి ప్రపంచ యుద్ధం కంటే రెండవ ప్రపంచ యుద్ధం యొక్క తీవ్రత అధికంగా ఉండినది. 60 మిలియన్ల మంది పౌరులు చంపబడ్డారు. ప్రణాళికాబద్ధంగా జరిగిన ఈ మారణహోమంలో నాజీలు 6 మిలియన్ల ఐరోపా యూదులను చంపారు. లక్షలాది మంది నిరాశ్రయులు మరియు శరణార్థులుగా మిగిలారు. యుద్ధం కర్మాగారాలు మరియు వ్యవసాయ భూములను నాశనం చేసింది. వార్సా, కీవ్, టోక్యో మరియు బెర్లిన్ వంటి గొప్ప నగరాలు పూర్తిగా నాశనమయ్యాయి. యుద్ధానికి ముందు అంతర్జాతీయ రాజకీయాలలో బ్రిటన్ మరియు ఫ్రాన్స్ ఆర్జించిన ప్రతిష్ట సర్వనాశనమైంది. యుద్ధానంతర ఐరోపా యొక్క పరిస్థితి ఆహారం మరియు ముడి పదార్థాల కొరతతో స్మశానం వలే కనిపించింది. నిరుద్యోగం నిష్పత్తులు అధికమైనది.

యుద్ధానంతరం ఉత్పత్తి పరిస్థితులు పెట్టుబడిదారీ దేశాల యొక్క స్వేచ్ఛావాణిజ్య వైఖరిని సవాలు చేశాయి. చాలా ఐరోపా దేశాలు తమ దేశ పౌరుల యొక్క పరిస్థితులను మెరుగుపరచడానికి కట్టుబడి సాంఘిక సంక్షేమ రాజ్యాలుగా మారాయి. పాలక ప్రభుత్వాల చర్యలతో సంతృప్తిచెందని బాధిత ప్రజలు సోషలిస్టు ఉద్యమాలకు మద్దతునిచ్చారు. ఇది కమ్యూనిస్ట్ ఉద్యమ కదలికలు చురుకుగా ఉన్న గ్రీస్ మరియు టర్కీలో ముఖ్యంగా జరిగింది. వామపక్ష (ఎడమ-వాలు) కదలికలు కలిగిన ఉద్యమాలకు మరియు పార్టీలకు రష్యా మద్దతునిచ్చింది. 1948 నాటికి సోవియట్ రష్యా తూర్పు ఐరోపా దేశాలలో ముఖ్యంగా రొమేనియా, బల్గేరియా మరియు హంగరీలలో వామపక్ష ప్రభుత్వాలను స్థాపించినది.

యుగోస్లేవియాలో అప్పటికే జరిగిన ఎన్నికలు టిటో ఆధ్వర్యంలో కమ్యూనిస్టు రాజ్యాన్ని ఏర్పరిచాయి. తూర్పు ఐరోపా దేశాలలో కమ్యూనిజం తన పట్టును బలపరచడంతో, పశ్చిమ ఐరోపాలో కూడ సోవియట్ ప్రభావిత పార్టీలు పాలనాధికారంను చేజిక్కించుకొను ముప్పును గురించి అమెరికన్లు మరియు బ్రిటిష్‌వారు చింతించడానికి ప్రారంభించారు.

ద్వి-ధ్రువ ప్రపంచం యొక్క ఆవిర్భావం (Emergence of a Bi-Polar World)

జర్మనీ ఓటమి తరువాత 1945 జూలైలో జర్మనీ భవిష్యత్తు గురించి చర్చించడానికి మొదట స్టాలిన్, ట్రూమాన్ మరియు చర్చిల్‌లు; తరువాత చర్చిల్‌కు బదులుగా క్లెమెంట్ అట్లీ బెర్లిన్ సమీపంలోని పోట్స్‌డాంలో సమావేశమయ్యారు. సమావేశం సమయంలో ట్రూమాన్ చర్చిల్‌కు అణుబాంబు యొక్క ఆవిష్కరణ గురించి సమాచారమిచ్చారు. సమావేశం జరిగిన కొన్ని రోజుల తరువాత జపనీయుల నగరాలు హిరోషిమా మరియు నాగసాకిలపై అమెరికా అణుబాంబులను

12th_History_Telugu_Medium_Chapter_15.indd 311 21-04-2022 18:10:54

పడవేసింది. జపనీయుల హిరోషిమా మరియు నాగసాకి నగరాలపై బాంబు దాడితో జపనీస్ చక్రవర్తి హిరోహిటో తన దేశం బేషరతుగా లొంగిపోవడం ప్రకటించాడు. అమెరికా రష్యాకు సమాచారం ఏదీ తెలియపరచక జపాన్‌పై ఈ బాంబు దాడి చర్య చేపట్టినందువలన, రెండు దేశాల మధ్య దౌత్య శూన్యత ఏర్పడింది. సోవియట్ రష్యా 1949లో ఒక అణుబాంబును ఉత్పత్తి చేసింది.



జార్జ్‌కెన్నన్

మరోవైపు ప్రపంచ బ్యాంక్ మరియు అంతర్జాతీయ ద్రవ్యనిధి ఏర్పాటుకు సంబంధించి అమెరికా మరియు సోవియట్ రష్యాల మధ్య అభిప్రాయ భేదం తలెత్తింది. 1946 ఫిబ్రవరి 22న మాస్కోలో ఉండు అమెరికా దౌత్యాధికారి జార్జ్ కెన్నన్ 8,000 పదాలతో ఒక తంతిని అమెరికా ప్రభుత్వమునకు పంపినారు. 'పొడవైన తంతి'గా పిలువబడిన తన తంతిలో పెట్టుబడిదారీ ప్రపంచంతో దీర్ఘకాలిక శాంతియుత సహజీవన అవకాశాన్ని సోవియట్ యూనియన్ చూడలేదని నొక్కి చెప్పెను మరియు ప్రపంచ దేశాలలో కమ్యూనిస్ట్ విస్తరణను అరికట్టుట ఉత్తమ వ్యూహం అని సూచించారు.

1946 మార్చిలో మిస్సౌరీలోని ఫుల్టన్ వద్ద ప్రసంగించడానికి ఆహ్వానించబడ్డ చర్చిల్ తూర్పు ఐరోపా ప్రాంతాలలో కమ్యూనిస్టు ప్రభుత్వాలను వ్యవస్థాపించిన సోవియట్ యూనియన్ చర్యలను ఖండించారు. అతను "బాల్టిక్‌లోని స్టెట్టిన్ నుండి అడ్రియాటిక్‌లో ట్రయస్టీ వరకు ఒక ఇనుప తెర ఖండం అంతటా కప్పబడింది." అని ప్రకటించారు. కమ్యూనిజానికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడు పశ్చిమఐరోపా దేశాలతో ఒక పాశ్చాత్య కూటమి కోసం పిలుపునిచ్చారు. చర్చిల్ ప్రసంగం ప్రచ్ఛన్న యుద్ధ ప్రారంభానికి సంకేతంగా పరిగణించబడుతుంది. చర్చిల్‌ను 'యుద్ధ పిపాసి' అని స్టాలిన్ విమర్శించాడు. చర్చిల్ ఇనుప తెర ప్రసంగం తరువాత రష్యా తూర్పుఐరోపా దేశాలపై తన పట్టును మరింత బిగించింది. 1947 చివరి నాటికి చెకోస్లోవేకియా మినహా మిగిలిన తూర్పు ఐరోపా ప్రాంతాలు కమ్యూనిస్ట్ పాలనలోకి వచ్చాయి.



ఫుల్టన్‌లో ప్రసంగిస్తున్న చర్చిల్

బెర్లిన్ దిగ్బంధనం-తూర్పు జర్మనీ మరియు పశ్చిమ జర్మనీ ఆవిర్భావం (The Berlin Blockade and Formation of East Germany and West Germany)

యాల్టా మరియు పోట్స్ డమ్ సమావేశాల ఒప్పందాల ప్రకారం, జర్మనీ దాని రాజధాని నగరం బెర్లిన్‌తో కలిపి నాలుగు మండలాలుగా విభజించబడింది. అవి: అమెరికా మండలం, బ్రిటిష్ మండలం, ఫ్రెంచ్ మండలం మరియు సోవియట్ రష్యా మండలం. 1948 ప్రారంభం నాటికి మూడు పశ్చిమ మండలాలు కలిసిపోయాయి మరియు మార్షల్ ప్రణాళికతో ఈ మండలాలు వేగంగా గణనీయ అభివృద్ధిని నమోదు చేశాయి. పశ్చిమ బెర్లిన్ మరియు పశ్చిమ జర్మనీల మధ్య సమాచార మార్పిడి రష్యాపై ఒత్తిడి తెచ్చింది. 1948 జూన్‌లో రష్యన్లు పశ్చిమ బెర్లిన్ మరియు పశ్చిమ జర్మనీల మధ్య రహదారి మరియు రైలు మార్గ సేవలను నిలిపివేశారు. పాశ్చాత్య శక్తులు బెర్లిన్‌తో వాయుమార్గం ద్వారా సంబంధాలు కొనసాగించాలని నిర్ణయించుకొన్నాయి. దాదాపు పదకొండు నెలలు పశ్చిమ బెర్లిన్‌కు అవసరమైన సామాగ్రి అపారమైన ఖర్చుతో వాయుమార్గం ద్వారా సరఫరా చేయబడింది.

12th_History_Telugu_Medium_Chapter_15.indd 312 21-04-2022 18:10:54

1949 మేలో సోవియట్ రష్యా భూమార్గ రవాణాపై నిషేధాన్ని సడలించడంతో సంక్షోభం ముగిసింది. పాశ్చాత్య శక్తులు అనూహ్యంగా 1949 ఆగష్టులో గణతంత్ర జర్మనీ సమాఖ్య (FRG) (ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీని) ఏర్పాటుచేసాయి. (ఇది, పశ్చిమ జర్మనీగా ప్రసిద్ధి చెందింది) సోవియట్ రష్యా 1949 అక్టోబర్‌లో జర్మనీ ప్రజాస్వామ్య రాజ్యాన్ని (జర్మన్ డెమోక్రటిక్ రిపబ్లిక్-GDR) ఏర్పాటు చేసింది. (ఇది తూర్పు జర్మనీగా ప్రసిద్ధి చెందింది.) 1947లో జర్మనీ విభజన ప్రచ్ఛన్న యుద్ధ ప్రారంభమునకు సంకేతమైతే, 1990లో జరిగిన జర్మనీ పునరేకీకరణ ప్రచ్ఛన్నయుద్ధ ముగింపునకు సంకేతంగా నిలిచింది.



బెర్లిన్ దిగ్బంధనం మరియు విమానయాన సహాయం

15.2 ప్రచ్ఛన్న యుద్ధం (Cold War)

ఏప్రిల్ 16, 1947న, అమెరికా అధ్యక్ష సలహాదారు బెర్నార్డ్ బారుచ్ కొలంబియాలోని రాష్ట్రసభలో చేసిన ప్రసంగంలో, "ప్రచ్ఛన్న యుద్ధం" అనే పదాన్ని రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అమెరికా మరియు సోవియట్ యూనియన్ మధ్య సంబంధాలను వివరించడానికి ఉపయోగించారు. (ఇంతకుముందు ఈ పదం గొప్ప ఆంగ్ల రచయిత మరియు "అనిమల్ ఫార్మ్" గ్రంథ రచయితగు జార్జ్ ఆర్వెల్ చేత సృష్టించబడింది). ఆయుధాలు లేని ఈ ప్రచ్ఛన్న యుద్ధం సైద్ధాంతిక భావజాలాలతో కూడిన యుద్ధమగును.

1945 మరియు 1991సం॥ మధ్య అగ్రశక్తుల విదేశాంగ విధానాన్ని ప్రచ్ఛన్న యుద్ధం నిర్వచించింది. ఈ కాలంలో రెండు అగ్రశక్తులు నిరంతరం స్థిరమైన సైనిక సంసిద్ధత కలిగిన రాజ్యాలుగా ఉండినవి. అమెరికా తన వస్తువుల వ్యాపారం కొరకు బహిరంగ సంతలను ప్రోత్సహించాలని మరియు కమ్యూనిజం వ్యాప్తిని ఆపాలనుకుంది. మరోవైపు సోవియట్ రష్యా కమ్యూనిజాన్ని వ్యాప్తి చేయాలని మరియు అదే సైద్ధాంతిక వ్యవస్థలను కలిగిన సరిహద్దు దేశాలతో స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉండాలని ఆశించినది.ఈ రెండు అగ్రశక్తులు తమ లక్ష్యాలను సాధించడానికి ఆరు ప్రధాన వ్యూహాలను అనుసరించాయి. అవి ఆర్థిక సహాయం, సైనిక ఒప్పందాలు, ప్రచారాలు, గూడచర్యం, యుద్ధ కవ్వింపు చర్యలు మరియు పరోక్ష యుద్ధాలు అనునవి.

ప్రచ్ఛన్న యుద్ధ వ్యూహాలు (Cold War Strategies)

(అ) ఆర్థిక సహాయం (Economic Aid)

ట్రూమాన్ ప్రణాళిక (Truman Plan)

1945వ సం॥ గ్రీస్‌లో అంతర్యుద్ధం జరిగింది. కొన్నేళ్లుగా గ్రీస్‌కు మద్దతు ఇచ్చిన బ్రిటన్, ఇప్పుడు తన సొంత ఆర్థిక సమస్యల వలన మద్దతును ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకుంది. కొంతకాలం తరువాత కమ్యూనిస్టులు నియంత్రణ సాధించడానికి ప్రయత్నించడంతో, టర్కీలో కూడా సమస్యలు మొదలయ్యాయి. గ్రీస్ మరియు టర్కీలో కమ్యూనిస్ట్ తిరుగుబాట్లను భరించలేని బ్రిటన్ మార్చి 31 నాటికి వాటిని వదిలివేయాలని నిర్ణయించుకున్నట్లు 1947లో అమెరికాకు తెలిపింది. అమెరికా పరిష్కార చర్యలను ప్రారంభించింది. అమెరికా అధ్యక్షుడు హ్యారీ ఎస్.ట్రూమాన్ గ్రీస్ మరియు టర్కీలకు మద్దతుగా నిలవాలని నిర్ణయించుకొన్నాడు. కమ్యూనిజం ప్రబలంగా ఉన్న దేశాలకు ఆర్థిక మరియు సైనిక సహాయం అందించడానికి పూనుకొన్నాడు. ఇది కమ్యూనిజ వ్యాప్తికి అడ్డుకట్ట వేయాలన్న అమెరికా విధానానికి దోహదం చేసింది. ట్రూమాన్ సిద్ధాంతంగా ప్రసిద్ధి చెందిన ఈ సిద్ధాంతం ప్రచ్ఛన్న యుద్ధం ముగింపు వరకు ఆధిపత్యం చెలాయించింది.

12th_History_Telugu_Medium_Chapter_15.indd 313 21-04-2022 18:10:54



ట్రూమాన్ మరియు మార్షల్

మార్షల్ ప్రణాళిక (Marshall Plan)

గ్రీస్ మరియు టర్కీలో పొందిన అనుభవంతో కమ్యూనిజంను నియంత్రించడంలో అమెరికా తన డాలర్ల విలువను చక్కగా అర్థం చేసుకుంది. కనుక అదే మార్గంలో మరింత ముందుకు సాగాలని అమెరికా నిర్ణయించుకుంది. 1947 జూన్ నెలలో అమెరికా అధ్యక్షుడు ట్రూమాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యదర్శి జార్జ్ సి.మార్షల్, యుద్ధంతో ప్రభావితమైన ఐరోపా దేశాలన్నింటికి ఒక ఆర్థిక ప్రణాళికను తయారుచేసారు. దీనిని 'ఐరోపా పునరావాస కార్యక్రమం' అని పిలిచారు. "మా విధానం ఏ దేశానికి లేదా సిద్ధాంతానికి వ్యతిరేకం కాదు. కానీ ఆకలి, పేదరికం, నిరాశ మరియు గందరగోళంలకు వ్యతిరేకం" అని మార్షల్ ప్రకటించారు. దీని ప్రాతిపదికన ఐరోపా దేశాలకు ఆర్థిక సహాయం అందించారు. మార్షల్ ప్రణాళిక పేరిట తరువాత నాలుగేళ్లలో 13,000 మిలియన్ డాలర్లు సహాయం పాశ్చాత్య ఐరోపా దేశాలకు అందించబడింది. 1948 నాటికి పదహారు ఐరోపా దేశాలు మరియు పాశ్చాత్య జర్మనీ యొక్క మూడు మండలాలు కలిసి ఐరోపా దేశాల ఆర్థిక సహకార సంస్థను (OEEC) ఏర్పాటు చేశాయి. మార్షల్ ప్రణాళిక సహాయం నాలుగు సంవత్సరాలు (1948-1952) కొనసాగింది. సోవియట్ రష్యా విదేశాంగ మంత్రి మోలోటోవ్ మార్షల్ ప్రణాళికను "డాలర్ సామ్రాజ్యవాదం" అని పిలిచారు. సోవియట్ యూనియన్ దృష్టిలో మార్షల్ ప్రణాళిక అమెరికా పలుకుబడిని వ్యాప్తి చేయడానికి పన్నిన ఒక కుట్రగా భావించబడింది.

మోలోటోవ్ ప్రణాళిక (Molotov Plan)

1947 సెప్టెంబర్‌లో మార్షల్ ప్రణాళికకు ప్రతిస్పందనగా సోవియట్ రష్యా 'కామిన్ ఫార్మ్' (*The Cominform* - the Communist Information Bureau) ను ఏర్పాటు చేసింది. ఇందులో అన్ని యూరోపియన్ కమ్యూనిస్టు పార్టీలు ప్రాతినిధ్యం వహించాయి. ఇది కమ్యూనిస్టుయేతర దేశాల మధ్య వాణిజ్యాన్ని నిరుత్సాహపరచడంతో పాటు దాని సభ్య దేశాలతో సైద్ధాంతిక మరియు భౌతిక అనుసంధానాలను రూపొందించడానికి ప్రయత్నించినది. 1949లో సోవియట్ రష్యా "మోలోటోవ్ ప్రణాళిక" పేరిట ఆర్థిక సహాయ ప్రణాళికను ముందుంచింది. సోవియట్ రష్యా మరియు దాని అనుచర దేశాల ఆర్థిక విధానాలను సమన్వయం చేయడానికి కామేకన్ (*Comecon* - Council of Mutual Economic Assistance) అనబడు మరొక సంస్థను ఏర్పాటు చేయబడింది.



జోసెఫ్ స్టాలిన్ మరియు మోలోటోవ్

(ఆ) సైనికఒప్పందాలు (Military Pacts)

వ్యూహాత్మక పొత్తులను ఏర్పరచుకోవడం ద్వారా తమ శిబిరాలను విస్తరించడానికి అగ్ర శక్తులచే ఉపయోగియించబడిన మరొక ముఖ్యమైన తంత్రము సైనిక ఒప్పందాలు. 1948లో తూర్పు ఐరోపాలో చెకోస్లోవేకియా ఒక్కటే ప్రజాస్వామ్య రాజ్యంగా ఉండినది. అది పెట్టుబడిదారీ కూటమి మరియు సోవియట్ యూనియన్లకు మధ్యవర్తిని తటస్థ దేశంగా ఉండినది. ఇక్కడ 1948 మేలో

12th_History_Telugu_Medium_Chapter_15.indd 314 21-04-2022 18:10:56

జరిగిన ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ విజయం సాధించింది. ఇది పాశ్చాత్య శక్తులను మరింత కలవరపరిచెను.

ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సంస్థ (North Atlantic Treaty Organisation (NATO))

అమెరికా మద్ధతు ఉన్నప్పటికీ, పాశ్చాత్య ఐరోపా దేశాలు అభద్రతాభావాన్ని పొందిఉండినవి. చెకోస్లోవేకియాలో కమ్యూనిస్ట్‌ల విజయం వారి భయాలను మరింత పెంచింది.

1952 నవంబర్ 1న, అమెరికా పసిఫిక్ ప్రాంతంలోని మార్షల్ దీవులలో ఎలుగెలాబ్ అటోల్‌పై ప్రపంచపు మొదటి హైడ్రోజన్ బాంబు "మైక్"ను విజయవంతంగా పరిక్షించింది. మూడు సంవత్సరాల తరువాత, 1955 నవంబర్ 22న సోవియట్ యూనియన్ (రష్యా) కూడా తన మొదటి హైడ్రోజన్ బాంబును పరిక్షించినది.

కావున, పాశ్చాత్య యూరోపియన్ దేశాలు సమిష్టి రక్షణాత్మక నిర్ణయం వైపు ఆసక్తిని చూపించాయి. 1948 మార్చిలో గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్, బెల్జియం, నెదర్లాండ్స్ మరియు లక్సెంబర్గ్ దేశాల ప్రతినిధులు బ్రస్సెల్స్‌లో సమావేశమై ఒక ఒప్పందంపై సంతకం చేసారు. ఈ ఒప్పందం సైనిక, రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక సహకారాలకు దోహదం చేసినది. కొంతకాలం తర్వాత అమెరికా, ఇటలీ, కెనడా, ఐస్లాండ్, డెన్మార్క్, నార్వే, ఐర్లాండ్ మరియు పోర్చుగల్ దేశాలు ఐదు బ్రస్సెల్స్ ఒప్పంద దేశాలతో చేరి నాటో సంస్థను ఏర్పరచినవి. నాటో సభ్యదేశాలలో ఏ ఒక్కరిపైన దాడి జరిగిననూ, అది వారందరిపై దాడిగా పరిగణించుటకు సభ్య దేశాలు అంగీకరించాయి మరియు వారి రక్షణ దళాలను ఉమ్మడి నాటో నియంత్రణలో ఉంచారు. ఈ సామూహిక రక్షణ అమరిక ఐరోపా లేదా ఉత్తర అమెరికాలో జరిగిన దాడులకు మాత్రమే వర్తిస్తుంది . వలసరాజ్యాల భూభాగాలలో జరుగు సంఘర్షణలను ఇందులో చేర్చలేదు. 1952లో గ్రీస్ మరియు టర్కీ నాటోలో చేర్చుకోబడినవి. 1955లో జర్మనీ కూడా నాటో సంస్థలో చేరింది.



1950లో నాటో సమావేశం

వార్సా ఒప్పంద సంస్థ

నాటో సంస్థలో పశ్చిమ జర్మనీ సభ్యదేశమగుటను ఒక ప్రత్యక్ష ముప్పుగా భావించిన సోవియట్ రష్యా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడానికి నిర్ణయించింది. 1955 మేలో సోవియట్ యూనియన్ మరియు దాని ఏడు ఐరోపా మిత్రదేశాలు "పరస్పర స్నేహం, సహకారం మరియు పరస్పర సహాయం" కాంక్షించి ఒక ఒప్పందంపై సంతకాలు చేసాయి. పోలాండ్ రాజధాని వార్సాలో ఈ ఒప్పందం సంతకం చేయబడడంతో దీనికి "వార్సా ఒప్పందం" అని పేరు పెట్టబడినది. సోవియట్ యూనియన్, అల్బేనియా, పోలాండ్, రొమేనియా, హంగరీ, తూర్పు జర్మనీ, చెకోస్లోవేకియా మరియు బల్గేరియా వార్సా ఒప్పందంలోని సభ్య దేశాలగును. వార్సా సభ్య దేశాలలో ఏదైనా ఒక సభ్య దేశం బయటి శక్తులచే దాడి చేయబడినప్పుడు దాని రక్షణకు ఇతర సభ్య దేశాలు సహాయంగా రావాలని ఈ ఒప్పందం అన్ని సభ్య దేశాలకు పిలుపునిచ్చింది. సోవియట్ యూనియన్‌కు చెందిన మార్షల్ ఇవాన్ ఎస్. కొనేవ్ ఆధ్వర్యంలో ఐక్య సైనిక దళం ఏర్పాటుచేయబడినది.



మధ్య మరియు తూర్పు ఐరోపా దేశాల సమావేశం

12th_History_Telugu_Medium_Chapter_15.indd 315 21-04-2022 18:10:56

సోవియట్ యూనియన్ కుప్పకూలిన 1991 సం॥ వరకు వార్సా ఒప్పందం కార్యాచరణలో ఉండినది.

ఆగ్నేయాసియా దేశాల ఒప్పంద సంస్థ (South East Asian Treaty Organisation (SEATO))

1949లో చైనా మావో నాయకత్వంలో కమ్యూనిస్టు దేశంగా మారింది. చైనా నుండి కొరియా వరకు కమ్యూనిజం వ్యాపించింది. ఆసియా ప్రాంతంలో కమ్యూనిజం వ్యాప్తి ద్వారా అప్రమత్తమైన అమెరికా 1951 సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియా మరియు న్యూజిలాండ్లతో కలిసి త్రైపాక్షిక సైనిక కూటమి అను ఒక సైనిక ఒప్పందమును చేసుకున్నది. (ఇది ANZUS ఒప్పందం అని పిలువబడినది). 1954లో అమెరికా జాతీయవాద చైనా (తైవాన్)తో పరస్పర రక్షణ ఒప్పందంపై సంతకం చేసింది. దీని ప్రకారం కమ్యూనిస్ట్ చైనాచే తైవాన్‌పై దాడి జరుపబడినప్పుడు అమెరికా తైవాన్‌కు సహాయం చేయును.

1954 సెప్టెంబరులో యుఎస్ఎ, ఫ్రాన్స్, గ్రేట్ బ్రిటన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఫిలిప్పీన్స్, థాయిలాండ్ మరియు పాకిస్తాన్ దేశాలు సంయుక్తంగా ఆగ్నేయాసియా దేశాల ఒప్పందం (సీటో) అను ఒక సంస్థను స్థాపించినవి. సీటో ఆసియా–పసిఫిక్ ప్రాంతంలో నాటో యొక్క ప్రతిరూపంగా చూడబడినది. ఆసక్తికరంగా రెండు ఆగ్నేయాసియా దేశాలు, ఫిలిప్పీన్స్ మరియు థాయిలాండ్ మాత్రమే సీటోలో సభ్యత్వం తీసుకున్నాయి. మిగతా దేశాలు అందులో భాగం కావడానికి నిరాకరించాయి. సీటో కూటమి ప్రధాన కార్యాలయం బ్యాంకాక్‌లో ఉండినది. సీటో ఒక ఆలోచన కేంద్రంగా సంప్రదింపుల కోసం మాత్రమే ఉనికిలో ఉండినది. దేశంలో ఏర్పడు అంతర్గత సమస్యలను సంబంధిత దేశాలే పరిష్కరించుకోవాలి. కాబట్టి సీటో నాటో అలాగా ప్రజాధరణ పొందలేదు. వియత్నాం యుద్ధం ముగియడంతో, సీటో 1977లో రద్దు చేయబడింది.



మనీలాలో సీటో సమావేశం

కేంద్ర ఒప్పంద సంస్థ (సెంటో) (Central Treaty Organisation (CENTO))

1955 ఫిబ్రవరిలో ఇరాక్ మరియు టర్కీ దేశాలు బాగ్దాద్ వద్ద "పరస్పర సహకార ఒప్పందం"పై సంతకాలు చేసాయి. ఆ ప్రాంతంలో గల అన్ని దేశాలకు సభ్యత్వం అవకాశాలు కల్పించబడినది. గ్రేట్ బ్రిటన్ ఏప్రిల్‌లో ఒప్పందంలోనికి చేరింది. క్రమంగా పాకిస్తాన్ మరియు ఇరాన్ చేరాయి. కమ్యూనిస్ట్ ప్రభావాన్ని తనిఖీ చేయడం వీరి లక్ష్యం అగును. 1958లో మధ్యప్రాచ్యంలో జరిగిన కొన్ని వరుస సంఘటనలు ప్రాంతీయ స్థిరత్వాన్ని అస్థిరపరచినవి. అవి: ఈజిప్ట్–సిరియా ఐక్యం, ఇరాక్‌లో ఏర్పడిన విప్లవం మరియు లెబనాన్‌లోని పౌర ఆందోళన. ఈ పరిణామాలకు ప్రతిస్పందనగా అమెరికా లెబనాన్ రాజకీయాలలో జోక్యం చేసుకుంది. ఇరాక్ మినహా బాగ్దాద్ ఒప్పందంలోని మిగతా సభ్యులు యుఎస్ జోక్యాన్ని ఆమోదించింది. కాబట్టి, ఇరాక్ ఈ ఒప్పందం నుండి వైదొలిగింది. ఫలితంగా బాగ్దాద్ ఒప్పందంలోని ఇతర దేశాలు కలిసి కేంద్ర ఒప్పంద సంస్థ (CENTO) ను ఏర్పరచినవి. దాని ప్రధాన కార్యాలయం టర్కీలోని అంకారాకు మార్చబడింది. ఈ సంస్థకు అమెరికా మద్దతును కొనసాగించింది. కానీ, సంస్థలో సభ్యత్వం పొందలేదు. 1979లో ఇరాన్‌లో ఏర్పడిన విప్లవం షా రాజు యొక్క పరిపాలనను అంతమొందించింది. క్రమంగా ఇరాన్ కూడా సెంటో నుండి వైదొలిగింది. సంస్థ చురుకుగా పనిచేయకపోవడంతో పాకిస్తాన్ కూడా అదే సంవత్సరంలో సంస్థ నుండి వైదొలిగింది. సెంటో అధికారికంగా 1979లో రద్దు చేయబడింది.

12th_History_Telugu_Medium_Chapter_15.indd 316 21-04-2022 18:10:56

(ఈ) ప్రచారాలు (Propaganda)

ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో అమెరికా మరియు సోవియట్ రష్యా దేశాలు తమ భావజాలాన్ని వ్యాప్తిజేయడానికి, ప్రత్యర్థుల విలువలు మరియు ఆదర్శాలను విమర్శించునపుడు ప్రచారాన్ని సమర్థవంతమైన సాధనంగా ఉపయోగించాయి. అమెరికా గొప్పదనాన్ని వివరించెడి విలువలు సినిమా, దూరదర్శిని, సంగీతం, సాహిత్యం మరియు కళల ద్వారా ప్రచారం చేయబడినది. పెట్టుబడిదారీ విధాన భావజాలం ప్రోత్సహించబడింది. అమెరికా రాజకీయ, సామాజిక భావజాలం మరియు ఆర్థిక వ్యవస్థ మూలంగా కమ్యూనిజంను ఖండించినది. సోవియట్ రష్యాలో సోషలిస్ట్ చట్టంలోని సామూహిక పని మరియు సామూహిక నాయకత్వం గొప్పదనే ప్రచారం ప్రోత్సహించబడింది. ప్రజాస్వామ్యం మరియు మార్కెట్ ఆర్థిక వ్యవస్థలు పెట్టుబడిదారీ విధాన దోపిడీకి వేయబడిన ముసుగు అని విమర్శింపబడెను.

(ఈ) గూఢచర్యం (Espionage)



సిఐఎ ప్రధాన కార్యాలయం

రెండు అగ్రశక్తులు ప్రత్యర్థి దేశాల సైనిక రహస్యాలు మరియు ప్రభుత్వ రికార్డుల వివరాలను సేకరించడానికి గూఢచర్యంను ముఖ్యమైన సాధనంగా ఉపయోగించాయి. ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో రెండు అగ్రశక్తులు బలమైన గూడచర్య వ్యవస్థలను నిర్వహించాయి. అమెరికాలో 1947లో కేంద్ర గూఢచర్య సంస్థ (సిఐఎ) స్థాపించబడింది మరియు సోవియట్ యూనియన్ యొక్క కోమిటెట్ గోసుదార్స్నోయ్ బెజోపాస్నోస్టి (కెజిబి), లేదా 'జాతీయ భద్రత కమిటీ' 1954లో ఏర్పాటు చేయబడినది. గూఢచర్య యుద్ధాలు పరస్పర అనుమానం మరియు ద్వేషాలను పెంచాయి. గూఢచారులను హీరోలు మరియు విలన్లుగా చిత్రీకరిస్తూ భారీ చలనచిత్రాలు మరియు నవలలు విడుదల చేయబడినవి. (ఉదా. జేమ్స్ బాండ్ సినిమాలు)



కెజిబి కార్యాలయం

(ఉ) యుద్ధోన్మాదం (యుద్ధ కవ్వింపు చర్యలు Brinkmanship)

బ్రింక్ మ్యాన్షిప్ అను పదం ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో నిరంతరం ఉపయోగించబడినది. అమెరికా ప్రభుత్వ పాలన అధికారి జాన్ ఫోస్టర్ డల్లెస్ 1956లో 'లైఫ్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ పదాన్ని ఉపయోగించారు. దౌత్యంలో "యుద్ధం అంచు వరకు వెళ్ళడానికి భయపడితే, మీరు ఓడిపోయినట్లు పరిగణించబడుతుంది" అని చెప్పినారు. దీనికి ఒక సంఘటనను ఉదాహరణగా చెప్పవచ్చును. 1962లో సోవియట్ యూనియన్ క్యూబాలో అణు క్షిపణులను దాచి ఉంచింది. ఇది దాదాపు అణు యుద్ధమునకు దారితీసినది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు క్యూబా చుట్టూ నావికా దళాలను మోహకరించడం ద్వారా ప్రతిస్పందించినది. చివరగా, అనేక చర్చల తరువాత క్యూబా నుండి క్షిపణులు తొలగించబడినవి.

యుద్ధం అంచు వరకు వెళ్ళుట (బ్రింక్‌మన్‌షిప్) అంటే ఒక సంఘటన తనకు ప్రయోజనకరంగా రూపొందాలనెడి ఉద్దేశ్యంతో, ఆ ప్రమాదకరమైన సంఘటన నిజంగానే యుద్ధానికి దారితీసే విధంగా పరిస్థితులను సృష్టించుట అని అర్థము. ఇది అంతర్జాతీయ రాజకీయాలు, విదేశాంగ విధానం మరియు సైనిక వ్యూహాలలో సంభవిస్తుంది. మరియు అణు ఆయుధాల ముప్పును కూడా కలిగి ఉంటుంది.

12th_History_Telugu_Medium_Chapter_15.indd 317 21-04-2022 18:10:56



క్యూబా క్షిపణి సంక్షోభం

(ఊ) పరోక్ష యుద్ధాలు (Surrogate Wars)

అమెరికా మరియు సోవియట్ యూనియన్ ప్రచ్ఛన్న యుద్ధ వ్యూహంలో భాగంగా పరోక్ష యుద్ధాలు లేదా ప్రాక్సీ యుద్ధాలను ప్రోత్సహించాయి. దీనికి సరియైన ఉదాహరణలు ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో జరిగిన కొరియన్ యుద్ధం (1950-53) మరియు వియత్నాం (1955-75) యుద్ధాలగును. ఈ రెండు యుద్ధాలలో ఉత్తర కొరియా మరియు ఉత్తర వియత్నాంలో ఉండిన కమ్యూనిస్ట్ ప్రభుత్వాలకు సోవియట్ యూనియన్ మద్దతునిచ్చింది. అమెరికా దక్షిణ కొరియా మరియు దక్షిణ వియత్నాం ప్రాంతాలకు సహాయంగా నిలిచింది. ఈ యుద్ధాల పలితంగా భారీ ప్రాణనష్టం మరియు ఆర్థికనష్టాలు ఏర్పడడంతో పాటు, అవి పౌర యుద్ధాలుగా మారినవి. ఈ యుద్ధాల సమయమున అంతర్జాతీయ అభిప్రాయాలు సమీకరించబడినాయి. వియత్నాం వ్యతిరేక నిరసనలు అమెరికా మరియు పశ్చిమ ఐరోపా దేశాల రాజకీయాలు, సమాజం మరియు సంస్కృతిపై లోతైన ప్రభావాన్ని ఏర్పరచింది.

15.3 మూడవ ప్రపంచ దేశాలు మరియు అలీనోద్యమం

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత, ఆసియా, ఆఫ్రికా మరియు లాటిన్ అమెరికాకు చెందిన అనేక వలస దేశాలు సామ్రాజ్యవాద పాలన నుండి విముక్తిని పొందాయి. కొత్తగా ఏర్పడిన స్వతంత్ర దేశాలు అమెరికాసంయుక్త రాష్ట్రాలు మరియు సోవియట్ యూనియన్‌ల ప్రచ్ఛన్న యుద్ధ వ్యూహంతో కలత చెందాయి. ఈ అగ్రశక్తుల శిబిరాలను సామ్రాజ్యవాదం యొక్క మరొక రూపంగా తలచి, వాటి రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాయి. 1952లో ఫ్రెంచ్ చరిత్రకారుడు మరియు జనాభా లెక్కల పరిశీలకుడు అయిన ఆల్ఫ్రెడ్ సావీ చేత సృష్టించబడిన 'మూడవ ప్రపంచ దేశాలు' అను పేరుతో ఈ దేశాలు తమను సంబోధించుకొన్నాయి. మూడవ ప్రపంచ దేశాలు తమ విదేశీ వ్యవహారాల్లో స్వతంత్ర మరియు తటస్థ విధానాన్ని అనుసరించాలని నిర్ణయించుకున్నాయి.

అలీనోద్యమం (Non-Aligned Movement (NAM))



బాండుంగ్ సమావేశం

1955లో ఇండోనేషియాలోని బాండుంగ్‌లో జరిగిన మొదటి ఆఫ్రో-ఆసియా సమావేశంలో ఈజిప్ట్‌తో సహా, ఇండియా, ఇండోనేషియా, ఇరాక్ మరియు చైనా వంటి క్రొత్త స్వతంత్ర దేశాలు ఎక్కువగా పాల్గొన్నాయి. ఈ 29 ఆఫ్రికా, ఆసియా దేశాలు కలిసి, వలసవాదం, వర్ణవివక్ష మరియు ప్రచ్ఛన్న యుద్ధాల వలన పెరుగుతున్న ఉద్రిక్తతలను ఖండించాయి. ఈ సమావేశం 'ప్రపంచ శాంతి మరియు సహకారాన్ని ప్రోత్సహించే ఒక ప్రకటన'ను వెలువరించింది. ఇందులో నెహ్రూ యొక్క పంచశీల సూత్రాలు మరియు ప్రచ్ఛన్న యుద్ధంలో తటస్థంగా ఉండటానికి ఉమ్మడి ప్రతిజ్ఞ చేర్చబడింది. బాండుంగ్ సమావేశంలో తీర్మానించిన పది సూత్రాలు, తరువాత 'అలీనోద్యమ మార్గదర్శక సూత్రాలు' అయ్యాయి.

12th_History_Telugu_Medium_Chapter_15.indd 318 21-04-2022 18:10:57

1953లో వి.కె.కృష్ణ మీనన్ "అలీనోద్యమం" అనే పదాన్ని ఐక్యరాజ్యసమితి ప్రసంగంలో ప్రస్తావించెను.

బాండుంగ్ సమావేశంలోని పది సూత్రాల ఆధారంగా ఆలీనోద్యమ మొదటి శిఖరాగ్ర సమావేశం 1961 సం॥ యుగోస్లేవియా రాజధాని బెల్గ్రేడ్‌లో జరిగింది. అలీనోద్యమం స్థాపనలో భారతదేశానికి చెందిన జవహర్‌లాల్ నెహ్రూ, ఇండోనేషియాకు చెందిన సుకర్నో, ఈజిప్ట్‌కు చెందిన గమల్ అబ్దుల్ నాజర్, ఘనాకు చెందిన క్వామినుక్రుమావ్ మరియు యుగోస్లేవియాకు చెందిన జోసిప్ బ్రోజ్ టిటో అను ఐదుగురు సభ్యులు ముఖ్యపాత్ర పోషించారు. అలీనోద్యమం యొక్క లక్ష్యం 'ప్రపంచ రాజకీయాల్లో స్వతంత్ర మార్గాన్ని సృష్టించడం' అగును. అలీనోద్యమంలో 'సామ్రాజ్యవాదం మరియు వలసవాదం అంతం, అంతర్జాతీయ శాంతి మరియు భద్రత మరియు నిరాయుధీకరణను ప్రోత్సహించడం, జాత్యహంకారం మరియు జాతి వివక్షను అంతం చేయడం" వంటి చాలా ముఖ్యమైన లక్ష్యాలు చేర్చబడింది. బెల్గ్రేడ్ సమావేశం ముగింపులో విడుదల చేసిన ప్రకటనలో సభ్యదేశాలు అగ్రశక్తులతో ఏదైనా సైనిక ఒప్పందాలను చేయడం లేదా తమ భూభాగాల్లో సైనిక స్థావరాన్ని నిర్మించడానికి అగ్రశక్తులను అనుమతించడం చేయరాదని స్పష్టం చేసింది.



మొదటి అలీనోద్యమ సమావేశం, బెల్గ్రేడ్

అలీనోద్యమ మార్గదర్శకులు 1955 బాండుంగ్ సదస్సులో క్రింద ఇవ్వబడిన అంశాలను అలీనోద్యమం యొక్క లక్ష్యాలు మరియు ఉద్దేశాలుగా నిర్ణయించారు.

- మానవ ప్రాథమిక హక్కులను మరియు ఐక్యరాజ్యసమితి యొక్క అధికార శాసన (చార్టర్) లక్ష్యాలు మరియు సూత్రాలను గౌరవించుట.
- అన్ని దేశాల సార్వభౌమాధికారం మరియు ప్రాదేశిక సమగ్రతను గౌరవించుట
- పెద్ద, చిన్న అనే తేడా లేకుండా అన్ని జాతులు మరియు అన్ని దేశాలు సమానం అని గుర్తించుట.
- ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండుట లేదా తలదూర్చక ఉండుట.
- ఐక్యరాజ్యసమితి యొక్క అధికార శాసనానికి అనుగుణంగా, వ్యక్తిగతంగా లేదా సమిష్టిగా, ప్రతి దేశం తనను తాను రక్షించుకునే హక్కును గౌరవించుట.
- అగ్ర శక్తుల యొక్క నిర్దిష్ట ప్రయోజనాలను నెరవేర్చడానికి సమిష్టి రక్షణ ఒప్పందాలను ఉపయోగించకుండుట.
- ఏ దేశమైనను వాటి రాజకీయ స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్రతకు ముప్పు కలిగించెడి సైనిక ఒప్పందాలు, బెదిరింపుదాడులు వంటి దూకుడు చర్యలకు పాల్పడరాదు. ఒక దేశం మరొక దేశంనకు వ్యతిరేకంగా ఒత్తిడులను సృష్టించకుండుట.
- అన్ని అంతర్జాతీయ వివాదాలకు శాంతియుత మార్గాల ద్వారా పరిష్కారం కనుగొనబడవలెను. చర్చలు, సయోధ్య, మధ్యవర్తిత్వం,న్యాయ పరిష్కారం లేదా ఐక్యరాజ్యసమితి యొక్క చార్టరుకు అనుగుణంగా ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన ఇతర శాంతియుత మార్గాల ద్వారా పరిష్కారం కనుగొనబడాలి.
- పరస్పర ఆసక్తి మరియు సహకారాన్ని ప్రోత్సహించడం.
- న్యాయం మరియు అంతర్జాతీయ కట్టుబాట్లకు గౌరవమిచ్చుట.

12th_History_Telugu_Medium_Chapter_15.indd 319 21-04-2022 18:10:57

ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో, అమెరికా మరియు సోవియట్ యూనియన్ అధికార రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా అలీనోద్యమం పనిచేసింది. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కావడంతో అలీనోద్యమం యొక్క అనవసరం లేకపోయింది.

నెహ్రూ యొక్క పంచశీల (ఐదు సూత్రాలు) విధానం: 1. సభ్యదేశాల ప్రాదేశిక సమగ్రత మరియు సార్వభౌమత్వానికి పరస్పర గౌరవం 2. పరస్పర దురాక్రమణ చేయకుండుట. 3. దేశీయ వ్యవహారాల్లో పరస్పర జోక్యం లేకుండుట. 4. సమానత్వం మరియు పరస్పర ప్రయోజనం 5. శాంతియుత సహజీవనం

15.4 ఐక్యరాజ్యసమితి మరియు అంతర్జాతీయ వివాదాలు

నానాజాతి సమితి వైఫల్యాన్ని రెండవ ప్రపంచ యుద్ధం నిరూపించింది. ఇదే విధమైన మరొక యుద్ధము భవిష్యత్తులో జరుగకుండుటకు సమర్థవంతమైన సంస్థ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను ప్రపంచ నాయకులు గ్రహించారు. వాషింగ్టన్లోని జార్జ్‌టౌన్‌నందు డుంబార్టన్ ఓక్స్ అను ఒక భవనంలో చైనా, సోవియట్ యూనియన్, అమెరికా మరియు ఇంగ్లాండు ప్రతినిధులు సమావేశమయ్యారు. (ఆగష్టు 21–అక్టోబర్ 7, 1944) మరియు ప్రపంచ సంస్థ కోసం ప్రతిపాదనలు సూత్రీకరించబడింది. 1943వ సం॥ మాస్కో ప్రకటన నానాజాతి సమితి స్థానంలో ఒక అంతర్జాతీయ సంస్థ ఉండాల్సిన అవసరాన్ని గుర్తించింది. అనంతరం 1945 ఫిబ్రవరిలో జరిగిన యాల్టా సదస్సులో భద్రతా మండలి ఓటింగు నిర్ణయాల వ్యవస్థ మరియు కొన్ని ఇతర సమస్యలు గురించిన ప్రశ్నలు లేవనెత్తబడెను. 1945 ఏప్రిల్‌లో జరిగిన శాన్ ఫ్రాన్సిస్కో సమావేశంలో వీటికి సంబంధించిన వివాదాలు, చర్చలు నిర్వహించి, ఐక్యరాజ్యసమితి స్థాపనకు శాసనము ఖరారు చేయబడెను.



యాల్టా సమావేశం



ట్రిగ్వేలై – ఐ.రా.స. కార్యదర్శి

1945 అక్టోబర్ 24 న ఐక్యరాజ్యసమితి 51 మంది సభ్యులతో ఉదయించినది. ఐక్యరాజ్యసమితి యొక్క ప్రధాన అంగాలు: సాధారణ సభ, భద్రతా మండలి, ఆర్థిక మరియు సాంఘిక మండలి, విశ్వసనీయత సమితి, అంతర్జాతీయ నాయస్థానము, మరియు ఐక్యరాజ్య సచివాలయము. నార్వేజియన్ విదేశాంగ మంత్రియగు ట్రిగ్వేలై ఐక్యరాజ్యసమితి యొక్క మొదటి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఐక్యరాజ్యసమితి దాని ప్రధాన అంగాలతో పాటు ప్రస్తుతం 15 ప్రత్యేక సంస్థలను కలిగి ఉంది. వాటిలో కొన్ని ప్రముఖ సంస్థలు: అంతర్జాతీయ కార్మిక సంస్థ (ILO – జెనీవా), ఆహారం మరియు వ్యవసాయ సంస్థ (FAO – రోమ్), అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF – వాషింగ్టన్(డి.సి)), ఐక్యరాజ్య విద్య, వైజ్ఞానిక మరియు సాంస్కృతిక సంస్థ (యునెస్కో–పారిస్) ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO – జెనీవా), మరియు ప్రపంచ బ్యాంక్ (వాషింగ్టన్ D.C).

అంతర్జాతీయ వివాదాలు పరిష్కరించడంలో ఐక్యరాజ్యసమితి పాత్ర (Role of UNO in resolving Global disputes)

"యుద్ధాలు మనుషుల మనస్సులలో మొదలవుతాయి కాబట్టి, ఆ మనుషుల మనస్సులలోనే శాంతి సంరక్షణ వైఖరులు నిర్మించబడాలి". (ఐ.రా.స. రాజ్యాంగం యొక్క ముందుమాట).

12th_History_Telugu_Medium_Chapter_15.indd 320 21-04-2022 18:10:57

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం (UNO Headquarters)



ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం, న్యూయార్క్

ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభ సమయంలో ఐక్యరాజ్యసమితి ఉదయించినది. ఈ సమయంలో యుద్ధాలు నివారించడంలో ఐక్యరాజ్యసమితి ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది. కానీ, భద్రతా మండలి శాశ్వత సభ్యుల మధ్య ఉన్న వివాదాలలో జోక్యం చేసుకోకుండా ఐ.రా.స. మౌనంగా ఉండినది. ఐక్యరాజ్య శాంతి సంరక్షణ దళము అను సైన్యంను ఐక్యరాజ్యసమితి కలిగియుంది. ఈ శాంతి సంరక్షణ దళమునకు అవసరమైన సైనికులను ఐ.రా.స. సభ్య దేశాలు పంపించాయి. ఐ.రా.స. సైనికులు లేత నీలం రంగు శిరస్త్రాణాలు ధరించినందువలన, లేత నీలి శిరస్త్రాణదారులు (బ్లూ హెల్మెట్) అని పిలువబడిరి.

పాలస్తీనా సమస్య (Problem of Palestine)

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత యూదులు పాలస్తీనాలో తమకు ఒక మాతృభూమి కావాలని కోరినారు. యూదుల ఈ కోర్కెలను అరబ్బులు వ్యతిరేకించారు. కాబట్టి ఈ సమస్య ఐ.రా.స. ముందుంచబడింది. 1947 మేలో, ఐ.రా.స. జనరల్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించి, పాలస్తీనా సమస్య గురించి దర్యాప్తు చేసి సిఫార్సులు చేయడానికి ఒక ప్రత్యేక కమిటీని (UNSCOP) ఏర్పాటుచేసింది. UNSCOP కమిటీ నివేదికల ప్రకారం 85 శాతం భూమి అరబ్బుల అధీనములోను, 5.8 శాతం భూమి మాత్రమే యూదుల అధీనములోను ఉండినది. వాస్తవాలు ఇలా ఉన్నప్పటికీ పాలస్తీనా రెండు



అరబ్ శరణార్థులు

రాష్ట్రాలుగా విభజించబడాలని, మెజారిటీ అరబ్బులు తమ భూమిని యూదులకు అప్పగించాలని కమిటీ సిఫారసులు చేసినది. ప్రతిపాదించబడ్డ ఈ ప్రణాళిక ప్రకారం 45 శాతం భూమిలో అరబ్బుదేశం, 55 శాతం భూమిలో యూదుదేశం ఉంటుంది. దీనివలన 1948 మే 14న ఇజ్రాయెల్ అనే కొత్త దేశం ఏర్పడింది.

జాతీయవాద చైనాకు గుర్తింపు (Recognition to Nationalist China)



చియాంగ్ -కై-షేక్‌తో రూజ్‌వెల్ట్ మరియు చర్చిల్

1949లో, మావో త్సే తుంగ్ చైనా ప్రధాన భూభాగంలో కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో, చియాంగ్ కై-షేక్ ఫార్మోసా ద్వీపానికి పారిపోయారు. అచ్చట అతను జాతీయవాద ప్రభుత్వం ఏర్పరచి, నాయకత్వం వహించారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కమ్యూనిస్ట్ చైనా ప్రతినిధికి బదులుగా జాతీయవాద చైనా ప్రతినిధిని భర్తీ చేయండని సోవియట్ యూనియన్ ప్రతిపాదించింది. భద్రతా మండలి అంగీకరించకపోవడంతో, సోవియట్ యూనియన్, భద్రతా మండలి మరియు ఐక్యరాజ్యసమితి

12th_History_Telugu_Medium_Chapter_15.indd 321 21-04-2022 18:10:57

యొక్క ఇతర అన్ని అంగాలను బహిష్కరించాలని నిర్ణయించుకుంది. చివరకు చైనా గణతంత్ర రాజ్యం 1971 సం॥లో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యురాలిగా మారింది.

కొరియన్ యుద్ధం (1950-53)

1910 నుండి జపాన్‌చే పరిపాలించబడిన కొరియా 1945లో 38వ సమాంతర రేఖను కేంద్ర బిందువుగా చేసుకొని రెండు మండలాలుగా విభజించబడింది. మూడవ వంతు జనాభా మరియు పరిశ్రమలో ఎక్కువ భాగం కలిగియున్న ఉత్తర మండలాన్ని సోవియట్ యూనియన్ ఆక్రమించింది. జనాభాలో మూడింట రెండు వంతుల మంది మరియు ఎక్కువ వ్యవసాయ ప్రాంతాలతో కూడిన దక్షిణ మండలాన్ని అమెరికా సంయుక్త రాష్ట్రాలు తన ఆధీనంలో ఉంచుకొంది. ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణలో జరిగిన ఎన్నికలలో సింగ్‌మన్ రీ దక్షిణకొరియా అధ్యక్షుడయ్యాడు. ఉత్తర కొరియాలో, సోవియట్ యూనియన్ కిమ్ ఇల్ సుంగ్ నేతృత్వంలో పీపుల్స్ డెమోక్రటిక్ రిపబ్లిక్ అను కమ్యూనిస్ట్ ప్రభుత్వంను ఏర్పాటు చేసింది. తరువాత రష్యన్లు మరియు అమెరికన్లు కొరియా భూభాగంలో తమ బలగాలను ఉపసంహరించుకున్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు దేశం మొత్తాన్ని సైనిక చర్యతో ఏకం చేయడం తన ఆశయమని బహిరంగంగా ప్రకటించాడు. 1950 జూన్ 25న ఉత్తర కొరియా సేనలు దక్షిణ కొరియాపై దాడి చేయడంతో బహిరంగ యుద్ధం ప్రారంభమైంది.



కొరియన్ యుద్ధం

భద్రతా మండలి వెంటనే సమావేశమైంది. సోవియట్ యూనియన్ రష్యా హాజరు లేకుండనే సభ్యులు ఒక తీర్మానాన్ని ఆమోదించి, పోరాటాన్ని ముగించాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో సహాయం చేయమని ఐ.రా.స. సభ్యులు కోరబడిరి. పదహారు సభ్య దేశాలు తమ బలగాలను పంపించాయి. నలభై ఐదు దేశాలు ఏదో ఒక రూపంలో సహాయం అందించాయి. అమెరికన్ జనరల్ మాక్ ఆర్థర్ ఐక్యరాజ్యసమితి దళాలకు నాయకత్వం వహించారు. 1950 ఆగష్టులో సోవియట్ రష్యా భద్రతా మండలికి తిరిగి రావడంతో అమెరికా చొరవతో 'శాంతి కోసం ఐక్యత' తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ ఆమోదించింది. తద్వారా భద్రతా మండలి సంక్షోభ సమయంలో జోక్యం చేసుకొని ఒప్పందం ఏర్పరచలేని అత్యవసర సమయంలో అవసరమైతే సాయుధ దళం వాడకాన్ని జనరల్ అసెంబ్లీ సిఫార్సు చేసింది. సోవియట్ యూనియన్ దీనిని చట్టవిరుద్ధంగా పరిగణించింది. 1953 జూలైలో యుద్ధ విరమణ ఒప్పందం కుదరడంతో పోరాటం ముగిసింది. ఈ యుద్ధం జనరల్ అసెంబ్లీ యొక్క ప్రాముఖ్యతను పెంచింది.

సూయజ్ కాలువ సంక్షోభం, 1956 (Suez Crisis, 1956)



సూయజ్ కాలువ

సూయజ్ కాలువ ఎర్ర సముద్రాన్ని మధ్యధరా సముద్రంతో కలుపుతుంది. ఈజిప్టు పాషా అనుమతితో ఫ్రెంచ్ దేశస్తుడైన ఫెర్డినాండ్ డి లెస్సెప్స్ చేత ఈ కాలువ నిర్మించబడెను. తరువాత దీని యాజమాన్యం బ్రిటిష్ వారికి మారింది. ఇది ఆసియా మరియు ఐరోపా మధ్య ప్రధాన సముద్రమార్గం. 1956 జూలైలో ఈజిప్టు అధ్యక్షుడు

12th_History_Telugu_Medium_Chapter_15.indd 322 21-04-2022 18:10:57

గమల్ అబ్దేల్ నాజర్ సూయజ్ కాలువను జాతీయం చేశాడు. ఇది అప్పటి వరకు ఆంగ్లో-ఫ్రెంచ్ సూయజ్ కెనాల్ కార్పొరేషన్ అనెడి ప్రైవేటు యాజమాన్యంలో ఉంది. దీనివలన అక్టోబర్ 29న ఇజ్రాయెల్ సైన్యం సినాయ్ ద్వీపకల్పంపై దాడి చేసింది. మరుసటి రోజు ఫ్రెంచ్ మరియు బ్రిటిష్ విమానాలు ఈజిప్టు వైమానిక స్థావరాలపై బాంబు దాడి చేసాయి. 1956 నవంబర్ 5న ఈజిప్టు నౌకాశ్రయ పట్టణం సేడ్‌లో బ్రిటిష్ మరియు ఫ్రెంచ్ దళాలు దిగాయి. ఈ సమస్య భద్రతా మండలికి తీసుకొని వెళ్ళబడింది. కాని బ్రిటన్ మరియు ఫ్రాన్స్ దేశాలు వీటో అధికారంతో ఈ తీర్మానాన్ని అడ్డుకొన్నాయి. ఈ పరిస్థితిలో సోవియట్ కూడా దండయాత్ర చేస్తుందేమోనని భయపడిన జనరల్ అసెంబ్లీ అమెరికా చొరవతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఈజిప్టుపై దండయాత్రను ఖండించింది. ఇజ్రాయెల్, గ్రేట్ బ్రిటన్ మరియు ఫ్రాన్స్ పోరాటం ఆపి, ఈజిప్ట్ నుండి దళాలను ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకున్నాయి. జనరల్ అసెంబ్లీ UNEF అని పిలువబడిన ఐక్యరాజ్య అత్యవసర దళాన్ని సృష్టించడానికి ఓటు వేసింది. ఈ దళం పోరాటం కొరకు కాదు శాంతిని కాపాడుట కొరకు సమస్యకు పరిష్కారం పొందడానికి ఇరుపక్షాల అంగీకీరంతో ఈ దళం పని చేయును. డిసెంబర్ 22న బ్రిటిష్ మరియు ఫ్రెంచ్ దళాలను ఐరాస దళం ఖాళీ చేయించింది మరియు 1957 మార్చిలో ఇజ్రాయెల్ దళాలను ఉపసంహరించుకునేటట్లు చేసింది. నాజర్ పాన్-అరబ్ మరియు ఈజిప్టు జాతీయవాదం యొక్క విజేతగా, కథానాయకుడిగా ఉద్భవించాడు.

హంగేరియన్ సంక్షోభం, 1956 (Hungarian Crisis, 1956)

స్టాలిన్ పాలనలో ప్రధానమంత్రిగా నియమించబడ్డ హంగేరియన్ నాయకుడు రాకోసి 1953లో పదవీచ్యుతుడైనాడు. దీని పలితంగా ఇమ్రే నాగి ప్రధానమంత్రిగా ఎన్నుకోబడినారు. కానీ, అతనికి ప్రభుత్వం నుండి రష్యన్లు నుండి మద్దతు లభించలేదు. రాకోసి కమ్యూనిస్ట్ పార్టీ నియంత్రణను కొనసాగించాడు. రాకోసి యొక్క రాజీనామా కోరుతూ జరిగిన నిరసనకు రచయితలు మరియు మేధావులు నాయకత్వం వహించారు. 1956 జూలైలో రాకోసి అధికారం నుండి తొలగించబడినప్పటికీ వ్యతిరేకత కొనసాగింది. కొద్దిమంది మేధావులు కలిసి 23న బుడాపెస్ట్ నందుతిరుగుబాటు చేసిరి.



హంగేరియన్ తిరుగుబాటు

ఇది శాంతియుతప్రదర్శనగాప్రారంభమైనప్పటికీ త్వరలోనే సోవియట్ రష్యాకు మరియు దాని కీలుబొమ్మ ప్రభుత్వమగు హంగేరీ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా జాతీయంగా అభివృద్ధి చెందింది. అక్టోబర్ 26న ఇమ్రీనాగీ మళ్ళీ ప్రధానమంత్రి కావడానికి రష్యన్లు అంగీకరించారు. అతను తన కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత బహుళ పార్టీ వ్యవస్థను పరిచయం చేస్తూ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసాడు. ఈ చర్యతో ఆగ్రహించిన సోవియట్ రష్యా నవంబర్ 4న తన సైన్యాన్ని హంగేరీకి పంపి తిరుగుబాటును అణచివేసింది.

సూయజ్ కాలువ వ్యవహారంలో ఆంగ్లో-ఫ్రెంచ్-ఇజ్రాయెల్ దేశాలు ఈజిప్టుపై దాడి చేసిన సమయంలోనే హంగేరియన్ తిరుగుబాటు సంభవించింది. ఈ విషయం భద్రతా మండలి దృష్టికి తీసుకొనపోవగా హంగరీ నుండి రష్యన్ దళాలను వెంటనే ఉపసంహరించుకోవాలనదిగా కోరాలని భద్రతా మండలి నిర్ణించింది. భద్రతా మండలి తీర్మానమును రష్యన్లు వీటో అధికారంతో అడ్డుకోవడంతో, తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ ఆమోదించింది. కానీ, ఆ తీర్మానం వల్ల ఎలాంటి

12th_History_Telugu_Medium_Chapter_15.indd 323 21-04-2022 18:10:57

ప్రయోజనం ఏర్పడలేదు. ఇది హంగేరిలో సోవియట్ రష్యా చర్యలను కట్టడి చేయలేకపోయినది. ఒక గొప్ప శక్తి ఐక్యరాజ్యసమితిని ధిక్కరించడానికి నిర్ణయించుకుంటే మరియు అధికారాన్ని కలిగి ఉంటే ఐక్యరాజ్యసమితి ఏమీ చేయలేక నిస్సహాయంగా ఉండింది. ఈ సంఘటన ఐక్యరాజ్యసమితి యొక్క వైఫల్యమును చూపించింది.

దీనితోబాటు సోవియట్ రష్యా అధ్యక్షుడు క్రుష్చెవ్ రహస్య ప్రసంగం బయటపడింది. ఈ సంఘటనలు అంతర్జాతీయ కమ్యూనిస్ట్ ఉద్యమంపై పెద్ద ప్రభావాన్ని చూపింది. ప్రపంచమంతటా అధిక సంఖ్యలో ముఖ్యంగా రచయితలు మరియు మేధావులు కమ్యూనిస్ట్ పార్టీ నుండి రాజీనామా చేసారు.

అరబ్-ఇజ్రాయెల్ యుద్ధం

1947 నవంబర్‌లో పాలస్తీనాను యూదు రాజ్యం మరియు అరబ్ దేశంగా విభజించడానికి ఐక్యరాజ్యసమితి ఓటు వేసిన మరుక్షణంలోనే, పాలస్తీనాలో యూదులు మరియు అరబ్బుల మధ్య వివాదం చెలరేగింది. 1948 మే 15న బ్రిటిష్ దళాల ఉపసంహరణ సందర్భంగా ఇజ్రాయెల్ స్వాతంత్ర్యం ప్రకటించింది. ఐ.రా.స. జనరల్ అసెంబ్లీ జోక్యం చేసుకొని, 1947-48 యుద్ధంలో బాధింపబడిన పాలస్తీనా శరణార్థులు వారి ఇళ్లకు తిరిగి రావడానికి మరియు వారి నష్టాలకు పరిహారం స్వీకరించడానికి, హక్కును ధృవీకరించే తీర్మానాన్ని ఆమోదించడంతో యుద్ధం ముగిసింది. మరుసటి సంవత్సరం ఇజ్రాయెల్ ఐ.రా.స.లో చేరింది. ఇజ్రాయెల్ ఏర్పడిన కాలంనాటి నుండే ఐ.రా.స. రాజకీయ నిర్ణయాలు తీసుకోవడంలో తక్కువ ప్రమేయం కలిగి ఉండినది. ఐక్యరాజ్య శాంతిభద్రతల దళాలు ఈజిప్టు ఇజ్రాయెల్ సరిహద్దులో ఉండినవి. శరణార్థులు తమ ఇంటికి తిరిగి వచ్చు కాలం వరకు సహాయం అందించడానికి, ఐక్యరాజ్య శరణార్థుల పునరావాస సంస్థ (UNRWA) స్థాపించబడింది.

1966 నుండి అమెరికా ఇజ్రాయెల్‌కు ఆధునిక విమానాలు మరియు క్షిపణులను అందించడం ప్రారంభించింది. మధ్య ప్రాచ్యంలో ప్రచ్ఛన్నయుద్ధం ప్రారంభమైంది. దీనిలో ఐ.రా.స. జోక్యం కల్పించుకోలేదు. తదుపరి కొన్ని నెలలు ఇజ్రాయెల్ మరియు చుట్టుపక్కల అరబ్ దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. 1967 ఏప్రిల్‌లో ఇజ్రాయెల్ మరియు సిరియా మధ్య ఫిరంగుల మార్పిడి జరిగింది. అమెరికా 6 వ నౌకాదళాలు సిరియన్ తీరంలోనే మోహరించాయి. ఈజిప్టు అధ్యక్షుడు నాజర్ ఈజిప్టు భూభాగం లోపల గల ఐ.రా.స. దళాలను మరియు పరిశీలకులను ఇజ్రాయెల్ సరిహద్దుకు తరలించమని ఐ.రా.స.ను అభ్యర్థించెను. అయితే ఐ.రా.స.దళాల తరలింపును గూర్చి నాజర్ ప్రశ్నించరాదని ఐ.రా.స. తెలిపింది. కాబట్టి ఐ.రా.స.దళాల పూర్తి ఉపసంహరణను కోరే అవకాశం మాత్రమే అతనికి మిగిలింది. మే 23న టిరాన్ జలసంధి ద్వారా ఇజ్రాయెల్ నౌకాయాన మార్గాన్ని ఈజిప్టు మూసివేసింది. జూన్ ప్రారంభంలో ఇజ్రాయెల్ ఈజిప్టుపై దాడి చేసి కైరో యొక్క విమానాశ్రయంలోని వైమానిక దళ యుద్ధ విమానాలను అన్నింటినీ ధ్వంసం చేసింది.



అరబ్-ఇజ్రాయెల్ యుద్ధం

ఆరు రోజుల యుద్ధం ముగింపులో ఇజ్రాయెల్ పాలస్తీనా యొక్క మిగిలిన భూభాగాలను వెస్ట్ బ్యాంక్, గాజా స్ట్రిప్, తూర్పు జెరూసలేం, సిరియన్ గోలన్ హైట్స్ మరియు ఈజిప్టు సినాయ్‌లను ఆక్రమించింది. రెండున్నర లక్షలకంటే ఎక్కువ మంది పాలస్తీనియన్లు దేశ బహిష్కరణకు గురయ్యారు. ఒక మిలియన్‌కు అధికమైన పాలస్తీనియన్లు ఇప్పుడు కూడా ఇజ్రాయెల్ సైన్యం

12th_History_Telugu_Medium_Chapter_15.indd 324 21-04-2022 18:10:57

కట్టడిలో ఉన్నారు. పాలస్తీనియన్ల సమస్యను వారి జాతీయ హక్కులను పునరుద్ఘాటించడం అను దృక్కోణంలో చూడడం కంటే, శరణార్థుల సమస్య అను కోణంలోనే చూడబడినది. ఐ.రా.స యొక్క తీర్మానం ఆక్రమిత భూభాగాల నుండి ఇజ్రాయెల్ సాయుధ దళాల ఉపసంహరణకు నిస్సందేహంగా పిలుపునిచ్చింది. భద్రతామండలి యొక్క నాలుగు అధికార శక్తులు ఈ తీర్మానాన్ని రూపొందించారు. పాలస్తీనా హక్కుల గురించి సమితి పరిమితమైన ప్రస్తావనలు చేయడం ఈ సమస్యలో అమెరికా యొక్క ప్రభావిత జోక్యానికి ప్రతిబింబం.

1967 యుద్ధం తరువాత అనేక సంవత్సరాల ఇజ్రాయెల్–పాలస్తీనా సంఘర్షణలను శాశ్వతంగా పరిష్కరించుటకు, సంఘర్షణలతో సంబంధమున్న అన్ని పార్టీలు కలుసుకొను (పాలస్తీనాతో సహా యాసర్ అరాఫత్ నేతృత్వంలోని లిబరేషన్ ఆర్గనైజేషన్) అంతర్జాతీయ శాంతి సమావేశమును నిర్వహించుటకై ఐక్యరాజ్యసమితి పదేపదే ప్రయత్నించింది. కానీ, అమెరికా ఎల్లప్పుడూ వీటో అధికారంతో శాంతి సమావేశాలను అడ్డుకున్నది. ప్రచ్ఛన్నయుద్ధ సందర్భంలో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలను పెంచటంలోను లేక కట్టడి చేయడంలోను మాస్కో మరియు వాషింగ్టన్‌లు పెద్ద పాత్రను పోషించాయి.

పాలస్తీనా విడుదల సంస్థ (Palestine Liberation Organisation (PLO)): గతంలో రహస్య ఉద్యమ కదలికలతో పనిచేసిన వివిధ పాలస్తీనా సమూహాల సమాఖ్య కోసం పాలస్తీనా విడుదల సంస్థ (PLO) 1964లో ఏర్పరచబడినది. 1967 జూన్‌లో జరిగిన అరబ్–ఇజ్రాయెల్ యుద్ధం తరువాత పిఎల్ఓ ప్రాముఖ్యత పెరిగింది. 1990లలో శాంతి చర్చలలోకి ప్రవేశించే ముందు 1980ల వరకు పిఎల్ఓ ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా సుదీర్ఘ గెరిల్లా యుద్ధాలలో నిమగ్నమై ఉండినది. యాసర్ అరాఫత్ దాని అత్యుత్తమ నాయకుడు.



15.5 యూరోపియన్ సంఘం యొక్క ఏకీకరణ మరియు విస్తరణ

మనం ముందు చూసినట్లుగా, కమ్యూనిజం నియంత్రణ అను తన విధానాన్ని అనుసరించి యుద్ధంలో దెబ్బతిన్న యూరోపియన్ దేశాలకు మద్దతు ఇవ్వడానికి, వారి ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికి అమెరికా ట్రూమాన్ సిద్ధాంతం మరియు మార్షల్ ప్రణాళికతో వచ్చింది. 1948 ఏప్రిల్లో ఐరోపా పునర్నిర్మాణ కార్యక్రమం(ఈ ఆర్ పి) ఆధ్వర్యంలోని మార్షల్ సహాయ పంపిణీని పర్యవేక్షించడానికి ఐరోపా ఆర్థిక సహకార (OEEC) సంస్థను ఏర్పరచింది. ఈ సంస్థ తన పదహారు సభ్య దేశాలకు అమెరికా అందించిన సహాయంను పంచింది. అమెరికన్ కంపెనీలకు వ్యాపారం సులభతరం చేయడానికి, తమ మధ్య సుంకం అడ్డంకులను తొలగించాలని ఒఇఇసిని అమెరికా కోరింది. అమెరికా నుండి మరింత ఆర్థిక సహాయం పొందటానికి ఒఇఇసి 1949లో స్వేచ్ఛా వాణిజ్యాన్ని అనుసరించింది. అమెరికా సహాయంతో 1950 నాటికి పశ్చిమ యూరోపియన్ దేశాలు వారి యుద్ధానికి పూర్వం ఉండిన ఉత్పత్తి స్థాయిలకు తిరిగి చేరుకున్నారు. విజయం వారిని ముందుకు సాగించేలా చేసింది. ఒఇఇసి తదనంతరం ఐరోపా ఆర్థిక సహకార మరియు అభివృద్ధి సంస్థగా (OECD)పేరు మార్పు చెందింది. 1961లో

12th_History_Telugu_Medium_Chapter_15.indd 325 21-04-2022 18:10:58

అమెరికా మరియు కెనడా దేశాలకు సంస్థ యొక్క పశ్చిమ ఐరోపా దేశాల ప్రాథమిక సభ్యత్వం కల్పించబడింది. 1964లో జపాన్ కూడా ఈ సంస్థలో చేరింది.



OEEC శాసనం

నేడు ప్రపంచం అన్ని ప్రాంతాల నుండి ఒఇసిడిలో ముప్పై ఏడు సభ్య దేశాలు ఉన్నాయి. వాటిలో ఎక్కువ భాగం అభివృద్ధి చెందిన దేశాలు. ఈ దేశాలు స్వేచ్ఛా మార్కెట్ ఆర్థిక వ్యవస్థ మరియు ప్రజాస్వామ్యం భావనకు కట్టుబడి ఉన్నాయి. OECD యొక్క ప్రధాన కార్యాలయం పారిస్‌లో ఉంది.

ఐరోపా సమితి వైపు (Towards European Union)

ఐరోపా మండలి (Council of Europe)

రెండవ ప్రపంచ యుద్ధానంతర కాలంలో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలలో పశ్చిమ ఐరోపా దేశాల ఏకీకరణ ఒకటి. 1949 మేలో పది దేశాలు లండన్‌లో సమావేశమై 'ఐరోపా మండలి' ఏర్పాటుకు సంతకం చేశాయి. ఐరోపా మండలి యొక్క ప్రధాన కార్యాలయం స్ట్రాస్‌బోర్గ్‌లో స్థాపించబడింది. సభ్య దేశాల విదేశాంగ మంత్రులతో కూడిన ఒక కమిటీ మరియు విదేశీ పార్లమెంటు సభ్యులతో కూడిన ఒక ఆలోచన కమిటీతో ఈ సంస్థ స్థాపించబడినది.

యూరోపియన్ బొగ్గు మరియు ఉక్కు సంఘం (ఈసిఎస్‌సి) (European Coal and Steel Community (ECSC))

ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి రాబర్ట్ షూమాన్ ఫ్రాన్స్ మరియు జర్మనీల మధ్య సయోధ్య ఆ



షూమాన్



కొన్రాడ్

రెండు దేశాలకు మరియు యుద్ధానంతర ఐరోపా పునర్నిర్మాణానికి మంచిదని గ్రహించారు. అతను 1950 మే 9న షూమాన్ ప్రణాళిక అని పిలువబడిన ఒక ప్రణాళికను సమర్పించారు. దీని ప్రకారం రెండు దేశాల ఉమ్మడి బొగ్గు మరియు ఉక్కు ఉత్పత్తి అధిక అధికారం కలిగిన బలమైన నిర్మాణ వవస్థలో ఉండాలి అని ప్రతిపాదించాడు. ఈ ప్రణాళిక ఆర్థిక రంగాల సమైక్యత కోసం పరస్పర ఆసక్తులను సృష్టించి స్వయంచాలకంగా రెండు దేశాలను అనుసంధానించింది. పశ్చిమ జర్మనీ ఛాన్సలర్, కొన్రాడ్ అడెనౌర్ పాశ్చాత్య ప్రపంచానికి దగ్గర కావడానికి ఈ ప్రణాళికను స్వాగతించారు.



ఈసిఎస్‌సి సభ్యులు

1951 ఏప్రిల్ 18న ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, బెల్జియం మరియు లక్సెంబర్గ్ యూరోపియన్ బొగ్గు మరియు ఉక్కు సంఘం (ఈసిఎస్‌సి)ను స్థాపించడానికి పారిస్‌లో ఒక ఒప్పందంపై సంతకం చేశారు. బొగ్గు, ఇనుము మరియు ఉక్కు వాణిజ్యంపై ఈ ఆరు దేశాల మధ్య ఉన్న అన్ని సుంక విధులు మరియు పరిమితులు తొలగించబడ్డాయి. ఈసిఎస్‌సి

12th_History_Telugu_Medium_Chapter_15.indd 326 21-04-2022 18:10:58

ఏర్పాటు యూరోపియన్ అనుసంధానం వైపు వేసిన మొదటి అడుగు.బ్రిటన్ పరిశ్రమల నియంత్రణను బయటివారికి ఇవ్వాలని తలచి ఈసిఎస్‌సిలో చేరడానికి బ్రిటన్ నిరాకరించింది. మొదటి ఐదేళ్లలో దాదాపు 50 శాతం ఉక్కు ఉత్పత్తి పెరిగింది. ఈసిఎస్‌సి యొక్క విజయం వారిని అన్ని వస్తువుల ఉత్పత్తిని చేర్చడానికి పురిగొలిపింది. బెల్జియం విదేశాంగ మంత్రి స్పాక్, క్రమంగా అన్ని కస్టమ్స్ సుంకాలు మరియు కోటాలు తొలగించాలని తద్వారా స్వేచ్ఛా వాణిజ్యం మరియు విపణి పోటీలకు అవకాశం కలునది కోరెను. ఇసిఎస్‌సికి చెందిన ఆరు దేశాలు రోమ్ ఒప్పందంపై సంతకం చేసి, ఐరోపా ఆర్థిక సముదాయం (EEC) లేదా ఐరోపా సాధారణ సంతను ఏర్పరిచాయి. దీని ప్రధాన కార్యాలయం బ్రస్సెల్‌లో ఉంది. అయితే, బ్రిటన్ ఇఇసిలో చేరలేదు.

ఐరోపా ఆర్థిక సంస్థ (European Economic Community (EEC))



ఐరోపా ఆర్థిక సంస్థ సమావేశము

వస్తువులు, సేవలు, మూలధనం మరియు శ్రమ యొక్క వ్యాపార అడ్డంకులను ఐరోపా ఆర్థిక సంస్థ (EEC) సులభతరం చేసింది. మార్కెట్ పోటీలను కట్టడి చేసెడి ప్రభుత్వ విధానాలు లేదా ప్రైవేట్ ఒప్పందాలను కూడా నిషేధించింది. వ్యవసాయ సాధారణ విధానం (CAP) మరియు సాధారణ బహిరంగ వాణిజ్య విధానం ప్రారంభించబడినది. దీనికి పోటిగా 1960లో బ్రిటన్, డెన్మార్క్, నార్వే, స్వీడన్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా మరియు పోర్చుగల్ సభ్యులతో కలిసి ఐరోపా స్వేచ్ఛావాణిజ్య సంస్థ (EFTA) అను సంస్థను ప్రారంభించింది. సాధారణ ఆర్థిక విధానాలు మరియు దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అధికారం లేకపోవడంతో ఈఎఫ్‌టిఎ బలహీనంగా ఉండినది.

1961లో బ్రిటన్ ఈఈసిలో చేరాలని నిర్ణయించుకుంది. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ బలహీనంగా ఉన్నందున, దాని ప్రవేశాన్ని ఫ్రెంచ్ అధ్యక్షుడు చార్లెస్ డి గల్లె తీవ్రంగా వ్యతిరేకించారు. అతని రాజీనామా తరువాత, బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్ తన నైపుణ్యం కలిగిన దౌత్యంతో EEC లో బ్రిటన్ ప్రవేశానికి మార్గం ఏర్పరిచాడు. చివరకు బ్రిటన్ 1973 జనవరి 1న ఐర్లాండ్ మరియు డెన్మార్క్‌లతో పాటు EEC లో ప్రవేశం పొందినది.

ఐరోపా ఏక చట్టం (Single European Act (SEA))

1987 జూలై 1న ఐరోపా ఏక చట్టం అమలు EEC పరిధిని మరింత విస్తరించింది. ఇది సభ్యత్వ దేశాల యొక్క విదేశాంగ విధానం మరింత అధికమైన సమన్వయం కోసం పిలుపునిచ్చింది. ఐరోపా ఏక చట్టం (SEA) ప్రకారం ప్రతి సభ్యుడికి దేశ జనాభా బట్టి బహుళ ఓట్లు ఇవ్వబడ్డాయి. చట్టం ఆమోదం పొందడానికి మొత్తం ఓట్లలో మూడింట రెండు వంతుల సభ్యుల ఓట్లు అవసరం. 1952 నుండి కార్యరూపంలో ఉండిన ఐరోపా పార్లమెంట్ యొక్క అధికారాన్ని ఈ చట్టం మరింత పెంచింది. ప్రత్యేకించి పార్లమెంటు తిరస్కరించిన శాసన ప్రతిపాదనలను మంత్రిత్వ మండలి ఏకగ్రీవ ఓటు చేత ఆమోదింపవచ్చును.

ఐరోపా సమితి (European Union)



ఐరోపా సమితి జెండా – ఐరోపా ద్రవ్యం

12th_History_Telugu_Medium_Chapter_15.indd 327 21-04-2022 18:10:58

1991 డిసెంబర్లో ఐరోపా ఆర్థిక మండలి సభ్యులు ఒక్కటిగా చేరి మాస్ట్రిక్ట్ ఒప్పందంపై సంతకం చేసారు. దీని మూలంగా 1993లో ఒకే మార్కెట్‌తో ఐరోపా సమితి స్థాపించబడింది. ఐరోపా సమితి స్థాపనతో విదేశీ విధానం మరియు అంతర్గత భద్రత వంటి ఇతర రంగాలలో సభ్యులు పనిచేశారు. ఈ ఒప్పందం ఒకే ఐరోపా ద్రవ్యం 'యూరో' సృష్టికి మార్గం సుగమం చేసింది. 2017లో బ్రిటన్ ఐరోపా సమితి నుండి నిష్క్రమించడానికి నిర్ణయించుకుంది. (బ్రిటిష్ నిష్క్రమణను "బ్రెక్సిట్" అని పిలుస్తారు). నేడు ఐరోపా సమితిలో 28 మంది సభ్యులు ఉన్నారు. బెల్జియంలోని బ్రస్సెల్స్ ప్రధాన కార్యాలయం నుండి ఐరోపా సమితి కార్యాచరణ గావించుచున్నది.

ప్రచ్ఛన్నయుద్ధం ముగింపు (End of Cold War)

అమెరికా మరియు సోవియట్ యూనియన్ ఒక ద్వి-ధ్రువ అంతర్జాతీయ నిర్మాణంను సృష్టించాయి. ప్రారంభంలో సోవియట్ సైనిక సామర్థ్యాలు బలహీనంగా ఉన్నాయి. కానీ 1969 నాటికి అణు సామర్థ్యం పరంగా రష్యా అమెరికాకు సరి సమమయింది. రెండు అగ్రశక్తులు పరస్పర నిర్ణీత విధ్వంస ముప్పు భయాన్ని సృష్టించాయి. అంతేకాక, రెండు దేశాలకు అణు ఆయుధాల పోటి ఎక్కువ ఖర్చును ఏర్పరచినది. బడ్జెట్లలో రక్షణకు పెద్ద మొత్తంలో కేటాయించబడిన డబ్బు రెండు దేశాల ఆర్థికస్థితిని అస్థిరపరచినవి. ఐరోపాలో రూపొందిన బలమైన నిరాయుధీకరణ ఉద్యమాలు పాలక ప్రభుత్వాలకు ఒత్తిడి తెచ్చాయి. ఇది అగ్రశక్తులను చర్చల వైపు పురిగొల్పింది.

1960ల చివరి నుండి 1970 చివరి వరకు గల కాలమును పీరియడ్ ఆఫ్ డెటెంటే (శత్రుత్వం యొక్క తాత్కాలిక నిలుపుదల కాలం) అని అంటారు. ఈ కాలంలో అమెరికా మరియు సోవియట్ యూనియన్‌ల మధ్య వాణిజ్యం సహకారం పెరిగింది. వ్యూహాత్మక ఆయుధ పరిమితి చర్చలు (SALT – 1972 & 1979) మరియు వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు (START, 1991) ఒప్పందాలు సహజీవనం మరియు సహకారం కలగలిసిన యుగారంభాన్ని ప్రకటించాయి.



అమెరికా శిఖరాగ్ర సమావేశంలో రోనాల్డ్ రీగన్‌తో గోర్బచేవ్

1985 మార్చిలో సోవియట్ రష్యా అధ్యక్షుడిగా మిఖాయిల్ గోర్బాచెవ్ ఎన్నికతో సోవియట్ యూనియన్లో అసాధారణమైన రాజకీయ మరియు సామాజిక మార్పులు ఏర్పడినవి. గోర్బచేవ్ స్వయంగా సోవియట్ యూనియన్ సంస్కరణలకు కట్టుబడి ఉండెను. 1986 ఫిబ్రవరిలో ఆయన కమ్యూనిస్ట్ పార్టీ కాంగ్రెస్ సమావేశంలో రాజకీయ మరియు ఆర్థిక పునర్నిర్మాణం లేదా పెరెస్ట్రోయికా అవసరం గురించి వివరిస్తూ, పారదర్శకత మరియు బహిరంగ (గ్లాస్నోస్ట్) శకారంభానికి పిలుపునిచ్చారు. పెరెస్ట్రోయికా ద్వారా గోర్బచేవ్ అనేక సంస్థల మీద గల నియంత్రణలను సడలించారు. వ్యాపారస్తులు, రైతులు మరియు ఉత్పత్తిదారులు ఏ ఉత్పత్తులను తయారు చేయాలో, ఎంత ఉత్పత్తి చేయాలో, వసూలు చేయాలో వాటిని వారే నిర్ణయించుకోవడానికి అనుమతి ఇవ్వబడినది.

సోవియట్ యూనియన్ పాలనను ప్రజాస్వామ్యం చేయు ప్రయత్నంలో భాగంగా గోర్బచేవ్ చేత గ్లాస్నోస్ట్ స్థాపించబడింది. సోవియట్ యూనియన్ యొక్క ప్రాథమిక రాజకీయ నిర్మాణంలో మార్పులు సంభవించాయి. కమ్యూనిస్ట్ పార్టీ అధికారాన్ని తగ్గించడం, అసెంబ్లీ సభ్యత్వం కోసం బహుళ సభ్యుల పోటి చేయు ఎన్నికల పద్ధతి అమలుకు వచ్చినది. ప్రభుత్వ అధికారులపై విమర్శలను కూడా గ్లాస్నోస్ట్ అనుమతించినది. మీడియా వార్తలను స్వేచ్ఛగా వ్యాప్తి చేయడానికి మరియు ప్రజలు వారి

12th_History_Telugu_Medium_Chapter_15.indd 328 21-04-2022 18:10:58

అభిప్రాయాల స్వేచ్ఛా వ్యక్తీకరణకు అనుమతించింది. దేశానికి వ్యతిరేకంగా అభిప్రాయాలు వ్యక్తపరచడానికి ఖైదు మరియు బహిష్కరణ గురించి సోవియట్ పౌరులు ఇకపై ఆందోళన చెందవలసిన అవసరం లేకపోయింది. ఈ ఆలోచనలు సోవియట్ యూనియన్లో ఉదారవాదం యొక్క విప్లవాత్మక తరంగాన్ని సృష్టించింది. అదే సమయంలో చివరికి సోవియట్ యూనియన్ విచ్ఛిన్నానికి దారితీసింది.



బోరిస్ యెల్ట్సిన్



జిమ్మీ కార్టర్

ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో 1989వ సంవత్సరం ఒక గొప్ప మలుపు. ఈ సంవత్సరం పోలాండ్లో స్వేచ్ఛగా ఎన్నికలు జరిగాయి. పోలిష్ సంఘీభావ ఉద్యమం కమ్యూనిస్టులను ఓడించి ఎన్నికలలో గెలుపొందినది. గోర్బచేవ్ జూలై నెలలో ఐరోపా యొక్క సమితిలో మాట్లాడుతూ 'బ్రెజ్నెవ్' సిద్ధాంతాన్ని తాను తిరస్కరిస్తానని వ్యాఖ్యానించాడు. ఇంకనూ స్నేహితులు, మిత్రరాజ్యాలు లేదా ఇతర దేశాల "దేశీయ వ్యవహారాల్లో ఏదైనా జోక్యం చేసుకోవడం మరియు సార్వభౌమత్వాన్ని పరిమితం చేసే ఏ ప్రయత్నాలూ అనుమతించబడవు" అని చెప్పెను. 1989 నవంబర్ చివరిలో ప్రచ్ఛన్న యుద్ధం యొక్క అత్యంత ప్రసిద్ధ చిహ్నాలలో ఒక్కటైన బెర్లిన్ గోడ కూల్చబడింది. 1989 నవంబర్ చివరిలో పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ హెల్ముట్ కోహ్ల్ మిత్రదేశాలను సంప్రదించకుండా తూర్పు జర్మనీలో స్వేచ్ఛా ఎన్నికలు జరగడానికి, పది పాయింట్ల కార్యక్రమం అకస్మాత్తుగా ప్రకటించారు. చివరికి జర్మన్ పునరేకీకరణ కొరకు పిలుపునిచ్చారు. 1989 చివరి నాటికి తూర్పు ఐరోపాలో ప్రజల తిరుగుబాటు జరిగింది మరియు బల్గేరియాలో తప్ప ఇతర ప్రాంతాలలో చాలా వరకు నాయకులు బహిష్కరించబడినారు. నెమ్మదిగా తూర్పు ఐరోపా దేశాలు కమ్యూనిజంతో దాని అనుబంధాన్ని తెంచుకుంది. ఈ సంఘటనల ఆధారంగా అనేక సోవియట్ గణతంత్ర రాజ్యాలు 1990 మధ్య కాలం నాటికి తమకు తాము స్వతంత్రులుగా ప్రకటించుకున్నాయి. 1991 డిసెంబర్ 8న సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైంది. గోర్బచేవ్ డిసెంబర్ 25న రాజీనామా చేయడంతో, బోరిస్ యెల్ట్సిన్ రష్యన్ గణతంత్ర ప్రభుత్వ అధ్యక్షుడయ్యాడు. సోవియట్ యూనియన్ యొక్క విచ్ఛిన్నంతో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసింది.

బోరిస్ యెల్ట్సిన్ (1931–2007): 1961లో కమ్యూనిస్ట్ పార్టీలో చేరిన యెల్ట్సిన్ 1968లో పార్టీలో పూర్తిస్థాయి కార్యకర్తగా మారారు. డెబ్భైలలో అతను ఒక ప్రముఖ వ్యక్తిగా అవతరించి పార్టీలో కీలక పదవులను వహించారు. గోర్బచేవ్ అధికారంలోకి వచ్చిన తరువాత మాస్కో పార్టీ (1985)లో గల అవినీతిని తొలగించడానికి బోరిస్ యెల్ట్సిన్ను ఎన్నుకున్నాడు. 1986లో యెల్ట్సిన్ పొలిట్బ్యూరో (సోవియట్ యూనియన్ విధాన రూపకల్పన సంస్థ) సభ్యుడిగా ఎదిగారు. త్వరలోనే ఆయన మాస్కో మేయర్గా ఎంపికయ్యారు. పార్టీ సమావేశాలలో సంస్కరణలు నెమ్మదిగా జరుగుచున్నాయని విమర్శించడంతో గోర్బచేవ్ ఆగ్రహానికి గురయ్యాడు. యెల్ట్సిన్ ప్రజాస్వామ్య పాలన మరియు ఆర్థిక సంస్కరణను సమర్థించడంతో అతని ప్రజాదరణ పెరిగినది. 1989 మార్చిలో ప్రజా ప్రతినిధుల సభలో (క్రొత్త సోవియట్ పార్లమెంట్) ఒక సీటు గెలుచుకోవడంతో విజయం సాధించారు. ఒక సంవత్సరం తరువాత, 1990 మే 29న గోర్బచేవ్ ఇష్టానికి వ్యతిరేకంగా సోవియట్ పార్లమెంట్ ఎలిస్టిన్ను రష్యన్ రిపబ్లిక్ అధ్యక్షుడిగా ఎన్నుకొనెను. సోవియట్ యూనియన్ పతనం తరువాత 1991లో అతను మొదటి ప్రజాదరణ పొందిన నాయకుడు అయ్యాడు.

12th_History_Telugu_Medium_Chapter_15.indd 329 21-04-2022 18:10:58

సారాంశం

- రెండవ ప్రపంచ యుద్ధం తరువాత పాశ్చాత్య ఐరోపా యొక్క పతన ఆర్థిక వ్యవస్థ మరియు అగ్రశక్తులుగా ఎదుగుచున్న అమెరికా మరియు సోవియట్ యూనియన్‌లతో ద్వి-ధ్రువ ప్రపంచం యొక్క ఆవిర్భావం గురించి వివరించబడింది.
- ఆర్థిక సహాయం మరియు సైనిక ఒప్పందాలు వంటి చర్యల ద్వారా తమ ఆధిపత్యాన్ని స్థాపించడానికి పోటీపడే అగ్రశక్తుల వ్యూహాలు చర్చించబడినది.
- అమెరికా యొక్క మార్షల్ పథకం దానికి వ్యతిరేకంగా సోవియట్ యూనియన్ యొక్క మోల్టోవ్ ప్రణాళిక, నాటో ఏర్పాటు; అమెరికా దాడిని ప్రతిఘటించటానికి సోవియట్ యూనియన్ దాని ఉపగ్రహ దేశాలతో వార్సా ఒప్పందంపై సంతకం చేయడం ముఖ్యాంశాలుగా చేయబడింది.
- మూడవ ప్రపంచ దేశాలు మరియు వాటి అలీనోద్యమం వివరించబడినది.
- ఐరాస మరియు ప్రపంచ సమస్యలు ముఖ్యంగా కొరియన్ యుద్ధం, సూయెజ్ కాలువ సంక్షోభం, అరబ్-ఇజ్రాయెల్ యుద్ధాలను పరిష్కరించడంలో దాని పాత్ర గురించి వివరించబడింది.
- ఐరోపా యొక్క ఐక్యత పరిణామం, ఐరోపా ఆర్థిక సంఘ స్థాపన మరియు అది ఐరోపా సమితిగా మారిన విధం వివరించబడింది.
- సోవియట్ యూనియన్ పతనంతో ప్రచ్ఛన్న యుద్ధం ముగింపు గురించి విశ్లేషించబడింది.

మూల్యాంకనము

JNW91

I. సరియైన సమాధానము ఎంచుకోండి.

1. 1947 చివరి నాటికి తూర్పు ఐరోపాలో సోవియట్ యూనియన్ ప్రభావానికి దూరంగా ఉండిన ఒకే ఒక దేశం _____
   (అ) తూర్పు జర్మనీ (ఆ) చెకోస్లోవేకియా
   (ఇ) గ్రీస్ (ఈ) టర్కీ
2. **కథనం(A):** చర్చిల్‌ను యుద్ధ పిపాసిగా స్టాలిన్ విమర్శించాడు.
   కారణం (R): చర్చిల్ ఇంతకుముందు కమ్యూనిజానికి వ్యతిరేకంగా పాశ్చాత్య కూటమికి పిలుపునిచ్చాడు.
   (అ) A మరియు R రెండూ సరైనవి; R, A ను వివరిస్తుంది.
   (ఆ) A మరియు R రెండూ సరైనవి; R, A ను వివరించలేదు.
   (ఇ) A సరైనది మరియు R తప్పు
   (ఈ) A తప్పు మరియు R సరైనది
3. "ప్రచ్ఛన్న యుద్ధం" అనే పదాన్ని _____ రూపొందించారు.
   (అ) బెర్నార్డ్ బారుచ్ ఆ) జార్జ్ ఆర్వెల్
   (ఇ) జార్జ్ కెన్నన్ (ఈ) చర్చిల్
4. **కథనం(A):** సోవియట్ విదేశాంగ మంత్రి మార్షల్ ప్లాన్‌ను "డాలర్ సామ్రాజ్యవాదం"గా పిలిచారు
   కారణం (R): సోవియట్ దృష్టిలో, మార్షల్ ప్రణాళిక అనునది అమెరికా పలుకుబడిని విస్తరించడానికి పన్నిన తంత్రమగును.
   (అ) A మరియు R రెండూ సరైనవి; R, A ను వివరిస్తుంది.
   (ఆ) A మరియు R రెండూ సరైనవి; R, Aను వివరించలేదు.
   (ఇ) A సరైనది మరియు R తప్పు
   (ఈ) A తప్పు మరియు R సరైనది

12th_History_Telugu_Medium_Chapter_15.indd 330 21-04-2022 18:10:59

5. మార్షల్ పథకం యొక్క ప్రధానోద్దేశం _____

(అ) ఐరోపా ఆర్థిక పునర్నిర్మాణం

(ఆ) పెట్టుబడిదారీ సంస్థల రక్షణ.

(ఇ) యూరప్‌లో అమెరికన్ ఆధిపత్యాన్ని స్థాపించడం

(ఈ) సోవియట్ రష్యాకు వ్యతిరేకంగా సైనిక కూటమిని ఏర్పాటు చేయడం.

6. ట్రూమాన్ సిద్ధాంతం ప్రతిపాదించిన అంశం _____

(అ) కమ్యూనిజం వ్యాప్తిని ఆపడానికి ఆర్థిక సహాయం.

(ఆ) కాలనీలలో తిరుగుబాటుదారులకు ఆయుధాల సరఫరా.

(ఇ) తూర్పు యూరోపియన్ దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం.

(ఈ) అమెరికా కమాండర్ నేతృత్వంలో ఐరాస శాశ్వత సైన్యం

7. క్రింది వాటిని కాలక్రమానుసారం అమర్చండి

1) వార్సా ఒప్పందం 2) సెంటో

3) సీటో 4) నాటో

(అ) 4, 2, 3, 1 (ఆ) 1, 3, 2, 4

(ఇ) 4, 3, 2, 1 (ఈ) 1, 2, 3, 4

8. బాగ్దాద్ ఒప్పందం యొక్క లక్ష్యం _____

(అ) మధ్య ప్రాచ్యంలో ఇంగ్లాండ్ నాయకత్వాన్ని రక్షించుట

(ఆ) ఈ ప్రాంతంలోని చమురు వనరులను దోపిడీ చేయుట.

(ఇ) కమ్యూనిస్ట్ ప్రభావాన్ని నిరోధించుట

(ఈ) ఇరాక్ ప్రభుత్వాన్ని అస్థిరపరచుట

9. లెబనాన్‌లో అమెరికా జోక్యాన్ని _____ వ్యతిరేకించినది.

(అ) టర్కీ (ఆ) ఇరాక్

(ఇ) ఇండియా (ఈ) పాకిస్తాన్

10. "మూడవ ప్రపంచం" అనే పదాన్ని _____ రూపొందించారు.

(అ) ఆల్ఫ్రెడ్ సావీ (ఆ) మార్షల్

(ఇ) మోలోటోవ్ (ఈ) హ్యారీ ట్రూమాన్

11. క్రింది పదాలను జతకూర్చి, సరియైన సమాధానం ఎంచుకోండి.

(ఎ) ఇండోనేషియా – 1. జవహర్‌లాల్ నెహ్రూ

(బి) ఈజిప్ట్ – 2. టిటో

(సి) ఘనా – 3. క్వామే న్క్రుమా

(డి) యుగోస్లేవియా – 4. గమల్ అబ్దేల్ నాజర్

(ఇ) ఇండియా – 5. సుకర్నో

	ఎ	బి	సి	డి	ఇ
(అ)	5	3	4	2	1
(ఆ)	1	3	2	4	5
(ఇ)	5	4	3	2	1
(ఈ)	1	2	3	4	5

12. NAM యొక్క మొదటి శిఖరాగ్ర సమావేశం జరిగిన స్థలం _____

(అ) బెల్గ్రేడ్ (ఆ) బీజింగ్

(ఇ) బాండుంగ్ (ఈ) పాలి

13. **కథనం(A):** రెండవ ప్రపంచ యుద్ధం నానాజాతి సమితి యొక్క వైఫల్యాన్ని నిరూపించినది.

కారణం (R): మరొక యుద్ధాన్ని నిరోధించడానికి సమర్థవంతమైన సంస్థ సృష్టి యొక్క ఆవశ్యకతను ప్రపంచ నాయకులు గ్రహించారు.

(అ) A మరియు R రెండూ సరియైనవి; R, A ను వివరిస్తుంది.

(ఆ) A మరియు R రెండూ సరైనవి; కానీ, R A ను వివరించడం లేదు.

(ఇ) A సరైనది; కాని R తప్పు

(ఈ) A తప్పు మరియు R సరియైనది.

14. 1945 అక్టోబర్ 24న ఐక్యరాజ్యసమితి _____ మంది సభ్యులతో స్థాపించబడింది.

(అ) 100 (ఆ) 72

(ఇ) 51 (ఈ) 126

12th_History_Telugu_Medium_Chapter_15.indd 331 21-04-2022 18:10:59

15. కింది వాదనలలో ఏవి సరైనవి ?

వాదన I : ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభంతో ఐరాస ఉదయించినది.

వాదన II : ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో యుద్ధాలను నివారించడంలో ఐరాస ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది.

వాదన III : ఐరాస శాశ్వత సభ్యులకు సంబంధించిన వివాదాలలో భద్రత మండలి ఒక మూగ ప్రేక్షకుడు.

(అ) I, II (ఆ) II, III

(ఇ) I, III (ఈ) పైవన్నియూ

16. సూయజ్ కాలువ ఎర్ర సముద్రాన్ని_____ తో కలుపుతుంది .

(అ) అడెన్ సింధుశాఖ

(ఆ) ఖంబత్ సింధుశాఖ

ఇ) మధ్యధరా సముద్రం

(ఈ) అరేబియా సముద్రం

17. _____ కు చెందిన ట్రిగ్వే లై ఐ.రా.స. యొక్క తొలి ప్రధాన కార్యదర్శి.

(అ) బర్మా (ఆ) జపాన్

(ఇ) సింగపూర్ (ఈ) నార్వే

18. **కథనం (A):** 2017 లో, యూరోపియన్ యూనియన్ నుండి నిష్క్రమించడానికి బ్రిటన్ ఓటు నిర్ణయించింది.

కారణం (R): బ్రిటన్ యొక్క నిష్క్రమణను బ్రెక్సిట్ అంటారు.

(అ) A మరియు R రెండూ సరైనవి; R, A ను వివరిస్తుంది.

(ఆ) A మరియు R రెండూ సరైనవి; కానీ R, A ను వివరించడం లేదు.

(ఇ) A సరైనది మరియు R తప్పు

(ఈ) A తప్పు మరియు R సరైనది

19. గ్లాస్ నాస్ట్ _____ ను సూచిస్తుంది.

(అ) పారదర్శకత మరియు బహిరంగతత్వం

(ఆ) సోవియట్ యూనియన్ యొక్క కమ్యూనిస్ట్ పార్టీని ప్రజాస్వామ్య పార్టీగా చేయుట.

(ఇ) సోవియట్ సమాఖ్య పార్లమెంటు యొక్క పునర్నిర్మాణం

(ఈ) కమ్యూనిజాన్ని తిరిగి ఆవిష్కరించడం

20. సోవియట్ యూనియన్ _____ సం॥లో విచ్ఛిన్నమైంది.

(అ) నవంబర్ 17, 1991

(ఆ) డిసెంబర్ 8, 1991

(ఇ) మే 1, 1991

(ఈ) అక్టోబర్ 17, 1991

II. క్లుప్తంగా సమాధానాలు రాయండి.

1. అమెరికా మరియు సోవియట్ రష్యా యొక్క గూఢచర్య సంస్థలను గుర్తించండి.
2. 'కమ్యూనిజం నియంత్రణ' అను భావనను వివరించండి.
3. ఐరాస జనరల్ అసెంబ్లీ చేత ఆమోదించబడిన "శాంతి కొరకు ఐక్యత" తీర్మానం యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపండి.
4. కామిన్‌ఫార్మ్ (Cominform) గురించి నీకు ఏమి తెలుసు?
5. ప్రచ్ఛన్న యుద్ధ కాలంనాటి పరోక్ష యుద్ధాలకు ఉదాహరణలను ఇవ్వండి.
6. హంగేరియన్ సంక్షోభం యొక్క నేపథ్యం ఏమిటి?
7. ట్రూమాన్ ప్రణాళిక అంటే ఏమిటి?
8. పెరెస్ట్రోయికా భావనను సంక్షిప్తంగా తెలపండి.

III. సంక్షిప్త సమాధానాలు రాయండి.

1. "అమెరికా నియంత్రణలోని 'నాటో'కు వ్యతిరేకంగా సోవియట్ రష్యా యొక్క ప్రతిస్పందన వార్సా ఒప్పందం"ను వివరించండి.
2. ఐక్యరాజ్యసమితి యొక్క చార్టర్ అంతిమ స్వీకరణ లో గల వివిధ దశల గురించి రాయండి.
3. నాటో ఏర్పడిన నేపథ్యాన్ని కనుగొనండి.
4. సూయజ్ కాలువ సంక్షోభం గురించి క్లుప్తమైన వివరణ ఇవ్వండి.
5. సీటో (SEATO) నాటో వలె ఎందుకు జనాదరణ పొందలేదు?

12th_History_Telugu_Medium_Chapter_15.indd 332 21-04-2022 18:10:59

IV. కింది ప్రశ్నలకు వివరంగా సమాధానం ఇవ్వండి.

1. అలీనోద్యమం యొక్క ఉద్దేశాలు మరియు లక్ష్యాలను వర్ణించుము.
2. అరబ్–ఇజ్రాయెల్ సంఘర్షణ యొక్క మూలాన్ని చర్చించండి మరియు 1967లో ఇద్దరి మధ్య పెద్ద యుద్ధం జరగడానికి తదుపరి పరిణామాలు ఎలా కారణమయ్యాయో నిరూపించండి.
3. భద్రతా మండలిలోని శాశ్వత సభ్యులకు సంబంధించిన వివాదాలలో ఐరాస ఒక మూగ ప్రేక్షకుడు. ప్రచ్ఛన్న యుద్ధ కాల సంఘటనల నుండి ఈ ప్రకటనను వివరించండి.
4. సోవియట్ యూనియన్ పతనంలో బోరిస్ ఎలిస్టిన్ యొక్క పాత్రను మరియు అతని రాజకీయ జీవితాన్ని చిత్రించండి.

V. కార్యాచరణ కృత్యము

1. ఐరాస రోజున (అక్టోబర్ 24) విద్యార్థులచే ఒక మాదిరి సాధారణ సభ సమావేశంను నడిపించి, ఈ పాఠంలో వివరించబడిన ఏదైనా వివాదాలను గురించి చర్చ జరుపవచ్చును.
2. విద్యార్థులను రెండు సమూహాలుగా విభజించి పెట్టుబడిదారీ విధానంను ఆదరించి మరియు వ్యతిరేకించి చర్చా వేదికను నిర్వహించవచ్చును.
3. 1948 డిసెంబర్ 10 న ఐక్యరాజ్యసమితిచే స్వీకరించబడిన మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన శాసనంను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అన్వేషించవచ్చును.

పరిశీలనా గ్రంథాలు

- Dan Stone (ed.), *The Oxford Handbook of Post-War European History,* 2012.
- Norman Lowe, *Mastering Modern World History,* Palgrave Master Series, 2013.
- Peter Calvocoressi, *World Politics Since 1945,* Longman, 2008.
- Hans J. Morgenthau, *Politics among Nations: The Struggle for Power and Peace,* McGraw-Hill, 1993.
- Arjun Dev & Indira Arjun Dev, *History of the World,* Orient BlackSwan, 2009.
- *Encyclopaedia Britannica.*

పదకోశము

warmonger	a person who advocates war or aggression towards other countries	యుద్ధాన్ని సమర్థించే వ్యక్తి లేదా ఇతర దేశాల పట్ల దూకుడు
enticement	attraction, temptation	ప్రలోభపెట్టే ఆకర్షణ, ప్రలోభాలకు లోనవుతుంది
devastated	destroyed, ruined	సర్వనాశనం, నాశనమైన, నాశనం
shattered	exhausted, smashed	పగిలిపోయిన, పగులగొట్టింది
catastrophic	disastrous, terrible, dreadful	విపత్తు, భయంకరమైన, భయంకరమైనది
genocide	mass slaughter, indiscriminate killing	సామూహిక హత్యాకాండ, విచక్షణారహితంగా చంపడం

12th_History_Telugu_Medium_Chapter_15.indd 333 21-04-2022 18:10:59

bombardment	a continuous attack with bombs, shells or other missiles	బాంబులు, గుండ్లు లేదా ఇతర క్షిపణులతో నిరంతర దాడి
espionage	surveillance; the practice of using spies for close observation of an enemy or enemy country.	నిఘా, శత్రువు లేదా శత్రు దేశాన్ని దగ్గరగా పరిశీలించడానికి గూడాచారులను ఉపయోగించడం.
brinkmanship	the practice of trying to achieve an advantageous outcome by pushing a dangerous event to the brink of active conflict.	చురుకైన సంఘర్షణ అంచుకు ప్రమాదకరమైన సంఘటనను నెట్టడం ద్వారా ప్రయోజనకరమైన ఫలితాన్ని సాధించడానికి ప్రయత్నించే పద్ధతి.
surrogate	substitute; represent on behalf of others	ప్రత్యామ్నాయం; ఇతరుల తరపున ప్రాతినిధ్యం వహించండి
insurgency	violent struggle of a group of people who refuse to accept their government's power	తమ ప్రభుత్వ అధికారాన్ని అంగీకరించడానికి నిరాకరించే వ్యక్తుల సమూహం యొక్క హింసాత్మక పోరాటం
chaos	complete disorder and confusion	పూర్తి రుగ్మత మరియు గందరగోళం
detonate	explode	పేలుడు
tripartite	involving three parties or consisting of three parts	మూడు పార్టీలను కలిగి ఉంటుంది లేదా మూడు భాగాలను కలిగి ఉంటుంది
ploy	tactic or trick, action intended for turning a situation to one's own advantage	వ్యూహం లేదా ఉపాయం, పరిస్థితిని ఒకరి సొంత ప్రయోజనానికి మార్చడానికి ఉద్దేశించిన చర్య
demographer	a person who engages in population studies.	జనాభా అధ్యయనాలలో పాల్గొనే వ్యక్తి.
reconciliation	the process of making two opposite sides agree	రెండు వ్యతిరేక వైపులా వారు అంగీకరించునట్లు చేయు ప్రక్రియ
earmark	keep for a particular purpose	ఒక నిర్దిష్ట ప్రయోజనం కోసం ఉంచబడినవి.
hegemony	dominance, supremacy	ఆధిపత్యం

12th_History_Telugu_Medium_Chapter_15.indd 334 21-04-2022 18:10:59

అంతర్జాల కృత్యము (ICT CORNER)

రెండవ ప్రపంచ యుద్ధానంతర ప్రపంచం

ఈ కార్యాచరణ నుండి మీరు ప్రచ్ఛన్న యుద్ధ సంఘటనల కాలక్రమం గురించి తెలుసుకొంటారు.



సోపానము - 1 బ్రౌజర్‌ను తెరిచి, క్రింద ఇచ్చిన URL ను టైప్ చేయండి (లేదా) QR కోడ్‌ను స్కాన్ చేయండి.

సోపానము - 2 ఎగువ వైపు మెనులో భాషను మార్చండి మరియు శోధన పెట్టెలో "కోల్డ్ వార్" ను నమోదు చేయండి

సోపానము - 3 ప్రచ్ఛన్న యుద్ధం యొక్క చారిత్రక సంఘటనలను చూడటానికి టైమ్‌లైన్ స్కేల్‌ను దిగువ భాగంలో ట్రాక్ చేయండి



సోపానము 1



సోపానము 2



సోపానము 3

Web URL: https://www.cvce.eu/en

*చిత్రాలు సూచన కొరకు మాత్రమే

*పేజీని లోడ్ చేయడానికి బ్రౌజర్‌కు అవసరమైతే, ఫ్లాష్ ప్లేయర్ లేదా జావా స్క్రిప్ట్‌ను అనుమతించండి

12th_History_Telugu_Medium_Chapter_15.indd 335 21-04-2022 18:11:01

కాలరేఖ

1 యూనిట్ = 10 సంవత్సరాలు

భారతీయ జాతీయ ఉద్యమం యొక్క ముఖ్యమైన సంఘటనలు (1900–1950)

1900

1905 – బెంగాల్ విభజన / స్వదేశీ ఉద్యమం
1906 – ముస్లిం లీగ్
1907 – సూరత్ విభజన

1909 – మింటో–మోర్లే సంస్కరణలు

1910

1911 – ఆషే హత్య

1915 – మొదటి హిందూ మహాసభ సమావేశం హరిద్వార్‌లో జరిగింది
1916 – హోమ్ రూల్ లీగ్ / లక్నో ఒప్పందం
1917 – చంపారన్ ఉద్యమం

1919 – మాంటేగు–చెమ్స్ ఫోర్డ్ సంస్కరణలు / రౌలత్ చట్టం / జలియన్ వాలా బాగ్ ఊచకోత

1920

1920 – సహాయ నిరాకరణ ఉద్యమం
1921 – మలబార్ తిరుగుబాటు
1922 – చౌరి చౌరా సంఘటన

1930

1930 – దండి ఉప్పు సత్యాగ్రహం
1931 – గాంధీ–ఇర్విన్ ఒప్పందం
1932 – మత పురస్కారం / పూనా ఒప్పందం

1937 – ప్రావిన్సులలో మొదటి కాంగ్రెస్ మంత్రిత్వ శాఖ

1940

1940 – ఆగస్టు ఆఫర్ / లాహోర్ తీర్మానం

1942 – క్రిప్స్ మిషన్ / క్విట్ ఇండియా ఉద్యమం

1945 –వేవెల్ ప్రణాళిక / సిమ్లా సమావేశం
1946 – కేబినెట్ మిషన్ / ప్రత్యక్ష చర్య / తాత్కాలిక ప్రభుత్వం / RIN తిరుగుబాటు
1947 – భారతదేశం స్వాతంత్ర్యం పొందింది

1950

1950 – భారతదేశం గణతంత్రరాజ్యం అయింది.

12th_History_Telugu_Medium_Time_Line.indd 336 21-04-2022 09:42:17

కాలరేఖ

1 యూనిట్ = 10 సంవత్సరాలు

ప్రపంచ చరిత్ర యొక్క ముఖ్యమైన సంఘటనలు (1900-1950)

1900

1910

1914 – మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం

1916 – సోమ్ యుద్ధం / వెర్డున్ యుద్ధం / జట్లాండ్ యుద్ధం
1917 – రష్యన్ విప్లవం / కాంబ్రాయి యుద్ధం
1918 – బ్రెస్ట్-లిటోవ్స్క్ ఒప్పందం / మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు
1919 – పారిస్ శాంతి సమావేశం / వెర్ సైల్స్ ఒప్పందం

1920

1920 – నానాజాతి సమితి స్థాపన

1928 – కెల్లాగ్-బ్రియాండ్ ఒప్పందం
1929 – మహా మాంద్యం / లాటరన్ ఒప్పందం

1930

1933 – నిరాయుధీకరణ సమావేశం

1938 – మ్యూనిచ్ ఒప్పందం
1939 – నాజీ-సోవియట్ (దూకుడు లేని) ఒప్పందం / రెండవ ప్రపంచ యుద్ధం వ్యాప్తి

1940

1940 – డన్‌కిర్క్ తరలింపు
1941 – పెర్ల్ హార్బర్ సంఘటన
1942 – మిడ్వే యుద్ధం / స్టాలిన్ గ్రాడ్ యుద్ధం
1943 – ఎల్ అలమైన్ యుద్ధం / ముస్సోలిని పతనం

1945 – రెండవ ప్రపంచ యుద్ధం ముగింపు / ఐక్యరాజ్యసమితి స్థాపన
1946 – పారిస్ శాంతి సమావేశం

1949 – చైనీస్ విప్లవం

1950

12th_History_Telugu_Medium_Time_Line.indd 337 21-04-2022 09:42:17

Higher Secondary - Class XII - History
List of Reviewers & Translators
TELUGU MEDIUM

Academic Coordinators

K.Chandrasekaran,
Lecturer, DIET,
Chennai.

Dr. M.Ethirajulu,
Senior Lecturer,
SCERT, Chennai-6.

Reviewers

Dr. K.V.Madhusudhana Reddy, P.G.Asst.
SKPDBoys Hr.Sec.School,
Chennai-1.

K.Ravindhranath Reddy, P.G.Asst.
RKGBoys Hr.Sec.School,
Hosur, Krishnagiri Dist.

Translators

K.V.Rangasami, B.T.Asst.
Govt. Hr.Sec.School, Mullainagar,
Hosur, Krishnagiri Dist.

R.Murali, B.T.Asst.
Govt. High School, Onnalavadi,
Hosur, Krishnagiri Dist.

V.Iyappa, S.G.Asst.
P.U.P.School, Medumuthukota,
Thally, Krishnagiri Dist

M.Sukanya B.T.Asst
GBHSS Perambakkam
Tiruvallur Dist.

M.Chandra, B.T.Asst.
Govt. Hr.Sec.School, Thally,
Hosur, Krishnagiri Dist.

C.Sivappa, B.T.Asst.
Govt. High School, Athimugam,
Hosur, Krishnagiri Dist.

V.Kalavathi, B.T.Asst.
Govt. High School, Athimugam,
Hosur, Krishnagiri Dist

V.V.Neeraja, B.T.Asst.
Chennai High School, Nammalwarpet,
Chennai-12

Y. Venkatesappa, B.T.Asst.
Govt. Hjgh School, Muduguriki,
Hosur, Krishnagiri Dist

Y.Nagappa, B.T.Asst.
Govt. High School, Berikai,
Hosur, Krishnagiri Dist

ICT

D. Nagaraj
B.T. Asst. in History
GHSS, Rappusal
Pudukottai District.

EMIS Technology Team

R.M. Satheesh
State Coordinator Technical,
TN EMIS, Samagra Shiksha.

K.P. Sathya Narayana
IT Consultant,
TN EMIS, Samagra Shikaha

R. Arun Maruthi Selvan
Technical Project Consultant,
TN EMIS, Samagra Shiksha

Wrapper Design

Kathir Arumugam

In-House QC

Rajesh Thangappan

Co-ordinator

Ramesh Munisamy

This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.
Printed by offset at:

12th_Author_Page_Telegu_Medium.indd 338 21-02-2023 15:00:38

NOTES

12th_Author_Page_Telegu_Medium.indd 339 21-02-2023 15:00:38

NOTES

12th_Author_Page_Telegu_Medium.indd 340 21-02-2023 15:00:38